# నా జీవితంలోని 3 పొరపాట్లు

## చేతన్ భగత్

'భారతదేశ చరిత్రలో ఆంగ్లభాషలో అత్యధికంగా అమ్ముడవుతున్న నవలా రచయిత'
- న్యూయార్క్ టైమ్స్

# విషయసూచిక

| | |
|---|---|
| కృతజ్ఞతలు | v |
| ప్రస్తావన | vi |
| అధ్యాయం 1 | 1 |
| అధ్యాయం 2 | 17 |
| అధ్యాయం 3 | 25 |
| అధ్యాయం 4 | 36 |
| అధ్యాయం 5 | 46 |
| అధ్యాయం 6 | 57 |
| అధ్యాయం 7 | 72 |
| అధ్యాయం 8 | 85 |
| అధ్యాయం 9 | 95 |
| అధ్యాయం 10 | 110 |
| అధ్యాయం 11 | 121 |
| అధ్యాయం 12 | 132 |
| అధ్యాయం 13 | 142 |
| అధ్యాయం 14 | 154 |
| అధ్యాయం 15 | 165 |
| అధ్యాయం 16 | 178 |
| అధ్యాయం 17 | 185 |
| అధ్యాయం 18 | 193 |
| అధ్యాయం 19 | 202 |
| అధ్యాయం 20 | 209 |
| అధ్యాయం 21 | 214 |
| ఉపసంహారం | 227 |
| ఉపసంహారం II | 235 |

# కృతజ్ఞతలు

నా పాఠకులకి, అంటే మీకు. నాకు ప్రేరణ కలిగించినందుకు, నా జీవితంలో నేను విజయం సాధించడానికి తోడ్పడినందుకు మీకు ఋణపడి ఉంటాను. నా జీవితం ఇక మీకు చెందుతుంది, మీకు ఉపయోగపడటమే నేను నా జీవితంలో చేయదగిన అర్థవంతమైన పని. నాకు మీతో ఒక విషయాన్ని పంచుకోవాలనుంది. రచనకి సంబంధించినంత వరకూ, నాకు అత్యాశతో కూడిన లక్ష్యాలున్నాయి. అయినప్పటికీ, భారత్‌లోనే పాఠకులు అత్యధికంగా ఆరాధించే రచయితగా ఉండాలని నాకు లేదు. భారతదేశంలో పాఠకులు అత్యధికంగా ప్రేమించే రచయితగా గుర్తింపు పొందాలని ఉంది. ఆరాధన ఇవాళ ఉంటుంది, రేపు పోతుంది. ప్రేమ కలకాలం నిలిచి ఉంటుంది.

చాలా ఏళ్లుగా నాతో స్నేహంగా ఉంటూ, నా రచనలని విమర్శనాత్మక దృష్టితో సమీక్షిస్తూ, పాఠకులకు పనికివచ్చేట్టుగా ఉందని రూఢిగా తెలియజేసే షైనీ ఆంటోనికి, నా ప్రయత్నాలన్నిటిలోనూ నాకు చేదోడు-వాదోడుగా ఉంటున్న నా కుటుంబానికి – ముఖ్యంగా, సిడ్నీనించి విమర్శనాత్మకమైన సలహాలని అందించిన నా సోదరుడు కేతన్ భగత్‌కీ, క్రికెట్ గురించి ఇంకెవరూ చెప్పలేనన్ని వివరాలు నాకు చెప్పిన నా బావ ఆనంద్ సూర్యనారయణ్‌కీ.

గుజరాత్ వాసులు, ముఖ్యంగా అహ్మదాబాద్‌లో నివసించే వాళ్లకి. పెరిగి పెద్దవాడయే దశలో అక్కడ నేను ఎన్నో అద్భుతమైన సంవత్సరాలు గడిపాను.

నా కలలన్నీ నిజం చేసి, భారతదేశవాసులు చదవాలనే నా లక్ష్యాన్ని కొనసాగించేందుకు సాయపడే నా ప్రచురణకర్తలు రూపా అండ్ కోకి.

నా కథలని చెప్పేందుకు నాకొక కొత్త వేదికని కల్పించి, నాకు ప్రతిరోజూ కొత్త విషయాలని నేర్పే, సినిమారంగంలోని నా స్నేహితులకి – ముఖ్యంగా అతుల్ అగ్నిహోత్రి, రాజు హీరానీ, అల్విరా ఖాన్, షర్మన్ జోషీ, విపుల్ షా, ఇమ్తియాజ్ అలీ, శిరీష్ కుందెర్, ఫరా ఖాన్, సల్మాన్ ఖాన్‌లకీ.

నా కథలని అద్భుతమైన నాటకాలుగా మలిచిన, మెడ్రాస్ ప్లేయర్స్‌కీ, ఏవమ్ థియేటర్ గ్రూప్‌కీ.

మీడియాలో ఉండే నా స్నేహితులకి, ముఖ్యంగా నా దేశం కోసం నేను చేసే ఆలోచనలని అర్థం చేసుకుని, నాకు సహకరించిన వాళ్లకి.

Deutsche బ్యాంక్‌లోని నా సహోద్యోగులకీ, ముంబయిలోనూ, హాంగ్‌కాంగ్‌లోనూ ఉండే నా స్నేహితులకీ.

నాలో ఎన్ని లోపాలున్నప్పటికీ, నన్ను కనిపెట్టుకుని ఉండే, ఆ దేవుడికి.

# ప్రస్తావన

శనివారం నాడు పొద్దున్నే మీరు మీ కంప్యూటర్ ముందు కూర్చున్నప్పుడు, ఇటువంటి ఈ.మెయిల్ మీకు రావటం అరుదైన విషయం :

From : Ahd_businessman@gmail.com
sent : 12/28/2005 11.40 p.m.
To : info@chetanbhagat.com
Subject : A final note

ప్రియమైన చేతన్,

ఈ మెయిలులో ఆత్మహత్య చేసుకునేముందు, నేను చేసిన అపరాధాన్ని ఒప్పుకుంటున్నానని నీకు తెలియజేస్తున్నాను. నేను చాలామందిని మోసం చేశాను. బతికుండటానికి నాకే కారణమూ కనిపించటం లేదు. నీకు నేనెవరో తెలీదు. అహ్మదాబాద్‌లో ఉండే ఒక మామూలు కుర్రాణ్ణి నేను. నేను నీ పుస్తకాలు చదివాను. అవి చదివాక నీకు ఉత్తరం రాయచ్చని నాకనిపించింది. నేను చేస్తున్న పనిని ఇంకెవరికీ చెప్పలేను - ప్రతి వాక్యం రాశాక ఒక నిద్రమాత్ర వేసుకోవటం - అందుకే నీకు చెప్పాలని అనుకున్నాను.

నేను నా కాఫీ కప్పుని కిందపెట్టి, లెక్కపెట్టాను. ఇంతవరకూ ఐదు ఫుల్‌స్టాపులు.

నేను మూడు తప్పులు చేశాను; వివరాల జోలికి వెళ్లదల్చుకోలేదు.

నేను భావోద్రేకంతో ఆత్మహత్య చేసుకోవాలనే నిశ్చయానికి రాలేదు. నా చుట్టూ ఉండే మనుషులకి, నేనొక మంచి వ్యాపారస్థుడినని తెలుసు, ఎందుకంటే నాలో భావోద్రేకాల పాలు చాలా తక్కువ. ఇదేదో అకస్మాత్తుగా కలిగిన ప్రతిక్రియ కాదు. నేను మూడేళ్లు వేచి చూశాను, ఇష్ మౌనాన్ని, ప్రతిరోజూ గమనించాను. కానీ నిన్న వాడు నా ప్రతిపాదనని తోసిపుచ్చడంతో, నాకిక వేరే దారి లేకుండా పోయింది.

నాకేమీ పశ్చాత్తాపం లేదు. వీలుంటే విద్యతో మరోసారి మాట్లాడాలని అనుకునే వాడినేమో - కానీ ప్రస్తుతం అది అంత మంచిది కాదనిపిస్తోంది.

ఈ విషయాలు చెప్పి నిన్ను విసిగించినందుకు క్షమించు. కానీ ఎవరితోనైనా చెప్పుకోవాలని అనిపించింది. ఒక రచయితగా నువ్వింకా బాగా రాయడం నేర్చుకోవచ్చు, కానీ నువ్వు మంచి పుస్తకాలు రాస్తావు. శనాదివారాలు సంతోషంగా గడుపు.

అభివందనాలతో
వ్యాపారవేత్త

*17, 18, 19, అహ్మదాబాద్‌లో ఎక్కడో, యుక్తవయసులో ఉన్న ఒక 'మామూలు' కుర్రాడు, నాకు ఈ-మెయిల్ టైప్ చేస్తూ పంతొమ్మిది నిద్రమాత్రల్ని మింగేశాడు. అయినా శనాదివారాలు నేను సంతోషంగా గడుపుతానని అతను ఎదురుచూశాడు. కాఫీ నా గొంతుకి అడ్డం పడి లోపలికి పోనంది. నాకు ఒళ్లంతా చెమటలు పట్టాయి.*

*"అసలు నువ్వు లేవడమే ఆలస్యంగా లేస్తావు, ఆ తరవాత పొద్దున్నే ఆ కంప్యూటర్ ముందు పాతుకుపోతావు. నీకొక కుటుంబం ఉందనే సంగతి అసలు నీకు తెలుసా?" అంది అనూష. అధికారంతో నిండిన ఆ గొంతుని బట్టి మీకు అర్థం కాకపోతే వినండి, అనూష నా భార్య.*

*ఫర్నిచర్ కొనటానికి తీసుకెళ్తానని తనకి మాటిచ్చాను - అది పదివారాల క్రితం ఇచ్చిన మాట.*

*నా కాఫీ కప్పు తీసుకుని, నా కుర్చీని ముందుకీ వెనక్కీ ఊపి వదిలిపెట్టింది. "మనం డైనింగ్ టేబుల్ కోసం కుర్చీలు కొనాలి. ఏయ్, ఏమిటి అలా దిగాలుగా ఉన్నావు?" అంది.*

*నేను మానిటర్‌కేసి చూపించాను.*

*"బిజినెస్ మ్యానా?" అందామె మెయిల్ చదవటం అయిపోయాక. అంతేకాక చాలా కదిలిపోయినట్టు కనిపించింది.*

*"అవును, అది అహ్మదాబాద్ నించి వచ్చింది, మనకి తెలిసింది అంతే," అన్నాను.*

*"ఇది నిజమేనంటావా?" వణికే గొంతుతో అడిగిందామె.*

*"ఇది* spam *కాదు. నా పేర వచ్చింది," అన్నాను.*

*నా భార్య ఒక స్టూలు లాక్కుని కూర్చుంది. నిజంగానే మేం కొన్ని కుర్చీలు కొనాల్సి ఉందనుకుంటా.*

*"ఆలోచించు. మనం ఈ విషయం ఎవరికైనా చెప్పాలి, అతని తలిదండ్రులకి చెప్పాలేమో," అంది.*

*"ఎలా? అది ఎక్కణ్ణించి వచ్చిందో నాకు తెలిసి చస్తే కదా! పైగా అహ్మదాబాద్‌లో మనకి తెలిసినవాళ్లెవరున్నారు?" అన్నాను.*

*"మనం అహ్మదాబాద్‌లోనే కలుసుకున్నాం, గుర్తుందా?" అంది అనూష. ఎటువంటి సంబంధమూ లేని మాట, అనుకున్నాను. అవును, సంవత్సరం క్రితం మేమిద్దరం IIMలో క్లాస్‌మేట్లం.*

*"అయితే?"*

*"ఇన్‌స్టిట్యూట్‌కి ఫోన్ చెయ్యి. ప్రొఫెసర్ బసంత్‌కి గాని, ఇంకెవరికైనా గాని," ఉన్నట్టుండి వాసన చూసి, గదిలోంచి బైటికి పరిగెత్తింది, "అయ్యో! పప్పు మాడిపోతోంది!"*

*మీకన్నా తెలివైన భార్య ఉండటం వల్ల కొన్ని లాభాలున్నాయి. నేను ఎన్నటికీ డిటెక్టివ్‌ని కాలేను.*

*ఇంటర్నెట్‌లో ఇన్‌స్టిట్యూట్ నెంబర్లు వెతికి, ఫోన్ చేశాను. ఆపరేటర్ నన్ను ప్రొఫెసర్ బసంత్ ఇంటికి కనెక్ట్ చేసింది. టైమ్ చెక్ చేశాను, సింగపూర్‌లో ఉదయం 10:00, ఇండియాలో ఉదయం 7:30. ఇంత పొద్దున్నే ప్రొఫెసర్‌ని ఇబ్బంది పెట్టటం మంచిది కాదని అనుకున్నాను.*

"హల్లో?" నిద్రగొంతుతో ఎవరో పలికారు. ప్రొఫెసరే అయుంటాడు.

"ప్రొఫెసర్ బసంత్, హాయ్, చేతన్ భగత్‌ని మాట్లాడుతున్నాను. మీ పాత స్టూడెంటుని, గుర్తుపట్టారా?"

"ఎవరూ?" అన్నాడాయన. గొంతులో ఎంత మాత్రం ఆసక్తి లేనట్టు అనిపించింది. అడుగులోనే హంసపాదు.

ఆయన మాకు తీసుకున్న కోర్సు ఏమిటో చెప్పాను. క్యాంపస్‌లో అందరం, అందరికన్నా స్నేహశీలి ప్రొఫెసర్ అని, ఆయనకే ఓటు వేశామని గుర్తుచేశాను. పొగడ్త కూడా అంతగా సాయం చెయ్యలేదు.

"ఓ, నువ్వు ఆ చేతన్ భగత్‌వా?" అన్నాడు తనకి మిలియన్ చేతన్ భగత్‌లు తెలిసినట్టు. "నువ్విప్పుడు ఒక రచయితవి, కదూ?" అన్నాడు మళ్లీ.

"అవును, సర్! అతన్నే."

"అయితే నువ్వు పుస్తకాలెందుకు రాస్తున్నట్టు?"

"కష్టమైన ప్రశ్నే, సర్!" అని ఆగాను.

"సరే, తేలికైన ప్రశ్న వేస్తాను. శనివారం ఇంత పొద్దున్నే నాకు నువ్వెందుకు ఫోన్ చేస్తున్నావు?"

ఎందుకు ఫోన్ చేశానో చెప్పి, ఈ మెయిల్‌ని ఆయనకి పంపాను.

మెయిల్ చదువుతూ, "పేరు రాయలేదా?" అన్నాడాయన.

"అతనిప్పుడు అహ్మదాబాద్‌లోని ఏదో ఆస్పత్రిలో ఉండి ఉండచ్చు. ఇప్పుడే ఆస్పత్రిలో చేరి ఉంటాడు. చనిపోయి కూడా ఉండచ్చేమో. లేదా అతను ఇంట్లోనే ఉండి, ఏడిపించటానికి ఊరికే ఈ మెయిల్ నాకు పంపి ఉండచ్చు." అన్నాను.

నేను పిచ్చిగా వాగుతున్నాను. నాకు సాయం కావాలి – ఆ కుర్రాడికీ, నాకు కూడా. ప్రొఫెసర్ మంచి ప్రశ్నే అడిగాడు. నేనెందుకసలు పుస్తకాలు రాసినట్టు – ఇలాంటి చిక్కుల్లో ఇరుక్కోడానికా?

"ఆస్పత్రుల్లో కనుక్కుని చూడచ్చు. నా స్టూడెంట్స్‌ను అడుగుతాను. కానీ పేరు తెలిస్తే చాలా సహాయంగా ఉండేది. ఏయ్, ఉండు, ఈ కుర్రాడిది జీ మెయిల్ ఎకౌంటు, బహుశా ఆర్కుట్ *(Orkut)* లో కూడా ఉన్నాడేమో!" అన్నాడు ప్రొఫెసర్.

"ఆర్–ఏమీటీ?" మీకన్నా తెలివైన వాళ్లతో మాట్లాడటం అనేది మీ జీవితంలో ఎప్పుడూ కష్టాలని సృష్టిస్తుంది.

"ఏమిటి, చేతన్? నీకేం తెలీదేమిటి? ఆర్కుట్ అనేది ఒక నెట్‌వర్కింగ్ సైట్. జీమెయిల్‌ని ఉపయోగించేవాళ్లు అందులో మెంబర్లుగా చేరతారు. ఒకవేళ అతను అందులో సభ్యుడై ఉంటే మనం అదృష్టవంతులమే. అందులో అతని వివరాలు చదివి తెలుసుకోగలుగుతాం."

ఆయన కంప్యూటర్ మీటల్ని నొక్కటం వినిపించి, నేను కూడా నా కంప్యూటర్ ముందు కూర్చున్నాను. నేను ఆర్కుట్ సైట్‌కి చేరుకునేసరికి ప్రొఫెసర్ చిన్న కేకలాంటిది పెట్టి, "ఆc! అహ్మదాబాద్ వ్యాపారస్థుడు. ఇక్కడ అతన్ని గురించిన వివరాలు క్లుప్తంగా ఉన్నాయి. పేరు మాత్రం జి. పటేల్ అని ఉంది. అభిరుచులు : క్రికెట్, వ్యాపారం, లెక్కలు, స్నేహితులు. కానీ ఆర్కుట్‌ని ఎక్కువగా వాడుతున్నట్టు లేదు," అన్నాడు.

"మీరు దేన్ని గురించి మాట్లాడుతున్నారు ప్రొఫెసర్ బసంత్? నేను నిద్రలేచిన వెంటనే నాపేర ఆత్మహత్య చేసుకుంటున్నానని ఎవరో రాసిన ఈ మెయిల్ చూశాను. ఇప్పుడు మీరేమో, అతని అభిరుచుల గురించి చెబుతున్నారు. మీరు నాకు సాయం చెయ్యగలరా, లేక..."

అట్నించి కొంతసేపు మౌనం. ఆ తరవాత, "నేను కొందరు స్టూడెంట్స్‌ని రమ్మంటాను. మేం కొత్తగా ఆస్పత్రిలో చేరిన జి. పటేల్ అనే కుర్రాడికోసం వెతుకుతాం. నిద్రమాత్రలు ఎక్కువగా వేసుకున్న కుర్రాడని కూడా చెబుతాం. ఏదైనా సమాచారం దొరికినట్టయితే నీకు ఫోన్ చేస్తాను, ఓకే?" అన్నాడాయన.

"యెస్, సర్!" అన్నాను చాలాసేపటికి సరిగ్గా ఊపిరి పీలుస్తూ.

"అనూష ఎలా ఉంది? మీరిద్దరూ కలుసుకోటానికని నా క్లాసులు ఎగ్గొట్టేవారు. ఇప్పుడేమో నన్ను మర్చేపోయారు."

"ఆమె బాగానే ఉంది, సర్."

"గుడ్! నీకన్నా తనే తెలివైందని నాకెప్పుడూ అనిపించేది. సరే, నువ్వు చెప్పిన కుర్రాణ్ణి వెతుకుతున్నాం," అని ప్రొఫెసర్ ఫోన్ పెట్టేశాడు.

ఫర్నిచర్ కోసం షాపింగ్ చెయ్యటం కాక, నేను కొంత ఆఫీసు పని కూడా ముగించవలసి వచ్చింది. నా బాస్, మైకేల్ బాస్, న్యూయార్క్ నించి రావాల్సి ఉంది. ఆయన మెప్పు పొందడానికి మైకేల్ నన్ను, యాభై చార్ట్‌లతో ఒక గ్రూప్ ప్రెజెంటేషన్ ఇవ్వమని అన్నాడు. కిందటి వారం, వరసగ్గా మూడు రాత్రులు నేను అర్ధరాత్రి ఒంటిగంటదాకా పనిచేశాను, కానీ సగం పనే పూర్తి చెయ్యగలిగాను.

"ఇది కేవలం ఒక సలహా. అపార్థం చేసుకోవద్దు. స్నానం చేస్తే బావుంటుందేమో ఆలోచించు," అంది నా భార్య.

నేనామెకేసి చూశాను.

"అలా చేసి చూడు!"

ఆమె ఒక్కొక్కప్పుడు అతిజాగ్రత్త పాటిస్తుంది. కానీ దాన్ని గురించి నేనేమీ కసురుకోను.

"అలాగే, చేస్తాను," అని మళ్లీ కంప్యూటర్‌కేసి కళ్లార్పకుండా చూశాను.

నా బుర్రలో రకరకాల ఆలోచనలు అటూ ఇటూ పరిగెత్తసాగాయి. కొన్ని ఆస్పత్రులకి నేనే ఫోన్ చేస్తేనో? ప్రొఫెసర్ బసంత్ మళ్లీ నిద్రలోకి జారుకున్నాడేమో? ఆయన స్టూడెంట్స్‌ని కూడగట్టుకోలేకపోయి ఉంటేనో? జి. పటేల్ ఒకవేళ చనిపోయి ఉంటే? అసలు నేనెందుకు ఈ విషయంలో ఇంతగా జోక్యం చేసుకుంటున్నాను?

నేను అయిష్టంగానే స్నానం చేశాను. ఆఫీస్ ప్రెజెంటేషన్‌ని తెరిచాను, కానీ ఒక్క పదాన్ని కూడా టైప్ చెయ్యలేకపోయాను.

బ్రేక్‌ఫాస్ట్ వద్దని, మరుక్షణం ఎందుకలా అన్నానా అని బాధపడ్డాను – ఎందుకంటే ఆదుర్దా, ఆకలీ కలిస్తే చాలా ఇబ్బంది పెడతాయి, ఆ రెండిటికీ పడదు.

నా ఫోను మధ్యాన్నం *1:33*కి మోగింది.

"హల్లో!" కచ్చితంగా ప్రొఫెసర్ బసంత్ గొంతే! "సివిల్ ఆస్పత్రిలో ఈ వ్యక్తికి సరిపోయే వివరాలు దొరికాయి. అతని పేరు గోవింద్ పటేల్, ఇరవై ఐదేళ్లు. నా దగ్గర సెకెండియర్ చదువుతున్న కుర్రాడొకడు వెతికి పట్టుకున్నాడు."

"సరే, ఇంకా?"

"అతను బతికే ఉన్నాడు. కానీ ఏమీ చెప్పటం లేదు. తన కుటుంబ సభ్యులకి కూడా ఏమీ చెప్పటం లేదు. బహుశా షాక్‌లో ఉండి ఉంటాడు."

"డాక్టర్లేమంటున్నారు?"

"ఏమీ లేదు. ఇదొక ప్రభుత్వాసుపత్రి. ఇంతకన్నా పెద్దగా ఇక్కడ ఏం ఎదురుచూడగలం? వాళ్లు అతని కడుపుని శుభ్రంచేసి ఇంటికి పంపేస్తారు. ఇంక దీన్ని గురించి నాకంత విచారం లేదు. ఇంకో స్టూడెంట్‌ని పంపించి సాయంత్రం ఇంకోసారి చూసి రమ్మంటాను."

"కానీ అసలు కథేమిటి? ఏం జరిగింది?"

"అదంతా నాకు తెలీదు. చూడూ, నువ్వు కూడా మరీ ఎక్కువగా కల్పించుకోవద్దు. ఇలాటివి ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. నువ్వు ఎంత ఎక్కువ తెలుసుకోవాలని ప్రయత్నిస్తే పోలీసులు నిన్నంత కాల్చుకు తింటారు."

ఆ తరవాత నేను సివిల్ ఆస్పత్రికి ఫోన్ చేశాను. ఆపరేటర్‌కి ఆ సంగతి అసలు తెలీలేదు, పైగా నా కాల్‌ని వార్డుకి ట్రాన్స్‌ఫర్ చేసే వెసులుబాటు కూడా వాళ్లకి లేకపోయింది.

ఆ కుర్రాడు సురక్షితంగా ఉన్నాడని విని అనూష కూడా తేలికగా ఊపిరి పీల్చుకుంది. ఆ తరవాత ఆ రోజు కార్యక్రమం గురించి ప్రకటించింది – డైనింగ్ కుర్చీల వేట. అలెగ్జాండ్రా రోడ్డులో ఉన్న ఐకియాలో అది ప్రారంభమవుతుంది.

మూడుగంటల ప్రాంతంలో మేం ఐకియాకి చేరుకున్నాం. తక్కువచోటు ఆక్రమించుకునే డైనింగ్ సెట్ కోసం అంతా తిరిగి చూశాం. ఒక డైనింగ్ టేబిల్‌ని నాలుగుసార్లు మడిచి కాఫీ టేబిల్‌గా మార్చుకోవచ్చు – బలే బావుంది.

"ఆ ఇరవైఐదేళ్ల కుర్రాడికి ఏం జరిగిందో తెలుసుకోవాలనుంది," అంటూ గొణిగాను.

"అది ఎలాగూ తెలుస్తుంది. అతన్ని కోలుకోనీ. ఆ వయసులో ఉండే పిచ్చి కారణమే ఏదో అయి ఉంటుంది – ప్రేమలో ఓటమి, తక్కువ మార్కులు, మాదకపదార్థాలు."

నేనేమీ అనలేదు.

"కమాన్, నీకు అతను ఈమెయిలిచ్చాడు, అంతే. నీ ఐడి నీ పుస్తకం కవర్ మీదుంది. నువ్వు అసలు ఈ విషయంలో కల్పించుకోవాల్సిన అవసరం లేదు. సరే, మనం ఆరు కుర్చీలు కొందామా, ఎనిమిదా?" అంటూ ఒక సింధూర వృక్షం కలప *(Oak wood)* తో చేసిన సెట్ వైపు నడిచింది.

"మనింటికి అంత మంది అతిథులు ఎక్కడొస్తారు?" అంటూ నేను అభ్యంతరం చెప్పాను." ఆరు కుర్చీలు సరిపోతాయి," అన్నాను.

"ఆ రెండు కుర్చీలూ ఆక్రమించుకునే చోటు పదిశాతం కన్నా తక్కువుంటుంది," అన్నాను.

"మీ మగాళ్లు ఎటువంటి సహాయమూ చెయ్యరు," అంటూ విసుక్కుని, ఆరు కుర్చీలని ఎంచుకుంది.

నా మనసు మళ్లీ ఆ వ్యాపారస్థుడికేసి మళ్లింది.

అవును, అందరూ నిజమే చెపుతున్నారు. నేను ఎక్కువ జోక్యం చేసుకోవటం మంచిది కాదు.

ఐకియా పక్కనే ఉన్న ఫుడ్‌కోర్ట్‌లో ఇద్దరం లంచ్ చేశాం.

"నిమ్మకాయ పులిహోరని స్పూన్‌తో కెలుకుతూ, "నేను వెళ్లాలి," అన్నాను నా భార్యతో.

"ఎక్కడికి? ఆఫీసుకా? ఓకే, ఇంక నీ ఇష్టం వచ్చిన చోటికి వెళ్లచ్చు. నా షాపింగ్ అయిపోయింది," అంది నా భార్య.

"లేదు. నాకు అహ్మదాబాద్‌కి వెళ్లాలని ఉంది. గోవింద్ పటేల్‌ని కలుసుకోవాలని ఉంది," అన్నాను ఆమె కళ్లలోకి చూడకుండా. బహుశా పిచ్చివాడిలా మాట్లాడానేమో!

"నీకేమైనా పిచ్చా?"

మా తరంలోనే భార్యలు తమ భర్తలని ఇలా కసుకుకోవడం ప్రారంభమైందనుకుంటా.

"నా మనసు అటే పోతోంది," అన్నాను.

"మరి నీ ప్రెజెంటేషన్ మాటో? మైకెల్ నిన్ను చంపేస్తాడు."

"నాకు తెలుసు. తన బాస్ మెప్పు సంపాదించనిదే అతనికి ప్రమోషన్ దొరకదు."

నా భార్య నాకేసి చూసింది. నా మొహం చూస్తేనే నేను వాదించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిసిపోయింది. ఆ కుర్రాడిని కలిసేదాకా నేనిలాగే పిచ్చిగా మాట్లాడుతూ ఉంటానని ఆమెకి తెలిసిపోయింది.

"ఊఁ, ఇవాళ అక్కడికి డైరెక్ట్‌గా వెళ్లే ఒకే ఒక ఫ్లయిట్ సాయంత్రం ఆరు గంటలకి ఉంది. టికెట్లు దొరుకుతున్నాయో లేదో చెక్ చెయ్యి," అంటూ సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కి ఫోన్ చేసి, ఫోన్ నా చేతికిచ్చింది.

*

నర్సుల వెంట వాళ్లు తీసుకెళ్లిన గదిలోకి వెళ్లాను. భయంగొలిపే నిశ్శబ్దం, చీకటి, నా అడుగుల చప్పుడు గట్టిగా వినిపించేట్టు చేశాయి. పది రకాల పరికరాలు బీప్‌బీప్ మంటున్నాయి. *LED* లైట్లు ఉండుండి వెలిగి ఆరుతున్నాయి. ఆ పరికరాలనించి వచ్చే వైర్లు, నేను కొన్ని వేల మైళ్లు ప్రయాణం చేసి చూడటానికి వచ్చిన, గోవింద్ పటేల్ అనే ఆ మనిషిలోకి మాయమయాయి.

ముందుగా నాకు కనిపించింది అతని నొక్కులజుట్టు. తెల్లగా ఉన్నాడు, కనుబొమలు దట్టంగా ఉన్నాయి. అతని పల్చని పెదవులు మందుల వల్ల పొడిబారి ఉన్నాయి.

"హాయ్, చేతన్ భగత్... నువ్వు ఈ మెయిల్ రాసిన రచయితని," అన్నాను, అతను నన్ను గుర్తిస్తాడా లేదా అని అనుమానిస్తూ.

"ఓ!... ఎలా... మీరెలా నన్ను కనుక్కున్నారు?" అన్నాడతను కష్టంమీద గొంతు పెగుల్చుకుని.

"అది విధి లీల, అనుకుంటా," అన్నాను.

అతనికి షేక్‌హ్యాండ్ ఇచ్చి కూర్చున్నాను. అతని తల్లి గదిలోకి వచ్చింది. ఆవిడ నిద్రకి మొహం వాచినట్టుంది. ఆవిడకే ఒక నిద్రమాత్ర అవసరం అన్నట్టుగా ఉంది. ఆవిడ టీ తీసుకురావటానికి వెళ్తుంటే, నేను నమస్కారం, అన్నాను.

*మళ్లీ ఆ కుర్రాడికేసి చూశాను. నాకు రెండు తీవ్రమైన కోరికలు కలిగాయి - ఒకటి, అతన్ని ఏం జరిగిందని అడగాలని, రెండు, అతన్ని చాచి లెంపకాయ కొట్టాలని.*

"నాకేసి అలా చూడద్దు," అన్నాడు పక్కమీద కదుల్తూ, "మీకు కోపంగా ఉండి ఉంటుంది. క్షమించండి, నేను మీకా మెయిల్ రాసి ఉండకూడదు," అన్నాడు.

"ఆ మెయిలు విషయం మర్చిపో. అసలు నువ్వు చేసిన పనే తప్పు."

అతను నిట్టూర్చాడు. నాకేసి చాలాసేపు చూసి, చూపులు తిప్పుకున్నాడు.

"నాకేం పశ్చాత్తాపం లేదు," అన్నాడు.

"నోర్మయ్, నువ్వు చేసిన పని అంత గొప్పపనేం కాదు. పిరికిపందలే మాత్రలు మింగుతారు."

"మీరైనా అదే చేసి ఉండేవారు, నా పరిస్థితిలో ఉంటే."

"ఏం? ఏమైంది నీకు?"

"ఇప్పుడది అనవసరం."

అతని తల్లి టీ తీసుకుని వచ్చేసరికి మేమిద్దరం మాట్లాడకుండా ఊరుకున్నాం. ఒక నర్స్ వచ్చి ఆవిణ్ణి ఇంటికి వెళ్లమని చెప్పింది కాని, ఆవిడ అక్కణ్ణించి కదలనంది. చివరికి డాక్టర్ వచ్చి చెప్పాల్సి వచ్చింది.

ఆవిడ రాత్రి 11:30కి వెళ్లిపోయింది. కొంచెం సేపుండి వెళ్తానని డాక్టర్‌కి మాటిచ్చి నేనక్కడే ఉండిపోయాను.

"ఊఁ, నీ కథ చెప్పు," అన్నాను. అందరూ వెళ్లిపోయి గదిలో మేమిద్దరమే మిగిలాక.

"ఎందుకు? మీరేం చెయ్యగలరు? జరిగినదాన్ని మీరు మార్చలేరు," అన్నాడతను అలిసిపోయినట్టుగా.

"జరిగినదాన్ని మార్చేందుకు మాత్రమే ఎవరూ కథలు వినరు. ఒక్కోసారి, జరిగినదాన్ని తెలుసుకోవటం ముఖ్యం అవుతుంది."

"నేనొక వ్యాపారస్థుణ్ణి. నా ఉద్దేశంలో, ఎవరైనా తమకి లాభం చేకూర్చే పనులే చేస్తారు. ఇందులో మీకేం లాభం? మీకు జరిగినదంతా చెపుతూ కూర్చుని నా సమయాన్ని నేనెందుకు వృథా చేసుకోవాలి?"

మెత్తటి చర్మంతో కప్పబడి ఉన్న ఆ మొహం వెనకాల ఎంతటి కాఠిన్యం ఉందా, అనుకుంటూ అతని మొహానికేసే చూస్తూ కూర్చున్నాను.

"ఎందుకంటే, దీన్ని మిగతావాళ్లకి చెప్పాలనుంది," అన్నాను. నాకు అసలు కావలసింది అదీ.

"వాళ్లకేం పట్టింది? నా కథ ఐఐటీ కథలాగా, కాల్‌సెంటర్ కథలాగా ఆధునికంగానూ, సెక్సీగానూ, ఉండదు."

తను కప్పుకున్న రగ్గుని ఛాతీమీదినించి అతను తొలగించాడు. హీటరూ, మా సంభాషణా గదిలో వేడిమిని పెంచింది.

"వాళ్లు నీ గురించి పట్టించుకుంటారనే అనుకుంటున్నాను. ఒక యువకుడు ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నించాడు. అది సరైనది కాదు కదా!" అన్నాను.

"నా గురించి ఎవరూ పట్టించుకోరు."

నేను ఎంతో ప్రయత్నించి కూడా ఓర్పుగా ఉండలేకపోయాను. అతన్ని లెంపకాయ కొడదామా అని మళ్లీ ఆలోచించాను.

"ఇదిగో చూడు!" అన్నాను ఆస్పత్రిలో అనుమతించేంత హెచ్చుస్థాయికి నా గొంతుని పెంచుతూ. "నీ అంతట నువ్వే నీ ఆఖరి మెయిల్‌ని నాకు పంపించాలనుకున్నావు. అంటే నీ మనసులో ఎక్కడో నామీద నమ్మకం ఉండి ఉండాలి. నీ జాడ తెలుసుకుని, నీ మెయిల్ అందుకున్న కొన్ని గంటల్లో విమానంలో నీదగ్గరకొచ్చాను. అయినా నాకు నిజంగా నీ గురించి పట్టిందా అని అడుగుతున్నావా? ఈ పొగరుబోత్తనం, గీరగా మాట్లాడటం నువ్వు చేసే వ్యాపారంలో ఒక భాగమా? నువ్వు,నాతో ఒక స్నేహితుడిలా మాట్లాడలేవా? అసలు నీకు స్నేహితుడంటే ఎవరో తెలుసా?"

నేను గట్టిగా మాట్లాడటంవల్ల నా గొంతు విని, ఒక నర్స్ మాగది దగ్గరకొచ్చి తొంగి చూసింది. మళ్లీ ఇద్దరం మౌనంగా ఉండిపోయాం. నేను లేచి నిలబడి, వెనక్కి తిరిగాను.

"స్నేహితుడంటే ఎవరో నాకు తెలుసు," అన్నాడతను చివరికి.

నేనతని పక్కనే కూర్చున్నాను.

"నాకు నిజంగా స్నేహితుడంటే ఎవరో తెలుసు. ఎందుకంటే నాకిద్దరు స్నేహితులుండేవాళ్లు. ఈ ప్రపంచంలోకల్లా మంచి స్నేహితులు."

# ఒకటి

ఇండియా vs. దక్షిణ ఆఫ్రికా
నాల్గవ వన్‌డే మ్యాచ్, బరోడా
17 మార్చి 2000

**45వ ఓవర్**

"నువ్వు అక్కడినుంచి ఎందుకు కదిలావ్?" ఇషాన్ అరుపు టీవీలో వినిపిస్తున్న స్టేడియం గోలను ముంచేసింది. నేలమీంచి నేను సోఫాలోకి మారాను.

"హా?" అన్నాను. మేమంతా ఇషాన్ యింట్లో వున్నాం - ఇషాన్, ఓమీ, నేనూ. ఇషాన్ వాళ్ల అమ్మ మాకోసం టీ, ఖాకరా తీసుకొచ్చింది. "అల్పాహారం తీసుకోవడానికి సోఫా సదుపాయంగా వుంటుంది. అందుకే మారాను."

"టెండుల్కర్ ఔటయ్యాడు - ఫక్, సరిగ్గా యిలాటి సమయంలో! ఓమీ, కదలకు, నువ్విప్పుడు కదిలావంటే చూసుకో ఏంచేస్తానో? రాబోయే ఐదు ఓవర్లలో ఎవరూ కదలకూడదు."

నేను టీవీకేసి చూశాను. మేం గెలవాలంటే 283 పరుగులు చెయ్యాలి. ఇప్పుడు వేసిన బంతికి ముందు ఇండియా రెండు వికెట్లకు 256 పరుగులు 45 ఓవర్లలో చేసింది. ఐదు ఓవర్లలో 27 పరుగులు, చేతిలో ఎనిమిది వికెట్లు, క్రీజులో టెండూల్కర్! సునాయాసంగా గెలవచ్చు. పోటీలో ఇండియాకే గెలిచే అవకాశాలు ఎక్కువ, కాని టెండూల్కర్ ఔటయాడు. ఇషాన్ నుదురు ముడతలు పడటానికి అది కారణం!

"ఖాకరా కరకరలాడుతోంది." అన్నాడు ఓమీ. ఇషాన్ ఓమీకేసి కోపంగా చూశాడు, దేశమంతా విషాదంలో మునిగివున్న క్షణంలో ఇంద్రియసంబంధమైన ఆనందం గురించి బుద్ధిలేకుండా వాడన్న మాటలకు కసిరాడు. ఓమీ, నేనూ మా టీ కప్పులను పక్కనపెట్టాం, సందర్భానికి తగినట్టు ఏడుపు మొహాలు పెట్టాం.

టెండూల్కర్ వెనక్కు వెళ్తున్నప్పుడు జనం చప్పట్లు కొట్టారు. జడేజా క్రీజులోకి వచ్చి మరో ఆరు పరుగులను జోడించాడు. నలభైఆరు ఓవర్లు అయాయి, ఇండియా స్కోరు 262/3. నాలుగు ఓవర్లలో లక్ష్యం అందుకోవటానికి ఇరవైఒక్క పరుగులు కావాలి, చేతిలో యింకా ఏడు వికెట్లు మిగిలివున్నాయి.

## 46వ ఓవర్

"122 పరుగులు చేశాడు, తన పని తను చేశాడు. ఇంకా కొన్ని చివరి షా ఉండిపోయాయి. నువ్వెందుకంత ఉద్రేకపడుతున్నావ్?" వ్యాపారప్రకటనలు ప్రస మౌతున్నప్పుడు అడిగాను. టీకప్పుకోసం చేయి చాచాను, కాని ఇషాన్ దానిని అక్కడే ఉం నీయమని నాకు సంజ్ఞ చేశాడు. మ్యాచ్ విషయం తాడో పేడో తేలిందాకా మేం టీలాటివా ముట్టుకోబోవటంలేదు. ఇషాన్ అప్పటికే మామీద బాగా కోపంగా వున్నాడు. మ్యా జరుగుతోంది వడోదరాలో, అహ్మదాబాద్ నుంచి రెండుగంటల దూరం. కాని మేం వెళ్ళ పోయాం – ఒకటేమో, మా దగ్గర డబ్బు లేకపోవడం, ఇక రెండో కారణం, నా కరస్పాండె పరీక్షలకు రెండురోజులుండటం. అయినా, దానికి బదులు టీవీలో చూస్తూ ఒక రోజం పాడుచేశాను. కనుక నేను చెప్పిన రెండో కారణం నిజానికి సరైనది కాదు.

"ఓవర్‌కి కావలసిన పరుగులు 5.25," అన్నాను, లెక్కకట్టి చెప్పకుండా ఉండ పోయాను. క్రికెట్ నేనిష్టపడటానికి అదొక కారణం – అందులో ఎంతో మ్యాథ్స్ వుంది!

"ఈ జట్టు గురించి నీకు తెలియదు. టెండూల్కర్ ఔటవగానే, వాళ్లంతా భయపడతా ఇదొక ఆకస్మిక నష్టంలాటిది – రాణి తేనెటీగ చనిపోగానే, తేనెతుట్ట వ్యవస్థ అంతా దె తిన్నట్టు," అన్నాడు ఇషాన్.

ఓమీ తలూపాడు ఇషాన్ క్రికెట్ గురించి ఏం చెప్పినా వాడు సాధారణంగా అల చేస్తుంటాడు.

"ఏదేమైనా, మీరో విషయం గ్రహించారనుకుంటాను. ఇవాళ మనం యిక్క కలుసుకుంటున్నది మ్యాచ్ చూడటానికి కాదు. ఇషాన్ తన భవిష్యత్తు గురించి చెయ్యబోతున్నాడో మనం నిర్ణయించడానికి, అవునా?" అన్నాను.

సంవత్సరం క్రితం వాడు ఎన్‌డీయే వదిలి పారిపోయిన దగ్గరినుంచీ ఇషాన్ ఆ టా నుంచి తప్పించుకుంటూనే వున్నాడు. వాడి నాన్న అప్పటికే వాడి గురించి వ్యంగ్యం వ్యాఖ్యానించాడు, "ఇవాళ ఒక కేక్ కట్ చెయ్యి, ఒక సంవత్సరం పాటు పనీపాటూ లేకుం నువ్వు ఉన్నందుకు పండగ చేసుకోవాలి."

అయినప్పటికీ, ఇవాళ నా దగ్గరో ప్లానుంది. మా జీవితాల గురించి మాట్లాడుకోవటా వాళ్లందరినీ ఒకచోట కూర్చోపెట్టాల్సి వచ్చింది. అయితే, క్రికెట్‌తో పోలిస్తే, జీవితానికి ఉన్న రెండో స్థానమే!

"తర్వాత," అన్నాడు ఇషాన్, రంగుల్లో వస్తున్న ఒక వ్యాపార ప్రకటనకేసి తదేకం చూస్తూ,

"తర్వాత అంటే ఎప్పుడు, ఇషాన్. మనందరికీ పనికొచ్చే ఆలోచన నాదగ్గర వుం మనకున్న అవకాశాలు తక్కువ, అవునుకదా?"

"మనందరికీనా? నాక్కూడానా?" ఓమీకి అప్పటికే ఉత్సాహం వచ్చేసింది, తెలుసుకోవా

అడిగాడు. ఓమీలాటి తెలివితక్కువవాళ్లు అన్నిట్లోకీ చేరాలనుకుంటారు – ఎలాటిదైనా సరే. అయితే, ఈసారిమాత్రం మాకు ఓమీ అవసరం పడింది.

"ఔను, నువ్వో ముఖ్యమైన పాత్ర పోషించబోతున్నావ్, ఓమీ. కాని తర్వాత, ఇషాన్ సంగతి తేల్చాక."

"ఓహ్, ఆపండి! అటు చూడండి, మ్యాచ్ మొదలవబోతోంది. ...ఓకే, ఫోంచేస్తూ మాట్లాడుకుందాం, మనం అందరం గోపీకి పోదాం," అన్నాడు ఇష్.

"గోపీకా? బిల్లు ఎవరు చెల్లిస్తారు?" మ్యాచ్ మొదలవుతుండగా మధ్యలో నాకు ఇది అడ్డొచ్చిందనిపించింది.

బీప్, బీప్, బీప్, ఒక కారు హారన్ మా మాటలకు అడ్డొచ్చింది. బయట ఒక కారు ఆగింది.

"ఏమిటీ గొడవ! ఆ వెధవకివాళ పాఠం నేర్పాల్సిందే!" కిటికీలోంచి బైటికి చూస్తూ అన్నాడు, ఇష్.

"ఏమైంది?"

"ఎవడో డబ్బుతో కొవ్వెక్కినవాడి కొడుకు. రోజూ మాయింటి చుట్టూ చక్కర్లు కొడుతుంటాడు."

"ఎందుకూ?" అడిగాను.

"విద్యకోసం. ఆమెతోపాటు కోచింగ్ క్లాసులకి వెళ్లేవాడు, అక్కడ కూడా అల్లరిపెట్టాడని ఫిర్యాదొచ్చింది," అన్నాడు ఇష్.

బీప్, బీప్, బీప్, ఆ కారు మళ్లీ యింటి దగ్గరకొచ్చి ఆగింది.

"డామిట్, ఈ మ్యాచ్ మిస్ కావడం నాకిష్టం లేదు," అన్నాడు ఇష్, ఇండియా నాలుగు కస్స్ కొట్టినప్పుడు. ఇష్ తన బ్యాట్ అందుకున్నాడు మేమంతా ఇంటి బైటికి పరుగెత్తాం. సిల్వర్ స్టీమ్ కారు కాలనీ చుట్టూ తిరిగి మరోసారి ప్రేమగీతం ఆలాపించడానికొచ్చింది. ఇష్ కారుముందు నిలబడి కారుని ఆపమన్నాడు. ఎస్టీమ్ ఇష్ ముందు ఆగిపోయింది. ఇష్ కారు వరుకేసి వెళ్లాడు, ఆ డ్రైవర్ 19 సంవత్సరాలలోపు కుర్రాడు.

"ఎక్స్‌క్యూజ్‌మి, మీ హెడ్‌లైట్ బైటికి వేళ్లాడుతోంది."

"నిజంగా?" అంటూ ఆ కుర్రాడు ఇగ్నిషన్ ఆఫ్ చేశాడు. కారు దిగాడు, ముందువేపు చ్చాడు.

ఇష్ వెనకనుంచి ఆ కుర్రాడి తల అందుకుని, వాడి మొహాన్ని బోనెట్‌కేసి కొట్టాడు. తర్వాత న బ్యాట్‌తో ముందుకెళ్లి హెడ్‌లైట్‌పైన కొట్టాడు. అద్దం విరిగిపోయి బల్బ్ బయటకు ల్లాడింది.

"ఏమిటి మీ సమస్య?" అన్నాడా కుర్రాడు, ముక్కులోంచి రక్తం కారుతుండగా.

"నువ్వే చెప్పు ఏమైందో? హారన్ మోగించటం నీకిష్టమా?" అడిగాడు ఇష్.

ఇష్, వాడి కాలర్ అందుకుని చెంపమీద ఆరుసార్లు ఆగకుండా ఫెడీఫెడీ వాయించాడు. బ్యాట్ అందుకుని ఓమీ కిటికీ అద్దం పగలగొట్టాడు, అద్దం పగిలి కొన్ని ల ముక్కలయింది. వీధిలో నడుస్తూన్న జనం అంతా వచ్చిచుట్టూ మూగారు, వీధి కొట్లా మించిన వినోదం మరొకటి లేదుగనక.

ఆ కుర్రాడు బాధతోనూ భయంతోనూ వణికిపోయాడు, పాడైపోయిన కారు గురిం మొహం మీద దెబ్బల గురించి వాళ్ల నాన్నతో ఏమని చెప్పగలడు?

ఇష్‌వాళ్ల నాన్నకి గడబిడంతా వినిపించి, ఇంట్లోంచి బైటికొచ్చాడు. ఇష్ ఆ కుర్రాడి మె మోచేతితో గట్టిగా పట్టుకున్నాడు. ఆ కుర్రాడు ఊపిరి తీసుకోవడానికి అవస్థపడుతున్నా

'వాడిని వదిలేయ్,' అన్నాడు ఇష్ వాళ్ల నాన్న.

ఇష్ వాడిని యింకా గట్టిగా పట్టుకున్నాడు.

'వాడిని వదిలెయ్యమంటున్నాను,' గట్టిగా అరిచాడు ఇష్ వాళ్ల నాన్న. 'ఏం జరుగుతో యిక్కడ?'

'గతవారం నుంచి 'విద్యను అల్లరిపెడుతున్నాడు వీడు,' అన్నాడు ఇష్. తన మోకా వాడి మొహం మీద ఒక తన్ను తన్ని విడిచి పెట్టాడు. ఆ కుర్రాడు నేలమీద చతికిలబడి పీల్చుకున్నాడు. ఇష్ కొట్టిన ఆఖరి దెబ్బతో వాడి ముక్కులోంచి కారిన రక్తం మొహం ని పరుచుకుంది.

'నువ్వేం చేస్తున్నావో నీకేమన్నా తెలుసా?' అని అడిగాడు ఇష్ వాళ్ల నాన్న.

'ఒక పాఠం నేర్పుతున్నాను,' అన్నాడు ఇష్, కారు కిటికీ అద్దంలో యిరుక్కుపోయిన బ్యాట్‌ని బయటకి లాగాడు.

"నిజంగానా? ఇంతకీ నువ్వు నీ పాఠాలని ఎప్పుడు నేర్చుకుంటావు?" అన్నాడు ఇష్ నాన్న.

ఇష్ వెనక్కి తిరిగాడు.

'నువ్వెళ్లిపో ఇంక,' కారు హారన్ మోగించిన కుర్రాడితో ఇష్ వాళ్ల నాన్న అన్నాడు. చే రెండూ జోడించాడు వాడు. తను చెప్పిన క్షమాపణను ఎవరూ గమనించటంలేదని తెలిసి తన కారు దగ్గరకి నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్లిపోయాడు.

ఇష్ వాళ్ల నాన్న అక్కడకు చేరిన యిరుగుపొరుగువాళ్లకేసి తిరిగాడు. 'పూర్తిగా సంవత్సరం అంతా వాడు యింట్లోనే కూర్చున్నాడు. ఆర్మీ నుంచి పారిపోయి వచ్చా యిప్పుడు యితరులకు పాఠాలు చెప్పాలనుందట! వాడూవాడి తిరుగుబోతు స్నేహి రోజంతా యింట్లోనే వేళ్లాడుతుంటారు.'

ఒక్కసారి వాళ్లనాన్నకేసి ఓరచూపు చూశాక ఇష్ యింట్లోకి మళ్లీ వెళ్లబోయాడు.

"ఎక్కడికి తగలడుతున్నావ్ ఇప్పుడు?" అన్నాడు ఇష్ వాళ్ల నాన్న.

"మాచ్. ఎందుకు? నీకు నన్నింకా తిట్టాలనుందా?" అన్నాడు ఇష్.

"నువ్వు నీ జీవితం అంతా నాశనం చేసుకున్నాక, మరో రోజుకు లెక్కేముంది?" అన్నాడు వాళ్ల నాన్న. చుట్టుపక్కలవాళ్లు సగం తలలూపారు జాలిచూపుతూ.

మేం మ్యాచ్ తాలూకా చివరి ఐదు ఓవర్లూ చూడలేకపోయాం. అదృష్టవశాత్తు ఇండియా చింది. ఇష్ పెద్దగా తలకిందువలేదు.

'యస్, యస్, యస్,' ఇషాన్ ఎగిరెగిరి పడ్డాడు. "గోపీ, ఈ రాత్రికి..బిల్లు నేనే స్తాను." మూర్ఖులంటే నాకెంతో యిష్టం.

నిజానికి ఇషాన్ మూర్ఖుడు కాదు. కనీసం ఓమీ అంతకాదు. వాళ్లిద్దరూ చదువులో త్రం రాణించలేకపోయారు – ముఖ్యంగా లెక్కల్లో! మరి నాకు మ్యాథ్స్ అంటే తిరుగులేదు. ందుకే నాదే పైచేయి. వినడానికి ఆత్మస్తుతి అనిపించొచ్చు కాని ఈ ఒక్క విషయంలోనే నాది చేయి. ఉదాహరణకి మా ముగ్గురిలోకి నేనే అందరికన్నా బీదవాణ్ణి (అయినా ఏదో ఒకరోజు ను గొప్ప ధనవంతుడిని అవుతాను). అయినా ఇషాన్, ఓమీ మరీ అంత చెప్పుకోదగ్గ సంపద న్నవాళ్లు కాదు. ఇషాన్ వాళ్ల నాన్న టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో పనిచేస్తాడు, ఇంట్లో ఫోనులు ఎన్నో న్నప్పటికీ అతని సంపాదన అంతంత మాత్రమే. ఓమీ వాళ్ల నాన్న స్వామిభక్తి దేవాలయంలో జారి, నిజానికి ఆ దేవాలయం ఓమీ వాళ్ల కుటుంబానికి కొన్ని తరాలుగా చెందినది. అక్కడ డా చెప్పుకోదగ్గ సంపాదన లేదు. కాని వాళ్లంతా మా అమ్మానాన్నలకన్నా మెరుగైన స్థితిలోనే న్నారు. మా అమ్మ ఒక చిన్న గుజరాతీ తినుబండారాల వ్యాపారం నడుపుతోంది, తి వచ్చే బ్బుతోపాటు నేను ట్యూషన్స్ ద్వారా సంపాదించేదానితో మా ఇల్లు గడిచిపోతోంది. మా స్థితి అంతంత మాత్రమే!

"మనం గెలిచాం, మూడిట్లో రెండు గెలిచి సిరీస్‌ని గెలిచాం," టీవీలో కనిపిస్తున్నది వుతూ ఓమీ మళ్లీమళ్లీ అరిచాడు. అయితేనేం, అంత సొంతమైన ఆలోచనను మాటల్లో కరించడం వాడి బతుక్కి తలకి మించిన పనే! కొందరు అనటం ఓమీ పుట్టుకతోనే ద్ధిలేనివాడని, వాడు ఆరోక్లాసులో వుండగా తలకి బంతితగిలి వాడి తెలివితేటలు యాయని మరికొందరు అంటారు. కారణం నాకైతే తెలీదు, కాని వాడు తన జీవితంలో జారి కావటమే అత్యుత్తమైన ఆలోచన అని నాకనిపిస్తుంది. మరో ఉద్యోగానికి దేనికైనా పనికొస్తాడని అనుకోను, అతికష్టం మీద అత్తెసరుమార్కులతో వాడు పన్నెండో తరగతి చి బైటపడ్డాడు, లెక్కల్లో కంపార్ట్‌మెంటు పరీక్షలు రెండుసార్లు వాడు రాయవలసి ంది. కాని పూజారి అవడం వాడికి యిష్టం లేదు, అందుకే వాడికోసం నేను వేసిందే బెస్ట్ అని అంటాను.

ఖాకరా నేను తినేశాను, ఇషాన్ వాళ్ల అమ్మకన్నా మా అమ్మ అది బాగా చేస్తుంది. ఎంత న్నా అది మా వృత్తి కదా!

'నేనింటికి వెళ్లి బట్టలు మార్చుకొస్తాను, ఆ తర్వాత మనం అందరం గోపీకి వెళ్దాం,?" అన్నాను ఇషాన్, ఓమీ యింకా గంతులేస్తుండగానే. ఇండియా గెలిచాక డాన్సు చేయడం

మాకు అలవాటయిపోయింది, అలా చెయ్యడం మేం మా పదకొండవఏట మొదలుపె పదమూడోఏట ఆపేయాల్సింది, అయినా మాకు ఇరవైఒకటి వచ్చినా చిన్న కుర్ర గెంతుతూ వుంటాం. ఓకే, మనం గెలిచాం, ఎవరో ఒకరు గెలవాలి కదా! గణితశాస్త్రప్ర యిక్కడ ఒక మంచి అవకాశం వుంది – అంతమాత్రాన తైతెక్కలాడాలని వుందా?

*

ఇంటికి కాలినడకన బయలుదేరాను.

పాతబస్తీలోని యిరుకు సందులు, సాయంకాలం జనంతో సందడిగా వుంది యింటికీ ఇషాన్ వాళ్లింటికీ మధ్యదూరం కిలోమీటర్లో సగం. నా జీవితంలోని విషయ ఈ అరకిలోమీటరూ దూరంలోనే ఇమిడి ఉన్నాయి. నానాపార్కుమీదుగా నడిచాను, ఆడుతూన్న కుర్రాళ్లతో పార్కు పూర్తిగా నిండిపోయింది, ఇండియా మ్యాచ్ గెలిచింది కదా స్కూల్లో చదువుతున్నప్పుడు యించుమించు ప్రతిరోజూ యిక్కడ క్రికెట్ ఆడేవాడిని. యింకా యిక్కడకి అప్పుడప్పుడూ వస్తూంటాం, కాని మాయింటిదగ్గర వాడుకలో బ్యాంకు బ్రాంచి ఆవరణలో క్రికెట్ ఆడటానికి యిష్టపడతాం.

ఒక టెన్నిస్ బాల్ నా కాళ్లముందు పడింది. చెమటలు కక్కుతూ ఒక పన్నెండేళ్ల నా దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. వాడికోసం బంతిని అందుకున్నాను. పదిహేనేళ్ల ఇషాన్, ఓమీలను, నేను కలుసుకున్నది నానా పార్కులోనే. మా మధ్య స్నేహం ప్రారంభమవ నాటకీయ క్షణం అంటూ ఏదీలేదు. బహుశా మేం ఒకరినొకరం అంచనా వేసుకున్నాం, కుర్రాళ్లు మైదానంలో ఒకర్నొకరు అంచనా వేసుకున్నట్టు, కలిసి ఆడుకోవడం ఆరంభి

చుట్టుపక్కలుండే అందరి కుర్రాళ్లలాగే మేం బేల్‌రాంపూర్ మునిసిపల్ వెళ్లేవాళ్లం, నానాపార్క్‌నుంచి అది నూరుమీటర్ల దూరంలో వుంది. అయితే నేనొక్కడినే కునేవాడిని, ఇష్, ఓమీ వీలు దొరికినప్పుడల్లా పార్కుకి పరుగెత్తేవారు.

ఆ యిరుకుసందులో మూడు సైకిళ్లు ఒకదానినొకటి దాటడానికి ప్రయత్ని వాటికి దారి ఇవ్వడం కోసం నేను కాజీ రెస్టారెంట్‌లోకి వెళ్లాను. ఆ చిన్న గది కొత్తిమీర, వేపుడు వాసనతో నిండిపోయి వుంది. ఒక వంటవాడు రాత్రిభోజనం వండుతు రోజుకన్నా ఎక్కువే వండుతున్నాడు, ఎందుకంటే ఇండియా మ్యాచ్ గెలిచింది కనుక. నేనూ అప్పుడప్పుడు అక్కడకి వచ్చేవాళ్లం (అయితే ఓమీకి చెప్పకుండానే), అక్కడ చవకతిండికోసం, అసాధారణమైన మాంసం కోసం. ఓనర్ మాతో అది గొడ్డుమాంసం మేకమాంసం అని గట్టిగా చెప్పేవాడు. వాడిని నేను నమ్మాను. ఎందుకంటే ఆ చుట్ వాళ్లు వాడు ఆవుమాంసం వడ్డిస్తే బతకనీయరు. గోపీకి బదులు నాకు యిక్కడ తినాలని కాని గోపీకి వెళ్దామని ఓమీకి మాటిచ్చాం, అక్కడ కూడా వంటకాలు అంతే అద వుంటాయి. జనం యిక్కడ తిండంటే పడిచస్తారు, ముఖ్యంగా గుజరాత్ తాగుడులేని కనుక, ఇక్కడ ప్రజలకు తిండే తాగుడుతో సమానం.

ఔను, అహ్మదాబాద్ నా ఊరు. అది విచిత్రంగానే వుంటుంది, కాని ఏదైనా ఒక పట్నంలో సమయం సంతోషంగా గడిస్తే మీరు దానిని ప్రపంచంలోని అత్యుత్తమమైన నగరంగా విస్తారు. అహ్మదాబాద్ గురించి నేనూ అలాగే అనుకుంటా. ఢిల్లీ, ముంబై, లేదా బెంగుళూరు గరాలలాటిది అది కాదని నాకు తెలుసు. ఆ నగరాల్లో ఉన్న జనం అహ్మదాబాద్ ఒక చిన్న ట్టణం అని అంటారని నాకు తెలుసు – నిజానికి అది అలాంటిది కాకపోయినప్పటికీ. యాభై క్షలకు మించిన జనాభాతో, ఇండియాలోని పెద్ద నగరాలలో అహ్మదాబాద్ ఆరోస్థానంలో ంది. కాని, మనసుకు హత్తుకుపోయే ప్రాముఖ్యత వున్న విషయం ఏదైనా చెప్పాలనుకుంటే హుశా ఆ నగరం మొదటిస్థానంలో వుండదు. ఢిల్లీలోని మల్టీప్లెక్స్‌లకన్నా మంచివి, లేక ంబై రోడ్లని మించిన రోడ్లు, బెంగుళూరులోని రెస్టారెంట్లని మించిన రెస్టారెంట్లు, హ్మదాబాద్‌లో వున్నాయని నేను మీకు చెప్పగలను. కాని నన్ను మీరు నమ్మరు. ఒకవేళ మీరు మ్మినా, మీరంతగా పట్టించుకోరు. నాకు బేల్‌రాంపూర్ గురించి తెలుసు, బాంద్రా గురించి దు. అయినా నేనో చిన్న పట్టణానికి చెందిన వ్యక్తినని నన్ను నేను సమర్థించుకోవటం ందుకు, అదో చెడ్డ విషయం అయినట్టు? చిన్న పట్టణాలకి సంబంధించిన ఒక చిత్రమైన శేషం ఏమిటంటే, అక్కడున్న జనం అదే నిజమైన భారతదేశం అని అంటారు. ఒక విధంగా హానగరాలున్న భారతదేశం నకిలీదని వాళ్లు గుర్తిస్తారని నేను అనుకుంటా. ఔను, నేను మ్దావాద్ అనే పాత పట్టణానికి చెందినవాడినే, అందుకు నేను గర్విస్తుంటాను. మాకిక్కడ ్యషన్‌షోస్ అట్టే ఉండవు. మా ఆడవాళ్లు పూర్తిగా బట్టలు వేసుకుని ఉండటాన్ని మేమింకా ష్టపడతాం. అందులో తప్పుపట్టాల్సింది నాకేమీ కనిపించటం లేదు.

కాజీ నుంచి బయటకొచ్చాను, మా యింటికేసి నడవసాగాను, ఓమీ దేవాలయం వేపు రిగాను. ఔను, మేము ఓమీ దేవాలయం అనే పిలుస్తాం. ఎందుకంటే వాడుండేది అక్కడే. ని దానికి అధికారికంగా యిచ్చిన పేరు స్వామిభక్తి దేవాలయం. నేను సందులోకి రుగుతుండగా, ఒక మూల చేరిన చెత్తాచెదారం ఎత్తిపారేయడం గురించి యిద్దరు ట్లాడుతూ కనిపించారు.

మా చిన్న ఊరు చుట్టుపక్కలకు సంబంధించి కొన్ని సంగతులు ఉన్నాయి, వాటిని ర్చాలనుకుంటున్నాను. కొన్ని విషయాలలో, ఆ పొలిమేరలోని పరిసరాలు అహ్మదాబాద్‌తో లిస్తే చాలా వెనకబడివున్నాయి. మొదటగా, పాతబస్తీ అంతా మరింత పరిశుభ్రంగా డవచ్చు. సబర్మతి నదికి అటువైపున్న కొత్త నగరం మెరిసిపోతున్న అద్దాలు, ఉక్కుతో ఉన్న నాలతో నిండి ఉంటే, పెంటకుప్పలను సమయానికి ఖాళీ చేయించటం పాతపట్టణం ం కావటం లేదు.

నేను మరో విషయంలో మార్పు తెద్దామనుకుంటున్నాను. ఇతరుల గురించి జనం దీసే రకరకాల పుకార్లని ఆపేయాలని వుంది. ఉదాహరణకి, ఓమీకి తెలివితేటలు పోవటానిక్కారణం వాడి తలమీద క్రికెట్ బాల్ గట్టిగా తగిలిందన్న పుకారు. దానికేం హారం లేదు. కాని బేల్‌రాంపూర్‌లోని ప్రతీ సందులోనూ దానిగురించే జనం మాట్లాడుతుంటారు. మరో పుకారు, ఎన్‌డీయే నుంచి ఇష్‌ను బయటకి పంపేశారని, వాడు అక్కడనుంచి

పారిపోలేదన్నది. నిజమేమిటో నాకు తెలుసు. ఆ పుకారులో నిజంలేదు. ఇష్కి త పూర్తిగా ఎవరూ అధికారం చలాయించటం ఏమాత్రమూ పడదు, ఎటువంటి ప్ర అడగకుండా కళ్లు మూసుకుని అధికారి చెప్పిన అడుగుజాడలలో నడవటం వాడివల్ల అయినా వాడికి ఆర్మీ అంటే ఎంతో ఉత్సాహం వుంది (వాడికి మిగిలివున్న అవకాశం అద అయితే ఎవడో మేజర్ వాడి జీవితంలో రాబోయే రెండు దశాబ్దాలు వాడికి పనులు చె విషయాన్ని వాడు భరించలేకపోయాడు. అందుకే, వాడు జరిమానా చెల్లించాడు, తల్లిదం జబ్బుపడ్డారన్న వ్యక్తిగత కారణాలో లేక మరేదో చెప్పి తిన్నగా బేల్‌రాంపూర్ పా వచ్చాడు.

అన్నిటికన్నా ముఖ్యంగా నేను ఆపాలనుకున్నది - మానాన్న మమ్మల్ని వదిలి రోజునే, నాలోని భావావేశం యింకిపోయిందన్న వాదన. పదేళ్ల క్రితం మానాన్న అ నన్నూ వదిలివెళ్లిపోయాడు, దానికి కారణం ఆయనగారి రెండోభార్య పట్టణంలో మ వుందన్న విషయం మేము కనుక్కున్నాం. నాకు జ్ఞాపకం వున్నంతవరకూ, నేనె ఆవేశాలకి లోనయినవాడిని కాను. నేను లెక్కల్ని ప్రేమిస్తాను. తర్కాన్ని ప్రేమిస్తాను. ఆ విషయాల్లో భావావేశాలకి చోటులేదు. దానికి ముఖ్యమైన ఉదాహరణ మా అమ్మే. మా యిల్లొదిలి వెళ్లాక కొన్ని నెలలపాటు మా అమ్మను ఓదార్చటానికి ఎవరెవరో వచ్చేవారు వచ్చిన ప్రతీసారి మా అమ్మ ఏడుస్తూనే వుంది. తర్వాత మరో సంవత్సరంపాటు మా జ్యోతిష్కులను సంప్రదించేది, మానాన్న వెళ్లిపోవడానికి ఏ గ్రహం కారణం అయిం గ్రహస్థితి మళ్లీ ఎప్పుడు మారుతుందాని తెలుసుకోవడానికి. ఆ తర్వాత మా వేలు మేనత్తలు వంతులవారీగా వచ్చి ఆమె ఒంటరిగా గడపకుండా ఉండటంకోసం, మా ఉండసాగారు. నాకు పదిహేనేళ్లు వచ్చే వరకు యిలాగే కొనసాగింది. అప్పుడు ప్రపంచ పనిచేస్తుందో నేను గ్రహించాను, తినుబండారాలు తయారుచేసి అమ్మే వ్యాపారం చేప మా అమ్మను బలవంతపెట్టాను. అయితే నేను బలవంతపెట్టటం అన్నది ఒక తక్కినదానికి కారణం మా అమ్మ నగలన్నీ అప్పటికే అమ్ముడయిపోవటం.

మా అమ్మ చేసే తినుబండారాలు బ్రహ్మాండంగా ఉంటాయి. అయితే ఆమె వ్యా కాదు. ఆవేశపూరితమైన వాళ్లు ఘోరమైన వ్యాపారవేత్తలవుతారు. ఆమె అమ్మే అప్పుగా యిచ్చేది, కొనేటప్పుడు డబ్బిచ్చి కొనేది - చిన్నతరహా వ్యాపారం చేసేవాళ్లం మొట్టమొదటి తప్పు యిదే! ఇక, జమాఖర్చులు రాసిపెట్టుకునేది కాదు. ఇంటిమీదపెట్ట తరచూ వ్యాపారానికయ్యే ఖర్చుతో కలిసిపోయేది. దానికి ఫలితంగా మేము మాటి ఎన్నోనెలలు మా తిండికోసం బియ్యమైనా కొనగలిగే వాళ్లం లేదా అమ్మకానికి చేసే అ కోసం మిరియాలైనా కొనగలిగే అవకాశం ఉండేది.

ఇంతలో నాకు వీలైనంత నేను చదువుకున్నాను. మా స్కూల్ ఆక్స్‌ఫర్డ్ స్కూలేం పాఠాలు చదవమని గట్టిగా చెప్పేవారు కాదు, కుర్రాళ్లు క్లాసులు ఎగ్గొట్టటంకన్నా, ఎక్కు మాస్టర్లే క్లాసులకి వచ్చేవారు కాదు. అయినా, ప్రతీ ఏటా నేనే మ్యాథ్స్‌లో ప్రప్రథ వస్తూండేవాడిని. పదోతరగతిలో నేను నూటికి నూరు తెచ్చుకోవడంతో నాలో ప్రత్యేక

ఉందని జనం అనుకున్నారు. నామట్టుకు నాకు, అదేం అంత చెప్పుకోదగ్గదిగా అనిపించలేదు. ఈసారికి మాత్రం, జనం పుట్టించిన పుకార్లు ఎంతో సాయపడ్డాయి. నేను తెచ్చుకున్న స్కోరు గురించి దూరదూరాలలో ఉన్నవారికి కూడా తెలిసింది. దాంతో మాకో కొత్త ఆదాయం లభించింది - అదే ట్యూషన్లద్వారా సంపాదించటం. బేల్‌రాంపూర్‌లో నేనొక్కడినే మ్యాథ్స్ ట్యూటర్‌ని. ఇక లెక్కల్లో ఘోరంగా మార్కులు తెచ్చుకునేవారి సంఖ్య మహమ్మారిలా పెరిగిపోయింది. పటేల్ ఇంటికి ఖమాన్, ఖాకరా తినుబడి వస్తువులు తెచ్చిపెట్టే సంపాదనతో ట్రిగొనామెట్రీ, ఆల్‌జీబ్రాలు కూడా మా ఆదాయానికి మూలాలు అయాయి. అయితే మేముంటున్న శివారుల్లో ఉండేవాళ్లంతా పేదవారే కావటంతో ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్ట లేకపోయేవారు. అప్పటికే నెలకి మరో వెయ్యి రూపాయలు అదనంగా దొరకటంతో మా జీవితవిధానంలో మార్పు వచ్చింది. ఫ్యాన్ నుంచి కూలర్ స్థాయికి, కుర్చీలనుంచి సెకండ్‌హాండ్ సోఫా వరకు, ఎదిగాం. జీవితం బావుందనిపించసాగింది.

ఓమీ కోవెలకు చేరుకున్నాను. లయబద్ధంగా వినిపిస్తూన్న గుడిగంటలు నా ఆలోచనలకు అంతరాయాన్ని కలిగించాయి. నా వాచీకేసి చూశాను, టైము సాయంత్రం ఆరుగంటలైంది, అది రోజూ హారతి యిచ్చే సమయం. దూరంనుంచే ఓమీ వాళ్ల నాన్నను చూశాను, మంత్రాలు ఉచ్చరిస్తూ ఆయన కళ్లు మూసుకున్నాడు. నాకు దేవుడి మీద నమ్మకం లేకపోయినప్పటికీ, ఆయన మొహంలో ఏదో అద్భుతం నాకు కనిపించింది - ఆయన దేవుణ్ణి ప్రార్థించటంలో నిజమైన భక్తిభావాన్ని చూడగలిగాను. అందుకే తన సమాజంలోని వారందరూ ఆయన్నే అత్యధికంగా యిష్టపడటంలో వింతేం లేదు అనిపించింది. తలమీద మామిడిచిగురు రంగుగల చీరను కప్పుకుని, జోడించిన చేతులతో ఓమీ వాళ్లమ్మ ఆయనపక్కన నిల్చునుంది. ఆమెకు మరోవైపు నిల్చునివున్నది బిట్టూ మామ, ఓమీ మేనమామ. ఆయన తెల్లపంచ కట్టుకుని కాషాయరంగు గావంచా భుజాలపైన వేసుకున్నాడు. తన జోడించిన చేతులతో, ఆయన ముంజేతి పైభాగం కండరాలు మరింత లావుగా కనిపిస్తున్నాయి. ఆయన కళ్లు కూడా కృష్ణుడు, రాధ విగ్రహాలని నిజమైన ఆరాధనాభావంతో చూస్తూ వాటికి అతుక్కుపోయాయి.

హారతి అందుకోవటానికి సమయానికి చేరని ఓమీ కష్టాల్లో యిరుక్కోబోతున్నాడు. వాడికి అదేం మొదటిసారి కాదు, ఎందుకంటే నానాపార్కులో ఆడే ఆటలన్నీ సాయంత్రం ఆరుకే ప్రధానమైన ఘట్టానికి చేరుకుంటాయి.

*

'మ్యాచ్ ఎలా వుంది?' నేనింటికి చేరుకోగానే అమ్మ అడిగింది. ఆమె యింటి బయట కూర్చునుంది.

ఒక పెళ్లి పార్టీకోసం తాజా డోకలాలను ఆటోని అద్దెకు తీసుకుని దానిలోకి ఎక్కించడం అప్పుడే పూర్తిచేసింది, ఆఖరికి పార్టీలకి సామాన్లు అందజేయటంలాంటి మామూలు పనులను యితరులచేత చేయిస్తూ, తనకు ప్రధానంగా సామర్థ్యం ఉన్న వంటపనిపై దృష్టి ఉంచడం మొదలుపెట్టింది. ఆటోలోంచి ఒక డోకలా ముక్క నాకోసం అందుకుంది. కష్టమరిచ్చిన ఆర్డరులోంచి అలా కాజేయటం మంచి వ్యాపారం అనిపించుకోదు!

"బ్రహ్మాండంగా వుంది మ్యాచ్ - ఆఖరిక్షణం వరకూ ఉత్కంఠ - మనం గెలిచాం," లోపలికొస్తూ అన్నాను.

గదిలోని ట్యూబ్‌లైట్ స్విచ్చి వేశాను. మా కాలనీలోని ఇళ్లన్నిటికీ పట్టపగలు కూడా ట్యూబ్‌లైట్ల అవసరం వుంది.

'రాబోయే దీపావళికి మనకి పని బాగా దొరికితే, నీకో కలర్ టీవీ కొనిపెడ్తాను,' అంటూ అమ్మ మాటిచ్చింది.

'అవసరంలేదు,' అని అన్నాను. నాజోళ్లు విప్పేసి స్నానానికి తయారయాను. 'ముందు నీకో పెద్ద గ్రైండర్ అర్జంటుగా కొనాలి, చిన్న గ్రైండర్ మాటిమాటికీ కదిలిపోతుంటుంది.'

'బిజినెస్‌లో అనుకున్నదానికన్నా ఎక్కువ డబ్బు దొరికితేనే కలర్ టీవీ కొంటాను,' అందామె.

'వద్దు. ఎక్కువ డబ్బు దొరికితే, దానిని మళ్లీ బిజినెస్‌లోనే పెట్టు. పనికిరాని వస్తువులను కొనకు. ఇషాన్ వాళ్లింట్లో మ్యాచ్‌ని కలర్‌లో నేను ఎప్పుడైనా చూడగలను.'

అమ్మ గది బయటకి వెళ్లిపోయింది, నాతో వాదించటం వల్ల లాభం లేదని ఆమెకు తెలుసు. మా నాన్న లేకపోవటంవల్ల, ఇంట్లో నేను చెలాయిస్తున్న పెద్దరికాన్ని చూస్తుంటే నాకే ఆశ్చర్యం వేస్తూంటుంది. ఇష్, ఓమీలు కూడా నా ప్రతిపాదనని అంగీకరిస్తారని నా ఆశ.

ట్యూషన్లు చెప్పడం ప్రారంభించిన తర్వాత నాకు బిజినెస్ మీద ప్రేమ కలిగింది. డబ్బు చేరుతూండటం ఆశ్చర్యాన్ని కలిగించింది. డబ్బుతోపాటు కూలర్లు, సోఫాలులాటి వస్తువులే కాక, అన్నిటికన్నా ముఖ్యమైనది - గౌరవం - దొరికింది మాకు. దుకాణదార్లు మమ్మల్ని తప్పించుకోవటం మానేశారు, పెళ్లిళ్లకు మళ్లీ మా బంధువులు మమ్మల్ని పిలవసాగారు, ఇంటాయన మాయింటికి రావడం మమ్మల్ని భయాందోళనలకు గురిచేయటం మానేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా నన్ను ఉద్వేగపరిచింది - నేను డబ్బును కూడబెట్టగలుగుతున్నాను.

ఎవడికిందో పనిచేస్తే వచ్చే నెలజీతం కాదు, మరెవరో పారేసే ముష్టి కాదు! నా భవిష్యత్తు గురించి నేనే నిర్ణయం తీసుకోగలుగుతున్నాను. ఎంతమందికి చదువు చెప్పాలో, ఎన్ని గంటలు ఒక క్లాసుకి వెచ్చించాలో అంతా నిర్ణయించేది నేనే!

గుజరాతీలకు ఒక ప్రత్యేకత ఉంది, మేం వ్యాపారాన్ని ప్రేమిస్తాం. అంబావాదీలు దాన్నే అన్నిటికన్నా ఎక్కువగా ప్రేమిస్తారు. సర్వీసులో కాక మీరు వ్యాపారంలో ఉన్నారంటే మీకు ఎక్కువ గౌరవం చూపించే జనం ఇండియాలో ఒక్క గుజరాత్ రాష్ట్రంలోనే ఉన్నారు. మిగిలిన దేశం అంతా స్థిరత్వం కలిగి నెలనెలా నికరంగా జీతం అందజేసే ఉద్యోగాల గురించి కలలుగంటూ ఉంటుంది. అహ్మదాబాద్‌లో బలహీనులే సర్వీసులో ఉంటారు. అందుకే నేనో కలగన్నాను, అన్నిటికన్నా పెద్దకల, ఏదో ఒకరోజున ఒక పెద్ద బిజినెస్‌మాన్‌ని అవాలని! దానికి ఒకే ఒక అడ్డంకి - నాకు పెట్టుబడి లేకపోవడం. అయితే తాపీగా దానిని నేను సమకూర్చుకుంటాను, నా కలను సాకారం చేసుకుంటాను. ఇష్ మాత్రం భారతదేశం క్రికెట్ టీమ్‌లో ఆడాలన్న తన కలను నిజం చేసుకోలేడు, కాని ముందుగా చెప్పాలంటే అదొక తెలివితక్కువ కల. ఒక బిలియన్ జనాభా వున్న మనదేశంలో టాప్ ఎలెవన్‌లో ఒకడిగా ఉండటం అన్నివిధాలా ఒక అసాధ్యమైన కల - బేల్‌రాంపూర్ క్రికెటర్లలో ఇష్ టాప్‌లో ఉన్నప్పటికీ, వాడు టెండూల్కర్ కాడు. నాకలలో అంతకన్నా వాస్తవికత ఎక్కువ ఉంది. నేను నెమ్మదిగా ప్రారంభిస్తాను, తర్వాత నా బిజినెస్‌ను అభివృద్ధి చేస్తాను, కొన్నివేల టర్న్ఓవర్‌ను లక్షలకు, కోట్లకు, ఆ తర్వాత వందలకోట్లకు పెంచుతాను.

షవర్‌లోంచి బయటకు వచ్చాను. బట్టలు వేసుకున్నాను మళ్లీ.

"ఏమైనా తినాలనుందా?' ఎంతో తరచుగా వాడే మాటను వంటింట్లోంచి అంది మా అమ్మ.

'లేదు, ఇష్, ఓమీలతో గోపీకు వెళ్తున్నా.'

'గోపీకా? ఎందుకు? అవే నేనూ చేస్తాను. నేను నీకు యింట్లో చేసిపెట్టనివి గోపీలో ఏం దొరుకుతాయి?'

మనశ్శాంతి, నెమ్మది - అందామని అనుకున్నాను.

'ఇష్ యిస్తున్నాడు పార్టీ. నా కొత్త వ్యాపారం గురించి వాళ్లతో మాట్లాడాలని అనుకుంటున్నాను.'

'అయితే ఇంజనీరింగ్ ప్రవేశపరీక్షలు మళ్లీ రాయవన్నమాట,' అంది మా అమ్మ వంటింట్లోంచి బయటికొస్తూ, గోధుమపిండితో నిండిన చేతులు ఎత్తి, 'పరీక్షలకోసం తయారవడానికి ఓ సంవత్సరం తీసుకో. కొంతకాలం ట్యూషన్లు తీసుకోవడం మానేయి, మన దగ్గర యిప్పుడు డబ్బుంది,' అంది.

కొన్ని లక్షల విషయాలలో మా అమ్మ అపరాధభావంతో ఉంటుంది, ఒక మంచి ఇంజనీరింగు కాలేజీ వరకు నేను వెళ్లలేకపోయానన్నది వాటిలో ఒకటి. ట్యూషన్లు చెప్పటం, మా అమ్మ బిజినెస్‌లో సాయపడటంతో ప్రవేశపరీక్షలకు చదువుకోవటానికి తగినంత సమయం ఉండటం లేదు. ఐఐటీకిగాని లేక మరేవైనా మంచి విద్యాసంస్థలకుగాని వెళ్లలేకపోయాను. కచ్‌లో మారుమూలనున్న ఒక కాలేజీలో సీటు సంపాదించగలిగాను, కాని దానికోసం నాకు ట్యూషన్లలో వచ్చే ఆదాయం, నా స్నేహితులు, నానాపార్క్‌లో నా క్రికెట్ ఆటలు, ముఖ్యంగా మా అమ్మను వదులుకోవలసినంత గొప్పదేం కాదు అది. నేను దాని గురించి పెద్దగా బాధపడటం లేదు. అదొక సరైన పనిలా నాకనిపించలేదు. ట్యూషన్లు చెప్తూ, బిజినెస్ గురించి ఒకపక్క ఆలోచిస్తూ యిక్కడే అందావాద్ యూనివర్శిటీలో మ్యాథ్స్ ఆనర్స్‌ను నేను చేయొచ్చు. కచ్ కాలేజీలో చదివితే ఉద్యోగం దొరుకుతుందన్న గ్యారంటీ కూడా లేదు!

'అమ్మా, నాకు ఇంజనీరు అవాలని లేదు. నా మనస్సంతా వ్యాపారం మీదే ఉంది. అంతేకాదు, కాలేజీలో రెండేళ్లు యిప్పటికే చదివాను. మరో సంవత్సరం అయిపోతే నేను గ్రాడ్యుయేట్‌ని అవుతాను.'

'ఔను, కాని ఒక మ్యాథ్స్ గ్రాడ్యుయేట్‌కి ఉద్యోగం ఎవడిస్తాడు?'

అది నిజమే. ఆర్థికపరంగా చూస్తే, మ్యాథ్స్ ఆనర్స్ ఒక తెలివితక్కువ కోర్సు.

'అది సరేలే. ఒక డిగ్రీ కావాలనుకున్నాను. అట్టే చదవకుండానే దానిని సంపాదించగలను,' అన్నాను. 'నేనొక బిజినెస్‌మాన్‌నమ్మా. నేను దానిని మార్చలేను.'

మా అమ్మ నా రెండు బుగ్గలను సాగదీసింది. పిసికిన పిండి నా మొహానికి అంటుకుంది.

'ఎలా జరిగితే అలా జరగనీ. నువ్వెప్పుడూ ముందు నా కొడుకువే!'

నన్ను కౌగలించుకుంది. ఆవిడ అలా చెయ్యటం నాకు అసహ్యం. భావోద్వేగంకన్నా భావోద్వేగాన్ని ప్రదర్శించటాన్ని నేను అసహ్యించుకుంటాను.

'నేనిక వెళ్లాలి.'

*

'అది నీ పదో చపాతీ,' అన్నాడు ఇష్, ఓమీతో.

'తొమ్మిదోది. ఎవడికి పట్టింది? ఇది బఫే కదా! ఆ నెయ్యి యిలా అందిస్తావా?'

'అంత తిండి నీ ఒంటికి మంచిది కాదు,' అన్నాడు ఇష్.

'రెండువందల పుష్‌అప్‌లు,' అన్నాడు ఓమీ. 'నానాపార్కులో పది రౌండ్లు, బిట్టూ మామయ్య యింట్లోని జిమ్‌లో ఒక గంట, యిలా ప్రతీరోజూ నువ్వు నాలా చేశావంటే, నువ్వు ఎంత తిండైనా హరాయించుకోగలవు – ఎటువంటి ఆందోళన లేకుండా.'

ఓమీలాంటి కస్టమర్ల వల్ల ఎవరికీ పెద్ద లాభాలుండవు. గోపీకి వాడివల్ల డబ్బు చేసుకోవడం వీలుకాదు.

"ఆమ్‌రస్ (మామిడిపండు రసం), రస్‌మలాయ్, థ్యాంక్స్" అన్నాడు ఓమి వెయిటర్‌తో. నాకు కూడా అదే తెమ్మని తలాడిస్తూ సైగ చేశాను.

'ఇంతకీ ఏమిటి సంగతి? చెప్పు, వింటాను,' అన్నాడు ఇష్, మామిడిపళ్ల రసం ఆఖరి చెంచా తీసుకుంటూ.

'ముందు నీ తిండి కానీయ్. టీ తాగుతూ మాట్లాడుకుందాం,' అన్నాను. జనం కడుపు నిండాక అట్టే వాదనలు పెట్టుకోరు.

'టీకి నేను డబ్బులు యివ్వబోవటం లేదు. నా పార్టీ ఒక్క థాలీ వరకే,' అంటూ ఇష్ అభ్యంతరం తెలిపాడు.

'టీ డబ్బులు నేనిస్తానులే,' అన్నాను.

'గాబరాపడకు, ఊరికే జోక్‌కి అలా అన్నాను. ఎక్కౌంట్సుగాడు జోక్ కూడా సరదాగా తీసుకోడు. అవునా, ఓమీ?'

ఓమీ నవ్వాడు.

'ఏమైతేనేం..అబ్బాయిలూ, నేను చెప్పేది యివాళ మీరంతా వినాలి. ఇక నన్ను ఎకౌంట్స్‌గాడూ అని పిలవడం మానండి.'

టీకి ఆర్డరిచ్చాను, వెయిటర్ ప్లేట్లు తీసేస్తుండగా.

'నేను ఈ విషయంలో సీరియస్, ఇష్. నీ జీవితంలో నువ్వేం చెయ్యాలనుకుంటున్నావు? మనం యింకా చిన్నపిల్లలేం కాం,' అన్నాను.

'దురదృష్టవశాత్తూ..' అని అంటూ ఇష్ నిట్టూర్చాడు. 'ఓకే, అయితే ఉద్యోగాలకి అప్లికేషన్లు పడేస్తాను. బహుశా ఎన్‌ఐఐటీ కంప్యూటర్ కోర్సు ముందు చేస్తాను. లేకపోతే ఒక ఇన్సూరెన్స్ జాబ్ తీసుకుంటాను, నీ ఉద్దేశం ఏమిటి?'

నేను ఇష్ మొహం చూశాను. వాడు నవ్వటానికి ప్రయత్నించాడు, కాని నాకు బాధ కనిపించింది. బేల్‌రాంపూర్ చాంపియన్ బ్యాట్స్‌మాన్ ఇన్సూరెన్స్ సేల్స్‌మాన్! నానాపార్క్‌లో వాడు కొట్టే బౌండరీలకు బేల్‌రాంపూర్‌లోని కుర్రాళ్లంతా చప్పట్లు కొట్టేవారు. కాని యిప్పుడు.. తనకి పెద్ద భవిష్యత్తు లేకపోవటంతో యితరుల జీవితాలకి బీమా చేయిస్తాడు.

ఓమీ నావేపు చూశాడు, నేనేదో వాళ్లకో గొప్ప అదృష్టాన్ని అందిస్తానని. వాళ్ల బాగోగులు చూసుకోవడం నాకు చికాకుగానే ఉంది.

'నేనొక బిజినెస్ ప్రారంభిద్దామని అనుకుంటున్నాను' అంటూ మొదలెట్టాను.

'మళ్లీనా,' అన్నాడు ఇష్. 'నావల్ల కాదోయ్. గతసారి మనమేం చేశాం? పళ్ల అమ్మకమా? హుఁ రోజంతా పుచ్చకాయల బరువు తూచడం నేను చేయలేను. దాని తర్వాత వచ్చిన మరో పిచ్చి ఆలోచన యిదా, ఓమీ?'

'కారు విడిభాగాలు, వాటి అమ్మకంలో చాలా లాభాలొస్తాయని చెప్పాడు వాడు,' అన్నాడు ఓమీ తన డెసర్ట్‌ను చప్పుడు చేస్తూ తింటూ.

'ఏమిటీ? రోజంతా సీటుకవర్లు తొడుగుతూండాలా! నో, థాంక్స్. అదికాక మరేదో అన్నావే – స్టాక్ బ్రోకర్! ఇంతకీ అదేం పని?' ఇష్ భుజాలెగరేశాడు.

'అయితే యింతకీ మీరేం చెయ్యదలచుకున్నారు? ఇన్సూరెన్స్ చేయించుకోండి బాబూ అని అందరినీ బతిమలాడటమా? లేకపోతే వీధిమూలల్లో క్రెడిట్ కార్డులని అమ్మటమా? ఇక ఇష్, నువ్వేమో మిలిటరీ స్కూల్ మధ్యలోనే మానేసినవాడివి,' అంటూ ఊపిరిపీల్చుకోడానికి ఆగాను. 'పన్నెండో తరగతిలో నీకు రెండుసార్లు కంపార్ట్‌మెంట్ వచ్చింది. నువ్వేమో పూజారి కాగలవు, ఓమీ, కాని మా సంగతేమిటి?'

'నాకు పూజారి అవాలని లేదు,' అన్నాడు ఓమీ నిరాసక్తంగా.

'అటువంటప్పుడు, నేను చెప్పడం మొదలుపెట్టకుండానే నన్ను అడ్డుకుంటావేం? ఈసారి మీకందరికీ ఉత్సాహం కలిగించేది నాదగ్గరుంది.'

'ఏమిటది?' అన్నాడు ఇష్.

'క్రికెట్,' అన్నాను.

'ఏమిటీ?' ఇద్దరూ ఒక్కసారిగా అరిచారు.

'ఇప్పటికి దారిలోకి వచ్చారు, నేను చెప్పేదానిమీద దృష్టిపెట్టడానికి సిద్ధం అయారు. ఇప్పుడు నేను మాట్లాడొచ్చా?'

'తప్పకుండా,' ఇష్ చెయ్యి ఊపాడు.

కావాలనే నేను రెస్ట్‌రూంకి వెళ్లాను.

'కాని ఎలా?' వెనక్కు తిరిగొచ్చాక ఓమీ నన్ను ప్రశ్నించాడు. 'క్రికెట్‌షాప్ అంటే ఏమిటి?'

'నిజానికి స్పోర్ట్స్ స్టోర్! కాని బేల్‌రాంపూర్‌లో క్రికెట్‌కున్న ప్రాచుర్యం మరిదేనికీ లేదు కనక, మనం మన దృష్టంతా దానిమీదే ఉంచుదాం.'

ఇష్ మౌనంగా ఉన్నాడు, అంటే వాడు నేను చెప్తున్నది వింటున్నాడన్నమాట.

'మనది ఒక చిన్న చిల్లరదుకాణం. షాపుకోసం మనం కొంత డిపాజిట్ కట్టాలి, అది ఒక సమస్యే, అందుకే నాకు ఓమీ సాయం కావాలి.'

'నా సాయమా?' అన్నాడు ఓమీ.

'ఔను. మనం మన షాపును స్వామి దేవాలయ భవనం కాంప్లెక్స్‌లోనే ప్రారంభించబోతున్నాం – పూలదుకాణం, పూజసామానుల దుకాణం పక్కన! అక్కడ ఒక దుకాణం ఖాళీగా ఉండటం చూశాను. ఆ జాగా దేవాలయానికి సంబంధించినదే.'

'ఒక దేవాలయం ఆవరణలో క్రికెట్‌షాపా?' ప్రశ్నించాడు ఇష్.

'ఆగు...ఓమీ, నువ్వా ఏర్పాటు చెయ్యగలవా? అదిగాని వీలుకాకపోతే మన మొత్తం ప్లాన్ ఎందుకూ పనికిరాదు.'

'నీ ఉద్దేశం ఈ మధ్యనే మూతపడ్డ కుబేర్ స్వీట్‌షాపా? దేవస్థానం వాళ్లు త్వరలో దాన్ని అద్దెకీయాలనుకుంటున్నారు. అయితే సాధారణంగా వాళ్లు దాన్ని దేవాలయ కార్యకలాపాలకు సంబంధించిన వారికి మాత్రమే యిస్తుంటారు,' అన్నాడు ఓమీ.

'నాకు తెలుసు. కాని ఈ విషయంలో నువ్వు మీ నాన్నని ఒప్పించాలి, దేవాలయ ధర్మనిధిని నడుపుతోంది ఆయనే కదా!'

'ఔను, మానాన్నే, కాని షాపుల వ్యవహారాలు మాత్రం మా మావయ్య చూస్తుంటాడు. మనం అద్దె చెల్లిస్తామా?'

'ఔను,' అంటూ నిట్టూర్చాను. 'కాని వెంటనే కాదు. మనకో రెండు నెలలు అద్దె మినహాయింపు ఇవ్వాలి. అంతేకాదు, డిపాజిట్ కూడా మనం చెల్లించలేం.'

'నేను మా అమ్మద్వారా వెళ్లాలి,' అన్నాడు ఓమీ. గుడ్, వాడి బుర్ర పనిచేస్తోంది.

'మళ్లీ అడుగుతున్నందుకు ఏమీ అనుకోకు – గుడి ఆవరణలో క్రికెట్‌షాప్ పెడితే, మన దగ్గర ఎవడు కొంటాడు? కీర్తనలకొచ్చే డెబ్బైఏళ్ల ఆంటీలా మన దగ్గర బ్యాట్లు కొనేది?' అంటూ వెక్కిరించాడు ఇష్.

వెయిటర్ ఖాళీ టీకప్పులు తీసేసి, బిల్లు యిచ్చాడు. గోపీకున్న ఆనవాయితీ ప్రకారం రెండునిమిషాల్లో మేం రెస్టారెంటు బయటకి వెళ్లిపోవాలి.

'మంచిప్రశ్నే! దేవాలయంలోపల క్రికెట్‌షాప్ వింతగానే వుంటుంది. కాని ఒక విషయం ఆలోచించారా – బేల్‌రాంపూర్‌లో ఎక్కడైనా స్పోర్ట్స్ షాపంటూ ఉందా?'

'నిజానికి లేదు. కనీసం బంతులు కూడా దొరకవు. ఎల్లిస్ బ్రిడ్జ్‌లో ఒకటుంది. అంతకన్నా దగ్గర్లో ఎక్కడా లేదు,' అన్నాడు ఇష్.

'మరి చూశావా, అది మొట్టమొదటిది. ఇక రెండోది, దేవాలయం అనేది ఒక కుటుంబం అంతా వచ్చే స్థలం. గుడికి వచ్చిన వాళ్ల పిల్లలకి ఏం తోచదు. మరి వాళ్లెక్కడకి వెళతారంటారు?'

'ఔను, అది నిజమే!' అన్నాడు ఓమీ. 'అందుకే అంతమంది బెలూన్లు అమ్మేవాళ్లు యిక్కడ తిరుగుతుంటారు.'

'సరిగ్గా, ఇక్కడే ఇష్ అవసరం వుంటుంది. నువ్వో మంచి ఆటగాడివని జనం అందరికీ తెలుసు. మన దగ్గర కొనడానికొచ్చే ప్రతీ పిల్లాడికి నువ్వు క్రికెట్ ఎలా ఆడాలో సూచనలివ్వు. నెమ్మదిగా, మనం మంచిపేరు తెచ్చుకుంటాం.'

'సరే కానీ క్రిస్టియన్, ముస్లిం కుర్రాళ్ల సంగతేమిటి? వాళ్లు మనదగ్గరకి రారు, అవునా?' అడిగాడు ఇష్.

'మొదట్లో రారు, కాని మన షాప్ గర్భగుడి బయటే కదా. నలుగురికీ తెలిశాక, వాళ్లూ వస్తారు. ఇంకో మార్గం వాళ్లకి ఉంటే కదా?'

'మనం అమ్మబోయేవి ఎక్కడనుంచి తెస్తాం?' అడిగాడు ఇష్.

'ఆటలకు సంబంధించిన అన్ని వస్తువులు అమ్మే అమ్మకందారు వస్త్రపూర్‌లో ఉన్నాడు, ఒక నెల క్రెడిట్ మీద మనకిస్తాడు. మనకి జాగా అంటూ ఉంటే, డబ్బు మదుపుపెట్టక్కర లేకుండానే సామాన్లు తెచ్చుకోవచ్చు.'

'ఒకవేళ ఆ వ్యాపారం సరిగ్గా నడవకపోతేనో?' అడిగాడు ఇష్ సందేహిస్తూనే.

'మహా అయితే మన దగ్గరున్న స్టాకును నష్టానికి అమ్మాల్సి వస్తుంది. ఇక మిగిలినదానిని నేను ట్యూషన్లలో సంపాదించినదానితో తీర్చేస్తాను. కాని అది తప్పక పనిచేస్తుంది. మీరు మీ మనస్సంతా దానిపై ఉంచి పనిచేస్తే, దానికి తిరుగులేదు.'

వాళ్లిద్దరూ మౌనంగా ఉండిపోయారు.

'అబ్బాయిలు! ప్లీజ్... నాకు మీ ఇద్దరి సహకారం కావాలి. నిజంగా నేను ఈ బిజినెస్ చెయ్యదలచుకున్నాను. అయితే భాగస్వాములు లేకుండా నేను చెయ్యలేను. ఇది క్రికెట్,' ఇష్‌ని ఉద్దేశించి అన్నాను.

'నేను చేరుతాను,' అంటూ ఓమీ చిరునవ్వు నవ్వాడు. 'గుడిలో పూజారిని కానక్కరలేదు, ఇంట్లోంచే నా పని నేను చేయొచ్చు. అందుకే నేను నీతో కలుస్తున్నాను.'

'డబ్బు విషయం నాకు అక్కరలేదు. కేవలం క్రికెట్ మీదే నా దృష్టి ఉంచుతాను,' అన్నాడు ఇష్.

నేను చిన్నగా నవ్వాను. ఔను, వాడు మా దారిలోకి వస్తున్నాడు.

'మరి అంతేకదా. డబ్బు విషయాలు నీకు అప్పజెప్తానని అనుకుంటున్నావా? సరే, అయితే మనం అందరమూ పార్ట్‌నర్సే కదా?' నా చేతిని ముందుకు చాపాను.

ఓమీ నాచేతిమీద చెయ్యి వేశాడు, ఇష్ కూడా మాతో కలిశాడు.

'మనం ఏ పేరుతో పిలుద్దాం దాన్ని?' అడిగాడు ఓమీ ఆటోలో.

'ఇష్‌ని అడుగు,' అని చెప్పాను. ఇష్ దానికో పేరు పెట్టాడంటే, ఆ ప్రాజెక్టు మీద మరింత శ్రద్ధ చూపిస్తాడు.

'టీమ్ ఇండియా క్రికెట్ షాప్ అంటే ఎలా ఉంటుంది?' అని సూచించాడు ఇష్.

'బ్రహ్మాండమైన పేరు,' అన్నాను, ఆ సాయంత్రం మొట్టమొదటిసారి వాడు నవ్వటాన్ని చూశాను.

'మనిషికి చెరో రెండురూపాయల ఏభై పైసలయింది, అబ్బాయిలూ,' అన్నాను బేల్‌రాంపూర్ కాలనీలో ఆటో ఆగగానే.

'నాయనా ఎకౌంట్స్‌బాబూ, ఇదుగో అందుకో,' అని అంటూ ఇష్ తనవంతు డబ్బు నాకు అందిచ్చాడు.

●

# రెండు

టీమ్ ఇండియా క్రికెట్ షాప్‌ని 29 ఏప్రిల్, 2000 ఉదయం కొబ్బరికాయ కొట్టి తెరిచాం. మా ముగ్గురి తలిదండ్రులూ వచ్చారు. మా అమ్మా, ఓమీ కుటుంబం చాలా సంతోషంగా ఉండటం కనిపించింది, ఇష్ తలిదండ్రులు మాత్రం మౌనంగా ఉండిపోయారు. వాళ్లకి ఇష్‌ని ఆర్మీ ఆఫీసరుగా చూడాలని ఉందే తప్ప బేల్‌రాంపూర్‌లో దుకాణదారుగా కాదు.

"ఇంత కష్టపడి చేస్తున్నారు మీరు ముగ్గురూ. లక్ష్మీదేవి ఆశీస్సులు మీమీద కురవాలని కోరుకుంటున్నాను," అంది ఓమీ వాళ్లమ్మ వెళ్లిపోయేముందు.

కొద్దిసేపటికి ఇరవై అడుగులు పొడుగు పది అడుగులు వెడల్పున్న మా కొట్లో మేం ముగ్గురమే మిగిలాం.

"కౌంటర్ బల్లని లోపలికి లాగు, లేకపోతే షట్టర్ మూసుకోదు,' అని అరిచాడు ఇష్, ఓమీ మీద. భారీగా ఉన్న ఆ కౌంటర్‌ని ఒక్క అంగుళం లోపలికి కదిపేసరికే ఓమీ నుదుటికి చెమట పట్టింది.

నేను పదోసారి కొట్టు బైటికి నడిచి, బోర్డుని చూడటానికి రోడ్డు దాటాను. బోర్డు వెడల్పు ఆరడుగులు, ఎత్తు రెండడుగులూ. దాన్ని మేం నీలం రంగుతో పెయింట్ చేశాం - ఇండియన్ టీమ్ రంగులో. మధ్యలో 'టీమ్ ఇండియా క్రికెట్ షాప్' అన్న అక్షరాలు భారతదేశ పతాకం రంగుల్లో ఉన్నాయి. షాహ్‌పూర్‌లో ఉండే పెయింటర్ ఉత్సాహంతో టెండూల్కర్, గంగూలీ మొహాలను ఫ్రీగా దానిమీద చిత్రించాడు. గంగూలీకి కొద్దిగా మెల్ల వుంటే, టెండూల్కర్ పెదాలు తేనెటీగ కుట్టినట్టు కనిపిస్తున్నాయి, కాని అదంతా ఆ బోర్డుకున్న ఆకర్షణను పెంచింది.

'అదెంతో అందంగా ఉంది,' అన్నాడు ఓమీ, బోర్డుకేసి చూస్తున్న నా దగ్గరకొచ్చి.

మా మొట్టమొదటి కస్టమర్ మధ్యాహ్నం 12కు వచ్చాడు. పదేళ్లలోపు కుర్రాడు మా దుకాణం ముందుకొచ్చాడు, వాళ్లమ్మ పూజకోసం పూలు కొంటుంటే. మేం ముగ్గురం రంగంలోకి వెంటనే దూకాం.

'వాడికేం కావాలో నేను అడిగేదా?' నా చెవిలో గొణిగాడు ఓమీ.

నేను వద్దని తలాడించాను. మరీ ఆత్రం చూపించడం విషమపరిస్థితికి నిదర్శనం.

ఆ కుర్రాడు టెన్నిస్ బంతులకేసి చూశాడు, కొన్నిటిని గాలిలోకి ఎగరేశాడు. బేల్‌రాంపూర్‌లో టెన్నిస్ ఎవరూ ఆడకపోయినా, పిల్లలు ఆ బంతులతో క్రికెట్ ఆడుతుంటారు.

'ఈ బంతులకు ఎంతివ్వాలి?' స్థానికంగా తయారైన బంతులవేపు వెళ్లాడా కుర్రాడు. ఈ కుర్రాడు నిస్సందేహంగా ధరలను పట్టించుకునే కస్టమరే! ఐదురకాల బంతులను నేలకేసి కొట్టి చూశాడు.

'ఎనిమిది రూపాయలు. నీకొకటి కావాలా?" అనడిగాను.

వాడు తలూపాడు.

'నీదగ్గర డబ్బుందా?'

'మా అమ్మ దగ్గరుంది,' అని జవాబిచ్చాడు.

'మీ అమ్మ ఎక్కడున్నారు?'

'అదుగో' అంటూ. గుళ్లోని దుకాణాలకేసి చూపించాడు. వాడు కిందకి విసిరేసిన బంతులను అందుకొని వాటిని బుట్టలో వేశాను.

వాళ్లమ్మ పరిగెత్తుకుంటూ మా షాపులోకి వచ్చింది.

'ఇక్కడున్నావా సోనూ, వెధవకానా,' అంటూ వాడి భుజంపట్టి లాగుతూ బయటకు తీసుకెళ్లిందామె.

'మమ్మీ, బాల్' అని మాత్రం వాడు కొనాలని ముచ్చటపడ్డదాన్ని గురించి అనగలిగాడు.

'మీరేం గాబరాపడద్దు, చూస్తూండండి, మనం అమ్ముతాం,' అని నా వ్యాపార భాగస్వాములతో అన్నాను.

తర్వాత మేం మా మొట్టమొదటి అమ్మకం చేశాం. బ్రాండెడ్ బట్టలు వేసుకున్న ఇద్దరు అన్నదమ్ములు మా షాపులోకి అడుగుపెట్టారు.

'ఈ టెన్నిస్ బంతులు ఎలా అమ్ముతున్నారు?' అని అడిగాడు ఒక కుర్రాడు.

'యారో అయితే ఎనిమిది, లోకల్ బాస్కెట్‌లోవి ఆరు,' అన్నాడు ఇష్.

ఆ కుర్రాళ్లు లోకల్ బాస్కెట్ వేపు వెళ్లారు. బంతిని నేలకు కొట్టటం మళ్లీ మొదలవగానే నాగుండె రోదించింది.

'మీరు క్రికెట్ ఎక్కడ ఆడుతుంటారు?' అడిగాడు ఇష్ వాళ్లని.

'శాటిలైట్,' ఇద్దర్లోకి పెద్దవాడు అన్నాడు.

శబర్మతినదికి ఆవలివైపున్న చుట్టుపక్కల ప్రాంతంలో శాటిలైట్ ఉంది, అది బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం.

'మీరీ పాతబస్తీలో ఏం చేస్తున్నారు?' అడిగాడు ఇష్.

'మేం గుడికి వచ్చాం. ఈ రోజు మా హర్ష్ అన్నయ్య పుట్టినరోజు,' యిద్దరిలోకి చిన్నవాడు అన్నాడు.

మేం రియల్‌ఎస్టేట్ గోల్డ్ కొట్టేశామని గ్రహించాను. ఇది ప్రాచీన దేవాలయం, కొత్త నగరం నుంచి కూడా దీనికి వస్తూంటారు. ఇక అది పుట్టినరోజయితే జేబులు ఖాళీ అయే అవకాశం తప్పక ఉంటుంది.

"బ్యాట్లు చూడాలనుందా మీకు?' క్యాష్ కౌంటర్ దగ్గరనుంచి అడిగాను.

కుర్రాళ్లు తలలు అడ్డంగా ఆడించారు.

ఇష్ మావేపు తిరిగి మాట్లాడొద్దని సంజ్ఞ చేశాడు.

'హ్యాపీ బర్త్‌డే, హర్ష్, నువ్వు బౌలర్‌వా, బ్యాట్స్‌మాన్‌వా?' అడిగాడు ఇష్.

హర్ష్, ఇషాన్ వేపు చూసాడు. ఒక ఎదిగిన వ్యక్తి ఒక పదకొండేళ్ల కుర్రాడిని వాడొక బౌలరా లేక బ్యాట్స్‌మానా అని అడగటం ఒక గొప్ప గౌరవం, ఆ విషయం గురించి తను ఆలోచించకపోయినప్పటికీ దాని అర్థం ఆ కుర్రాడికి ప్రత్యేక శిక్షణ పొందే అర్హత తనకు కలిగిందని.

'నేను... నేను బ్యాట్స్‌మాన్‌నే,' అన్నాడు హర్ష్.

'ఎదురుదాడి చేస్తావా లేక బాల్‌ని అడ్డుకోడానికి ప్రయత్నిస్తుంటావా?' అడిగాడు ఇష్, ఈఎస్‌పీఎన్ చానెల్ కోసం టెండూల్కర్‌ని ఇంటర్వ్యూ చేస్తున్నట్లు.

'ఏమిటీ?' అన్నాడు హర్ష్.

'షాట్లు కొట్టడం యిష్టమా?' అడిగాడు ఇష్. అదంటే ఏ కుర్రాడికి యిష్టం ఉండదూ? హర్ష్ తలూపాడు.

'నువ్వు క్రీజులో ఎలా నిలబడతావో చూపించు,' అడిగాడు ఇష్. నావేపు తిరిగి బ్యాట్ యిమ్మని అడిగాడు. క్రికెట్ బ్యాట్లున్న వేపుకి వెళ్లాను. లా గార్డెన్‌లో బ్యాట్లు సరఫరా చేసే ఒక కాశ్మీరీ అతని దగ్గరనుంచి వాటిని కొన్నాను. ఆ కుర్రాడికి సరిగ్గా సరిపోయే బ్యాట్ సైజున్న దాన్ని అందుకున్నాను. సైజు ఆరు, ఖరీదు రెండువందలు. నిజానికి అది టాప్ కాకపోయినా, ఇక్కడ అమ్మకానికి ఉన్నవాటిలో అదే అత్యుత్తమంగా మాకు అనిపించింది.

మా షాపు ముందున్న ఖాళీజాగాలో హర్ష్ తన పద్ధతిలో నిలుచున్నాడు. ప్రతీ కుర్రాడిలాగే, నిల్చున్నప్పుడు తన బరువంతా బ్యాట్‌మీద వేస్తూ వాలాడు. ఇష్ ముందుకెళ్లి సున్నితంగా వాడిని నిటారుగా నిలబెట్టాడు. మణికట్టులను పైకెత్తి, తన బరువును రెండు కాళ్లపైన సమానంగా పడేటట్టు చూడమని వాడికి చెప్పాడు.

'బంతిపై నువ్వు ఎప్పుడు దాడి చెయ్యాలనుకున్నా, ముందున్న కాలుని వాడు, ముందుకు జరుగు, కాని వెనకకాలు విషయం మరవకు. అదే నీకు ఆధారం, నిన్ను నిలబెట్టి ఉంచేది. టెండూల్కర్‌ని గమనించు, ఆయనెప్పుడూ ఒక కాలుని దృఢంగా నేలకానించి ఉంచుతాడు.'

భక్తిపూర్వకమైన భయంతో నిండిపోయిన హర్ష్ గాలిలో బంతిని కొడుతున్నట్టు కొద్దిసార్లు నటించాడు.

'నాకు కూడా కొన్ని టిప్స్ ఇవ్వరూ?' అంటూ చిన్న కుర్రాడు అరిచాడు.

'ముందు నేను, చిన్నూ,' అన్నాడు హర్ష్.

ఇష్, చిన్నూవేపు తిరిగాడు. 'నువ్వేమిటి, చిన్నూ?'

'ఆల్‌రౌండర్‌ని,' టక్కున అన్నాడు చిన్నూ.

'గ్రేట్. ఏదీ నువ్వు బౌలింగ్‌లో బంతి ఎలా పట్టుకుంటావో చూపించు.'

వాళ్ల తల్లిదండ్రులు చివరికి మా షాపును చేరుకున్నారు. గుడిలోకి వెళ్లే సమయం దగ్గ పడింది.

'మమ్మీ, నాకా బాల్ కావాలి,' అన్నాడు చిన్నూ.

'ఎంత?' అడిగింది వాడి అమ్మ.

'ఆరురూపాయలు,' అన్నాడు ఇష్.

ఇరవై రూపాయల నోటిస్తూ రెండు బంతులు యివ్వమని ఆమె నాతో అంది.

'నీ దగ్గర బ్యాట్ ఉంది కదా.'

'మమ్మీ, ఇది నేను నిలుచునే పద్ధతికి నా దగ్గర ఉన్న దానికన్నా బావుంది. ప్లీజ్.' అంటు హర్ష్ మళ్లీ ఒక పోజిచ్చాడు. తను నేర్చుకున్న పాఠాన్ని ఈసారి మెరుగుపరిచాడు. కాని వాళ్ల వాడిని పట్టించుకోలేదు.

'ఇదెంత?' అడిగిందామె.

'రెండువందల రూపాయలు,' అన్నాను.

'చాలా ఖరీదు! వద్దు, హర్ష్, మనకీ బ్యాట్ అక్కరలేదు.'

'నా పుట్టినరోజుకి బహుమతి కొనివ్వవూ, మమ్మీ, ప్లీజ్.' అంటూ హర్ష్ ప్రాధేయపడ్డాడ

'అలాగే బాబూ, కానీ గుడిలోని ఈ షాపులో ఎందుకు? పాతబస్తీలో వస్తువుల నాణ్య అంత బావుండదు. మనం నవరంగ్‌పురా మార్కెట్‌కి వెళ్దాం ఏం!'

'ఇది ఎక్సలెంట్ క్వాలిటీ, ఆంటీ! మేం కాశ్మీరీ సప్లయర్ల దగ్గరినుంచి కొనుగోలు చేస్తా నా మాట నమ్మండి,' అన్నాడు ఇష్.

'ఆంటీ' మావేపు అనుమానంగా చూసింది.

'ఈ ప్రాంతంలోని అన్ని మునిసిపల్ స్కూళ్ల జట్టుకు నేను కెప్టెన్‌ని, ఆంటీ. దగ్గరుం ఈ బ్యాట్లని ఎంపిక చేశాను,' అన్నాడు ఓమీ మనస్ఫూర్తిగా తన తండ్రి ప్రార్థనలు చేసేటంతగ

'ప్లీజ్, మమ్మీ,' అంటూ హర్ష్ వాళ్లమ్మ చీరకొంగును గుంజాడు. అలా లాగటంతో, వా అమ్మ తన పర్సు తెరిచి, రెండువందల రూపాయల నోట్లని బయటకి తీసింది.

పనయింది. ఆనాటి డీల్ ముగిసింది. ఆ బ్యాట్‌కి మేం చెల్లించింది నూటఅరవై, అం లాభం నలభై, మనస్సులోనే ఆశ్చర్యపోయాను.

'గుడ్‌బై, ఛాంపియన్,' ఇష్ హర్ష్‌వేపు చెయ్యి ఊపాడు.

'నా హాపీబర్త్‌డేన మీ షాపుకొస్తాను మళ్లీ,' అన్నాడు చిన్నూ.

'యెస్, నీకు తిరుగులేదు, ఇష్,' అన్నాను.

ఆ కుర్రాడు త్వరగా నేర్చుకుంటాడు. ప్రాక్టీసు చేస్తే బాగా ఆడగలడు. కాని వాడు పదోక్లాసుకి రాగానే వాళ్లమ్మ చదువుకోమని వేధిస్తుంది. ఇక పుస్తకాలు ముందువేసుకుని డెస్క్ ముందు కూర్చోవడమే వాడికి మిగులుతుంది,' అన్నాడు ఇష్.

'అంత నిరాశపడకోయ్,' అన్నాను. 'మనకి బ్యాట్ మీద నలభై, రెండుబంతుల మీద నాలుగు రూపాయల లాభం వచ్చింది. నలభైనాలుగు రూపాయల లాభంలో వున్నాం, సర్.'

కొంత మిఠాయి, మరో రెండు బంతులను తర్వాతి రెండుగంటల్లో అమ్మాం. ఆరోజు మొత్తం లాభం ఏభై రూపాయలు. బ్యాట్లను, బాల్‌బాస్కెట్లను షాపులోకి తీసుకెళ్లి ఉంచాం, సాయంత్రం ఏడుగంటలకి షాపు మూసేశాం, అప్పటికి గుడిలో పూజ అయిపోయింది. మా షాపు ప్రారంభోత్సవాన్ని సెలబ్రేట్ చేసుకోడానికి ఒక చనా-బటూరా దుకాణానికి వెళ్లాం, ప్లేటు నాలుగురూపాయలు, ఆ ఖర్చు మా బిజినెస్‌కయే ఖర్చుకింద చూపాను.

'నేను యింటికేమైనా డబ్బు తీసుకెళ్లగలనా? నా మొదటి జీతం కింద నిజంగా మా అమ్మకి యివ్వాలనుంది,' అన్నాడు ఓమీ, వేడివేడిగా ఉన్న బటూరాతోపాటు పచ్చిమిరపకాయ సగానికి కొరుకుతూ.

'ఆగండి, ఇది నిజమైన లాభం కాదు, ఇది చందా. ముందు మనం అద్దె డబ్బు సంపాయించాలి, ఆ తరవాత చూద్దాం,' ఖాళీప్లేటును వెనక్కిపెడుతూ అన్నాను, 'కంగ్రాట్స్, బోయ్స్, మనం బిజినెస్‌లోకి దిగాం.'

### మూడునెలల తర్వాత

'ఎనిమిదివేల మూడు, నాలుగు, ఐదువందలు,' అన్నాను క్యాషియర్ బాక్స్ ఖాళీచేస్తూ. 'అద్దెపోగా మొదటి మూడు నెలల్లో మనకు వచ్చిన లాభం. పరవాలేదు, మరీ అంత ఘోరం కాదు.'

నేనెంతో సంతోషించాను. సరైన సమయంలోనే మేం మా షాపుని ప్రారంభించాం. వేసవి సెలవులు మొదలయాయి, దక్షిణ ఆఫ్రికా మీద భారత్ విజయం సాధించింది. ఎంతో టైము మిగిలిపోయివున్న కుర్రాళ్లు, దేశభక్తి నిండివున్నవాళ్లు టీమ్ ఇండియా క్రికెట్ షాప్ ముందు, వాళ్లకి పాకెట్‌మనీ దొరికిన రోజున గుమికూడసాగారు.

కొందరు డబ్బుల్లేకుండానే వచ్చేవారు - ఇష్‌ని కలవడంకోసం వాడిచ్చే క్రికెట్ టిప్స్ కోసం. నేను అభ్యంతరం పెట్టలేదు, ఎందుకంటే దానివల్ల మా సమయం యిట్టే గడిచిపోయేది.

మేం పొద్దున్న తొమ్మిదినుంచి సాయంత్రం ఏడుదాకా షాపు తెరిచివుంచేవాళ్లం, రోజుకి ఇరవైమంది కస్టమర్లని అనుకున్నా, గంటకి యిద్దరు మాత్రమే ఉండేటట్లు అయింది.

'అయితే యిప్పుడు మావాటా మాకు దొరుకుతుంది కదా!' అన్నాడు ఓమీ ఉత్సాహంగా.

డబ్బును నాలుగు దొంతరలుగా పేర్చాను. మొదటి మూడు భాగాలలో ఒక్కొక్కదానిలో పదిహేనువందల రూపాయలున్నాయి – మేం ఒక్కొక్కరం మా ఇళ్లకి తీసుకెళ్లేది. ఇక మిగిలిన నాలుగువేలు బిజినెస్ కోసం ఉంచాను.

'అలా ఎందుకు ఉంచడం? అలా ఉంచాల్సిన అవసరం ఏముంది?' అంటూ ప్రశ్నించాడు ఇష్, ఒకపక్క ఓమీ ఆనందంగా తన నోట్లు లెక్కపెట్టుకుంటుంటే.

'ఇష్, మనం కొంత డబ్బును నిలువ ఉంచుకోవాలి, మన స్టోరుని మరింత మెరుగ్గా చేసుకోవలసి రావచ్చు. ఇప్పుడున్న దానికన్నా మెరుగైన గ్లాస్‌కౌంటర్ టాప్, లేక మంచి లైటింగ్? నీకక్కరలేదా?'

ఇష్ తలాడించాడు.

'మనకి తప్పకుండా అవి కావాలి. అంతేకాక... ఈ బిజినెస్‌ని యింకా పెంచే ప్లాన్లు నాకున్నాయి,' అన్నాను.

'ఏమిటీ?'

'నవరంగ్‌పురా కూడలిలో ఒక కొత్త షాపింగ్ మాల్‌ని కడుతున్నారు. మనం ముందుగా బుక్ చేసుకుంటే, షాపు అద్దెలో డిస్కౌంటు మనకిస్తారు.'

'అద్దెకా? కాని మనదగ్గర ఒక షాపుంది కదా,' అన్నాడు ఇష్ అయోమయం, విసుగు ప్రదర్శిస్తూ.

ఇష్ ఎందుకు గొణుగుతున్నాడో నాకు తెలుసు. షాపులోకి ఒక టీవీ కొనాలనుంది వాడికి. షాపులో ఖాళీగా ఉన్నప్పుడు రేడియోలో క్రికెట్ మ్యాచ్‌లను వినడం వాడికి సరదాగా లేదు.

'లేదు ఇష్, సరైన షాపు... వయసులో ఉన్న జనం అంతా ఆడంబరంగా కనిపించే మాల్స్‌లో షాపింగ్‌కు యిష్టపడతారు. భవిష్యత్తు అందులోనే వుంది. మన షాపులో వ్యాపారం బాగానే జరుగుతోంది, కాని మనం అభివృద్ధి సాధించలేం – నగరంలోని ఒక కొత్త స్థలంలోకి మారిందాకా.'

'నాకిక్కడే బావుంది,' అన్నాడు ఓమీ. ఇది మన ఇరుగుపొరుగు. మనం యిక్కడ అమ్మే వాటిని నానాపార్కులో పిల్లలు వాడతారు.'

'నాకీ చిన్నషాపు తృప్తినివ్వలేదు. నేను మాల్‌లో స్టోరు ప్రారంభిస్తాను. వచ్చే సంవత్సరానికల్లా మరో స్టోరు వుంటుంది. బిజినెస్‌లో నువ్వు పెరగకపోతే, నువ్వు నిలవనీరు అయిపోతావు.'

'మరో షాపా? ఎందుకు? మనం అంతా కలిసి పనిచెయ్యటం లేదా?' అడిగాడు ఓమీ.

'అది గోవిందు పనికిమాలిన ఆలోచన. మనం యిప్పుడే మొదలుపెట్టాలి, వాడు అప్పుడే అంబానీ అయిపోవాలని ఆశపడుతున్నాడు. ఒక టీవీని మనం కొనుక్కోలేమా?' అన్నాడు ఇష్.

'మనం ముందుగా నాలుగువేలు చెల్లిస్తే షా ఎలక్ట్రానిక్స్ వాడు టీవీని వాయిదాలపద్ధతిమీద మనకిస్తాడు.'

'ఉహూం లాభం లేదు. బిజినెస్ కోసం నాలుగువేలు విడిగా నిలవవుంచవలసిందే.'

'సరే, బిజినెస్ కోసమే టీవీ అనుకోకూడదూ?' అన్నాడు ఇష్.

'అనుకోవచ్చు, కాని అది జీవంలేని ఆస్తికింద వస్తుంది, ఎందుకంటే అది మనకు డబ్బు సంపాయిచ్చి పెట్టదు. మనం ఎంతో దూరం పోవాలి. నోటు పుస్తకాలూ, పెన్సిళ్లూ షాపులో ఉంచడానికి ఇష్ అనుమతించడు...'

'ఇది స్పోర్ట్స్ స్టోర్ అని నేనంటున్నాను. ఇక్కడకి వచ్చే కుర్రాళ్లు చదువుల గురించి ఆలోచించటం నాకిష్టంలేదు.'

ఇష్, నేనూ యింతకుముందే దీనిగురించి వాదించుకున్నాం. ఒక సులభమైన అవకాశం నాకు కనిపించింది, కాని ప్రతీసారి ఇష్ అభ్యంతరం తెలుపుతున్నాడు.

'ఓకే, మనం ఒకలా చెయ్యచ్చు,' అన్నాడు ఇష్. 'నోటుపుస్తకాలు-టెక్స్ట్‌పుస్తకాలు మాత్రం కాదు, గుర్తుంచుకోండి – కేవలం నోటుపుస్తకాలు ఉంచనిస్తాను. కాని మనం ఒక టీవీ కొంటున్నాం. మ్యాచ్‌లను నేను చూడాలి. నాకేం అక్కరలేదు, ఇదుగో నా పదిహేనువందలు.' అంటూ తన వాటా డబ్బు నాముందుకు విసిరేశాడు.

ఓమీ కూడా తన వాటా గిరవాటేసాడు. ఎప్పటిలాగే, నేను కూడా మూర్ఖులముందు లొంగిపోయాను.

'ఓకే, కాని మనం ఆదాయాన్ని పెంచాలి. మన తర్వాతి త్రైమాసిక లక్ష్యం ఇరవైవేల రూపాయలు.'

టీవీ బ్రాండ్ల విషయం చర్చిస్తూ వాళ్లు నన్ను పట్టించుకోలేదు. నేను తల అడ్డంగా ఆడించాను. రాబడి పెంచడానికి అవలంబించబోయే వ్యూహాన్ని వివరించాను.

'నువ్వు కోచింగ్ క్లాసులు తీసుకుంటావా?' అడిగాను ఇష్‌ను.

'ఏమిటీ?'

'నువ్విచ్చే క్రికెట్ టిప్స్ అంటే పిల్లలు పడిచస్తారు. కొంతడబ్బు తీసుకుని నువ్వు క్రికెట్‌లో కోచింగ్ ఎందుకు యివ్వకూడదూ?'

'నేనా? నాకంత బాగా తెలీదు. అయినా ఎక్కడ? ఈ గుడిలోనా?'

'కాదు, పాడుపడిన ఎస్‌బీఐ కాంపౌండులో కోచింగ్ యిద్దాం.'

'ఎందుకు? మనం కావలసినంత సంపాదించటం లేదా?' అన్నాడు ఓమీ.

'మనం సంపాదించేది ఎప్పుడూ సరిపోదు. మూడునెలలకి ఒకసారి ఏభైవేలు రాబడి రావాలని నాకుంది. ఓమీ, నువ్వు కుర్రాళ్లకి ఫిట్‌నెస్‌లో శిక్షణ యియ్యి.'

'అయితే మనకింకా పని...మరి నీ సంగతి?' అడిగాడు ఇష్.

'మ్యాథ్స్ ట్యూషన్లు మళ్లీ మొదలెట్టబోతున్నాను.'

'ఇక్కడా?'

'ఔను. కొన్ని యిక్కడ కాని లేదా ఎస్‌బీఐ కాంపౌండులో కాని, మీరు క్రికెట్‌లో కోచింగ యిస్తున్నప్పుడు.'

ఓమీ, ఇష్ నాకేసి చూశారు – ఈ ప్రపంచంలో అన్నిటికన్నా ఎక్కువ ఆకలిమీదున్న సొరచేపను చూస్తున్నట్లు.

'కమాన్ బోయ్స్, మనకో గట్టి, బలమైన వ్యాపారం ఉండేలా చూస్తున్నాను.'

'అది సరేలే. ఈ షాపు మాత్రం యమబోరింగ్‌గా ఉంది, ఇష్,' అన్నాడు ఓమీ. పిల్లలచే పుష్‌అప్స్ చేయించడానికి వాడు తహతహలాడుతున్నాడు.

'ఔను, కనీసం కొంతసేపు క్రికెట్ ఆడే అవకాశం ఉంది నాకు,' అన్నాడు ఇష్.

నావంతు పదిహేనువందలు కూడా కలిపాను. అదేరోజు మేమొక టీవీని కొనేశా ఎప్పుడూ స్పోర్ట్స్‌చానెల్ కనిపించేలా ఏర్పాటుచేశాం. చాపలూ దిళ్లూ తీసుకొచ్చి టీవీ ముంద వాటిని ఓమీ పరిచాడు. మ్యాచ్ ఉన్న రోజుల్లో ఎవడైనా కస్టమర్ వచ్చిందాకా మేము అక్క కూర్చునేవాళ్లం. రోజులు త్వరగా గడిచిపోవడంలో అది పనికొచ్చిందని నేను ఒప్పుకుంటాన

షాప్‌పైన తగిలించిన బోర్డును మార్చాను. 'టీమ్ ఇండియా క్రికెట్ షాప్' అన్నదాని క్రిం 'స్టేషనరీ, క్రికెట్ కోచింగ్, మ్యాథ్స్ ట్యూషన్లు దొరుకుతాయి' అని రాయించాను. భౌగోళికం నేను బహుముఖంగా ఎదగలేకపోయినప్పటికీ, నేను సరఫరా చేసే వాటిని మాత్ర బహుముఖం చేయగలిగాను.

●

# మూడు

బేల్‌రాంపూర్‌లో క్రికెట్ తర్వాత అందరూ యిష్టపడే మరో ఆట బ్యాడ్మింటన్. నిజానికి బ్యాడ్మింటన్ అమ్మాయిలు మాత్రమే ఆడతారు. అదొక అద్భుతమైన లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారం. షటిల్ కాక్స్‌ను తరచూ మార్చాల్సి ఉంటుంది, ర్యాకెట్లకు మళ్లీమళ్లీ వైరింగు చేయాలి, క్రికెట్ బ్యాట్లు మన్నినంత కాలం బ్యాడ్మింటన్ ర్యాకెట్లు మన్నవు.

తర్వాత వచ్చిన వారాలలో స్కూలు స్టేషనరీ అత్యధికంగా అమ్ముడుపోయింది. కేవలం కొందరు కుర్రాళ్లే ఆటలు ఆడసాగారు, కాని ప్రతీ కుర్రాడికీ నోటుపుస్తకాలు, పెన్నులూ, పెన్సిళ్లూ అవసరమయ్యాయి, వాటికి తల్లిదండ్రులు ఎప్పుడూ అడ్డుచెప్పేవారు కాదు. ఎన్నోసార్లు బంతి కొనడానికి వచ్చినవాడు నోటుపుస్తకం కొనేవాడు, అలాగే నోటుబుక్కు కోసం వచ్చి బంతిని కూడా తీసుకెళ్లేవారు. మేం అన్నీ సమకూర్చిపెట్టేవాళ్లం. త్వరలోనే సప్లయర్లు మా దగ్గరకు రాసాగారు. వాళ్ల సామాను క్రెడిట్ మీద మా దగ్గరుంచేవారు, అమ్ముడుకానివి వెనక్కి యిచ్చే పద్ధతిలో, చార్ట్‌పేపర్, ఇంకసీసాలు, భారతదేశపటాలు, నీళ్లసీసాలు,' యింకా టిఫిన్‌బాక్సులు... భారతదేశంలో విద్యార్థులకు అవసరమయే వస్తువుల పరిశ్రమ ఎంతగా వ్యాప్తి చెందిందో మీరొకషాపు ప్రారంభించాకే మీకు అర్థం అవుతుంది.

మేం క్రికెట్‌లో శిక్షణకీ, ట్యూషన్లకీ ఒకే ధర నిర్ణయించాం – నెలకి 250 రూపాయలు. మ్యాథ్స్ ట్యూషన్లకు కస్టమర్లు సులభంగా దొరికేవారు, వాటికి డిమాండు ఎక్కువ, అంటే నాకు పేరు ఎక్కువగానే ఉండేది. ఎస్‌బీఐ కాంపౌండు బిల్డింగ్‌లో పొద్దున్నపూట పాఠాలు చెప్పేవాడిని. క్రికెట్ ట్యూషన్లు కావాలని వచ్చిన యిద్దరు కుర్రాళ్లకి కూడా ఇష్ కాంపౌండులోని జాగానే వాడేవాడు, ఆ కుర్రాళ్లిద్దరూ బేల్‌రాంపూర్ మునిసిపల్ స్కూల్‌లో మంచి ఆటగాళ్లు, మూడు నెలలపాటు కోచింగు కావాలని వాళ్ల తలిదండ్రులతో పోట్లాడి మరీ చేరారు.

అయితేనేం షాపులోనే మేం ఎక్కువగా మా సమయం గడుపుతుంటాం.

'మనం గ్రీటింగ్‌కార్డులు మొదలెడ్దామా?' అని అడిగాను, ఒక సప్లయర్ మాదగ్గర మచ్చుకు వదిలివెళ్లిన ఒక ప్యాకెట్ తెరుస్తూ. ఒక కార్డుకయే ఖర్చు రెండు రూపాయలు, అమ్మే ధర ఐదు రూపాయలు, కనక కార్డులు అమ్మటంలో మంచి లాభాలున్నాయి. కాని బేల్‌రాంపూర్‌లోని జనం ఒకరికొకరు గ్రీటింగ్‌కార్డులిచ్చుకోరు.

'ఇది ఇన్‌స్వింగర్, ఇదేమో ఆఫ్‌స్వింగర్..అదిసరే, రెండువారాల్లో యిది మూడో బాల్, ఏమిటీ సంగతి, తపన్?' తరచూవచ్చే ఒక కస్టమర్‌ని అడిగాడు ఇష్. పదమూడేళ్ల తపన్

బేల్‌రాంపూర్ మునిసిపల్ స్కూల్లో చదువుతున్నాడు. వాడి వయస్సుకి వాడొక మంచి బౌలర్. క్రికెట్‌బాల్‌ని పిడికిలిలో గట్టిగా పట్టుకుని, బౌల్ చేసేటప్పుడు చేతిమణికట్టు ఎలా కదపాలో చూపించాడు.

అదే, ఆ అలీగాడు మా పాలిట ఒక పీడకలగా దాపరించాడు. వాడు కొట్టే షాట్లకు షు బంతులన్నీ పోతున్నాయి. మా స్కూల్లోకి ఎందుకు మారాడో?' గొణిగాడు తపన్, తన వేసుకున్న షార్ట్స్‌కేసి బాల్ రుద్దుతూ.

'అలీ ఎవరు? కొత్త విద్యార్థా? ఇక్కడ ఎప్పుడూ చూడలేదే?' అన్నాడు ఇష్. అందరు మంచి ఆటగాళ్లూ మా స్టోర్‌కి వస్తుంటారు. ఇష్‌కి వాళ్లందరూ వ్యక్తిగతంగా తెలుసు.

'ఔను, బ్యాట్స్‌మాన్. ఈ మధ్యనే మా స్కూల్లో చేరాడు. మీరు వాడిని చూడటానికి రావాలి వాడు యిక్కడకి రాడు, అవునా?' అన్నాడు తపన్.

ఇష్ అంగీకారసూచకంగా తలాడించాడు. మాకు ముస్లిం కస్టమర్లు లేరు, వాళ్లకి కావలసినవి కొనుగోలు చేయడానికి హిందూ కుర్రాళ్లని వాడుకుంటారు.

'క్రికెట్ ట్యూషన్లకు మాదగ్గర చేరాలనుకుంటున్నావా? నీకు ఇష్ నేర్పిస్తాడు, వాడు జిల్లాస్థాయిలో ఆడాడు,' అన్నాను. మేం అందిస్తున్న యితర సర్వీసులో వాడికి ఉత్సాహం కలిగించి వాడిని మా కస్టమర్‌గా చెయ్యదలుచుకున్నాను.

'మా అమ్మ ఒప్పుకోదు. పాఠాలు చెప్పించుకోటానికి ట్యూషన్లను మాత్రం నేను తీసుకోవచ్చని అమ్మ అంది, ఆటలలో శిక్షణకి కాదు,' అన్నాడు తపన్.

'సరేలే, వెళ్లి చక్కగా ఆడు,' అన్నాడు ఇష్, వాడి జుత్తును సవరిస్తూ.

'నువ్విది చూశావా? అందుకే భారత్ ప్రతీ మ్యాచ్ గెలవలేకపోతోంది,' అన్నాడు ఇష్ తపన్ వెళ్లాక.

ఔను, ప్రతీ మ్యాచ్ ఇండియాయే గెలవాలన్న ఒక హాస్యాస్పదమైన సిద్ధాంతం ఇష్ దగ్గరుంది. 'సర్లే, మనం గెలవక్కరలేదు. అలా గెలిస్తే ఆటలో మజాయేం వుంటుంది?' అని అంటూ క్యాష్ బాక్సు మూశాను.

'మనదేశంలో కోట్లమంది జనం ఉన్నారు. మనం ఎప్పుడూ గెలుస్తూనే ఉండాలి,' పట్టుబట్టాడు ఇష్.

'సంఖ్యాశాస్త్రం ప్రకారం అది అసంభవం.'

'ఎందుకట? ఆస్ట్రేలియాలో ఇరవైమిలియన్ల జనం ఉన్నారు, అయినా యించుమించు ప్రతీ మ్యాచ్ వాళ్లు గెలుస్తుంటారు. వాళ్లకి యాభై రెట్ల జనం మనదేశంలో అన్నారు, ఆ విధంగా వాళ్లకన్నా యాభైరెట్లు మెరుగైన ప్రతిభ మనది. అంతేకాదు, ఇండియాకున్న ఒకే ఒక ఆట క్రికెట్, మరి ఆస్ట్రేలియాలో రగ్‌బీ, ఫుట్‌బాల్, యింకా మరెన్నో ఉన్నాయి. అంచేత వాళ్ల చేతుల్లో మనం ఓడిపోయే అవకాశమే లేదు. గణాంకాలని బట్టి చూస్తే ఆస్ట్రేలియా సున్నాలు తెచ్చుకుంటూ ఉండాలి.'

'మరి అలా ఎందుకు జరగటం లేదు?' అడిగాను.

'చెప్తా, ఆ కుర్రాడిని నువ్వు చూశావుగా? తలిదండ్రులు ఎందుకూ పనికిరాని ట్రిగొనామెట్రీ, కాల్‌క్యులస్‌లను తమ పిల్లలు నేర్చుకోవటానికి ట్యూషన్లకని వేలకువేలు ఖర్చుపెడ్తారు, నేర్చుకున్న వాటిని తమ నిజజీవితంలో ఆ పిల్లలు ఎప్పుడూ ఉపయోగించరు. కాని ఆటల విషయానికొస్తే వాటిలో కోచింగ్ యిప్పించటం డబ్బు దండగ వ్యవహారం అని భావిస్తారు.'

'నువ్వేం విచారించకు, మనం రెండిటినీ ప్రోత్సహిస్తున్నాం. మన షాపులో ఆ రెండూ దొరుకుతాయి.'

'నేను బిజినెస్ గురించి మాట్లాడటం లేదు, గోవింద్. ఇదంతా నీకు డబ్బు వ్యవహారంలా నిజంగా కనిపిస్తోందా?'

'డబ్బు మంచిదే...'

'ఈ కుర్రాళ్లు, గోవింద్.. వాళ్లనోసారి చూడు, పదమూడేళ్ల కుర్రాళ్లు గర్వంగా తమ బ్యాట్లను ఎలా పట్టుకుంటారో? లేదా, మరింత బాగా బౌల్ చేయడం ఎలాగో నేర్చుకోడానికి వాళ్లు ఉత్సాహం ఎలా చూపిస్తుంటారో? నానాపార్కులో ప్రతీచిన్న మ్యాచ్ ఆడేముందు వాళ్లల్లో ఎంతో ఉత్సాహం ఉరకలు వేస్తూంటుంది. భారత్ విజయం సాధించినప్పుడల్లా, వాళ్లు ఆనందం పట్టలేక నాట్యం చేస్తుంటారు. వాళ్ల ఒక్కరిలోనే నిజమైన ఆవేశం నాకు కనిపిస్తుంది. వాళ్లతో ఉండటానికే యిష్టపడతాను.'

'అలాగే చెయ్యి,' అంటూ భుజాలెగరేసాను.

'అయితే మరో రెండేళ్లలో వాళ్లు పదోతరగతికి వస్తారు. వాళ్ల బ్యాట్లు మూలపడతాయి, ఫిజిక్స్ పుస్తకాలు చోటుచేసుకుంటాయి, వాళ్లలోని ఉత్సాహం చచ్చిపోతుంది. త్వరలోనే వాళ్లు నిరాశచెందిన పెద్దవాళ్లవుతారు.'

'అది నిజం కాదు, ఇష్. ప్రతీవాడికి, ఒక ఆవేశం కావాలి. నా ఆవేశం నాకూ ఉంది.'

'అది నిజమైతే అనేకమంది పెద్దయాక మొహాలకి గంటుపెట్టుకుని ఎందుకుంటారు? తరచూ నవ్వుతూ ఎందుకుండరు? నానాపార్కులోని పిల్లల్లా ఉత్సాహంగా ఎందుకుండరు?'

'ఇక నువ్వు మొహాన్ని గంటుపెట్టుకుని విసుక్కోటం మానేసి, షాపుని శుభ్రం చేయడంలో నాకు సాయపడతావా?' అన్నాను.

*

'ఓకే, ఓకే, మనం యివాళ బూజ్‌పార్టీ చేసుకుందాం, సరేనా?' అంటూ నవ్వాను. నేను ఒప్పుకునేదాకా, ఓమీ, ఇష్ రెండువేపులనుంచి నన్ను గట్టిగా పట్టుకున్నారు.

'మావాడు ఓమీ ఎక్కడ?' అంటూ షాపు మూసేవేళకి బిట్టూమామ లోపలికొచ్చి, మేనల్లుడిని కౌగలించుకోటానికి ముందుకెళ్లాడు. ఎర్రని మొఖమలుతో చేసిన గుడ్డలో ఉన్న స్వీట్లబాక్సు ఆయన చేతిలో ఉంది.

'ఇన్నాళ్లూ ఏమైపోయావు, మామా?' అడిగాడు ఓమీ. మేము, షాపు ప్రారంభించిన తర్వాత ఆయన మమ్మల్ని చూడటానికి ఒక్కసారి కూడా రాలేదు.

'పరేఖ్‌గారితో గుజరాత్ అంతా తిరిగొచ్చాను. ఏం అనుభవం! ఇదుగో, ఈ సెనగపిండి లడ్డూలు కొన్ని తీసుకోండి, బరోడానుంచి యిప్పుడే వచ్చాయి,' అన్నాడు బిట్టూమామ. నేను ఒక ఫ్రూటీ పంపమన్నాను. ఇష్ బయట స్టూల్స్ వేస్తే, మేం వాటిపైన కూర్చున్నాం. నేనొక లడ్డూని చేతిలోకి తీసుకున్నాను.

"అరె, ఇదేమిటి ఓమీ? చెప్పులు వేసుకుని ఉన్నావా?' బిట్టూమామ కళ్లు కాటికతో దిద్ది ఉన్నాయి. నుదుటిమీద మధ్యలో ఎర్రని తిలకం దిద్దుకున్నాడు.

'మామా?' అరిచాడు ఓమీ. నేను నా పాదాలకేసి చూశాను. నకిలీ రీబక్ చెప్పులు వేసుకుని ఉన్నాను. ఇష్ తన పాత స్నీకర్జ్ (చప్పుడు చేయని) జోళ్లు తొడుక్కుని ఉన్నాడు.

'మీ దుకాణం ఒక దేవాలయ ఆవరణలో ఉంది, నువ్వు చెప్పులు వేసుకుని ఉన్నావా? అదీ ఒక బ్రాహ్మణ పూజారి కొడుకువి, అయుండి?'

'మామా, కమాన్, ఇది గుడిలో లేదు, బయటవుంది. మిగిలిన దుకాణాదారులు...'

'తక్కిన దుకాణాదారులు ఎందుకూ కొరగాని బనియాలు, అయితే నువ్వు వాళ్లలాగే ఉంటావా? షాపు తెరిచేముందు ప్రతీ ఉదయం పూజ చేస్తున్నావా, లేదా?'

'చేస్తున్నాను, మామా,' తడుముకోకుండా అబద్ధం చెప్పాడు ఓమీ.

'మీరూ చేస్తున్నారు కదూ,' అన్నాడు మామ. ఇష్‌నీ నన్నూ ఉద్దేశించి. 'మీరు హిందూ కుర్రాళ్లు. ఎంతో పవిత్రమైన స్థలంలో మీ దుకాణం వుంది. కనీసం మీ జోళ్లని తీసేయండి, దీపం వెలిగించండి.'

'మేం యిక్కడకి పనిచెయ్యడానికి వస్తున్నాం, పూజ చేయడానికి కాదు,' అన్నాను. ఈ షాపులో ఉండటంకోసం యిప్పుడు నేను ప్రతీనెలా అద్దె చెల్లిస్తున్నాను. నేను నా బిజినెస్‌ని ఎలా నడపాలో నాకింతవరకూ ఎవరూ చెప్పలేదు.

మామ ఆశ్చర్యపోయినట్టు కనిపించాడు. 'నీ పేరేమిటి?'

'గోవింద్'

'గోవింద్..ఏ గోవింద్'

'గోవింద్ పటేల్'

'హిందూవి, కదూ?'

'నేనొక అజ్ఞేయతావాదిని,' అన్నాను చిరాకుతో షాపు మూసేసి యింటికి వెళ్దామని అనుకోవడం వల్ల.

'అజ్ఞేయ...?'

'దేవుడున్నాడో లేదో వాడికి సరిగ్గా తెలీదు,' అంటూ వివరించాడు ఇష్.

'దేవుడిలో నమ్మకం లేదా? ఇలాటి స్నేహితులున్నారేమిటి నీకు ఓమీ?' మామ నివ్వెరపోయాడు.

'అదికాదు, అలాటివాడిని నాస్తికుడని అంటారు,' సందేహం తీర్చాను. 'అజ్ఞేయతావాదంలో బహుశా దేవుడు ఉండచ్చు, దేవుడు ఉండకపోనూ వచ్చు. నాకు తెలీదు.'

'అనుభవంలేని కుర్రాళ్లు!' అన్నాడు బిట్టూ 'ఎంత సిగ్గుచేటు... మిమ్మల్ని పిలవడానికొచ్చాను. మిమ్మల్ని చూసిపోదామనుకున్నాను.'

ఓమీ నావేపు చూసాడు నేను నా చూపుని పక్కకి తప్పించాను.

'గోవింద్ గురించి విచారించకు మామా? వాడు ఏదో అయోమయంలో పడ్డాడు.' నాకు మతంపై ఉన్న అభిప్రాయాన్ని జనం ఒక అయోమయంగా భావించటం చూస్తుంటే నాకు అసహ్యం వేస్తుంది. నేనెందుకు దేన్నైనా నమ్మాలి లేక నమ్మకపోవాలి?

ఫ్రూటీని ఇష్, బిట్టూమామకిచ్చాడు. అది ఆయన్ని కొంచెం శాంతపరిచింది.

'నీ సంగతి ఏమిటి?' ఇష్‌ని అడిగాడు మామ.

'హిందూని, మామా. నేను పూజలు గట్రా చేస్తుంటాను,' అన్నాడు ఇష్. ఔను, నిజం - మ్యాచ్ అయిపోవడానికి యింకా ఆరుబంతులు మాత్రమే మిగిలి ఉన్నప్పుడు!

మామ ఒక పెద్ద గుటక వేశాడు. తన చూపుని ఓమీ, ఇష్‌ల వేపు తిప్పాడు. ఆయనగారి దృష్టిలో నేనసలు లేనే లేను.

'మమ్మల్ని ఎందుకు పిలుద్దామనుకుంటున్నావ్, మామా?' అడిగాడు ఓమీ.

ఆయన ఎర్రమొఖమలు బట్టని తొలగించాడు, మూడడుగులు ఉన్న ఒక ఇత్తడి త్రిశూలాన్ని బయటకి తీశాడు. షాపులోని ట్యూబులైట్ వెలుగులో దాని పదునైన అంచు మెరిసింది.

'ఎంతో అందంగా ఉంది. ఎక్కడనుంచి తెచ్చావు దీన్ని?' ప్రశ్నించాడు ఓమీ.

'దీన్ని పరేఖ్ గారు బహూకరించారు. పార్టీ భవిష్యత్తును నాలో చూస్తున్నానని ఆయన అన్నారు. నేను రాత్రనక పగలనక పనిచేసాను. గుజరాత్‌లోని ప్రతీజిల్లాను సందర్శించాం.' ఆయన అన్నారు, "బిట్టూలాంటి జనం మనకింకా ఉంటే మనం హిందువులమైనందుకు మళ్లీ గర్విస్తాం," అహ్మదాబాద్‌లోని యువకులను చేర్పించే బాధ్యత నామీద ఉంచారాయన.'

ఇష్, నేనూ ఓమీకేసి చూశాం వివరాలకోసం.

'పరేఖ్‌గారు హిందూపార్టీ నాయకులలో పైహోదా గలవారు. బరోడాలోని అతిపెద్ద దేవాలయ ధర్మనిధికి ఆయన అధ్యక్షులు,' అన్నాడు ఓమీ. 'అయితే ఆయనకి ముఖ్యమంత్రి గాని తెలుసా ఏమిటి, మామా?'

'పరేఖ్ గారికి ముఖ్యమంత్రి తెలియటమే కాదు, సీయంతో రోజూ కనీసం రెండు

సార్లయినా మాట్లాడుతుంటారు కూడా,' అన్నాడు బిట్టూ మామ. 'నేను పరేఖ్ గారితో నీగురించి చెప్పాను. ఓమీ, యుక్తవయస్కులకి హిందూ గౌరవం గురించి చెప్పే సామర్థ్యం నీలో ఉందని నాకు అనిపిస్తోంది.'

'కాని మామా, రోజంతా నేను పనిచేస్తుంటాను...'

'అన్నీ విడిచిపెట్టి రమ్మనమని నేను నీకు చెప్పటం లేదు. కానీ మనకున్న పెద్దపెద్ద బాధ్యతలని గుర్తించి పట్టించుకోమంటున్నాను. మనం కేవలం పూజారులం కాం కంఠతా పట్టినవి ఆచారకర్మల్లో ఉచ్చరించటానికి. మనదేశంలోని భావితరాలు హిందుత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకునేట్టు చూడాలి మనం. పరేఖ్‌గారింట్లో జరగబోయే గొప్ప విందుకు నిన్ను పిలవాలనుకుంటున్నాను నువ్వు కూడా రా, ఇష్. వచ్చే సోమవారం, గాంధీనగర్‌లో.'

అవును, పాపినైన నాకు ఆహ్వానం లేదు!

'థాంక్స్ మామా. చాలా బావుంది, కాని మేం రాగలమో లేదో చెప్పలేం.' అన్నాడు ఇష్.

'ఎందుకు? ఏం పరవాలేదు, కేవలం పూజారులే కాదు. ఎందరో యువకులూ, ఉద్యోగస్తులు కూడా వస్తారు.'

'నాకు రాజకీయాలంటే యిష్టంలేదు,' అన్నాడు ఇష్.

'హుఁ ఇవి రాజకీయాలు కావు, నాయనా. ఇదొక జీవన విధానం.'

'నేనొస్తాను,' అన్నాడు ఓమీ.

'కాని నువ్వు కూడా రావాలి, ఇష్. నీలాటి యువరక్తం మాకు కావాలి.'

ఇష్ సంకోచిస్తూ ఉండిపోయాడు.

'ఓహ్, పరేఖ్ గారు ఒక ముసలి సంప్రదాయవాదనీ, నీచేత బలవంతంగా మతగ్రంథాలు చదివిస్తాడని అనుకుంటున్నావు కదూ? పరేఖ్‌గారు ఏ కాలేజీలో చదువుకున్నారో నీకు తెలుసా? కేంబ్రిడ్జ్, ఆ తర్వాత హార్వర్డ్. అమెరికాలో ఒక పెద్ద హోటల్ వ్యాపారం ఉండేది. దాన్ని అమ్మేసి వెనక్కి వచ్చారు. ఆయన నీ భాషలోనే మాట్లాడతారు. ఆఁ, అన్నట్టు ఆయన క్రికెట్ కూడా ఆడేవారు-కేంబ్రిడ్జ్ కాలేజీ టీమ్ తరపున.'

'గోవింద్ వస్తే నేనూ వస్తాను,' అన్నాడు ఇష్. వాడో మూర్ఖుడు.

మామ నాకేసి చూశాడు. ఆయన దృష్టిలో హిందూ సంస్కృతి యిటీవల పతనమవుతుండడానికి కారణం నేనే.

'సరే, మొదట్లో మిమ్మల్ని ముగ్గురినీ పిలవడానికనే వచ్చాను. తనకి దేవుడిలో నమ్మకం లేదని వాడే అన్నాడు.'

'నేనలా అనలేదు,' అన్నాను. ఓహ్, దాన్నిక మరచిపొండి, మనస్సులో అనుకున్నాను.

'అయితే రా,' అంటూ మామ లేచి నిల్చున్నాడు. 'మీ ముగ్గురూ రండి. ఓమీకి ఎడ్రసిస్తాను. గాంధీనగర్‌లో దానికన్నా గొప్ప యిల్లు మరోటి లేదు.

* * *

నన్ను జనం ఎకౌంట్సుగారూ అని పిలుస్తారు, నాకు అత్యాశ ఉందని అంటారు, నన్ను పిసినారనో మరేదో అనో అంటుంటారు కాని నిజం చెప్పాలంటే అన్ని ఖర్చులూ భరించి షాపులోని నా పార్టనర్లను ఉత్తేజపరచటం కోసం నేనొక బూజ్‌పార్టీ ఏర్పాటుచేశాను. అహ్మదాబాద్‌లో ఆల్కహాల్ సంపాదించటం చాలా కష్టం, అందులోనూ బీరుబాటిల్స్‌ను పెద్ద ఎత్తున సంపాదించటం మరీ కష్టం. నా పరిచయస్తులలో ఒకడు - రోమీ భాయి - వెయ్యి రూపాయలకు ఎక్స్ట్రా స్ట్రాంగ్ బీరు ఒక క్రేటు యివ్వడానికి ఒప్పుకున్నాడు.

పార్టీ రోజున సాయంత్రం ఏడుగంటలకు గుడ్డపీలికల్లో చుట్టబడిన బీరు సీసాలను రోమీభాయి ఎస్‌బీఐ కాంపౌండు మెయిన్‌గేటు ముందుంచాడు. నేను గేటు దగ్గరకెళ్లి రోమీభాయికి ఆ రోజు న్యూస్‌పేపర్ యిచ్చాను. ఆ న్యూస్‌పేపర్ మూడోపేజీకి పది వంద రూపాయల నోట్లను గుచ్చాను. తలాడించి వాడు, వెళ్లిపోయాడు.

గుడ్డపీలికలు చుట్టబడ్డ ప్యాకేజీని నేను లోనికి ఈడ్చుకుంటూ వెళ్లాను. వంటింట్లో ఐసు నింపి మూడు బకెట్లుంచాను. వాటిలో ఆ సీసాలనుంచాను. కిచెన్ షెల్ఫ్‌నుంచి బాటిల్ ఓపెనర్‌ను అందుకున్నాను. ఆ షెల్ఫ్‌లో మ్యాగీ నూడుల్స్ నుంచి దీపావళి టపాకాయల వరకు అన్నీ ఉంచాం. భారత్ గెలిచినప్పుడల్లా టపాకాయలు కాలుస్తుంటాం.

పాడుపడిన బ్యాంకు బ్రాంచీ ఆవరణలో మేం పార్టీ చేసుకోవడం చూసి మరొకరు భయపడే అవకాశం ఉంది. ఒకప్పుడు యిది ఒక ముసలివాని హవేలీ. సొంతదారు తీసుకున్న అప్పు చెల్లించకపోవడంవల్ల, బ్యాంకు ఆయన ఆస్తిని జప్తు చెయ్యవలసి వచ్చింది. ఆ తర్వాత ఈ హవేలీలో బ్యాంకు తన బ్రాంచీని తెరిచింది. సొంతదారు మరణించాక ఆయన కుటుంబం కోర్టుకెక్కింది, బ్యాంకు మీద కేసు వేసింది. ఆ కేసు యింతవరకూ తేలలేదు, వాళ్ల ఆస్తిని బ్యాంకు లాభంకోసం వాడుకోడానికి వీలులేకుండా ఆ కుటుంబం కోర్టు నిషేధ ఉత్తర్వు తెచ్చుకొంది. ఈలోగా ఎస్‌బీఐ బేల్‌రాంపూర్‌లోని సందుల్లోని ఒక చిన్నసందులో వాళ్ల బ్రాంచీకి ఒక ఘోరమైన లొకేషన్ అని గ్రహించింది. వాళ్లు ఆ యింటిని ఖాళీచేసేసి తాళాలను కోర్టుకి యిచ్చేసారు. కోర్టు అధికారి ఒక తాళంచెవిని ఓమీ వాళ్ల నాన్న దగ్గరుంచాడు - ఆ పరిసరాలలో ఆయన ఒక నమ్మకమైన వ్యక్తి గనుక. కోర్టుకు సెలవులున్న రోజుల్లో కోర్టు అధికారులు ఆ ఇంటిని చూడటానికి వీలుగా ఉండేందుకు అలా చేశారు. అయితేనేం, అది చూడటానికి ఎవరూ రాలేదు, తాళంచెవులు ఓమీ చేతికి వచ్చాయి.

ఆ ఆస్తి ఆరువందల గజాల జాగా, బేల్‌రాంపూర్ ప్రమాణాల లెక్కన అది చాలా ఎక్కువ. ముఖద్వారానికి ఎదురుగా లివింగ్‌రూం, ఒకప్పుడు అది బ్యాంకు కస్టమర్ సర్వీస్‌కు వాడిన జాగా, యిప్పుడు దాన్ని ఖాళీగా వదిలిపెట్టారు. మొదటి అంతస్తులోని మూడు పడకగదులని బ్రాంచిమేనేజర్ తన ఆఫీసుగానూ, డేటారూంగానూ, లాకర్‌రూంగాను వాడేవాడు. బ్రాంచి మేనేజర్ గదిలో ఒక పెద్ద ఆరు అడుగుల వాల్ట్ వుంది. ఖాళీగా ఉన్నదానిలో మేం మా క్రికెట్ కిట్ దాచుకున్నాం.

మేం ఎక్కువసేపు హవేలీ వెనకభాగం వాడుకునేవాళ్లం; అది ఒకప్పుడు ఒక ధని కుటుంబం తాలూకా లాన్. బ్యాంక్ బ్రాంచి నడుస్తున్నప్పుడు అది వాహనాలు నిలిపే స్థలం, యిప్పుడేమో మా ప్రాక్టీస్ పిచ్.

ఐస్ బకెట్లలోని బీరు బాటిల్సు అన్నిటినీ చల్లబరచేటందుకు వాటిని అటూ ఇటూ మార్చాను.

ఇష్ బ్యాంకులోకి వచ్చాడు.

'ఏమిటింత ఆలస్యం?' అన్నాను 'ఇప్పుడు 8.30'

'సారీ, క్రికెట్ హైలైట్స్ చూస్తూండిపోయాను. వావ్, స్ట్రాంగ్ బీరు!' అన్నాడు ఇష్ ఒక సీసాను తన చేతిలోకి తీసుకుంటూ. కిందన ఒకప్పుడు కస్టమర్లు కూర్చునే సోఫాలో మేం కూలబడ్డాం. సోఫా మీద వెనక్కి వాలాను. భుజియా తేవడంకోసం ఇష్ వంటింట్లోకి వెళ్లాడు.

'ఓమీ ఉన్నాడా?' అన్నాడు ఇష్ ఒక ప్యాకెట్ విప్పుతూ. '...ఇక్కడున్న వెర్రివెధవని నేను, సామాన్లు తెచ్చేది నేనే, జాగాను శుభ్రం చేసేది నేనే, లార్డులు మీరంతా వేంచేసేదాకా మీకోసం కాచుక్కూచునేది నేనే.'

'మనం అంతా భాగస్వాములం,' తప్పుదిద్దాడు ఇష్. 'బాటిల్స్ ఓపెన్ చేద్దామా?'

'నో, ఆగు.'

పదినిమిషాల్లో ఓమీ వచ్చాడు. క్షమాపణలు అడిగాడు – గుడిని శుభ్రం చెయ్యమని వా నాన్న వాడిని ఆపేశాడట. తర్వాత మద్యం తాగేముందు తనని క్షమించమని ప్రార్థించాడు.

'చీర్స్' బీరు గుటకవేస్తూ మేం అందరం అన్నాం. అది చేదుగా వుంది. ఫినైల్ రుచికన్నా కొంచెం మెరుగ్గా ఉన్నట్టనిపించింది.

'ఏమిటిది? ఇది అసలైన సరుకేనా?' అడిగాడు ఐష్.

మేం ఒకక్షణం ఆగాం. అహ్మదాబాద్‌లో నకిలీ ఆల్కహాల్ దొరకటం సర్వసాధారణం.

'నకిలీ బీరు ఎవరూ తయారుచెయ్యరు. ఇది కాస్త స్ట్రాంగు అంతే.' అన్నాను.

నోటినిండా భుజియా నింపకుండా ఉంటే, బీరు రుచి మరీ అంత ఘోరంగా ఉండదు సగం సీసా ఖాళీ అయాక నిజానికి దాని రుచి బాగా మెరుగైంది – మా అందరి మూడ్ కూడా

'ఆ కుర్రాడు అలీని చూడాలనుంది నాకు. వాడి గురించి ముగ్గురు కస్టమర్లు చెప్పారు. అన్నాడు ఇష్.

'ఆ ముస్లిం కుర్రాడినా?' అడిగాడు ఓమీ.

'అలా మీ మామలా మాట్లాడకు,' తిట్టాడు. ఇష్. 'అదేం అంత ముఖ్యమా?' వా టైమింగ్ బ్రహ్మాండమని వాళ్లంతా అన్నారు.

'ఎక్కడ ఆడుతుంటాడు?' నోటి నిండుగా భుజియా ఉండగా ఆరాదీశాను.

'మా స్కూల్లో వాడు సర్వసాధారణంగా సిక్సర్లే కొడుతుంటాడని కుర్రాళ్లు అంటుంటారు.'

'పదండి, వాడినోసారి చూద్దాం. నీకు సరైన వారసుడు మీ స్కూలుకి దొరికినట్లున్నాడు,' అన్నాను.

ఇష్ మౌనం వహించాడు. అదొక సున్నితమైన విషయం. బీర్ మహిమ కాకపోతే, నేనది అని ఉండేవాడిని కాదు.

'ఇష్‌ని అనుసరించడం కష్టం,' అన్నాడు ఓమీ. 'మహీప్ మునిసిపల్ స్కూలుతో తలపడినప్పుడు అరవైమూడు బంతులకి నూరుపరుగులు చేశాడు, గుర్తుందా? ఆ ఇన్నింగ్స్‌ను ఎవరూ మరిచిపోరు.' ఓమీ నిల్చుని ఇష్ వీపు తట్టాడు, పదేళ్ల క్రితం జరిగిన ఆ మ్యాచ్ యిప్పుడే ముగిసిందన్నట్లు.

'స్టేట్ సెలెక్షన్ ట్రయల్స్‌లో రెండుసార్లు డక్ కొట్టడాన్ని కూడా ఎవరూ మరవరు,' అని అంటూ ఇష్ ఆగాడు మళ్లీ.

'దాన్నొదిలేయవోయ్, అప్పుడు నువ్వు సరైన ఫార్మ్‌లో లేవు,' అన్నాడు ఓమీ.

'కాని ఆ వెధవ మ్యాచ్‌లే ప్రాముఖ్యత వహించాయి, అవునా? సరే, ఈ విషయాన్ని యిక వదిలేద్దామా?'

ఓమీ వెనక్కి తగ్గాడు, ఆనందంగా నేను విషయాన్ని మార్చాను. 'ఇవాళ్టి రాత్రిని స్పాన్సర్ చేసిన మన స్పాన్సర్లు – టీమ్ ఇండియా క్రికెట్ షాప్-కు మన కృతజ్ఞతలు, చెప్పాలని నేననుకుంటున్నాను. మనం షాపు నడిపిన ఈ ఏడు నెలల్లో, మన లాభం 42,600 రూపాయలు. అందులోంచి 18,000 భాగస్వాములకు పంచిపెట్టాం, 22,000ను నవరంగ్ పురా షాపుకోసం డిపాజిట్ కట్టాం, ఇక మిగిలిన 2,600 ఇవాళ రాత్రి వినోదం కోసం. అందుకు నా ప్రియమైన షేర్‌హోల్డర్లు, పార్టనర్లు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను... మరి రెండో బాటిల్‌కు అందరం చీర్స్ చెప్దామా?'

ఐస్‌బకెట్‌లోంచి మాలోని ఒక్కొక్కరికోసం రెండోబాటిల్ తీశాను.

'మగధీరుడు,' నిల్చుంటూ అస్పష్టంగా గొణిగాడు ఇష్. ఈ బిజినెస్, ఈ లాభం – దీనికంతటకీ కారకుడు మగధీరుడు, మిస్టర్ గోవింద్ పటేల్.

'థేంక్యూ, బడ్డీ. సైనిక విద్యార్థిగా చదువు మానేసిన నాలాటివాడికి నీవల్లనే ఒక భవిష్యత్తు ఏర్పడింది. అలాగే ఈ వెర్రివెధవకి కూడా – లేకపోతే జీవితాంతం గుడిలో గంటలు మోగిస్తూండేవాడు! ఏదీ, నన్నోసారి కావలించుకో, మగధీరా!'

నన్ను గాఢాలింగనం చేసుకోవడానికి వాడు ముందుకొచ్చాడు. అది తాగుడు వల్ల కలిగిన ప్రేమ అయినా పూర్తిగా నిజమైనదే.

'నాకింకో సాయం చేసిపెడతావా, బడ్డీ?' అన్నాడు ఇష్.

'ఏమిటి?'

'మ్యాథ్స్ ట్యూషన్ల అవసరం ఒకరికుంది,' అన్నాడు ఇష్.

'వీలుకాదు. ఖాళీలేదు, ఇష్. ఇప్పటికే ఏడుగురు స్టూడెంట్లు...' నేను చెప్పబోతుండగా మధ్యలో అడ్డొచ్చాడు ఇష్.

'అది విద్య.'

'మీ చెల్లెలా?'

'పన్నెండో తరగతి పూర్తి చేసింది. మెడికల్ ఎంట్రన్స్ రాయడం కోసం ఓ సంవత్సరం చదువు వదిలేస్తోంది.'

'డాక్టర్ అవడానికి మ్యాథ్స్ అవసరం ఉండదు.'

'ఔను, కాని ప్రవేశపరీక్షలకు వాటి అవసరం ఉంది. దానికి లెక్కలే మాత్రం రావు. నాకు నువ్వు తప్ప యింకెవరున్నారు.'

'సరే, మీ చెల్లెలే అయితే, అంటే నా ఉద్దేశం...' ఆగాను ఊపిరి పీల్చుకోవటానికన్నట్లు 'వావ్, విద్య మెడికల్ కాలేజీలో చేరబోతోందా? అంత పెద్దదయిందా యిప్పుడు?'

'దగ్గర దగ్గర పద్దెనిమిదేళ్లు, డూడ్.'

'అయితే అంతకన్నా చిన్న పిల్లలకి – ఐదో తరగతి నుంచి ఎనిమిది వరకు – మాత్రం నేను పాఠాలు చెప్తుంటాను. ఆమెది యింకా అడ్వాన్స్‌డ్ కోర్సు. నాకంత బాగా తెలీదు.'

'కాని నూటికి నూరు తెచ్చుకున్నావు కదా అందులో, డూడ్. కొంచెం ప్రయత్నించు, ఏమాత్రం సాయం దొరికినా దానికి చాలు.'

కొంతసేపు నేనేం మాట్లాడలేదు, విద్య గురించి నాకు తెలిసింది జ్ఞాపకం తెచ్చుకోటానికి ప్రయత్నించాను. అది చాలా తక్కువ.

'ఏమిటాలోచిస్తున్నావ్? ఓహ్, నాకు తెలుసులే, ఎకౌంట్సుగారూ. నువ్వేం విచారించకు, నీ జీతం మేమిస్తాం,' అన్నాడు ఇష్. బీరు కొంచెం ఎక్కువ తాగాడు.

'నోర్మూయ్యవోయ్. ఇది మీ చెల్లెలికోసం, ఓకే, నేను ట్యూషన్ తీసుకుంటాను. ఎప్పుడు మొదలెడదాం?'

'సోమవారం మొదలుపెడదామా... వద్దు, సోమవారం పరేఖ్‌గారింట్లో విందుభోజనం. డామిట్, ఓమీ, మనం అక్కడకి వెళ్లి ఏం ఘనకార్యం చెయ్యాలి?'

'మీ మామను సంతోషపెట్టడం కోసం మనం యివన్నీ చెయ్యాలి.' నవరంగపూర్‌కి ఎంతవేగం వీలైతే అంత వేగం మారిపోవాలనుంది.

'పరేఖ్‌గారు ఎంతో గొప్పవారయి ఉండాలి,' అన్నాడు ఓమీ. 'ఇకనించీ నేనెప్పుడూ మీ మాట వింటుంటాను, ఈసారికి నాకోసం మీరు రండి.'

'అయితే, మంగళవారం మొదలెడదాం,' అన్నాను ఇష్‌తో. 'అయితే బ్యాంకుకు వస్తుందా ఆ అమ్మాయి?'

'ఆమెను ఒంటిగా ఎప్పుడూ పరికించడు మా నాన్న. నువ్వు మా యింటికి రావాలి.'

'ఏమిటీ?' అన్నాను. బహుశా జీతం తీసుకోడానికి నేను ఒప్పుకోవలసింది, 'ఓకె, కొన్ని క్లాసులను మారుస్తాను. సాయంత్రం ఏడుకొచ్చేదా?'

'తప్పకుండా, యిప్పుడు లెక్కల్లో ఒక ప్రశ్న అడుగుతాను, సమాధానం చెప్పగలరా? అయ్యా, ఎకౌంట్సుగారూ?' అన్నాడు ఇష్.

'ఏమిటది?'

'పది బాటిల్స్ ఉన్న క్రేట్ నువ్వు తెప్పించావు. ముగ్గురం చెరో మూడు తాగాం. మరి పదోది ఎక్కడ మాయమైంది?' నిల్చుని అంటూ ఇష్ తూగసాగాడు.

నేను కూడా లేచి నిల్చున్నాను. 'పదోది ఎక్కడుందన్నది కాదు ప్రశ్న, అది ఎవరికి చెందుతుందనేది.' ఐస్ బకెట్‌కేసి దూకాను. ఇష్ కూడా దూకాడు. బాటిల్‌ను మేం అటూ యిటూ గుంజుకోవడంతో చల్లటినీళ్లు చింది నేల మీద పడ్డాయి. పది సెకన్లు పోట్లాడాక, వాడు దాన్ని విడిచిపుచ్చాడు.

'తీసుకోవోయ్ దాన్ని. నువ్వు లేకపోతే నేను చెయ్యగలిగిందేముంది?'

◆

# నాలుగు

పరేఖ్ గారింటికి మేము సాయంత్రం ఎనిమిది ప్రాంతంలో చేరుకున్నాం. గేటు దగ్గ తుపాకులు పట్టుకుని కాపలా కాస్తున్న యిద్దరు గార్డులు మా పేర్లు అడిగి తెలుసుకున్నా లోపలికి వెళ్ళనిచ్చారు. ఇంటి గడప ముందు పెద్ద పెద్ద ముగ్గులు, డజన్ల కొద్దీ దీపాలు, అప్ప కోసిన పూలు ఉన్నాయి.

'చూశారా, ఎలాంటి వాళ్లొచ్చారో!' ద్వారం దగ్గరే బిట్టూ మామ మమ్మల్ని కలుసుకున్నాడు 'ప్రసంగం మొదలుకాకముందే డిన్నర్ తీసుకోండి,' అంటూ హారతిపళ్లెంలోంచి కుంకు తీసుకుని మానుదుళ్ల మీద పెద్ద బొట్లు దిద్దాడు. డిన్నర్ అయాక పరేఖ్‌గారు ఉపన్యసిస్తార ఆయన మాతో అన్నాడు.

ఒక పెద్ద భోజనం బల్ల దగ్గరకి మేము వెళ్లాం. గుజరాతీ విందులో మనిషికి తెలిసి ప్రతీ శాకాహారపు వస్తువూ ఉంటుంది. ఆల్కహాలు లేదు, కాని మీరు ఊహించగలిగిన ప్ర పళ్లరసం అక్కడ ఉంది. ఇలాంటి పార్టీలలో, మీకున్నది ఒకటే పొట్ట అని విచారిస్తుంటారు నేనొక జైన్ పిజ్జా తీసుకుని బ్రహ్మాండమైన హాలంతా కలయజూశాను. తెలుపు, కాషాయరంగ బట్టలు వేసుకున్న ఓ యాభై మంది అతిథులున్నారు. పరేఖ్ గారు కాషాయరంగు పం కట్టుకుని దానిపై తెల్లచొక్కా వేసుకుని ఉన్నారు, గుంపులో ఉన్న వారితో చక్కగా కల పోయేట్టుగా. పుర్రె, కింద అడ్డంగా రెండు ఎముకల బొమ్మ ఉన్న నల్లని మెటాలిక్ రంగ టీషర్ట్‌లో ఇష్ పూర్తిగా భిన్నంగా ఉన్నాడు. మేం తప్ప, తక్కిన ప్రతీ వ్యక్తికీ నెరిసిన తలైనా లే జుట్టులేని తలైనా ఉంది. అదంతా కేవలం పురోహితులని మాత్రం పిలిచిన ఒక పెళ్లి పా పార్టీలా కనిపించింది. ఇంచుమించు అందరి చేతుల్లో ఏదో ఒక వస్తువు ఉంది, ఒక త్రిశూలం లేదా రుద్రాక్షమాల, లేదా ఒక పవిత్ర గ్రంథం.

ఇష్, నేనూ 'ఇక్కడ మనకేం పని' అన్న చూపుల్ని మార్పిడి చేసుకున్నాం.

ఓమీ, తెల్లదుస్తుల్లోని యిద్దరు బట్టతలవాళ్లు, కాషాయ దుస్తుల్లో తలనెరసిన వ్య కాషాయరంగు దుస్తుల్లోని ఒక బట్టతలాయన ఉన్న బృందాన్ని కలుసుకోడానికి వెళ్లాడు. వా పాదాలను కళ్లకద్దుకున్నాడు, ప్రతి ఒక్కరు వాడిని ఆశీర్వదించారు. ఇలాంటి వ్యక్తులను ఓ తరచూ కలుసుకుంటుంటాడు కనుక, భారతదేశంలో అత్యధిక తలసరి దీవెనల నిష్ప వాడిదే.

'విందుభోజనం బ్రహ్మాండంగా ఉంది కదూ?' ఓమీ మాదగ్గరకొచ్చి అన్నాడు. గుజరాతీ తిండికి ఎప్పుడూ తిరుగులేదు. అయినా జనం దానిని పొగుడుతూనే ఉంటారు. ఇష్ తన జైన్-డిమ్‌సమ్‌ని ఓమీకి అందించాడు.

'వీళ్లంతా ఎవరు?' అడిగాను ఊరికేనే.

'అది తెలుసుకోవటం ఎంతో సులభం,' అన్నాడు ఓమీ. 'కాషాయరంగు దుస్తుల్లో ఉన్న వాళ్లందరూ పూజారులు లేదా నగరంలోని పవిత్ర పురుషులు. తెల్లబట్టల్లో ఉన్నవాళ్లందరూ ఒక రాజకీయపార్టీ జనం. డిమ్‌సమ్‌లు నువ్వు తినటంలేదేమిటి?'

'చైనీస్ పదార్థాలు నాకు నచ్చవు,' అన్నాడు ఇష్. 'ఇంతకీ పరేఖ్‌గారెవరు?'

'ఆయనా? ఆయనొక మార్గదర్శి,' అన్నాడు ఓమీ. తన గురించి ఆయన వినయంగా అలా అనే చెప్పుకుంటారులే. కాని నిజానికి ఆయన ఒక ప్రధాన దేవాలయ ధర్మనిధికి అధ్యక్షులు. ఆయనకి రాజకీయవేత్తలందరూ బాగా తెలుసు కూడా.'

'అయితే ఆయనో సంకరజాతి మనిషి, ఒక రాజకీయవేత్త-పూజారి అన్న మాట,' నా అనుమానం వెలిబుచ్చాను.

'అంతకన్నా మర్యాదగా మాట్లాడలేవా?.. నీ టీ-షర్ట్ యిలా ఉందేం, ఇష్?'

పరేఖ్‌గారు హాలు మధ్యకి రావటంతో ప్రతీ ఒక్కరూ మాట్లాడటం ఆపేశారు, ఒక ఎర్రటి మొఖమల్‌గుడ్డతో కుట్టిన దిండుని తనతో తీసుకొచ్చారు, అదెంతో సౌకర్యంగా ఉన్నట్టు కనిపించింది. ప్రతీ ఒక్కరినీ తివాచీ మీద కూర్చొమ్మని సైగచేశాడు. ఒక చేపల గుంపులా, కాషాయధారులు ధవళ వస్త్రధారుల నుంచి విడిపోయారు, చక్కగా రెండు వరసలుగా ఏర్పడి కింద కూర్చున్నారు.

'మనం ఎక్కడ కూర్చుని చావడం?' అన్నాడు ఇష్ నావేపు తిరుగుతూ. నేను నీలం రంగు టీ-షర్ట్ వేసుకున్నాను, ఆ రంగు ఉన్న చోటు నాకు కనిపించలేదు. బిట్టూ మామ ఓమీ మోచేతిని పొడుస్తూ మమ్మల్ని కాషాయధారులతో పాటు కలిసి కూర్చోమన్నాడు. మేము అక్కడ కూర్చున్నాం, మా బట్టలు వాళ్ల బట్టలతో కలియకపోవడం వల్ల మేమంతా వికృతమైన బాతు పిల్ల కథల్లోని ముఖ్యపాత్రలా కనిపించసాగాం. బిట్టూ మామ మెడలో వేసుకోడానికి మూడు కాషాయ కండువాలు తెచ్చి మా చేతికిచ్చాడు.

'ఏంటిది? నేను వేసుకోను...' ఓమీకి నా ఆక్షేపణ తెలిపాను.

'ఉష్... దీన్ని వేసుకో ముందు', అన్నాడు ఓమీ. మెడ చుట్టూ ఎలా వేసుకోవాలో తను వేసుకుని మాకు చూపించాడు.

పరేఖ్‌గారు తన విలక్షణమైన దిండు మీద కూర్చున్నారు, అది ఆకర్షణీయంగా ఉంది కూడా. అంతటా పూర్తిగా నిశ్శబ్దం అలుముకుంది. ఇష్ ఒకసారి వేళ్లు విరుచుకున్నాడు. ఓమీ వాడివేపు కోపంగా చూశాడు. నేను తప్ప ప్రతి ఒక్కరూ కళ్లు మూసుకున్నారు. అక్కడున్న వాళ్లంతా సంస్కృతంలో వల్లిసుంటే, చుట్టూ చూశాను. ఒక నిముషం తర్వాత వాళ్లు మంత్రాలని ఆపేశారు. పరేఖ్‌గారు తన ఉపన్యాసం మొదలుపెట్టారు.

‘భక్తజనులకి స్వాగతం, మా యింటికి సాదరంగా ఆహ్వానిస్తున్నాను. నాకు కుడి కూర్చున్న సింధీపూర్ ఆలయం నుంచి వచ్చిన బృందానికి నేను ప్రత్యేకంగా నా స్వాగ తెలుపుదామని అనుకుంటున్నాను. వాళ్లంతా కరసేవ కోసం అయోధ్యలో నెల రోజుల వచ్చారు. వాళ్లకి మనం నమస్కరించి వారి ఆశీర్వాదాలను అందుకుందాం.

త్రిశూలాలు ధరించిన ఆరుగురు కాషాయవస్త్రధారుల ముందు ప్రతి ఒక్కరూ మోకరిల్లా

‘ఈనాడు మన సభలో కొందరు యువకులు ఉన్నారు. వారి అవసరం మనకు చా ఉంది. వారిని తీసుకొచ్చిన బిట్టూ మామకు కృతజ్ఞతలు. పార్టీ కోసం బిట్టూ ఎంతో పడుతున్నారు. వచ్చే సంవత్సరం ఎన్నికల్లో మన అభ్యర్థి హంస్‌ముఖ్ గారిని అ బలపరుస్తాడు.’

ప్రతీ ఒక్కరూ మావేపు చూసి, చిరునవ్వుతో తలలాడించారు. మేమూ తలలూపా

‘భక్తులారా, హిందూమతం మనల్ని ఎంతో భరించమని బోధిస్తుంది. మనం భరిస్తుం కూడా. అందుకే ఇవాళ చర్చాంశం, ‘ఎంత వరకు భరించడం సమంజసం?’ ‘ఎంత వ ఒక హిందువు తన బాధను ఓర్చుకోగలడు?’ అనేదానిపైన. పరేఖ్ గారు చెప్ప కొనసాగించారు.

అందరూ తలలూపారు. మఠం వేసుకుని కూర్చోడం వల్ల నాకాళ్లు పట్టేశాయి. బా భరించటానికి వెంటనే స్వస్తి చెబుతూ నాకాళ్లు రెండూ చాస్తే ఎలా వుంటుందని నాకనిపించి

‘మన వేదాలు ఇతరులకు హాని కలిగించకూడదని చెప్తున్నాయి,’ అన్నారు పరేఖ్ గా అవి అన్ని మతవిశ్వాసాలను ఒప్పుకోమనే బోధిస్తున్నాయి - ఆ విశ్వాసాలు మ అంగీకరించకపోయినా ఓరిమిని మనకవి బోధిస్తాయి. కొన్ని వేల సంవత్సరాల క్రితం, రుషులు అటువంటి అద్భుతమైన విలువల గురించి ఆలోచనలు చేశారు, అవి నే ప్రామాణికంగా ఉన్నాయి. ఇక ఈ రోజు మీరు - గొప్పవారు - ఆ విలువలను సమాజా అందజేయండి,’ పూజారులవేపు సైగ చేస్తూ అన్నారు పరేఖ్‌గారు. ఆచార్యులంతా లాడించారు.

‘అదే సమయంలో మన మతగ్రంథాలు అన్యాయాన్ని సహించవద్దని చెబుతున్నా ధర్మయుద్ధాన్ని సాగించమని అర్జునుడికి గీత చెబుతుంది. కాబట్టి ఏదో సమయంలో మ కూడా ఎదురుదాడి చెయ్యడానికి సంసిద్ధులమై ఉండాలి. అయితే ఆ సమయం ఎప్ప అన్నదాని గురించి మనం ఆలోచించాలి.’

గుంపులోని జనం అంతా వేగంగా తలలూపారు. అక్కడ చేరిన మూకా, ఎర్రటి మ్యా దిండూ కాస్త అతిగా వున్నట్టు నాకనిపించినా, పరేఖ్‌గారి తర్కం నిర్దుష్టంగా ఉంది.

‘సరిగ్గా యిప్పుడు నాకు మళ్లీ అన్యాయం కనిపిస్తోంది. హిందువులను రాజీపడమ అంగీకరించమని, భరించమని కోరుతున్నారు. ఒక ఆలయాన్ని పునర్నిర్మించవలసిం హిందువులు కోరారు. ఏదో ఒక ఆలయం కాదు, ఏ ఆలయంలో అయితే మనం ఎంతో ఆరాధించే దేవుడు జన్మించాడో ఆ ఆలయాన్ని. కాని వాళ్లు దానిని మనకివ్వటం లేదు. మ

మసీదును గౌరవంగా ఒక మూలకు జరుపుతామని అన్నాం. కాని వాళ్లు అంగీకరించలేదు, దానిని అనుచితంగా భావించారు. దాఖలా చూపించటానికి మేం ప్రయత్నించాం, కాని దానిని అణగదొక్కారు. ఇదేం న్యాయం?

‘ఇదంతా మనం సహిస్తుండాలా? నేనో ముసలివాడిని, నా దగ్గర వాటికి సమాధానాలు లేవు.’

‘ఇవన్నీ రాజకీయాలోయ్, స్వచ్ఛమైన సీదాసాదా రాజకీయాలు,’ అంటూ నా చెవిలో ఇష్ గొణిగాడు.

పరేఖ్‌గారు ప్రసంగాన్ని కొనసాగించారు : ‘ఈ దేశం ఎవరికి చెందుతుందన్న విషయంలోకి నేను వెళ్లదలుచుకోలేదు - ఎందుకంటే, పాపం, హిందువులెప్పుడూ మరొకరి చేత పరిపాలించబడటానికి అలవాటుపడిపోయారు - 700 సంవత్సరాలు ముసల్మానుల చేత, 250 సంవత్సరాలు ఆంగ్లేయుల చేత! మనం యిప్పుడు స్వతంత్రులం, కాని హిందువులు హక్కులకోసం గట్టిగా నిలబడరు. కాని నాకు విచారం కలిగించే విషయం ఏమిటంటే, మనని వాళ్లు సమానులుగా కూడా గుర్తించటం లేదు. వాళ్లని వాళ్లు లౌకికవాదులమని అనుకుంటుంటారు, కాని ముస్లింలకు ప్రాధాన్యతనిస్తారు. మనని సమానంగా చూడమని పోరాడితే, మతతత్త్వవాదులమని అంటారు. ముస్లింలే ఎంతో ప్రమాదకరమైన ఉగ్రవాదులు, కాని వాళ్లు మనం మొండివాళ్లమని అంటారు. ముస్లింలకన్నా ఎంతో ఎక్కువమంది హిందువుల పిల్లలే ప్రతీరాత్రి ఆకలితో నిద్రపోతుంటారు, కాని రాజకీయనాయకులు ముస్లింలు అణగారినవర్గం అని చెబుతారు.’

ఒక గ్లాసునీళ్లు తాగటంకోసం పరేఖ్‌గారు ఆపారు. ‘వాళ్లు నాతో అంటుంటారు, పరేఖ్ గారూ, ఇంతమంది రాజకీయనాయకులు మీకెలా తెలుసు? నేనంటాను, నేనొక దేవుడి సేవకుడిని. నాకు రాజకీయాల్లో చేరాలని లేదు. కాని ఒక హిందువుగా నేను న్యాయాన్ని కోరుకుంటే, మనదేశం ఎలా నడుస్తుందా అన్న విషయంలో నేను జోక్యం కలిగించుకోవాలి. రాజకీయాల్లో చేరకుండా అది వీలయే మార్గం మరేదన్నా ఉందా? అందుకే నేను సగం కాషాయరంగు, సగం తెలుపురంగు బట్టలు వేసుకుంటాను - మీకు సేవ చేయటం కోసం!’

ఓమీతో సహా శ్రోతలు చిన్నగా చప్పట్లు కొట్టారు. ఇష్, నేనూ పొట్టనిండా తినటంతో వెంటనే స్పందించలేకపోయాం.

‘కాని ఆశ మిగిలుంది. ఆ ఆశ ఎక్కడినుంచి వస్తోందో మీకు తెలుసా? గుజరాత్. మనది వాణిజ్యవేత్తలున్న రాష్ట్రం. ఒక వ్యాపారస్తుడి గురించి ఒక వంద చెడు విషయాలని మీరు చెప్పచ్చు, కాని వ్యాపారస్తుడు వాస్తవాన్ని చూస్తాడన్న విషయాన్ని మీరు కాదనలేరు. విభిన్న భాగాలు కలిసి ఎలా పనిచేస్తాయో అతనికి తెలుసు, ఈ ప్రపంచం పోకడ తెలుసు. మనం వంచనని, అన్యాయాన్ని సహించలేం. అందుకే, కుహనా లౌకికవాదుల పార్టీలను ఎన్నుకోం. మనం మతోన్మాదులం కాం, మనం నిజాయితీగలవాళ్లం. మనం ప్రతిక్రియ చేస్తే దానికి కారణం మనం ఎంతోకాలంగా బాధను ఓర్చుకుంటూండడమే.’

శ్రోతలు జోరుగా చప్పట్లు కొట్టారు. ఆ విరామాన్ని అదనుగా తీసుకుని నేను పరేఖ్ గ యింటిముందున్న తోటలోకి వెళ్లాను, ఎంతో అందంగా చెక్కబడివున్న ఉయ్యాల కూర్చున్నాను. లోపల పరేఖ్‌గారు మరో పదినిమిషాలు మాట్లాడారు, నాకది వినిపించ పైనున్న నక్షత్రాలకేసి చూశాను, వెల్వెట్ కుషన్ మీద కూర్చున్న ఆ మనిషి గుర ఆలోచించాను. ఆయనలో ఏదో ఆకర్షణ ఉంది, దానితోపాటే ఉన్మాదం కూడా ఉంది.

ఆయన ప్రసంగం అయాక చివరగా కొన్ని మంత్రాలు చదివారు, భుజ్‌నుంచి వ ఒకరిద్దరు పురోహితుల చేత, రెండు భజనల కార్యక్రమం జరిగింది. ఇష్ కూడా బ కొచ్చాడు, 'నువ్విక్కడున్నావా?'

'మనం ఇంటికి పోదామా?' అన్నాను.

*

మంగళవారం సాయంకాలం 7 గంటల ప్రాంతంలో ఇషాన్ యింటికి చేరుకున్నా స్టడీటేబుల్ ముందు ఆమె కూర్చునుంది. సాధారణంగా అమ్మాయిల గదుల్లో కనిపి లక్షణాలు ఆమె గదిలో ఉన్నాయి - మరింత శుభ్రంగా, మరింత అందంగా మరి గులాబీరంగులో. గుడ్డబొమ్మలు, చవకబారు సందేశాలు - 'నేనే బాస్‌ని'లాటివి రా పోస్టర్లు గోడగదులను అలంకరించి ఉన్నాయి. కుర్చీలో కూర్చున్నాను. ఆమె గోధుమర కళ్లు నన్ను శ్రద్ధగా చూశాయి. పసిపిల్లలాటి ఆమె మొహం ఒక అందమైన స్త్రీగా మారే ద ఉండటాన్ని గమనించకుండా ఉండలేకపోయాను.

'ఇంతకీ ఎటువంటి లెక్కలు నీకు బాగావచ్చు?'

'నిజానికి ఏవీరావు,' అందామె.

'ఆల్‌జీబ్రా?'

'రాదు.'

'ట్రిగొనామెట్రీ?'

'అసలేరాదు.'

'కాల్‌క్యులస్?'

ఆమె తన కనుబొమ్మలు పైకెత్తింది, నేనేదో హారర్‌మూవీ గురించి చెప్పినట్టు.

'నిజంగా?' అన్నాను, నేను అభిమానించే విషయం మీద ఆమె చూపిస్తున్న నిర్ల ఎంతో బాధపడుతూ.

'నిజానికి నాకు మ్యాథ్స్ అంటే పెద్ద యిష్టం లేదు.'

'హుఁ,' అన్నాను, ఆలోచనలో మునిగిఉన్న ఒక ప్రొఫెసర్‌లా ఉండటానికి ప్రయత్ని 'నీకు అంతగా యిష్టం లేదా, లేక కొన్నివిషయాలు నీకు అర్థంకాక, అవంటే అ ఏర్పడిందా? మ్యాథ్స్‌లో ఫన్ ఎంతో ఉంది, నీకు తెలుసా?'

'ఫన్?' అందామె మొహంలో ఎంతో అసహ్యం చూపిస్తూ.

'ఔను.'

ఆమె తిన్నగా కూర్చుని తల అడ్డంగా ఆడించింది. 'నేనొక విషయం స్పష్టం చెయ్య దలచుకున్నాను. లెక్కలంటే నాకసహ్యం అనే దాన్లో ఎటువంటి సందేహమూ లేదు. నావరకు నాకు అది ఉండేది బొద్దింకలు, బల్లులు ఉండే చోటు. దానిని తలుచుకుంటే నాకు అసహ్యం, వాంతొస్తుంది, విచారంతో కుంగిపోతాను. ఎలక్ట్రిక్‌షాక్, మ్యాథ్స్ టెస్ట్ మధ్య నేను మొదటిదాన్నే ఎంచుకుంటాను. రాజస్థాన్‌లో నీళ్లకోసం జనం రెండు మైళ్లు నడవాల్సి ఉంటుందని విన్నాను. ప్రతీరోజూ అలా నడవటానికి నా మ్యాథ్స్ సమస్యలను వాళ్లతో మార్చుకోగలను. మనిషి ఆవిష్కరించిన వాటన్నిటిలోకి మ్యాథ్స్ అంత చెడ్డది మరోటి లేదు. వాళ్లంతా ఏమాలోచించారు? భాష మరీ సులువుగా ఉంది - అందుకే కొన్ని భయంకరమైన సంకేతాలను తయారుచేద్దాం, ప్రతీ తరంలోని పిల్లలను భయపెట్టేలా వాటిని రూపొందించుదాం. సైన్ థీటా, కాస్ థీటా కన్నా భిన్నంగా ఉంటుందన్న విషయం ఎవడిక్కావాలి? క్యూబ్స్ అన్నీ కలిపితే ఫలితం ఎంత వస్తుందో ఎవడిక్కావాలి?

'వావ్, బలే రియాక్షన్!' అన్నాను నోరు యింకా తెరుచుకుని ఉండిపోయి.

'ఇక ఫన్? మ్యాథ్స్ ఫన్ అయితే, పన్ను పీకించుకోవడం కూడా ఫన్నే! ఒక అంటువ్యాధి కూడా ఫన్నే. కుక్కకాటుకి మందు తీసుకోడం కూడా ఫన్నే!'

'నువ్వు సమస్యని సరైన పద్ధతిలో ఎదుర్కోవటం లేదని నేననుకుంటున్నాను.'

'ఓహ్..హోహో, అటువేపు వెళ్లకండి. నేను కేవలం సమస్యను ఎదుర్కోటంలేదు, దానితో జీవించాను, రాజీపడ్డాను, పోరాడాను. కష్టాలతోనిండిన ఆ బాంధవ్యాన్ని మేము కొన్ని సంవత్సరాలు పంచుకున్నాం. మొదటి తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ఈ సబ్జెక్ట్ మమ్మల్ని వదిలిపెట్టదు. జనం దెయ్యాలగురించి పీడకలలు కంటారు. నేను సర్‌ప్రైజ్ మ్యాథ్స్ టెస్ట్స్ గురించి పీడకలలు కంటాను. మీరు నూరు మార్కులు తెచ్చుకున్నారని నాకు తెలుసు, మీరు దానిని ప్రేమిస్తున్నారు. కాని గుర్తుంచుకోండి, ప్రపంచంలోని యించుమించు అన్ని ప్రాంతాల్లో మ్యాథ్స్ అంటే విద్యార్థులందరికి ఒకే అభిప్రాయం ఉంది.'

ఊపిరి పీల్చుకోవటానికి ఆగిందామె. అక్కడినుంచి లేచి పరుగెత్తి పారిపోవాలని తీవ్రంగా అనిపించింది నాకు. *ఒక అడవి జంతువును ఎలా వశపరుచుకోగలను?*

'ఏమిటి?'

'మచ్చలు. చూశారా, నాకవి వచ్చాయి,' అంటూ తన చొక్కాని మోజేతిపైకి మడిచింది. ఆమె ఒంటిమీదున్న చిన్నచిన్న గులాబీరంగు చుక్కలు ఆమెకున్న భావోద్వేగం వలన కోపంతో వచ్చిన మాటల ఫలితం అని, మ్యాథ్స్ వల్ల కాదని భావించాను.

ఆమె సన్నని చేతిని కూడా గమనించాను. అదెంతో తెల్లగా ఉంది, దానికిందున్న మూడు నరాలు కూడా కనిపిస్తున్నాయి. ఆమె చేతిలోని రేఖలు లోతుగా ఉన్నాయి, ముఖ్యంగా ఎంతో పొడవుగా ఉన్న జీవితరేఖ. ఎంతో సన్నంగా ఉండటంవలన వేళ్లు మరీ పొడవుగా

కనిపించాయి. తన గోళ్లకి పైభాగాన మెరుస్తున్న వెండిలాటి తెలుపురంగు నెయిల్‌పాలి వేసుకుంది. అలాటి ఆలోచనలు ఆడవాళ్లకి ఎలా వస్తాయో?

'ఏమిటి?' అందామె, నేనామె చేతిని మరీకాస్త ఎక్కువసేపు పరీక్షించడం చూసి.

టెక్స్ట్‌బుక్ వెంటనే తెరిచాను.

'ఏంలేదు. నీకు లెక్కలు చెప్పటంవరకే నా పని, లెక్కలంటే నువ్వు యిష్టపడ్ చెయ్యటం కాదు. నీకు డాక్టరవాలని ఉందని విన్నాను.'

'ముంబైలోని ఏ కాలేజీలోనైనా చేరాలనుంది.'

'ఎక్స్‌క్యూజ్‌మి?'

'అహ్మదాబాద్‌నుంచి నాకు బయటపడాలనుంది. కాని అమ్మానాన్నా దానికి ఒప్పుకో అదే ఒక గొప్ప కోర్సు అంటే మెడిసిన్ లేక ఇంజనీరింగ్ అంటే అంగీకరిస్తారు. ఇంజనీరింగ్ మ్యాథ్స్ ఉంటాయి, మ్యాథ్ అంటే నాకు వాంతి, అందుకే దాన్ని పక్కన పెట్టాను. నే ఎంచుకోడానికి మిగిలింది మెడిసిన్, అదే నేను తప్పించుకోటానికి దారి. కాని దానికో మెడికల్ ఎంట్రెన్స్ పరీక్ష యింకా...'

విద్యని మధ్యలో ఆపే బటన్ ఏమీలేదని గ్రహించాను. మరి నా దగ్గరున్న సమయ ఒక గంటే, ఆ లోపల ఎవరెస్ట్ శిఖరం ఎక్కటం లాటి ట్యూషన్ చెప్పి ముగించాలి. వెంట అసలు విషయానికొద్దామని అనుకున్నాను.

'ఇంతకీ ఏ టాపిక్‌తో మొదలుపెట్టాలని అనుకుంటున్నావ్?'

'ఈక్వేషన్లు లేనిది ఏదైనా సరే.'

'నీ మెడికల్ ప్రవేశపరీక్ష కోర్సు ఎలా ఉంటుందో చూశాను. మంచి మార్కు సంపాదించుకోవడానికి కాస్త సులభంగా ఉన్న విషయాలు కొన్ని ఉన్నాయి.'

మెడికల్ ఎగ్జామ్‌గైడు తెరిచి ఆమెవేపు తిప్పాను.

'ఇది చూడు, ప్రోబబిలిటీ,' అన్నాను. 'ఇక దీనితోపాటు పెర్మ్యుటేషన్లు మ్యాథ్స్ పరీక్ష పాతికశాతం, గణాంకాలు మరో పది. ఇక్కడ ఈక్వేషన్లు లేవు, కనుక మనం దీని ప్రారంభిద్దామా?'

'తప్పకుండా' అందామె, తన సరికొత్త ఎక్సర్‌సైజు పుస్తకాన్ని బయటకు తీసింది నోటుబుక్‌కి పక్కనే రెండుపెన్నులు ఉంచింది. ప్రోబబిలిటీ చాప్టర్‌లోని మొదటి పే తెరిచింది, భారతదేశంలోనే తనంత శ్రద్ధాళువైన విద్యార్థి మరొకరు లేనట్టు. బహుశా త ఎదుర్కోబోయే విషయం ఏమిటో ఆమెకి తెలీదు.

'సంభావ్యత ఎంతో సులువుగా వినోదాన్నిస్తుంది. నేనలా ఎందుకు అంటున్నానం నువ్వు సంభావ్యతలోని భావాలను నీ దైనందిన సమస్యలకు పరిష్కారాలు కనుక్కోవడం వాడుకోగలవు.'

'అంటే ఏమిటి?'

'అంటే ఏమిటి ఏమిటి?'

'రోజూ ఎదురయ్యే ఎలాటి సమస్యలను మనం పరిష్కరించుకోగలం?' నన్ను ప్రశ్నించిందామె, తన జుట్టుపాయను పక్కకు తోస్తూ.

'సరే, నువ్వు ముందుకెళ్తున్నావు, నన్ను చెప్పనీ.' సులువైన ఉదాహరణకోసం అటూ యిటూ చూశాను. ఎంతో చక్కగా సర్దిపెట్టి ఉన్న ఆమె గదిని గమనించాను, గులాబీరంగు దుప్పట్లు సర్ది ఉన్నాయి. ఎదురుగుండా ఉన్న గోడలమీద వెస్ట్‌లైఫ్, బ్యాక్‌స్ట్రీట్ బాయ్స్, హృతిక్ రోషన్ బొమ్మలు..వాటికి పక్కనున్న గోడనిండా గ్రీటింగ్ కార్డులు. 'ఆ కార్డులు చూశావా?'

'అవన్నీ నా పుట్టింరోజు కార్డులు-స్కూల్లోని నా స్నేహితులిచ్చినవి. రెండునెలల క్రితం నా పుట్టింరోజు జరుపుకున్నాను.'

మరీ ఎక్కువగానే సమాచారం యిచ్చింది, అదంతా నేను పట్టించుకోలేదు. 'అక్కడున్నవి ఇరవైకార్డులనుకో. వాటిలో తెల్లకార్డులే ఎక్కువగా ఉన్నాయి, కొన్ని రంగువి. అవి ఎన్ని?'

'ఐదు రంగు కార్డులు,' అందామె ఆ కార్డులని పరీక్షించాక. 'అయితే ఏమిటట?' అన్నట్లు ఆమె కళ్లు నాకేసి చూశాయి.

'తొందరపడకు.. ఇప్పుడు ఆ కార్డులన్నీ తీసి ఒక సంచీలో వేశాననుకుందాం. తర్వాత ఒక కార్డుని అందులోంచి తీస్తే, ఆ కార్డు రంగుకార్డు అయే సంభావ్యత వేంతవరకు ఉంటుందంటావు?'

'మీరా కార్డులను సంచీలో ఎందుకు వేస్తారు?' అడిగిందామె.

'హైపోథెటికల్ - ఊరికేనే అలా అనుకుందాం. ఏం జరుగుతుంది?'

'ఏమో, నాకు తెలీదు.'

'ఓకే, మనం ఈ ఉదాహరణ తీసుకుని సంభావ్యత యొక్క మూలసిద్ధాంతం గురించి చెప్పుకుందాం. సంభావ్యతని యిలా నిర్వచించవచ్చు,' అంటూ కొన్ని వాక్యాలు రాశాను.

*ప్రాబబిలిటీ = నువ్వు ఏదో జరగాలని కోరుకుంటావు? అలా ఎన్నిసార్లు జరిగింది /*
*ఏదో జరిగే అవకాశం ఉంది, అలా జరిగింది ఎన్నిసార్లు?*

'ఇందులో సింబల్స్ లేవు, ఎందుచేత?' అడిగిందామె.

చూశావుగా, 'ప్రాబబిలిటీ' ఆసక్తికరంగా ఉంటుందని నీకు చెప్పాను కదా! ఇప్పుడు 'డినామినేటర్' (హారం) ను తీసుకుందాం. ఇరవైకార్డులున్న దొంతిలోంచి నేనొక కార్డుని బయటకు తీస్తే, ఎన్ని రకాల కార్డులు బయటకొస్తాయి?'

'ఊఁ... ఇరవై?'

'ఔను, అంతేగా! గుడ్.'

'ఛీ!' అందామె.

నేను నా కోపాన్ని అణుచుకున్నాను. ఆమెకు సులభంగా అర్థం కావటంకోస ఉదాహరణనిస్తుంటే, నన్నేమో ఛీ కొడుతోంది. ఆమె ప్రవర్తనను ఎలా అర్థం చేసుకోవాలి?

'సరే, యిక 'న్యూమెరేటర్ (లవం)కి వద్దాం. నాకో రంగు కార్డు కావాలి. నేనో కార్డు సంచీలోంచి తీస్తే, ఆ దొంతరలోంచి రకరకాల రంగులకార్డులు బయటకి ఎన్నొస్తాయి?

'ఐదు?'

'ఔను, సరిగ్గా చెప్పావు. ఇప్పుడు మన ఫార్ములాను మాటల్లో పెడదాం,' అంటూ యి రాశాను :

*ప్రాబబిలిటీ = నువ్వు ఏదో జరగాలని కోరుకుంటే అలా జరిగినసార్లు (5) /*
*ఏదో జరిగే అవకాశం ఉన్నప్పుడు అలా జరిగినసార్లు (20)*

కాబట్టి, సంభావ్యత = 5/20 = 0.25

'ఇప్పుడు నీకు అర్థం అయిందా? ప్రాబబిలిటీ 0.25, లేక 25 శాతం'. అంటూ పెన్ను టేబిల్ మీద ఉంచాను. నేను రాసిందానిని ఆమె కొద్దిక్షణాలు మళ్లీ చదువుకుంది.

'ఇది చాలా సులువు, కాని పరీక్షల్లోని ప్రశ్నలు యింతకన్నా కష్టంగా ఉంటాయి,' చివరి అందామె.

'ఔను, తొందరపడకు, అది కూడా తెలుసుకుందువుగాని. కాని ముందుగా దా ప్రాథమిక సూత్రాన్ని నువ్వు అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా నువ్వు ఇప్పుడు వాం చేసుకోలేదు.'

ఆమె సెల్‌ఫోన్‌లోని రెండు 'బీప్‌లు నా మాటలకు అడ్డొచ్చాయి. ఆమె తన మంచ పక్కనున్న టేబిల్‌వేపు పరిగెత్తింది ఫోన్ అందుకోవడం కోసం. మంచం మీద కూర్చు తనకొచ్చిన సందేశాన్ని చదువుకుంది. 'నా స్కూల్‌ఫ్రెండ్, ఒట్టి తెలివితక్కువ దద్దమ్మ' చిరునవ్వు నవ్వుతూ ఫోన్‌కేసి ఆప్యాయంగా చూసింది.

నేను మౌనంగా ఉండిపోయాను, ఆమె వెనక్కిరావడంకోసం ఎదురుచూశాను. 'ఓకే మనం యింకో లెక్క చేద్దామా?' అన్నాను. 'మన దగ్గర ఒక కూజా, అందులో ఎర్రరంగు గోలీకాయలు నాలుగు, నీలంరంగువి ఆరు ఉన్నాయనుకో.'

తర్వాతి అరగంటలో మరో మూడు సమస్యలను చేసి చూపించాను. 'చూశావుగా, నువ్వు కాస్త శ్రద్ధ చూపిస్తే, మరీ అంత కష్టమైంది కాదు. గుడ్‌జాబ్!' అంటూ ఆమెను పొగిడాను, ఒక ప్రాబ్లంను ఆమె సాల్వ్ చేయడం చూస్తూ.

'మీకు టీ కావాలా?' అందామె, నా పొగడ్తను పట్టించుకోకుండా.

'నో, థాంక్స్, అన్నిసార్లు టీ తాగే అలవాటులేదు నాకు.'

'ఓహ్, అలాగా–నాక్కూడా ఆ అలవాటు లేదు. నాకు కాఫీ అంటే యిష్టం. మీకు కాఫీ యిష్టమేనా?'

'ప్రాబబిలిటీ అంటే నాకిష్టం, నువ్వు కూడా యిష్టపడాలి. మనం తర్వాతి ప్రాబ్లం చేద్దామా?'

ఆమె సెల్‌ఫోన్ మళ్లీ 'బీప్' యిచ్చింది. తన పెన్నుని జారవిడుస్తూ ఫోన్‌వేపు దూకిందామె.

'దాన్ని విడిచిపెట్టు, నా క్లాసులో మెసేజీలు పనికిరావు,' అన్నాను.

'అబ్బే, ఇదేమో...' చెప్పబోతూ ఆగింది, మధ్యలో తన చేతిని వెనక్కి తీసుకుంటూ.

'నేను చెప్పేదానిమీద నీకు శ్రద్ధ లేకపోతే, నేను వెళ్లిపోతాను. ఈ క్లాసుకోసం ఎంతో మంది స్టూడెంట్లను వదులుకున్నాను.'

నేను కఠినంగా ప్రవర్తించడం చూశాక ఆమె చలించిపోయింది. కాని నేను మిస్టర్ నైస్‌ను మాత్రం కాను. పనిమీద శ్రద్ధ చూపించని వాళ్లంటే నాకు అసహ్యం, ప్రత్యేకంగా మ్యాథ్స్‌ని అసహ్యించుకునేవాళ్లు.

'సారీ' అందామె.

'మనకున్నది కేవలం ఒక గంట. ఆ తర్వాత నీకిష్టమొచ్చిన పనులు నువ్వు చేసుకో.'

'నేను 'సారీ' చెప్పాను.' చేతిలోకి పెన్ను తీసుకుంది, విసుగ్గా దాని మూత తీసిందామె.

●

# ఐదు

'మీరు. తప్పక రావాలి. ఇప్పుడే.' ప్రతీ పదం తర్వాత గాలి లోపలికి పీల్చుకుంటూ అన్నాడు ఆ కుర్రాడు. 'అలీ...'

'నెమ్మదిగా పారస్,' రొప్పుతూన్న కుర్రాడితో అన్నాడు ఇష్. ఆ కుర్రాడు బేల్‌రాంపూర్ మునిసిపల్ స్కూలునుంచి పరుగెత్తుకుంటూ వచ్చాడు, మిమ్మల్ని తనతో రమ్మనమని పట్టుబడుతున్నాడు.

'ఇప్పుడా? ఇంకా నాలుగే అయింది, యిప్పట్నించే షాపు ఎలా మూసేస్తాను?' అన్నాను.

'వాడు ఎప్పుడోగాని క్రికెట్ ఆడడు. ఎప్పుడూ గోలీకాయలు ఆడుతుంటాడు. ప్లీజ్, యివాళ రావా, ఇష్ భయ్యా!'

'పదండి వెళ్దాం. ఇవాళ బిజినెస్ అంతగా లేదుకదా,' అన్నాడు ఇష్ మాతో, చెప్పులు వేసుకుంటూ.

ఓమీ అప్పటికే బయటవున్నాడు. నేను క్యాష్‌బాక్సుని తాళం వేశాను, పక్కనున్న పూల దుకాణందారుడితో మాషాపుని చూస్తూండమని చెప్పాను.

మాకు బాగా అలవాటయిన మా స్కూలు మైదానం చేరుకున్నాం. ఓ ఇరవైమంది కుర్రాళ్లు అలీ చుట్టూ మూగి ఉన్నారు.

'నాకిప్పుడు ఆడాలని లేదు,' గుంపు మధ్యలోంచి ఒక గొంతుక వినిపించింది.

సన్నగా బాగా శుష్కించిపోయిన ఒక కుర్రాడు మైదానంలో కూర్చుని ఉన్నాడు, మొహం మీద చేతులు కప్పుకుని.

'అలా అనకు, ఇష్ భయ్యా నీ ఆటను చూడాలి,' అంటూ పారస్ గుంపుతో చేరాడు, అలీ మోచేతిని లాగాడు.

'నాకు క్రికెట్ యిష్టంలేదు. దానితో తలనొప్పి వస్తుంది నాకు,' అన్నాడు అలీ, అతని చేతులు యింకా అతని మొహాన్ని కప్పే వున్నాయి.

'నీ గురించి చాలా విన్నాను,' అన్నాడు ఇష్, వంగి ఒక మోకాలుమీద అలీకి సమానమైన ఎత్తులో కూర్చుంటూ.

అలీ వేళ్లను జరిపి వాటి సందుల్లోంచి ఇష్ మొహానికేసి చూశాడు. వాడి కళ్లు ఆకుపచ్చ రంగులో అందరూ ఉలికిపడేటట్టు ఉన్నాయి.

'హాయ్, నా పేరు ఇష్. ఈ స్కూల్లో పదమూడేళ్లు చదువుకున్నాను. క్రికెట్ నేర్పుతుంటాను కూడా,' అన్నాడు ఇష్, అలీకి షేక్‌హాండ్ యివ్వటంకోసం చెయ్యిముందు చాపాడు.

అలీ, ఇష్ మొహాన్ని తదేకంగా చూశాడు. తన చేతిని కొంత అయిష్టంగానే ముందుకు చాపాడు.

అలీ పొడవైన జుట్టు శుభ్రంగా పాపిడి తీయబడింది. తన లేతమొహం, నాజూకైన శరీరంతో వాడు ఒక అమ్మాయిలా ఉన్నాడు. ఆ కుర్రాడు క్రికెటర్‌గా కాక, సంగీతం, లేక యితర కళలలో అద్భుతమైన ప్రతిభ కలవాడిలా కనిపించాడు.

'వాడి వయసెంత?' గుంపులో కళ్లద్దాలతో ఉన్న ఒక కుర్రాడిని అడిగాను.

'వాడు ఏడో తరగతి 'సి'లో ఉన్నాడు,' అంటూ ఆ కుర్రాడు జలుబువల్ల ముక్కుతో గట్టిగా గాలి వదిలాడు.

లెక్కకట్టాను, పన్నెండేళ్లకు మించి ఉండడు.

'వాడీ మధ్యనే చేరాడు, అవునా? ఎక్కడనుంచొచ్చాడు?' అడిగాను.

'వీడు షాహ్‌పుర్ మదరసాలో చదివేవాడు మునుపు. వీడిని వాళ్ల నాన్న యిక్కడికి మార్పించాడు. అప్పటినుంచీ, ప్రతి బౌలరూ వీడివల్ల ఆత్మవిశ్వాసం పోగొట్టుకుంటున్నాడు,' అంటూ తుమ్మాడు. ఆ తుమ్ము తుంపరలు నా మీద పడకుండా కాస్తలో తప్పించుకున్నాను.

మైదానంలో ఇష్, ఓమీ మఠంవేసుకుని కూర్చున్నారు అలీతోపాటు.

'నేనట్టే సేపు ఆడలేను. నాకు తలనొప్పొస్తుంది,' అన్నాడు అలీ.

'సరే, నీకు ఆడటం యిష్టం లేకపోతే మానేయ్,' అన్నాడు ఇష్. 'ఇక మనం వెళ్దాం, ఓమీ.'

'మీరు బౌల్ చేస్తానంటే ఒక ఓవరు ఆడగలను,' అన్నాడు అలీ మేం వెళ్లబోతుండగా.

'తప్పకుండా,' అన్నాడు ఇష్ యథాలాపంగా. ఇంకో కుర్రాడు బంతిని వాడి చేతిలోకి విసిరాడు.

గుంపు అంతా వెనక్కి తిరిగింది. ఫీల్డర్సుగా ఉంటామని కొందరు ముందుకొచ్చారు. ఓమీ వికెట్‌కీపరు అయాడు. బౌలర్ వేపు, అంపైర్ ఉండేచోటు, నేను నిల్చున్నాను. అలీ క్రీజులోకి వెళ్లాడు. బౌలర్‌కేసి కళ్లు చిట్లించి చూడసాగాడు. ఇష్ షార్ట్‌రన్‌అప్ తీసుకోగానే జనం చప్పట్లు కొట్టారు. నాజూకుగా లేడికళ్లతోనున్న ఒక కుర్రాడు ఆడటానికి వాళ్లెందుకింత హడావిడి చేస్తున్నారో నాకర్థం కాలేదు. బ్యాట్ యించుమించు వాడంత ఎత్తుంది.

ఇష్ రన్‌అప్ ఒట్టినటనే, నాకు దగ్గరగా వచ్చి ఆగాడు. ఒక ఎదిగిన వ్యక్తి పన్నెండేళ్ల కుర్రాడికి పేస్ బౌలింగ్ చెయ్యడం తెలివిమాలినపని. కుర్రాడికేసి చూస్తూ ఇష్ ఒక చిన్న 'లాలిపాప్' డెలివరీ చేశాడు.

నెమ్మదిగా విసిరిన ఆ బంతి మధ్యలోనే నేలను తాకి క్రీజుకు చేరడంలో కొంత సమయం తీసుకుంది. థప్, అలీ సుతారంగా బ్యాట్‌తో బంతిని కొట్టాడు. బంతి అకస్మాత్తుగా ఎంతో

ఎత్తుకి ఎగిరింది, నేనూ ఇష్ మూడు సెకన్లపాటు అది ఎగురూతుండటం చూశాం. ఆరు!

ఇష్ అలీకేసి చూశాడు, ప్రశంసాపూర్వకంగా తలాడించాడు. అలీ మళ్లీ పొజిషన్‌లో వచ్చాడు, మొహాన్ని విసుగ్గా పెట్టాడు, దానికి కొంత కారణం సూర్యుడు, మరికొంత సరైన డెలివరీ దొరకనందుకు.

తర్వాతి బంతికి, ఇష్ ఎనిమిది అడుగుల రన్-అప్ తీసుకున్నాడు - చూడడానికి అమ్మాయిలా ఉంటేనేం - ఆ కుర్రాడు బాగా ఆడగలడు. మీడియం పేస్ బాల్ బాగా పైకి లేచింది, హిట్టయింది! మరో సిక్సర్!

ఇష్ చిన్నగా నవ్వాడు. అలీ బ్యాట్ బంతిని కొట్టలేదు, అది కొట్టింది ఇష్ గర్వాన్ని. జను చప్పట్లు కొట్టారు.

ఇష్ తర్వాతి బంతికి పదకొండు అడుగుల రన్-అప్ తీసుకున్నాడు. బంతి చేతిలోంచి వెళ్లగానే ఇష్ రుసరుసలాడాడు. బంతి అలీ భుజం మీదికి దూసుకొచ్చింది. అలీ ఒంటికాలి మీద డాన్సు చేస్తున్నట్టు గిర్రున తిరిగి బంతిని కొట్టాడు - ఆరు!

మూడుబంతులు, మూడు ఆర్లు - ఇష్ మొహం మాడిపోయింది. ఓమీ నోరు తెరుచుకుని ఉండిపోయాడు, కాని, వికెట్‌కీపింగ్ మీద దృష్టిపెట్టాడు. ఇష్‌కోసం తన ప్రతిస్పందనను వాడు అదుపులో ఉంచుకోడానికి ప్రయత్నిస్తున్నట్టు నాకనిపించింది.

'అలీ విలక్షణమైన ఆటగాడు, అలీ ఒక ఫ్రీక్,' అంటూ ఫీల్డింగ్ చేస్తున్న ఒక కుర్రాడు అరిచాడు. అలీకి ధ్యానభంగమైంది.

'నువ్వు ఆడు,' అన్నాడు ఇష్ అలీతో, ఫీల్డర్‌వేపు కోపంగా చూశాడు.

ఇష్ బంతిని తన ప్యాంటుమీద మూడుసార్లు రుద్దాడు. బంతిని పట్టుకునే పద్ధతి మార్చాడు. తన భుజాకీ, వీపుకీ సంబంధించిన కొన్ని వ్యాయామాలు చేశాడు. తనింతవరకు తీసుకున్న అన్ని రన్-అప్స్ కన్నా ఎక్కువదూరం తీసుకుని, ముందుకి పరిగెత్తి, తన శక్తినంతా వినియోగించి బంతిని విసిరాడు. బంతి వేగంగా వెళ్లింది, కాని అది ఫుల్ టాస్. ఈ డెలివరీలో ఇష్ నిరాశ తొంగిచూసింది. ఆ బంతికి శిక్ష పడవలసిందే! అలీ రెండడుగులు ముందుకు వేశాడు, జోరుగా బ్యాట్‌తో బంతిని కొట్టాడు. బంతి ఎంతోపైకి ఎగిరింది, మైదానం అవతలి వైపుకి చేరింది, క్లాసురూం కిటికీకి తగలడం కొద్దిలో తప్పింది.

నేను నవ్వాను. నవ్వకుండా ఉండాల్సింది, కాని నవ్వాను. నా బ్యాచ్ స్కూలు చాంపియన్ ఒక చిన్న కుర్రాడి చేతిలో పబ్లిక్‌లో అంత ఘోరంగా ఓడిపోవడం మరీ నవ్వు పుట్టించేదిగా ఉంది. కనీసం నాకు నిజం చెప్పాలంటే కేవలం నాకే.

'ఏమిటీ?' విసుగ్గా అడిగాడు ఇష్.

'ఏంలేదు,' అని జవాబిచ్చాను.

'ఎక్కడ చచ్చిందా వెధవ బాల్?'

'వాళ్లు వెతుకుతున్నారు. మా షాప్‌లో ఒక బంతిని కొనాలనుకుంటున్నారా, కోచ్‌గారూ?' మృదువుగా వెక్కిరించాను.

'సోర్మయ్,' బంతి తనవేపు దొర్లుకుంటూ వస్తూంటే, ఇష్ బుసకొట్టాడు.

ఇష్ మరో రన్-అప్ తీసుకోబోతుండగా అలీ క్రీజ్‌లో కూలబడ్డాడు.

'ఏం జరిగింది?' ఓమీ అందరికన్నా ముందుగా వాడిని సమీపించాడు.

'మీకు చెప్పాను కదా, నాకు తలనొప్పి వచ్చింది. నేనిక వెళ్లచ్చా?' అన్నాడు అలీ, పసిపిల్లాడి గొంతుతో, వాడి కళ్లు ఏ క్షణంలోనైనా కన్నీళ్లు కురిసేటట్టున్నాయి.

ఓమీ, ఇష్ వేపు నావేపు చూశాడు. నేను భుజాలెగరేశాను.

'నేను మీకు చెప్పాను, అవునా? వాడో ఫ్రీక్!' అంటూ పారస్ మావేపు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

అలీ లేచి నిల్చున్నాడు. 'నేనెళ్లొచ్చా?'

మేం తలూపాం. అలీ తన జేబులోంచి కొన్ని గోలీకాయలు తీశాడు, అవి వాడి కళ్లని పోలి ఉన్నాయి. చేతిలో వాటిని తిప్పుతూ, వాడు మైదానంనుంచి బయటకి వెళ్లిపోయాడు.

*

'నేను నమ్మలేకపోతున్నాను,' అని ఇష్ ప్రకటించాడు, పొద్దున్నే ఓ యాభై పుష్-అప్‌లు పూర్తిచేశాక వాడొచ్చి నాపక్కన బ్యాంకు పెరడులోని నేలపైన కూర్చున్నాడు.

ఓమీ తన వందకోటా పూర్తి చెయ్యడంలో నిమగ్నుడయ్యాడు.

'టీ,' అని అంటూ ఇష్‌కి వాడి కప్పు యిచ్చాను. నా ఆప్తమిత్రుడికి నిన్న ఒక పెద్ద మనస్సంక్షోభం ఎదురయింది. నేను వాడికి పెద్దగా సాయం చేయలేకపోయాను, బ్యాంకు కిచెన్‌లో వాడికోసం బెస్ట్ అల్లం టీ కలిపివ్వడం తప్ప.

'అది కేవలం లక్ అనలేం కదూ? అలా జరిగుండదు,' అన్నాడు ఇష్ తన ప్రశ్నలకు తనే జవాబు చెప్తూ.

ప్లేటులోని బిస్కట్లకేసి చూపిస్తూ నేను తలూపాను. వాడు దాన్ని పట్టించుకోలేదు. అలీ సంఘటన వాడి ఆకలిని పూర్తిగా చంపేసి వుంటుందా అన్న భయం నాకు పట్టుకుంది. ఇష్ తనలో తనే మాట్లాడుకోసాగాడు. నేను వాడి విషయం వాడికే వదిలేశాను. ఓమీ సిట్‌అప్‌లు చెయ్యడం మొదలెట్టాడు. వ్యాయామం ఒకపక్క చేస్తూనే, హనుమాన్‌చాలీసా చదవసాగాడు. పొద్దున్న మాకు దొరికే ఈ కాస్త విరామం అంటే నాకెంతో యిష్టం, పిల్లలకి పాఠాలు చెప్పటం అయిపోతుంది, షాపు తెరవటానికి కొంత టైముంటుంది. ఆ సమయం ఏదైనా కొంచెం ఆలోచించటానికి పనికొస్తుంది. అన్నట్టు ఈ మధ్యన నేను కేవలం షాపు గురించే ఆలోచిస్తున్నాను. 'ఇప్పటికి ఇరవైఐదువేలు పొదుపు అయింది. డిసెంబరుకల్లా మరో పదిహేనువేలు,' అంటూ గొణిగాను. 'ఒక నలభైవేలు డిపాజిట్‌గా బిల్డరు ఒప్పుకుంటే, ఈ సంవత్సరం ఆఖరుకల్లా నవరంగపురా లీజు సంపాయించగలను.'

నాకోసం మరో కప్పు టీ పోసుకున్నాను. 'ఇవిగో నీ షాపు తాళాలు, మామా. మేం ఏ మాల్‌లోని మా నవరంగ్‌పురా షాపుకి మారిపోతున్నాం,' నూరోసారి నా కలలోని డైలాగు నా మనసులో మళ్లీ అనుకున్నాను. ఇంకా మూడునెలలే అని నాకు నేను భరోసా చెప్పుకున్నా

'మీరంతా కలిసి బిస్కట్లన్నీ ఖాళీ చేసేశారా?' తన వ్యాయామం పూర్తయాక మాద్గ కొస్తూ అడిగాడు, ఓమీ.

'సారీ, టీ?' యివ్వబోయాను.

ఓమీ వద్దని తలాడించాడు. ఒక పాల ప్యాకెట్‌ను తెరిచి నోట్లో పెట్టుకున్నాడు. నా వాడు టీ ఎక్కువ తాగడు. కాఫీ అంటే ఇష్ ఇంట్లోవాళ్లకి ఇష్టం. విద్య నాకు టీ యిస్తానన గుర్తొచ్చింది, మూర్ఖురాలు నన్ను వెక్కిరించింది.

'ఇంకా అలీ గురించే ఆలోచిస్తున్నావా?' ఇష్‌తో అన్నాడు, ఓమీ మీసాలకి అంటుకు పాలను తుడుచుకుంటూ.

'వాడొక అద్భుతం! నేను మరీ బాగా బాల్ చెయ్యలేదు అలా అని మరీ దరిద్రంగా కూ చెయ్యలేదు. కాని వాడేమో, వాడేమో...' మాట్లాడటానికి ఇష్‌కి మాటలు దొరకలేదు.

'నాలుగు సిక్సర్లు. నమ్మలేం!' అన్నాడు ఓమీ. వాళ్లంతా వాడిని ఒక ఫ్రీక్‌గా పిలవడం ఆశ్చర్యమేం లేదు.

'వాడు ఫ్రీకో కాదో తెలీదు కాని వాడొక మంచి ఆటగాడు,' అన్నాడు ఇష్.

'ఈ ముస్లిం కుర్రాళ్లు ఉన్నారు చూశావూ, వాళ్లెలాంటివాళ్లో చెప్పలేం...' అంటూ ఓ మిగిలిన పాలని తాగేశాడు.

'నోర్ముయ్. వాడో అద్భుతమైన ఆటగాడు. వాడిలా ఆడేవాడిని నేనింతవరకు చూడలేదు నాకు వాడికి కోచ్ చెయ్యాలనుంది.'

'తప్పకుండా, వాడు దానికోసం డబ్బిచ్చినంత కాలం. నాలుగుబంతుల కన్నా వా ఎక్కువ ఆడలేకపోతున్నాడు. నువ్వు వాడికి సాయపడగలవు,' ఇష్‌తో అన్నాను.

'ఏమిటీ? నువ్వా ముస్లిం కుర్రాడికి క్రికెట్ నేర్పుతావా?' ఓమీ మొహం విచా పులుముకుంది.

'బేల్‌రాంపూర్‌లో బెస్ట్ ప్లేయర్‌కి నేను నేర్పుతాను. ఆ కుర్రాడికి సహజంగా అద్భుతమైన ప్రతిభ ఉంది. మీకు తెలుసుకదా అదెలాటిదో?'

'టీమ్ ఇండియా?' సూచించాను.

'ఉష్, అది అదృష్టం అనకు, వాడిలో ఉందా ప్రతిభ. నాకు వాడికి నేర్పాలనుంది. స్కూలు వాడిని నాశనం చేస్తుంది. అక్కడ కోర్సు పాఠాలే సరిగ్గా చెప్పరు, ఇక ఆటల సం వేరే చెప్పాలా?'

'మనమేం ఒక ముస్లిం కుర్రాడికి పాఠాలు చెప్పబోటం లేదు,' ఓమీ వీటో చేశాడు. 'బి మామ నన్ను చంపేస్తాడు.

'మరీ ఓవర్‌రియాక్టు కాకు. ఆయనకు తెలియనివ్వం. మనం బ్యాంకు ఆవరణలో నేర్పుతాం,' అన్నాడు ఇష్. ఆ తర్వాత జరిగిన వాదప్రతివాదాల్లో ఇష్, ఓమీ ఒకరికేసి ఒకరు కోపంగా చూస్తూండిపోయారు. చివరికి, ఎప్పటిలానే, ఓమీ ఇష్ చెప్పింది ఒప్పుకున్నాడు.

'మీ యిష్టం. కాని వాడు మన షాపు దరిదాపులకి రాకుండా మీరు చూడాలి. బిట్టూ మామకిగాని తెలిసిందంటే, మనని షాపునించి బయటకు గెంటేస్తాడు.'

'ఓమీ చెప్పింది నిజమే. మరో కొన్ని నెలలు మనకీ షాపు అవసరం వుంది,' అన్నాను.

'ఒక డాక్టరు దగ్గరకి వెళ్లాల్సిన అవసరం కూడా వుంది,' అన్నాడు ఇష్.

'డాక్టరా?' అడిగాను.

'నాలుగు బంతులకే వాడికి తలనొప్పి వస్తోంది. మేం ప్రాక్టీసు ప్రారంభించేముందు వాడినో డాక్టరుకు చూపించాలనుకుంటున్నాను.'

'వాడి దగ్గర డబ్బు వసూలు చెయ్యాలంటే, వాడి తల్లిదండ్రులతో మీరు మాట్లాడ వలసుంటుంది,' అన్నాను.

'నేను వాడికి ఫ్రీగా నేర్పబోతున్నాను,' అన్నాడు ఇష్.

'అయినా, మనదేశంలో తలిదండ్రులకు క్రికెట్ ఆటంటే శుద్ధ టైము దండగ వ్యవహారం.'

'సరే, మనం వాడి ఇంటికి వెళ్దాం,' అన్నాడు ఇష్.

'ఏ ముస్లిం యింటికీ నేను రాబోవటం లేదు,' అన్నాడు ఓమీ కోపంతో వణికిపోతూ. 'నేను రావటం లేదు' అన్నాడు మళ్లీ.

'ముందు మనం షాపుకెళ్లి దాన్ని తెరవాలి. ఇది బిజినెస్ టైము,' అన్నాను.

*

'క్రికెట్ వద్దు, నాకు గోలీకాయలు యిష్టం,' ఐదోసారి అలీ తన నిరసన తెలిపాడు. ఇష్ వాడికోసం నాలుగు చాకొలేట్లు (షాపుకు నష్టం తెచ్చాడు, మూర్ఖుడు!), ప్రతీ ఒక సిక్సర్‌కని తీసుకొచ్చాడు. అలీ చాకొలేట్లు తీసుకున్నాడు. కాని క్రికెట్ కోచింగ్‌కు 'నో' చెప్పాడు, డాక్టర్‌ను కలుసుకోనని చిందులు వేశాడు.

'మా షాపులో గోలీకాయలున్నాయి,' అంటూ బుజ్జగించాను. 'జయపూర్‌నుంచి ప్రత్యేకమైన నీలంరంగులో వున్నవి.. నువ్వు డాక్టర్ దగ్గరికొస్తే, ఒక డజను నీకే... డాక్టర్ దగ్గరలోనే వీధికి అటువైపు ఉన్నాడు.'

తన ఆకుపచ్చ గోలీకాయలతో అలీ నాకేసి చూశాడు.

'పొద్దున్న ఒక క్రికెట్ కోచింగ్ క్లాసుకొస్తే రెండు డజన్లు యిస్తాను,' అన్నాను.

'డాక్టరు దగ్గరకైతే వస్తాను. కోచింగ్ క్లాసుకు మాత్రం అబ్బాని అడగండి.'

'మీ అబ్బా పేరు, ఎడ్రసూ యియ్యి' అడిగాను.

'నసీర్ ఆలం, ఏడో పోల్, గ్రౌండ్ ఫ్లోర్‌లో మూడో యిల్లు.'

'ఏం పేరు చెప్పావ్?' అడిగాడు ఓమీ.

'నసీర్ ఆలం,' మళ్లీ అన్నాడు అలీ.

'ఆ పేరెక్కడో విన్నాను. కాని జ్ఞాపకం రావటం లేదు...' గొణిగాడు ఓమీ, కాని ఇష్ పట్టించుకోలేదు.

'డాక్టర్ వర్మగారి క్లినిక్ తర్వాతి పోల్‌లో ఉంది. పద పోదాం,' అన్నాడు ఇష్,

* * *

'వెల్‌కం, మీలాంటి కుర్రాళ్లు నా క్లినిక్‌కి రావడం ఒక కొత్త మార్పు.. నాకెం ఆనందంగా వుంది,' అన్నాడు డాక్టర్ వర్మ తన కళ్లద్దాలు తీసేస్తూ. ఏభైఏళ్ల వయసున్న రుద్దుకున్నాడు. మూడేళ్లక్రితం నేనాయన్ని కలుసుకున్నప్పటికన్నా యిప్పుడాయన ముద రెండింతలయాయి. ఒకప్పటి నల్లటిజుట్టు తెల్లబడింది. వృద్ధాప్యం వచ్చేసింది.

'ఇంతకీ యీ టైగర్ ఎవరు? ఏదీ నోరు తెరు, బాబా,' అన్నాడు డా. వర్మ. అల ప్రకారం టార్చివేసి చూశాడు. 'ఏం జరిగింది?'

'సమస్యేం లేదు. మేం కొన్ని ప్రశ్నలు అడగదలుచుకున్నాం,' అన్నాడు ఇష్.

డాక్టర్ టార్చ్‌ని కింద పెట్టేసాడు. 'ప్రశ్నలా?'

'ఈ కుర్రాడికి క్రికెట్ ఆటలో మంచి నేర్పు వుంది. అదెలా వీలయిందో నాకు తె కోవాలనుంది డాక్టర్,' అన్నాడు ఇష్.

'ఎలా ఆడతాడు?' అన్నాడు డా. వర్మ 'కొందరిలో ఆ ప్రతిభ వుంటుంది.'

'నేను నాలుగు బంతులు బౌల్ చేశాను. నాలుగిటిని చావబాదాడు, అన్నీ సిక్స అన్నాడు ఇష్.

'ఏమిటీ?' అన్నాడు డా. వర్మ. డా. వర్మకు తమ చుట్టుపక్కలున్న ఆటగాళ్లలో ఇష్ ప్లేయర్ అని తెలుసు.

'నమ్మలేం, కాని నిజం,' మధ్యలో కల్పించుకున్నాను. 'అంతేకాదు, ఆ నాలుగు బంతు తర్వాత చతికిలపడిపోయాడు, తలనొప్పి పెడుతోందని అన్నాడు.'

డా. వర్మ, అలీ వేపు తిరిగాడు. 'నీకు క్రికెట్ యిష్టమేనా, బాబా?'

'లేదు,' అన్నాడు అలీ.

'సాధారణంగా వచ్చే వైరల్ ఫీవర్ కన్నా యిది మరింత క్లిష్టంగా వుంది. నాలు బంతులయాక ఏం జరిగింది బాబా?'

'నేను ఏకాగ్రతతో ఎప్పుడు ఆడినా, నా తల నొప్పిపెట్టడం ప్రారంభమవుతుం అన్నాడు అలీ. తన చేతులు జేబులోకి పోనిచ్చాడు. గోలీకాయలు ఒరుసుకుంటూ చప్పుడు నాకు వినిపించింది.

'నీ కళ్లనొకసారి పరీక్షించాలి,' అన్నాడు డా. వర్మ. లేచి నిల్చుని వాడిని టెస్టింగ్ రూం తీసుకెళ్లాడు.

'నీ ఐసైట్ బ్రహ్మాండంగా వుంది,' అన్నాడు డా. వర్మ వెనక్కి వస్తూ. 'సిటీ హాస్పిటల్ నా స్నేహితుడు డా. ముల్తానీని నువ్వు కలిస్తే బావుంటుంది. ఆయన కంటిజబ్బుల నిపుణుడు, అమెరికాలోని ఒక బేస్‌బాల్ జట్టుకు డాక్టర్‌గా పనిచేశారు. నిజానికి ఒక సంవత్సరంగా ఆయన్ని నేను కలుసుకోలేదు. కావాలంటే రేపు మిమ్మల్ని ఆయన దగ్గరకు తీసుకెళ్లగలను.'

మేం తలూపాం. పర్సుకోసం జేబులో చెయ్యి పెట్టాను. డా. వర్మ అలా చెయ్యొద్దన్నట్టు నావేపు కఠినంగా చూశాడు.

'విచిత్రంగా వుంది,' ఒకే ఒక మాట అన్నాడు డా. ముల్తానీ అలీ తాలూకా ఎమ్ఆర్ఐ స్కాన్‌ను పైకెత్తి పట్టుకుని. అలీతో ఆయన రెండుగంటలసేపు గడిపాడు. ఊహించదగిన ప్రతీ పరీక్షనూ అలీపై చేశాడు – ఫిట్‌నెస్ చెక్, బ్లడ్ టెస్ట్, రెటినల్ స్కాన్స్, కంప్యూటరైజ్డ్ హ్యాండ్-ఐ కోఆర్డినేషన్ పరీక్ష. మ్యాట్రిక్స్ స్టైల్ ఎంఆర్ఐలో అలీ ముందుగా తన తలను ఒక చాంబర్‌లో పెట్టి పడుకోవలసివచ్చింది, ఆ పరీక్ష ఎంతో ప్రయోజనకారి అయింది.

'నేను స్పోర్ట్స్ డాక్టర్‌గా ఉన్న రోజులని ఎంతో మిస్ అవుతున్నాను, వర్మా. అంబదావద్ మీదున్న ప్రేమవల్ల నేను ఎన్నో వదులుకోవలసివచ్చింది,' అన్నాడు డా. ముల్తానీ. మాకోసం టీ, ఖాకరా తెప్పించాడు.

'నాతో పని పూర్తయిందా?' అన్నాడు అలీ ఆవలిస్తూ.

'ఇంచుమించు... నీకు ఆడుకోవాలనుంటే బయట తోటలో గోలీకాయలతో ఆడుకో,' అన్నాడు డా. ముల్తానీ. అలీ బయటకు వెళ్లిందాకా ఆయనేం మాట్లాడలేదు.

'కాస్త తలనొప్పికి చాలా హడావిడి చేశావ్, ముల్తానీ,' అన్నాడు డా. వర్మ.

'అది కేవలం తలనొప్పి మాత్రమే కాదు,' అన్నాడు డా. ముల్తానీ, ఖాకరా నములుతూ. 'ఇష్ సరిగ్గానే చెప్పాడు, ఆ కుర్రాడిలో అసాధారణమైన ప్రతిభ వుంది.'

'ఏమిటది?' అని అడిగాను. ఎలాటి బౌలర్‌నయినా అలీ చిత్తుచేసేటట్టు, బంతిని వేగంగా కొట్టగలడని ఆ పరీక్షల్లో ఏ రకంగా రుజువయింది.

ఆ కుర్రాడికి హైపర్-రిఫ్లెక్స్ ఉంది. వైద్యపరిభాషలో దాన్ని అసాధారణత అని అంటారు, కాని క్రికెట్ ఆటకి అదొక గిఫ్ట్‌గా పరిణమించింది.'

'హైపర్..యింకా ఏమిటి?' అడిగాడు ఓమీ.

'హైపర్ రిఫ్లెక్స్,' అంటూ డా. ముల్తానీ తన టేబిల్ మీదున్న గుండ్రని గాజు పేపర్ వెయిట్‌ని అందుకుని, దాన్ని ఓమీ మీదకు విసిరినట్టు నటించాడు. ఓమీ తటాలున కిందికి వంగాడు. 'దీన్ని నీమీదకు విసిరితే, నువ్వేం చేస్తావు? నువ్వు ఆత్మరక్షణకోసం దాన్ని తప్పించుకోవడం కోసం ప్రయత్నిస్తావు. నీకు నేను ముందుగా వార్నింగ్ యివ్వలేదు, ప్రతీదీ కన్నుమూసి తెరిచేలోగా జరిగిపోయింది. అంటే, నువ్వు, తప్పించుకోవాలన్న నిర్ణయం ఆలోచనతో చేసింది కాదు, అది అలా జరిగింది, అంతే!'

డా. ముల్తానీ కాసిని మంచినీళ్లు తాగి, మళ్లీ చెప్పటం మొదలెట్టాడు. 'రోజువారీ జీవితంలో దీన్నంతగా పట్టించుకోం, ఎప్పుడైనా మరీ వేడిగాగాని లేక మరీ చల్లగాగాని వున్న

వస్తువును మనం పట్టుకున్నప్పుడు తప్ప. కాని క్రీడల్లో యిది కీలకమైంది.' డా. ము మాట్లాడటం ఆపి, కొన్ని రిపోర్టు కాగితాలు, మరో ఖాకరా అందుకున్నాడు.

నేను బయటవున్న అలీకేసి కిటికీలోంచి చూశాను. వాడొక వడిసెలతో ఒక గోలీకా యింకో గోలీకాయను కొడుతూ కనిపించాడు.

'అయితే అలీకి మంచి రిఫ్లెక్స్‌లు ఉన్నాయి, అంతేకదూ?' అన్నాడు ఇష్.

'వాడి రిఫ్లెక్స్‌లు మనకున్నవాటికన్నా పదింతలు మెరుగైనవి. కాని అంతకన్నా మరికొన్ని ఉన్నాయి. రిఫ్లెక్స్ ఏక్షన్‌తోపాటు, మనిషి మెదడు రెండురకాలుగా నిర్ణ తీసుకుంటుంది. మొదటిదేమో ఎక్కువసేపు విశ్లేషించాక తీసుకునేది - ఏదైనా ఒక స మెదడులో తీవ్రమైన విశ్లేషణకు లోనవుతుంది, ఆ తర్వాత మనం ఏం చేయాలన్న నిర్ణ తీసుకుంటాం. ఇకపోతే మరొకటి, ప్రత్యేకమైనది, రెండో రకం వుంది - ఇది చాలా త్వ జరుగుతుంది కాని నిర్దుష్టంగా ఉండదు. సాధారణంగా ఎక్కువ సమయం తీసుకుం మనకి దాని గురించి తెలుస్తుంది. కాని కొన్నిసార్లు తొందర పరిస్థితుల్లో మెదడు షా పద్ధతిని ఎంచుకుంటుంది. దానిని క్విక్-థింక్ మోడ్ అని అనొచ్చు.'

మేము తలూపాం. డా. ముల్తానీ చెప్పుకుంటూ పోయాడు :

'రిఫ్లెక్స్ ఏక్షన్‌లో మెదడు, ఆలోచనాప్రక్రియని బాగా తగ్గించి, చర్య తీసుకుంటు వాడు 'డక్' చేయచ్చు, బంతిని పట్టుకోవాలని ప్రయత్నించడం మరచిపోవచ్చు. అ స్పందనకు తీసుకునే సమయం చాలా వేగంగా ఉంటుంది. క్రీడల్లో అనేక సందర్భాలో సాధ్యమయే ప్రతీమార్గం గురించి ఆలోచించవలసిన అవసరం కలుగుతుంది - విశ్లేషించ తక్షణం ఆలోచించడం లేదా రిఫ్లెక్స్‌లో చర్య తీసుకోవటం.'

'మరి అలీ?' అడిగాడు ఇష్.

డా. ముల్తానీ ఎంఆర్ఐ స్కాన్‌ని మళ్లీ అందుకున్నాడు. 'అలీ తాలూకా మెదడులో సమ్మోహనశక్తి ఉంది. వాడి మొదటిది, రెండోది, చివరకి మూడో రిఫ్లెక్స్ పద్ధతి ఆలోచనలు కలగలిసిపోయి ఉన్నాయి. వాడు స్పందించే సమయం, రిఫ్లెక్స్ చర్య వేగంగానూ ఉంటుంది, అయినప్పటికీ వాడు తీసుకునే నిర్ణయం విశ్లేషించి తీసుకునేదా నిర్దిష్టంగా ఉంటుంది. నువ్వు అత్యంత వేగంగా విసిరిన బంతిని వాడు కొట్టడాన్ని అనుకుంటున్నావు, కాని వాడి మెదడు ఆ బంతి ప్రయాణం చేసిన మార్గాన్ని సుల చూసింది - సుతారంగా విసిరిన బంతిని చూసినట్టు.'

'కాని నేను ఫాస్ట్‌గానే బౌలింగ్ చేశాను.'

'ఔను, కాని వాడి మెదడు దాన్ని రిజిష్టర్ చేసుకుని దానికి అనుగుణంగా తీసుకుంది. దానిని అర్థం చేసుకోవడం కష్టం అయితే... అలీ బంతిని స్లోమోషన్‌లో చూసి ఊహించుకో. ఒక మామూలు ఆటగాడు రెండోదో, లేక మూడో ఆలోచనామా ఫాస్ట్‌బాల్‌ను కొట్టడానికి ఎన్నుకుంటాడు. అలీ మొదటిదాన్నే వాడతాడు, ఒక సా

ఆటగాడికి కొన్ని సంవత్సరాల సాధన అవసరమవుతుంది - తన రెండో మార్గంలో బంతి నిర్దుష్టంగా కొట్టి మంచి ఆట ఆడటానికి. అలీకి ఆ అవసరం లేదు. అదే వాడికున్న ప్రత్యేకత.'

డా. ముల్తానీ చెప్పిన మాటలు జీర్ణం చేసుకోవడానికి మాకో నిమిషం పట్టింది. మేము దాన్ని అర్థం చేసుకోవటానికి నిశ్చయంగా మొదటిమార్గంలోనే ఆలోచించాం.

'వాడికి పేస్ డెలివరీ, స్లోమోషన్ కింద వస్తుందా?' మళ్లీ ప్రయత్నించాడు ఇష్.

'కేవలం వాడి మెదడుకే! వేగంగా దాన్ని విశ్లేషిస్తుందది. అయితే ఫాస్ట్‌బాల్‌తో నువ్వు వాడిని కొట్టావనుకో, అప్పుడు వాడికి దెబ్బ తగులుతుంది.'

'అది సరే, బంతిని అంత దూరం వాడు ఎలా కొట్టగలిగాడు?' అడిగాడు ఇష్.

'వాడు మరీ అంత గట్టిగా కొట్టడు. ఎంతో వేగంగా వస్తోన్న బంతి దిశను మాత్రమే మారుస్తాడు. ఆ బంతికున్న శక్తి చాలావరకు నీదే!'

'వాడిలాటి ప్రతిభవున్న ఆటగాళ్లని మరెవరినైనా చూశారా?' నాకు తెలుసుకోవాలనిపించింది.

'ఇంతటి ప్రతిభని చూడలేదు. ఈ కుర్రాడి మెదడులోని నరాలు సాధారణంగా మిగిలినవారిలో ఉండేవాటికన్నా భిన్నంగా ఉన్నాయి. కొందరు దీన్ని ఒక లోపం అని అనచ్చు, అందుకే నా సలహా ఏమిటంటే దీనిని గురించి మీరు పెద్దగా పట్టించుకోకండి.'

'వాడు భారత్ జట్టుకి పనికొస్తాడు,' అన్నాడు ఇష్. 'డాక్టర్ ముల్తానీ, మీకు అది తెలుసు కదూ', అని అడిగాడు.

డా. ముల్తానీ నిట్టూర్చాడు. 'వెల్, అప్పుడే కాదు. ఎందుకంటే వాడికున్న తలనొప్పుల సమస్య అలాగే ఉంది కదా! వాడి మెదడు ఎంతో వేగంగా ఒక పక్క విశ్లేషణ చేస్తూనే మరో పక్క అంత త్వరగానూ అలసిపోతూంటుంది. వాడు ఆట పూర్తిగా ఆడగలగాలి. వాడి మెదడు రిఫ్రెష్ అయి తనకున్న నైపుణ్యాన్ని మళ్లీ వాడుకునేటంత వరకు వాడు నిలదొక్కుకోవాలి.

'అలా జరుగుతుందా?' అడిగాడు ఇష్.

'ఔను, ఒక శిక్షణ నియమం పాటిస్తే, క్రికెట్ ఆటకి సంబంధించిన యితర విషయాలన్నీ వాడు నేర్చుకోవాల్సి వుంటుంది. వాడు వికెట్ల మధ్య పరుగులు తీస్తుంటాడని నాకనిపించటం లేదు. ఈ కుర్రాడికి ఆ బలం లేదు. వాడెంతో బలహీనంగా ఉన్నాడు, యించుమించు పోషకాహారం లోపించిన వాడిలా,' అన్నాడు డాక్టరు.

'నేను వాడికి శిక్షణ యిస్తాను,' అంటూ ఇష్ ప్రతిజ్ఞ చేశాడు. 'ఓమీ నాకు సాయం చేస్తాడు. ఓమీ వాడి చేత తిండి తినిపించి, ఆరోగ్యవంతుణ్ణి చేస్తాడు.'

'లేదు, నావల్లకాదు,' ఓమీ ఒప్పుకోలేదు, అందరూ వాడికేసి చూశారు. 'డాక్టర్ వర్మా, నేనెందుకు చెయ్యలేనో వాళ్లకి చెప్పండి.'

'ఎందుకంటే వాడో ముస్లింకనక. ముల్తానీ, నీకు ముస్లిం యూనివర్సిటీకి చెందిన నసీర్ గుర్తున్నాడా? అలీ వాడి కొడుకు.'

'ఎవరూ, ఆ నసీరా? ఔను, యూనివర్సిటీ ఎలక్షన్లలో ప్రచారం చేసేవాడు. ఒకప్పు వాడొక తీవ్రవాది, కాని మారాడని విన్నాను.'

'ఔను, ఆయనిప్పుడు పూర్తిగా రాజకీయాలలో ఉన్నాడు, ముస్లిం మతవాద పార్టీను ఒక లౌకిక పార్టీలోకి మారాడు,' అన్నాడు డా. వర్మ.

ఇష్ ఆశ్చర్యంతో డా. వర్మ వేపు చూశాడు.

'నిన్న మీరంతా వెళ్లాక యివన్నీ తెలుసుకున్నాను. అప్పుడప్పుడూ, నాకు అనిపిస్తూంటు నేనొక పుకార్ల కేంద్రం నడుపుతున్నానని, ఒక క్లినిక్ కాదని,' డా. వర్మ నవ్వాడు. 'ఏదైత మన ముందో సమస్య ఉంది. ఒక గుడిలోని పూజారి కొడుకు ఒక ముస్లిం కుర్రాడికి నేర్పు

'నాకు వాడికి నేర్పాలని లేదు,' అన్నాడు ఓమీ తొందరగా.

'నోర్ముయ్ ఓమీ. మనం అంతా యిక్కడికి ఏ పని మీద వచ్చామో నీకు కనిపించ లేదా?' అన్నాడు ఇష్.

ఓమీ లేచి నిల్చున్నాడు. ఇష్ వేపు నిరాశగా చూస్తూ గది బయటకు వెళ్లిపోయా

'స్టేట్ అకాడమీ అయితే ఎలా ఉంటుంది?' అన్నాడు డా. వర్మ.

'వాళ్లు వాడిని పూర్తిగా పాడుచేస్తారు,' అన్నాడు ఇష్.

'అది నిజమే.' డా. ముల్తానీ ఆగాడు. 'వాడు మరీ చిన్న కుర్రాడు.. ముస్లిం.. పేదవా సరైన శిక్షణ లేనివాడు. నా సలహా ఏమంటే వీడిని వీడికున్న ప్రతిభని ప్రస్తుతానికి రహస్య ఉంచండి. సరైన సమయం కోసం వేచి చూద్దాం.'

మేము క్లినిక్ బయటకొచ్చాం. నా జేబులోంచి నాలుగు గోలీకాయలు బయటకు అలీని పిలిచాను.

'అలీ, టైమయింది, యింటికి వెళ్దాం. ఇదుగో వీటిని అందుకో!'

నేను కావాలనే ఆ నాలుగు గోలీకాయలను గాలిలోకి పైకి, వాడి వేపుకి విసిరా ఉద్దేశపూర్వకంగా వాటి మధ్య ఎడం ఉండేటట్టు చూసి విసిరాను.

తన ఆట మధ్యలో వదిలేసి అలీ గాలిలోని గోలీకాయలను చూశాడు. నేలమీద బాసిం వేసుకొని కూర్చున్న స్థితిలోనే కదలకుండా ఉంటూ తన ఎడమ చేతిని పైకెత్తాడు, ఒక రెండు, మూడు, నాలుగు – ఒక మంత్రదండంలా కదిలింది వాడి ఎడమ చెయ్యి, ప్రతి గోలీనీ వాడు పట్టుకున్నాడు.

●

# ఆరు

'ఆయన ఒప్పుకోడు, నేనాయనతో మాట్లాడి చూశాను,' అన్నాడు అలీ బుసలు కొడుతూ. అతని ఇంటికి వెళ్లటానికి మేం బేల్‌రాంపూర్ శివార్ల వరకూ వెళ్లాల్సి వచ్చింది. వాడు మురికివాడలాటి పోల్‌లో ఉంటున్నాడు. అలీ బెల్లు వేశాడు. వాడి నాన్న నేమ్‌ప్లేటునీ, ఆయన ఉన్న ఒక లౌకిక రాజకీయపార్టీ గుర్తునీ గమనించాను.

'అలీ, మళ్లీ ఇంత ఆలస్యంగా వచ్చావా?' అన్నాడు ఆ కుర్రాడి నాన్న తలుపు తెరుస్తూ. ఆయన చాలా శుభ్రంగా ఉన్న నల్లటి అచ్‌కన్ తొడుక్కుని ఉన్నాడు. ఆయన తెల్లటి గడ్డానికీ, తలమీద అతుక్కున్నట్టున్న లేసు టోపీకీ వ్యతిరేకమైన రంగులో ఉంది అచ్‌కన్. చూడటానికి అరవైఏళ్ల వాడిలా కనిపించాడు, అంటే అలీ ఆయనకి చాలా ఆలస్యంగా పుట్టి ఉండాలి.

'ఊఁ మీరందరూ ఎవరు మహాశయులారా?' అన్నాడాయన.

'నాపేరు ఇషాన్. వీడు గోవింద్, వీడు ఓమీ, మేం అలీ స్నేహితులం,' అన్నాడు ఇష్.

'స్నేహితులా?' మా వయసుల్లోని తేడాలని చూసి అలీ వాళ్ల నాన్న ఆశ్చర్యం ప్రకటించాడు.

'అవును, అబ్బా, వాళ్లు మా స్కూల్లో క్రికెట్ ఆడేందుకు వచ్చారు. వాళ్లకి ఒక స్పోర్ట్సు దుకాణం ఉంది. నేను చెప్పాను, గుర్తుందా?'

'లోపలికి రండి,' అన్నాడాయన.

మేం డ్రాయింగ్‌రూంలో కూర్చున్నాం. అలీ వాళ్లమ్మ గోధుమరంగు సల్వార్ సూట్ వేసుకుని ఉంది. మా కోసం గ్లాసుల్లో రూహ్‌అఫ్జా షర్బత్తు తీసుకొచ్చింది. ఆమె మొహం దాదాపు పూర్తిగా దుపట్టాతో కప్పేసి ఉన్నా, ఆమె తన భర్తకన్నా కనీసం ఇరవైఏళ్లయినా చిన్నదై ఉంటుందని గ్రహించగలిగాను. మర్నాడు పరీక్షకి చదువుకోటం లేదని ఆవిడ అలీని కోప్పడింది. మనదేశంలో తల్లులకి రెండే పనులనుకుంటా – పిల్లల్ని ఎక్కువ తినమనీ, ఇంకా చదవమనీ అనటం.

'అలీకి కోచింగ్ ఇవ్వడం విషయం మాట్లాడటానికి వచ్చాం,' అన్నాడు ఇష్, అలీ వాళ్లమ్మతో కలిసి గదిలోంచి బైటికి వెళ్లగానే.

'క్రికెట్ కోచింగా? నో, థాంక్స్! మాకు ఆసక్తి లేదు,' అన్నాడు అలీ వాళ్ల నాన్న. ఆయన గొంతు, అదే తన నిర్ణయం అన్నట్టూ, ఇక చర్చించటానికేమీ లేదన్నట్టూ, ఉంది.

'కానీ, అంకుల్...' ఇష్ అభ్యంతరం చెప్పాడు.

'పైకి చూడండి,' అంటూ ఆయన పైకప్పుకేసి చూపించాడు. 'చూడండి, పైకప్పు
బీటలు వారి ఉందో. ఈ గదీ, మరో బుల్లిగదీ నేను అద్దెకి తీసుకుని ఉంటున్నాను.
కోచింగ్ ఇప్పించగల స్థోమత ఉన్నవాడి ఇల్లులా కనిపిస్తోందా ఈ ఇల్లు?' అని అడిగాడా

'మేం అలీ దగ్గర ఫీజు తీసుకోం,' అన్నాడు ఇష్.

నేను ఇష్‌కేసి కోపంగా చూశాను. దుకాణంలో కూడా వాడు అన్నీ తగ్గింపు
ఇవ్వటం చూసి నాకు ఒళ్లు మండుతుంది. కానీ పూర్తిగా అసలు డబ్బే వద్దనడం, మతిలేని

'క్రికెట్ కోచింగ్ తీసుకుని వాడేం చెయ్యాలి? అసలే మదరసానించి స్కూలుకి
వల్ల చదువుతో కుస్తీ పడుతున్నాడు. లెక్కలు నేర్చుకోవడం వాడికిదే మొదటిసారి. ఇక
ట్యూటర్‌ని పెట్టే స్థోమత నాకు లేదు...'

'గోవింద్ లెక్కలు నేర్పిస్తాడు,' అన్నాడు ఇష్.

'ఏమిటీ?' అన్నాం నేనూ, అలీవాళ్లనాన్నా ఒకేసారి.

'నిజంగా, బేల్‌రాంపూర్‌లో లెక్కలు వీడిలా నేర్పగలవాళ్లెవరూ లేరు. పన్నెండో
బోర్డు పరీక్షల్లో వీడికి నూటికి నూరు మార్కులు వచ్చాయి.'

నేను ఇష్‌వైపు రెండింతలు కోపంగా చూశాను. నాకిప్పటికే చేతినిండా ట్యూషన్లు
అదికాక వీడి వెర్రిబాగుల చెల్లెలికి పైసా తీసుకోకుండా లెక్కలు నేర్పిస్తున్నాను. 'కానీ,
నావల్ల కాదు!' అన్నాను.

'మనం ఒక ఒప్పందానికొద్దాం. మీరు మీ వాడికి మా దగ్గర క్రికెట్ కోచింగ్
మేం వాడికి లెక్కలు డబ్బు తీసుకోకుండా నేర్పిస్తాం,' అన్నాడు ఇష్ నా మాటలు విని
కోకుండా.

'నేను ఫ్రీగా ఎలా నేర్పుతాను, డబ్బిచ్చి నేర్చుకుంటామంటున్న స్టూడెంట్లు
వెయిట్ చేస్తున్నారు!' అన్నాను.

ఇష్ నాకేసి ఛీత్కారంగా చూశాడు, వాడు మార్స్ మీదికి వెళ్లటానికి
ఏర్పాట్లన్నిటినీ నేను పాడుచేసినట్టు!

'ఫ్రీగానా?' అని చప్పుడు చెయ్యకుండా పెదవులు కదిలించాను.

'నేను ఇవ్వగలిగినంత ఇస్తాను,' అన్నాడు అలీవాళ్లనాన్న గొణుగుతున్నట్టు.

'సారీ, నా సంపాదనంతా దీని ఆధారంగానే, నావల్ల కాదు...' అన్నాను, నన్ను
దిక్కుమాలిన వెధవనని అనుకోకుండా ఉండటానికి బ్రహ్మప్రయత్నం చేస్తూ.

'నా జీతంలోంచి తీసుకుందువుగాని, సరేనా? ఇక నన్ను కాస్త మాట్లాడని
అన్నాడు ఇష్ అతివినయం ప్రదర్శిస్తూ.

నాకు లేచి వెళ్లిపోబుద్ధయింది.

'నాకు కొద్దిగా పెన్షన్ వస్తుంది. మీ ఫీజెంత?'

'నాలుగు వం...' అని మొదలుపెట్టానో లేదో ఇష్ అడ్డం పడిపోయి, 'అసలు మనం ముందు మొదలుపెట్టి, అది ఎలా సాగుతుందో చూద్దాం,' అన్నాడు.

అందరూ అంగీకారసూచకంగా తలాడించారు, ఓమీ కూడా. అసలు వాడు అందరూ చేసే పనే ఎప్పుడూ చేస్తాడు.

'సరేనా, గోవింద్?' అన్నాడు వాడు చివరికి నాతో.

నేను అయిష్టంగా తలాడించాను, ఒక ఐదుడిగ్రీలు పక్కకి వంచాను.

'భోజనం చేసి వెళ్లకూడదూ?' మేం వెళ్లడానికి లేవగానే అలీవాళ్ల నాన్న బతిమాలుతున్నట్టుగా అన్నాడు.

'లేదు, లేదు,' అన్నాడు ఓమీ, ముస్లింల ఇంట్లో తినటం అనే ఆలోచనకే హడిలిపోతూ.

'ప్లీజ్, కాదనకండి. మాకు అతిథిసత్కారం చాలా ముఖ్యం. మీరు మా అతిథులు.'

నేను వద్దనేవాడినే, కానీ మ్యాథ్స్, క్రికెట్ ఫ్రీ కోచింగ్‌కి ఏదో రకంగా వసూలు చెయ్యాలన్న కోరిక కలిగింది.

డ్రాయింగ్ రూమ్‌లోనే నేలమీద కూర్చున్నాం. అలీవాళ్లమ్మ పెద్దపెద్ద ప్లేట్లు రెండు తెచ్చింది. ఒకటి మా ముగ్గురికీ, ఇంకొకటి అలీ వాళ్ల నాన్నకి. ఆ ప్లేట్లలో సీదాసాదా భోజనం వడ్డించి ఉంది. చపాతీలు, పప్పు, ఆలూ కాలీఫ్లవర్ కూర.

ఓమీ మాతో కూర్చున్నాడు కానీ పదార్థాలని ముట్టుకోలేదు.

'క్షమించండి. మీకు మాంసం వడ్డించే స్థితిలో లేను. ఇవాళ్టికి ఇంతే.'

'నేను మాంసం తినను. నేను పురోహితుడి కొడుకుని,' అన్నాడు ఓమీ.

ఒక ఇబ్బందికరమైన నిశ్శబ్దం కాసేపు మామధ్య తాండవించింది. ఇష్ మొదట తేరుకుని, 'అన్నీ దివ్యంగా ఉన్నాయి, ఒక పట్టు పడదాం రండి,' అన్నాడు.

ఒకే ప్లేటులో తినటం అనేది తమాషాగా, మేం ఎంతో దగ్గరవాళ్లం అయినట్టు అనిపించింది. నేనూ, ఇష్ ఒకే చపాతీని తుంపాం. వాడి పొడుగాటి వేళ్లు చూస్తే వాడి చెల్లెలు గుర్తొచ్చింది నాకు. డామిట్! రేపు మళ్లీ ఆ పిల్లకి లెక్కలు చెప్పాలి!

'మదరసాల్లో వాళ్లు లెక్కలు చెప్పరా?' నేను ఏదో ఒకటి మాట్లాడాలని కొంతా, లెక్కల మీద ప్రేమతో కొంతా, అడిగాను.

'ఈ మదరసాలో నేర్పరు,' అన్నాడు అలీ వాళ్ల నాన్న చెమ్చాతో దాల్ తింటూ, 'లెక్కలూ, సైన్సూ నేర్పడం నిషిద్ధం!' అన్నాడు.

'ఈ యుగంలో అది చాలా వింతగా ఉందే,' అన్నాను. నాకు నా వ్యాపారానికి ఒక అవకాశం కనిపించింది. ప్రతి మదరసా బైటా ఒక పెద్ద మ్యాథ్స్ ట్యూషన్ గొలుసుకట్టుని ఊహించాను.

'అలా అనలేం. మదరసాలు అసలు స్కూళ్లు కావనే వాళ్ల అభిప్రాయం. ఇస్లా సంస్కృతి నేర్పటం వరకే వాళ్ల బాధ్యత. ఇంద, ఇంకొన్ని చపాతీలు వేసుకోండి,' అన్నాడాయ

'అందుకే మీరు మీ వాడిని ఈ స్కూల్లోకి మార్చారా?' అన్నాడు ఇష్.

'అవును. నేనాపని ఎప్పుడో చేసి ఉండేవాడిని. కానీ మానాన్న ఒప్పుకోలేదు. అ మదరసాకే పంపాలని పట్టుపట్టాడు. ఆయన ఆర్నెల్ల క్రితం పోయాడు.'

'అయ్యో, అలాగా?' అన్నాడు ఇష్.

'చాలాకాలం జబ్బుగా ఉన్నాడు. నేనాయన్ని చాలా మిస్సవుతాను, కానీ ఏళ్ల తర ఆయనకోసం, మందులకోసం డబ్బంతా ఖర్చుచేసి, దివాలా తీశాను,' అని, ఆయన గ్లాసు నీళ్లు తాగాడు. 'నేను యూనివర్సిటీనించి రిటైరయాక, క్యాంపస్ క్వార్టర్స్‌ని ఖాళీ చెయ్యన వచ్చింది. మా పార్టీ నన్ను ఇక్కడ ఇల్లు తీసుకోమంది. బేల్‌రాంపూర్ మునిసిపల్ స్కూ దగ్గర్లోనే ఉంది, అందుకే అలీని అందులో వేశాను. అది మంచి స్కూలేనా?' అన్నాడు

'మంచి స్కూలే, మేం పన్నెండేళ్లు అక్కడే చదువుకున్నాం,' అన్నాను.

'ఓమీ, నువ్వేం తినలేదు. కనీసం పళ్లయినా తీసుకో,' అన్నాడు అలీవాళ్ల నాన్న, వా అరిటిపళ్లు అందిస్తూ. ఓమీ ఒక పండు తీసుకున్నాడు, అటూ ఇటూ తిప్పిచూసి, ము ముక్కలుగా దాన్ని స్వాహా చేశాడు.

'అలీకి క్రికెట్ నేర్పాలని మీకెందుకంత కోరికగా ఉంది?' అని అడిగాడు అలీవాళ్ల నా

ఆ ప్రశ్న వినగానే ఇష్ మొహం వెలిగిపోయింది. ఎంతో ఉత్సాహంతో మాట్లాడ మొదలుపెట్టాడు, 'అలీలో ప్రతిభ ఉంది. నా దగ్గర శిక్షణ తీసుకున్నాక ఎంత చ తయారవుతాడో మీరే చూస్తారు!' అన్నాడు.

'మీరు క్రికెట్ ఆడతారా?' అలీవాళ్ల నాన్న అడిగాడు.

'స్కూల్లో ఆడేవాడిని, ప్రస్తుతం నాకొక స్పోర్ట్సు దుకాణం ఉంది. నేను ఎంతోమం ఆటగాళ్లని చూశానుకాని, అలీలాంటి వాళ్లని చూడలేదు,' అన్నాడు ఇష్, ఎంతో ఉద్రేకపడుత

'కానీ అది కేవలం ఒక ఆట. ఒకళ్లు కర్రతో బంతిని కొడతారు, మిగతావాళ్లందరూ దా ఆపడానికి పరిగెత్తుతూ ఉంటారు.'

'అంతేకాదు, ఇంకా చాలా ఉంది. కానీ మీరు ఎన్నడూ ఆ ఆట ఆడి ఉండకపోతే, మీకు అర్థం కాదు,' అన్నాడు ఇష్ తనకేదో అవమానం జరిగినట్టు చిన్నబోతూ.

'నేను సెక్యులర్ పార్టీ సభ్యుణ్ణని మీకు తెలుసా?' అన్నాడాయన.

'బైట పార్టీ గుర్తు చూశాం,' అన్నాను.

'ఎప్పుడైనా మా పార్టీ ఆఫీసుకి మీరు రాకూడదూ?'

ఓమీ ఉన్నట్టుండి లేచి నిలబడ్డాడు. 'మీరెవరితో మాట్లాడుతున్నారో మీకసలు తెలు నేను పండిట్ శాస్త్రి కొడుకుని. మీరు బేల్‌రాంపూర్‌లోని స్వామి ఆలయం చూశారా లేద అన్నాడు, గొంతు పెద్దది చేసి.

ఇష్, ఓమీ మోచేతిని పట్టుకుని లాగి కూర్చోబెట్టబోయాడు.

'అయితే ఏమైంది, బాబూ?' అన్నాడు అలీ వాళ్ల నాన్న.

'మీరు మీ పార్టీ ఆఫీసుకి నన్ను రమ్మంటున్నారు. నేను హిందువుని.'

'నువ్వు హిందూవని మేం నిన్నేమీ అవమానించం. మాది సెక్యులర్ పార్టీ,' అన్నాడాయన నవ్వుతూ.

'అది సెక్యులర్ కాదు. సక్-ఉలర్ పార్టీ. పార్టీ పేరుతో రాజకీయాలలో జలగల్లా రక్తం పీలుస్తారు, మీకు అదే తెలుసు. మీలాంటి ముస్లింలందరూ పొలోమని అక్కడ చేరడంలో ఆశ్చర్యమేముంది? ఇష్, ఏమిటి బైలుదేరుతున్నామా, లేదా?'

'ఓమీ, మర్యాదగా ప్రవర్తించు. మనం అలీకోసం వచ్చాం.'

'అదంతా నాకనవసరం. వాడు గోలీలే ఆడనీ, లెక్కల్లో ఫెయిలవనీ. బిట్టూ మామకి నేనిక్కడున్నట్టు తెలిస్తే...'

'బిట్టూ మీ మామయ్యా?' అని అడిగాడు అలీ వాళ్ల నాన్న.

'ఆయన మీ ప్రత్యర్థి. మీలాంటి జలగల పార్టీ బేల్‌రాంపూర్‌లో ఎన్నటికీ గెలవలేదు.'

'ఊరుకో, బాబూ! శాంతించు, ఇలా కూర్చో,' అన్నాడాయన.

ఓమీ కూర్చున్నాడు. ఇష్ ఓమీ భుజాలని మసాజ్ చేశాడు. ఓమీకి అరుదుగా కోపం వస్తుంది. కానీ ఒకసారి వచ్చిందంటే మాత్రం వాడిని మళ్లీ మామూలు స్థితికి తీసుకురావడానికి రకరకాల ఉపాయాలని వాడవలసి ఉంటుంది.

'ఇంద, ఈ అరటిపండు తిను. నీకు ఆకలేస్తోందని నాకు తెలుసు,' అన్నాడు ఇష్.

ముందు ఒద్దని భీష్మించుకున్నా, చివరికి తీసుకున్నాడు ఓమీ.

'నాకు కూడా లౌకిక రాజకీయాలు కొత్తే, బాబూ! నేను కూడా ఛాందస పార్టీలోనే ఉండేవాడిని,' అని కాసేపు ఆగి మళ్లీ, 'అవును, నేను కూడా కొన్ని పొరపాట్లు చేశాను,' అన్నాడు అలీ వాళ్ల నాన్న.

'అది సరే. కానీ మా పార్టీలో వాళ్లని మీ పార్టీలోకి బదిలీ చెయ్యటానికి మాత్రం ప్రయత్నించకండి,' అన్నాడు ఓమీ మండిపడుతూ.

'చెయ్యను. కానీ మామీద నీకంత విరోధం ఎందుకు? మాపార్టీ నలభైయేళ్లు దేశాన్ని పాలించింది. మేం సరిగ్గా పనిచేస్తున్నట్టే అనుకోవాలి కదా?'

'ఇక మీదట గుజరాత్‌లో మీ అధికారం చెల్లదు. ఎందుకంటే మీలో ఉండే కపట వైఖరి మాకు స్పష్టంగా కనిపిస్తూనే ఉంది.'

'ఓమీ, ఆపు!' అన్నాడు ఇష్.

'పరవాలేదు, ఇష్. నాకు యువకులతో మాట్లాడే అవకాశం చాలా అరుదుగా దొరుకుతుంది. అతన్ని తన మనసులో మాట చెప్పనీ,' అన్నాడాయన.

'చెప్పడానికేమీ లేదు, పదండి పోదాం,' అన్నాడు ఓమీ.

'సంప్రదాయ పార్టీలు కూడా అంత స్వచ్ఛంగా ఏమీ లేవు,' అన్నాడు అలీ వాళ్ల నా

అలీ వాళ్ల నాన్నకి కూడా వాదనలంటే ఇష్టం లాగుంది, అనుకున్నాను.

'అదుగో, చూశారా! అదే పక్షపాతం అంటే. మమ్మల్ని మీరు సంప్రదాయవాదులంటా మీ పార్టీ ముస్లిములకి ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది, అయినా మీది సెక్యులర్ పా ఎందుకని?' అన్నాడు ఓమీ.

'మేం ఏ విధంగా ప్రాధాన్యత ఇచ్చాం?' అన్నాడు అలీ వాళ్ల నాన్న.

'మరి అయోధ్యలో మమ్మల్ని గుడి ఎందుకు కట్టనివ్వరు?' అన్నాడు ఓమీ.

'ఎందుకంటే అక్కడ ఇదివరకే ఒక మసీదు ఉంది.'

'కానీ అంతకుముందు అక్కడ ఒక గుడి ఉండేది.'

'అది రుజువు కాలేదు.'

'అయింది. ప్రభుత్వం ఆ రిపోర్టులని దాచేస్తూ ఉంటుంది.'

'లేదు, నువ్వు చెప్పేది సరికాదు.'

'సర్లెండి. అది సామాన్యమైన స్థలం కాదు. అది మా దేవుడి జన్మస్థలం అని మా నమ్మక "ఆ స్థలాన్ని మాకిచ్చెయ్యండి, గౌరవంగా మీ మసీదుని మేం పక్కనున్న స్థలానికి జరుపుతా అని అన్నాం. కానీ మీకది కూడా నచ్చలేదు. మెజారిటీగా ఉన్న మాకు ఆ చిన్న కోరిక అవకాశమే లేదు. పరేఖ్ గారు చెప్పింది నిజమే, ఈ దేశంలో హిందువులు ఏం ఆశించగల

'ఓహో, అయితే ఇది పరేఖ్ గారి నిర్వాకం అన్నమాట! ఆయనే మీకు ఇవన్నీ పెట్టారా?' అన్నాడు అలీ వాళ్ల నాన్న చిన్న వంకర నవ్వుతో.

'ఆయనేం నేర్పలేదు. మా కోరికకి సంప్రదాయం అనే లేబిల్‌ని అతికించారు. గురించి మాట్లాడటం తప్పు. కానీ హిందువులు ఏమీ మాట్లాడరు కాబట్టి వాళ్లకి బాధ ఉండ మీ ఉద్దేశం! పరేఖ్ గారి మాటలు జనం ఎందుకు వినిపించుకుంటున్నారని అనుకుంటున్నారు? ఎందుకంటే వాళ్ల మనసు లోతుల్లో ఏ మూలో ఆయన మాటలు తాకుతాయి. మిస్టర్ నసీర్ ఒక ఉమ్మడి క్రోధం లోలోపల రగులుతోంది, దాన్ని ఎవరూ మాట్లాడకపోయినా, అది మాత్రం రగులుతూనే ఉంది.'

'చాలామంది హిందువులు మాకు ఓట్లేస్తున్నారు, ఆ విషయం మీకు తెలుసనుకుం అన్నాడు అలీ వాళ్ల నాన్న.

'కానీ నెమ్మది మీద వాళ్లు నిజాన్ని తెలుసుకుంటారు.'

'బాబూ! ఇండియా ఒక స్వతంత్రదేశం. అందరికీ అభిప్రాయాలు ఏర్పరుచు హక్కుంది. కానీ నాదొక సలహా, హిందూమతం ఎంతో గొప్పది, కానీ మరీ అతిగా తెగేదాకా లాగద్దు.'

'ఆహా! తెగేదాకా లాగటం గురించి మీరు నాకు చెప్పకండి. ఏ మతం అతిగా ప్రవర్తిస్తోందో మాకు తెలుసు.'

ఓమీకి తను మాట్లాడుతున్న మాటలమీద నిజంగా ఎంత నమ్మకం ఉందో అనేది నాకు అనుమానమే. లేక వాడు పరేఖ్ గారు చెప్పిన పాఠాలని వల్లిస్తున్నాడా? ఈ విషయాలు వాడు నాతోగాని ఇష్‌తోగాని ఎప్పుడూ మాట్లాడలేదు, కానీ ఏమూలో వాడుకూడా బిట్టూమామలాగే ఆలోచిస్తూ ఉండాలి? ఇష్‌కి క్రికెట్ పిచ్చి, నాకు బిజినెస్ పిచ్చి, మరి ఓమీకి మతం పిచ్చా? లేక, చాలామందిలాగే, వాడు కూడా అయోమయంగా ఆలోచిస్తూ, తనకి ఏదంటే పిచ్చి ఇష్టం అని ఇంకా తడుముకునే స్థితిలో ఉన్నాడా? అదీగాక, మేం వాడి మాటలనెప్పుడూ సీరియస్‌గా తీసుకోము. బహుశా పరేఖ్‌గారు వాడి జీవితానికి ఒక ఉద్దేశాన్నీ, వాడికి ప్రాధాన్యతనీ ఇచ్చి ఉంటాడు.

'మనం రాజకీయాల గురించి చర్చించకూడదని ఒప్పందం చేసుకుందామా?' అన్నాడు ఇష్ బతిమాలుతున్నట్టు. వాడు మాకు ఇక వెళ్దామని సైగ చేశాడు.

'అయితే మీ అబ్బాయిని పంపించటానికి మీరు ఒప్పుకున్నట్టేనా?' ఓమీ కోపంతో వాగిన మాటలు విన్నాక ఆయన మనసు మారిందేమోనన్న అనుమానం వచ్చి, అడిగాను.

'అలా అంటావేమిటోయ్! మనం అభిప్రాయభేదాల గురించి చర్చించుకుంటున్నాం. అసలీ దేశంలో లేనిదే అది. మావాడిని మీ దగ్గరకి పంపటానికి నాకు మీమీద పూర్తి నమ్మకం ఉంది.'

మేం వెళ్లటానికి లేచి, తలుపు దగ్గరకి నడిచాం. పొద్దున్న ఏడు గంటలకి క్రికెట్టు నేర్పేట్టు ఇష్ నిశ్చయించుకున్నాడు.

'రండి, మెయిన్‌రోడ్డు దాకా మీతో నేను కూడా వస్తాను. రాత్రి భోంచేశాక కొంచెంసేపు నడవటం నా అలవాటు,' అన్నాడు అలీ వాళ్ల నాన్న.

మేం అలీ ఇంటినించి బైటికొచ్చాం. ఓమీ తలవంచుకుని నడుస్తున్నాడు, గొంతు పెద్దది చేసి మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నట్టున్నాడు. అలీవాళ్ల నాన్నే మళ్లీ, 'నాకు మా పార్టీ అంటే అంత పెద్ద ఇష్టమేమీ లేదు,' అన్నాడు.

ఎవరూ ఏమీ అనకపోయేసరికి, 'నిజంగానా?' అన్నాను నేను.

'అవును. ఎందుకంటే, వాళ్లు కూడా మిగతా రాజకీయ పార్టీల్లాగే, ఒకరకంగా చెప్పాలంటే, దేశంకోసం ఏమైనా చెయ్యటం మానేసి, రాజకీయాలు నడిపిస్తూ ఉంటారు. విభేదాలు సృష్టించడం, పక్షపాతం చూపించడం, మనుషుల మధ్య చిచ్చుపెట్టడం, ఇవన్నీ వాళ్లకి బాగా తెలుసు.'

అందరం ఆయనకి గుడ్‌నైట్ చెప్పి సెలవు తీసుకుందామని ప్రయత్నించాం. కానీ ఆయన చెప్పేది ఇంకా అయిపోయినట్టు లేదు, 'ఇద్దరు మనుషులు రెస్టారెంటుకి వెళితే, అక్కడి మేనేజర్ వాళ్లకి ఒకే ప్లేటు ఇచ్చినట్టు ఉంటుంది ఈ ధోరణి. ప్లేటులోని పదార్థాలు తినాలంటే

వాళ్లు ఒకళ్లతో ఒకళ్లు పోట్లాడాల్సిందే. అప్పుడా ఇద్దరూ పోట్లాడుకోవటంలో మునిగిపో అప్పుడు కొందరు వచ్చి, వాళ్లిద్దర్నీ ఆ ప్లేటులోని ఆహారాన్ని చెరిసగం పంచుకు తినమనీ, స చేసుకోమనీ చెపుతారు. ఈ గొడవలో పడి వాళ్లు అసలు విషయం మర్చిపోతారు, అ మేనేజర్ రెండు ప్లేట్లలో ఆహారం ఎందుకివ్వలేదనే విషయం!

నేను అలీ వాళ్ల నాన్న మొహంకేసి చూశాను. ఆ గడ్డం, మీసాల వెనక, ఒక తె వ్యక్తి ఎక్కడో ఉన్నట్టు నాకనిపించింది.

'అదీ అసలు విషయం, పోట్లాట సృష్టించబడింది! అందుకే నాకు మతం అ రాజకీయాలన్నా అంత ఆసక్తి లేదు.' అన్నాను.

'ఒకసారి పోట్లాట అంటూ సృష్టించబడ్డాక, అది మరిన్ని పోట్లాటలకి దారితీస్ ఉంటుంది. దాన్ని ఆపటం మీవల్ల కాదు,' అన్నాడు ఇష్.

'మీకు తెలుసా? నేను కాలేజీలో జంతుశాస్త్రం చెప్పేవాడిని. అప్పుడు ఒకస చింపాంజీలు కొట్లాడుకోవటం గురించి చదివాను. ఇక్కడ దాన్ని ఉదాహరణగా చెప్ప వచ్చనుకుంటా,' అన్నాడు అలీ వాళ్ల నాన్న.

'చింపాంజీల కొట్లాటలా?'

'అవును, ఒకే సమూహంగా ఉండే చింపాంజీలలో మగవి ఒకదానితో ఒక భయంకరంగా పోట్లాడుకుంటాయి, తిండికోసం, ఆడ చింపాంజీ కోసం, వగైరా. క పోట్లాట ముగిసిపోయాక, అవి ఒక విచిత్రమైన ఆచారాన్ని పాటిస్తాయి. అవి ఒకదాన్నొ పెదవులమీద ముద్దుపెట్టుకుంటాయి.'

ఓమీకి కూడా నవ్వొచ్చింది.

'అయితే హిందువులూ, ముస్లిములూ ముద్దపెట్టుకోవాలా?' అన్నాను.

'కాదు. అసలు విషయం ఏమిటంటే ఇలాటి ఆచారాన్ని సృష్టించింది ప్రకృతి. పోట్లా మర్చిపోయి, ఆ సమూహం కలిసి ఉండేందుకే ఆ ఆచారం. నిజానికి ఏ సంబంధాన్నై ఎక్కువకాలం కొనసాగించదల్చుకుంటే ఈ ఆచారాన్ని పాటించటం అవసరం.'

'ఏ సంబంధాన్నైనానా?'

'అవును. ఏ మొగుడూ పెళ్లాలనైనా తీసుకోండి, వాళ్లు పోట్లాడుకుంటారు. మానసికం ఒకర్నొకరు హింసించుకుంటారు. అయినా తరవాత సంధి చేసుకుంటారు. ఒకర్నొక కావలించుకుంటారు, కానుకలో, ఓదార్పులో సమర్పించుకుంటారు. ఈ రాజీ చేసుకోవ అనేది చాలా ముఖ్యం. ఇండియాలో ఉండే హిందూ-ముస్లిమ్ శత్రుత్వానికి అసలు సమ ఒకరు చెప్పేది నిజం, ఇంకొకరు చెప్పేది అబద్ధం, అనేది కాదు. అది...'

'రాజీ చేసుకునే వెసులుబాటు లేకపోవటమే,' అన్నాడు ఇష్.

'అవును, అంటే రాజకీయనాయకులు అగ్నిలో ఆజ్యం పోస్తే, దాన్ని అదుపు

అగ్నిమాపక దళాలు లేవు. చెబితే వినడానికి చాలా కటువుగా అనిపిస్తుందేమో కాని, ఓమీ చెప్పిన మాట నిజమే. జనం మనసుల్లో భావాలు చెలరేగుతాయి. దాన్ని గురించి మాట్లాడకుండా ఉన్నంతమాత్రాన, ఆ తేడాలు సమసిపోవు. శత్రుత్వం మనసుల్లో అలా రగులుతూనే ఉంటుంది, బాగా ఆలస్యం అయిపోయేదాకా అది బైటపడదు.

మేం మెయిన్‌రోడ్డుమీదికి వచ్చి, ఒక పాన్‌షాప్ పక్కన ఆగాం. అలీ వాళ్ల నాన్న మావెంట ఎందుకు వచ్చాడో నాకు అర్థమైంది. భోజనం తరవాత పాన్ వేసుకోవాలనిపించి ఆయన మెయిన్‌రోడ్డు దాకా వచ్చాడు.

'అలీని టైముకి రమ్మని చెప్పండి,' అన్నాడు ఇష్. మేమందరం ఆయనకి వెళ్లొస్తామని చెప్పాం.

చింపాంజీలు ముద్దుపెట్టుకోవటం అనే దృశ్యం రాత్రంతా నన్ను వదల్లేదు.

తెల్ల కుర్తా పైజామా తొడుక్కుని, అలీ టైముకి వచ్చాడు. ఒక చేత్తో మ్యాథ్స్ పుస్తకాలూ, ఇంకో చేత్తో బ్యాటూ పట్టుకుని వచ్చాడు.

'ముందు క్రికెట్. ఆ పుస్తకాలు అవతల పెట్టిరా,' అన్నాడు ఇష్.

ఇష్ అంత హఠాత్తుగా ఆజ్ఞ జారీ చెయ్యటం చూసి ఆ అబ్బాయి కొంచెం నిర్ఘాంత పోయినట్టు కనిపించాడు. నేను ఆ కుర్రాడిని పైకి తీసుకెళ్లి బ్యాంకు లాకర్లు ఉండే గది తెరిచాను. అలీ ఒక ఖాళీ లాకర్‌లో తన పుస్తకాలు పెట్టుకున్నాడు. పరేష్, నవీన్ అనే మరో ఇద్దరు పిల్లవాళ్లు కూడా క్రికెట్ నేర్చుకోడానికి వచ్చారు. వాళ్లిద్దరూ అలీ ఈడువాళ్లే కాని; చూసేందుకు బలంగా ఉన్నారు.

'పిల్లలూ, వెనకవైపు పెరట్లో ఇరవై రౌండ్లు పరిగెత్తండి,' ఇష్ డ్రిల్ సార్జెంట్ గొంతుతో ఆజ్ఞాపించాడు. పిల్లలు ఎన్ని రౌండ్లు పరిగెత్తాలనేది ఏ రోజుకారోజు ఇష్ నిర్ణయిస్తాడు. ప్రతిరోజూ పొద్దున్నే ఇలా తను అధికారం చూపించడం అనేది వాడికి చాలా సరదాగా ఉంటుందనుకుంటా.

అలీ తెచ్చిన పుస్తకాలు చూడడానికి నేను పైకి లాకర్ గదికెళ్లాను. నోటుపుస్తకాలన్నీ ఖాళీగా ఉన్నాయి. మ్యాథ్స్ టెక్స్ట్‌బుక్ ఏడోక్లాసుది, కానీ దాన్ని అలీ ఏ జన్మానా ముట్టుకున్న సూచనలేవీ కనిపించలేదు.

నేను మొదటి అంతస్తులోని బాల్కనీలోకొచ్చాను. స్టూడెంట్స్ జాగింగ్ చేస్తూ కనిపించారు.

ఐదు రౌండ్లు పూర్తవగానే అలీ ఆగిపోయేసరికి, 'ఏమైంది?' అన్నాడు ఇష్.

'నేను... ఇక... పరిగెత్తలేను...,' అన్నాడు అలీ ఆయాసపడుతూ.

ఓమీ వంకరగా నవ్వి, 'బాబూ! ఇక్కడ అందరూ వందరౌండ్లు పరిగెత్తుతారు. ఇలా అయితే నువ్వు వికెట్ల మధ్య ఎలా పరిగెత్తుతావు? ఫీల్డింగ్ ఎలా చేస్తావు?' అన్నాడు.

'అందుకే... నాకు క్రికెట్... ఇష్టంలేదు,' అన్నాడు అలీ ఇంకా ఊపిరి అందక పడుతూ. 'ఆట ఆడితే చాలదా?' అన్నాడు. 'లేదు, బాబూ! ముందు వ్యాయామం చేస్తే పుట్టి ఉత్సాహం పెరుగుతుంది,' అన్నాడు ఇష్. అలీ శరీరంలో అవసరమైనదానికన్నా వేడే పుట్టింది, వాడి మొహం ఎర్రగా కందిపోయింది.

వ్యాయామం అయిపోయాక బంతిని పట్టుకోవడం, ఫీల్డింగ్ చెయ్యడంలో ఇచ్చాడు ఇష్. ఇష్ మధ్యలో బ్యాట్‌తో నిలబడి చుట్టూ ఉన్న పిల్లలని ఒక్కొక్కళ్లనీ తనకి బౌల్ చెయ్యమన్నాడు. బంతిని బాగా పైకి కొట్టి వాళ్లు దాన్ని పట్టుకోవాలని ఎదురుచూ అలీ నిలబడిన చోటినించి అసలు కదల్లేదు. బంతి తన దగ్గరకి వచ్చినప్పుడు మాత్రమే దాన్ని పట్టుకోగలిగాడు.

'సరే, పదండి ఆట ఆడదాం,' అన్నాడు ఇష్ చప్పట్లు చరుస్తూ. 'పరేష్, నువ్వు నా ఉండు. మనం ముందు బౌల్ చేద్దాం. నవీన్, నువ్వు అలీ టీమ్‌లో ఉండు,ముందుగా చెయ్యి.' అన్నాడు.

నవీన్ క్రీజ్‌లో కొచ్చాడు, అలీ రెండోవైపు నిలబడి పరిగెత్తాలన్నమాట. పరేష్ నాలుగో బంతిని నవీన్ కొట్టాడు. ఇష్ దానివెంట పరిగెత్తాడు. సులభంగా రెండు పరుగు చేసి ఉండచ్చు, కానీ అలీ బద్ధకంవల్ల ఒకటే చెయ్యగలిగారు. పరేష్ మూడు అడుగులు బౌల్ చేశాడు. అలీ దాన్ని కొట్టేసరికి, బంతి పైకిలేచి, మొదటి అంతస్తుకేసి దూసుకుపోయిం నేను దాన్ని తప్పించుకోడానికి కిందికి వంగాను. బంతి నామీదినించి వెళ్లి బ్రాంచి మే ఆఫీస్ కిటికీకి తగిలింది.

మొదటి బంతికే అలీ సిక్సర్ కొట్టేసరికి పరేష్ మొహంమీద కూడా ఇష్‌కిలాగే అయినట్టు ఒక భావం కదలాడింది!

'ఏయ్, ఏమిటి? నువ్వేమైనా హీరోవా?' ఇష్ అలీ దగ్గరకి పరిగెత్తాడు.

ఇష్ అలా కోప్పడేసరికి అలీ ఆశ్చర్యపోయాడు.

'ఇది క్రికెట్ గ్రౌండ్ కాదు. మనం బ్యాంకులో ఆడుతున్నాం. బంతి బైటికి వెళ్లి ఎవరికై తగిలిగే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఏమైనా విరిగితేనో? ఎవరు డబ్బు చెల్లిస్తా అని అరిచాడు ఇష్.

అలీ ఇంకా ఆశ్చర్యపోయాడు.

'మంచి షాట్ అది,' అన్నాడు పరేష్.

'షటప్! ఏయ్, అలీ, ఇది నువ్వు చెయ్యగలవని నాకు తెలుసు. ఆటలో మిగతా అంశా కూడా నేర్చుకో.'

అలీ బిగుసుకుపోయాడు. ఏడుపుమొహం పెట్టాడు.

'ఓకే, ఇలా చూడు. సారీ, నేను నిన్ను...' అన్నాడు ఇష్.

'నాకు తెలిసింది అంతే. ఇంకేమీ నావల్ల కాదు,' అన్నాడు అలీ ఏడుపుగొంతుతో.

'మేం నీకు నేర్పిస్తాం. నువ్వు ఎందుకు బౌల్ చెయ్యకూడదు?'

ఆ రోజుకి అలీ ఇంక బ్యాటింగ్ చెయ్యలేదు. ఆ తరవాత అరగంట పాటు ఇష్ వాళ్లచేత మామూలుగా ప్రాక్టీస్ చేయించాడు. మళ్లీ ఎవరిమీదా అరవలేదు. అలా అరవకుండా ఉండటం వాడికి కష్టమైపోయింది. క్రికెట్ విషయానికొచ్చేసరికి వాడొక 'జంతువులా ఉద్రేక పడిపోయేవాడు.

'పైకెళ్లి నీ పుస్తకాలు తీసుకురా. మనం పెరట్లో కూర్చుని చదువుకుందాం,' అన్నాను చెమటతో తడిసి ముద్దయిన అలీతో.

వాడు పుస్తకాలు తీసుకుని కిందికి వచ్చాడు. మ్యాథ్స్ పుస్తకంలోని మొదటి అధ్యాయం తెరిచాడు. అది భిన్నాలకీ (ఫ్రాక్షన్స్) దశాంశాలకీ (డెసిమల్స్) సంబంధించిన అధ్యాయం.

ఓమీ రెండు పాలప్యాకెట్లు తీసుకొచ్చాడు. 'ఇంద,' అంటూ ఒకటి ఇష్‌కి ఇచ్చాడు.

'థ్యాంక్స్' అని ఇష్ దాన్ని నోటితోనే చింపాడు.

'ఇంద, ఇంకోటి,' అన్నాడు ఓమీ.

'ఎందుకు?' అన్నాడు ఇష్ పెద్ద గుక్కెడు పాలు తాగి.

'ఆ జబ్బుపిల్లగాడికి ఇయ్యి. వాడి చేతులు చూశావా? అవి వికెట్లకన్నా సన్నగా ఉన్నాయి. వాడిని ఆటగాణ్ణి చెయ్యాలని నీకు ఉందా లేదా?' అన్నాడు ఓమీ.

'నువ్వే ఇయ్యి వాడికి,' అన్నాడు ఇష్ నవ్వుతూ.

ఓమీ పాలప్యాకెట్‌ని అలీ దగ్గరకి తోసి వెళ్లిపోయాడు.

'ఇంతకుముందు భాగహారాలు చేశావా?' అని అడిగాను.

అలీ తల నిలువుగా ఆడించాడు.

24/64ని తక్కువ ఫ్రాక్షన్‌కి తగ్గించమని చెప్పాను. వాడు లవాన్నీ, హారాన్నీ రెండుచేత మళ్లీమళ్లీ భాగించటం మొదలుపెట్టాడు. క్రికెట్టులో సిక్సర్లు కొట్టటంలో ఉన్న సహజజ్ఞానం వాడికి లెక్కలు చెయ్యటంలో లేదు. అయినా, వాళ్ల నాన్న ఎంతో ప్రయత్నించి చూశాడు.

'షాపులో కలుస్తాను,' అని చెప్పి ఇష్ అలీకేసి తిరిగి, 'ఏరా ఛాంప్! క్రికెట్ గురించి ఏమైనా సందేహాలున్నాయా?' అన్నాడు.

'అందరూ పరుగులు చెయ్యటానికి వికెట్ల మధ్య ఎందుకు పరిగెత్తుతారు?' అన్నాడు అలీ, పెన్నుని పళ్లతో కొరుకుతూ.

'అలాగే స్కోరు సంపాదించాలి. అదే రూల్,' అన్నాడు ఇష్.

'నేనడిగేది అది కాదు, ఒక్క షాట్‌తో ఆరు పరుగులు సంపాదించగలిగినప్పుడు, పరిగెత్తి ఔటయే ప్రమాదాన్ని ఎందుకు కొనితెచ్చుకోవడం?'

ఇష్ బుర్ర గోక్కున్నాడు. 'నీ సందేహాలు మ్యాథ్స్ వరకే ఉండనీలే,' అనేసి వెళ్లిపోయాడు.

*

'నేను కనిపెట్టాను. అరవైలనించీ ఎనభైలదాకా మనదేశంలో ఉండిన యువకులు అందరికన్నా పనికిమాలిన తరానికి చెందినవాళ్లు' అన్నాడు ఇష్, దుకాణంలో పడుకుని ఉండగా.

దుకాణం నేలమీద మేమొక చాపని పరుచుకున్నాం. నత్తనడకలా గడిచే పొద్దుపోవటానికి కునుకుని మించిన మార్గం లేదు. పరీక్షలు జరుగుతూ వ్యాపారం కూడా మందకొడిగా ఉంది. ఓమీ నిద్రకు పడ్డాడు. నేనూ, ఇష్, ఎప్పట్లాగే చర్చలు చెయ్యడం మొదలుపెట్టాం.

'అంత ఘోరంగా ఏం లేదులే. మనం వర్ల్డకప్‌ని గెలుచుకున్నది 1983లోనే అన్నాను.

'ఆc, క్రికెట్ బాగా ఆడేవాళ్లం, కానీ అదొక్కటే చెప్పుకోదగ్గది. దేశం బీదగానే పోయింది, యుద్ధాలు చేస్తూనే ఉన్నాం, ఆధిపత్యం చెలాయించటం మాత్రమే తెలిసిన నాయకులని మళ్లీమళ్లీ ఎన్నుకున్నాం. వాళ్లూ దేశం కోసం చేసింది ఏమీ లేదు. గురించి జనం కలలు కనేవాళ్లు, ఛీ! ఎవరూ సాహసం చేద్దాం, తల కాస్త బైటికి చాచి అని అనుకోలేదు. ఒకే ఒక కుళ్లిపోయిన బనానా రిపబ్లిక్‌ని ఒక కొత్త సోషలిస్టుల, దేశంగా అమ్మజూపే నాయకులు మనవాళ్లు! ట్యాంకులూ, (బుద్ధిజీవులూ) థింక్ అంతే!' అన్నాడు ఇష్.

'ఇక అన్నిటికన్నా గొప్ప పార్టీగా ఉన్నది ఏదో చెప్పుకో చూద్దాం! సెక్యులర్ పిచ్చివాగుడు వాగే పార్టీ,' అన్నాడు ఓమీ ఒక కన్ను తెరుస్తూ,

'సర్లే, మీ మితవాద పక్షం వాళ్లు మాత్రం పెద్దగా ఊడబొడిచిందేం లేదు!'

'ఇప్పుడు చేస్తాం, మ్యాన్! మేం సిద్ధంగా ఉన్నాం. అలా చూస్తూ ఉండు, ఎన్నికల తరవాత గుజరాత్ మాదే!' అన్నాడు ఓమీ.

'అయినా, రాజకీయాలు మనకెందుగ్గానీ, నేను చెప్పేది, దారీతెన్నూ తెలీని ఎనభైల మధ్య బతికిన ఆ తరం ప్రస్తుతం ముసలివాళ్లయారు. వాళ్లే దేశాన్ని కానీ తొంభైలూ, ఇంకా, ఏమంటారు దాన్ని...'

'సున్నాలు.'

'ఆc, అదే ఏదో ఒకటిలే, ఈ సున్నాలు ఆలోచించే పద్ధతిలో తేడా ఉంది. పరిపాలించేది, ఎప్పుడూ యౌవనంలో ఒక మంచి పనికివచ్చే పని కూడా చెయ్యని తరం. దూరదర్శన్ తరం స్టార్ టీవీ తరాన్ని పాలిస్తోంది,' అన్నాడు ఇష్

నేను చప్పట్లు కొట్టి, 'వావ్! టీమ్ ఇండియా క్రికెట్ షాప్‌లో తెలివి ఉచితంగా దొరుకుతుంది,' అన్నాను.

'ఫక్ ఆఫ్! ఇక్కడ సీరియస్‌గా చర్చించుకోవడానిక్కూడా లేదు. నువ్వొక్కడివే మహా మేధావి ఐనట్టూ, నేను క్రికెట్ కోచ్‌గా తప్ప ఇంకెందుకూ పనికిరానట్టూ ప్రవర్తిస్తావు,' అని విసుక్కున్నాడు ఇష్.

'లేదు భాయీ, నువ్వే మేధావివి. నేను నిద్రమొహంగాణ్ణి. ఇక మళ్లీ మరో అల్లరి పిల్లాడు వచ్చేలోపల కాసేపు విశ్రాంతి తీసుకుందామా?' అన్నాను కళ్లు మూసుకుంటూ.

మా మధ్యాన్నపు నిద్ర చెడగొట్టటానికి కొద్దిసేపట్లోనే బిట్టూ మామ ఊడిపడ్డాడు.

'పడుకున్నారా? చాలా మంచి పని! అద్దె తక్కువైతే దుకాణదారులకి నిద్ర ఎక్కువవుతుంది,' బిట్టూ మామ గొంతువిని మేమందరం లేచి కూర్చున్నాం. అయినా ఇప్పుడీయన ఇక్కడికి ఎందుకు దాపరించాడు?

'ఈ వేళప్పుడు కొట్టుకి ఎవరూ రారు, మామా!' అంటూ ఓమీ ఒక స్టూలు బైటికి లాగాడు. టీ తెమ్మని నాకు సైగ చేశాడు. క్యాష్‌బాక్సు తెరిచి కొన్ని డబ్బులు తీశాను.

'తినడానిక్కూడా ఏమైనా తీసుకురా,' అన్నాడు మామ. నేను సరేనని తల ఆడించాను. మరి మామ చిరుతిళ్లకి 'డబ్బెవరు చెల్లిస్తాడట? అద్దె మరీ అంత తక్కువేం కాదు,' అనుకుంటూ రాని నవ్వుని మొహానికి అతికించుకుని బైటికెళ్లాను. నేను అందరికీ టీ తీసుకొచ్చాను.

మామ ఓమీతో అంటున్నాడు, 'మధ్యాన్నం పూట పనేమీ లేకపోతే, వచ్చి నాకు సాయం చెయ్యి. నీ స్నేహితులని కూడా తీసుకురా. సీటు గెలవటం అంత తేలికేం కాదు. ఈ సెక్యులర్ గాళ్లు మంచిపోటీ.'

'ఏం చెయ్యమంటావో చెప్పు, మామా!' అన్నాడు ఓమీ టీగ్లాసులని అందరికీ అందిస్తూ.

'యుక్తవయసువాళ్లని కదిలించాలి. మన తత్వాన్ని వాళ్లకి అర్థం అయేట్టు చెప్పాలి, వంచకులకి దూరంగా ఉండమని హెచ్చరించాలి. ఎన్నికల ప్రచారం జరిగే సమయంలో, ప్రచారం చెయ్యడానికి మనకి సాయపడేవాళ్లు మనకి కావాలి. ర్యాలీలు చేసేవాళ్లు కావాలి. పని చాలా ఉంది.'

'ఈసారి నేనొస్తాను, మామా!' అన్నాడు ఓమీ.

'మిగతావాళ్లకి కూడా చెప్పు. గుడి దగ్గర నీ ఈడు యువకులు కనిపిస్తే వాళ్లకి మన పార్టీ గురించి చెప్పు. నా గురించి చెప్పు.'

నాకు రోతపుట్టి, లేచి నిలబడ్డాను. అవును, గుడికి వచ్చేవాళ్లమీద వలపన్నడంలోని టక్కరితనాన్ని అర్థం చేసుకున్నాను. మరి పార్టీ తత్వం అలాటిదేగా! కానీ ఎవరైనా దేవుణ్ణి ప్రార్థించటానికి వచ్చినప్పుడు, వాళ్లని రాజకీయాల్లోకి ఈడవడం భావ్యమేనా? నా దృష్టిని మరల్చుకునేందుకు, ఎకౌంట్ రిజిస్టర్‌ని తెరిచాను.

'నువ్వు వస్తావా?' మామ ఇష్‌ని అడిగాడు.

'దుకాణంలో ఎవరో ఒకరు ఉండాలి కదా! ఎంత బేరాలు రాకపోయినా, ఒక ఇక్కడుండాలి,' అన్నాడు ఇష్. జిత్తులమారి వెధవ, ఆ సాకు నేను చెబుదామనుకున్నా

'మరి గోవింద్, నువ్వో?' అన్నాడు మామ.

'నాకలాంటి విషయాల్లో ఆసక్తి లేదు. నేను అజ్ఞేయతావాదినని గుర్తుందిగా?' రిజిస్టర్ మీదనుంచి చూపులు తిప్పకుండా.

'కానీ ఇది మతానికి సంబంధించిన విషయం కాదు కదా? ఇది న్యా సంబంధించినది. ఇక ఈ దుకాణాన్ని నీకు ఇంత తక్కువ డబ్బుకి అద్దెకిచ్చినందుకు కూడా మాకోసం ఏదైనా చెయ్యాలి కదా?'

'ఇది మీ దుకాణం కాదు. ఓమీ వాళ్లమ్మ దీన్ని మాకిచ్చింది. పైగా ఈ దుకాణం పరిసరాల బట్టి చూస్తే మేమిచ్చే అద్దె ఎక్కువే,' అన్నాను.

'నేనొక్కణ్ణీ వస్తే చాలులే మామా! ధీరజ్ ఎలాగూ వస్తాడు, కదా?' నాకూ మామకీ నిరంతరం పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించే ఉద్దేశంతో ఓమీ మధ్యలో కలగజేసుకు ధీరజ్, బిట్టూ మామ కొడుకు. వాడికి పధ్నాలుగేళ్లు. ఓమీకి మేనమామ కొడుకన్న

'వాడికెంత గర్వమో చూడు! ఏదో ఈ అణాకాణీ దుకాణం పెట్టుకున్నందుకే మిడిసిపాటా? ఓమీ మీతో ఉండకపోతే, నిన్ను తన్ని తగిలేసేవాణ్ణి!' అన్నాడు మామ.

'అవసరం లేదు. ఎలాగూ త్వరలో ఖాళీ చేస్తున్నాం,' ఏమీ ఆలోచించకుండా అనే నోటిని అదుపులో పెట్టుకోలేకపోయాను. నిజానికి ఆఖరిక్షణంలో మామకి ఆ వి చెప్పాలని, నవరంగ్‌పురా మాల్‌కి మారే ముందు చెబుదామనీ అనుకున్నాను. కానీ ఏదో నన్ను ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడుతూంటే విని సహించలేకపోయాను.

'ఓహో, నిజంగానా? ఎక్కడికి? తోపుడుబండిలో ఈ బ్యాట్లనీ, బంతులనీ వే అమ్ముకుంటావా?' అన్నాడు మామ.

'మేం నవరంగ్‌పురా మాల్‌కి మారబోతున్నాం. అప్పుడు మీ దుకాణం మీరు కోవచ్చు.'

'ఏమిటీ?' ఒక్క కేకపెట్టాడు మామ.

'వచ్చేనెల డిపాజిట్ కట్టేస్తున్నాం. మూడునెలల తరవాత మాల్ తెరవగానే మాదవుతుంది. ఈ అణాకాణీ దుకాణం, మంచి గిరాకీ ఉన్న స్థలానికి, స్పోర్ట్సు మారిపోబోతోంది,' అన్నాను.

మామ నోరు తెరుచుకుని చూడసాగాడు. ఆయన మొహం మీద ఇలాటి చూడాలని ఎన్నాళ్లనించో కలలు కంటున్నాను.

'నిజంగానా?' అన్నాడు మామ ఓమీకేసి చూసి.

ఓమీ ఔనని తలాడించాడు.

'డిపాజిట్ ఎంత?' అన్నాడు మామ.

'నలభై వేలు. దాన్ని మేం కూడబెట్టాం,' అన్నాను.

'ఈ దుకాణానికి మీరు నెలకి వెయ్యి రూపాయలు అద్దె ఇస్తున్నారు. మార్కెటురేటు ప్రకారం రెండువేలిస్తే అంత ఆదా చేసి ఉండేవాళ్లు కాదు,' అన్నాడు మామ.

నేనేం జవాబు చెప్పలేదు.

'ఏమిటీ? ఇప్పుడిక నీకు మాటలు రావటం లేదా, ఆఁ?' అని లేచి నిలబడ్డాడు మామ.

నేనేం చెయ్యాలని ఆయన ఉద్దేశం? ఎగిరి గంతేసి, ఆయన కాళ్లు పట్టుకోవాలా? ఆయన మేనల్లుడికి నేను పని ఇవ్వడమేకాక, వ్యాపారంలో భాగం కూడా పంచుతున్నాను. నిజమే, ఓమీ నా స్నేహితుడే, కానీ వాడికి ఉండే విద్యార్హతలకి, ఇంకోళ్లెవరూ వాడికి అంత హోదా ఇవ్వరు. అద్దె తగ్గించటం మామ చెయ్యగల అతిచిన్న సాయం.

'నన్నెప్పుడు రమ్మంటావో కబురు చెయ్యి, మామా!' అన్నాడు ఓమీ.

'అలాగే, కలుద్దాం. విశ్రాంతి తీసుకోండి,' అన్నాడాయన.

మామ బైటికి నడవగానే ఇష్ తన మధ్యవేలు పైకెత్తి చూపాడు. ఆ తరవాత మేం పడుకుని మళ్లీ నిద్రపోయాం.

●

# ఏడు

'నేనిచ్చిన లెక్కలు చేశావా?' విద్య తలాడించింది. మేమిద్దరం పక్కపక్కన కూ ఉండడం వల్ల ఆమె మొహం నాకు కనిపించలేదు, కానీ ఆమె ఒక చేతితో తన క తుడుచుకోవటం చూసి, ఇంతకుమునుపే ఏడ్చిందని నాకు అర్థమైంది.

నేను తన ట్యూషన్ నోట్ పుస్తకాన్ని తెరిచాను. నేను ట్యూటర్ని, ఆమెని ఓదార్చట పని కాదు.

'అన్ని లెక్కలూ చేసేశావా?'

ఆమె తల అడ్డంగా ఆడించింది.

'ఎన్ని చేశావు?'

ఏడు వేళ్లు చూపించింది. పదింటిలో ఏడు చేసిందంటే మరీ అంత అన్యాయమైన కాదు. కానీ ఈ పిల్ల నోరు విప్పి మాట్లాడటం లేదెందుకు?

'ఏమైంది?' అన్నాను, నీళ్లు నిండిన ఆమె కళ్లని చూసి కాదు, ఏదో ఒకటి మాట్లా కదా అనే ఉద్దేశంతో.

'ఏం లేదు,' అంది ఏడుపు గొంతుతో.

ఒక అమ్మాయి 'ఏం లేదు' అందంటే 'చాలా ఉంది' అనే అర్థం. నిజం చెప్పాలంటే ఉంది, నన్ను ఉసికొల్పొద్దు' అని అర్థం. 'ఏం లేదు' అనే అబద్ధానికి సరైన సమాధానం చె కోసం వెతుక్కున్నాను.

'వెళ్లి మొహం కడుక్కుని వస్తావా?'

'అక్కర్లేదు, నేను బాగానే ఉన్నాను. మొదలుపెడదాం.'

నేనామె కళ్లకేసి చూశాను. ఆమె కనురెప్పలు తడిగా ఉన్నాయి. ఆమె కళ్లు కూ అన్న కళ్లలాగే ఉన్నాయి. కానీ ఈ అమ్మాయి తెల్లగా ఉండటం వల్ల కళ్ల రంగు ఇంకా కనిపిస్తోంది.

'నీ రెండో లెక్క కూడా సరిగ్గానే చేశావు,' అంటూ ఆమె నోట్ పుస్తకంలో టిక్కు అలవాటు కొద్దీ 'గుడ్' అని రాయబోయాను. నా శిష్యులందరూ చిన్నపిల్లలు కావడం 'గుడ్', 'వెల్ డన్' అని రాస్తే, లేదా వాళ్లు రాసిన జవాబులకి 'స్టార్' ఇస్తే సంతోషపడతారు. కానీ విద్య చిన్నపిల్ల కాదు.

'బాగా చేశావు,' అన్నాను ఆమె రాసిన జవాబులు చూశాక.

'ఎక్స్క్యూజ్ మీ' అంటూ ఆమె బాత్రూమ్‌లోకి పరిగెత్తింది. బహుశా తనివితీరా ఏడవడానికనుకుంటా. ఈసారి ఆమె కళ్లకాటిక పూర్తిగా చెరిగిపోయింది. మొహమంతా తడిగా ఉంది.

'చూడూ, నీ మనసు పాడయి ఉంటే మనం లెక్కలు సరిగ్గా చెయ్యలేం. పైగా ఇవాళ చెయ్యబోయే లెక్కలు కొంచెం కష్టమైనవి, మరి...'

'నా మనసేమీ పాడయిపోయి లేదు. గరిమ గురించే, ఆమె... ఏం లేదు మన పని కానిద్దాం...'

'గరిమా?'

'అవును, నా కజిన్, నా బెస్ట్ ఫ్రెండ్. ముంబైలో ఉంటుంది. పోయినసారి నేను తన గురించి చెప్పాను మీకు.'

'నాకు గుర్తులేదు,' అన్నాను.

'నిన్న రాత్రి నాతో మాట్లాడింది. పొద్దున్నే SMS ఇస్తానని చెప్పింది. ఇప్పుడు మధ్యాన్నం కూడా అయింది, తను SMS పంపలేదు. తనెప్పుడూ అంతే.'

'నువ్వే తనకి SMS ఇవ్వకూడదూ?'

'నేను ఇవ్వను. తనే ఇస్తానంది, అలాంటప్పుడు తనే ఇవ్వాలి కదా?'

నేనామె వైపు వింతగా చూశాను, ఏమనాలో తెలీలేదు.

'గరిమ హైఫై పబ్లిక్ రిలేషన్స్ ఉద్యోగం చేస్తోంది. అందుకని ఒక వాక్యం టైప్ చెయ్యటానికి కూడా దానికి టైముండదు.'

ఆ పిల్లెవరో విద్యకి SMS ఇస్తే బావుణ్ణు, క్లాసు మొదలుపెట్టచ్చు, అనుకున్నాను.

'ఈసారి చాలా ముఖ్యమైన విషయం తనతో మాట్లాడాలని చెప్పి, ఆ తరవాత రెండు రోజులు ఫోన్ చెయ్యకుండా ఉంటాను,' అంది విద్య.

కొంతమంది అమ్మాయిలు, కొంతమందే సుమండీ, ఒకరి భావాలతో ఒకరు ఆడుకుంటారు. అలా అవతలివాళ్లని ఇరకాటంలో పెట్టి తమ స్నేహం ఎంత బలమైనదో తెలుసుకుంటారు.

'మొదలుపెడదామా?'

'ఊఁ! నా మనసిప్పుడు తేలిగ్గా ఉంది. విన్నందుకు థ్యాంక్స్.'

'ఇందులో థ్యాంక్స్ చెప్పేందుకేముంది కానీ, ఎనిమిదో లెక్కలో ఏమైంది?'

మేమిద్దరం ఆ తరవాత అరగంటసేపు 'ప్రాబబిలిటీ' లెక్కల్లో మునిగిపోయాం. మనసు పెట్టి లెక్కలు చేసినప్పుడు, విద్య మొదట్లో అనిపించినంత లెక్కలురాని మొద్దులా అనిపించలేదు

నాకు. కానీ ఐదు నిమిషాలకన్నా ఎక్కువసేపు ఆమె ధ్యాస నిలిపేది కాదు. ఒకసారి పెన్ను మార్చాల్సి వచ్చేది, మరోసారి హెయిర్ క్లిప్ తీసి, మళ్లీ పెట్టుకునేది. పదిహేను నిమిషాలు కూర్చున్నాక వీపుకి కుషన్ అవసరమయేది. ఆ తరవాత వాళ్లమ్మ టీ, బిస్కెట్లు పంపేది. ముప్పై సెకన్లకొకసారి టీ ఒక గుక్క తాగటం మొదలుపెట్టేది విద్య. అయినప్పటికీ మేం ఎలాగోలా బండిని నడిపించేవాళ్లం. క్లాసు నలభై నిమిషాలు జరిగాక, ఆమె కుర్చీని వెనక్కి జరిపి, 'నాకు తల దిమ్ముగా ఉంది. ఇలా ఇంతసేపు కూర్చుని నా జన్మలో ఎప్పుడూ లెక్కలు చెయ్యలేదు. బ్రేక్ తీసుకుందామా?' అనేది.

'విద్యా, ఇంక ఇరవై నిమిషాలే ఉన్నాయి.'

ఆమె నిటారుగా నిలబడి కళ్లు మిటకరించింది. 'గంట క్లాసులో ఐదు నిమిషాలు బ్రేక్ తీసుకునేట్టు ఒప్పందం చేసుకుందామా? అంతంతసేపు ఎవరూ లెక్కలు చెయ్యకూడదు. అది మంచిది కాదు,' అంది.

పెన్ను పక్కన పెట్టేసి, జుట్టు విరబోసుకుంది. ఒక పాయ నా చేతిమీద పడింది. నేను చేతిని వెనక్కి తీసుకున్నాను.

'మిగతా సబ్జెక్టులు ఎలా చదువుతున్నావు? సైన్సంటే నీకు అయిష్టం లేదు, అవునా?' అన్నాను. ఈ బ్రేక్‌ని కూడా సార్థకం చేసుకోవాలనుకున్నాను.

'నాకు సైన్సంటే ఇష్టం. కానీ వాళ్లు నేర్పే పద్ధతి, ఘోరం!' అంది విద్య.

'అంటే ఎలా ఉంటుంది?'

'మెడికల్ ఎంట్రెన్స్ గైడుల్లాగుంటుంది. వాటిలో వేలకొద్దీ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలుంటాయి. వాటికి సరైన జవాబులు రాస్తే డాక్టరైపోయే అర్హత సంపాదించుకోవచ్చు. నా ఉద్దేశం సైన్సంటే అది కాదు.'

'ఊఁ, మనకి వేరే దారి లేదు కదా! కాలేజీలు తక్కువున్నాయి, పోటీ ఎక్కువుంది.'

'అవును, నాకు తెలుసు. కానీ ఈ పరీక్ష పేపర్లు సెట్ చేసేవాళ్లకి రసాయనశాస్త్రం అంటే అసలు ఆసక్తి ఏమైనా ఉందా లేదా అని నాకు అనుమానం వస్తూ ఉంటుంది. వాళ్లు రియాక్షన్స్ (రసాయనిక ప్రతిక్రియలు) మాత్రమే కంఠతా పడతారా? లేక అవి అద్భుతంగా ఉన్నాయని వాళ్లకి ఎప్పుడైనా అనిపిస్తుందా. ఒక చలవరాతి శిల్పాన్ని చూసి, పైకి ఇది కదలనట్టు కనిపించినా, ఈ శిల్పం లోపల ప్రోటాన్లూ, ఎలెక్ట్రాన్లూ, ఝుమ్మంటూ తిరుగుతున్నాయని ఆలోచన వాళ్లకెప్పుడైనా వస్తుందా?'

మెరిసే ఆమె కళ్లలోకి చూశాను. నేను ప్రాబబిలిటీ నేర్పించేప్పుడు కూడా ఆ కళ్లు ఇలా మెరిస్తే ఎంత బావుణ్ణు, అనుకున్నాను.

'చాలా గొప్ప అద్భుతం, కదా?' అన్నాను.

'పోనీ, జంతుశాస్త్రం గురించి ఆలోచిద్దాం,' అంటూ నాచేతిని ముట్టుకుంది. 'ఇదేమిటి?' అంది.

'ఏమిటి?' అన్నాను తనలా నన్ను ముట్టుకుందని ఆశ్చర్యపోతూ.

'ఇది మీ చర్మం. మీ చర్మం మీద బాక్టీరియా కాలనీలు ఉన్నాయని మీకు తెలుసా? కొన్ని లక్షల జీవరాసులున్నాయి. అవి తింటూ, పుడుతూ, చస్తూ, మన ఒంటిమీద బతుకుతున్నాయి. అయినా మనకది అద్భుతం అనిపించదు. ఎందుకని? మన ధ్యాసంతా చర్మం పొరల గురించిన చిత్రాన్ని కంఠతా పట్టడం గురించే. ఎందుకంటే ప్రతి ఏడాదీ అది పరీక్షలో వస్తుంది.'

ఈ అమ్మాయికి జవాబేం చెప్పాలో నాకు తెలీలేదు. ఏడేళ్ల పిల్లలకి మాత్రం నేర్పిస్తానని అనవలసింది!

'నువ్వు చదివే సైన్స్ టెక్స్ట్‌బుక్స్ కాక మరిన్ని వివరాలని తెలుసుకునేందుకు రెఫరెన్స్ బుక్సు ఉంటాయి,' అన్నాను.

'అలాటివి ఉన్నాయా?'

'అవును, అవి లా గార్డెన్ బుక్ మార్కెట్లో దొరుకుతాయి. అవి మూలతత్వాన్ని గురించి తెలియజేస్తాయి. నీకు కావాలంటే నేను తెచ్చిపెట్టగలను. మీ అమ్మా నాన్నా వాటిని కొంటానికి ఒప్పుకుంటారేమో కనుక్కో.'

'తప్పకుండా ఒప్పుకుంటారు. చదువు కోసం ఎంత ఖర్చు పెట్టమన్నా పిచ్చిగా ఖర్చు పెడతారు. కానీ, నేను కూడా మీతో రావచ్చా?'

'ఒద్దు, నువ్వు రావక్కర్లేదు. నేను బిల్లు తెచ్చిస్తాలే.'

'ఏమిటీ?'

'అంటే, నేనెంత ఖర్చు పెడతానో అని నువ్వు అనుకుంటున్నావేమోనని...'

'ఏమిటా మాటలు? అది నాకొక మంచి బ్రేక్‌లాగుంటుంది. మనిద్దరం వెళ్దాం.'

'సరే ఐతే. ఇక మిగతా లెక్కలు చేద్దాం రా. మనం పదిహేను నిమిషాల బ్రేక్ తీసుకున్నాం!'

నేను కొన్ని లెక్కలు ఆ అమ్మాయి చేత చేయించి, హోంవర్క్ కింద పది లెక్కలు ఇచ్చాను. నేను వెళ్లడానికి లేచి నిలబడ్డానో లేదో, విద్య ఫోన్ మోగింది. పరిగెత్తి ఫోన్ అందుకుంది. 'గరిమ!' అంది. నేను బైటికెళ్లి తలుపు మూసేశాను.

నేను విద్య ఇంట్లోంచి బైటికి నడుస్తూంటే ఇష్ వచ్చాడు. 'ఏయ్, క్లాసు బాగా జరిగిందా? అది ఉట్టి మొద్దు రాచిప్ప, నీకు చాలా కష్టంగా ఉండి ఉండాలి,' అన్నాడు ఇష్. ప్రాక్టీసు చేసి రావడం వల్ల వాడు పూర్తిగా చెమటతో తడిసిపోయి ఉన్నాడు.

'పరవాలేదు, త్వరగా గ్రహిస్తుంది,' అన్నాను. ఎందుకో తెలీదు గాని, అక్కడ అప్పుడు ఇష్‌ని చూసి నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. విద్యతో కలిసి లా గార్డెన్‌కి పుస్తకాలు కొనడానికి వెళ్తున్నానని ఇష్‌కి చెప్పాలా వద్దా అని కాసేపు ఆలోచించాను. చెప్పడం బుద్ధిలేని పనేమో అనిపించింది. ప్రతీదీ వాడికి వివరంగా చెప్పాలని ఎక్కడుంది?

'అలీని అదుపులో పెట్టేందుకు నాకొక మార్గం దొరికింది,' అన్నాడు ఇష్.

'ఎలా?'

'వాడిని వరసగా ముందు నాలుగు సిక్సర్లు కొట్టనిచ్చాను. ఆ తరవాత మనందరిలాటి వాడే.'

నేను ఔనని తలాడించాను.

'మిగతా పిల్లలకి కోపం వస్తుంది. నాకు అలీ అంటే ప్రత్యేకమైన ఇష్టం అనుకుంటారు వాళ్లు,' అన్నాడు ఇష్.

'చిన్న పిల్లలు కదా! అంతగా పట్టించుకోకు,' అన్నాను. ఇంకా వీడితో మాట్లాడాలో అనీ, అయినా ఏదో తప్పు చేసినట్టు నాకెందుకనిపిస్తోందో అనీ, అను

'అవును, కొందరు స్టూడెంట్లు ప్రత్యేకంగా ఉంటారు, కదా?' అని ఇకిలించాడు క్షణంలో వెయ్యోవంతు సేపు వాడు నన్ను ఎగతాళి చేస్తున్నాడా, అనుకున్నాను. కాదు, చెప్పేది అలీ గురించి. నాకెవరూ ప్రత్యేకమైన స్టూడెంట్లు లేరు.

'నిజంగానే. చూడూ, నేనిక వెళ్లాలి. అమ్మకి ఒక పెద్ద ఆర్డర్ వచ్చింది, పెళ్లికి భోజనం ఏర్పాట్లు చెయ్యటంలో నేను ఆవిడకి సాయం చెయ్యాలి,' అని నేను గబగబ పెద్ద అంగలతో అక్కణ్ణించి జారుకున్నాను. ఓమీ వాళ్ల గుళ్లో చలవరాతి విగ్రహంలో ఎలెక్ట్రాన్లలాగా నా బుర్రలో ఝుమ్మని చప్పుడు మొదలైంది.

*

విద్య తెల్లరంగు చికన్ వర్క్ చేసిన సల్వార్ కమీజ్ వేసుకుని నావెంట బైలుదేరింది. ఆమె వేసుకున్న ఆరెంజ్, ఎరుపు రంగులు కలిసిన దుపట్టాకి చివర గంటలు ఉన్నాయి. తను చెయ్యి కదిపినప్పుడల్లా అవి చప్పుడు చెయ్యసాగాయి. కొద్దిగా చేసుకున్నట్టు అనిపించింది. ఆమె పెదవులు మెరుస్తూండటంతో, వాటికేసి చూడ ఉండలేకపోయాను.

'లిప్‌గ్లాస్ వేసుకున్నాను, మరీ ఎక్కువగా ఉందా?' అంది తన పెదవుల తుడుచుకుంటూ. ఆమె పై పెదవి మీద కుడిపక్క కనీ కనిపించకుండా ఒక బుల్లి ఉంది. నేను బలవంతాన చూపులు తిప్పుకుని రోడ్డు మీద ఆటో ఉందేమో అని ఇంకెప్పుడూ ఆమె మొహంకేసి చూడద్దు, అని నన్ను నేనే తిట్టుకున్నాను.

'అదుగో, అదే పుస్తకాల షాపు,' అన్నాను దుకాణం దగ్గర పడగానే.

నవరంగ్‌పురాలోని యూనివర్సిటీ బుక్ స్టోర్, ఊళ్లో ఉన్న కంఠతా పట్టే విద్యార్థు దేవాలయం లాంటిది. అక్కడ పుస్తకాలు కొనడానికి వచ్చే వాళ్లందరూ నిద్ర కరువై మరీ ఎక్కువ ఉత్సాహంతో చదివే విద్యార్థులు, క్వాంటమ్ ఫిజిక్సూ, కాల్క్యులస్ చదివినా వాళ్లకి తనివి తీరదు. ఈ దుకాణంలో గణాంకాలు దొరకవుగాని, ఇంజినీరింగూ, మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షల్లో పాసయే వాళ్లందరూ ఈ దుకాణానికి వ

మధ్య వయసులో ఉన్న దుకాణదారు కళ్లజోడులోంచి విద్యకేసి చూశాడు. ఆ నెలలో దుకాణానికి వచ్చినవాళ్లందరిలోనూ ఆమే అందమైనది అయిుంటుంది బహుశా. మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలకి చదివేవాళ్లు రంగు లిప్‌గ్లాస్ వేసుకోరు.

నేను చిన్నగా దగ్గి, 'ఎక్స్‌క్యూజ్ మీ,' అన్నాను దుకాణదారు విద్యని పైకీ కిందికీ అదే పనిగా చూడటం గమనించి.

'బాబూ, గోవింద్! ఎన్నాళ్లకి కనిపించావు,' అన్నాడు. ముసలివాళ్లు వెకిలి వేషాలు వేసినా తప్పించుకునేందుకు 'బాబూ', 'తల్లీ' అనటం ఒక మార్గం. బోర్డు పరీక్షల్లో నాకు నూటికి నూరు మార్కులు వచ్చినప్పట్నించీ నా పేరు ఆయనకి తెలిసిపోయింది. వార్తాపత్రికలు తీసుకున్న ఇంటర్వ్యూలో నేను ఆయన దుకాణాన్ని సిఫార్సు చేశాను. ఆ తరవాత రెండేళ్లపాటు వార్తాపత్రికలోని ఆ పేజీని ఆయన తన షాపులో అందరికీ కనిపించేట్టు పెట్టుకున్నాడు. ఇప్పటికీ నేనక్కడ పుస్తకాలు కొన్నప్పుడల్లా నాకు ఆయన పాతిక శాతం తగ్గింపు ధరకే వాటిని అమ్ముతాడు.

'మీ దగ్గర ఎల్.జి.వేడ్ రాసిన ఆర్గానిక్ కెమిస్ట్రీ పుస్తకం ఉందా?' అని అడిగాను. నేను ఆయనతో ఇంకాసేపు కబుర్లు చెప్పేవాడినే, కానీ విద్య గురించి మాట్లాడటం నాకిష్టం లేదు. నిజానికి, ఆయన విద్య వైపు చూడడం కూడా నాకిష్టం లేదు.

'ఆఁ, ఉంది,' నా ధోరణికి ఆయన కొద్దిగా ఆశ్చర్యపోయాడు.

'కెమిస్ట్రీ పుస్తకం, కవరు మీద ఎర్రరంగులో, తెల్లరంగులో బంతులు ఉంటాయి,' తన దగ్గర పనిచేసే ఐదుగురు కుర్రాళ్లలో ఒకడికి వినిపించేట్టు కేకపెట్టాడు.

'ఇది మంచి పుస్తకం,' అని అట్టమీద మెల్లిగా వేళ్లతో తడుతూ, దాన్ని విద్యకి అందించాను. 'మిగతా ఆర్గానిక్ కెమిస్ట్రీ పుస్తకాల్లో మరీ ఎక్కువ వివరాలు ఉంటాయి. వాటిని గుర్తుపెట్టుకోవటం కష్టం. ఇందులో సిద్ధాంతాల వివరణ ఉంటుంది,' అన్నాను.

విద్య పుస్తకాన్ని చేతిలోకి తీసుకుంది. ఆమె వేసుకున్న నెయిల్‌పాలిష్ ఎరుపు కవర్ మీదున్న ఎరుపుతో మ్యాచ్ అయింది.

"పేజీలు తిప్పి చదివి చూడు. నీకు నచ్చిందో లేదో చూసుకో,' అన్నాను.

ఆమె కొన్ని పేజీలు తిప్పి చూసింది. దుకాణదారు కనుబొమలు పైకి లేచాయి. కళ్లతోనే విద్య గురించి నన్నడుగుతున్నాడు. అందుకే మల్టిప్లెక్స్‌లు ఎన్నున్నా అహ్మదాబాద్ చిన్న ఊరని అందరూ అనుకుంటారు. జనం మనస్తత్వమే దానికి కారణం.

'నా స్టూడెంటు. నేను ట్యూషన్లు చెపుతాను,' ఆయన కుతూహలాన్ని చల్లార్చటానికి గొంతు తగ్గించి చెప్పాను. లేకపోతే ఇక జీవితాంతం నిద్రపోడేమోనని నా భయం! తృప్తిగా తలాడించాడు ఆయన. ఈ ముసలాళ్లు మా విషయాల్లో ఎందుకింతగా తల దూరుస్తారు? ఉదాహరణకి, ఆయన ముగ్గురు ముసలమ్మలతో తిరిగితే మేం పట్టించుకుంటామా?

'మీరీ పుస్తకం మంచిదని చెపితే అది చాలు నాకు,' అంది విద్య పుస్తకం తిరగెయ్యటం ముగించి.

'గుడ్! ఫిజిక్స్‌లో రెస్నిక్, హాల్లీడే రాసిన పుస్తకం ఎప్పుడైనా చదివావా?'

'ఓ! ఆ పుస్తకం ఒకసారి నా స్నేహితురాలింట్లో చూశాను. విషయసూచిక చూస్తే దిగులు పుట్టుకొచ్చింది. నా ప్రాణానికి అది మరీ హైఫైగా ఉంది!'

'మధ్యలో 'హైఫై' ఏమిటి? అది నీ కోర్సులో ఉంది, దాన్ని నువ్వు చదవాలి,' అన్నా కాస్త కటువుగా.

'వీళ్ల దగ్గర గైడ్లలాటివి ఉండవా?' అంది నా మాటని ఎంత మాత్రం పట్టించుకోకుండా

'గైడ్లు షార్ట్‌కట్ లాంటివి. అవి కొన్ని ప్రశ్నలకి మాత్రమే జవాబులిస్తాయి. నువ్వు అసలు ఆ సబ్జెక్టుని పూర్తిగా అర్థం చేసుకోవాలి.'

దుకాణదారు ఆరెంజి, నలుపు రంగుల్లో ఉన్న రెస్నిక్ హాల్లీడే పుస్తకాన్ని తీసుకొచ్చాడు కవర్ ఆ రంగుల్తో కాస్త భయం గొలిపేట్టే ఉంది, అదే సమయంలో అంత ఆకర్షణీయంగా కూడా లేదు. అలాటిది ఒక ఫిజిక్స్ పుస్తకాలలోనే కనిపిస్తుంది.

'నాకది అర్థం కాదు, అయినా నీకు కావాలంటే దాన్ని కొందాం,' అంది విద్య

'ఏం కాదు, అది నీకు చక్కగా అర్థం అవుతుంది. ఇంక అంకుల్, మీ దగ్గర ఎమ్.ఎల్ ఖన్నా మ్యాథ్స్ పుస్తకం ఉందా?'

నేనాయన్ని అంకుల్ అని పిలవడం ఆయనకి నచ్చలేదని గ్రహించాను. కానీ ఎవరో ఒకరు ఆయనకి గుర్తు చెయ్యాలి కదా!

'మ్యాథ్స్ ఖన్నా,' అని ఒక కేకపెట్టాడు దుకాణదారు. ఆయన అసిస్టెంట్లు పసుపు, నలుపు రంగులో ఉన్న పుస్తకం వెతికి తెచ్చారు. రెస్నిక్, హాల్లిడేయే దడ పుట్టించారనుకుంటే, ఎమ్. ఎల్. ఖన్నా హడలెత్తించే భూతవైద్యుడు! అంతకన్నా లావాటి పుస్తకాన్ని నేను చూడలేదు. అంతే కాదు, పుస్తకంలోని ప్రతి పేజీలోనూ ఈ భూప్రపంచంలోకల్లా అతికష్టమైన లెక్కలున్నాయి ఎమ్.ఎల్. ఖన్నా అనే అంత సాధు స్వభావం గల పేరున్న ఆయన, మనదేశంలోని విద్యార్థుల పట్ల ఇలా ప్రవర్తించటం నాకు చాలా హాస్యాస్పదంగా అనిపించింది.

'ఏమిటిది?' అంటూ విద్య ఎడంచేత్తో పుస్తకాన్ని ఎత్తడానికి ప్రయత్నించింది, కా ఎత్తలేకపోయింది. చివరికి రెండు చేతులతో పట్టుకుని ఆరంగుళాలు పైకెత్తగలిగింది. 'నా తెలీకడుగుతాను, ఇదేమిటి, ఏదైనా మారణాయుధమా?' అంది.

'అందులో అన్ని రకాల లెక్కలూ ఉంటాయి,' అంటూ పుస్తకం మందాన్ని నా కుడిచే వేళ్లతో కొలిచాను, నాలుగువేళ్లు సరిపోలేదు.

నా చేతిమీద తన వేళ్లని ఉంచింది.

'ఆరు, ఆరు వేళ్ల మందం ఉందిది,' అందామె నెమ్మదిగా.

నేను నా చేతిని వెనక్కి లాక్కున్నాను. మళ్లీ అంకుల్ కనుబొమలు ఎత్తుతాడనీ, లేద అంతకన్నా ఘోరం, తన చేతిని మా చేతుల మీద ఆనిస్తాడనీ, భయపడ్డాను.

'కంగారేం లేదు, మెడికల్ ఎంట్రెన్స్‌కి కొన్ని టాపిక్స్ మాత్రం చదివితే సరిపోతుంది,' అని ధైర్యం చెప్పాను.

పుస్తకాలని డబ్బు చెల్లించి షాపులోంచి బైటపడ్డాం. నవరంగ్‌పురా మెయిన్‌రోడ్డు మీద నడిచాం. నా కొత్త దుకాణం రెండు వందల మీటర్ల దూరంలో ఉంది. ఒక్కసారి వెళ్లి దాన్ని చూడాలన్న కోరిక బలంగా తలెత్తింది.

'ఇంక ఏం చేద్దాం?'

'ఏమీ లేదు, ఇంటికి పోదాం,' అని ఆటోకోసం చూశాను.

'మీరు ఒక పెద్ద బోర్, అవునా?' అంది.

'ఎక్స్‌క్యూజ్ మీ?' అన్నాను.

'డయరీ డెన్ ఇక్కడే ఉంది. నాకు ఆకలేస్తోంది,' అంది.

'కడుపులో ఎలుకలు పరిగెత్తుతున్నాయి, అకలితో నకనకలాడుతున్నాను. నిజంగా!' అంటూ పొట్ట తడుముకుంది. ఆమె వేళ్లకి మూడు ఉంగరాలున్నాయి. మూడిటి డిజైనూ వేరుగా ఉంది. వాటికి రంగురంగుల చిన్న రాళ్లున్నాయి.

డయరీడెన్‌లో ఎవరికీ సులభంగా కనిపించని చోటు చూసి కూర్చున్నాం. ఈ ఫ్యాషనబుల్ కుర్రకారొచ్చే చోటికి మా పోల్‌లోని పోచికోలు కబుర్లు చెప్పుకునే వాళ్లెవరూ రారు, కానీ ఎంత జాగ్రత్తగా ఉన్నా ఏమీ జరగదని చెప్పలేం. ఒక సప్లయర్‌కి నేను డయరీ డెన్‌లో కనిపిస్తే, నేను కూడా అహ్మదాబాద్‌లో ఉండే మిగతా అత్యాధునిక కుర్రాళ్లలాటి వాడినేనని అనుకుంటాడు. క్రికెట్ బంతులకి నాకు మంచి ధర దొరకదు.

నాక్కూడా ఆకలిగా ఉంది. కానీ ఈ ఉత్తమ అభినేత్రితో నేను సరితూగలేను. అంతటి గొప్ప నటీమణి తను. డెన్‌లోని స్పెషల్ పిజ్జాకి తను ఆర్డరిచ్చింది, అందులో డెన్‌లోని కిచెన్‌లో దొరికే పదార్థాలన్నీ ఉంటాయి! అక్కడ అన్నీ శాకాహార పదార్థాలే. అంబావాదీలకి అవే ఎక్కువ ఇష్టం.

'ఈ పుస్తకాలన్నీ చాలా పెద్ద క్లాసులవిలా ఉన్నాయి,' అంది ప్లాస్టిక్ బ్యాగుకేసి చూపిస్తూ.

'అవును, అవి ఎమ్.ఎస్‌సీ. పుస్తకాలు,' అన్నాను.

ఆమె కనుబొమలు పైకి లేచాయి. 'ఈ దేశంలో పదిహేడేళ్ల వాళ్లు ఎమ్.ఎస్‌సీ. పుస్తకాలు ఎందుకు చదవాల్సి వస్తోందో ఎవరైనా నాకు అర్థమయేట్టు చెప్పగలరా?' అంది.

నేను భుజాలెగరేశాను. బద్ధకరాయుళ్లైన స్టూడెంట్స్‌కి నేను జవాబు చెప్పను.

పిజ్జా వచ్చింది. మేము మాట్లాడకుండా దాన్ని తినటం ప్రారంభించాం. నేను తనకేసి చూశాను. జుట్టు పిజ్జాలో పడకుండా పైకి తీసి కట్టుకుంది. చీజ్ అంటుకుంటుదేమోనని అలా చేసింది. దుపట్టా తీసి బల్లకి తగలకుండా కుర్చీమీద వేసింది. అమ్మాయిల్లో ఒక గొప్ప విషయం ఉంది. ఏమీ మాట్లాడకుండా ఉన్నప్పుడు కూడా వాళ్లని చూస్తూ కూర్చుంటే విసుగనిపించదు.

విద్య కనుకొలకుల్లోంచి పక్కకి చూసింది. దూరంగా ఒక బల్ల దగ్గర కూర్చున్న ఇద్ద కుర్రాళ్లు తనకేసే చూస్తున్నారని గ్రహించింది. అందులో ఆశ్చర్యం ఏమీ లేదు. డయరీ డెస్క ఉన్న అమ్మాయిల్లో ఆమె అందానికి దరిదాపుల్లోకి వచ్చేవాళ్లెవరూ లేరు. అందమై అమ్మాయిలు అంత తక్కువ మంది ఎందుకుంటారో? ప్రకృతి పరిణామక్రమం, మగవా అందమైన ఆడవాళ్లనే ఇష్టపడతారన్న విషయం గ్రహించి, అందరినీ అందంగా ఎందు తయారుచెయ్యలేదు?

ఆమె కొత్త SMSలు వచ్చాయా అని తన ఫోన్ చెక్ చేసుకుంది. కానీ అలా చెయ్యవల అవసరం లేదు, ఎందుకంటే ఫైర్ అలారం కన్నా గట్టిగా బీప్‌లు వినిపిస్తాయి తన ఫోన్లో తన చొక్కా చేతిని వెనక్కి లాక్కుని, పిజ్జా ముక్కని తీసుకుంది. చీజ్ ముక్కలు ప్లేట్‌లో పడిత వాటిని వేళ్లతో తీసి పిజ్జామీద పెట్టుకుంది. చివరికి ఒక ముక్క కొరికింది.

'ఊc అయితే ఏమిటి విశేషాలు?' అంది మౌనాన్ని ఛేదిస్తూ. 'సైన్స్ సబ్జెక్ట్సు కాకుం ఇంకేమైనా మాటాడటానికి అనుమతి ఉందా?' అంది.

'తప్పకుండా ఉంది,' అన్నాను. దూరంగా ఉన్న బల్ల దగ్గరున్న కుర్రాళ్లకేసి ఓ చూశాను. వాళ్లు నన్ను గమనించలేదు.

'మనిద్దరికీ వయసులో అంత పెద్ద తేడా లేదు. మనం స్నేహితులుగా ఉండచ్చు, కద అంది విద్య.

'ఊc కష్టమేమో?' అన్నాను.

'కష్టమా? ఎందుకు, ఒక్క కారణం చెప్పండి?'

'నాలుగు చెపుతాను - (1) నేను నీ టీచర్ని, (2) నువ్వు నా ప్రాణస్నేహితుడి చెల్లెలి (3) నువ్వు నాకన్నా చిన్నదానివి, (4) నువ్వొక అమ్మాయివి.'

అలా వరసగా తుపాకి గుళ్లలా కారణాలని గురిచూసి వేసినందుకు నన్ను చూస్తే న పిచ్చిగా అనిపించింది. నాలాంటి పుస్తకాల పురుగులు అమ్మాయిలని ఆకర్షించకపోవటా కారణం ఉంది. మాలాటి వాళ్లకు మాట్లాడటం చాతకాదు.

విద్య నాతో కలిసి నవ్వలేదుకాని, నన్ను చూసి నవ్వింది.

'అలా లిస్ట్ ఇచ్చినందుకు ఏమనుకోవద్దు. అంకెలు నన్ను వదలకుండా ఉన్నా అన్నాను.

ఆమె నవ్వి, 'కాని దానివల్ల నాకొక విషయం తెలుస్తోంది. మీరు దాన్ని గురించి ఆలోచించారు. అంటే, నాతో స్నేహం చేసే అవకాశం ఉందా లేదా అనే విషయాన్ని చూసుకున్నారనే కదా?' అంది.

నేనేం మాట్లాడలేదు.

'జోక్ చేస్తున్నాను,' అంటూ నా చేతిమీద తట్టింది. ముట్టుకుని అవతలి

సముదాయించే అలవాటుంది విద్యకి. అలా చేస్తే మామూలు మనుషులకి బాగానే అనిపిస్తుంది, కానీ నాలాటి జబ్బు మనుషులకి, ఆడవాళ్లు ముట్టుకుంటే ఓదార్పు కలిగించడం కన్నా ఉద్రేకాన్ని కలిగిస్తుంది. ఆమె మొహం వైపు చూడాలని చాలా అనిపించింది. కానీ నేను కావాలనే నా ధ్యాసని పిజ్జామీదికి మళ్లించాను.

'కానీ నిజంగానే మీకొక బ్యాక్అప్ ఫ్రెండు అవసరం.'

'బ్యాక్అప్ ఫ్రెండా?'

'మీరూ, ఇష్, ఓమీ చాలా చాలా స్నేహంగా ఉంటారు. మీరెంతగా కలిసి ఉంటారంటే మీరు శుక్లకణాలుగాను ఉన్నప్పట్నించే స్నేహితులన్నట్టు అనిపిస్తుంది.'

విద్య అన్న ఆఖరి మాటలు విని నేను నోరు తెరుచుకుని ఉండిపోయాను. విద్య బొమ్మలతో ఆడుకునే చిన్న పిల్ల అని అనుకున్నాను. ఇలాంటి మాటలెక్కడ నేర్చుకుంది?

'సారీ, నా ఉద్దేశం - ఇష్, ఓమీ మీ ప్రాణస్నేహితులు. కానీ వాళ్ల గురించి మీరు బిచ్ చెయ్యదల్చుకుంటే... సారీ, చాడీలు చెప్పాలంటే ఎవరికి చెప్పుకుంటారు?'

'నా స్నేహితుల మీద చాడీలు చెప్పాల్సిన అవసరం నాకు లేదు,' అన్నాను.

'కమాన్, వాళ్లలో అసలు చెడు అనేదే లేదా?'

'అలాంటి వాళ్లెవరూ ఉండరు.'

'ఉదాహరణకి, నేనూ, గరిమా చాలా సన్నిహితంగా ఉంటాం. రోజుకి రెండుసార్లు మాట్లాడుకుంటాం. కానీ ఒక్కోసారి తను నన్ను పట్టించుకోదు, నేనేదో పల్లెటూరి మొద్దు రాచిప్పనైనట్టు మాట్లాడుతుంది. అప్పుడు నాకు తన మీద అసహ్యం వేస్తుంది. అయినా తనే నా బెస్ట్ ఫ్రెండ్.'

'ఊc, ఇంకా?' అన్నాను. అమ్మాయిల మాటలు ఒకేచోట తిరుగుతూ ఉంటాయి. ఆల్జీబ్రా ప్రాబ్లమ్ లాగ, వాళ్లు అసలు విషయం చెప్పేందుకు కొంత సమయం పడుతుంది. కొన్ని స్టెప్స్ అవసరమవుతాయి.

'ఇలా మీతో ఆ విషయం చెప్పుకుని మనసులోని భారం దింపుకుంటే నాకు తేలిగ్గా అనిపిస్తుంది. అప్పుడామెని క్షమించగలుగుతాను. అందుకని, ఆమె నాకు ఎంత మంచి ప్రాణ స్నేహితురాలైనప్పటికీ, మీరొక బ్యాక్అప్ స్నేహితుడిగా ఉంటారు.'

ఈ తెలివితేటల్ని లెక్కలు చెయ్యడంలో ఉపయోగిస్తే, ఆమె సర్జన్ అవకుండా ఎవరూ ఆపలేరు. కానీ మానవ సంబంధాలని అతి సూక్ష్మంగా, గంటల తరబడి విశ్లేషించే విద్య, తన భవిష్యత్తు కోసం ఎమ్.ఎల్. ఖన్నా పుస్తకాన్ని మాత్రం తెరవదు.

'ఊc, చెప్పండి మీ స్నేహితుల గురించి ఏదైనా ఒక ఫిర్యాదు ఉంటుందిగా?' అంది.

'నా స్నేహితులు నా బిజినెస్‌లో భాగస్తులు కూడా. అందుకని మా మధ్య ఉండే సంబంధం కొన్ని చిక్కులతో కూడుకుని ఉంటుంది,' అని కొంచెం ఆగి, 'ఒక్కోసారి వాళ్లు

వ్యాపార విషయాలని అర్థం చేసుకోలేరని అనిపిస్తూ ఉంటుంది. ఒకవేళ అవి అర్థ బిజినెస్‌కి నేను ఆపాదించే ఉద్వేగం వాళ్లకి అర్థం కాదు.'

ఆమె ఏకీభవిస్తున్నట్టు తలాడించింది. అలా తలాడించడం నాకు చాలా బాధ పించింది. కనీసం ఒకసారి, నేనెంతో ఇష్టంగా అనుకునే విషయంతో మరొకరు ఏకీభవించారు.

'ఎలా?' అని నన్ను రెట్టించింది.

పిజ్జాలోని మిగులూ తగులూ తింటూ నేనామెకి అన్ని విషయాలూ చెప్పాను. దుకాణం గురించీ, అందులో విషయాలన్నీ నేనే చూసుకోవడం గురించీ, ట్యూషన్లూ, కో ఇచ్చి వ్యాపారాన్ని ఎలా విస్తృతం చేశాననే దాన్ని గురించీ చెప్పాను. ఇష్ పిల్లలకి తక్కు ధరలకి వస్తువులమ్మటం నాకు ఎంత చికాకు పుట్టిస్తుందో, అంకెలకి సంబంధించి అతి విషయం కూడా అర్థం చేసుకోలేని ఓమీ ఎంత మొద్దావతారమో చెప్పాను. ఆఖరికి నా గురించి ఆమెకి చెప్పాను - పాతబస్తీలోంచి బైటపడి ఎయిర్‌కండిషన్ ఉన్న మాల్‌లో దుకాణం తెరవడం గురించి.

'నవరంగ్‌పురాలోనా? ఇక్కడికి దగ్గర్లోనే కదా?'

'అవును' అన్నాను. నా ఛాతీ నాలుగంగుళాలు పొంగింది.

నా కళ్లలో మెరుపు చూసింది విద్య. అది ఆమె కళ్లలో ప్రతిబింబించడాన్ని చూడగలిగాను.

'మీరు ఇంజినీరింగ్ చెయ్యకపోవడం మంచిదే అయింది. సీటు మీకు వచ్చేదే అని తెలుసు...' అంది.

'నేను ఆఫీసుల్లో పని చెయ్యలేను. పైగా అమ్మ చేసే వ్యాపారాన్ని ఆవిడకే వదిలెయ్యడం కూడా నాకిష్టం లేకపోయింది.'

నా జన్మలో ఇంతకు ముందు ఎవరికీ చెప్పుకోనన్ని విషయాలు, నా మనసు మాటలు, విద్యకి చెప్పుకున్నాను. ఇది ఏం బాగాలేదు, అంటూ నన్ను నేను మందలి కున్నాను. మనసులోనే నేను చెప్పిన నాలుగు కారణాలని మరోసారి అనుకుని, దొంతరని వేలితో పొడుస్తూ, 'నా కన్నా కూడా ఈ పుస్తకాల స్నేహం నీకు అవసరం,' బిల్లు కోసం అడిగాను.

*

మాకు సరుకులు ఇచ్చే ఇంటి బెల్లు ఇషాన్ వేయగానే 'వస్తున్నా,' అని లోపల్నించి అమ్మాయి పలికింది. పాత బ్యాట్‌లని మరమ్మతు చేయించి, కొత్తవి కొనేందుకు మేం ఆ వెళ్లాం.

సప్లయర్ పండిట్‌జీ, పద్దెనిమిదేళ్ల కూతురు, సాయిరా తలుపు తీసింది.

'నాన్న తయారవుతున్నారు. మీరు గారేజిలో ఆయన కోసం ఎదురుచూడండి,' అంటూ పండిట్‌జీ గారేజి తాళం చెవులు ఇచ్చింది. మేం గారేజిలోకెళ్లి చెక్క స్టూల్స్‌మీద కూర్చున్నాం. మరమ్మతు కోసం తెచ్చిన బ్యాట్లని ఇష్ నేల మీద పడేశాడు.

'ద పండిట్ స్పోర్ట్స్ గుడ్స్ సప్లయర్స్' ఎల్లిస్ బ్రిడ్జి దగ్గర ఉంది. దాని యజమాని గిరిరాజ్ పండిట్ ఇల్లు ఆ దుకాణం పక్కనే ఉంది. ఆయన ఇల్లంతా కలిపి ఒకటే గది. ఐదేళ్ల కిందటి వరకూ కాశ్మీర్‌లో ఆయనకి ఒక పెద్ద బ్యాట్ల ఫ్యాక్టరీ ఉండేది - అంటే ఉగ్రవాదులు, నీకు ప్రాణాలు కావాలా, ఫ్యాక్టరీ కావాలా అని ఆయన్ని ఇరుకులో పెట్టి, ఊరినించి వెళ్లగొట్టక ముందు. అహ్మదాబాద్‌లో ఒక చిన్న కొట్టు పెట్టుకుని, బతికుంటే బలుసాకు తినచ్చు, అనుకుంటూ, ఆయన సంతోషంగా బతుకుతున్నాడు.

'కాశ్మీరీ వాళ్లు ఎంత తెల్లగా ఉంటారో,' అన్నాను ఉబుసుపోక ఏదో మాట్లాడాలని.

'నీకా అమ్మాయి నచ్చిందా?' అన్నాడు ఇష్ పళ్లికిలిస్తూ.

'నీకేమైనా పిచ్చెక్కిందా?'

'తెల్లగా ఉంది, అవునా?' ఇష్ నవ్వసాగాడు.

'గోవింద్ భాయి! నాకు ఎంతో ఇష్టమైన కస్టమర్,' అన్నాడు పండిట్‌జీ లోపలికొస్తూ. అప్పుడే స్నానం చేసి కడిగిన ముత్యం లాగున్నాడు. మాకు పచ్చి బాదంకాయలిచ్చాడు. వ్యాపారంలో కొనుగోలుదారుగా ఉండడం బావుంటుంది. అందరూ మమ్మల్ని ఆనన్ధదంగా ఆహ్వానిస్తారు.

'మాకు ఆరు బ్యాట్లు కావాలి, వీటినేమో మరమ్మతు చెయ్యాలి,' అన్నాను.

'ఒక డజను తీసుకోండి గోవింద్ భాయి!' అంటూ ఒక చెక్కపెట్టెని తెరిచాడు. 'ఇండియా, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్‌లు రాబోతున్నాయి. వీటికి మంచి గిరాకీ ఉంటుంది,' అన్నాడు.

'పాతబస్తీలో ఉండదు,' అన్నాను.

ఆయన చెక్కపెట్టె మూత తెరిచి, ప్లాస్టిక్ కాయితంలో చుట్టిన ఒక బ్యాట్‌ని బైటికి తీశాడు. కవర్ తీశాడు. తాజా చెక్క వాసన వచ్చింది. ఒక్కోసారి బ్యాట్లు చేసేవాళ్లు కృత్రిమమైన సెంటు వాడతారు. కొత్త బ్యాట్ మంచి వాసన వెయ్యాలని అలా చేస్తారు. కానీ పండిట్‌జీ దగ్గరుండేది అసలు సిసలు సరుకు.

ఇష్ బ్యాట్‌ని అటూ ఇటూ తిప్పి చూశాడు. పెట్టె దగ్గరకెళ్లి మిగతావాటిని కూడా చూశాడు. ఎక్కడైనా పగుళ్లు, చీలికలూ ఉన్నాయేమోనని జాగ్రత్తగా చూశాడు.

'మీ కోసం అన్నిటికన్నా మంచివి ఉంచాను, గోవింద్ భాయి!' అంటూ మనస్ఫూర్తిగా నవ్వాడు పండిట్‌జీ.

'ఎంత?' అన్నాను.

'మూడు వందలు.'

'హాస్యమాడుతున్నారా?'

'అస్సలు హాస్యం కాదు,' అన్నాడాయన గంభీరంగా.

'రెండు వందల యాభై... ఆఖరి మాట!' అన్నాను.

'గోవింద్ భాయి! ప్రస్తుతం కొంచెం డబ్బుకి ఇబ్బందిగా ఉంది. కాశ్మీరునించి నా కటుంబంతో వచ్చాడు, వాళ్లకున్నదంతా పోగొట్టుకున్నారు. ఇంకో ఐదుగురికి అదు తిండి పెట్టాలి. అతనికి ఎక్కడన్నా ఉద్యోగం దొరికేదాకా తప్పదు.'

'అందరూ ఆ గదిలోనే ఉంటున్నారా?' ఇష్ కుతూహలంగా అడిగాడు.

'ఏం చేస్తాం? అతనికి కాశ్మీర్‌లో పెద్ద బంగళా ఉండేది. యాభై ఏళ్లుగా నడుస్తున్న వ్యాపారం ఉండేది. ఇప్పుడు చూడండి రోజులు ఎలా మారిపోయాయో! మా ఇం మమ్మల్ని తన్ని వెళ్లగొట్టారు,' అంటూ నిట్టూర్చి, గోనెసంచిలోని పాత బ్యాట్లని బైటికి తీ

వ్యాపారం బేరసారాలలో సానుభూతి నాకు నచ్చదు. ఇంకొంతసేపు గీసి గీసి చేశాక రెండువందల డెబ్భై రూపాయలివ్వటానికి ఒప్పందం కుదిరింది. 'సరే,' అంటూ తీశాను. నేనిప్పుడు వేల రూపాయలతో వ్యాపారం చేస్తున్నాను. లక్షలు, కోట్లు సంపా వ్యాపారం చేసినా అంత తేడా ఏమీ ఉండదని అనిపించింది.

పండిట్‌జీ డబ్బు తీసుకున్నాడు. ఆ నోట్లని తన గోడౌన్‌లోని చిన్న పూజగదికి తా జేబులో పెట్టుకున్నాడు. ఆయన నమ్ముకున్న దేవుడు ఆయనకి చాలా అన్యాయం చే అయినా ఆయనలో దేవుడిపట్ల కృతజ్ఞతాభావం ఇంకా ఉంది. ఆస్తికులకి ఉండే ఈ నమ్మకం నాకెప్పుడూ అర్థం కాదు. బహుశా దేవుడిలో నాకు పూర్తి నమ్మకం లేకపోవడ నేనేమైనా కోల్పోయానేమో.

●

# ఎనిమిది

అలీ ప్రాక్టీసుకి ఇరవై నిమిషాలు ఆలస్యంగా వచ్చాడు. ఒక్కో నిమిషం గడిచినకొద్దీ ఇష్ చిరాకు మరింత పెరగసాగింది.

'కుర్తా పైజామా వేసుకొచ్చావేమిటి? నీ కిట్ ఏమైంది?' పొద్దున్న 7:20కి వచ్చిన అలీని చూసి ఇష్ కోపంతో అరిచాడు.

'సారీ, ఆలస్యంగా నిద్ర లేచాను. టైములేక....'

'వెళ్లి నీ రౌండ్లు పూర్తి చెయ్యి,' అని ఇష్ లేచి, బ్యాంక్ ఆవరణ మధ్యకి వెళ్లి నిలబడ్డాడు.

అలీ పరిగెత్తడం అయిపోయాక, ఇష్ వాడికోసం ఒక కొత్త బ్యాట్‌మీద ఉన్న ప్లాస్టిక్ కవర్‌ని విప్పాడు.

'నీకే, కాశ్మీర్‌నించి వచ్చిన కొత్త బ్యాట్, బావుందా?'

ఏమాత్రం ఆసక్తి కనబరచకుండా అలీ నిలువుగా తలాడించాడు. 'ఇవాళ నేను కొంచెం త్వరగా వెళ్లిపోవచ్చా?'

'ఎందుకు?' అన్నాడు ఇష్ కటువుగా.

'మా పోల్‌లో గోళీకాయల పోటీ ఉంది.'

'మరి క్రికెట్ మాటేం చేస్తావు?'

అలీ భుజాలెగరేశాడు.

'అసలు రావడమే ఆలస్యంగా వచ్చావు. అది చాలక త్వరగా వెళ్లిపోతానంటున్నావు. గోళీకాయలాట అంత ముఖ్యమా?' అన్నాడు ఇష్, అలీని క్రీజ్‌లో నిలబడమని సైగచేస్తూ. మిగతా ముగ్గురు పిల్లల్లో ఒకడు బౌలింగ్ చెయ్యడానికి వచ్చాడు.

'మనం బంతిని పట్టుకోవడం ప్రాక్టీసు చేద్దాం. అలీ, బంతిని కొట్టదు, వాళ్లవైపుకి దాన్ని విసురు.'

కొన్ని నెలల ప్రాక్టీసు తరవాత అలీకి తనని తను అదుపులో పెట్టుకునే నేర్పు అలవడింది. ఇష్ అతనికి బంతిని ఎలా ఎదుర్కోవాలో, ఔటవకుండా ఆడటం ఎలాగో నేర్పాడు. మంచి హారం, వ్యాయామం, అలీ అలిసిపోకుండా ఉండడానికి సాయం చేశాయి. బంతి వేగం మీద ధారపడకుండా, ఎటువంటి బంతినైనా కొట్టడం నేర్చుకున్నాడు. ఒకసారి తనకేసి ఐదుసార్లు చ్చిన బంతిని హడావిడి పడకుండా, నింపాదిగా కొట్టాడు. తనకి సహజంగా ఉన్న ప్రతిభని

పదునుపెట్టుకునేందుకు, దృష్టిని కేంద్రీకరించడం మొదలుపెట్టాడు. తన సా ఉపయోగించుకుంటూ పరుగులు సంపాదిస్తూనే, ఔటవకుండా క్రీజ్‌లో చాలాసేపు ని కోవడం నేర్చుకున్నాడు. ఒక ఓవర్‌కి ఒక బాల్‌ని సమర్థంగా ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నాడు. ఇష్ ఇక ఓవర్‌కి అలీకి రెండు బాల్స్‌ని నిబ్బరంగా ఎదుర్కోవడం నేర్పి అనుకున్నాడు.

'మారండి. పారస్! నువ్వు బ్యాట్ చెయ్యి. అలీ! ఫీల్డింగ్ చెయ్యి,' అని అరిచా మూడు ఓవర్లు అయాక. అలీ పెద్ద షాట్సేవీ కొట్టలేదు. నిరాశతో వాడు బ్యాట్‌ని పడేశాడు.

'ఏయ్, జాగ్రత్త! అది కొత్త బ్యాట్!' అన్నాడు ఇష్.

పారస్ అలీ వైపుకి పట్టుకోమన్నట్టు ఒక బంతిని కొట్టాడు. కానీ పైజామా బిగించుకుంటూ ఉన్న అలీ చేతులు బంతిని పట్టుకోలేకపోయాయి. బంతి దబ్బున నే పడింది.

'ఏం, నిద్రపోతున్నావా?' అన్నాడు ఇష్. అలీ దాన్ని పట్టించుకోలేదు.

మూడు బంతుల తరవాత పారస్ మళ్లీ అలీకేసి బంతిని కొట్టాడు.

'ఏయ్, అలీ, పట్టుకో!' అని కేక పెట్టాడు ఇష్. ఇష్ అంపైర్‌గా వ్యవహరిస్తూ

అలీ ఒక చెయ్యి వాడి జేబులో ఉంది. ఇష్ తనకేసే చూస్తూండటం గమనించి తన చేతిని నిర్లక్ష్యంగా పైకెత్తాడు. రెండడుగులు కదిలి ఉంటే వాడు బంతిని పట్టకోగల కానీ పట్టుకోలేకపోయాడు. నేలమీద పడిపోయింది బంతి.

'ఏయ్, ఏమిటి కలగంటున్నావా?' అంటూ ఇష్, అలీ భుజాన్ని కుదిపాడు.

'నేను త్వరగా వెళ్లాలి,' అన్నాడు అలీ తన భుజాన్ని రుద్దుకుంటూ.

'ముందు ప్రాక్టీసు చెయ్యడం కానియ్యి.'

'ఇంద అలీ, బ్యాట్ చెయ్యి,' అన్నాడు పారస్ అలీ దగ్గరకొస్తూ.

'లేదు, వాడు ఫీల్డ్ చెయ్యాలి,' అన్నాడు ఇష్.

'పరవాలేదు ఇష్ భైయ్యా! వాడికి బ్యాట్ చెయ్యాలనుందని నాకు తెలుసు,' పారస్ బ్యాట్‌ని అలీకి ఇచ్చాడు. 'పైగా నాకు బంతిని పట్టుకోవడం ప్రాక్టీసు చెయ్యాల మా స్కూలు మ్యాచ్ జరిగే లోపల నాకు ఫీల్డింగ్ బాగా నేర్చుకోవాలనుంది,' అన్నా

అలీ బ్యాటు తీసుకున్నాడు. తలపైకెత్తి చూడకుండా క్రీజ్‌కేసి నడిచాడు. వా బిరుసుతనం చూసి ఇష్ నిరాశ చెందాడు. వాడికి కిట్స్, కొత్త బ్యాట్స్ లాంటివి అప్పు ఇచ్చి వాడిని గారాబం చేద్దామా అని ఆలోచించాడు.

పారస్ పట్టుపట్టడంతో, ఇష్ అలీని మళ్లీ బ్యాట్ చెయ్యనిచ్చాడు. 'బంతిని సూ ఎడమ పక్కకి, పారస్ వైపుకి, పైకి కొట్టు,' అన్నాడు.

బంతి తన దగ్గరకి రాగానే అలీ దాన్ని బలమంతా ఉపయోగించి కొట్టాడు. వాడి ఉత్సాహం లాగే బంతి ఉరకలు వేస్తూ ఫీల్డు బైటికి పోయింది. 'నాకు వెళ్లాలని ఉంది,' అంటూ తన ఆకుపచ్చని కళ్లతో అలీ ఇష్‌కేసి తదేకంగా చూశాడు.

'నాకు నీ గోళీల ఆట గురించి చెప్పకు. గోళీలాడేవాళ్లెవరూ ఇంతవరకూ గొప్పపేరు తెచ్చుకోలేదు,' అని అరిచాడు ఇష్.

'మరి, మీరు కూడా గొప్ప పేరేమీ తెచ్చుకోలేదు కదా!' అన్నాడు అలీ.

అబ్బ! పిల్లలు చేదునిజాన్ని మొహంమీద కొట్టినట్టు ఎలా చెపుతారో!

ఇష్ కొయ్యబారిపోయాడు. అతని చేతులు వణికాయి. అలీ బ్యాట్‌కి ఉన్నంత గురిగా ఇష్ కుడిచెయ్యి వెళ్లి అలీని గట్టిగా చెంపదెబ్బ కొట్టింది. ఆ దెబ్బ తాలూకు వేగానికి నిర్ఘాంతపోయిన అలీ, కింద పడిపోయాడు.

ఆ దెబ్బ చప్పుడు విని మిగిలినవాళ్లందరూ నిటారుగా నిలబడ్డారు.

అలీ నేలమీద లేచి కూర్చుని, కన్నీళ్లు ఆపుకోడానికి ఊపిరిని ఎగబీల్చసాగాడు.

'పో! పోయి ఆ దిక్కుమాలిన గోళీకాయలే ఆడుకో,' అంటూ ఇష్ అలీని మరో చెంప దెబ్బ కొట్టాడు. నేను పరిగెత్తి వెళ్లి ఇష్ మోచేతిని వెనక్కి లాగేందుకు ప్రయత్నించాను. అలీ ఏడుపు లంకించుకున్నాడు. నేను అలీని ఎత్తుకునేందుకు వంగాను. వాడిని కావిలించుకోబోయాను. ఎంతైనా వాడికి లెక్కలు చెప్పే ట్యూటర్‌గా నేను వాడితో ఇంత కఠినంగా ప్రవర్తించను. వాడు నన్ను తోసేశాడు.

'వెళ్లండి,' అన్నాడు అలీ తన బుల్లి కాళ్లతో నన్ను తంతూ. ఇంకా ఏడుస్తూనే, 'నాకు మీరెవరూ వద్దు!' అన్నాడు.

'అలీ, ఊరుకోరా! దా, పైకెళ్దాం. మనం కొన్ని సరదా లెక్కలు చేద్దాం,' అన్నాను. పప్పులో కాలేశాను, అప్పుడే దెబ్బలు తిన్న పిల్లాడితో అలా అని ఉండకూడదు.

'నాకు లెక్కలు చెయ్యాలని లేదు,' అన్నాడు అలీ నాకేసి కోపంగా చూస్తూ.

'అవును, ఫీల్డ్ చెయ్యాలని ఉండదు. లెక్కలు చెయ్యాలని ఉండదు. సోమరి వెధవలా రోజంతా గోళీకాయలు ఆడుతూ కూర్చోవాలని ఉంటుంది,' అని గట్టిగా కసిరాడు ఇష్.

పన్నెండేళ్ల కుర్రాడితో ఇష్ అలా వాదించటం బుద్ధిలేనితనం అని నాకనిపించింది.

'అందరూ ఇళ్లకెళ్లిపోండి. రేపు ప్రాక్టీసు చేద్దాం,' అన్నాను.

'లేదు మేమింకా...' అన్నాడు ఇష్.

'ఇష్, లోపలికెళ్లు,' అన్నాను.

'నాకు అతనంటే ఇష్టం లేదు,' అన్నాడు అలీ కన్నీళ్లతో.

'అలీ ఆలోచించి మాట్లాడు! నీ కోచ్‌తో అలా మట్లాడటం సరికాదు. ఇక నువ్వు ఇంటికెళ్లు,' అన్నాను.

అందరూ వెళ్లగానే బలంగా ఊపిరి వదిలాను. దేవుడు నన్నిక్కడికి అందరికీ తలిదండ్రు
వ్యవహరించమనే  పంపినట్టున్నాడు.

*

“ఏమైందిరా నీకు? వాడు చిన్న వెధవ,' అన్నాను ఇష్‌తో అందరూ వెళ్లాక. ఇష్ తగ్గించేందుకు కిచెన్‌లోకెళ్లి నిమ్మరసం తయారుచేశాను. ఇష్ నా పక్కనే నిలబడ్డాడు

'వేలెడంత ఉన్నాడో లేడో, తనో గొప్ప ఆటగాణ్ణనుకుంటాడు, వెధవ!' అన్నాడు

'వాడు గొప్ప ఆటగాడే,' అని ఇష్‌కి నిమ్మరసం అందించాను. 'ఏయ్, గ్యాస్ సిలి ఆర్డర్ చేస్తావా? ఇది అయిపోవస్తోంది,' అన్నాను. మా దగ్గర ఒక కిరసనాయిలు స్టవ్ కానీ దాని మీద వంట చెయ్యడం పెద్ద తలకాయనొప్పి.

మేం వెళ్లి క్యాషియర్ కౌంటర్ దగ్గరున్న సోఫాల్లో కూర్చున్నాం.

ఇష్ మౌనంగా ఉండిపోయాడు. వాడు ఏదో దాస్తున్నాడు, అవి కన్నీళ్లని చె ఎందుకంటే నేనెప్పుడూ ఇష్ ఏడవడం చూడలేదు.

'నేను వాడిని కొట్టి ఉండకూడదు,' అన్నాడు ఇష్ సగం గ్లాసు ఖాళీ చేశాక.

నేను నిలువుగా తలాడించాను.

'కానీ నువ్వు వాడి వాలకం గమనించావా? “మీరు మాత్రం గొప్పపేరు కున్నారా?”ట. నేను నా కోచ్‌తో అలా మాట్లాడి ఉండడం నువ్వు ఊహించగలవా?'

'పన్నెండేళ్ల కుర్రవెధవ. వాడి మాటలు పట్టించుకోకు.'

'వాడికసలు శ్రద్ధేలేదోయ్! నేషనల్ టీమ్‌లో చేరేంత ప్రతిభ ఉంది వాడిలో, కానీ గోళీలాడటం ఒక్కటే జీవిత ధ్యేయం!'

'వాడికి గోళీలాట సరదాగా ఉంటుంది. ఇంకా క్రికెట్ సరదాగా అనిపించ

మరి!”

ఇష్ నిమ్మరసం తాగేసి ప్లాస్టిక్ గ్లాసుని కిచెన్ సింకులో పడేశాడు. బ్యాంకు వీధి తాళం వేసి, గేటుకి కూడా తాళం వేసి దుకాణం వైపుకి నడిచాం.

'ఎంత అన్యాయం! నేను ఏళ్ల తరబడి శ్రమపడ్డాను. ఈ ఆటకోసం నా వదులుకున్నాను. అయినా నాకేమీ లాభం కలగలేదు. మరి ఈ పిల్లాడు పుట్టుకతో ప్రతిభని వెంటతెచ్చుకుని కూడా ఆటపట్ల నిర్లక్ష్యం చూపిస్తున్నాడు!' అన్నాడు ఇష్

'నీకేమీ లాభం కలగలేదంటావు, ఏమిటి నీ ఉద్దేశం? కొన్నేళ్లపాటు స్కూల్లో ను ఆటగాడిగా  వెలిగావుగా?'

'అవును, బేల్‌రాంపూర్‌లోని మునిసిపల్ స్కూల్లో. అదెలా ఉంటుందంటే, ఇ కాలనీలోని ప్రీతిజింటా అన్నట్టుంటుంది. ఎవరు పట్టించుకుంటారు?

'ఏమిటీ?' నేను నవ్వు ఆపుకోలేకపోయాను.

'ఏం లేదు, మా ఆంటీ ఒకసారి తన గురించి అలా అని అంది. నేనెప్పుడూ విద్యని అది గుర్తు చేసి ఏడిపిస్తూ ఉంటాను,' అన్నాడు ఇష్. వాడి మూడ్ కొద్దిగా బాగయింది. మేం కొట్టు దగ్గరికి చేరుకున్నాం. గుడి గోపురం కనబడింది.

'దేవుడిలా ఎందుకు చేస్తాడు, గోవింద్?' అన్నాడు ఇష్.

'ఎలా చేస్తాడు?'

'కొంతమందికి అంత ప్రతిభ ఇచ్చి, నాలాంటి వాళ్లకి ఏమీ ఇవ్వడే!'

'నీలోనూ ప్రతిభ ఉంది.'

'తగినంత లేదు. అలీకి ఉన్నంత లేదు. నాకీ ఆటంటే ప్రాణం, కానీ ప్రతిభ మటుకు లేదు. నేను కష్టపడి ప్రయత్నించాను- రోజూ నాలుగ్గంటలకి లేచేవాడిని. గంటలకొద్దీ శిక్షణ తీసుకునేవాడిని. పిచ్చిగా ప్రాక్టీసు చేసేవాడిని. చదువు మానేశాను. ఇప్పుడాలోచిస్తే నా భవిష్యత్తుని కూడా నిర్లక్ష్యం చేశానని అనిపిస్తుంది. ఆ తరవాత ఈ గోళీకాయలాడుకునే కుర్రకుంకలో అద్భుతమైన ప్రతిభ కనిపించింది. నేనెప్పుడూ బంతిని గురిచూసి అలీలాగ కొట్టలేదు, కొట్టలేను. ఎందుకని గోవింద్?'

నా స్నేహితులకి తలిదండ్రుల బాధ్యత వహిస్తూ, వాడడిగిన పిచ్చి ప్రశ్నలన్నిటికీ సమాధానాలు చెప్పటానికి ప్రయత్నించాల్సి వచ్చింది నాకు. 'నాకూ తెలీదు. సామాన్యమైన మనిషి అసామాన్యంగా తయారవాలనే బహుశా దేవుడు అలాంటి ప్రతిభని ఇస్తాడేమో. బీదవాళ్లు డబ్బున్నవాళ్లుగా మారాలంటే ప్రతిభ ఒక్కటే మార్గం. లేకపోతే ఈ 'లోకంలో పేదవాళ్లు పేదగానూ, ధనవంతులు ధనవంతులుగానూ ఉండిపోతారు. ప్రతిభ అనేదే నిజానికి ప్రపంచంలో సమతౌల్యాన్ని ఏర్పరచి, న్యాయం జరిగేట్టు చూస్తుంది,' అన్నాను. ఆ తరవాత నేనన్న మాటల్ని ఒకసారి మననం చేసుకున్నాను.

'మరైతే వాడంత నిర్లక్ష్యంగా ఎందుకుంటాడు? గోళీకాయలా? వాడికి గోళీకాయల్లో ఎక్కువ ఆసక్తి ఉందంటే నువ్వు నమ్ముతావా?'

'క్రికెట్ తనకే విధంగా ఉపయోగపడుతుందో వాడికింకా తెలీదు. ప్రస్తుతం వాడు తన పోల్‌లో గోళీల ఛాంపియన్. ఆ స్థానం వాడికి బావుంది. అదే రకమైన విజయం వాడికి క్రికెట్‌లో కూడా దొరికితే, అప్పుడు తనలో ఉన్న ప్రతిభకి విలువనిస్తాడు. ఇప్పటివరకూ వాడు ఒక నాలుగు బంతుల్ని సిక్సర్లు కొట్టి ప్రదర్శించుకున్నాడు. నువ్వు వాడిని నిజమైన ఆటగాడిగా తయారుచేస్తావు, ఇష్!' అన్నాను.

దుకాణంలోకి వెళ్లాం. ఓమీ మాకన్నా ముందే వచ్చి నేలంతా శుభ్రంగా ఊడ్చాడు. కోచింగ్‌కి వాడు రాలేకపోయాడు. వారానికి రెండుసార్లు ఉదయం పూట ర్యాలీల్లో పాల్గొంటానని వాడు వాళ్ల మామకి మాటిచ్చాడు. ఇవాళ కూడా వాడు ర్యాలీలో పాల్గొన్నాడు.

టీకి ఆర్డరిచ్చి, 'ప్రాక్టీసు బాగా అయిందా?' అని అడిగాడు ఓమీ.

ఇష్ లోపలికి వెళ్లాడు. నోటి మీద వేలు పెట్టుకుని మాట్లాడద్దని ఓమీకి సైగ చేశాను.

కొన్ని కాయిన్లు పట్టుకుని ఒక పిల్లవాడు బంతి కొనుక్కునేందుకు కొట్లోకొచ్చాడు.

'తోలుతో చేసిన బంతి పాతిక రూపాయలు. నీ దగ్గర ఇరవైఒక్క రూపాయలే ఉన్నా కష్టపడి నాణాలన్నిటినీ లెక్కపెట్టడం ముగించాక ఆ కుర్రాడితో అన్నాను.

'నేను నా పిగ్గీ బ్యాంకుని పగలగొట్టాను. ఇంతకన్నా ఎక్కువ నాదగ్గర లేవు,' అ ఆ కుర్రాడు చాలా గంభీరంగా.

'అయితే మరోసారి రా,' అన్నాను. ఇష్ అడ్డుపడ్డాడు. 'తీసుకో,' అంటూ ఆ కుర్రా బంతిని ఇచ్చేశాడు.

ఆ కుర్రాడు బంతిని లాక్కుని పరిగెత్తాడు.

'నిన్ను తన్నాలిరా, ఇష్!' అన్నాను.

'ఒరే బిజినెస్ మ్యాన్, నిన్నే తన్నాలి,' అనేసి ఇష్ ఒక మూల కూర్చుని అలీ గు మథనపడటం మొదలుపెట్టాడు.

*

అలీని మళ్లీ వెనక్కి వచ్చేట్టు చెయ్యడానికి, ఇష్ ఒక డబ్బాడు చాక్లెట్లూ, రెండు గోలీకాయలూ, కొత్త స్పోర్ట్స్ క్యాప్, ఎర చూపించవలసి వచ్చింది. అలీ కూడా మ మిస్సయ్యాడు. వాడు ఆ రోజున రెండుగంటలసేపు ఏడ్చాడనీ, గోలీకాయల మ్యాచ్‌కి క వెళ్లలేదనీ వాళ్లమ్మ మాకు చెప్పింది. ఆ తరవాత రెండురోజులు వాడు ప్రాక్టీసుకి కూడా రా ఇష్ పశ్చాత్తాపం వాడి మనసుని పట్టి పీడించసాగింది. అలీ క్షమాపణ చెప్పేందుకు సిద్ధప వచ్చాడు – బహుశా వాళ్లమ్మ నేర్పి పంపినట్టుంది. ఇష్ కాళ్లకి దండం పెట్టి, గురు అవమానించినందుకు క్షమించమని అడిగాడు. ఇష్ అలీని కావిలించుకుని వాడికి కానుకలిచ్చా మళ్లీ ఎప్పుడైనా వాడిమీద చెయ్యి చేసుకుంటే ఆ చేతిని నరికేసుకుంటానని అన్నాడు. అ అతినాటకీయతగా అనిపించింది నాకు. అసలు విషయం, అలీ వెనక్కి తిరిగి వచ్చాడు. ఈ చాలా సీరియస్‌గా కనిపించాడు, ఇష్ ఉద్రేకం కూడా బాగా తగ్గినట్టనిపించింది. అలీ క్రీ ఆట మెరుగైంది. మిగతా పిల్లలు వాడిని జిల్లాస్థాయి మ్యాచ్‌ల్లోకి తీసుకోమని సలహా ఇచ్చా

ఇష్ వాళ్ల సలహాని తోసిపుచ్చాడు. 'వీల్లేదు, ఎంపిక చేసేవాళ్లు వాడి భవిష్యత్తుని నా చేస్తారు. వాడిని టీమ్‌లోకి తీసుకోకపోతే, చాలా నిస్పృహ చెందుతాడు. ఒకవేళ తీసుకు కొన్నేళ్లపాటు వాడిని పనికిమాలిన మ్యాచ్‌లలో ఆడమంటారు. వాడు ఎంపికకి పోటీ చేస్తే మ్యాచ్‌లకే చేస్తాడు – జాతీయస్థాయి మ్యాచ్‌లలో ఆడేందుకు.'

'నిజంగానా? అక్కడ వాడిని తీసుకుంటారనే అంటావా?' అన్నాడు ఓమీ, అయాక మాకందరికీ స్టీలు గ్లాసుల్లో మజ్జిగ ఇస్తూ.

'ఇంతవరకూ ఇండియాలో ఏ ఆటగాడూ ఆడనంత గొప్పగా వాడు ఆడతాడు ప్రకటించాడు ఇష్. అది కొంచెం పిచ్చి వాలకంగా అనిపించినా, అలీ బెస్ట్ చావగొట్టడం మేం కళ్లారా చూశాం, వాడు ఆడినవి కొన్ని బాల్సే అయినా వాడి తెలిసిపోయింది. ఒక రెండేళ్లలో ఇష్ చెప్పిన మాట నిజమవచ్చు.

'అలీ ప్రతిభ గురించి ఎవరూ ఏమీ మాట్లాడొద్దు. నాకు ఎవరిమీదా నమ్మకం లేదు,' అంటూ ఇష్ మీసాల్లాగ అతుక్కున్న మజ్జిగని తుడుచుకున్నాడు.

*

'సాకులు చెప్పి పరీక్షలు పాసవడం కుదరదు, విద్యా. ఈ పుస్తకం చదివితే నీకు లాభం. ఇంకేదీ నీకు ఈ పుస్తకం చేసిన సాయం చెయ్యలేదు,' అన్నాను మళ్లీ రసాయనశాస్త్రం పుస్తకం తెరుస్తూ.

'నేను ప్రయత్నించాను,' అంటూ విరబోసుకున్న జుట్టుని వెనక్కి తోసుకుంది. ఆమె ఇంకా స్నానం చెయ్యలేదు. జాగింగ్‌కి వేసుకునే ట్రాక్ ప్యాంటు, బహుశా తను పదమూడేళ్లప్పుడే కొనుక్కున్నది అయి ఉంటుంది, పింక్ టీషర్టు వేసుకుంది. టీషర్టు మీద 'ఫెయిరీ క్వీన్' అనే మాటల్లాటివి ఉన్నాయి. యుక్తవయసులో ఉన్న అమ్మాయి అలాటి టీషర్టు ఎలా వేసుకుంది? అసలు ఎవరైనా 'ఫెయిరీ క్వీన్' అని రాసి ఉన్న టీషర్టుని ఎలా వేసుకుంటారు?

'నేను రోజూ ప్రార్థన చేస్తాను. అది సాయం చెయ్యచ్చేమో,' అంది.

నాకు నవ్వాలో, ఏమాత్రం ఆసక్తిలేని ఆమె ధోరణికి మండిపడాలో అర్థం కాలేదు. ఆ బట్టల్లో ముద్దొచ్చే గుడ్డబొమ్మలాగ లేకపోయినట్టయితే, మళ్లీ నాకు కోపం వచ్చేదే.

'దీన్ని దేవుడికి వదిలిపెట్టద్దు. నీ అంతట నువ్వు ఆర్గానిక్ కెమిస్ట్రీ చదవడమంత బుద్ధిగల పని మరోటి లేదు,' అన్నాను.

ఆమె తలాడించి కుర్చీని జరుపుకుంది. పైనించి ఒక సీసా నేలమీద పడింది.

'అయ్యో!' అంటూ వంగింది.

'ఏమిటి?' అన్నాను అసంకల్పితంగా లేచి నిలబడుతూ. అది కొబ్బరినూనె సీసా, అదృష్టంకొద్దీ మూతపెట్టి ఉంది.

'ఏం లేదు, జుట్టుకి నూనె రాసుకోవాలని అనుకున్నాను,' అని ఆ నీలంరంగు సీసాని తీసింది.

నేనామె మొహంకేసి చూశాను. అవసరమైనదానికన్నా క్షణంలో పావువంతు ఎక్కువసేపు నాచూపు అక్కడే నిలిచింది. ఒక స్త్రీవైపు చూడటానికి వ్యవధంటూ ఉంటుంది. ఆ వ్యవధిని దాటితే అది తేరిపారచూడడమే అవుతుంది. నేనా హద్దు దాటాను. ఇబ్బందిగా ఆమె తన టీషర్టుని మెడ దగ్గర సర్దుకుంది. మళ్లీ పైకి లేచి నిటారుగా కూర్చుంది. మెడ సర్దుకోవడం పూర్తిగా నావల్లనే. కానీ నేనామె మెడకేసి చూడనే లేదు. తనే అలా చూశాననుకుంది. నాకు ఛండాలంగా అనిపించింది.

'కొబ్బరినూనె,' అన్నాను. అది బుద్ధిలేని మాటే, కాని అది విషయాన్ని మరోవైపుకి మళ్లించింది.

'అవును, నా తలకి కొంచెం ఆర్గానిక్ కెమిస్ట్రీ. బహుశా దీనివల్ల లాభం ఉండచ్చు.'

నేను పుస్తకం పేజీలు తిరగేశాను. బెంజీన్ ఆక్సీకరణ చెందడం గురించి ఎక్కడుందా అని వెతికాను.

'మీ పుట్టినరోజెప్పుడు?' అంది.

'మార్చి 14, "పై (Pi) డే." '

'ఏం డే?'

'పై డే. 'పై' విలువ దాదాపు 3.14 ఉంటుంది. మార్చి పధ్నాలుగంటే అవే కదా! అదే ఐన్‌స్టీన్ పుట్టినరోజు కూడా. కూల్, కదా?'

' 'పై' కోసం ఒక రోజా? అంత భయంకరమైన దానికోసం ఒక రోజు కేటాయిస్తాం?'

'ఎక్స్‌క్యూజ్ మీ? లెక్కలంటే ప్రాణం పెట్టేవాళ్లకి అది చాలా ముఖ్యమైన రోజు. విషయం మేం అందరికీ చెప్పలేం. నీకు సాహిత్యం అంటే ప్రాణమని నువ్వు సంగీతమంటే చెవి కోసుకుంటానని అనచ్చు, కానీ లెక్కలంటే అలాటి ఇష్టం ఉందని

'ఎందుకు అనలేం?'

'అందరూ నువ్వొక పిచ్చివెధవ్వని అనుకుంటారు.'

'మీరు నిజంగా అంతేగా?' అంటూ పల్లికిలించింది.

ఆమె నూనెసీసా మూత బిగించింది.

'నా జుట్టుకి నూనె పూసుకోటానికి సాయం చేస్తారా? వెనకవైపున్న జుట్టు నాకు

నేను మాట్లాడదామని ప్రయత్నించేసరికి ఆ నూనె నా నాలికమీదే పట్టించినట్టు సరిగ్గా రాలేదు. 'విద్యా, మనం ఇంక చదువుకోవాలి,' అన్నాను.

'అవును, ఇదుగో అయిపోయింది. నా మెడపైన కొద్దిగా... ప్లీజ్!'

ఆమె కుర్చీని వెనక్కి తిప్పింది, ఆమె వీపు నావైపు ఉంది. మళ్లీ సీసామూత పట్టుకుంది.

ఏమిటీ అవస్థరా బాబూ, అనుకున్నాను. నా చూపుడువేలిని నూనెలో ముంచి దగ్గరకి తీసుకెళ్లాను.

'అక్కడ కాదు,' అంటూ కిలకిలా నవ్వి, 'కితకితలు వేస్తున్నాయి. ఇంకా పైన, దగ్గర,' అంది.

నూనెలో మూడువేళ్లని ఒకేసారి ముంచి, గట్టిగా కుదుళ్లకి పట్టించమని చెప్పింది అపస్మారక స్థితిలో ఉన్నట్టు ఆమె చెప్పింది చేశాను. ఆ రోజు ఊళ్లో అందరికన్నా మంచి ట్యూటర్, నూనె మర్దన చేసేవాడుగా మారిపోయాడు!

'కొత్త షాపు ఎంతవరకూ వచ్చింది?' అని అడిగింది.

'బ్రహ్మాండంగా రెడీ అవుతోంది... మూడు నెలల అద్దె అడ్వాన్స్ ఇచ్చేశాను. రూపాయలు, రొక్కం! మాల్‌లో మాకు మంచి చోటు దొరుకుతోంది,' అన్నాను.

'నాకు బలే తొందరగా ఉంది!' అంది.

'రెండు నెలలు ఓపిక పట్టాలి,' అన్నాను. 'ఓకే, ఇంక చాలు. ఇంక నువ్వే పూసుకో. క్యాప్ నేను పట్టుకుంటాను,' అన్నాను.

నావేపు చూడటానికి వెనక్కి తిరిగి, వేళ్లు నూనెలో ముంచి తలకి రాసుకుంది.

'నేను కూడా అబ్బాయైతే బావుండు,' అంది నూనె గట్టిగా మర్దిస్తూ.

'ఎందుకు? జుట్టుకి నూనె రాసుకోడం తేలికనా?' అన్నాను, మూత అల్లా పైకెత్తిపట్టుకుంటే నా మణికట్టు నొప్పెట్టినా సరే, పట్టించుకోలేదు.

'మీకు మీ ఇష్టాలని నెరవేర్చుకోవడం ఎంతో సులభం. నన్ను మీలాగ దుకాణం తెరవనివ్వరు,' అంది.

నేను జవాబు చెప్పలేదు.

'ఊఁ... ఇంక నా మెదడు నిద్ర లేచి ఉంటుందిప్పుడు,' అంది జుట్టుని వెనక్కి తీసి కట్టుకుంటూ. రసాయన శాస్త్రం పుస్తకాన్ని బల్ల మధ్యలో పెట్టింది.

'నాకిది చదవాలని లేదు,' అంది.

'విద్యా, నీ టీచర్‌గా నా బాధ్యత...'

'ఆహాఁ! టీచర్‌గా ఏమిటిట మీ బాధ్యత? నా కలలని నిజం చేసుకోవడం నేర్పడమా, లేక అదే పనిగా బట్టీ పట్టించడమా?'

నేను మౌనంగా ఉండిపోయాను. తన ఎడమ పాదాన్ని ఒళ్లో పెట్టుకుంది. ఆమె వేసుకున్న పైజామా నిండా బుల్లి బుల్లి టెడ్డీబేర్లుండడం గమనించాను.

'సరే, నేను నీ టీచర్ని కాను, నీ ట్యూటర్ని. నీ మ్యాథ్స్ ట్యూటర్ని. ఇక నాకు తెలిసినంత వరకూ కలలకి ట్యూటర్లెవరూ ఉండరు.'

'మీరు నా స్నేహితుడు కాదా?'

'ఊఁ, అలాగే అనుకోవచ్చు.'

'ఓకే, అలాగే అనుకోవచ్చు. అయితే నేనేం చెయ్యాలని మీ ఉద్దేశం? నా కోరికల గొంతు నులిమేసి, నా చుట్టూ శాశ్వతంగా హైడ్రోకార్బన్ అణువులని తిప్పుకుంటూ ఉండాలనా?'

నేనేం జవాబు చెప్పలేదు.

'ఏమైనా అనండి. నాకేమాత్రం ఇష్టం, ఆసక్తీ లేకపోయినా ఈ పాఠాలన్నిటినీ ముక్కున పట్టుకోవాలా? ఇండియాలోని మంచి విద్యార్థులంతా చేసే పని అదేనా?'

నేను మాట్లాడలేదు.

'ఏమిటి?' ఆమె నన్ను మళ్లీ పొడిచింది.

'అసలు సమస్యేమిటంటే, నేనొక పిచ్చివాడిననీ, ఈ ప్రాబబిలిటీ లెక్కలన్నీ నేను పరమానందాన్ని పొందడానికే చేస్తాననే నీ ఉద్దేశం. బహుశా, అది నిజమేనేమో! కానీ నాకు

అదొక్కటే జీవితం కాదు. నేనొక ట్యూటర్ని, అది నా ఉద్యోగం. కానీ ఇంకెప్పుడూ నీ ఉద్రే కోరికలని నేను ఫకింగ్‌గా అణిచేస్తున్నానని నింద నామీద మోపద్దు!' మాట అనేశాక ఆల 'ఎఫ్ మాట' వాడానని గ్రహించాను. 'నా భాషకి, సారీ!' అన్నాను.

'తిట్టడం కూడా ఉద్రేకపడినప్పుడు చేసే పనే.'

నేను నవ్వి మొహం తిప్పుకున్నాను.

'ఊఁ అదీ సంగతి, నా ట్యూటర్ ఫ్రెండ్! నేను మీకొక నిజాన్ని చెప్పాలి. నాకు ము వెళ్లాలని ఉంది. శవాలని కొయ్యడానికి కాదు, నాకు పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) చదవాలనుంది.' అంది.

నేను బల్లమీద పిడికిలితో గుద్దాను. 'అయితే చదువు! అంతేకాని నేను అబ్బా బావుండేది, పంజరంలో చిక్కుకున్నాను, లాంటి పిచ్చి మాటలు నాదగ్గర మాట్లాడద్దు. నువ్వు పంజరంలో ఉన్నావనే అనుకో, కానీ నీకు దేవుడు ఒక పెద్ద మెదడునిచ్చాడు. మర్దన చేసిన ఆ మెదడు మరీ బటాణీ గింజంతదేం కాదు. అందుకే దాన్ని ఉపయో తాళంచెవి ఎక్కడుందో కనిపెట్టు!' అన్నాను.

'మెడికల్ కాలేజీ ఒక తాళం చెవే, కానీ అది నాకు పనికిరాదు,' అంది.

'అయితే, పంజరాన్ని బద్దలుకొట్టు.'

'ఎలా?'

'పంజరాన్ని తయారు చేసిందెవరు? నీ తలిదండ్రులు, అవునా? నువ్వు చెప్పిందల్లా వినాలా?'

'అక్కర్లేదే. ఐదో ఏటనించీ వాళ్లకి అబద్ధాలు చెపుతూనే ఉన్నాను.'

'నిజంగానా? వావ్!' అనేసి అంతలో సర్దుకున్నాను. 'ఆవేశంతో నిండిన కోరికలొ తలిదండ్రులొక వైపూ, అది చాలా కష్టమైన పరిస్థితే. కానీ నువ్వు ఏదో ఒకటి ఎంచుకోవా నీ కోరికలే జయించాలి. అందరూ అన్ని వేళలా అమ్మా నాన్నా చెప్పినట్టు విని మానవజాతి పురోగమించి ఉండేది కాదు.'

'సరిగ్గా చెప్పారు. మా అమ్మా నాన్నా కూడా అంత అమాయకులేం కాదు. మనమం క్షణికోద్రేకం వల్ల పుట్టలేదా?' అమాయకంగా ఉన్న ఆమె మొహంకేసి చూశాను, నా నోట మాట రాలేదు! ఈ పిల్లని అదుపు చెయ్యడం ఎవరివల్లా కాదు. బహుశా పంజరంలోనించి బైటికి పోనివ్వడం అంత మంచిది కాదేమో!

●

# తొమ్మిది

జనవరి 26 భారతీయులందరికీ సంతోషకరమైన రోజు. మీకు దేశభక్తి ఉన్నా లేకపోయినా, ఆ రోజు తప్పకుండా మీకు సెలవు మాత్రం ఉంటుంది – అదీ సంవత్సరంలోని మొదటి నెలలో! గుడి దగ్గరున్న మా దుకాణానికి అదే ఆఖరి సెలవు రోజనీ, త్వరలో వాలంటైన్స్ డే రోజున మేం కొత్త దుకాణానికి మారబోతున్నామనీ నేను గుర్తు చేసుకున్నాను. డిపాజిట్ కాక, దుకాణం లోపల అన్నీ అమర్చుకునేందుకు మేం మరో అరవైవేలు ఖర్చుపెట్టాం. మా అమ్మ దగ్గర ఒక పదివేలు నేను అప్పుగా మాత్రమే తీసుకున్నాను. ఇష్ వాళ్ల నాన్న డబ్బు ఇవ్వనన్నాడు. నేను వద్దని అన్నా కూడా ఓమీ, బిట్టూ మామ దగ్గర మిగతా డబ్బు అప్పుగా తీసుకున్నాడు.

రిపబ్లిక్‌డేకి ముందురోజు, నేను ఆలోచిస్తూ పక్కమీద పడుకుని ఉన్నాను. నేను లక్షా పదివేలు మదుపు పెట్టాను. నా వ్యాపారం లక్షలకి చేరుకుంది. దుకాణంలోపల మొత్తం తివాచీ పరిపిస్తే ఎలా ఉంటుంది? స్పోర్ట్సు దుకాణానికి అది చాలా బావుంటుందేమో! ఆ రాత్రంతా నేను నా దుకాణానికి ఎన్నో బ్రాంచీలు తెరిచినట్టు కలగన్నాను.

'అమ్మా, నన్ను లేపకు, నిద్రపోవాలనుంది!' అని అరిచాను. అరుదుగా వచ్చే సెలవరోజున ఈ లోకం ఒక వ్యాపారస్థుణ్ణి నిద్ర కూడా పోనివ్వదా?

కానీ అమ్మ నన్ను కుదిపి లేపలేదు, నేనే కదిలాను. కళ్ళు తెరిచాను. నా మంచం ముందుకీ వెనక్కీ కదిలింది. గోడ గడియారం వైపు చూశాను. అది నేల మీద పడి ఉంది. గదిలో ఫర్నిచరూ, ఫ్యానూ, కిటికీలూ తీవ్రంగా కంపిస్తున్నాయి.

నేను కళ్లు నులుముకున్నాను. ఇదేమిటి? ఏదైనా పీడకలా?

నేను లేచి కిటికీ దగ్గరకెళ్లాను. వీధిలో జనం దిక్కు తోచకుండా అటూ ఇటూ పిచ్చిగా పరిగెత్తుతున్నారు.

'గోవింద్!' అని మా అమ్మ పక్కగదిలోంచి గావుకేక పెట్టింది. 'ఒరేయ్, బల్లకింద దాక్కో! భూకంపం వస్తోంది!' అంది.

'ఏమిటీ?' అంటూ అసంకల్పితంగా కిటికీ పక్కనే ఉన్న చిన్న బల్లకిందకి దూరాను. బైట జరుగుతున్న విధ్వంసం నాకు కనిపిస్తూనే ఉంది. ఎదురుగా ఉన్న ఇంటిమీదున్న మూడు అంటెనాలు కింద పడిపోయాయి.

ఒక టెలిఫోన్ స్తంభం నిలువునా కూలిపోయింది.

భూకంపం నలభైఐదు సెకన్లపాటు ఉంది. నా జీవితంలోని అతిదీర్ఘమైన, కరమైన నలభైఐదు సెకన్లవి. కానీ అప్పుడా విషయం నాకు తెలీలేదనుకోండి. కంపించడం ఆగిపోయాక ఒక విచిత్రమైన నిశ్శబ్దం అంతటా పరుచుకుంది.

'అమ్మా!' అని అరిచాను.

'గోవింద్, కదలకు', అని ఆవిడ మళ్ళీ కేక పెట్టింది.

ఇంకో పది నిమిషాలయాక, 'ఆగిపోయిందమ్మా! నీకేం కాలేదు కదా?'

నేను డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చాను. గోడమీదుండే అన్నీ, క్యాలెండర్లూ, ల్యాంప్ షేడ్లూ, నేలమీద పడి ఉన్నాయి.

'గోవింద్ !' అంటూ మా అమ్మ వచ్చి నన్ను వాటేసుకుంది. కానీ నేనూ, మా బాగానే ఉన్నాం.

'పద బైటికి వెళ్లిపోదాం,' అందావిడ.

'ఎందుకు?'

'ఈ ఇల్లు పడిపోవచ్చు.'

'అలా ఏం అవదనుకుంటా,' అంటున్నా వినిపించుకోకుండా అమ్మ నన్ను లాక్కుపోయింది. నేనింకా నైట్ డ్రస్సులోనే ఉన్నాను. వీధి నిండా జనం !

'బాంబు పేలిందంటారా?' ఒకాయన మరో ఆయన్ని రహస్యంగా అడిగాడు.

'భూకంపం. టీవీలో కూడా చూపిస్తున్నారు. అది భుజ్ దగ్గర ప్రారంభమైంది', ఉన్న మరో ఆయన అన్నాడు.

'పెద్ద భూకంపమా?' అన్నాడు మొదటి వ్యక్తి.

'వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న మనకే తెలిసిందంటే, భుజ్‌లో పరిస్థితి ఉంటుందో ఊహించండి !' అన్నాడొక ముసలాయన.

ఒక గంటసేపు మేం బైటే ఉండిపోయాం. మా కాలనీలో మా ఇల్లే కాదు, మరే పునాదులూ కదలలేదు. ఈ లోపల పుకార్లు విపరీతంగా వ్యాపించసాగాయి. భూకంపాలు రావచ్చని కొందరన్నారు. ఇండియా పరమాణు బాంబు పరీక్షించి ఇంకొందరన్నారు. అహ్మదాబాద్‌లో కొన్ని చోట్ల ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. వీధుల్లో అలలు అలలుగా లేచాయి.

రెండు గంటలు గడిచాక నేను మళ్లీ ఇంట్లోకెళ్లాను. టీవీ ఆన్ చేశాను. ప్రతి భూకంపం గురించిన వార్తలే. దాని కేంద్రం భుజ్‌లో ప్రారంభమైంది, కానీ గుజరాత్‌లో ప్రాంతాలు దాని ప్రభావానికి గురైనాయి.

'అహ్మదాబాద్ చాలామటుకు సురక్షితంగానే ఉన్నప్పటికీ, కొత్తగా కడుతున్న తీవ్రమైన నష్టం వాటిల్లిందనే వార్తలు వినవచ్చాయి...' అని రిపోర్టర్ చెపుతూంటే నా జలదరించింది.

'నో...నో, నో....' అంటూ నాలో నేనే గొణుక్కున్నాను.

నాకోసం టీ, టోస్టు తీసుకొచ్చిన మా అమ్మ, 'ఏమిట్రా?' అంది.

'నేను బైటికి వెళ్లాలి.'

'ఎక్కడికి?'

'నవరంగ్‌పురా... వెంటనే వెళ్లాలి, అంటూ చెప్పులేసుకున్నాను.

'నీకేమన్నా పిచ్చా?' అందావిడ.

'నా దుకాణం, అమ్మా! నా దుకాణం...' అని మాత్రం అనేసి బైటికి పరిగెత్తాను.

ఊరంతా ఖాళీగా ఉంది. ఆటోలూ, బస్సులూ ఏవీ కనిపించలేదు. ఆ ఏడు కిలోమీటర్ల దూరం పరిగెత్తి వెళ్లాలని నిశ్చయించుకున్నాను. నా కొత్త దుకాణం సరిగ్గా ఉందో లేదో చూడాలనుకున్నాను. అవును, అది సురక్షితంగా ఉండాలని కోరుకున్నాను.

అక్కడికి చేరుకోడానికి గంట పట్టింది. దారంతా పడిపోయిన ఇళ్లనీ, కట్టడాలనీ చూశాను. కొత్తగా నిర్మించిన సేటలైట్ లాంటి బస్తీల్లో బాగా నష్టం జరిగింది. దాదాపు ప్రతి భవనంలోనూ కిటికీ అద్దాలు పగిలిపోయి ఉన్నాయి. ఇంకా కడుతూ కడుతూ ఉన్న భవనాలు కూలిపోయి నేలమట్టమయాయి. నేను నవరంగ్‌పురాలోకి ప్రవేశించాను. ఖరీదైన షాపులన్నీ వీధిపాలయాయి. నా కొత్త, అధునాతనంగా కట్టిన మాల్ భవనంలో భూకంపాన్ని తట్టుకునే ఏర్పాట్లు ఉండే ఉంటాయిలే అని మనసుకి నచ్చజెప్పుకున్నాను. చివరి వంద మీటర్లు పరిగెత్తటానికి నేను రొప్పడం మొదలుపెట్టాను. చెమటతో తడిసి ముద్దయిపోయాను.

మాల్ భవనాన్ని దాటి వచ్చేశానా? అనుకున్నాను ఆ వీధిలోకి రాగానే. రోడ్డుమీద పరుచుకున్న ఇటికలూ, గాజుపెంకులూ, విరిగిపోయిన భవనాల గుర్తులూ, ఏ భవనం ఎక్కడుండేదో తెలుసుకునేందుకు అడ్డంకి అయాయి.

నాకు ఊపిరి ఆగినంత పనై, వెనక్కి తిరిగాను. 'నా భవనం ఏదీ?' అని నాలో నేనే అనుకుంటూ ఆ వీధిలో చక్కర్లు కొట్టసాగాను.

చివరికి అది నాకు కనిపించింది. నిన్నటివరకూ చెక్కుచెదరకుండా నిలబడి ఉన్న ఆరంతస్తులూ, ఈ రోజు కాంక్రీటు కుప్పగా మారిపోయాయి. నా మనసు చెదిరిపోయింది. విపరీతమైన దాహం వేసింది. నీళ్లకోసం వెతికాను, కానీ నాకు ఇటికలూ, రాళ్లూ తప్ప ఇంకేమీ కనిపించలేదు. అంతటా ధ్వంసమై కూలిపోయిన కట్టడాలే! నా పొట్టలో పోట్లు ప్రారంభమయాయి. దాన్ని ఎడంచేత్తో నొక్కిపట్టి, విరిగిపోయిన బెంచీమీద కూర్చుని, స్పృహ కోల్పోకుండా ఉండేందుకు ప్రయత్నించాను.

పోలీసులు, ఒళ్లంతా గాయాలతో ఉన్న ఒక కూలీవాడిని బైటికి లాగారు. సిమెంటు బస్తాలు అతని మీద పడి, కాళ్లు రెండూ చితికిపోయాయి. రక్తం చూసేసరికి నాకు వాంతి వచ్చింది. ఆ జనంలో నాకేసి ఎవరూ చూడలేదు. లక్షా పదివేలు, ఆ సంఖ్య నా బుర్రలో గిర్రున తిరగసాగింది.

మా నాన్న మమ్మల్ని వదిలి వెళ్లిన రోజు తాలూకు దృశ్యాలు, ఏమీ సంబంధం లేకు నా మనసులో మెదిలాయి. ఆ దృశ్యాలు కొన్నేళ్లుగా నా మనసులోకి రాలేదు. డ్రాయింగ్ తలుపు మూసేసి వెళ్లిపోతున్నప్పుడు ఆయన మొహం మీద కనిపించిన భావం. ఆ త కొన్ని గంటలపాటు మా అమ్మ నిశ్శబ్దంగా ఏడ్చిన ఏడుపు. అవి అలాగే కొన్నేళ్లు కొనసాగడం. ఎందుకో తెలీదు, గతం తాలూకు ఆ దృశ్యాలు నాకు ఆ సమయ గుర్తుకొచ్చాయి. బహుశా పనికిమాలిన జ్ఞాపకాలని భద్రపరిచే ఒక అర మెదడులో ఉం దేమో! అది చాలావరకు మూసే ఉంటుంది, కానీ కొత్తగా మరో పనికిమాలిన జ్ఞాప అందులో పెట్టవలసి వచ్చినప్పుడు, ఆ మూత తెరుచుకునేసరికి, లోపలున్నదంతా కనిపి మా నాన్న మీద నాకు కోపం వచ్చింది, కానీ అది పూర్తిగా అసందర్భమైనది. భూకంపం కదా నాకు కోపం రావాలి! లేదా నామీద నాకే, అంత డబ్బు ఈ దుకాణం మీద పెట్టినం కోపం రావాలి. నా జీవితంలో నేను చేసిన మొట్టమొదటి పెద్ద తప్పుకి కోపం!

నా శరీరం తీవ్రమైన భావోద్రేకంతో వణకసాగింది.

'బాధపడకు, దేవుడే మనని రక్షిస్తాడు,' అన్నారెవరో నా భుజాన్ని తడుతూ.

'ఓ, నిజంగానా, అయితే అసలు ఈ దిక్కుమాలిన భూకంపాన్ని పంపించిందెవ అంటూ ఆ అపరిచితుడి చేతిని విదిల్చికొట్టాను. నాకు కావల్సింది సానుభూతి కాదు, నా షాపు కావాలి.

రెండేళ్లపాటు పైసా పైసా కూడబెట్టాం, ఇరవై ఏళ్లుగా కంటున్న కల అది, అన్నీ సెకన్లలో తుడిచిపెట్టుకు పోయాయి. 'నవరంగ్‌పురా అనే నియాన్ లైట్లతో వెలిగే ఆరంతస్తులపైన ఉండే ఆ నీలిరంగు అక్షరాలు ఇప్పుడు మట్టికరిచాయి. బహుశా దే మాకేదో చెప్పాలనుకున్నాడేమో! ఇలాంటి మాల్స్ కట్టకండి అని చెప్పడం ఆయన ఉద్దేశ మేం ఒక చిన్న ఊరుగా మిగిలిపోవడమే మా నొసట రాసి ఉందేమో, పెద్ద నగరాల్లా తయారవకూడదేమో! నేను దేవుడి గురించి ఎందుకు ఆలోచించానో తెలీదు, ఎందు నాకు దేవుడిలో నమ్మకంలాంటిదేమీ లేదు. కానీ భూకంపాలు వస్తే ఆ నింద మరింకెవరి వెయ్యగలం?

నవరంగ్‌పురా మాల్ కట్టిన బిల్డర్‌ని నిందించలేను కదా! ఎందుకంటే వందేళ్ల కట్టిన పాతబస్తీ ప్రాంతాల్లోని కట్టడాలేవీ పడిపోలేదు. రెండు వందల ఏళ్ల క్రితం కట్టిన వాళ్ల గుడి చెక్కుచెదరలేదు. మరి నా ఈ వెధవ మాల్ ఎందుకు కూలిపోయింది? దాన్ని కట్టారు వాళ్లు? ఇసకతోనా?

ఎవరో ఒకర్ని తిట్టాలనిపించింది. ఎవరినైనా, దేన్నైనా కొట్టాలనిపించింది. ఒక చేతిలోకి తీసుకుని, అప్పటికే విరిగిపోయి ఉన్న ఒక కిటికీ మీదికి విసిరాను. మిగిలిన కూడా ముక్కలయాయి.

'ఏం చేస్తున్నావు? ఇప్పటికే బోలెడంత విధ్వంసం అయింది, అది చాలదా?' అన్నా నా పక్కన.

అతని మొహం నాకు స్పష్టంగా కనబడలేదు. అసలు ఎవరి మొహమూ కనబడడం లేదు నాకు. నా గుండె మామూలు కన్నా రెండింతలు వేగంగా కొట్టుకుంటోంది. బిల్డర్ మీద తప్పకుండా దావా వెయ్యగలుగుతాం, అంది నా గుండె. ఆ బిల్డర్ ఎప్పుడో పారిపోయి ఉంటాడు, అంది నా మెదడు. ఇక ఎవరికీ డబ్బు వెనక్కి రాదు.

'గోవింద్! గోవింద్!' అన్నాడు ఇష్. వాడు నా చెవిలో పెద్దగా అరిస్తే గాని నేను వాడిని గమనించలేదు.

'ఇక్కడేం చేస్తున్నావురా? ఇలా బైట తిరగడం ప్రమాదకరం. పద ఇంటికి పోదాం,' అన్నాడు ఇష్.

నాలుగ్గంటలుగా పడిపోయిన భవనాలని చూస్తున్న నేను, ఇంకా వాటికేసే చూడసాగాను.

'గోవింద్! మనమేం చెయ్యలేం, పద పోదాం!' అన్నాడు ఇష్.

'మనం నాశనమైపోయాం, ఇష్,' అన్నాను. పదేళ్లుగా ఎన్నడూ రాని కన్నీళ్లు నా కళ్లని చెమ్మగిల్లజేశాయి.

'ఏం పరవాలేదు, బడ్డీ. మనం యిక వెళ్లాలి,' అన్నాడు ఇష్.

'అంతా పోగొట్టుకున్నాం. చూడు, ప్రారంభం కాకుండానే మన వ్యాపారం పడుకుంది…', అంటూ భోరుమని ఏడవసాగాను. మా నాన్న మమ్మల్ని వదిలి వెళ్లిన రోజున కూడా నేను ఏడవలేదు. ఒకసారి దీపావళి రోజున నా చెయ్యి కాలిపోయి, డా. వర్మ నాకు నిద్రమాత్రలు ఇవ్వవలసి వచ్చినప్పుడు కూడా నేను ఏడవలేదు. మ్యాచ్‌లో ఇండియా ఓడిపోయినా ఏడవలేదు. ఇంజినీరింగ్ కాలేజిలో సీటు రానప్పుడు కూడా ఏడవలేదు. వ్యాపారం మొదలు పెట్టాక మొదటి మూడు నెలల్లో ఒక్క పైసా కూడా సంపాదించలేకపోయినప్పుడు ఏడవలేదు. కానీ ఆ రోజు, ఏ కారణమూ లేకుండా దేవుడు మా ఊరి మీద దెబ్బతీసినప్పుడు, నేను విపరీతంగా ఏడ్చాను. ఇష్ నన్ను పొదువుకుని, తన షర్ట్‌ని నా కన్నీళ్లతో తడవనిచ్చాడు.

'గోవీ! పద, ఇంటికి పోదాం,' అన్నాడు ఇష్. ఇంతకుముందు ఎప్పుడూ వాడలా నా పేరుని పొట్టిచేసి పిలవలేదు. కానీ నన్నీ స్థితిలో కూడా వాడెప్పుడూ చూడలేదు, మరి. వాళ్ల CEO, తల్లీ తండ్రీ అయిన నేను అంతలా బెంబేలు పడటం వాడిప్పుడే చూస్తున్నాడు.

'మనకి ఎవరో శాపం పెట్టార్రా! పొదుపు చేశాను, పైసాపైసా కూడబెట్టాను, అన్ని వేలు కేసేందుకు ఎంత కష్టపడ్డానో! మనం అప్పులు కూడా చేశాం. ఆ తరవాత, ఇలా…? ఇష్, ట్టా మామ మొహం చూడాలని లేదురా! ఆయన వ్యంగ్యంగా చూసే చూపులని నేను ంచలేను. నేను పేవ్‌మెంటు మీద దుకాణం పెట్టుకుంటాను,' అని నేను గోలగోలగా ట్లాడుతూంటే ఇష్ నన్ను ఆటో దగ్గరకి లాక్కుపోయాడు.

నన్ను చూసినవాళ్లు నా పిల్లవాడెవరో చనిపోయాడని అనుకుని ఉంటారు. కానీ ఒక పారస్థుడు తన వ్యాపారాన్ని పోగొట్టుకుంటే, అది కూడా సొంత పిల్లవాడిని పోగొట్టుకున్నట్టే. పారంలో తప్పటడుగు వేసి, నష్టపోవడం వేరు, కానీ ఇది చాలా అన్యాయం. ఇది న్యాయమని అందరూ ఒప్పుకోవాలి.

నన్ను శాంతింపజెయ్యడానికి ఇష్ ఒక ఫ్రూటీ కొనుక్కొచ్చాడు. అది నాకు పనికొ ఎందుకంటే ఆ తరవాత రెండురోజులపాటు నేనేమీ తినలేదు. అంబావాదిలోని మిగతా కూడా నాలాగే పస్తులుండిపోయారని అనుకుంటాను.

ఆ తరవాత నాకు తెలిసిందేమిటంటే, ఈ భూకంపంలో ముప్పైవేలమంది చనిపో అంటే ఒక స్టేడియమ్ నిండిపోయేంత జనం! భుజ్‌లో తొంభైశాతం ఇళ్లు నేలమట్టమ గుజరాత్ మొత్తంలో ఆ భూకంపం పదిలక్షల కట్టడాలని కూల్చివేసింది. వాటిలో భవిష్యత్తులో నేను తెరవాలని అనుకున్న దుకాణం. మొత్తం నష్టాన్ని లెక్కలోకి తీసుకుం జరిగిన నష్టం అసలు నష్టమే అనిపించుకోదు. కానీ స్వార్థంతో, సంకుచిత బుద్ధితో మాత్రం, నాకే అందరికన్నా ఎక్కువ నష్టం జరిగిందనాలి. కొత్తబస్తీ కన్నా పాతబస్తీకి నష్టం తక్కువ. ఏదేమైనా ముందుతరంవాళ్లు, ఈనాటి మాల్స్ కట్టేవాళ్లతో పోలిస్తే, నా సిమెంటుని వాడారని అనాలి.

గుజరాత్‌లోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే అహ్మదాబాద్ అదృష్టం బా అనుకోవాలని టీవీ వార్తలు చెప్పాయి. కొత్తబస్తీలో కేవలం యాభై బహుళ అంత కట్టడాలు పడిపోయాయి. మిగతాచోట్ల కొన్ని వేలమంది ప్రాణాలు పోగొట్టు అహ్మదాబాద్‌లో కేవలం కొన్ని వందలమంది చనిపోయారని వార్తలు ఉన్నాయి వందలమంది చనిపోయినప్పుడు దానికి 'కేవలం' అనే మాటని జోడించడం వి అనిపిస్తుంది. వాళ్లల్లో ప్రతి ఒక్కరికీ కుటుంబం ఉండి ఉంటుంది. వాళ్ల ఆశలూ, ఆశ అన్నీ ఒక నలభైఐదు సెకన్లలో ధ్వంసమైపోయాయి! కానీ లెక్కలు అలాగే ఉంటాయి వేలతో పోలిస్తే వందలు లెక్కలోకి రావు.

*

నేను వారంరోజులపాటు ఇల్లు కదల్లేదు. మొదటి మూడు రోజులూ జ్వరంతో కాలిపోయింది. ఆ తరవాత నాలుగురోజులు ఒళ్లు రాయిలా చల్లబడిపోయింది

'నీ జ్వరం తగ్గిపోయింది,' అన్నాడు డా. వర్మ నా నాడి పట్టుకుని చూస్తూ

నేను పైకప్పుకేసి చూస్తూ మంచంమీద పడుకునుండి పోయాను.

'దుకాణానికి వెళ్లలేదా?'

లేదని తల అడ్డంగా ఆడించాను. ఇంకా మంచానికి అడ్డంగా పడి పడుకునే

'నువ్విలా అయిపోతావని నేననుకోలేదు. నువ్వు నవల్‌ధారీల గురించి వినే ఉం అన్నాడు డా. వర్మ.

నేను జవాబు చెప్పలేదు.

'నువ్వు మాట్లాడచ్చు. నీ నోట్లో నేను థర్మామీటరేం పెట్టలేదు!'

'లేదు. ఎవరు వాళ్లు?' అన్నాను.

'నవల్‌ధారీలు గుజరాత్‌లోని ఒక కరడుకట్టిన వ్యాపారకుటుంబం, వాళ్లందరూ వ్యాపారమే చేస్తారు. నిజమైన నవల్‌ధారీ వ్యాపారస్థుడు, తొమ్మిదిసార్లు మట్టిలో కలిసిపోయినా మళ్లీ లేచి నిలదొక్కుకోగలడని అంటారు వాళ్లు.'

'డాక్టర్, నేను అప్పులో ఉన్నాను. నేను వ్యాపారంలో ఇంతవరకూ సంపాదించిన దానికన్నా, ఈ ఒక్క దెబ్బతో, ఎక్కువగా నష్టపోయాను.'

'ఈ లోకంలో డబ్బు పోగొట్టుకోని వ్యాపారస్తులంటూ ఎవరూ ఉండరు. కింద పడిపోకుండా సైకిలు తొక్కటం ఎవరూ నేర్చుకోలేరు. ప్రేమలో ఎదురుదెబ్బ తిననివారంటూ ఎవరూ ఉండరు. అదంతా జీవితంలో భాగమే,' అంటూ డా. వర్మ భుజాలెగరేశాడు.

'నాకు భయంగా ఉంది,' అన్నాను గోడవైపు మొహం తిప్పుకుని.

'ఇదుగో మధ్యతరగతి తలిదండ్రుల్లాగ మాట్లాడకు. డబ్బు పోతుందేమో అనే భయంతో తమ పిల్లలు నెలనెలా జీతం తెచ్చుకుంటూ ఎవరో ఒకరికింద ఊడిగం చెయ్యాలని వాళ్లు ఎదురుచూస్తారు.'

'నేను చాలా పోగొట్టుకున్నాను.'

'అవును, కానీ వయసు నీ పక్షాన ఉంది. నువ్వింకా చిన్నవాడివి, పోగొట్టుకున్న దాన్నంతా నువ్వు మళ్లీ సంపాదించుకోగలుగుతావు. పోషించాల్సిన పిల్లలు లేరు నీకు, ఇంటి బాధ్యత లేదు. ఇంకో విషయం, నీ జీవితంలో డబ్బు తక్కువగా ఉండటాన్ని కూడా చూశావు. డబ్బు లేకుండా నువ్వు బతగ్గలవు.'

'నాకేమీ చెయ్యాలని లేదు. ఈ భూకంపం, ఇదెందుకు వచ్చింది? మా స్కూలుని ప్రస్తుతం శరణార్థుల శిబిరం చేశారని మీకు తెలుసా?'

'తెలుసు. మరి ఆ కాందిశీకులు ఏం చేస్తున్నారు? మంచాలు పట్టారా, లేక కోలుకోవడానికి ప్రయత్నిస్తున్నారా?'

డాక్టర్ మాటలని నేను వినడం మానేశాను. నా చుట్టూ ఉన్నవాళ్లందరూ ఉపదేశాలిచ్చే వాళ్లే, నిజానికి వాళ్లు మంచి సలహాలే ఇస్తున్నారు. కానీ వినే పరిస్థితిలో నేనే లేను. అసలు ఏ పనీ చెయ్యాలని అనిపించడంలేదు నాకు. ఇక దుకాణం? ఇంకో వారం రోజులపాటు అది మూతపడే ఉంటుంది. భూకంపం వచ్చి తగ్గాక స్పోర్ట్సుకి సంబంధించిన వస్తువులు ఎవరు కొంటారు?

'రేపు నువ్వు లేచి తిరుగుతావనే ఆశిస్తున్నాను,' అనేసి డా. వర్మ వెళ్లిపోయాడు. గడియారం వైపు చూశాను, మధ్యాన్నం మూడయింది. నాలుగు కొట్టేవరకూ దానికేసే చూస్తూ ఉండిపోయాను.

'గోవింద్, సర్! లోపలికి రావచ్చా?' విద్య అల్లరిగొంతు వినిపించింది. మా ఇంట్లో అలా తన గొంతు వినబడేసరికి, వింతగా అనిపించి, గబుక్కున మంచంమీంచి లేచాను. పైగా ఆ 'సర్' అనే పిలుపేమిటి?

ఆమె చేతుల్లో లావాటి ఎమ్.ఎల్. ఖన్నా పుస్తకం, ఒక నోటుపుస్తకం ఉన్నా

'ఇక్కడేం చేస్తున్నావు, నువ్వు?' పైజామా, బనియన్‌తో ఉన్న నా అవతారాన్ని కప్పే దుప్పటిని మీదికి లాక్కున్నాను.

తను మాత్రం, ఊదా, నారింజపండు రంగుల సెల్వార్ కమీజ్ వేసుకుని, మ్యాచింగ్‌గా అద్దాలు కుట్టిన చున్నీతో చక్కగా తయారై వచ్చింది.

'కొన్ని లెక్కలు నాకు రావటం లేదు. మీకు ఒంట్లో బాగాలేదు కదా అని, ఇక్క నేర్చుకుందామనుకున్నాను,' నా మంచం పక్కనే ఉన్న కుర్చీలో కూర్చుంటూ అంద

మా అమ్మ రెండు కప్పులు టీ తీసుకుని గదిలోకొచ్చింది. నేను షర్టు తెచ్చిపెట్టమని సైగ చేశాను.

'ఏమిటి, షర్టు కావాలా?' అంది. నేను కష్టపడి చేసిన సైగలన్నీ వృధా అయ్యా

అమ్మ వెళ్లిపోయాక, 'ఏ లెక్కలవి?' అన్నాను కటువుగా.

'మా అమ్మకి లెక్కలు నేర్చుకోవడానికి వెళ్తున్నానని చెప్పాను. కానీ నిజానికి ఇవ్వాలని వచ్చాను,' అంటూ ఎమ్.ఎల్. ఖన్నా రాసిన బండని నాకు అందించబో

నాకెందుకది? మంచం మీద ఉంటూ లెక్కలు చెయ్యడానికా?

మా అమ్మ నాకొక షర్టు తెచ్చి ఇచ్చి వెళ్లిపోయింది. నేను ఒక చేత్తో షర్టునీ, మ ఎమ్.ఎల్. ఖన్నానీ పట్టుకున్నాను. బిడియం ఒకపక్కా కుతూహలం ఒకపక్కా నేను ఒక పక్కన పడేసి, పుస్తకం తెరిచాను. సొంతంగా తయారుచేసిన గులాబిరంగు గ్రీటింగ్ కింద పడింది.

ఆ కార్డుమీద ఒక అబ్బాయి మంచం మీద పడుకుని ఉన్నట్టు కార్టూన్ గీసి దానికింద ఆమె 'గోవింద్' అని రాసింది, నాకు అర్థం కాదేమోనని కాబోలు. కార్డు 'త్వరగా కోలుకోండి' అని రాసి ఉంది. ఆ అక్షరాలు ఎప్పుడూ చూడని చిన్నపిల్లల అక్షరాల్లాగ ఉన్నాయి. కింద ఒక కవిత కూడా రాసి ఉంది :

నా లెక్కల మాస్టరుకి / భావుకతకి మార్గదర్శి / నా స్నేహితుడులాంటివాడు మీ నేను పూర్తిగా అర్థం చేసుకోలేను, కాని ప్రయత్నించగలను. ఒక్కోసారి జీవితం వంకరగా వేస్తుంది, ఏమిటిది అనుకుంటాం. జవాబులు దొరకవు. కానీ కాలమే మీ మాన్పుతుందని భరోసా ఇస్తున్నాను.

మీరు త్వరగా కోలుకోవాలని
మనసారా కోరుకుంటూ...

మీ విద్యార్థులలోకెల్లా పెద్ద మొద్దురాచిప్ప
విద్య.

'అంత బాగాలేదు కదా!' అని గొణిగింది.

'నాకు నచ్చింది. కానీ నన్ను స్నేహితుడిలాటివాడు అన్నందుకు బాధగా ఉంది. నేను ఉత్త...' అన్నాను.

'పరవాలేదు. నాకా పేర్లు నచ్చాయి. చదువే అన్నిటికన్నా ముఖ్యమని దానివల్ల స్పష్టంగా తెలుస్తోంది కదా?'

అవునని తలాడించాను.

'ఇప్పుడు మీకెలా ఉంది ఒంట్లో?'

గోడవైపు తిరగాలన్న బలమైన కోరికని అణుచుకున్నాను. 'బాగానే ఉంది. జీవితం ఎలాగోలాగ గడిచిపోతుంది, పోవాలి. బహుశా మాల్‌లో ఎయిర్‌కండిషన్ ఉన్న దుకాణం నాకు రాసిపెట్టి లేదేమో!'

'ఎందుకు లేదు, తప్పకుండా ఉంటుంది. ఇది మీ తప్పు కాదు. ఏదో ఒకరోజు మీరక్కడికి చేరుకుంటారని కచ్చితంగా చెప్పగలను. ఈ విషయం ఆలోచించండి. భూకంపం వచ్చినప్పుడు మాల్‌లో మీరు ఉండకపోవడం మీ అదృష్టమా కాదా? ఒకవేళ ఆ మాల్ తెరిచి ఉంటే ఎందరి ప్రాణాలు పోయేవో ఆలోచించండి!'

ఆమె చెప్పింది నిజమే. ఈ దిగులునుంచి బైటపడాలి. బిట్టూమామ వ్యంగ్యంతో నిండిన మోహాన్ని మళ్లీ స్వీకరించాలి.

ఎమ్.ఎల్. ఖన్నాని ఆమెకి తిరిగి ఇచ్చేసి, కార్డుని దిండు కింద పెట్టుకున్నాను.

'మీరు దుకాణానికి రాలేదని ఇష్ చెప్పాడు.'

'దుకాణం తెరిచారా?' అన్నాను. ఇష్, ఓమీ రోజూ సాయంత్రం నన్ను చూసేందుకు వస్తూనే ఉన్నారు, కానీ ఈ విషయం చెప్పలేదు.

'అవును. ఇంటి దగ్గర అన్నయ్య అకౌంట్సుతో కుస్తీపట్టడం మీరు చూడాల్సిందే! వాడిక్కూడా ట్యూషన్ చెప్పండి,' అంటూ పళ్లికిలించింది విద్య.

నేనింక వెళ్తాను. నా క్లాసుల గురించి, అంత తొందరేం లేదు,' అంది.

'నేను వచ్చే బుధవారం క్లాసు తీసుకుంటాను,' అని ఆమె వెళ్తూంటే వెనకనించి అరిచాను.

'బావుందిరా పిల్ల! నీకా అమ్మాయి నచ్చిందా?' అంది అమ్మ.

'లేదు. భయంకరమైన స్టూడెంటు!'

ఏమాత్రం రుచిగా లేని ఉడికించిన కూరలతో నేను రాత్రి భోజనం ముగించాక, ఇష్, ఓమీ వచ్చారు.

'దుకాణం ఎలా నడుపుతున్నారు?' నా బలమైన గొంతు విని ఇద్దరూ ఆశ్చర్యపోయారు.

'నీ గొంతు ఇప్పుడు బావున్నట్టుందే!' అన్నాడు ఇష్.

'అకౌంట్సు పని ఎవరు చూస్తున్నారు?' అన్నాను లేచి కూర్చుంటూ.

ఓమీ, ఇష్‌కేసి చెయ్యి చూపించాడు.

'ఊ! అయితే ఏమిటి ఒకటి కొంటే ఒకటి ఉచితమా?'

'ఈ వారమంతా మేం తగ్గింపు ధరలకి ఏదీ అమ్మలేదు,' అని ఇష్ నా పక్కనే మీద కూర్చున్నాడు.

తను ఇంకాస్త సుఖంగా కూర్చోడానికని నా దిండుని దగ్గరకి లాక్కున్నాడు, అన్నాను దిండుమీద మోచేతిని పెడుతూ.

'ఏమిటది?' అని నవ్వాడు ఇష్. నా దిండుకిందున్న గులాబిరంగు కవరు అంగుళ బైటికి వచ్చింది.

'ఏం లేదు. నీకు సంబంధించిన విషయం కాదు,' అన్నాను. ఐనా వాడికి సంబంధి విషయమే కదా? వాడి చెల్లెలిది ఆ కవర్.

'గ్రీటింగ్ కార్డా?' అన్నాడు ఓమీ.

'అవును. నా కజిన్ దగ్గర్నించి వచ్చింది,' అన్నాను.

'నిజంగానా?' అంటూ నా మోచేతిని దిండుమీదినించి తొలగించేందుకు పెట్టాలని ఇష్ నా దగ్గరగా వచ్చాడు.

'ఏయ్, ఆపరా!' అంటూ సరదాగా ఉన్నట్టు నటించాను. దిండుని గట్టిగా నొక్కి కానీ నా గుండె వేగంగా కొట్టుకోసాగింది.

'పండిట్ గారమ్మాయి, అవునా?' అంటూ ఓమీ ఇకిలించాడు.

'ఎవరో ఒకరులే!' అంటూ, ఇంక లాభం లేదని దిండుమీద కూర్చున్నాను.

'ఓ, అయితే పనితోపాటు సరదాలు కూడా తీర్చుకుంటున్నావా?' అని నవ్వా

ఆ నటనని ప్రోత్సహించటానికి వాళ్ల నవ్వుతో శృతి కలిపాను.

'సరే, అసలు విషయానికి రా,' అన్నాడు ఇష్.

'అప్పులు... అదంతా నా పొరపాటే,' అన్నాను గోడతో.

'మనం దుకాణాన్ని వాడుకుంటూ ఉండచ్చని మామ చెప్పాడు,' అన్నాడు ఓమీ

'షరతులేవీ లేవా?' అన్నాను ఆశ్చర్యపోతూ.

'లేవనే అనుకోవాలి,' అన్నాడు ఓమీ.

'అంటే అర్థం?'

'అంటే ఆయన చేసే ప్రచారంలో మనం కూడా సాయం చెయ్యాలన్నమాట,' అ

ఇష్. విచారించకు, నువ్వేమీ చెయ్యక్కర్లేదులే. నేను, ఓమీ సాయం చేస్తాం,' అన్నా

'ఆయన దగ్గర తీసుకున్న అప్పు త్వరగా తీర్చెయ్యాలి మనం,' అన్నాను.

'అంతా సర్దుకుంటుందిలే,' అన్నాడు ఇష్ నా కళ్లలోకి సూటిగా చూస్తూ. ధైర్యం మాటలు, కానీ మొదటిసారి అవి నమ్మదగ్గట్టు తోచాయి.

'సారీరా, నేను మదుపుపెట్టాల్సి...' వాళ్లకి క్షమాపణ చెప్పాలని అనిపించింది నా ఓమీ మధ్యలో అడ్డొచ్చాడు.

'బిజినెస్‌లో మేం కూడా భాగస్వాములమే, ఏం చేసినా మనం ముగ్గురం కలిసే చేశాం. ఇక మనందరిలోకీ తెలివైనవాడివి నువ్వే.'

వాడన్న ఆఖరి వాక్యం నిజం అనే నమ్మకం ఇక నాకు లేకుండా పోయింది. ఒక వ్యాపారస్థుడిగా నేను పనికిరానని రుజువైంది.

'రేపు కలుద్దాం,' అన్నాను.

వాళ్లు వెళ్లిపోయాక, కార్డుని దిండుకిందినించి తీసి ముడతలు పడ్డ కవరుని చేత్తో నున్నగా చేశాను. నిద్రపోయేముందు దాన్ని ఎనిమిదిసార్లు చదువుకున్నాను.

నేను పనిలోకి వెళ్లకపోవడం వల్ల నా స్నేహితుల్లో ఉన్న ప్రతిభ బైటికి వచ్చింది. కొద్దిపాటి పొరపాట్లు తప్ప, అకౌంట్లని వాళ్లు బాగానే రాసి ఉంచారు. రోజూ జరిగిన అమ్మకాల వివరాలు పట్టికలో రాశారు. వాటికి పూర్తి ధర వసూలు చేశారు, తగ్గింపులేవీ చెయ్యలేదు. దుకాణాన్ని శుభ్రంగా, ఎక్కడి వస్తువులక్కడ ఉండేట్టు, సర్ది ఉంచారు. బహుశా ఏదో ఒకనాడు రకరకాల వ్యాపారాలని సృష్టించి, నేను తప్పుకోవచ్చనుకుంటా. కలలు కనడం ఆపమని నన్ను నేను హెచ్చరించుకున్నాను. భారతదేశంలో కలలు కనడం వీలుపడదు - ముఖ్యంగా ఒకసారి అపజయంపాలయాక. ఆఖరికి హిందూ వేదాంతంలో ఉన్నదానితో తృప్తిపడమనీ మరింత కావాలని కోరుకోవద్దనీ, ఎందుకన్నారో నాకర్థమైంది. ప్రాచీన రుషులూ, మునులూ కనిపెట్టిన పనికిమాలిన వేదాంతం కాదది, కోరికలు నిరంతరం అణగదొక్కబడే మనదేశంలో, బతికుండాలంటే అలాటి వేదాంతాన్ని అలవరచుకోక తప్పదు. గుడి ఆవరణలో ఉన్న ఈ దుకాణమే నాకు రాసిపెట్టి ఉంది, ఈ దుకాణంలో వ్యాపారం చేసుకుంటూ, కొద్ది సంపాదనతో బతకటం నా కర్మ! నాకు ఇంతకన్నా ఎక్కువ దొరికే అదృష్టం లేదు. నేను ఊపిరి బైటికి వదిలాను, కొంత తెరిపిగా అనిపించింది. డబ్బులు ఉంచే సొరుగుని తెరిచాను.

'రెండు వారాలకి ఇది చాలా తక్కువ సంపాదన. కానీ ముందు భూకంపం వచ్చింది, ప్రస్తుతం ఇండియా ఆస్ట్రేలియా మధ్య క్రికెట్ మ్యాచ్‌లు,' అన్నాడు ఇష్ ఒకమూలనించి.

'నిజానికి జనం ఇక క్రికెట్ ఆడేందుకు యిది సరైన సందర్భం కాదు,' అన్నాడు ఓమీ.

'లేదు, లేదు. ఏం పరవాలేదు...మ్యాచ్‌ల్లో ఏం జరుగుతోంది?' అన్నాను, క్రికెట్ మ్యాచ్‌ల తేదీలూ అవీ నాకు సరిగ్గా తెలీక.

'ఇండియా మొదటి టెస్టులో ఓడిపోయింది. ఇంకా రెండున్నాయి. ఈసారి కలకత్తాలో ఆడతారు,' అన్నాడు ఇష్.

'డామిట్! మరి వన్‌డే మ్యాచ్‌లు?'

'ఐదు ఆడాలి, అవి ఇంకా మొదలవలేదు. నేనంతగా ఆశలు పెట్టుకోలేదు. ఈ ఆస్ట్రేలియన్ల పద్ధతే వేరు!' అన్నాడు ఓమీ.

'ఆస్ట్రేలియన్లు అలా ఎలా ఆడతారో తెలుసుకోవాలని నాకు ఎంతో కోరికగా అన్నాడు ఇష్.

మామ రావడంతో మా కబుర్లు ఆగిపోయాయి. 'సమోసాలు, వేడిగా జాగ్రత్త,' అన్నాడాయన, ఒక బ్రౌన్‌కవర్‌ని కౌంటర్ మీద పెడుతూ.

ఇంతకుముందు ఉండిన అవతారంలో అయితే, నేను ఆ మాట వినగానే చిట్లించేవాడిని. నూనె మరకలు అయి బల్ల పాడవుతుందని విసుక్కునేవాడిని. కానీ, భూ తరవాత గోవింద్ కొత్త అవతారం ఎత్తాడు. మామ అతనికి శత్రువులా కనిపించ ఎండపడి వెచ్చగా ఉన్న ఆవరణలో సమోసాలు తింటూ, టీ తాగుతూ కూర్చు సమోసాలు చాలా రుచిగా ఉన్నాయి. నా ఉద్దేశంలో మనిషికి తెలిసిన చిరుతిళ్లలో స మించింది లేదు!

'జరిగినదాన్ని మర్చిపోడానికి ప్రయత్నించండి. ఇంత విధ్వంసాన్ని ఇంతకుముంద నేను చూడలేదు,' అంటూ నిట్టూర్చాడు, మామ.

'మీ ప్రయాణం ఎలా జరిగింది?' అన్నాడు ఓమీ. మామ ఈ మధ్యనే భుజ్‌నించి వచ్చాడు. 'అంతటా ఘోరమైన దృశ్యాలు. గుజరాత్‌లో అన్నిచోట్లా క్యాంపులు పె అవసరం ఉంది. కానీ పరేఖ్‌గారు ఒక్కరూ ఎంతని చెయ్యగలరు?'

బేల్‌రాంపూర్ స్కూల్లో తాత్కాలికంగా శరణార్థులకి వసతులు కల్పించడానికి ఎన్నో రాత్రుళ్లు నిద్రపోకుండా మేలుకున్నాడు. పరేఖ్‌గారు లారీలకొద్దీ ధాన్యం, ప ఇతర దినుసులూ పంపారు. చివరికి జనం శిబిరాలని వదిలి మళ్లీ మామూలు జీవి పడ్డారు.

'క్యాంపుని ఇంకో మూడు వారాల్లో మూసేస్తున్నాం. ఆ తరవాత నేను నా ముఖ్య అయిన అయోధ్యకి మళ్లీ వెళ్లగలుగుతాను,' అన్నాడు మామ.

క్యాంపువల్ల చుట్టుపక్కల ఉండే చాలామంది మామని అభిమానించడం మొదలుపె నిజానికి ఎవరికైనా అక్కడ ఆశ్రయం లభిస్తుంది. అయినప్పటికీ, ముస్లిం కుటుం అరుదుగా అక్కడికి ఆశ్రయంకోసం వెళ్తాయి. ఒకవేళ వెళ్లినా, క్యాంపు మేనేజర్లు వాళ్లకి పెడతారుకాని, ఆ క్యాంపులో ఉన్నవాళ్లందరూ హిందువులే అని నొక్కి చెపుతారు. అలా విభేదం చూపించినప్పటికీ, కొత్త అవతారం ఎత్తిన నాకు అది చాలా ఉదాత్తమైన అనిపించింది.

'మామా, మీ అప్పు సంగతి,' అంటూ ఆయనకేసి తిరిగాను. కానీ ఆయన నేను చె వినలేదు.

'మా అబ్బాయి కూడా నాతో అయోధ్యకి వస్తున్నాడు. ఒరే అబ్బాయిలూ! మీరు కూడా రావాలి,' అన్నాడాయన. మా మొహాల్లో అయిష్టత కనిపించడంతో, 'ఇంటి వ్యాపారం మళ్లీ పుంజుకున్నాకేలే,' అన్నాడు.

'మేమిక్కడే ఉండి సాయపడగలం, మామా! క్యాంపు పని అయిపోయాక ఇంకేమైనా ప్రాజెక్టులున్నాయా?' అన్నాడు ఓమీ.

'ఓ, ఉన్నాయి, చెమ్బుడు మట్టి, ఉద్యమం,' అన్నాడాయన.

మాకేమీ అర్థంకాక తెల్లమొహాలు వేశాం.

'అయోధ్యకి వెళ్లడం వెనక ఒక కారణం ఉంది. అక్కణ్ణించి గోనెసంచులనిండా మట్టి తీసుకొస్తాం. బేల్‌రాంపూర్‌లోని హిందువుల ఇంటింటికీ వెళ్లి, రాముడు పుట్టినచోటినించి తెచ్చిన మట్టి ఒక చెమ్బుడు కావాలా అని అడుగుతాం. దాన్ని వాళ్లు తమ పెరట్లో వేసుకోవచ్చు, మొక్కల పాదుల్లో వెయ్యచ్చు, ఏమైనా చేసుకోవచ్చు. పరేఖ్‌గారికి తట్టిన గొప్ప ఆలోచన అది.'

పరేఖ్‌గారి ఆలోచన ఎంత వక్రమైనదైనప్పటికీ, తిరుగులేనిదని నాకు అర్థమైంది. అయోధ్యనించి తెచ్చిన మట్టి ఒక్క చెమ్బుడు ఇస్తామంటే ఎవరూ వద్దనరు. కానీ అలా చెయ్యడం వల్ల, తమకు తెలీకుండానే లక్ష్యంలో భాగస్వాములవుతారు. అయోధ్యకోసం పోరాడేవాళ్ల పట్ల దానంతటదే సానుభూతి పుట్టుకొస్తుంది. ఆ సానుభూతి చక్కగా ఓట్ల రూపాన్ని సంతరించుకుంటుంది.

నేను మొహం విసుగ్గా పెట్టడం మామ గమనించాడు.

'ఒక చిన్న ఉద్యమంకోసం చేసే పన్నాగం ఇది. ప్రతిపక్షంవాళ్లూ ఇలాటి యుక్తుల్ని ఇంకా పెద్దెత్తున చేస్తారు.'

నేను ఇంకో సమోసాని తీసుకున్నాను.

'పరవాలేదులే, మామా! రాజకీయాలు నాకు సరిగ్గా అర్థంకావు. నేను ఎటువంటి అభిప్రాయమూ చెప్పలేను. మేం మీకు సాయం చేస్తాం. మీరు మా బతుకుతెరువుని కాపాడారు, జీవితాంతం మీకు రుణపడి ఉంటాం.'

'మీరు నా పిల్లలురా! మీ నాన్నకి రుణపడి ఉండడమేమిటి?'

'వ్యాపారం దెబ్బతింది, కానీ వాయిదాల మీద అప్పు తీర్చడానికి...' మామ నా మాటలకి మళ్లీ అడ్డొచ్చాడు.

'మర్చిపోండ్రా, పిల్లలూ! మీరు పెద్ద విపత్తులో చిక్కుకున్నారు. మీకెప్పుడు వీలైతే అప్పుడే అప్పు తీరుద్దురుగాని, ఇక, మీరు మా పార్టీలో మెంబర్లేగా?'

మామ లేచి మమ్మల్ని వాటేసుకోబోయాడు. నేను అయిష్టంగానే ఆయన్ని కావలించుకున్నాను. అప్పు పడడమంటే నాకు పరమ రోత. 'మామా, క్షమించండి, నేను చాలా అహంకారంతో, మొరటుగా, అమర్యాదగా ప్రవర్తించాను. నా భవిష్యత్తంతా ఈ దుకాణమే అని గ్రహించాను. దేవుడు నాకు దీన్నే రాసిపెట్టాడనుకుంటా, అందుకే విధిముందు తల వంచుతున్నాను,' అన్నాను.

'చిన్నప్పుడు అందరం అలాగే ఉంటాం. కానీ నువ్వు దేవుణ్ణి నమ్మడం మొదలుపెట్టావా?' అన్నాడు. మామ మొహం వెలిగిపోయింది.

'మునుపటి సందిగ్ధస్థితి కొంత తగ్గింది.'

'బాబూ! ఇవాళ నాకు ఎంత శుభవార్త చెప్పావు! ఈ నష్టం వల్ల కొంత మంచి జరిగింది,' అన్నాడు మామ.

ఒక వ్యక్తి బరువైన ట్రంకుపెట్టెని దుకాణంలోకి ఈడ్చుకొచ్చాడు. 'ఎవరది పండిట్‌జీ?' అన్నాను.

పండిట్‌జీ వగరుస్తున్నాడు. ఆయన తెల్లటి మొహం ఎర్రగా కందిపోయింది. నేలమీద ఒకపక్కగా సర్దాడు. 'ఒక స్పోర్ట్సుషాపు మూతపడింది. దుకాణదారు డబ్బు లేకపోయాడు. అందుకే సామానంతా పెట్టెల్లో సర్ది ఇచ్చి, నా అప్పు తీర్చాడు. నాకు కావాలి. అందుకే వీటిని మీ దగ్గరికి తీసుకొద్దామని అనుకున్నాను.'

'నాదగ్గరకూడా డబ్బు లేదు,' అంటూ ఆయనకి ఒక సమోసాని అందించాను. వ్యాపారం ఘోరంగా ఉంది!' అన్నాను.

'ఇప్పుడు డబ్బు ఇమ్మని నిన్నెవరడిగారు? వీటిని నీ షాపులో ఉండనీ. ఇంకో పెట్టె పంపిస్తాను. అమ్ముడైన వస్తువులకి వచ్చిన డబ్బులో సగం నువ్వు ఉంచుకో, సగం నా ఈ ఒక్క పెట్టెలోనే పదివేల రూపాయలు విలువచేసే వస్తువులున్నాయి. ఇంటిదగ్గర మరో పెట్టెలున్నాయి, ఏమంటావు?'

అందులో నాకు పోయేదేమీ లేదు కాబట్టి ఆ పెట్టెల్ని తీసుకున్నాను. అన్ని వస్తు అమ్మాలంటే మాకు ఏదైనా అద్భుతశక్తి కావల్సిందే! కానీ ఇండియా, ఆస్ట్రేలియా జరగబోయే రెండో టెస్ట్ మ్యాచ్ ఆ అద్భుతమని అప్పుడు నాకు తెలీదు.

మామ, పండిట్‌జీ తనని తాను పరిచయం చేసుకున్నాడు. పెద్దవాళ్లు మాట్లా విషయాలు వాళ్లిద్దరూ మాట్లాడుకోసాగారు. అంటే వాళ్లు పుట్టిన ఊరు గురించీ, కుల శాఖలూ లాటి వాటి గురించీ.

'ఆలస్యం అవుతోంది,' అన్నాడు ఇష్ రహస్యంగా. కానీ అది మామకీ, పండి వినబడింది.

'మీరెక్కడికన్నా వెళ్లాలా?' అన్నాడు మామ.

'అవును, క్రికెట్ మ్యాచ్ చూసేందుకు. మా దగ్గర నేర్చుకుంటున్న స్టూడెం ఆడుతున్నాడు,' అన్నాడు ఇష్, అలీ పేరు చెప్పకుండా.

ఓమీ దుకాణం షట్టర్లు దించాడు. ఓమీ సైగ చెయ్యగానే అందరం మామ కాళ్ళ దణ్ణం పెట్టాం.

'చిరంజీవ!' అంటూ చెయ్యిఎత్తి ఆశీర్వదించాడాయన.

'ఆ వెధవ టీమ్‌లో ఆడే ఆ మొద్దుగాడిని పట్టించుకోకు. నువ్వు వాళ్లని పచ్చడి చేసేశావు!' అన్నాడు ఇష్ అలీతో.

మేం కాలనీలో జరిగిన ఒక మ్యాచ్ చూసి వచ్చాం. అలీ టీము గెలిచింది, వాడే అందరికన్నా ఎక్కువ పరుగులు చేశాడు. అలీ ఎనిమిది ఓవర్ల తరవాత ఔటయిపోయాడు. ఇష్ తనిచ్చిన ట్రైనింగ్ ఆఖరికి పనికివచ్చిందని సంతోషించాడు. కానీ, మా విజయోత్సాహం త్వరలోనే చల్లబడిపోయింది. అటువైపు టీమ్ కెప్టెన్ అలీ మోకాలిని ఒక్క తన్ను తన్ని పారిపోయాడు.

'వాళ్లు నన్ను మళ్లీ కొడతారా?' అన్నాడు అలీ.

'లేదు, ఎందుకంటే నీమీద చెయ్యిపడేలోపల నేనే వాళ్లని తంతాను,' అన్నాడు ఇష్ అలీ నుదిటిమీద ముద్దుపెట్టుకుంటూ. ఇష్‌కి ఒక మంచి తండ్రి అయ్యే లక్షణాలున్నాయి. వాడి నాన్నలాగ కాదు, ఆయన ఎప్పుడూ ఒక్క మంచిమాట కూడా మాట్లాడడు.

కుంటుతున్న అలీని ఓమీ ఎత్తుకున్నాడు. 'నేను వీడిని దుకాణానికి తీసుకెళ్తాను,' అన్నాడు ఓమీ. 'అమ్మని అడిగి పసుపువేసిన పాలు ఇస్తాను, వీడికి. మీరు డిన్నర్‌కి, వీడికిష్టమైన పదార్థాలు తీసుకురండి.' అన్నాడు.

'నాకు కబాబ్ కావాలి,' అన్నాడు అలీ వెంటనే.

'కబాబ్‌లా? దుకాణంలోనా?' అని వెనకాడాను.

'పరవాలేదు, కానీ ఎవరికీ చెప్పద్దు,' అన్నాడు ఓమీ.

'వాడు సిద్ధంగా ఉన్నాడు,' అన్నాడు ఇష్. కాజీ ఢాబాలో కబాబ్‌లు కాలుస్తున్న పొగలోంచి వాడి మొహం వెలిగిపోతూ కనిపించింది. 'వాడి ఆట చూశావా? వాడు ఆగి, మిగతావాళ్లకి సహకరిస్తూ ఆడగలడు, పరిగెత్తనూ గలడు. పెద్ద స్ట్రోక్ కొట్టేందుకు అవకాశం వచ్చేదాకా మామూలుగా ఆడతాడు. ఒక ఫీల్డింగ్ మాత్రమే ఘోరంగా చేస్తాడు, అది తప్ప మిగతాదంతా పర్‌ఫెక్ట్! వాడు రెడీగా ఉన్నాడు, మ్యాన్!' చికెన్ టిక్కా వాసన నా ముక్కునిండా నిండింది. ఓమీ నిజంగానే జీవితంలో చాలా కోల్పోతున్నాడు. 'దేనికి రెడీ?' అని అడిగాను.

'ప్రస్తుతం ఆస్ట్రేలియా భారత్‌కి టూర్‌కి వచ్చింది, అవునా?' అన్నాడు ఇష్. వెయిటర్ మాకోసం రుమాలీ రోటీలూ, మేకపిల్ల మాంసం, చికెన్ టిక్కా, ఉల్లిపాయ ముక్కలూ, పుదీనా చట్నీ ప్యాక్ చేశాడు.

'అయితే?' అన్నాను.

'ఆస్ట్రేలియన్లతో ఆడడానికి రెడీగా ఉన్నాడు, వాడు.'

●

# పది

భారత్-ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్
*కోల్‌కతా, 11-15 మార్చి, 2001*

## మొదటిరోజు

జీవితంలో చాలామటుకు పనికిమాలిన విషయాలే ఉంటాయి. కానీ, ఒక్కో అద్భుతాలు కూడా జరుగుతుంటాయి. భారత్-ఆస్ట్రేలియా ఆడిన రెండో టెస్ట్ మ్యాచ్, భూకంపానికి విరుగుడుగా అనిపించింది. ఆ మ్యాచ్ జరిగిన ప్రతిరోజూ నాకు గుర్తుంది. ఆస్ట్రేలియా టీముకి పరిచయం చెయ్యాలన్న వింతైన, అసంభవమైన ఆలోచనలు ఇష్ని వదల్లేదు.

'ఆస్ట్రేలియన్‌లకి పరిచయం చెయ్యడమా?' అన్నాడు ఓమీ కౌంటర్‌మీది దు దులుపుతూ. ఇష్, నేనూ టీవీకి ఎదురుగా, నేలమీద కూర్చుని ఉన్నాం.

'వాళ్లు మనదేశానికి వచ్చారు, మళ్లీ ఇలాటి అవకాశం మనకి ఎప్పుడు దొరుకుతుం అన్నాడు బ్యాటింగ్ చేస్తున్న టీమ్‌కేసి చెయ్యి చూపిస్తూ.

'వీడికేమైనా పిచ్చా?' అని ఓమీ నన్ను అడిగాడు.

'అందుకు సందేహమా! అయినా వాళ్లని కలుసుకుని ఏం చేద్దామని ఉద్దేశం?' అన్నా నేను కూడా కల్పించుకుంటూ.

'అలీ గురించి వాళ్ల అభిప్రాయం తెలుసుకోవాలి.'

'ఎలా?' అన్నాడు ఓమీ మాపక్కనే కూర్చుంటూ.

'మనం మ్యాచ్ చూసేందుకు వెళ్దాం. కనీసం ఒకరోజు,' అన్నాడు ఇష్.

'అలా ఊళ్లు తిరగడానికి మన దగ్గర డబ్బు లేదు,' అన్నాను.

'వన్‌డే గేమ్స్ రెండు నెలలపాటు జరుగుతాయి. వ్యాపారం బాగా పుంజుకు అప్పుడు వెళ్లగలం కదా?' అన్నాడు ఇష్.

'అబ్బ, వాళ్లు మళ్లీ మనని చావగొడుతున్నారు!'

'ఛీ, మన వ్యాపారం ఇక బాగుపడే అవకాశమే లేదు,' అన్నాను స్కోరు చూ మొదటిరోజు టీ బ్రేక్ సమయానికి ఆస్ట్రేలియా 193/1 చేసేసింది.

'ఒకవేళ జరిగితే... ఒకవేళ, అన్నాను,' అన్నాడు ఇష్. స్కోరు చూసి నాకన్నా ఎక్కువ బాధపడుతూ.

'సరే, మనం వెళ్లి మ్యాచ్ చూస్తాం. ఆ తరవాత? హేడెన్ తలుపు తట్టి, 'ఏయ్ ఈ కుర్రాడి ఆట కొంచెం చూడండి,' అంటామా? వాళ్లని ఎలా కలుసుకుందామని అనుకుంటున్నావు?' అన్నాను హేళనగా.

'నాకు తెలీదు,' అని ఇష్ విసుగ్గా టీవీకేసి చూశాడు. 'బాగా బౌల్ చెయ్యండి అబ్బాయిలూ!' అన్నాడు.

'ఎక్స్‌క్యూజ్‌మీ, నువ్వు భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్ చూస్తున్నావా?' ఒక ఆడగొంతు మాకు వినిపించింది.

ఒక పెద్దావిడ చేతిలో పూజ పళ్లెం పట్టుకుని కౌంటర్ దగ్గర నిలబడి ఉంది.

'అవును!'

'మా మనవడు కాస్సేపు మీతోపాటు మ్యాచ్ చూడొచ్చా?' అంది.

నేను నేలమీంచి లేచి నిలబడ్డాను. ఒక చిన్నపిల్లాడు ఆవిడ వెనకే వచ్చాడు. అలా ఎవరు పడితే వాళ్లు నా దుకాణంలోకి రావడం ఊరికే తచ్చాడడం నాకంతగా ఇష్టంలేదు. నేను వెనకాడటం ఆవిడ గమనించినట్టుంది, 'ఇక్కడ ఏమైనా కొంటాం. నేను గుళ్లో భజనలు వినడానికి వచ్చాను. బబ్లూ అందాకా మ్యాచ్ చూస్తాడు,' అంది.

'తప్పకుండా, లోపలికి రమ్మనండి,' అంటూ ఇష్ తలుపు బార్లా తెరిచాడు. ఆ పిల్లాడు లోపలికొచ్చి టీవీ ముందు కూర్చున్నాడు. ఇష్, నేనూ ఒకరికేసి ఒకరం విసుగు బైటపెట్టుకుంటూ చూసుకున్నాం.

'అంత దగ్గర్నుంచి చూడకు బబ్లూ. హల్లో, అన్నట్టు నా పేరు మిసెస్ గంగూలీ! మా స్కూలుకోసం క్రికెట్ ఆటకి కావల్సిన వస్తువులు కొనడానికి నాకు మీ సలహా కావాలి. ఎప్పుడైనా మీరు మా స్కూలుకి రాగలరా?'

'స్కూలా?' అన్నాను.

'అవును. ఎల్లిస్‌బ్రిడ్జిలో ఉండే సెంట్రల్ స్కూల్‌కి నేను ప్రిన్సిపాల్‌ని. మంచి స్పోర్ట్సు సామాన్లు సప్లయి చేసే వాళ్లెవరూ మాకు దొరకలేదు. అందరూ మాది గవర్నమెంటు స్కూలే కదా అనుకుని, మోసం చేస్తారు. మీరు స్కూళ్లకి సప్లయి చేస్తారు కదూ?'

జవాబైతే 'లేదు' అనే చెప్పాలి. మేం స్కూళ్లకి సామాన్లు అమ్మం.

'అవును. నిజానికి, మాకొక సలహాదారు కూడా ఉన్నాడు, ఇషాన్. అతను ఒకప్పుడు జిల్లాస్థాయి క్రికెట్టు ఆటగాడు.' అన్నాను.

'ఓ, గ్రేట్! అయితే మిమ్మల్ని తరవాత కలుస్తాను,' అంటూ, మమ్మల్ని తాను ఇచ్చిన బిజినెస్ ప్రస్తావన గురించి ఆలోచించడానికి వదిలేసి, వెళ్లిపోయింది మిసెస్ గంగూలీ.

'నీకు పిప్పరమెంటు కావాలా?' అన్నాడు ఓమీ. మిసెస్ గంగూలీకి సంబంధి వాళ్లెవరైనా సరే, వాళ్లని ఆకట్టుకోవాలని మా శాయశక్తులా ప్రయత్నించసాగాం.

'కానీ మనం సప్లయర్లం కాదు కదా?' అన్నాడు, ఇష్ తరవాత.

'అయితే ఏం? ఈ విషయంలో నువ్వు నాకు సహకరించాలి, ఇష్. ఇది మనకి డబ్బు తెచ్చిపెట్టే వ్యాపారం.'

'సరే నేను నీకీ వ్యాపారాన్ని సంపాదించిపెడితే నువ్వు గోవాకి వస్తావా?'

'గోవాకా?' అన్నాను కనుబొమలని పైకెత్తి.

'ఆఖరి వన్‌డే మ్యాచ్ చూసేందుకు. నేను వీలైనంతగా దాన్ని పొడిగిస్తున్నాను. డబ్బు వెనకెయ్యగలిగితే, అలీని మనవెంట తీసుకువెళ్దాం.'

'కానీ...'

'సరే అను.'

'సరే,' అన్నాను. మాల్ వ్యవహారం దెబ్బతిన్నాక, ఇష్‌ని సంతోషపెట్టాలని అనిపించ నాకు. ఆ రోజు అకౌంట్సు చూడడానికి లేచి నిలబడ్డాను.

'కూల్! ఏయ్, మ్యాచ్ చూడు, పూర్తిగా మారిపోయింది పరిస్థితి!' అన్నాడు ఇష్

నేను టీవీకేసి చూశాను. బహుశా మిసెస్ గంగూలీ మా దుకాణంలోకి వచ్చి ప్రార్థనలు దేవుడు విన్నట్టున్నాడు. పెద్దగా పేరులేని సర్దార్ హర్‌భజన్ సింగ్ టీ తరవాత చేశాడు. వరసగా వికెట్లు పడిపోయి 193/1 చేసిన ఆస్ట్రేలియా 291/8కి చేరుకుం

'భజ్జీ, యూ ఆర్ గ్రేట్!' ఇష్ టీవీని ముద్దుపెట్టుకోడానికి ముందుకి వంగాడు

'టీవీని అంత దగ్గర్నించి చూడద్దు,' అన్నాడు బబ్లూ.

'ఎప్పుడూ పెద్దవాళ్లు చెప్పే మాటల్ని అంత తు.చ. తప్పకుండా పాటించక్కర్లే టీవీని దగ్గర్నించి చూసినవాళ్లెవరూ కళ్లు పోగొట్టుకోలేదు. జనం కంప్యూటర్ల పనిచెయ్యడం లేదూ?' అని ఇష్ ఉత్సాహం పట్టలేక గంతులు వెయ్యసాగాడు.

రెండుగంటల తర్వాత మిసెస్ గంగూలీ, బబ్లూని తీసుకెళ్లేందుకు వచ్చింది. వాటి రెండు టెన్నిస్ బంతులు కొంది. వాటిని ఉచితంగా ఇవ్వాలని నా మనసు పీకింది, కానీ ఏమనుకుంటుందోనని ఊరుకున్నాను.

'ఇంద,' అంటూ ఆవిడ తన కార్డు నాకిస్తూ, 'ప్రతి సోమవారమూ మాకు బోర్డు మీటి ఉంటుంది. మీరు వచ్చి మాకెలా సహాయపడగలరో చెప్పకూడదూ?' అంది.

నాలుగురోజులు మాకు సమయం దొరికింది. ఈ మ్యాచ్‌లో ఇండియా గెలిస్తే సభ్యులు మంచి మూడ్‌లో ఉంటారు.

'తప్పకుండా, ఆ రోజున కలుద్దాం,' అంటూ ఎవరూ చూడకుండా బబ్లూ చేతిలో పిప్పరమెంటు బిళ్ల పెట్టాను.

### రెండోరోజు

రెండోరోజు ఆట గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే, 'నిరాశాజనకంగా' ఉందని అనాలి. 291/8 నించి వాళ్ల మొదటి ఇన్నింగ్స్‌ని ఆస్ట్రేలియా 445 ఆల్‌ఔట్ దాకా దేకించింది. భారతీయులు బ్యాట్ చెయ్యడానికి వచ్చీ రాగానే రమేష్ పరుగులేవీ చెయ్యకుండానే ఔటయాడు.

'ఎవర్రా ఈ వెధవ, రమేష్? సిఫార్సు బాపతా?' అన్నాడు ఇష్.

కానీ రమేష్ మాత్రమే దరిద్రంగా ఆడలేదు. టెండూల్కర్ పది పరుగులు చేశాడు. మిగతావాళ్లు ఇంకా తక్కువ చేశారు. అందరికన్నా ఎక్కువ పరుగులు చేసింది ద్రావిడ్, అతని స్కోరు పాతిక. రెండోరోజు ఆటలో ఇండియా 128/8 చేశారు.

రాత్రి భోంచేసేప్పుడు ఇష్ తన కోపాన్నంతా చపాతీలమీద చూపించాడు, 'అసలు ఇండియాకి వచ్చి ఆడడం కూడా అనవసరం, అనుకుంటూ ఉంటారు ఆస్ట్రేలియావాళ్లు,' అన్నాడు.

'డ్రా అవాలని ప్రార్థించు. డ్రా అయితే అమ్మకాలు ఉండే అవకాశం ఉంది. లేకపోతే మనం వేరే వ్యాపారం చేసుకోవాల్సిందే. మనదేశంలో స్పోర్ట్సు వ్యాపారం అంత మంచిది కాదు!' అంటూ ఓమీకి దాల్ అందించాను.

'వాళ్ల దేశంలో జనాభా ఇరవై మిలియన్లు. మనకి ఒక బిలియన్, అదీ యేటా రెండు శాతం పెరుగుతూ పోతోంది. వెధవది, యేడాదికి ఒక ఆస్ట్రేలియాని సృష్టిస్తున్నాం! అయినా వాళ్లు మనని చితకబాదేస్తున్నారు. ఎక్కడో ఏదో పొరబాటు జరుగుతోంది.'

'మనం మరో పూలదుకాణం తెరుద్దామా? గుళ్లో పూలకి ఎప్పుడూ గిరాకీ ఉంటుంది,' అన్నాను.

ఇష్ నేనన్నది వినిపించుకోలేదు. ఫాలోఆన్‌ని తప్పించుకోవడం గురించి ఏదో గొణిగాడు. అది చాలా కష్టమని నాకైతే అనిపించింది.

### మూడోరోజు

మర్నాడు పొద్దున్న అసలు టీవీ ఎందుకు ఆన్ చేశామో నాకర్థం కాలేదు. తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఔటవకుండా కొనసాగేందుకు భారత్ ఎంతో అవస్థపడాల్సివచ్చింది, కానీ లంచ్‌కి ముందే 171 పరుగులు చేసి ఆల్‌ఔట్ అయింది. 'ఆస్ట్రేలియా ఇండియాని ఫాలోఆన్ కోసం అడిగింది,' అని కామెంటరీ చెప్పే అతను అనగానే నేను నుదురు కొట్టుకున్నాను. టెస్ట్‌మ్యాచ్‌లో ఓడిపోవడం అనేది ఒక ఎత్తైతే, ఇన్నింగ్స్ ఓడిపోతే ఇక పార్కులన్నీ చాలా వారాలపాటు ఖాళీగా ఉండడం ఖాయం. పిల్లలు క్రికెట్టు ఆడడం కన్నా పాఠాలు చదువుకోడానికే ఇష్టపడతారు. ఇండియాకి జరిగిన అవమానాన్ని తలుచుకుంటూ ఉండిపోతారు. అసలు నేనెందుకీ వ్యాపారం మొదలుపెట్టాను? నేనెంత బుద్ధిలేని *గాడిదని?* దీని బదులు మిఠాయిలమ్మే దుకాణం ఎందుకు తెరవలేదు? భారతీయులు ఎప్పుడూ మిఠాయిలు తినడానికి ఇష్టపడుతూనే ఉంటారు. స్పోర్ట్సే ఎందుకు? అసలు క్రికెట్టే ఎందుకు?

'ఇదొక ఫకింగ్-ఫాలో-ఆన్-ఫాంటాస్టిక్!' అన్నాడు ఇష్, కొత్త రకమైన పొందికని అప్పటికప్పుడు సృష్టిస్తూ. వాడు పిడికిలి బిగించి టీవీకి మరీ దగ్గరగా వెళ్లాడు, బద్దలుకొడతాడేమోనని భయపడేంత దగ్గరకి! 'అసలు 291/8 దగ్గర వాళ్ల జట్టు మన ఉండేది. కానీ ఇప్పుడు, వాళ్లు మనని 'ఫాలో ఆన్' ఆడమనే స్థితికి వచ్చాం!' అన్నాడు

'టీవీ ఆఫ్ చేసేద్దామా?' అన్నాను దుకాణాన్ని శాశ్వతంగా మూసేద్దామా? మనసులో అనుకున్నాను.

'ఉండు, నేను చూడాలి. ఇలా ఘోరంగా ఓడిపోయాక మనవాళ్లు నా కళ్లలోకి ఎలా చూస్తారో, నాకు చూడాలనుంది,' అన్నాడు ఇష్.

'వాళ్లు నీ కళ్లలోకేమీ చూడరు. నువ్వు వాళ్లని టీవీలో చూస్తున్నావు, అంతే,' ఓమీ.

'ఈ మ్యాచ్ కనక డ్రా అయిందంటే మీకు డిన్నర్ ఇప్పిస్తాను. ఓకే, రెండ్రోజులు ఇప్పిస్తాను,' అన్నాడు ఇష్.

రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా ఒక మార్పు చేసింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మాన్‌గా బదులు, లక్ష్మణ్ అనే కొత్త ఆటగాణ్ణి పంపింది.

'టీమ్ నిండా దొడ్డిదారిన వచ్చినవాళ్లేరా. అందరికీ ఇవాళ అవకాశం దొరుకు అన్నాడు ఇష్, రెండో ఫాలో ఆన్ ఇన్నింగ్స్ ఆడడానికి ఓపెనింగ్ బ్యాట్స్‌మాన్ క్రీజ్‌లోకి రా

కానీ లక్ష్మణ్ ప్రతి బాల్‌నీ కొట్టాడు. వరసగా బౌండరీలు కొట్టి నాలుగేసి పరు చేశాడు. మూడోరోజు ఆట ముగిసే సమయానికి ఇండియా స్కోరు 254/4 దగ్గర గౌరవాన్ని దక్కించింది. దాన్ని మొదటి ఇన్నింగ్స్ స్కోర్ 171కి కలిపితే, ఇండియాకి ఆస్ట్రేలియాతో సమానమైన స్కోరు 445 తెచ్చుకోడానికి 20 పరుగులు వస్తే చాలు. అం ఓటమి అనేది ఇక అసంభవం, అన్నట్టు, డ్రా అయ్యే అవకాశం కూడా ఉంది.

'చూశావా, భారత జట్టు చేసే పని అదే. నువ్విక ఆశ వదులుకునే స్థితికి వచ్చాక, నీకు ఆసక్తి కలిగేలా ఆడతారు,' అన్నాడు ఇష్ రాత్రి భోజనాల దగ్గర.

'ఏమైనా, అన్ని రోజులూ నువ్వు మ్యాచ్ చూడాలనే అనుకున్నావుగా? దయచేసి సోమవారం మీటింగ్ గురించి కొంచెం ఆలోచించు,' అన్నాను.

'లక్ష్మణ్ ఆట ఇంకా అయిపోలేదు. మనకి డ్రా అవాలంటే, అతను ఔటవకూడ అన్నాడు ఇష్.

నేను నిట్టూర్చాను. అయితే స్కూలు మీటింగ్ గురించి నేనే అన్నీ చూసుకోవాలన్న

### నాలుగోరోజు

వర్ల్డ్ క్రికెట్టులో ఇండియాది పైచెయ్యిగా ఉన్న రోజేదన్నా ఉందా, అంటే అది

నాల్గో రోజే. అవును, భారత్ జూన్ 25, 1983న వర్ల్డ్‌కప్‌ని గెలుచుకుంది, అది ముఖ్యమైన సంఘటనే. కానీ నేను చెప్పేది, ఇద్దరు ఇండియన్ బ్యాట్స్‌మెన్ పదకొండుమంది ఆస్ట్రేలియన్లని ఒక ఆట ఆడించి వదిలిపెట్టిన రోజు గురించి. ఆ పని వాళ్లు బహిరంగంగా, ఒకరోజుపాటు చేశారు. ఆ రోజు ఆస్ట్రేలియన్లు ఆ ఇద్దరు బ్యాట్స్‌మెన్ చెప్పినట్లు విన్నారు! అవును, సరిగ్గా ఊహించారు. టెస్ట్‌మ్యాచ్‌లో నాలుగోరోజు, ఇష్ బాత్రూంకి వెళ్లడానికి కూడా టీవీ ముందు నించి కదల్లేదు.

అసలు జరిగిన సంగతి ఇదీ. ఐదో వికెట్టు స్థానంలో లక్ష్మణ్, ద్రావిడ్ అలా ఆడుతూనే ఉన్నారు. 357 పరుగులు సాధించారు. నాలుగోరోజు 274/4 దగ్గర ప్రారంభమైంది, 589/4 దగ్గర ముగిసింది. పదకొండుమంది ఉన్న ఆస్ట్రేలియన్ జట్టులో తొమ్మిదిమంది ఒకరి తరవాత ఒకరు బౌల్ చేశారు. కానీ ఒక్కరు కూడా వికెట్టు తీసుకోలేకపోయారు. ఈడెన్ గార్డెన్స్‌లోని జనం వెర్రెత్తి పోయారు. వాళ్లు లక్ష్మణ్ పేరుని అదే పనిగా జపిస్తూంటే స్టీవ్ వా పైకే విసుక్కున్నాడు. మనకి ఫాలో ఆన్ ఇచ్చిన ఆ జట్టు ఒకే ఒక ఆటగాడిని ఔట్ చెయ్యడంలో విఫలమైంది.

ఆ రోజు ఆట ముగిసేసరికి లక్ష్మణ్ 275 పరుగులు చేసి, ఔటవకుండా ఉన్నాడు, అంటే మొదటి ఇన్నింగ్స్‌లో ఇండియా జట్టు మొత్తం చేసిన స్కోరుకన్నా, అతనొక్కడూ ఎక్కువ చేశాడు. ద్రావిడ్ 155 చేశాడు, ఔట్ అవలేదు. మన దగ్గర ఇంకా బోలెడన్ని వికెట్లున్నాయి. ఆస్ట్రేలియా కన్నా 337 పరుగులు ఎక్కువ చేశాం. ఇక మ్యాచ్ ముగియడానికి ఒక్కరోజు మాత్రమే మిగిలింది.

'ఇంక నేను హాయిగా నిద్రపోతాను. డ్రా అయితే ఇస్తానని చెప్పిన డిన్నర్లు ఇస్తాను,' అన్నాడు ఇష్, మేం దుకాణం షట్టర్లు దించుతూంటే.

'పార్కులోకి మళ్లీ పిల్లలు వస్తారని ఆశిద్దాం,' అన్నాను.

### ఐదో రోజు

మనుషుల ఆశకి అంతులేదు. రెండ్రోజుల క్రితం డ్రా అయితే చాలు అనుకున్న మాకు ఐదో రోజున కొత్త ఆశ కలిగింది. లక్ష్మణ్ 281కి ఔట్ అయాడు. పదకొండుగంటలపాటు బ్యాట్ చేసిన అతని ఇన్నింగ్స్‌కి అందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు.

ఇండియన్ కెప్టెన్ గంగూలీ ఒక ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకున్నాడు. ఆరోజు ఒక గంటసేపు ఆడాక, 657/7కి చేరుకోగానే అతను ఇన్నింగ్స్ డిక్లేర్ చేసేశాడు. అంటే ఆస్ట్రేలియా మళ్లీ బ్యాట్ చెయ్యాలన్నమాట. మ్యాచ్ గెలవాలంటే మిగతా సమయంలో 384 పరుగులు చెయ్యాలి.

'గంగూలీకి మతి చలించిందా? ఎంత పెద్ద రిస్కు! మనం ఇంకాసేపు ఆడాల్సింది. డ్రా చేస్తే పోయేది,' అన్నాను.

'అతని మనసులో ఇంకేదో ఆలోచన ఉందేమో,' అన్నాడు ఇష్.

'ఏమిటది?' అంటూ ఓమీ బుర్ర గోక్కున్నాడు.

గంగూలీ మనసులో ఏముందో నాకు కూడా సరిగ్గా అర్థం కాలేదు. మన బావుండి, ఆటని డ్రా చేసేందుకు సరిపోయేటన్ని పరుగులు చేశాం, బాగానే ఉంది రోజంతా ఆడుతూ, ఇక సమయం అయిపోయింది, అనేదాకా కెప్టెన్ ఎందుకు లేదు? అతనికి ఏదో ఒక ఫలితం కావాలని అనిపించి ఉంటే, అది వేరే సంగతి. ఇండియా గెలవటమే ఉద్దేశం అయితే.

'తమాషా చెయ్యడం లేదు కదా! మనకి ఫాలో ఆన్ వచ్చింది. అప్పుడే ఓడిపో అవకాశం ఉంది. ఇక ఇప్పుడు గంగూలీ నిజంగానే ఆస్ట్రేలియన్లందరినీ ఔట్ చేసెయ్య అనుకుంటున్నాడా?' అన్నాను.

ఆస్ట్రేలియన్ బ్యాట్స్‌మెన్ క్రీజ్‌లోకి రావడం చూసి ఇష్ తలాడించాడు. ఆస్ట్రేలియన్లకి సవాలుగా నిలిపిన స్కోరు 384, అది వాళ్ళకి ఆశ పెట్టగలదు. దాన్ని కష్టం, కానీ అదే సమయంలో సాధ్యం కూడా. ఆస్ట్రేలియన్లు కూడా కావాలంటే చాలా ఆడి ఆ మ్యాచ్‌ని డ్రా చేసి ఉండచ్చు, కానీ వాళ్ళు ఆడే పద్ధతి అలా ఉండదు.

'ఏయ్ మిస్టర్ గణితం! అలా ఎప్పుడైనా జరిగిందా? ఫాలోఆన్‌ని ఎదుర్కొ ఎప్పుడైనా మ్యాచ్‌ని గెలిచిందా?' అని ఇష్ ఓమీని తక్షణం ప్రత్యేక ప్రార్థనలు పురమాయించాడు.

క్రికెట్ వివరాలున్న పుస్తకాన్ని పై షెల్ఫులోంచి తీశాను. ఇవి అసలు అమ్ముడుపోని బాపతు, అయినా ప్రచురణకర్త వీటిని దుకాణంలో ఉంచాల్సిందే పడతాడు. 'ఊఁ, ఇంతకుముందు కూడా జరిగింది,' అన్నాను పదినిమిషాలపాటు

'ఎన్నిసార్లు?' అన్నాడు ఇష్. వాడి కళ్ళింకా టీవీ తెరకే అతుక్కుని ఉన్నాయి.

'రెండుసార్లు,' అన్నాను, ఓమీ కళ్ళు మూసుకుని, చప్పుడు చెయ్యకుండా గమనిస్తూ.

'చూశావా, అలా జరిగే అవకాశం ఉంది. రెండుసార్లు ఎన్నేళ్ళలో అలా జరిగింది అడిగాడు ఇష్.

'గత నూటపది సంవత్సరాలలో రెండుసార్లు.'

ఇష్ నాకేసి తిరిగి, 'రెండుసార్లేనా?' అన్నాడు.

'అవును, 1894లోనూ, 1981లోనూ,' అంటూ పుస్తకంలో ఉన్నదాన్ని పైకి 'రెండుసార్లూ ఇంగ్లండు గెలిచింది. ఎవరితో చెప్పుకో చూద్దాం, ఆస్ట్రేలియాతో. గణాంకాల ప్రకారం చూస్తే ఈ మ్యాచ్ పని అయిపోయినట్టే,' అన్నాను.

ఇష్ నిలువుగా తలాడించాడు.

'అవకాశాలు ఎంత తక్కువగా ఉన్నాయంటే, భారత్ గనక గెలిస్తే. గోవా డబ్బు ఖర్చుపెడతాను,' అని జోక్ చేశాను.

'లేదా, ఒకవేళ ఇండియా గెలిస్తే నువ్వు దేవుణ్ణి నమ్మడం మొదలెడతావా?' అని ఓమీ కూడా నాతో జోక్ చేశాడు.

'అవును,' అన్నాను.

ఓమీని మరీ ఎక్కువగా ప్రార్థించద్దని చెప్పాను. డ్రా అయినా మంచిదే. బహుశా గంగూలీకి ఓడిపోయే అవకాశం కూడా ఉండచ్చని తట్టినట్టులేదు. అసలు సమస్య ఆస్ట్రేలియా ఆ స్కోర్‌ని సాధించగలిగితే, అప్పుడు తెలుస్తుంది.

'161/2', టీ బ్రేకి ఆస్ట్రేలియా చేసిన స్కోరుని పైకి చదివాడు ఓమీ. వాళ్ళ టీబ్రేకు, మాదీ ఒకే సమయంలో వచ్చాయి.

'రండర్రా, దుకాణాన్ని శుభ్రం చేద్దాం. ఇంకా కొన్ని గంటల్లో మ్యాచ్ అయిపోతుంది. ఎవరైనా కొనేవాళ్ళు ఇక్కడికి రావచ్చు,' అన్నాను.

'డ్రా అయినా పరవాలేదులే. ఆస్ట్రేలియా విషయం మనవాళ్ళు మరోసారి చూడచ్చు,' అన్నాడు ఇష్, అయిష్టంగా తుడిచే గుడ్డని తీసుకుంటూ.

### ఐదోరోజు - టీ తరవాత

ఇండియా జట్టు తాము తాగిన టీలో ఏదైనా కలిపి ఉండాలి. ఆస్ట్రేలియా ఆడటం మొదలుపెట్టి సులభంగా 166/3కి చేరుకుంది. అప్పుడు వచ్చాయి వరసగా ఐదు భయంకరమైన ఓవర్లు. వాటిల్లో హర్భజన్‌సింగ్ హాట్‌ట్రిక్కుని కూడా సాధించి, మూడు వికెట్లు తీసుకున్నాడు. ఆ తరవాత ఆస్ట్రేలియా 174/8 దగ్గర కొంతసేపు ఆగింది. ఎనిమిదే పరుగుల్లో సగంమంది ఆటగాళ్ళు పడిపోయారు.

'ఇష్, అలా వెధవలా టీవీ ముందు నిలబడకు,' అన్నాను. కానీ ఇష్ నిలబడలేదు, గెంతుతున్నాడు.

'నీ వెధవ గణాంకాలూ నువ్వూనూ. నీ ప్రాబబిలిటీని తీసి చెత్తకుప్పలో పారెయ్యి!' ఆనందం పట్టలేక ఇష్ అరిచాడు. ఎవరైనా లెక్కల్ని అవమానించడం నేను భరించలేను, కానీ ఇష్ మాటల్ని పట్టించుకోలేదు. ఎదురుగా చరిత్ర సృష్టించబడుతూంటే, దాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నప్పుడు, ఆ ఆనందంలో ఏవైనా తప్పుడు మాటలు మాట్లాడినా, పట్టించుకోకూడదు.

త్వరలోనే చివరి ఇద్దరు బ్యాట్స్‌మెన్ కూడా ఔటయిపోయారు. హర్భజన్ సర్దార్జీని, ఇష్ తెరమీద ముద్దుపెట్టుకున్నాడు (టీవీ తెరమీదంతా వాడి ఎంగిలి మరకలే!). హర్భజన్ ఆరు వికెట్లు తీసుకున్నాడు. ఎప్పుడూ లేనంత అద్భుతంగా భారత్ ఈ మ్యాచ్‌ని గెలుచుకుంది.

ఈడెన్ గార్డెన్స్‌లో, ప్రతి అట్టముక్కా, పోస్టరూ, కాల్చదగినది ఏదైనా సరే, ఒక్క మనుషులు తప్ప - తగలబడ్డాయి. టీవీ కామెంటరీ వినడం అసాధ్యమైంది. భారతజట్టులోని ఒక్కొక్క ఆటగాడి పేరు వినబడ్డప్పుడల్లా జనం కేకలతో స్టేడియం హోరెత్తిపోయింది.

ఇష్ నిటారుగా నిలబడి, నడుంమీద చేతులు పెట్టుకుని, టీవీ తెరకేసి చూశాడు. వాడి కళ్ళలో నాకు నిజమైన ప్రేమ కనిపించింది. చాలాసార్లు ఇష్, నీలంరంగు బట్టలేసుకున్న

ఆటగాళ్లవైపు, 'నేను కూడా వీళ్లలో ఒకడినైతే బావుండు,' అనే భావంతో గమనించాను. కానీ ఈరోజు, వాడి మొహంలో అలాటి ఆశ, నిరాశలేవీ లేవు. వాళ్లల్లో ఉండాలనే కోరికకన్నా, వాళ్లు గెలవాలన్న కోరికే ఎక్కువగా ఈరోజు కనిపించింది. గెంతడం చూసి, వీడూ గెంతాడు. గంగూలీ ట్రోఫీని తీసుకోడానికి వచ్చినప్పుడు కొట్టాడు.

'త్వరగా రెండు బంతులిస్తారా, మాకు మ్యాచ్ ఉంది,' అంటూ యాభై రూపా నోటుని చప్పుడయేట్టుగా కౌంటర్‌మీద పెట్టాడు ఒక కుర్రాడు. గ్రేట్ ఇండియన్ క్రికెట్ తాలూకు మొట్టమొదటి కొనుగోలుదారు వచ్చాడు.

నేను చేతులు జోడించి ఆకాశంకేసి చూశాను. ఇలాంటి అద్భుతాలని ప్రసాదిస్తున్నందుకు ధన్యవాదాలు భగవాన్!

*

'మేం బంతుల్ని అమ్మటానికి మాత్రమే రాలేదు, కొన్ని సమస్యలకి పరిష్కా సూచించేందుకు వచ్చాం,' అని మొదలుపెట్టాను.

మొదటి వాక్యం చక్కగా అప్పజెప్పాను. రెండు రాత్రులుగా సిద్ధం చేసుకు ఏర్పాట్లు పనికిరావాలి, అని నాకు నేను చెప్పుకున్నాను. సెంట్రల్ స్కూల్లో ప్రిన్సిపాల్ చేరుకున్నాం. ఆఫీసు చాలా దయనీయ స్థితిలో ఉంది. కోళ్లు వదులైపోయిన బల్లలూ, దుమ్ముకొట్టుకుని ఉన్న ట్రోఫీలూ. అన్ని గవర్నమెంటు ఆఫీసుల్లోనూ, భవనాల్లోనూ ఎన్నో అలమార్లలో పైదాకా ఫైళ్లు పేరుకుపోయున్నాయి. అర్ధచంద్రాకారంలో ఉన్న చుట్టూ ప్రిన్సిపాల్, ఆరుగురు టీచర్లూ కూర్చున్నారు. అలాంటి చోట పనిచెయ్యడం ఘోరంగా అనిపిస్తుందో, అని అనుకున్నాను. ఇంకొకరికోసం పనిచెయ్యడం కూడా బాధగా ఉండి ఉండాలి, అని మళ్లీ అనుకున్నాను.

'చెప్పండి,' నాటకీయత కోసం నేనిచ్చిన విరామం మరీ ఎక్కువసేపు ప్రిన్సిపాల్ అడిగింది.

'ఆc, మా దగ్గర జిల్లాస్థాయి చాంపియన్ ఆటగాడున్నాడు. మీ అవసరాల బడ్జెట్టుకు తగినట్లూ ప్యాకేజీని తయారుచేసి ఇవ్వగలడు,' అంటూ ఇష్‌కేసి చెయ్యి అందరూ అతనివైపు చూశారు.

ఎనిమిదివందల మంది విద్యార్థులున్న ఆ స్కూలుకి నెలకి అవసరమయే కాయితాలని వాళ్లందరికీ అందించాను. ఒక కంప్యూటర్ దుకాణంలో పేజీకి రూపాయల చొప్పున చెల్లించి వాటిని లేజర్ ప్రింట్లు తీయించాను. ఒక సమోసాలూ, టీ తెచ్చిచ్చాడు.

'వీటికి ఎంత ఖర్చవుతుంది?' నిర్వాహకుల హెడ్ అడిగాడు.

'మేం లెక్కలు వేసి చూశాం. నెలకి సరాసరి ఖర్చు పదివేలుంటుంది,'

'అది మరీ ఎక్కువ. ఇది సెంట్రల్ స్కూలు, ప్రభుత్వానిది, ప్రైవేటు స్కూల్ కాదు,' అన్నాడు అదే అధికారి మళ్లీ. నోటుపుస్తకం మూసి దాన్ని నావైపుకి జరిపాడు.

నేను గుండెలనిండా ఊపిరి పీల్చుకున్నాను. ఇటువంటి పరిస్థితికి జవాబు నేను ముందే ఆలోచించి ఉంచుకున్నాను. 'సర్, కొంచెం తగ్గించుకోవచ్చు,' అన్నాను.

ఇష్ నాకు అడ్డం వచ్చి, 'ఒక విద్యార్థికి నెలకి పన్నెండు రూపాయలు. స్పోర్ట్సుకోసం, ఒక పెన్నుకి ఖర్చుపెట్టేంత కూడా ఖర్చుపెట్టకూడదని మీరు అనుకుంటున్నారా?' అన్నాడు.

టీచర్లు తమ నోటుపుస్తకాలలోంచి తలెత్తి, ఒకరికేసి ఒకరు చూసుకున్నారు.

'నిజం చెప్పాలంటే, అవును. మమ్మల్ని పరీక్షా ఫలితాలని బట్టే బేరీజు వేస్తారు. పాసయినవాళ్ల శాతం, ఫస్ట్ డివిజన్ బట్టి. మా దగ్గర ఖర్చు పెట్టేందుకున్న ఆర్థిక వనరులు తక్కువ.'

'అందరూ అలాగే ఆలోచిస్తే ఇక మనదేశంలో ఆటగాళ్లు ఎక్కణ్ణించి వస్తారు?' అన్నాడు ఇష్.

'డబ్బున్న కుటుంబాలనించి,' అంటూ హెడ్ కళ్లజోడు తీసి తాపీగా తుడవసాగాడు.

'కానీ ప్రతిభ, డబ్బున్నవాళ్లలో మాత్రమే ఉండదు కదా? మనం మిగతావాళ్లని కూడా కలుపుకోవాలి.'

'వానొస్తే మా క్లాసుగదులు కారతాయని మీకు తెలుసా?' అన్నాడు హెడ్. 'మేం మెరిసే బంతుల్నే కొనాలా, కారుతున్న గదులని మరమ్మతు చేయించుకోవాలా?' అంటూ వెళ్లిపోవడానికి ఆయన లేచి నిలబడ్డాడు.

మనసులోనే చాలాసార్లు బూతులు తిట్టుకున్నాను. కమాన్, గోవింద్! ఏమైనా చేసి ఇది చెయ్యిదాటిపోకుండా చూడు. నీకు *బిజినెస్* కావాలి, *ఏదో ఒక బిజినెస్!*

'సర్, పోనీ నెలకి ఐదువేలకి మరో ప్లాను వేస్తాం,' అన్నాను.

ఇష్ నన్ను ఊరుకోమని సైగచేస్తూ చెయ్యెత్తాడు. వాణ్ణి చంపెయ్యాలని అనిపించింది, నాకు.

ఇష్ లేచి నిలబడ్డాడు, వాడి తల హెడ్ తలంత ఎత్తుకీ లేచింది. 'మీరిక్కడ ఉన్నది ఎందుకు?' అన్నాడు ఇష్.

'పిల్లలకి చదువు చెప్పడానికి,' అన్నాడు హెడ్ తొణక్కుండా.

'మీరు చెప్పే చదువంతా, ఈ సిమెంటు గోడల మధ్య కూర్చుని వాళ్లు చదివే పుస్తకాల్లోనే ఉందంటారా? ఆటలాడడం ద్వారా నేర్చుకునే విషయాల మాటేమిటి?'

'ఏమిటీ?' అన్నాడు హెడ్.

'కూర్చోండి జితిన్, సర్. వాళ్లు చెప్పదల్చుకున్నదేమిటో విందాం,' అంది ప్రిన్సిపాల్.

ఆయన కూర్చోగానే, జితిన్ సర్ అనే ఆయన పేరుని గుర్తుంచుకున్నాను.

'మీరు మీ పిల్లలకి ఒక జట్టుగా కలిసి పనిచెయ్యడం నేర్పుతున్నారా? ఒక ల ఉద్రేకంతో సాధించడానికి ప్రయత్నించడం నేర్పుతున్నారా? వాళ్లకి క్రమశిక్షణ నేర్పుతున్నా దృష్టి ఒక విషయం మీద కేంద్రీకరించడం నేర్పుతున్నారా?' అని అడిగాడు ఇష్. నేను కాలుతొక్కి కూర్చోమని సైగ చేశాను. కానీ వాడు వినిపించుకోలేదు.

'ఏమిటి మీరు మాట్లాడుతున్నది?' అని అడిగాడు ఒక టీచర్.

'స్పోర్ట్సు వాళ్లకి ఇవన్నీ నేర్పుతాయి. ఇంకో విషయం చెప్పండి నాకు, జీవితంలో ఎక్కువ విజయాన్ని సాధిస్తారు? రసాయనశాస్త్రానికి సంబంధించిన సూత్రాలన్నీ పిల్లాడా, లేక కలిసి పనిచెయ్యడం, ఉత్సాహం, క్రమశిక్షణ, దృష్టి కేంద్రీకరించడం నేర్చు పిల్లాడా?'

'కూర్చో, బాబూ!' అంది ప్రిన్సిపాల్. ఇష్ కూర్చున్నాడు, కానీ చెప్పటం ఆపలే

'ఇంతకన్నా తక్కువ ఖర్చులో దొరికే ప్లాన్‌కి నేను ఒప్పుకోను. ఎనిమిదివందల పిల్లలు, వాళ్లని వీళ్లు రోజంతా గదుల్లో బంధించి ఉంచుదామని అనుకుంటున్నా పనికిమాలిన ఫస్ట్ డివిజన్ల వెంటపడతాంగాని, ఒక ప్లేటు సమోసాలకయ్యే డబ్బుని స్పో కోసం ఖర్చుపెట్టం!' అన్నాడు ఇష్ ప్లేట్లలో ఉన్న సమోసాలకేసి చూపిస్తూ.

టీచర్లందరూ తినడం మధ్యలో ఆపేశారు. ప్రిన్సిపాల్ మళ్లీ మాట్లాడేదాకా ఎ నోరెత్తలేదు. 'సరే, ఒక ప్రయత్నంగా పదివేలు ఖర్చుపెట్టి చూద్దాం, ఆరునెలలకి కాంట్రాక్టు ఇస్తున్నాం,' అందావిడ.

మేం లేచి నిలబడి అందరికీ షేక్‌హ్యాండిచ్చాం. ఆరుగురు బాగా చదువుకున్నా యాభైఏళ్లు పైబడ్డవాళ్లు, లేచి నిలబడి నాకు షేక్‌హ్యాండిచ్చారు. అవును, ఇప్పుడు అసలుసిసలు వ్యాపారస్తునిగా మారాను.

'ఇది ఒకవేళ విజయవంతమైతే, మీరు మా బేలాపూర్ స్కూలుకి కూడా రావ అన్నాడు అందరిలోకీ ఎక్కువ వయసున్న ఒకాయన.

'ఓ, తప్పకుండా... ఈయన మిస్టర్ భన్సాలీ, బేలాపూర్ స్కూలు హెడ్‌మాస్టర్. మమ్మల్ని కలవడానికి వచ్చాడు. ఎలాగూ వచ్చారుకదా అని మీటింగుకి వచ్చి కూర్చోమన్నా అంటూ ప్రిన్సిపాల్ ఆయన్ని పరిచయం చేసింది.

నేనాయన కార్డు తీసుకున్నాను. మాకోసం బిజినెస్ కార్డులకి ఆర్డరివ్వాలని మన గుర్తుపెట్టుకున్నాను. ఇప్పుడే ఉరకలు వేసే నా ఉత్సాహాన్ని బల్లగుద్ది ప్రదర్శించాల తరవాతకి వాయిదా వెయ్యాలా అని ఆలోచించసాగాను.

●

# పదకొండు

'గోవా, వావ్! మీ పని బావుందే!' అంది విద్య పళ్ల మధ్య పిన్నుని పట్టుకుని. తన గదిలో ఒక స్టూలుమీదెక్కి, దిల్ చాహతాహై సినిమాలోని అమీర్‌ఖాన్ పోస్టర్‌ని గోడకి అతికిస్తోంది. ఆమె ట్యూటర్‌నైన నేను, పిన్నులున్న ట్రే పట్టుకుని నిలబడ్డాను. నాకున్న హోదా, అధికారం, అంతే.

'గోవాకెళ్లాలన్నది మీ అన్నయ్య ఆలోచనే. నాకు నిజానికి పని ఆపేసి వెళ్లాలని లేదు,' అన్నాను.

'లేదు, మీకు కూడా బ్రేక్ కావాలి. భూకంపం ప్రభావాన్నించి బైటపడేందుకు అది మీకు సాయం చేస్తుంది,' అంటూ ఆమె కిందికి దిగింది.

'భూకంపం ప్రభావాన్నించి బైటపడేందుకు నాకు కావల్సినది పని. అప్పులు తీర్చేందుకు డబ్బు సంపాదించడం. ఈ ప్రయాణం వల్ల మాకు మూడువేల రూపాయలు ఖర్చవుతాయి,' అంటూ ఆమె బల్ల దగ్గరకి వచ్చాను.

ఆమె కుర్చీలో కూర్చుంది, పుస్తకం తెరిచి, పేజీలు తిప్పుతూ ఒక్కొక్క పేజీనీ అరచేత్తో చరచసాగింది.

'చదువులో ఇంకొంచెం ఆసక్తి చూపించగలవా?'

'నాకు అంత బాగా నటించడం రాదు,' అందామె.

'జోకా? అది సరే, నీ అంతట నువ్వే చదువుకుంటానన్నావుగా, కాల్క్యులస్ అధ్యాయం చదివావా? ఆ లెక్కలు చేశావా?'

'మీకు తీరిక లేదంటేనే నా అంతట నేను చదువుకున్నాను,' అంది. 'అయినా, నాకిది అర్థం కావటం లేదు. "dx" అంటాడు "dt" అంటాడు అసలు ఇదంతా ఏమిటి? నా బుర్రకేమీ ఎక్కడం లేదు. ఇన్ని సింబల్సేమిటి?' అంది.

'విద్యా, నువ్వు మెడికల్ ఎంట్రెన్స్‌కి ప్రిపేరవుతున్నావు. అలా మాట్లాడ...' వాక్యం మధ్యలోనే ఆపేశాను. కాల్క్యులస్ అధ్యాయాన్ని తెరిచాను. కొందరు పిల్లల్ని ముద్దు ఎక్కువ చేసి పాడుచేస్తారు. వాళ్లకి ప్రతిదీ వివరంగా చెప్పాల్సిందే.

'ఎలా మాట్లాడకూడదు?'

'మతిలేనిదానిలా. ఇదుగో, ఇటు ధ్యాసపెట్టు.'

'నేనేమీ మతిలేని దాన్ని కాను. మీరు గోవాకెళ్లండి, మీ బిజినెస్ వ్యవహా చూసుకోండి, డబ్బు సంపాదించండి, లెక్కలంటే చొంగకార్చనివాళ్లని అవమానిం స్నేహితులకోసం సమయాన్ని కేటాయించకండి. నా విషయం నేను చూసుకోగలను'

ఆఖర్న 'చూసుకోగలను' అనే మాట అనేప్పుడు విద్య గొంతు పెంచింది.

'ఎక్స్‌క్యూజ్‌మీ, ఏమిటి నీ సమస్య?'

'అవును కాల్‌క్యులస్ సమస్యలే. ప్లీజ్, మొదలుపెడదామా?'

గంటసేపు ఆమెకి కాల్‌క్యులస్ చెప్పాను. 'ఆఖర్న ఇచ్చిన లెక్కలు చెయ్యి. నేను మళ్లీ వచ్చేలోపల తరవాతి అధ్యాయం చదువు,' అన్నాను క్లాసు ముగిస్తూ.

ఆమె జవాబు చెప్పలేదు.

'విద్యా, ఒక్కోసారి నీచేత మాట్లాడించటానికి పన్ను పీకినంత పనవుతుందెందు

'నేనిలాగే ఉంటాను, మీకేమైనా ఇబ్బందా? అవతలి వాళ్లని పట్టించుకోకుండా హక్కు మీ ఒక్కరికే ఉందా?' అంటూ మొహాన కొట్టినట్టు జవాబు చెప్పింది. ఆమె కళ్లలో కనిపించింది. పొడవైన ఆమె వేళ్లు వణికాయి. ఆ తడి వానగా మారకముందే నిష్క్రమించవలసి వచ్చింది.

'నాలుగు రోజుల తరవాత వస్తాను,' అన్నాను తలుపుకేసి నడుస్తూ.

'నాకేం పట్టింది?' అంది వెనకనించి.

✻

'టైముకి భోంచేసి, త్వరగా పడుకో,' అన్నాడు అలీవాళ్ల నాన్న రైలుకి సిగ్నల్ పడ

తండ్రి చెప్పేది వినిపించుకునే స్థితిలో లేడు అలీ, వాడు చాలా ఉత్సా ఉరకలేస్తున్నాడు. వాడు అన్నిటికన్నా పై బెర్తు తీసుకుని, దాని మీదికి ఎక్కిపోయ ప్రయాణానికి ముందు ఎప్పుడూ చేసినట్టే ఓమీ దేవుణ్ణి ప్రార్థించాడు.

'అలీ వాళ్లమ్మ వీడి గురించి పట్టించుకోదు. వాడు నా ప్రాణం,' అన్నాడు అలీవాళ్ల ఆయన కళ్లు చెమ్మగిల్లాయి. 'ఒక్కోసారి, మళ్లీ పెళ్లి చేసుకుని ఉండకూడదని అని ఉంటుంది,' అన్నాడు.

డబ్బు, టిక్కెట్లూ ప్లాస్టిక్ కాయితంలో చుట్టి నా మేజోళ్లలో దాచిపెట్టాను. ఒక పిల్లాడినీ, మరో ఇద్దరు కొంచెం వయసున్న పిల్లలనీ వెంట పెట్టుకుని ప్రయాణం చేస్తూ ఈ బాధ్యత ఇక నాదే.

'ఫరవాలేదు, చాచా! ఇక మీరు బరోడాలో జరిగే మీ ఎలెక్షన్ ర్యాలీకి వెళ్లచ్చు,' అన్

'నిజమే. అలీని వాళ్లమ్మ దగ్గర నాలుగు రోజులు వదిలి వెళ్లే వీలు లేదు నాకు

'ఈ ఏడాది ఎన్నికల్లో నిలబడుతున్నారా?' అన్నాను మా సూట్‌కేస్‌ని కింద గొలుసుతో కట్టి తాళం వేస్తూ.

'లేదు, లేదు. పార్టీలో నాకింకా అంత అనుభవం లేదు. కానీ నేను బేల్‌రాంపూర్ ప్రత్యర్థికి సాయం చేస్తాను. అలీ బేటా! బెర్తులమీద అటూఇటూ దూకద్దు. అలీ...' రైలు వేగం అందుకునే సరికి ఇక ఆయన మాటలు వినిపించలేదు.

ఇష్ అలీ చెయ్యి పట్టి లాగి, ఒళ్లో కూర్చోపెట్టుకున్నాడు. 'సరిగ్గా బై చెప్పు!' అన్నాడు.

'ఖుదా హాఫిజ్, అబ్బా!' అన్నాడు అలీ. రైలు మరింత ఉజ్వలమైన భవిష్యత్తు వైపు వెళ్లసాగింది.

✻

'ఆర్గనైజర్లని కలవాలి మనం. పదండి లోపలికెళ్దాం,' అన్నాను. రోమాలతో నిండిన ఒక చెయ్యి నన్ను ఆపింది. విఐపి స్టాండ్ బైట ఉన్న సెక్యూరిటీ గార్డుది, ఆ చెయ్యి.

'ఇక్కడున్న ముప్పైవేలమందికీ లోపలికెళ్లాలని ఉంది. ఎవరు మీరు? ఆటోగ్రాఫుల వేట కోసం వచ్చారా?'

'అవునను,' అన్నాడు ఇష్ నాతో రహస్యంగా.

'మీ ఆఫీసర్ని పిలవండి. ఆయనతో మాట్లాడాలి నేను.'

'ఎందుకు?' అన్నాడా గార్డు.

నేనొక కార్డు తీసి అతని మొహం ముందు ఆడించాను. దానిమీద, 'జుబీన్ సింగ్, ఛైర్‌మెన్, విల్సన్ స్పోర్ట్స్,' పండిట్‌జీ ఎప్పుడో ఒకసారి భారతదేశంలోని స్పోర్ట్సు కంపెనీలలో కల్లా పెద్ద కంపెనీ ఛైర్‌మన్‌ని కలిశాడు. ఆయన పెట్టెలో పడి ఉన్న ఆ కార్డుని నేను అడిగి తీసుకున్నాను.

'విల్సన్ స్పోర్ట్స్ కంపెనీ యజమానిని నేను. ఏవో కొన్ని వ్యాపార విషయాలలో వాళ్లతో ఒడంబడికల గురించి మట్లాడాలని వచ్చాను. ఇక నాతో సహకరిస్తారా, లేక...'

సెక్యూరిటీ గార్డుకి చెమటలు పట్టేశాయి. తన మేనేజర్‌ని పిలిచాడు. అతనిక్కూడా మళ్లీ అదే కథ చెప్పాను. అతను అందరికన్నా పై అధికారిని పిలిచాడు. ఆయన సూటులో వచ్చాడు. పది కోట్ల రూపాయల బిజినెస్ ఆర్డర్ల గురించి ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతున్నట్టు నటించాను. అయినా అతనికి నమ్మకం కలగలేదు. మరొక ఫోన్‌కాల్‌ని గుజరాతీలో మాట్లాడి ముగించేసరికి అతని మొహం కాస్త మెత్తబడింది.

'గుజరాతీలా?' అన్నాడు.

నేనతనికేసి కళ్లార్పకుండా చూస్తూ, ఏం జవాబు చెపితే బావుంటుందా అని ఆలోచించ సాగాను. భారతదేశంలో మీరు ఫలానా ప్రాంతం వారని తెలిస్తే అవతలి వ్యక్తి మిమ్మల్ని ఇష్టపడతాడా, ద్వేషిస్తాడా అనే విషయం మీకు ఎప్పుడూ తెలీదు.

'అవును,' అన్నాను కొంచెం జాగ్రత్త పడుతూ.

'ఓ! ఎలా ఉన్నారు?' అని గుజరాతీలో అడిగాడు. మనదేశంలో ఇన్ని ప్రాంతీయ

సంఘాలు ఉన్నందుకు దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి! 'ఇప్పుడే అహ్మదాబాద్ వస్తున్నాను,' అన్నాను.

'మరి ముందుగా చెప్పకుండా ఎందుకొచ్చారు?' అన్నాడు.

'మ్యాచ్ చూడటానికి వచ్చాను. ఆస్ట్రేలియన్ల ఆట చూశాక మా వస్తువులని అమ్మేందు బ్రాండ్ అంబాసిడర్ దొరుకుతారేమో చూద్దామని వచ్చాను.'

'ఆస్ట్రేలియన్లెందుకు? ఇండియన్లనే తీసుకోవచ్చుగా?'

పూర్తిగా అసంబద్ధమైన ప్రశ్న, కానీ దానివల్ల అతనికి మా మాటల్లో నమ్మ పెరుగుతోందని తెలిసింది. 'భారత్ జట్టుకి డబ్బు చెల్లించగల స్థోమత మాకు లేదు. ఆటగాళ్లు చాలా ఖరీదైన వాళ్లు. ఇక బాగా ఆడలేనివాళ్లు... సరే, ఒక విషయం నాకు చెప్ప అజిత్ అగర్కర్ సమర్థించిన బ్యాట్‌ని మీరు కొంటారా?'

గార్డు నిలువుగా తలాడించాడు. తన చెవికి వేలాడుతున్న మైక్రోఫోన్‌లో ఎవరి మాట్లాడి, మావైపు తిరిగాడు.

'మీలో ఒకరు ఇక్కడ మాతో ఉండండి,' అన్నాడు.

'అతనుంటాడు,' అన్నాను ఓమీని చూపిస్తూ.

'ఒక గార్డు మీ వెంట వస్తాడు. మరి ఈ పిల్లాడో? వీడు కూడా మీతో వెళ్లాలా?'

'ఆఁ, తప్పకుండా. వీడు కూడా మా ప్రచారంలో భాగస్తుడే. అన్నట్టు, మా థీమ్, స్టూడెంటు.'

గేట్లు కిర్రుమంటూ తెరుచుకున్నాయి. గార్డులు మమ్మల్ని చాలా మొరటుగా, చూసి, లోపలికి తీసుకెళ్లారు. చివరికి మేం ఆటగాళ్లుండే ఆవరణలో అడుగుపెట్టాం. ఎర్రటి ఫైబర్‌గ్లాస్ సీట్ల మధ్యనించి నడిచివెళ్లి, ఖాళీగా ఉన్న ఒక వరసలో కూర్చున్నా స్టేడియంలో మేం కూర్చున్న చోటు నుంచి అంతా చాలా చక్కగా కనిపిస్తుంది. ఇండి ఇన్నింగ్స్ అయిపోయాక మేం అక్కడికి చేరుకున్నాం. ఇప్పుడిక ఆస్ట్రేలియా బ్యాట్ చేస్తు క్రీజ్‌లో ఉండే ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ని వదిలేస్తే, మిగతా ఆటగాళ్లందరూ స్టాండ్స్‌లో ఉంటా

'ఓమీకి ఏం పరవాలేదా?' అని గుసగుసలాడాడు ఇష్.

పరవాలేదని తలాడించాను.

'ఆస్ట్రేలియన్ జట్టు వచ్చేదాకా మేం వేచి చూస్తాం, సరేనా?' అన్నాను సెక్యూ గార్డుతో. అతనికి మళ్లీ ఎక్కడ అనుమానం వస్తుందోనని నా భయం. అతను తలాడించాడు.

'మీరు గుజరాత్ నుంచేనా?' అని అడిగాడు ఇష్.

'కాదు,' అన్నాడు గార్డు. అతను కోపంగా కనిపించాడు, ఎవరో గుజరాతీ తనని ప్రేమించి మోసం చేసినట్టు!

'ఏయ్, నెమ్మదిగా వెనక్కి తిరిగి, ఐదో వరసలో ఎవరున్నారో చూడు,' అన్నాడు ఇష్.

నేను తిరిగి చూశాను. ఒక సిక్కు యువకుడు ముదురు ఎరుపు రంగు టర్బన్ చుట్టుకుని, భారత్ జట్టు దుస్తులు వేసుకుని కనిపించాడు.

'శరణ్‌దీప్ సింగ్, పన్నెండోవాడు. త్వరలో అతను కూడా జట్టులో చేరతాడు. వెళ్లి అతనికి షేక్‌హ్యాండివ్వనా?'

'పిచ్చివేషాలెయ్యక. నువ్వు వాళ్లంటే పడిచస్తావని ఏమాత్రం అనుమానం వచ్చినా, మనని ఇక్కణ్ణించి తన్ని పంపిస్తారు,' అన్నాను.

'నేనది తీసుకోవచ్చా?' అన్నాడు అలీ, వెయిటర్లు కూల్‌డ్రింకులు ట్రేలలో పెట్టుకుని వరసలమధ్య నడవటం చూసి.

'రెండువందల కోట్ల కంపెనీకి యజమానిలా నటించు, వెళ్లు అలీ, వెళ్లి తెచ్చుకో,' అన్నాను.

మరుక్షణం మేం పెద్దగ్లాసుల నిండా ఫాంటాని తాగుతూ కూర్చున్నాం. స్పాన్సర్లున్నంత కాలం మనకి మంచిదే!

మా స్టాండులో గుసగుసలు మొదలయాయి. పసుపురంగు దుస్తులు వేసుకున్న ఆటగాళ్లు డ్రస్సింగ్‌రూమ్‌లోంచి బైటికి రావటంతో అందరూ వెనక్కి తిరిగి చూడసాగారు. ఆస్ట్రేలియన్ జట్టుని చూడగానే ఇష్ నాచేతిని గట్టిగా పట్టుకున్నాడు. వాళ్లు వచ్చి మాకు రెండు వరసలు ముందున్న సీట్లలో కూర్చున్నారు.

'అదుగో అతనే స్టీవ్ వా, ఆస్ట్రేలియన్ కెప్టెన్,' అన్నాడు ఇష్ నా చెవిలో రహస్యంగా. వాడి మాటల్లో నాకు వాడి గుండెచప్పుడు వినిపించింది.

నేను తలాడించి గుండెలనిండా ఊపిరి పీల్చుకున్నాను. అవును, అందరూ అక్కడే ఉన్నారు - బేవన్, లేమన్, సైమండ్స్, చివరికి మెక్‌గ్రాత్ కూడా. కానీ మేమిక్కడికి వచ్చింది వాళ్లపట్ల విపరీతమైన అభిమానంతో, ఆస్ట్రేలియన్ జట్టులో ఎవరెవరు ఆడుతున్నారని తెలుసు కోడానికి కాదు. మేమిక్కడికి ఒక పనిమీద వచ్చాం.

'ఇష్ భయ్యా! అదుగో అక్కడ పాంటింగ్ ప్యాడ్స్ కట్టుకుని ఉన్నాడు. ఇక తరవాత బ్యాట్ చెయ్యబోయేది అతనే,' అలీ అరిచిన అరుపు ప్రశాంతంగా ఉండేందుకు నేను చేసే ప్రయత్నాన్ని చెడగొట్టింది.

కొందరు మాకేసి చూశారు, కానీ అలీ మరీ చిన్నపిల్లవాడవడంతో, పట్టించుకోలేదు. వివిఐపీలకి ఆటగాళ్ల వెంటే ఉండాలని ఎంత కోరిక ఉన్నా, వాళ్లెప్పుడూ స్టార్‌ప్లేయర్సని చూసి కేకలు పెట్టరు.

ఒక తెల్ల యువకుడు వచ్చి మా ముందు సీట్లో కూర్చున్నాడు. అతన్ని నేను గుర్తు

పట్టలేదు. అతను ఆస్ట్రేలియన్ జట్టు వేసుకునే షర్టూ, ఖాకీ నిక్కరూ వేసుకున్నాడు. ఉంగ జుట్టూ, నీలం రంగు కళ్లతో ఉన్న అతనికి ఇరవైఏళ్లకన్నా ఎక్కువుండవు.

ఆడమ్ గిల్‌క్రిస్ట్ సిక్సర్ కొట్టేసరికి విఐపీలు చప్పట్లు కొట్టారు. మామూలు కూర్చున్నచోట దుఃఖంతో కూడిన నిశ్శబ్దం. ఇష్ బౌలర్‌ని శాపనార్థాలు పెట్టాలనుకున్నా కానీ వివేకం అడ్డురావడంతో ఊరుకున్నాడు.

ఆస్ట్రేలియన్ జట్టు ఆ సిక్సర్‌కి హోరెత్తిపోయారు. మాముందు కూర్చున్న ఉంగ జుట్టున్న కుర్రాడు పిడికిళ్లు బిగించి గాలిలో గుద్దాడు.

అలీ మూడోగ్లాసు ఫాంటా తాగేశాడు.

'వెళ్లి మాట్లాడు. నా పని నేను చేసేశాను,' అంటూ ఇష్‌ని పురికొల్పాను.

'కొన్ని ఓవర్లు అవనీ, మ్యాచ్ ఊపందుకోనీ,' అన్నాడు ఇష్.

ఆస్ట్రేలియా మొదటి వికెట్టుని కోల్పోయింది. హేడెన్ డెబ్భై పరుగుల స్కోరు ఔటయాడు. విఐపీ సీట్లలోని వాళ్లు చాలా మర్యాదగా చప్పట్లు కొట్టారు. పాంటింగ్ క్రీ వెళ్తుంటే మిగతా ఆటగాళ్లు అతన్ని ఉత్సాహపరిచారు. మూడు బంతుల తరవాత పాంటి శ్రీనాథ్ ఔట్ చేశాడు.

ఇక ఇష్ ఆనందం పట్టలేకపోయాడు, 'యెస్! గో, శ్రీనాథ్, గో!' అంటూ అరిచాడు. కుర్చీమీదికెక్కి నుంచోకుండా నేను వాడిని ఆపాను. ఈరోజుల్లో తక్కువజాతివాళ్లు స్టాండ్లలో కూర్చోవడం వాళ్లకి చాలా ఇబ్బందికరంగా ఉందన్నట్టు, కొందరు మొ చిట్లించారు. బేవన్ ఆసరికే ప్యాడ్లు కట్టుకుని సిద్ధంగా ఉన్నాడు, బ్యాట్ చెయ్యడా మైదానంలోకి నడిచాడు. ఉంగరాల జుట్టబ్బాయి ఇష్‌కేసి చూసేందుకు వెనక్కి తిరిగా

'గో, ఇండియా, గో! మనం ఈ పని చెయ్యగలం, సిరీస్‌ని గెలవగలం. ఇప్పటికే 2- ఉన్నాం,' ఇష్ తనకు తను చెప్పుకున్నాడు.

ఉంగరాల జుట్టబ్బాయి మాకేసి చూడడంతో ఇష్ సర్దుకున్నాడు.

'పరవాలేదు, మేట్. నువ్వలా అనడం న్యాయమే,' అన్నాడు ఆ అబ్బాయి.

'సారీ, మేం...' అన్నాను.

'అది ఒకవేళ నా జట్టే అయుంటే నేనూ మీరు చేసిన పనే చేసేవాణ్ణి,' అన్నాడు ఉంగ జుట్టబ్బాయి.

మాట్లాడేందుకు మాకొక అవకాశం చిక్కింది. ఒకవేళ ఇతను ఆ జట్టులో ఆటగాడెవరికైనా తమ్ముడై ఉంటాడేమో.

నేను ఇష్‌ని మోచేత్తో పొడిచాను.

'హాయ్, నాపేరు ఇషాన్! మేం గుజరాత్‌లోని అహ్మదాబాద్ నించి వచ్చాం. ఇతని జుబీన, విల్సన్‌స్పోర్ట్స్ యజమాని. ఇక ఈ కుర్రాడిపేరు అలీ,' అన్నాడు ఇష్.

'చాలా సంతోషం. హాయ్, నా పేరు ఫ్రెడ్. ఫ్రెడ్‌లీ.'

'మీరు కూడా జట్టులో ఆడుతున్నారా?' ఫ్రెడ్‌ని అడిగాను.

'ప్రస్తుతం కాదు, వెన్నెముక సమస్య. కానీ, ఏడాది క్రితం ఆస్ట్రేలియా జట్టుతోబాటు ఆడాను.'

'బ్యాట్స్‌మాన్‌గానా?'

'బౌలర్‌ని, పేస్ బౌలర్‌ని,' అన్నాడు ఫ్రెడ్.

'ఫ్రెడ్, మీతో కొంచెం మాట్లాడాలి. ఇదుగో, ఈ కుర్రాడి గురించి. చాలా అవసరంగా మీతో మాట్లాడాలి,' అన్నాడు ఇష్. ఉత్సాహంవల్ల వాడు ఊపిరికూడా సరిగ్గా పీల్చుకోలేక పోతున్నాడు.

'తప్పకుండా, మేట్! నేను మీపక్కకి వస్తాను, అంటూ ఒక దూకుదూకి, ఇష్ పక్క సీట్లో కూర్చున్నాడు.

ఒక తెల్లవాడు మాపక్కన కూర్చోవడం చూసి సెక్యూరిటీ గార్డు కొంచెం తెరిపిన పడ్డాడు. అంటే, మేం ముఖ్యమైన వాళ్లమేనని అతని ఉద్దేశం అయి ఉంటుంది!

ఇష్ గంటసేపట్లో తన కథ చెప్పి ముగించాడు.

'ఈ కుర్రాడిని పరీక్షించి చూడమంటారా? మేట్, మీరు వీడిని మీ సెలెక్టర్లకి చూపించక పోయారా?'

'నా మాట నమ్మండి, ఇండియన్ సెలెక్టర్లు తమ పని సరిగ్గా చెయ్యగలిగి ఉంటే, మా దేశ జనాభాలో ఐదోవంతు ఉన్న ఒక దేశంతో మేము అన్ని మ్యాచ్‌లు ఓడిపోం. మిమ్మల్ని తక్కువచేసి మాట్లాడుతున్నానని అనుకోవద్దు.'

'మా ఆటగాళ్లని ఓడించడం కష్టం. దానికి అనేక కారణాలున్నాయి,' అన్నాడు ఫ్రెడ్ నెమ్మదిగా.

'ఆఁ, అందుకే మీరు ఈ కుర్రాడి ఆట చూడాలని నేను కోరుకుంటున్నాను. దాదాపు ఏడాదిగా వీడికి ఆట నేర్పిస్తున్నాను, ఇంకా నేర్పిస్తూనే ఉంటాను. మేం ఇరవైనాలుగ్గంటలు ప్రయాణం చేసి, మీ జట్టులో ఎవరో ఒకర్ని కలవాలని, ఇక్కడికి వచ్చాం. ఎందుకంటే మాకు మీమీద నమ్మకం ఉంది.'

'కానీ దానివల్ల మీకేం లాభం. ఈ కుర్రాడు బాగా ఆడుతున్నాడని నేను చెపితే దానివల్ల మీకేం ఒరుగుతుంది?'

'ఈ కుర్రాడిలో గొప్ప ప్రపంచస్థాయి ఆటగాడు కాగల నేర్పు ఉందని మీరు చెపితే, నేను వీడిని అక్కడిదాకా తీసుకెళ్లేందుకు నా జీవితాన్ని ధారపోస్తాను. ప్లీజ్, వీడికి కొన్ని బాల్స్ బౌల్ చెయ్యండి.'

'మేట్! అడిగినవాడికల్లా నేనలా బౌల్ చెయ్యడం మొదలుపెడితే...'

'మిమ్మల్ని బతిమాలుకుంటున్నాను, ఫ్రెడ్. మనిద్దరం ఆటగాళ్లం. పోనీ ఒక ఆటగాడు పెద్ద ఆటగాడిని అడుగుతున్నాడని అనుకోండి.'

ఫ్రెడ్ తన నీలికళ్లతో ఇష్‌కేసి కళ్లార్పకుండా చూశాడు.

'నేను మా జిల్లా తరపున ఆడినవాడినే. మరింత ముందుకి పోవటానికి నాకెవ్వ దారిచూపేవారు దొరకలేదు. నేను నా చదువు పాడుచేసుకున్నాను, తలిదండ్రులతో పోట్లా ఈ ఆటకోసం నా ఉద్యోగాన్ని వదులుకున్నాను. ఈ ఆటే నాకు సర్వస్వం. మీ దగ్గరకి వాళ్ళందరూ నాలాగే ఉండరు,' అన్నాడు ఇష్.

ఆ మాటవిని ఫ్రెడ్ నవ్వాడు. 'మేట్, మీ ఇండియన్లు ఇలా ఆవేశాన్ని ప్రదర్శించట మంచి నేర్పుగలవారు. నా మాట నమ్మండి, నేను కూడా ఈ ఆట కోసం ఎన్నిటినో వదు కోవలసి వచ్చింది.'

'అయితే ఒప్పుకున్నట్టేనా?'

'నాలుగే నాలుగు బంతులు వేస్తాను, అంతే. మ్యాచ్ అయిపోయాక. ఈ చుట్టు ఉండండి,' అని ఫ్రెడ్ మళ్లీ ఒక్క ఉదుటున తన సీట్‌లోకి వెళ్లిపోయాడు. 'ఆస్ట్రేలియా గెలవా అనుకోండి, అప్పుడే నేనిచ్చిన మాటని నిలబెట్టుకునే మంచి మూడ్‌లో ఉంటాను,' అన్నా అక్కణ్ణించి.

ఇష్ చిరునవ్వు మాయమైంది. 'నేనా పని చెయ్యలేను. భారత్ ఓడిపోవాలని కోరుకోను

'ఊరికే అన్నాను, మేట్! మీరు చాలా సులభంగా ఆవేశపడిపోతారు. కానీ మేం ఓట బాగా తట్టుకుంటాం,' అంటూ ఫ్రెడ్ కన్నుగీటాడు.

ఆస్ట్రేలియన్లు మాట్లాడే భాషలో సగం పైగా నాకు అర్థమే కాదు, అయినా మేం చిరు నవ్వాం.

'మా స్నేహితుణ్ణి పిలవండి, మాకు అతని అవసరం ఉంది,' అన్నాను గార్డుతో దృఢంగా.

రెండునిమిషాల్లో ఓమీ మాతోవచ్చి చేరాడు. వాడికి విపరీతమైన దాహం లాగు వస్తూనే అలీ చేతిలోని డ్రింకుని లాక్కున్నాడు.

'ఏం చేసున్నార్రా మీరు? రెండుగంటల్నించీ మీకోసం చూస్తున్నాను!'

'స్నేహితులని సంపాదించుకుంటున్నాం,' అన్నాను ఫ్రెడ్‌ని చూసి చిరునవ్వు నవ్వు ఆస్ట్రేలియా ఒక బౌండరీ కొట్టి నాలుగు పరుగులు చేసింది.

ఆస్ట్రేలియా మ్యాచ్ గెలిచింది, కానీ బాధపడేందుకు ఇష్‌కి టైం లేదు. వాడు అలీకి స్నే కట్టడంలో ఉన్నాడు.

ఆట అయిపోయాక జరిగే కార్యక్రమం అయిపోయేదాకా ఆగి, అరగంట తరవాత మైదానంలోకి వచ్చాం.

'అతను బంతిని వేగంగా వేసే పేస్ బౌలర్. నీకు హెల్మెట్ కావాలా?' అని అడిగాడు ఇష్ అలీని.

అలీ అక్కర్లేదని తల అడ్డంగా ఆడించాడు.

'పెట్టుకో,' అంటూ ఇష్ అలీ తలకి హెల్మెట్ తగిలించాడు.

'రెడీయా, మేట్?' అన్నాడు ఫ్రెడ్ ఆ చివర్నించి.

అలీ తల నిలువుగా ఆడించాడు. ఇష్ వికెట్ కీపర్ స్థానంలో నిల్చబడ్డాడు. ఫ్రెడ్ భయంకరంగా మొహంపెట్టి, పది అడుగుల దూరంనించి పరిగెత్తాడు. బంతి అలీ పక్కనించి వేగంగా వెళ్లింది. ఇష్ వెనక్కి పరిగెత్తి దాన్ని పట్టుకున్నాడు.

'ప్రతిభా?' అని నాతో అని ఫ్రెడ్ మళ్లీ బౌల్ చెయ్యటానికి సిద్ధం కాసాగాడు.

'ఏయ్, ఏమైంది అలీ?' అన్నాడు ఇష్.

'నాకు కనిపించటం లేదు. బంతి తెల్లరంగులో ఉంది. పైగా ఈ విదేశీ మనిషి తన మొహం భయంకరంగా పెడుతున్నాడు.'

'మొహాన్ని పట్టించుకోకు. బంతిని చూడు,' అన్నాడు ఇష్ హెల్మెట్‌ని తీసేస్తూ. ఓమీ పరిగెత్తివెళ్లి వెనకాల ఉన్న నల్లటి తెరని సరిగ్గా సర్దాడు.

ఫ్రెడ్ మళ్లీ బంతిని పర్ఫెక్ట్‌గా వేశాడు. ఈసారి అలీ దాన్ని కొట్టాడు. బ్యాట్ బంతిని నలభైఐదు డిగ్రీల కోణంలో పక్కకి కొట్టింది. బంతి మరీ పైకి పోలేదు గాని, బౌండరీలైను దాటేవరకూ నేలని తాకలేదు, ఆరుపరుగులు, సిక్సర్!

'బ్లడీ హెల్! అదెలా వీలయింది?' అన్నాడు ఫ్రెడ్.

'ఇంకో రెండుసార్లు బౌల్ చెయ్యాలి,' అన్నాను. ఫ్రెడ్ మనసులో ఎటువంటి ఆలోచనలు సుళ్లు తిరుగుతున్నాయో నేను గ్రహించాను. తననెవరో కాళ్లకింద తొక్కి, ముక్కముక్కలు చేసి, మట్టికరిపించినట్టు అనిపిస్తూ ఉండాలి, అదీ ఒక వేలెడంత చిన్నవెధవ!

ఫ్రెడ్ వేసిన మూడో బాల్‌ని అలీ నాలుగు పరుగులకి బౌండరీ వరకూ కొట్టాడు, ఆఖరి బంతిని మళ్లీ సిక్సర్ కొట్టాడు. ఇప్పుడు ఫ్రెడ్ మొహం భయంకరంగా ఉండడం మానేసి, అక్కడ అవమానం చోటు చేసుకుంది. అతను ఎన్నిసార్లు 'మేట్!' అని అన్నా అతని గొంతులో ప్రశాంతత మాయమై ఆందోళన కనిపించసాగింది. క్రికెట్టు గురించి ఇన్నాళ్లూ అతనికున్న నమ్మకాలన్నిటినీ ఎవరో కుదిపేసినట్టు తయారైంది అతని వాలకం.

'అలా ఎలా కొట్టాడు?' అని గొణిగాడు ఫ్రెడ్, తన ఉంగరాల జుట్టుని పీక్కుంటూ.

మేం అలీకేసి చూశాం. వాడు నేలమీద కూలబడి తలపట్టుకు కూర్చునున్నాడు.

'ఏరా, నీకేమీ కాలేదు కదా?' అన్నాడు ఇష్. అలీ ఆ ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు.

'ఏమైంది?' అన్నాడు ఫ్రెడ్.

'మరీ ఎక్కువ ధ్యాసపెట్టి ఆడినప్పుడు వాడు ఇలాగే నీరసపడిపోతాడు. కొన్ని పెద్ద కొట్టాక మళ్లీ బలం పుంజుకోవాల్సిన అవసరం పడుతుంది వాడికి. మా ఊళ్లో వాడికి ఒక ఇన్నింగ్స్ ఆడటం నేర్పాను, కానీ ఇవాళ...'

'ఒత్తిడివల్ల, మేట్! అంతదూరంనించి ప్రయాణం చేసి రావటం, ఆ తరవాత భయంకరమైన తెల్లశాల్తీని వాడిమీదికి వదలటం...' అన్నాడు ఫ్రెడ్.

'వాడు ఇలాటివాటిని ఎదుర్కోవాలి,' అన్నాడు ఇష్, ఒంగి అలీకి కట్టిన ప్యాడ్స్ విప్పు

'అవును. కానీ నిలబడి ఆడే శక్తీ, శిక్షణ అవసరం.'

'మీరు అలా అనుకుంటున్నారా?'

'ఫ్రెడ్ తీర్పు అదే!'

'ఏయ్, మీరు కాసేపు ఇక్కడే ఉంటారా? నేనొక ఫోన్ చెయ్యాలి,' అని ఫ్రెడ్ దూ వెళ్లి తన సెల్‌ఫోన్‌లో ఏదో నెంబరు డయల్ చేయసాగాడు. అతనేం మాట్లాడుతున్నాడో తెలీలేదు, కానీ పదినిమిషాలపాటు చాలా ఉద్వేగంగా ఎవరితోనో మాట్లాడి, మళ్లీ దగ్గరకొచ్చాడు.

'థాంక్స్, ఫ్రెడ్,' అన్నాడు ఇష్. ఇష్ మొహంలో గర్వం కనిపించింది నాకు.

'బావుందర్రా! ఈ కుర్రాణ్ణి మీరు ఆస్ట్రేలియాకి తీసుకొచ్చి, కొన్నాళ్లు అక్కడ ఉంచకూడ అక్కడే ఉంటూ నా అకాడెమీలో ప్రాక్టీసు చెయ్యొచ్చే!' ఆస్ట్రేలియాకి వెళ్లడం, ఆటో నవరంగపురాకి వెళ్లినంత సులభమైనట్టు మమ్మల్ని ఆహ్వానించాడు, ఫ్రెడ్.

'నిజంగానా?' అన్నాడు ఇష్.

అవునవును, అనుకున్నాను. గోవాకి సెకెండ్‌క్లాసులో రావడానికే ఉన్నద ఊడ్చాల్సొచ్చింది. డబ్బు ఆదా చేసేందుకు ఆ రోజు రాత్రే వెనక్కెళ్లిపోతున్నాం. అయినా ఇష్‌కి ఆస్ట్రేలియాకి వెళ్లాలనుంది, పాపం!

'మేం రాలేము ఫ్రెడ్,' అంటూ జోక్యం కలిగించుకున్నాను.

'ఎందుకని?' అని అడిగాడు ఫ్రెడ్.

'అంత డబ్బు మా దగ్గర లేదు. క్రికెట్ కంపెనీకి నేను యజమానిని కాను.'

'ఏమిటీ?'

'నేనొక చిన్న క్రికెట్టు దుకాణం నడుపుతున్నాను. మీ దగ్గరకి రావడంకోసం అప్పు చెప్పాం.'

వాతావరణంలో ఒత్తిడి తలెత్తింది.

'ఓ మై గాడ్!' అని నవ్వి, 'ఏం మనుషులయ్యా మీరు! చాలా పెద్ద సాహసమే. అయినా మీ ఇండియన్ ఆటగాళ్లలా నేను కూడా డబ్బున్నవాడినేం కాదు. అందుకే మీరు చేసిన

నా అభ్యంతరమేమీ లేదు. కానీ పట్టుబడితే మీరు పెద్ద చిక్కుల్లో ఇరుక్కుని ఉండేవాళ్లు' అన్నాడు ఫ్రెడ్.

'అందరికన్నా మెరుగైన ఆటగాళ్లు అలీ ఆటని పరీక్షించాలని నాకు చాలా ఉబలాటంగా ఉంది,' అన్నాడు ఇష్.

'అయితే వాడిని ఆస్ట్రేలియాకి తీసుకురండి. నేను రేపు మీదేశం వదిలి వెళ్లిపోతున్నాను. మీ బిజినెస్ ఎంత పెద్దది?'

'లేదు, అది కాస్త చిన్నదే. ప్లేన్ టికెట్లు చాలా ఖరీదు,' అన్నాడు ఇష్.

'ఊఁ! నా ఒకప్పటి గర్ల్‌ఫ్రెండు క్వాంటాస్‌లో పనిచేస్తోంది. ప్రయత్నం చేసి చూస్తాను,' అన్నాడు మేం సెలవు తీసుకుని వెనక్కి తిరగ్గానే. 'ఇష్, అలీ మట్టుకే వస్తారు కదా?' అని అడిగాడు మళ్లీ.

'అవును, అంతే,' అన్నాను వెంటనే.

'లేదు, మేం భాగస్వాములం ఫ్రెడ్. వస్తే అందరం వస్తాం లేకపోతే లేదు. మాకు నాలుగు టికెట్లు కావాలి,' అన్నాడు ఇష్.

'ఒక్క క్షణం ఉండండి,' అంటూ మళ్లీ దూరంగా వెళ్లి ఫోన్‌లో మాట్లాడాడు.

'సరే, నాలుగు టిక్కెట్లు ఇప్పించగలను,' అన్నాడు మా దగ్గరకొస్తూ.

'వావ్! చూశావా, అలీ! ఇదంతా నీవల్లే,' అని ఆనందంతో అరిచాడు ఇష్.

అలీ చిరునవ్వు నవ్వాడు.

'కానీ జూలై అయితే బావుంటుంది. అప్పుడు ఆస్ట్రేలియాలో చలిగా ఉంటుంది. టికెట్లు చవగ్గా దొరుకుతాయి,' అన్నాడు ఫ్రెడ్.

'జూలై అయితే బాగానే ఉంటుంది. వేసవి సెలవుల్లో అయితే రాలేం. అప్పుడే మా వస్తువులు బాగా అమ్ముడుపోయేది,' అన్నాను.

టిక్కెట్లకే కాక పాస్‌పోర్టులకీ, వీసాలకీ, ఇక ప్రయాణ ఖర్చులకీ డబ్బు కావాలని లెక్కలు వేశాను. అంత డబ్బు ఆదా చెయ్యడానికి సమయం కావాలి. నేనాపని చెయ్యాల్సిన అవసరం లేదు గాని, ఎవరికైనా అంతర్జాతీయంగా పైకి వెళ్లే అవకాశాలు ఎప్పుడు పడితే అప్పుడు రావు.

●

# పన్నెండు

'పనికిరాని సామాను కొంత యిక్కడుంది. అయినా యిది మీ షాపుకు ఒక మంచి కింద పనికొస్తుంది,' అన్నాడు మామ. శిథిలావస్థలో ఉన్న ఒక గోడౌన్ తలుపులు తె

కొన్ని సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారి వెలుతురు గదిలోకి వచ్చి బలహీనమైన రెండు ఎలుకలు తమ కాళ్లతో అటూయిటూ పరిగెత్తాయి. ఖాళీ గోనె ఇటుకకుప్పలు, తాపీ సామానుల మధ్యనుంచి తోవ చేసుకుంటూ మేం ముందుకు నడి

'ఇదంతా సర్దడానికి కొన్ని వారాలు పడుతుంది, ఓమీ! మనకు సీలింగ్‌మీద అటు కావాలి,' అన్నాను.

'ఇది పదిహేను బై పదిహేను. చాలామంచి సైజు,' అన్నాడు మామ.

'మామా, దీనికి అద్దె ఎంతని అనుకుంటున్నారు?' అన్నాను.

హోల్‌సేల్ బిజినెస్ చెయ్యాలని నిర్ణయించాను. ఇటీవల జరుగుతూన్న క్రికెట్ మూలాన వస్తువులకు గిరాకీ బాగా పెరగబోతుందని నాకు నిశ్చయంగా తెలుసు. వస్తు క్రెడిట్‌మీద దొరికినంతకాలం నేను డబ్బు బాగా చేసుకోగలను.

'ఏమిటా వెధవమాటలు? తండ్రి, కొడుకు దగ్గర అద్దె వసూలు చెయ్యడు,' అన్నా మామ.

అలాటి దయాదాక్షిణ్యాలంటే నాకసహ్యం. దుకాణం అద్దెలో గోడౌన్ అద్దె వుంటుందని నేను అంచనా వేశాను. చిల్లర వ్యాపారానికి అనువుగా ఆ గోడౌన్‌కు సరైన భాగం లేదు.

'ఇక కొడుకుల విషయం మాటల్లోకి వచ్చాక గుర్తొచ్చింది, మీరంతా యిక్కా అబ్బాయిని కలుసుకోవాలి,' అంటూ మామ బిగ్గరగా అరిచాడు. 'ధీరజ్! ధీరజ్!' ధీరజ్ పధ్నాలుగేళ్ల కొడుకు, ఆలయం ఆవరణలోంచి పరుగెత్తుకుంటూ వచ్చాడు. వాడు స్పైడర్‌మ్యాన్ టీ-షర్ట్, జీన్స్‌కీ, వాడి చేతిలోవున్న పళ్లెంలోని సిందూరం, కాషాయ పలుచని ముద్దకీ మధ్యనున్న తేడా కొట్టొచ్చినట్టు కనిపించింది.

'బాబా, యిక్కడున్నావా నువ్వు? నన్ను బొట్టు పెట్టనీయ్,' అన్నాడు ధీరజ్. ధీరజ్ నుదుటిమీద బొట్టు పెట్టాడు.'

'ఇదుగో మీ అన్నల్ని కలుసుకో,' అన్నాడు మామ. 'గోవింద్, ఇషాన్...యిక మన

'హాయ్,' అన్నాను.

'క్రికెట్ షాపు ఓనర్లు – నాకు క్రికెట్ అంటే భలే యిష్టం,' అన్నాడా కుర్రాడు. వాడి గొంతు బాల్యదశనించి యిప్పుడే కౌమారదశకి మారుతోంది.

'ఎంతో చిన్నవాడు వయస్సులో, అయినా స్కూలయాక నా ఉద్యమంలో నాకెంతో సాయపడుతూంటాడు,' అన్నాడు మామ, అతని గొంతులో గర్వం తొణికిసలాడింది. 'ఇప్పటికే అయోధ్యకు రెండుసార్లు వెళ్లివచ్చాడు...ఒరే నాయనా! మీ అన్నలకి కూడా బొట్టుపెట్టు.'

ధీరజ్ మా నుదుటిమీద కూడా తిలకం దిద్దాడు. 'నేను పూజ చెయ్యాలి. ఇష్ భయ్యా, ఏదో ఒక రోజు నువ్వు నాకు క్రికెట్ చిట్కాలు నేర్పాలి.' అన్నాడు.

'అలాగే, యిక నువ్వెళ్లు,' అన్నాడు మామ.

మేము గోడౌన్ బయటకి వచ్చాం. మామ తలుపేశాడు.

'పరిస్థితి ఎలావుంది మామా? నా అవసరం ఉందా నీకు?' అడిగాడు ఓమీ.

'ఎలక్షన్లకు యింకా ఆరునెలల సమయం వుంది. ఒకటిరెండునెలల్లో రాజకీయ ప్రదర్శనలు మొదలవుతాయి. పరేఖ్ గారికి నేను నా పనిని ఎంత బాగా చేయగలనో చూపించాలి.'

నేను పది, వందరూపాయల నోట్లని తీసి మామ చేతిలో ఉంచాను.

'గోడౌన్ తాలూకా అద్దె మామా!' అన్నాను.

'వదిలేయకూడదూ?' అన్నాడతను.

'వద్దనకు మామా, నేనిప్పటికే నీకు రుణపడి ఉన్నాను. వ్యాపారం బాగానే సాగుతోంది. మేం మీ బాకీ కూడా త్వరలోనే చెల్లిస్తాం,' అన్నాను.

*

'హలో, పండిట్‌జీ! నా మాటలు మీకు వినిపిస్తున్నాయా?' అన్నాను. గోడౌను తెరిచిన నెల తర్వాత పండిట్‌జీ దగ్గరనుంచి నాకు ఫోన్ వచ్చింది. గుడిగంటలు మోగుతుండటం వల్ల మాట్లాడటం కష్టమయింది. ఫోన్‌లైను ఘోరంగా వుండటంవల్ల ఆయన గొంతు వినడానికి నా చెవులు రిక్కించవలసి వచ్చింది.

'నా దగ్గర సామాను చాలా పడి వుంది, గోవింద్. మా అమ్మాయిల పెళ్లిళ్లు చేద్దామను కుంటున్నాను. మా కాశ్మీరుకు వెనక్కి వెళ్లిపోవాలనుంది.'

'నాకు తెలుసు పండిట్‌జీ' అన్నాను. ఇదే కథను ఆయన నాతో డజనుసార్లు చెప్పాడు.

'అవును, కాని పోయినవారం ఒక మంచి కుటుంబం మా యింటికి వచ్చింది. వాళ్లకి యిద్దరు కొడుకులు, యిద్దరూ లండన్‌లో వుంటున్నారు. మా యిద్దరమ్మాయిలను కోడళ్లుగా చేసుకోవాలని వాళ్లకి వుంది. ఎంత వేగం వీలైతే అంత వేగంగా పెళ్లి ఏర్పాట్లు చేయ అనుకుంటున్నారు.'

'ఇద్దరిపెళ్లిళ్లు ఒకేసారా? ఒకే ఫంక్షన్‌లోనా?'

'ఔను. డబ్బు ఎంత ఆదా అవుతుందో ఊహించు. కాని ఫంక్షన్ ఒకటే అయిన వాళ్లు దాన్ని ఘనంగా చెయ్యమంటున్నారు. నేను నా గోడౌన్‌ను అమ్మేశాను. కాని నా సామానులు కొనేవాడు కావాలి.'

'మీ దగ్గరున్న సామాను ఎంత వుంటుంది?'

'దాని అమ్మకంధర రెండులక్షలు, అందులో నీలాటి చిల్లర వర్తకులు మినహాయింపుగా తీసుకుంటే దానికితోడు నేనో పదిశాతం యిద్దామనుకుంటున్నా దాన్ని అసలు ధర లక్షానలభైవేలు.'

'లక్షకి నేను తీసుకుంటాను,' అన్నాను ఏదో ఆవేశంలో. ఇష్, ఓమీ నాకేసి చూశారు - నేను మరొక పిచ్చి ప్రణాళిక ఏదో వేస్తున్నట్టు.

'దాని ధర లక్షానలభై, మరి, నువ్వేమో దాన్ని నష్టానికి యిప్పుడు నన్ను అమ్మమంట

'నేను మొత్తం సామాను కొంటున్నానుగా!'

'వచ్చేనెలకల్లా నాకు డబ్బియ్యి, లక్షాపదివేలిచ్చి తీసుకో,' అన్నాడు పండిట్‌జీ

'నేనన్నది లక్ష. అంతకు ఎక్కువిచ్చేది లేదు,' అన్నాను దృఢమైన గొంతుతో.

'సరే, సామాను ఎప్పుడు తీసుకెళ్తావు? నాదగ్గర గోడౌన్ కొన్నవాడు వెంటే చెయ్యమంటున్నాడు,' అన్నాడు పండిట్‌జీ.

'ఇవాళే' అన్నాను.

ఇష్, ఓమీలతో ఆ డీల్ గురించి నేను తర్వాత చెప్పాక, వాళ్ల నుదుళ్లమీద ముడతలు పడటం కనిపించింది. నాకీ వ్యాపారంలో బంగారంగని కనిపించింది. జరిగిన సీరీస్‌లో భారత్ బాగా ఆడింది. కొద్దివారాల్లో వేసవిసెలవులు ప్రారంభ బోతున్నాయి. ఆ సరుకునంతా నేను అమ్మగలిగితే, నా డబ్బును నేను రెట్టింపు చేసుకో

'నువ్వేం చేస్తున్నావో నీకు తెలిసే చేస్తున్నావనుకుంటాను,' అన్నాడు ఇష్, నాకేసి చూస్తూ.

నేను వాడికేసి చూశాను. గతంలో నేను తీసుకున్న రిస్క్‌లవల్ల వాడు అయినా, ఏ రిస్క్‌లూ తీసుకోకుండా బిజినెస్ చెయ్యడం వీలు కాదు.

'ఔను. నాకు తెలుసు. నామీద నీకు నమ్మకం ఉంది కదా?'

'అందులో సందేహం లేదు,' అన్నాడు వాడు. 'కాని ఆయన కూతురు దాటిపోయింది.'

'ఏమిటీ?' అన్నాను అర్థంకాక.

'ఆమెమీద నీకు మోజు ఉండేది కదా,' నాకు గుర్తుచేశాడు ఇష్.

'అదా!' అంటూ చూపు తప్పించా

ప్పీ, అని మనస్సులో అనుకున్నాను.

*

తర్వాతి మూడునెలల్లో మా వ్యాపారం బ్రహ్మాండంగా పుంజుకుంది. ఇండియాలోని ప్రతీ కుర్రాడు మే, జూన్‌లో క్రికెట్ ఆడతాడు. భారత్-ఆస్ట్రేలియా క్రికెట్ సిరీస్ చరిత్రాత్మకం అని నిపుణులు ఘోషించారు. నిజానికి మ్యాచ్‌లన్నీ పరీక్షల సమయంలో జరిగాయి. అయితే ఒక్క సెలవుల్లో మాత్రం అణిచిఉంచిన క్రికెట్ ఆవేశం బయటకు తన్నుకొచ్చింది.

'హర్భజన్ బంతిని యిలాగే పట్టుకుంటాడు కదూ?' అన్నాడు ఒక ఏడేళ్ల కుర్రాడు క్రికెట్ బంతిని తన చిన్న పిడికిలిలో యిరికిస్తూ.

'లక్ష్మణ్‌ది నాది ఒకే రకం బ్యాటింగ్ పద్ధతి,' అన్నాడు మరో అబ్బాయి పార్కులో.

గుడిలోని మా షాపుకు వచ్చే కస్టమర్ల సంఖ్య మూడింతలైంది. మా హోల్‌సేల్ బిజినెస్ మరింత బాగా పెరిగింది. చిల్లర వర్తకులు మా దగ్గరకు రావటం మాననేలేదు.

'ఏమిటి? పండిట్‌జీ వెనక్కి కాశ్మీరు వెళ్లిపోతున్నారా?' ఏమైతేనేం, మా సిటీమాల్ స్పోర్ట్స్ షాపుకు ఓ రెండుపెట్టెలు బంతులు పంపించండి,' అన్నాడు ఒకడు.

'పండిట్‌జీ బిజినెస్‌ని నేను తీసుకున్నాను. మమ్మల్ని అడగండి, రెండుగంటల్లో డెలివరీ చెయ్యగలం,' శాటిలైట్‌లోని ఒక పెద్ద దుకాణాదారుతో అన్నాను.

'వీల్లేదు. నగదిస్తేనే వీలవుతుంది. అహ్మదాబాద్‌లో నాణ్యమైన సరుకులేదు. మీకిప్పుడు కావాలంటే నగదు యిప్పుడే చెల్లించాలి,' అప్పు పెట్టమని అడిగిన వాడితో అన్నాను.

నేను డబ్బు లెక్కలు చూసుకున్నాను. ఓమీ సరుకులను పంపేవాడు. ఇష్ దుకాణం చూసుకునేవాడు. స్కూళ్లు తెరిచాక, నెలనెలా సరుకులు అందజేసే పనికూడా వాడే చేసేవాడు. ఇప్పుడు మేం నాలుగు స్కూళ్లకు క్రికెట్ సామాన్లు సప్లై చేస్తున్నాం. ఒక్క జాతీయ సెలవుదినం, ఆగస్టు పదిహేనున మాత్రం కాస్త ప్రశాంతంగా మా దుకాణంలో గడపగలిగాం.

'మనం గాలిపటాలు కూడా షాపులో ఉంచాల్సింది. ఒక్కసారి ఆకాశంకేసి చూడండి... ఎంతో సులభంగా డబ్బు సంపాదించగలిగే వాళ్లం,' అన్నాను డబ్బు లెక్కపెడుతూ.

'ఆ అకౌంట్లు కాస్త వేగంగా పూర్తిచెయ్యి,' అన్నాడు ఓమీ. 'మామ మనని నాలుగుకల్లా అక్కడ ఉండమన్నాడు.'

మామ తన ర్యాలీని స్వాతంత్ర్యదినం రోజున ఏర్పాటుచేశాడు, అలీవాళ్ల నాన్న కూడా వాళ్ల పార్టీ అభ్యర్థి ఉపన్యాసం అదేరోజు ఏర్పాటు చేశాడు. అంతేకాదు, ఆ రెండు రాజకీయ సభలు ఒకేచోట ఏర్పాటుచేయబడ్డాయి - నానాపార్కుకు రెండు చివర్లలో, ఎదురెదురుగా.

'మనం నాలుగుకల్లా అక్కడికి చేరుకుంటాం. అయితే గతనాలుగునెలల్లో మనకు లాభం ఎంతొచ్చిందో ఊహించగలరా?' అంటూ యిద్దరికేసి చూశాను.

ఇద్దరూ భుజాలెగరేసారు.

'డెబ్బైవేలు,' అన్నాను.

'ఏమిటీ డెబ్బై...' అడిగాడు ఇష్.

'ఔను. అందులో నలభైవేలు అప్పులు తీర్చడానికి సరిపోతుంది. మిగిలిన ముప్పై మనవి,' అంటూ ఒక్కొక్క నోట్లకట్ట చెరొకరికీ యిచ్చాను.

'ఎవరికి ఎంత యివ్వాలో నిర్ణయించేది ఎవరు?' అడిగాడు ఇష్.

'నేనే! ఏం ఏదైనా సమస్యా?' అన్నాను. తర్వాత నాకనిపించింది, నేను నా సమాధాన కాస్తా తీవ్రంగా చెప్పానని.

'లేదు... అయితే మనకింకా అప్పు ఎంత ఉంది?'

'ఇంకా ఇరవై వేలు, వడ్డీతో కలుపుకుంటే. ఈ సంవత్సరం ఆఖరుకల్లా చెల్లించెయ్యగలం,' అని అంటూ ఇనప్పెట్టె తాళం వేశాను. తాళం చెవిని నా జే వేసుకున్నాను. గోడౌన్‌లోని స్టాకు లెక్కపెట్టడం కోసం లేచినిల్చున్నాను.

'ఏయ్ గోవింద్!' అంటూ ఇష్ నా చెయ్యి పట్టుకుని గుంజాడు.

'ఏమిటి?'

'ఆస్ట్రేలియా' అన్నాడు వాడు.

'కమాన్, దీన్ని గురించి మనం చర్చించాం కదా. ఔను, మనం ఫ్రెడ్‌ను కలుసుకో బాగా జరిగింది. అలీ బాగా ఆడుతున్నాడు... మన వీసాలకు ఒక్కొక్కరికీ మూడు ఖర్చవుతుంది.'

'ఫ్రెడ్ మనకి టిక్కట్లు యిస్తున్నాడు,' అన్నాడు ఇష్.

'అయినా మనం చాలా ఖర్చు పెట్టాల్సి వుంది. తలా ఒక్కోరికీ కనీసం పది ఖర్చుంటుందని నా అంచనా. మన నలుగురికీ కలిపి నలభైవేలు కావాలి,' అన్నాను. నా కూడా వెళ్లాలనే వుంది, కాని ఈ పనికిమాలిన పిక్నిక్ కోసం అంత డబ్బు ఖర్చు పెట్టాలని లే

'ఇదుగో నా పది,' అన్నాడు ఇష్ తన నోట్ల కట్టను నావేపు విసిరేస్తూ. 'ఆస్ట్రేలియా నా చందా.'

నేను ఇష్ వేపూ ఓమీ వేపూ చూశాను. వీళ్లిద్దరూ పిచ్చివాళ్లు, పిచ్చిమారాజులు.

'ఈ డబ్బుని తీసుకెళ్లి మీ నాన్నకి యియ్యి. అదీ నువ్వు చెయ్యాల్సింది.'

'నన్ను తిట్టడానికి మరో కారణం దొరుకుతుంది మా నాన్నకి,' అన్నాడు ఇష్

'ఇదుగో యిది నాది,' అంటూ ఓమీ తన నోట్లకట్ట కూడా నా చేతిలో పడేశాడు.

'కమాన్ ఓమీ,' అన్నాను.

'నేను డబ్బుతో [illegible] నాకు పూజారి అవాలనిలేదు. నా జీవితానికి యిది చాలు.'

'సరే, అయితే దానిని మనం బిజినెస్‌కోసం దాచుకుందాం, యింకా...' మధ్యలోనే వెంటనే అడ్డుకున్నారు నన్ను.

'లేదు, ఈ డబ్బు ఆస్ట్రేలియా కోసమే!'

'సరిగ్గా మన వ్యాపారం పుంజుకుంటున్న సమయంలో!..సరే అయితే,' అన్నాను. నా నోట్లకట్ట కూడా తీసి పక్కన పెట్టాను.

'సరే, యిప్పుడు మన దగ్గర ముప్పైవేలు చేరాయి. ఇక మనం చెల్లించాల్సిన అప్పును ప్రస్తుతం చెల్లించకుండా ఉంటే సరి.'

'అది వీలవదు ఇష్. అప్పు చెల్లించాల్సిందే.'

'సరే, మనం చెల్లిస్తాం - కాని తర్వాత,' అన్నాడు ఇష్.

'ఇష్, నీకు అర్థం కావటంలేదు. ఇంకేవైనా ఖర్చులు మనం అనుకున్నదానికన్నా ఎక్కువైతే?'

'మనం ఎంత- తక్కువ వీలైతే అంత తక్కువ ఖర్చు పెడదాం. మనతో కావలసినన్ని దేపలాలు, ఖాకరాలు అక్కడ తినడానికి తీసుకెళ్దాం. ఫ్రెడ్ ఏమో మనం ఉండేందుకు ఏర్పాట్లు చేస్తాడు. కాస్త ఆలోచించవోయ్, ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు,' అన్నాడు ఇష్.

నేను నిట్టూరుస్తూ కూర్చున్నాను. ఆర్థికవిషయాలమీద ఎటువంటి అవగాహనా లేని నా భాగస్వాములిద్దరూ నాకేసి, పీచుమిఠాయికోసం ఎదురుచూసే పిల్లల్లా. చూశారు.

'సరే అయితే.. ఆ ట్రావెల్ ఏజెంట్ వెధవ ఎవడు? ముందు వాడితో నన్ను బేరమాడనీ!' అన్నాను.

'అదీ అలా అను..ఇక మనం వెళ్తున్నాం,' అన్నాడు ఇష్ ఏజెంట్ నంబరు డయల్ చేస్తూ.

'ఒక వారానికే. బిజినెస్ అంతకన్నా ఎక్కువరోజులు వదిలి వెళ్లలేను, అక్కడున్న ప్రతీరోజూ మన ఖర్చులు విపరీతంగా వుంటాయి,' అని అంటూ ఫోను అందుకున్నాను.

ఓమీ ఫోన్ కనెక్షన్ తీసేశాడు.

'తర్వాత...ముందు మనం నానాపార్కుకి వెళ్దాం,' అన్నాడు ఓమీ.

*

'రెండుసార్లు... అయోధ్య స్థలంలో వాళ్లు రెండుసార్లు తవ్వకాలు జరిపారు,' అంటూ హమ తన రెండువేళ్లు పైకెత్తాడు.

అతని గొంతు ప్రతిధ్వనించింది - లౌడ్‌స్పీకర్ల నాణ్యత దరిద్రంగా ఉండటంవల్ల, అంతేకాని ఆయన మాటల ప్రభావం వల్ల మాత్రం కాదు. మొదటివరస చివర్లో నేనూ, ఇష్

కూర్చున్నాం. వేదికమీద మధ్యలో ఓమీ నిల్చున్నాడు. పార్టీ బ్యాడ్జ్ పెట్టుకుని తనక ప్రాముఖ్యత ఉన్నట్టు అనుకుంటున్నాడు వాడు. నిజానికి వాడికున్న హోదా ఒక పనికు స్టేజీమీద కూర్చున్న ప్రతీవాళ్లకీ మినరల్‌వాటర్ బాటిల్స్ అందించటం వాడి బాధ్యత ఒకటి.

మామ బ్రహ్మాండమైన పబ్లిసిటీ యిచ్చాడు. రెండువందలమంది హాజరయ్యారు. అ చుట్టుపక్కలనుంచి అంతమంది రావడం గొప్పే మరి. హస్‌ముఖ్‌గారు రాష్ట్ర రాజకీయ ఒక తలపండిన నేత, చాలాకాలంగా పరేఖ్‌గారి సహచరుడు. స్టేజీ మధ్యలో అ కూర్చున్నాడు. హస్‌ముఖ్‌గారు మాట్లాడేముందు తనకు దొరికిన ఐదునిమిషాల 'మైకు కీర్తి మామ ఆనందంగా ఓలలాడుతున్నాడు.

'చాలాకాలం క్రితం 1978లోనే ఏయస్ఐ, ప్రభుత్వం యొక్క విభాగమే, అ మందిరం ఉండేదన్న సాక్ష్యాధారాలను కనుగొంది. కాని మన ప్రభుత్వం సర్వధర్మ సమాన అంటూ దానిని దాచిపెట్టింది. తర్వాత 1992లో మన ప్రియమైన కరసేవకులు అక్క కట్టడాన్ని పడగొట్టడానికి ముందంజ వేయాల్సి వచ్చింది. అప్పుడు అక్కడ వాళ్ల దొరికింది.'

ఇష్ తన మెటికలు విరుచుకున్నాడు - మామ మాటల మధ్య విరామం యిస్తున్న

'వాళ్లకి హరి-విష్ణు ఉన్న శిలాశాసనం దొరికింది. ఎటువంటి సందేహానికి తావీయకు ప్రాచీనకాలంలో అక్కడ ఒక ఆలయం ఉందన్న విషయాన్ని అది నిరూపించింది. కాని సెక్యు పార్టీ ఆ విషయాన్ని కూడా తొక్కిపెట్టింది. వాళ్లు కరసేవకులని తమ లక్ష్యం చేసుకున్నా వాళ్లని విధ్వంసకులుగా చూపారు. మరి దొరికిన సాక్ష్యాధారాల సంగతేమిటి? ఒక హిందు భారతదేశంలో న్యాయం కావాలని కోరవచ్చా కోరకూడదా? ఇక మనం ఎక్కడికి పోవా అమెరికాకా?'

మామ స్టేజీ దిగుతుంటే ప్రతి ఒక్కరూ చప్పట్లు కొట్టారు. పార్టీ అభ్యర్థి అయ్యే లక్ష మామకున్నట్టు నాకనిపించింది.

హస్‌ముఖ్‌గారు మైకు దగ్గరకొచ్చారు. ప్రతి ఒక్కరినీ తన కళ్లు మూసుకొమ్మనీ, గాయ మంత్రాన్ని మూడుసార్లు జపించమనీ ఆయన అభ్యర్థించాడు. అదెప్పుడూ పనిచేస్తుంది. అంతా అందులో మునిగిపోయారు. నోరువిప్పి ఒక్కమాట మాట్లాడకముందే హస్ గారంటే జనం ఎంతో యిష్టపడ్డారు.

ఓమీ వేదిక క్రిందికి దిగి నా దగ్గరకొచ్చాడు. 'గోవింద్! మామ నిన్ను అలీవాళ్ల ర్యాలీకి వెళ్లి అక్కడి సమాచారం తెలుసుకుని రమ్మంటున్నాడు... ఇష్, నువ్వొకసారి వెనకవేపుకొస్తావా? స్నాక్స్ పంచిపెట్టాలి.'

'నేనెందుకు?' అడిగాను అయోమయంగా.

'మామకి సాయం చేస్తానని అన్నావు, గుర్తుందా?' అన్నాడు ఓమీ, వాడు పెట్టు సిల్కు బ్యాడ్జ్ గాలికి అటూ యిటూ కదులుతుండగా.

నేను [illegible] కాషాయరంగు తక్కువ, తెలుపురంగు ఎక్కువ.

'గుజరాత్, మేధావులుండే రాష్ట్రం,' అలీవాళ్లనాన్న మాట్లాడుతున్నాడు. 'వాళ్లకి తెలుసు రాజకీయాలు, మతం వేరువేరని.'

చివరి వరసలో కూర్చుని అక్కడున్న జనంవేపు చూశాను. మామ ర్యాలీలో హిందువులు నూరుశాతం ఉంటే, యిక్కడ మాత్రం వివిధ మతాలవాళ్లు ఎందరో ఉన్నారు. మామ అన్నట్టు సెక్యులర్‌పార్టీ ముస్లిం పక్షపాతి అయితే, మరి యింతమంది హిందువులు యిక్కడెందుకు కూర్చున్నట్టు?

'మనం ప్రార్థించే దేవుళ్లు వాళ్ల కాలంలో రాజకీయాలకి దూరంగా ఉండేవారు. మనం నిజంగా మన దేవుళ్లని అనుసరించాలనుకుంటే, మనంకూడా మన మతాన్ని రాజకీయాల్లోంచి విడదీయాలి,' అన్నాడు అలీవాళ్లనాన్న.

'మీరు పార్టీ సభ్యులా?' ఎవరో నన్నడిగారు. నేను తల అడ్డంగా ఆడించాను. అతనొక హిందువని అనుకున్నాను.

'మరి మీరు?' అడిగాను.

'ఔను...కొన్ని తరాలుగా!' జవాబిచ్చాడతను.

అలీవాళ్లనాన్న ప్రధాన అభ్యర్థి, గులాం జియాన్‌ని వేదికపైకి ఆహ్వానించాడు.

ఆ వృద్ధనేత మాట్లాడ్డం మొదలుపెట్టగానే, ఉన్నట్టుండి మైకులు మూగవోయాయి, ఫ్యానులు తిరగడం ఆగిపోయింది. గుంపులో గుసగుసలు ప్రారంభమయ్యాయి. కరెంటు పోయిందా? లేదు, ఎందుకంటే సభవాళ్లకి జనరేటర్లు ఉన్నాయి.

'ఇదో విద్రోహచర్య..హిందూపార్టీ చేసింది,' జనంలోంచి ఎవరో అరిచారు. అంతటా టెన్షన్ నిండిపోయింది. హిందూ ర్యాలీ మీద దాడిచెయ్యాలని అక్కడి జనం మాట్లాడుకోసాగారు.

'వాళ్లకు మనం ఓ గుణపాఠం నేర్పాలి,' ఒక కండలు తిరిగిన వస్తాదు తన కుర్చీని పైకెత్తి పట్టుకుని ఒక గుంపుతో బైలుదేరాడు. వెనక్కి పరుగెత్తి మామకి ముందుగా వార్నింగ్ యిద్దామా అని నాకు అనిపించింది.

'కరెంటు వచ్చేసింది. లేడీస్ అండ్ జెంటిల్మన్, ప్లీజ్ కూర్చోండి,' అలీవాళ్లనాన్న వేదిక మధ్యకి వచ్చి రెండుచేతులూ జోడించాడు. ఫ్యాన్లు మళ్లీ గిర్రుమని తిరగటం మొదలెట్టాయి.

రాజీపడ్డాక చింపాంజీలు ముద్దుపెట్టుకోవడం నాకు జ్ఞాపకం వచ్చింది. అయితే యిక్కడ మాత్రం ముద్దులు లేవు. కరెంటు పోయిన ప్రతీసారీ విసరడానికి కుర్చీలు మాత్రం ఉన్నాయి.

నేను బైటికి నడిచాను. ట్రావెల్ ఏజంట్‌కు ఫోన్ చేశాను. 'మేము నాలుగు పాస్‌పోర్టులకు అప్లై చేద్దామనుకుంటున్నాం, ఆస్ట్రేలియాకు మాకు వీసాలు కావాలి. ఏదో నోటికొచ్చినంత డబ్బు యిమ్మని మాత్రం అడగొద్దు.'

దగ్గరకొచ్చాడు. 'గోవింద్ భాయ్, ఏమిటి యిలా వచ్చారు? రండి..రండి.'

'మీరు బాగా మాట్లాడారు...ఇష్, అలీను ఆస్ట్రేలియా తీసుకెళ్లాలని అనుకుంటున్న సంగతి మీకు తెలుసుకదా?' అడిగాను.

'ఆఁ అతను నాతో అన్నాడు. దేవుడు చల్లగా చూస్తే, మీరంతా వెళ్తారు. రోజు కనీసం పదిసార్లు అలీ, ఇషాన్‌భాయి పేరు తలుచుకుంటుంటాడు. అప్పుడప్పుడు నా అనిపిస్తూంటుంది - వాడికి నాకన్నా ఇషాన్ భాయియే నాన్నగా ఆదుకుంటున్నాడని. గ్నా ఆస్ట్రేలియా... నేను వాడికి దేనికీ అడ్డుచెప్పను. అన్నట్టు ఇషాన్ ఎక్కడా కనిపించడేం?'

'మరి ఓమీ. ఇషాన్...'

'మరో ర్యాలీలో ఉన్నారు, అంతేకదా! దాని గురించి ఆలోచించవద్దు. నేనర్థం చేసుకో గలను.. మీ యిష్టం.'

'నేనో వ్యాపారస్తుడిని. రాజకీయాల్లో నాకు ఆసక్తి లేదు,' అన్నాను. 'సరే, యిక నేను వెళ్తాను.'

ఆయన నాతో పాటు నడిచాడు. 'నేను మీతో వస్తాను, ఇషాన్ భాయిని కలుసుకు 'హలో' చెప్తాను.'

తను మామ తాలూకా ర్యాలీకి రావడం ఒక ఘోరమైన ఆలోచన అని అతనితో చెప్పాల అనుకున్నాను. ఆయనకి రాజకీయాలు వ్యావృత్తి కావచ్చు, కాని మామకు మాత్రం అవి జన మరణాలతో సమానం! మామ తాలూకు ర్యాలీవైపు వెళ్తూ మౌనంగా ఉండిపోయా హస్‌ముఖ్‌గారింకా మైకు ముందే ఉన్నారు, చేతులు అదేపనిగా ఊపుతూ. 'మీ గుండెలమీ చేతులుంచండి. హిందువులుగా అన్యాయం జరుగుతున్నట్టు మీరు భావించటంలేదా? కొ వేల సంవత్సరాల క్రితమే ఉత్కృష్టమైన సంస్కృతి, పరిపాలనారంగం మనదైనప్పుడు మరిప్పుడెందుకు కాదు?'

మామ వేదికమీదనుంచి మమ్మల్ని చూసి, మావేపు వేలు చూపించాడు. అక్కడున్న గుంపులోని కొంతమంది జనం నన్ను, అలీవాళ్ల నాన్నను చూశారు.

'ఏయ్, ఎవరది?' ఒక పార్టీ కార్యకర్త అడిగాడు.

అక్కడి గుంపు మమ్మల్ని వెక్కిరిస్తూ అరిచింది.

అలీవాళ్లనాన్నకున్న గడ్డం అక్కడ పూర్తిగా వింతగా కనిపించింది.

'ఇక్కడనుంచి పోరా, దేశద్రోహీ,' అన్నాడు గుంపులోని ఒక వ్యక్తి.

'మనం వీడికో గుణపాఠం నేర్పాలి,' అన్నాడు మరొకడు.

హస్‌ముఖ్‌గారు మాట్లాడటం ఆపేశారు. అదృష్టవశాత్తూ అతను మౌనం వహించాడు

అలీ వాళ్ల అబ్బా, మామకు హస్‌ముఖ్‌గారికి చెయ్యి ఊపాడు.

ఓమీ పరిగెత్తుకుంటూ నాదగ్గరకొచ్చి నా చెయ్యి పట్టుకున్నాడు. 'ఇక్కడ మా కొంపేం ముంచుతున్నావ్? గూఢచారి పని చెయ్యమని నిన్నక్కడకి పంపిస్తే, నువ్వు మరో గూఢచారిని వెనక్కి తీసుకొస్తావా?'

అలీవాళ్లనాన్న ఓమీ అన్నది విన్నాడు. నాకేసి చూశాడు. నేను తలాడించాను. తనకు అంతా తెలుసన్నట్లు నవ్వి, వెళ్లిపోవడానికి వెనక్కి తిరిగాడు.

'దీన్ని గురించి నేనెలాటి భయాలూ పెట్టుకోను,' అంటూ వెనక్కి తిరిగి గట్టిగా అరిచాను. ఆయనకది వినిపించి ఉండదని అనుమానం కలిగింది.

●

# పదమూడు

'మొదట గోవా, యిప్పుడు ఆస్ట్రేలియా! మీరేం వ్యాపారం చేస్తుంటారు?' అంది విద్య. ఆమె కళ్లు కొత్త రూపాయి నాణాలంత పెద్దవిగా ఉన్నాయి.

'ఇష్ మళ్లీ ఉత్తరం రాశాక ఫ్రెడ్ తన మాట నిలబెట్టుకున్నాడు. పోస్టు ద్వారా టిక్కెట్లు వచ్చాయి,' అన్నాను. మా క్లాసు అయిపోయింది. మేం ఆస్ట్రేలియా వెళ్లడం గురించి ఆమెకు చెప్పాలనుకున్నాను.

'అయితే అలా వెళ్తున్న యిద్దరు ఎవరు?' అందామె.

'ఇద్దరు కాదు, నలుగురు. అలీ, మేం ముగ్గురం వెళ్తున్నాం,' అన్నాను.

'అదృష్టవంతులు,' అంటూ ఆమె నవ్వింది.

అందుకే పదిరోజులకని నేను వెళ్తున్నాను కానీ, నీ పుస్తకాలు కాదు. విద్యా, నా స్టూడెంట్లు అందరూ బాగా చదువుకుంటున్నారు. నువ్వు నన్ను నిరాశపరచకు.'

'మీరు కూడా నన్ను నిరాశపరచొద్దు,' అందామె.

'ఎలా?'

'సరే, దానిని మరిచిపొండి. ఇంతకీ ఆస్ట్రేలియాలో మీరు వెళ్తున్నది ఎక్కడికి?'

'సిడ్నీ. ఫ్రెడ్ అక్కడే ఉంటాడు. అతను నడుపుతున్న అకాడెమీలో అలీ ఓ వారంపాటు ప్రాక్టీసు చేస్తాడు. మీ అన్నయ్య ఏదైనా చెయ్యదలచుకుంటే, దానికోసం ఎంత దూరమైనా వెళ్తాడు.'

'నాలాగకాదు. నేనే విషయంమీదా దృష్టి ఉంచలేను. మెడికల్ ఎంట్రన్సు పాసవనని నాకనిపిస్తోంది. నేను కాలేజీలో చేరినా కూడా యీ నరకంలాంటి యింట్లో యిలాగే గడుపుతాను. ఆ తర్వాత గుజరాత్‌లోని ఏ వెనకబడ్డ ప్రాంతంలోనో మరో నరకంలాంటి కొంపలో ఉంటున్నవాడితో నా పెళ్లి జరిపిస్తారు.'

'గుజరాతేం వెనకబడలేదు,' ఎదురుజవాబిచ్చాను.

'బహుశా నేను మరీ ముందున్నానేమో!'

మా యిద్దరు కళ్లు మళ్లీ కలుసుకున్నాయి. తలపొగరు చూపించటానికి ప్రవేశపరీక్ష ఏదైనా ఉంటే అందులో విద్య తప్పకుండా 'టాప్'లో ఉంటుంది. తన సైజు పుస్తకాన్ని తెరిచాను.

'చదువుకోవటం ఎందుకింత బోరింగ్‌గా ఉంటుందో? జీవితంలో ఏదో అవటంకోసం, మనం ఎందుకు మనకి అయిష్టమైనది మరేదో చెయ్యటం?'

'విద్యా, మాట్లాడకు. కావాలంటే లెక్కలకు సంబంధించినవి ఏవైనా అడుగు,' అంటూ వెళ్లడానికి లేచి నిల్చున్నాను.

'ఆస్ట్రేలియానుంచి నాకోసం ఏమైనా తీసుకొస్తారా?'

'మీ అన్నయ్యని అడుగు, నీకేం కావాలంటే అది వాడు తీసుకొస్తాడు.' పుస్తకాలని మళ్లీ దొంతరగా పెట్టేశాను. అనవసరమైన ఖర్చులని నేను పెట్టే ప్రసక్తే లేదు.

'అసలింతకీ, మేమో టైట్ బడ్జెట్ మీదున్నాం,' వివరించాను.

ఆమె తలూపింది తనకంతా అర్థమైనట్టు. 'నన్ను మీరు మిస్ అవుతారుకదూ?'

నేను నేలచూపులు చూస్తూ ఉండిపోయాను.

'మీరు ఎంతమందిని మిస్ అవచ్చో, దానికి కూడా మీ దగ్గర బడ్జెట్ ఉందా?' అడిగిందామె.

'విద్యా, నువ్వు నీ లెక్కలు చెయ్యి. నీ పనిమీద ధ్యాస ఉంచు,' అని అక్కడినించి వెళ్లిపోయాను.

*

'మీరంతా బాగా అలసిపోయారా లేక ప్రాక్టీసుకు వద్దామనుకుంటున్నారా?' విమానాశ్రయంలో ఫ్రెడ్ మాకు స్వాగతం పలుకుతూ అన్న మొట్టమొదటి మాటలివి.

'నా పడక ఎక్కడ?' అని నేను అడగాలని అనుకున్నాను.

అహ్మదాబాద్ నుంచి ముంబైకి రాత్రి బయలుదేరే రైలు అందుకున్నాం, సింగపూర్ మీదుగా పధ్నాలుగు గంటలు ప్రయాణం చేసి సిడ్నీ వెళ్లే విమానాన్ని ఎక్కడం కోసం మరో ఆరుగంటలు ఆగాల్సి వచ్చింది. బాగా యిరుకుగా ఉన్న పరిసరాలలో ముప్పైఆరుగంటల ప్రయాణం చేశాక, వెంటనే నిద్రపోవాలనిపించింది.

'ఓహ్, అయినే సరిగ్గా ప్రాక్టీసువేళకి మేం చేరుకున్నామన్నమాట!' అన్నాడు ఇష్. సిడ్నీ వీధులని కారు కిటికీలోంచి చూస్తూ. పొద్దున్న ఏడుగంటలకల్లా పేవ్‌మెంట్లన్నీ జాగర్స్‌తో నిండిపోయాయి. పిక్చర్ పోస్టుకార్డుల్లా అందంగా కనిపిస్తున్న కాఫీషాపుల్లో నోరూరించే పదార్థాలు కనిపిస్తున్నాయి.

ఖాకరాలున్న నా బ్యాగ్‌ను చేతితో తట్టాను. ఈ పట్టణంలో కేకులు కొనే స్థోమత మాకు లేదు.

'పొద్దున్న అకాడమీ మైదానానికి నేను వెళ్తాను,' అన్నాడు ఫ్రెడ్ కారు వేగాన్ని పెంచుతూ. 'మిమ్మల్నందరినీ ఒక హాస్టల్లో ఉంచుతాను. ఓ చిన్న కునుకు తీయండి. సాయంకాలం ప్రాక్టీసుకి మిమ్మల్ని తీసుకెళ్లడానికి ఫిలిప్ వస్తాడు.'

*

'ఓయ్ కుర్రాళ్లూ! ఈ అబ్బాయి పేరు అలీ, వీడొక బ్యాట్స్‌మాన్,' ప్రాక్టీసుకోసం వచ్చిన మిగిలిన ఆటగాళ్లతో ఫ్రెడ్ అన్నాడు. ఫిలిప్ కాక, లావుగా వస్తాదులా ఉన్న పీటర్, కళ్లద్దాలు పెట్టుకున్న స్టీవ్ అని పిలవబడే స్పిన్నర్ అక్కడ ఉన్నారు. మిగిలిన వాళ్ల పేర్లు వెంటనే మరిచిపోయాను నేను.

'ఐదురౌండ్లు ప్రతీఒక్కరూ... బౌండరీలైనుకు దగ్గరగా, నో షార్ట్‌కట్స్,' అంటూ ఫ్రెడ్ అరిచాడు.

ఆస్ట్రేలియాలో మేము మొదటి రెండుగంటలు చేసిన ప్రాక్టీసు మా ప్రాణాలు తీసింది. అకాడెమీ మైదానంలో మేం చేసిన ఐదురౌండ్లూ నానాపార్కులోని ఇరవై రౌండ్లకు, బ్యాంక్ ఆవరణలోని ఏభైరౌండ్లకు సమానం. పరుగెత్తడం అయాక ఎన్నో దండీలు బస్కీలు, కసరత్తులు చేశాం. ముగ్గురు పర్సనల్ శిక్షకులు ఒక్కొక్కరు ఐదుగురు విద్యార్థులను పర్యవేక్షించారు. మొదటిసారి నేను బాధతో మూలిగినప్పుడు, ఒకడు పరుగెత్తుకుంటూ నాదగ్గరకొచ్చాడు. తర్వాతిసారి, 'డ్రామా ఆపేయ్, మేట్' అని అన్నాడు.

ప్రాక్టీసులో మా సహనాన్ని పరీక్షించాక, మేమంతా పిచ్ దగ్గరకి చేరుకున్నాం. నేను క్రికెట్ ఆటగాడిని కానని వాళ్లతో అన్నాను, కాని నన్నొదిలిపెట్టలేదు, నన్ను ఫీల్డింగ్ చెయ్యమన్నారు.

'ఇదుగో..నువ్వు బౌల్ చెయ్యి,' అంటూ అలీవేపు బంతిని విసిరాడు ఫ్రెడ్.

'వాడికి నిజంగా బౌలింగు రాదు,' అని చెప్పాడు ఇష్.

'నాకు తెలుసు, 'బర్ల్' చెయ్యనీ,' అంటూ చప్పట్లు కొట్టాడు ఫ్రెడ్.

ఫీల్డింగ్ చెయ్యటంకోసం ఫిలిప్ నాకు దగ్గరగా బౌండరీవేపు తన జాగాకి వచ్చాడు.

' 'బర్ల్' అంటే ఏమిటి?' వాడిని అడిగాను.

'అది ఆసీ యాస..' దాని అర్థం 'ప్రయత్నించి చూడు' అని, నవ్వాడు ఫిలిప్.

వికెట్ కీపరుగా ఉంటానన్నాడు ఇష్, కాని దానికిబదులు స్లిప్‌లో నిల్చోమని ఫ్రెడ్ చెప్పాడు. అలీ చేసే బౌలింగ్ ఈ స్టేట్‌లెవల్లో ఆడే ఆటగాళ్లముందు ఎక్కడా నిలబడదు. రోజర్ బంతిని బౌండరీకి అనేకసార్లు బాదాడు. బంతి ఒకసారి నాకూ ఫిలిప్‌కీ మధ్య పడబోతుంటే దాన్ని అందుకోవడానికి మేమిద్దరం నానాబాధలూ పడ్డాం.

'ర్యాటిల్ యువర్ డ్యాగ్జ్, మేట్' మరో ఫీల్డర్ నాకేసి చూస్తూ అరిచాడు. దాని అర్థం 'త్వరపడు' అని నాకు మరొకరు చెప్పాల్సిన అవసరం లేదు.

బంతిని వెనక్కి విసిరాను. ఈ ఆస్ట్రేలియాలోని మైదానం మధ్యలో నేనేం చేస్తున్నాను!

రోజంతా అలా గడుస్తుండగా ఆసీ మాటలు నాకు బాగా అర్థం కాసాగింది. 'ఓన్యా' అంటే అర్థం 'నువ్వు బాగా చేశావు' అని. తేలిగ్గా బంతివేస్తే దాన్ని 'పీస్ ఆఫ్ పిస్' అనీ, అదే బాగా బంతిని వేస్తే 'ప్యాక్డ్ ఏ వాలప్' అని అంటారు. దోమలని 'మోజీస్' అని, సాఫ్ట్ డ్రింక్స్‌ని 'కోల్డీస్' అని అంటారు. నేను మధ్యలో టాయిలెట్‌కు వెళ్తే, ఫిలిప్ మరో యాస మాట అన్నాడు : 'యూ గాట్ టు సైఫన్ ద పైథన్, ఈజ్ యిట్?'

చీకటి పడసాగింది.

'ఇళ్లకి వెళ్లే టైమయింది,' అన్నాడు ఫ్రెడ్. అలీ బ్యాటింగు మొదలెట్టనేలేదు.

లాకర్ రూంలో ముఖం ముడుచుకున్న ఇష్‌ని చూస్తూనే ఫ్రెడ్ కనుబొమ్మలు పైకెత్తాడు, 'ఎలా ఉన్నావని' అడుగుతున్నట్టు.

'నేను బాగానే ఉన్నాను,' అన్నాడు ఇష్. ఓమీ, అలీ క్లబ్ బయటకు షికారుకెళ్లారు.

'ఫేయిర్ డింకమ్?'

తన కూర్చున్న స్టూల్‌పైనుంచి తలెత్తి చూశాడు ఇష్.

'నువ్వు నిజం చెబుతున్నావా అని అడుగుతున్నాడు,' కొత్తగా నేర్చుకున్న నా భాషా ప్రావీణ్యతను ప్రదర్శించాను.

'రేపు ప్రాక్టీసు ఎన్ని గంటలకి, ఫ్రెడ్? వీలైతే ఇంగ్లీషులో జవాబియ్యి,' అన్నాడు ఇష్.

'యూ ఏ వింగర్?' అన్నాడు ఫ్రెడ్.

'వింగర్ అంటే అర్థం...' నేను చెప్పబోతుంటే మధ్యలో ఇష్ నన్ను అడ్డుకున్నాడు.

'వింగర్ అంటే అర్థం ఏమిటో నాకు తెలుసు. కొన్ని వేలమైళ్ల నుంచి ఒక బ్యాట్స్‌మాన్‌ని పిలిపించి వాడిచేత బ్యాటింగ్ చేయించకపోవడానికి అర్థం ఏమిటో ఎవరైనా నాకు కాస్త వివరిస్తారా?'

ఫ్రెడ్ చిన్నగా నవ్వాడు. 'ఓహ్, నువ్వు కనుక్కున్న కుర్రాడు బ్యాటింగ్ చెయ్యాలని కోరుకుంటున్నావా? ఎందుకట? ఎందుకంటే వాడు కొన్ని సిక్సర్లు కొట్టగలడనా? మొట్టమొదటిరోజునే ఆ పిల్లాడు తన ప్రదర్శన చూపాలా?'

'నా ఉద్దేశం అది కాదు, నేననుకుంది...'

'మేట్, నేను ఎంతో ప్రతిభను గమనిస్తూనే ఉంటాను. ఏఐయస్ స్కాలర్‌షిప్ తెచ్చుకున్న ప్రతీ కుర్రాడు తన గురించి గొప్పగా ఊహించుకుంటాడు. వాళ్ల అహంభావం నేను అణచకపోతే, వాళ్లు జీవితాంతం 'హూన్స్'గా రౌడీలలాగ ఉండిపోతారు. క్రీడాకారులు సినిమాతారలు కారు, మేట్ - మీదేశం, వాళ్లతో అలా వ్యవహరిస్తున్నప్పటికీ.'

'కాని ఫ్రెడ్...'

'మీ భారతీయులకు మంచి ప్రతిభ ఉంది, కాని శిక్షణ... ఈ విషయంలో నన్ను నమ్ము, మేట్.'

'మేము యిక్కడ ఉండేది ఒక్క వారం,' నిస్సహాయంగా అన్నాడు ఇష్.

'ఆ వారం మీకు ఎంతో ప్రయోజనకారిగా ఉండేలా చేస్తాను. కాని యివాల్టి పాఠం ఎంతో ముఖ్యమైనది. వాడు ఒదిగి ఉండకపోతే, అట్టేకాలం ఆటగాడుగా రాణించలేడు,' అన్నాడు

ఫ్రెడ్. తర్వాత తన వాచీకేసి చూశాడు. 'మా ఆవిడకి మాట యిచ్చాను ఏదో టైముకి యింట్లో చేరుకుంటానని.. ఇక యింటికి త్వరగా పోవాలి – పెళ్లికూతురు తన నైటీ తీసేటంత వేగంగా!

*

'చీర్స్!' అంటూ అందరూ అరిచారు. మేం మా ముదురు గోధుమరంగు ఫోర్ఎక్స్ బీర్ బాటిల్స్‌ని టింగుమనిపించాం.

'హాయ్!' మా వెయిట్రస్ హేజల్, ఫ్రెడ్‌ను కౌగలించుకుంది.

'ఓహ్...,' ఆమె వెళ్లిపోయాక ఫ్రెడ్ స్టూడెంట్స్ ఆయన్ని పురికొల్పారు.

'ఏం లాభం లేదు, మేట్. ఇంకొకరివేపు కన్నెత్తి చూడటానికి కూడా మా ఆవిడ అనుమతించదు,' అన్నాడు ఫ్రెడ్. 'కాని మీరంతా పెళ్లికానివాళ్లు, భారతదేశంలో మీరంటే పడిచచ్చే అందమైన అమ్మాయిలు మీకు ఉండే ఉంటారు.'

ప్రతీ ఒక్కడూ మాకేసే చూశాడు.

'మాకు గర్ల్‌ఫ్రెండ్స్ లేరు,' అన్నాడు ఓమీ.

'ఎందుకని? భారతీయ స్త్రీలు 'హాట్' కదా!' అన్నాడు మైకేల్ తన కళ్లని తిప్పుతూ.

'మాకు మా పనితోనే సరిపోతుంది,' అన్నాను.

'బిజీయా? ఇంతకన్నా ఆశ్చర్యకరమైన మాట నేను వినలేదు, మేట్,' అన్నాడు రోజర్.

అక్కడున్న ప్రతి ఒక్కడూ నవ్వాడు.

'ఈ ముద్దుగుమ్మలని చూడండి,' అన్నాడు మైకేల్, ఒక నలుగురు అమ్మాయిలు లోపలికి వస్తుండడం చూస్తూనే. 'కాఫీరంగు బట్టలు వేసుకున్న అమ్మాయి అంత ఘోరంగా ఏం లేదు' అన్నాడు మైకేల్. 'ఎన్‌సిఆర్ 5'.

'ఎన్‌సిఆర్ 10,' అన్నాడు రోజర్.

'మరి నీలంరంగు బట్టలు వేసుకున్న అమ్మాయో?' అన్నాడు ఫిలిప్.

'ఆమె ఎన్‌సిఆర్ 0. దాన్ని తీసుకురండి, మ్యాన్,' అన్నాడు రోజర్. అందరూ నవ్వారు.

'ఎన్‌సిఆర్ అంటే ఏమిటి?' అడిగాను, గాలిలో మ్యాథ్స్ వాసన వేస్తుంటే.

'ఎన్‌సిఆర్ అంటే నంబర్ ఆఫ్ క్యాన్స్ రిక్వైర్డ్. ఒక అమ్మాయిని అనుభవించాలని కోరిక కలగటానికి ఎంత బీరు నీకు అవసరం అని దాని అర్థం,' అన్నాడు ఫ్రెడ్.

'మైకేల్ ఒకసారి ఒక అందవికారమైన దానిని కలుసుకున్నాడు. వాడే ఒప్పుకున్నాడు అది ఎన్‌సిఆర్ నలభై అని,' అన్నాడు రోజర్. ప్రతి ఒక్కడూ విరగబడి నవ్వాడు.

'ఆకలిగొన్న అబ్బాయిలూ, యిదిగో అందుకోండి,' కవ్విస్తున్న గొంతుతో అంటూ హేజల్ మాకు ప్లేట్లు చేతికిచ్చింది.

ఆస్ట్రేలియన్లు ముఖ్యంగా మాంసపదార్థాలు తింటారు. మేం మట్టుకు పిజ్జాకు అతుక్కుపోయాం, అదొక్కటే మేం ఎంచుకోదగ్గది అక్కడ.

'మీరు ప్రోటీన్లు ఎక్కువగా తీసుకుంటుండాలి,' అన్నాడు మైకేల్, తింటున్నప్పుడు తన కండలు కదులుతుంటే.

'ప్రతిరోజూ రెండులీటర్ల పాలు తీసుకుంటుంటాను.'

ఫ్రెడ్ పక్కన ఇష్ కూర్చున్నాడు. వాళ్ల సంభాషణ నాకు వినిపించలేదు. అయినా ఇష్ తన తలను మాటిమాటికీ ఆడించటాన్ని చూశాను. ఆస్ట్రేలియా అమ్మాయిల కథలను వదిలేసి, ఇష్ వేపు వెళ్లాను.

'నువ్వు బౌలర్ అయుండి, బంతి నీ చేతిలో ఉంటే, ఆటని నీ ఆధీనంలో ఉంచుకోగలవు. బ్యాట్స్‌మాన్‌కు తన బాస్ ఎవరో తెలుసుకునేలా నువ్వు ప్రవర్తించాలి,' అని చెప్పడం మొదలెట్టాడు ఫ్రెడ్. 'అలీకి కూడా అది వర్తిస్తుంది. వాడు ఒక్క షాట్లు కొట్టడంతో సరిపోదు, అవతలి జట్టుకు బాస్ ఎవరో తెలిపే బాధ్యత కూడా వాడిదే.'

'నిజమే,' అన్నాడు ఇష్.

'మా ఆటగాళ్లు అలీకి బౌల్ చేయడానికి కొత్త పద్ధతులు త్వరలోనే తెలుసుకుంటారు. ఒకరి దృఢసంకల్పం యింకొకరి ప్రతిభకు అడ్డు కాగలదు, విజేతలో ఆ రెండు లక్షణాలు కూడా ఉంటాయి.'

ఇష్ తలాడించాడు.

'హాయ్ గోవింద్!' ఫ్రెడ్ నన్ను గుర్తించాడు. 'అమ్మాయిలను ఎలా పట్టాలో ఆ చిట్కాలు అక్కర్లేదా? క్రికెట్ కోచ్‌లు మాట్లాడే బోరింగ్ కబుర్లు మేమిద్దరం చెప్పుకుంటున్నాం.'

తనతో సమానమైన పాత్ర ఫ్రెడ్ యిచ్చి మాట్లాడినందుకు ఇష్ గుండె గర్వంతో పొంగిపోయింది.

నాకు మరో విషయం గుర్తుకొచ్చింది. 'మీరు నిన్న ఏదో స్కాలర్‌షిప్ విషయం గురించి మాట్లాడారు. ఏమిటది? నిజానికి ఆస్ట్రేలియాలో క్రీడారంగం మొత్తం ఎలా పనిచేస్తుంటుంది?'

'ఆస్ట్రేలియాయే ఎందుకు ఎప్పుడూ గెలుస్తుంటుందో తెలుసుకోవాలనుందా మీకు?'

'కాని ఆస్ట్రేలియా ప్రతీసారీ గెలవదు,' అన్నాడు ఇష్.

'ఔను, ప్రతీసారీ గెలవదు, థాంక్ గుడ్‌నెస్. మా ప్రతిద్వంది మీద ఆధిపత్యం చూపడానికి మేం యిష్టపడతాం, కాని అంతకన్నా ఎక్కువగా వాళ్లతో తలపడటానికి, దెబ్బలాటకి మోజు చూపిస్తాం. ఎక్కడైనా సవాలు ఎదురైనప్పుడు, అది ఆటగాళ్లలో ఉండే గొప్ప నేర్పుని వెలికితీస్తుంది.'

'ఔను, ప్రతీసారీ కాకపోయినా, ఆస్ట్రేలియా ఎన్నోసార్లు గెలిచింది. ప్రతీ ఒలింపిక్స్‌లో, ఆస్ట్రేలియా గుట్టలు గుట్టలు మెడల్స్ గెలుచుకుంటూంటుంది. క్రికెట్ రంగంలో ఆధిపత్యం ఆస్ట్రేలియాదే! అదెలా వీలైంది ఫ్రెడ్?' అని అడిగాను.

'దానికి కారణాలు అనేకం, మేట్. కాని అది ఎప్పుడూ యిలా లేదు.' ఫ్రెడ్ గ్లాసుల్తో నీళ్లు సిప్ చేస్తూ అన్నాడు. 'నిజానికి, 1976లో మాంట్రియల్‌లో జరిగిన ఒలింపిక్స్ అట్ల ఆస్ట్రేలియా ఒక్క మెడల్ కూడా గెలుచుకోలేదు.'

'కాని గత సంవత్సరం మీరు ఘనవిజయం సాధించారు,' అన్నాడు ఇష్.

'ఔను, 2000లో సిడ్నీలో. అమెరికా, రష్యా, చైనాదేశాల తర్వాత ఆస్ట్రేలియా మెడల్స్‌ను గెలుచుకుంది. అయితే ఆయా దేశాల్లో జనం మాదేశంలో ఉన్న జనానికి పదిరె ఉన్నారు,' అతను కాస్సేపు ఆగి మళ్లీ చెప్పసాగాడు. 'ఆస్ట్రేలియన్లు తమ మాంట్రియల్ ఓటమి ఒక జాతీయ అవమానం కింద తీసుకున్నారు. అందుకే మా ప్రభుత్వం ఆస్ట్రేలియ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ లేక ఏఐయస్‌ను నెలకొల్పింది, ప్రపంచంలోని అత్యుత్త స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని ఆవిష్కరించింది.'

ఫ్రెడ్ తన గ్లాసులోని నీళ్లను తాగేశాడు. చెప్పడం మళ్లీ ప్రారంభించాడు : 'ఇప్పుడ ఏఐయస్‌లో కొన్ని వందలమంది – కోచ్‌లు, డాక్టర్లు, ఫిజియోలు పనిచేస్తున్నారు. రెండువంద మిలియన్ డాలర్ల నిధులు వాళ్లకి అందుతుంటాయి, అద్భుతమైన సౌకర్యాలున్నాయ అన్నిటికన్నా ముఖ్యంగా వాళ్లు ప్రతిసంవత్సరం ఏడువందల స్కాలర్‌షిప్‌లు యిస్తుంటారు ఫ్రెడ్ తన స్పెగెటీ ప్లేటును నావేపుకి తోసాడు.

రిబ్బన్‌లా పొడుగ్గా సాగుతున్న పాస్తా తినడానికి అవస్థపడుతూ నేను అదంతా విన్నా నా మనసులో లెక్కించాను, రెండుకోట్ల జనానికి ఏడువందల స్కాలర్‌షిప్పులు ఆస్ట్రేలియాలో ఉంటే, వాటికి సమానంగా భారతదేశంలో యివ్వాలంటే, ఎన్ని యివ్వాలి? ఆ నిష్ప మ్యాచ్‌గా, భారత్‌లో ముప్పైఐదువేల స్పోర్ట్స్ స్కాలర్‌షిప్‌లు ప్రతి సంవత్సరం ఈయవలసి ఉంటుంది.

'ఆ స్కాలర్‌షిప్ ఏమిటి? డబ్బులా' తెలుసుకోవాలని అడిగాడు ఇష్.

'డబ్బులు మాత్రమే కాదు, మేట్. స్కాలర్‌షిప్‌లో అన్నీ ఉంటాయి – నిపుణులచేత శిక్ష వసతిసదుపాయం, టోర్నమెంట్లకి వెళ్లడానికి ప్రయాణం ఖర్చులు, క్రీడావిజ్ఞానం, వైద్య సదుపాయం – నువ్వు ఏది కావాలనుకుంటే అది! ఇంకా దీనిలో అన్నిటికన్నా ముఖ్యమై అంశం ఏమిటంటే, తమ సముదాయంలో భాగంగా ఉంటూ తమ ఆటలో ప్రతి ఒక్క అద్వితీయమైన నిబద్ధత కనబరచటం. ఆ భావనని నేను మాటల్లో చెప్పలేను,' అని ఫ్రె అంటుంటే, అతని కళ్లు మెరిశాయి.

'ఆ అనుభూతి ఎలా ఉంటుందో నాకు తెలుసు,' అన్నాడు ఇష్. ఇష్ కళ్లు నీలం లేకపోయినప్పటికీ, అవి కూడా అంతే ప్రకాశవంతంగా మెరిసాయి.

మేం తిండి తినడం అయిపోయాక వెయిటర్లు మా ప్లేట్లు తీసేశారు.

'ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంవల్ల లాభం పొంది ప్రఖ్యాతిచెందిన క్రీడాకారులు ఎవరై ఉన్నారా?'

'కుప్పలు..కుప్పలు. మైకేల్ బేవన్, ఆడమ్ గిల్‌క్రిస్ట్, జస్టిన్ లాంగర్, డేమిన్ మార్టిన్, మెక్‌గ్రాత్, రికీ పోంటింగ్, ఆండ్రూ సైమండ్స్, షేన్‌వార్న్...'

'ఏమంటున్నారు మీరు?' వీళ్లంతా క్రికెట్ రంగంలో లెజండ్స్,' అన్నాడు ఇష్.

'లెజండ్స్ – చాలామంచిమాట,' ఫ్రెడ్ నవ్వాడు. 'ఏదో ఒకరోజున నేనూ అక్కడికి కుంటాను.'

'మీకు కూడా స్కాలర్‌షిప్ ఉందా?' అడిగాను.

ఫ్రెడ్ తలూపాడు.

'మీరు లెజండ్ ఎప్పుడో అయారు, ఫ్రెడ్,' అన్నాడు ఇష్.

'లేదు, నేనింకా తొలిమెట్టుమీదే ఉన్నాను. కుర్రాళ్లూ! నన్నొక విషయం చెప్పనీయండి, ండ్' అని ఒక వ్యక్తి గొప్పతనం గురించి అనేమాటలు మొత్తం అర్థం లేనివి. మీరు కాస్త తిభ చూపించండి, దానిని ఉపయోగించుకోండి, తర్వాత మీ అంతట మీరే మంచి యోజకులవుతారు. అలా అనుకుంటే, ఆస్ట్రేలియా లెజండ్స్‌ను సృష్టించగలదు.'

'కాని మేం చెయ్యలేకపోతున్నాం,' అన్నాడు ఇష్.

'వెల్, మీరూ చెయ్యగలరు. అయితే ప్రస్తుతం మీరు శిక్షణకన్నా ప్రతిభను ఎక్కువగా తున్నారు. మీ దగ్గర జనాభా అధికంగా ఉంది, అందులో కొంతమంది పుట్టుకతోనే భావంతులు – టెండూల్కర్‌లాగ, లేదా బహుశా అలీలాగ.

'ఔను, కాని...,' తన ఎడమ అరచేతిని కుడిచేతితో గుద్దుతూ అన్నాడు ఇష్, 'ఇండియాలో టువంటి శిక్షణ మేమివ్వగలిగితే ఏం జరుగుతుందో ఊహించగలరా?'

'క్రికెట్ ఆట పనైపోతుంది. ఇండియా ఆధిపత్యం చలాయిస్తుంది, మా జట్టుల్లాంటివి క ఎక్కడా కనిపించవు! కనీసం ఇప్పుడు మేం మా గురించి 'లెజండ్' అని చెప్పుకో గుతున్నాం,' తన వేళ్లు ముడుస్తూ చివరి పదాన్ని అన్నాడు ఫ్రెడ్.

మర్నాటినుంచీ అలీ బ్యాటింగ్ చెయ్యడం మొదలెట్టాడు. ప్రతీ బౌలర్ తనువేసిన బంతిని సిక్సర్లు కొట్టడంతో షాకు తిన్నాడు. అయినా అలీ తన ప్రదర్శనస్థాయిని అదుపులో కుంటూ తన ఆటను నిదానంగా ఆడాడు. చాలా ఇన్నింగ్స్‌లో యాభైకన్నా ఎక్కువ గులు చేశాడు. శుక్రవారం పొద్దున్న అలీ బంతిని ఆపే ప్రయత్నంలో కొట్టాడు, బంతి అట్టే రం పోలేదు. క్రీజులోనే ఉండిపోవాలని అలీ నిశ్చయించుకున్నాడు.

'పరిగెత్తు, సింగిల్ తీసుకో,' బౌండరీలైను దగ్గరనుంచి ఇష్ అరిచాడు.

'అలీ, పరిగెత్తవేం?' అన్నాడు ఇష్ మళ్లీ. అలాటి సూచనకు అలీ ఆశ్చర్యపోయినట్టు ంచాడు, కానీ పరుగు మొదలెట్టాడు.

'ఇంకా వేగంగా...' గొంతు చించుకున్నాడు ఇష్, 'నిద్రపోకు'.

అలీ వేగంగానే పరిగెత్తాడు, ఈలోగా ఫీల్డర్ బంతిని బౌలర్‌వేపు విసిరాడు.

'గెంతు,' అన్నాడు ఇష్. అలీ దూకాడు. క్రీజులోకి చేరుకున్నాడు. కానీ బోర్లాపడ్డ శరీరం బరువంతా వాడి ఎడమ చీలమండ మీద పడింది. అందరూ వాడికేసి పరిగెత్తా వాడు నేలమీద పడి ఉండిపోయాడు, పళ్లని నొక్కిపట్టి, కన్నీళ్లు ఆపుకుంటూ.

'ఓహ్, యికలే. డ్రామా చెయ్యడానికి టైముకాదిది,' అన్నాడు ఇష్.

'పోనీయ్, మేట్,' ఇష్‌తో అన్నాడు ఫ్రెడ్. ఫిజియోకోసం సంజ్ఞ చేశాడు. కొ నిముషాల్లోనే ఒక పారామెడిక్ వచ్చి వాచిపోయిన అలీ పాదం మీద మంచుముక్క ఉంచాడు.

'అదృష్టవశాత్తూ ఎముకవిరగడంకాని పక్కకు జరగడంకాని జరగలేదు. స్నాయువు కొద్దిగా దెబ్బతగిలింది, మేట్,' అన్నాడు ఫిజియో, నొప్పి తగ్గించడానికి మందురాసి గట్టి పట్టీవేసి కట్టుకట్టాడు. ఫిజియో మీద ఆసరాకోసం చెయ్యివేసి లేచి నిలబడడానికి అ ప్రయత్నించాడు. 'ఓ రెండురోజులు ఆటమాని, విశ్రాంతి తీసుకో. అంతా సర్దుకుంటుం అన్నాడు ఫిజియో.

'మరేం భయపడకండి. కొన్ని గంటలలోనే వాడు మామూలుగా అయిపోతాడు, మ ఆట మొదలెడతాడు,' అన్నాడు ఇష్, ఒక వెర్రినవ్వు మొహం మీద పులుముకుంటూ. వా కళ్లల్లోంచి పశ్చాత్తాపం తొంగిచూసింది.

'అందరూ రండి,' ఫ్రెడ్ చప్పట్లు చరిచాడు, 'ఇలా కూర్చోండి.'

మేమందరం పిచ్‌మీద ఫ్రెడ్ చుట్టూ వలయాకారంలో కూర్చున్నాం.

'మీరంతా పెద్దకుర్రాళ్లు, బలమైన ఆటగాళ్లు... మీశక్తి అంతా ధారపోసి ఆటకి అంకిత అవాలని చూస్తారు. కాని మీకో విషయాన్ని నొక్కి చెప్పాలనుకుంటున్నాను – మీరు మీ జీ పరిమితులను కూడా దృష్టిలో ఉంచుకోండి.'

'నేను ఉంచుకుంటాను,' అన్నాడు ఇష్. వాడు మాట్లాడక తప్పలేదు. 'కాని, అక్కడ సింగిల్ రన్ తీసుకోవాలసిన అవసరం ఉంది. మేం – భారతీయులం – అలాటి వా వదిలేస్తుంటాం. మాకు ముందుకు దూకడం యిష్టం ఉండదు. అలాగే మాకు రిస్క్‌లు తీసుకోవడం కూడా నచ్చదు.'

'ఈ ఆట మీ మగతనాన్ని ప్రదర్శించటానికి కాదు. అంతేకాదు, మీరు ఔటు కాకపోవ కూడా – మీరా విషయం మరిచిపోయిన క్షణంలో!'

'ఏ విషయాన్ని మరవడం?' అడిగాను.

'అదే – మీ శరీరం ఎంతో నాజూకుగా ఉంటుందన్న విషయం. అది పాడయితే, మీ లేనట్టే కదా! దాన్ని మీరు రక్షించుకోవాలి. ఆс, ఇష్, నీ విద్యార్థిని సంరక్షించే బాధ్యత నీ ఉంది.'

ఇష్ తల దించుకున్నాడు.

'నా కెరీర్ ప్రారంభంలోనే నాకు వీపునొప్పి మొదలై దాన్ని పాడుచేసేటంత పనిచేసింది,' అన్నాడు ఫ్రెడ్. 'అలా జరిగుంటే ఏదో ఒక స్టోర్‌లో నా జీవితాంతం బట్టలు అమ్ముకుంటూ ఉండేవాడిని – ఎందుకంటే నాకు దొరికే ఉద్యోగం అదొక్కటే.'

అతను యింకా యిలా అన్నాడు : 'అవే తప్పులను చేశాను, ఆటకోసం ప్రాణార్పించటానికి సిద్ధపడుతూ ఆరోజు గేమ్ ఆడాను. కాని ఒక కెరీర్‌ను మీరు కావాలనుకుంటే, దూరదృష్టితో ఆలోచించండి. ఔను, ఆవేశం ముఖ్యమైనదే. కాని మ్యాచ్ ఆడేటప్పుడు మీ బుర్ర పనిచేస్తుండాలి, మీ ఆలోచనలు స్పష్టంగా ఉండాలి.'

తర్వాత లాకర్‌రూంలో ఇష్, ఫ్రెడ్‌ని క్షమాపణ కోరాడు. 'ఇంకెప్పుడూ అలీకి దెబ్బలు తగలకుండా చూసుకుంటాను.'

'ఆ కుర్రాడు మంచి ఆటగాడు. వాడికి సంబంధించిన ఒక మంచి వార్త నా దగ్గరుంది. మీరు ఆదివారం సాయంత్రం వెళ్తున్నారు, ఔనా?'

'ఔను. ఇంకో రెండురోజుల్లో,' అన్నాడు ఇష్. 'వారంరోజులు యింత వేగంగా గడిచిపోయినట్టు నమ్మలేకపోతున్నాను.'

'ఆదివారం పొద్దున్న బ్రేక్‌ఫాస్ట్‌కి మా యింటికి రండి, అక్కడో ముఖ్యమైన వ్యక్తిని మీకు పరిచయం చెయ్యాలనుకుంటున్నాను.'

*

బోండీ బీచ్ ఎంత అందంగా ఉందంటే దానికంటూ ఒక 'కాఫీ టేబుల్ బుక్' అవసరం ఉందనిపించింది. ముందుగా ఆకాశం గురించి చెప్పాలి. ఆస్ట్రేలియాలోని ఆకాశం రంగు, భారత్‌లోని ఆకాశం రంగుకి భిన్నంగా ఉంటుంది. నిజానికి అది రంగుల దుకాణంలోని లేత నీలిరంగులాగానే కనిపిస్తుంది, అది ఎంతగా పెళపెళలాడుతుందంటే దాన్ని చూస్తుంటే మన కళ్లు మండుతాయి. ఎక్కడా కాలుష్యం లేదు. సముద్రం కొన్ని మైళ్లదూరంవరకు కనిపిస్తూంటూంది. ఒడ్డు మీద పసిఫిక్ మహాసముద్రం ఇసుకరేణువులతో కలిసి చక్కటి అలలను సృష్టిస్తుంటుంది. ఆ అలలు ఎంత బలంగా ఉంటాయంటే, వాటిమీదనుంచి నడిచిపోవచ్చు, అలాగే అవి ఎంత మృదువుగా ఉంటాయంటే వాటిమీద విశ్రమించవచ్చు కూడా.

కాని ఆ వేసవి వేడిమిలో, అన్నిటికన్నా బాగా ఉన్నది బీచ్‌లోని జనం – వారిలో మగవాళ్ల తీరు – అక్కడున్న జనం అంతా స్త్రీలే! ఎంతో అందంగా, గుండెలపైన బట్టలు లేకుండా... ఇక మీరు ఎన్నడైనా 'టాప్‌లెస్' ఆడవాళ్లని మీ జీవితంలో యింతవరకూ చూడకపోతే, మీరు వలసింది యిలాటి చోట్లకే!

'ఎలా లేదన్నా ఒక వందమంది స్త్రీలుంటారు యిక్కడ,' అంటూ ఈలవేశాడు ఇష్. 'ఒకరినిమించి మరొకరు... చూసి మూర్ఛపోడానికి!'

అది నిజమే. అదెలా ఉందంటే ప్రపంచంలోని స్త్రీలందరూ ఒకరికొకరు ఈ-మెయిల్ ఇచ్చుకుని, బోండీలో కలుసుకుందామని నిర్ణయించినట్టు!

'గొడుగు కావాలా మీకు?' అడిగాను మేమంతా ఒక అందమైన చోటికి చేరుకున్నా ఆరుగురు టాప్‌లెస్ ఆడవాళ్లు అక్కడ ఫ్రిస్బీ ఆడుకుంటున్నారు.

'వావ్, మీకు నిజంగా వాళ్ల చను...కనిపిస్తాయి, వావ్,' ఒక చేత్తో చూపిస్తూ అన్నా ఓమీ.

'ఇక్కడ ఒక వందమంది స్త్రీలున్నారు. కాబట్టి మనం చూడటానికి రెండువంద వక్షస్థలాలున్నాయి,' అన్నాను. వెళ్లిన ప్రతీచోటుకీ లెక్కలు తీసుకొస్తున్నందుకు వాళ్లు న ఆటపట్టించారు.

స్లీవ్‌లెస్ బౌజులు వేసుకుంటేనే కళంకం ఆపాదించే పరిసరాల్లో మేం పెరిగాం, అంద ఎమ్‌బిఏ కుర్రాళ్ల భాషలో 'టాప్స్ ఆఫ్'ని 'పారడైమ్ షిఫ్ట్' – రూపావళి మార్పు – అని పిలుస్తా

'నేను వాళ్లతో ఆడలేను. ఫ్రిస్బీకేసి అసలు చూడను,' అన్నాడు ఇష్.

'ఆ 'బ్లాండీ'కేసి చూడండి, వావ్, ఎంత భారీగా ఉందో!' అన్నాను. ఓహ్, డిస్నీల్యాండ్‌ ఉన్నప్పుడు సొగసు చూడకుండా ఉండవద్దు.

'స్వర్గం యిలాగే కనిపిస్తుందని అనుకుంటాను, ఎంతోసేపటినుంచి కనురెప్ప మూయకపోవటంతో నా కళ్లు రెండూ బాగా అలసిపోయాయి,' అన్నాడు ఓమీ.

కొద్దిక్షణాల్లోనే నగ్నంగా కనిపించే రొమ్ములని చూడటం మాకు అలవాటయిపోవడ వింతగా అనిపించింది. నేననుకోవడం మంచివిషయాలకి మీరు తొందరగానే అలవా పడతారని. నాకైతే ప్రతీరోజూ వందరోజులదాకా రోజుకొక 'టాప్‌లెస్' స్త్రీని చూడా ఉంటుంది – అంతేకాని ఒకేసారి నూరుమంది స్త్రీలను కాదు! ఇసుకలో కూర్చున్నాను. ఇ ఓమీ వెంటనే సముద్రంలోకి ఈతకు వెళ్లారు, నగ్నంగా ఉన్న స్త్రీలు తడిసిపోయినప్పు మరింత అందంగా కనిపిస్తారా లేదా అని కనుక్కోవడానికి. ఔను, మేము ఒక రకమైన జబ్బ బాధపడుతున్నాం.

నా పక్కనే ఉన్న గొడుగుకింద ఉన్న ఒక సొగసైన స్త్రీని గమనించాను. ఆమె తన టి పైన ఒక షర్టు తొడుక్కునుంది, ఆమె వీపు నావేపుకి తిరిగుంది. ఆమె పొడవైన నల్లని జు ఆమె సన్ననివీపుపైన పడుతోంది. తన జుట్టుకి ఆమె ఏదో పట్టించింది, బహుశా నూనె ఏదైనా లోషన్ లేదా అలాటిదే మరేదో ఒకటి, అమ్మాయిలు తమ అస్తిత్వానికి అత్యవస అనుకున్నది!

నా లోపల ఏదో బాధ మొదలైంది. ఎవరో నాగుండెమీద బాదుతున్నట్టు అనిపించి ఆ సొగసులాడి, విద్యలాగే, తన జుట్టుని చేత్తో రాసుకుంది. కొంతదూరంలో ఓమీ, ఇష్ స్త్రీ ఒకరిమీద ఒకరు జల్లుకోవడాన్ని చూశాను. ఒకరినొకరు కిందకి ముంచుతూ న నవ్వుతున్నారు.

నా బుర్రలో రకరకాల ఆలోచనలు చుట్టముట్టాయి. అమ్మాయి జుట్టుని చేత్తో నూనె మర్దన చేస్తున్నట్టు. విద్య యిక్కడ ఉండుంటే ఎంతో బావుండేది కదా! ఆమె కోరుకున్న యిలాటిదే కదా! అన్నిటికీ మించిన స్వేచ్ఛ! ఆమెలో ఉన్నది బోండీ స్ఫూర్తే కదా? అయితే బికినీలో ఆమె ఈ చుట్టుపక్కల నడుస్తుంటే మాత్రం నేను ఆమెను చంపేసి వుండేవాడిని! ఒక్క క్షణం ఆగండి, ఆమెను నేను చంపుతానా లేక ఆమె అన్న ఇష్ ఆమెని చంపుతాడా? నేనెందుకు పట్టించుకోవాలి? కాని నేనే అన్నాను కదా ఆమెని చంపుతానని? ఇంతకీ ఆమె గురించి నేనెందుకు ఆలోచిస్తున్నట్లు? ముఖ్యంగా ఎంతోమంది సొగసైన అర్ధనగ్నంగా ఉన్న స్త్రీలు నా దృష్టిని మరల్చేందుకు నాముందు యిక్కడే ఉన్నప్పుడు? అంతేకాదు, నిద్రపోయేముందు ప్రతిరాత్రీ ఆమె గురించి నేనెందుకు ఆలోచిస్తున్నట్టు?, ఇంకా, నా బుర్ర యిలాటి బుద్ధిలేని ప్రశ్నలు అడగటం ఎందుకు ఆపలేకపోతోంది?'

నగ్నంగా ఉన్న వక్షోజాలు నీ చుట్టుపక్కల ఉన్నప్పుడు, నువ్వు కొన్నివేలమైళ్ల దూరంలో ఉన్న ఒక అమ్మాయిని తలుచుకుంటున్నావంటే, దానికి వేరే అర్థం, సీరియస్ అర్థం ఉంటుంది. నాతో కూడా ఎప్పుడూ తీసుకెళ్లే నోటుబుక్కు తెరిచాను. రాబోయే మూడునెలలకోసం బడ్జెట్ వెయ్యాలనుకున్నాను. అందులో ఒక పొడుగాటి వెంట్రుక కనిపించింది. అది ఇష్‌ది గాని, ఓమీది గాని, నాదిగాని కాదు. నాకు తెలిసినవాళ్లల్లో కేవలం ఒక్కరికే అంత పొడుగు జుట్టుంది. ఆమెని మరిచిపోవడానికని నేను నోటుబుక్కు తెరిస్తే, అది ఆమెని నాకు మరింతగా జ్ఞాపకం చేస్తోంది.

ఓమీ పరుగెత్తుకుంటూ నాదగ్గరకొచ్చాడు. వాడి ఒంటిమీదనుంచి నీళ్లు నాకాళ్లమీద పడసాగాయి. పుస్తకాన్ని మూసేశాను.

'నీళ్లు అద్భుతంగా ఉన్నాయి. పద, నీళ్లల్లోకి,' అన్నాడు వాడు, ఊపిరి పీల్చుకుంటూ.

'రాలేను, నాకు పనుంది. నేనో ఫోన్‌కాల్ చెయ్యాలి,' అన్నాను.

'ఎవరికి?'

'సప్లైయర్లకి,' అన్నాను వాడి కళ్లల్లోకి చూడకుండా.

'ఇక్కడనుంచా? డబ్బెక్కువ అవదూ?'

'అట్టేసేపు మాట్లాడను. నాకు కొన్ని కాయిన్స్ కావాలి,' అన్నాను చిల్లర లెక్కపెడుతూ.

'నువ్వు బోండీలో కూడా పనిచేస్తున్నావా? సరే, ఏమైతేనేం, నేను మళ్లీ నీళ్లల్లోకి వెళ్తున్నాను,' అని అంటూ ఓమీ సముద్రంవేపు పరిగెత్తాడు.

నేను నా వస్తువులన్నీ తీసుకుని, బీచ్‌లోని షాపింగ్ ఏరియా వేపు వెనక్కి నడిచాను. పబ్లిక్ ఫోన్ కనిపించింది.

ఆమె నంబరును డయల్ చేశాను.

●

# పధ్నాలుగు

ఫోను రెండుసార్లు మోగింది. ఫోను పెట్టేశాను. బూత్‌లోంచి వెళ్లిపోదామా అనిపించి
అయినా కాయిన్స్ మళ్లీ వేసి డయల్ చేశాను.

'హలో? ఇషాన్ భయ్యా?' ఫోన్ ఎత్తి అడిగింది విద్య.

ఫోను రెండు డాలర్లకు సరిపోయే నాణాలను మింగింది.

ఫోను మళ్లీ వెనక్కి ఉంచేశాను. ఫక్, నేనేం చేస్తున్నాను?

మళ్లీ కాయిన్స్ వేసి ఫోను చేశాను. ఆమె వెంటనే ఎత్తింది.

'భయ్యా, నేను నీకు వినిపిస్తున్నానా?'

నేనీసారి ఒక తెలివైన పని చేశాను. గట్టిగా ఊపిరి పీల్చాను. నన్నో వెర్రివాడిలా ఎవ్వరై
అనుకోవచ్చు, కాని అంతకన్నా మించి ఏం చెప్పాలో నాకు తెలీలేదు.

'గోవింద్?' అందామె ఎంతో జాగ్రత్తగా.

ఏమిటీ, ఆమె నా ఊపిరిబట్టి నన్ను పోల్చేసిందా? అబ్బా, ఏం తెలివితేటలు
అమ్మాయివి?

'హాయ్,' అన్నాను. ఇక మాట్లాడకపోవడం నాతరం కాదు.

'గోవింద్, వావ్. ఇంటర్నేషనల్ ఫోన్ నంబరు నాకు కనిపించింది... సరే, చెప్పం

ఫోనులో మాట్లాడే అన్ని మాటల్లోకి నేను బాగా అసహ్యించుకునే మాట ఈ 'చెప్పం
అన్నది. నేను ఫోను చేశాను కనక నేను ఏదో ఒకటి చెప్పాలా?

'సరే, నేను...'

'ఆస్ట్రేలియా ఎలా ఉంది? హాయిగా గడుపుతున్నారా? చెప్పండి.'

మళ్లీ మరోసారి ఆ మాటగాని అంటే ఆమెను చంపేద్దును. కాని నేనేదో బహుశా ఆమె
చెప్పాలి కాబోలు అని మనసులో అనుకున్నాను. 'ఔను, ఇక్కడ ఎంతో బావుంది. నీకైతే ఈ చో
ఎంతో నచ్చుతుంది,' అన్నాను.

'ఏ చోటు? వివరంగా చెప్పరూ? ఇప్పుడెక్కడ ఉన్నారు మీరు?'

'బోండీ బీచ్... ఎంతో అందంగా ఉంది.. పెర్ఫెక్ట్ ప్లేస్!' అన్నాను. అయితే చె

వర్ణనలు మాత్రం ఘోరంగా ఉన్నాయి. ఏం చేసేది? నేనో అమ్మాయికి మొట్టమొదటిసారి ఫోను చేస్తున్నాను, నిజానికి ఆ అమ్మాయికి నేను ఫోను చెయ్యకూడనే కూడదు కదా!

నా అధైర్యానికి, భయానికి తోడు వెధవ ఫోను భయంకరమైన వేగంతో నాణాలను మింగసాగింది. ప్రతీ ముప్పై సెకన్లకు ఒక డాలరు చొప్పున నేను నాణాలు వేస్తూ పోయాను.

'వావ్. నా జీవితంలో యింతవరకు నేను ఒక నిజమైన బీచ్‌ని చూడనేలేదు. ఎలా ఉంటుంది బీచ్? అందులోని నీళ్లు ఎప్పటికీ అయిపోవా? దాన్నెంత సేపైనా చూస్తూ ఉండిపోగలరా?'

'ఔను. అంతేకాదు, ఆకాశానికి కూడా హద్దులు లేవు.' ఓరి మూర్ఖుడా! ఆమె అంటున్న మాటలనుంచి అరువు తెచ్చుకున్న మాటలు తప్ప యింకేదైనా మాట్లాడకూడదూ?

'ఇష్, ఓమీ ఎక్కడున్నారు?'

'వాళ్లా? నీళ్లలో ఉన్నారు. నేనేమో టెలిఫోన్ బూత్‌లో,' అన్నాను.

నేనామె ఏ ప్రశ్నయితే నన్నడగకూడదని అనుకున్నానో సరిగ్గా ఆ ప్రశ్నే ఆమె వేసింది.

'ఇంతకీ మీరెందుకు ఫోన్ చేశారు?'

'అబ్బే.. ఏం లేదు... పరీక్షలకెలా తయారవుతున్నావ్? 'ఇంటిగ్రేషన్' ఎంతో ముఖ్యమైన టాపిక్ నీకు తెలుసు కదా?'

'ఇంటిగ్రేషన్' విషయం అడగటం కోసం ఫోన్ చేశారా?'

'ఔననుకో, కాని యింకా...'

'మీరు నన్ను మిస్ అవుతున్నారా?'

'విద్యా!'

'ఏమిటీ?'

'పిచ్చి ప్రశ్నలు వేయకు.'

'నేను మిమ్మల్ని మిస్ అవుతున్నాను. నిజానికి ఎంతో ఎక్కువగా,' అందామె బరువైన గొంతుతో.

'ఓహ్, బావుంది... అది సరే, అది... వావ్,' అన్నాను అర్థం లేని ఏకాక్షర పదాలతో జవాబిస్తూ.

'ఔను, ఒక ట్యూటర్‌గా కాదు.. ఒక స్నేహితుడిగా, ఒక మంచి మిత్రునిగా,'

'ఒక మంచి మిత్రుడు' అనేది ఇండియన్ అమ్మాయిల విషయంలో ఒక ప్రమాదకరమైన వర్గం కింద వస్తుంది. ఇక్కడినుంచి మీరు ఎంతవేగంగానైనా ముందుకు పోవచ్చు. లేదా, మీరు సరిగ్గా ప్రవర్తించకపోతే, భారతీయ వనితలు యింతవరకు కనుక్కున్న అట్టడుగు వర్గంలోకి చేరుతారు - అదే, రాఖీ సోదరుడిగా. 'రాఖీ సోదరుడంటే నిజానికి అర్థం, 'నువ్వు నాతో

మాట్లాడవచ్చు, కాని యిది తప్ప మరో విషయం ఏదైనా ఆలోచించడానికి కూడా సాహసం చెయ్యద్దోయ్, నా బోర్ బాబూ!' అని. నా మనస్సులోని ఒక చిన్న గొంతు 'ఆమెతో చెప్పవోయ్, మూర్ఖుడా, నువ్వామెను ఎంతో తలుచుకుంటున్నావని, అలా అనకపోతే యిక జీవితాంతం నీకు రాఖీలు వస్తూనే ఉంటాయి,' అంటూ నామీద అరిచింది.

'నేను కూడా నిన్ను తలుచుకుంటుంటాను. నువ్వే యిక్కడుండి ఉంటే, సిడ్నీ మరింత బావుండేది.'

'వావ్, అది నాగురించి మీరన్న ఎంతో మంచిమాట.'

నేను మౌనం వహించాను. ఎందుకంటే, మీరో మంచి మాట అన్నాక తొందరపడి మళ్లీ మాట్లాడటం కొనసాగిస్తే, మీరన్న మంచిమాట ధ్వంసం అవుతుంది.

'యిక్కడనుంచి నీకేమైనా తీసుకొచ్చేదా?' అడిగాను.

'టైట్ బడ్జెట్, డబ్బు అట్టే లేదుకదూ?' అందామె.

'ఔననుకో, కాని ఏదో ఒక చిన్న వస్తువు... అంత కష్టం కాదులే...' అన్నాను.

'నాకో ఆలోచన వచ్చింది. మీరున్న బీచ్‌లోంచి కొంచెం ఇసుక నాకోసం తీసుకురండి. ఆ విధంగా సిడ్నీకి సంబంధించినది ఏదో ఒకటి నా దగ్గరుంటుంది.'

ఇసకా? అదో వింత కోరిక. కనీసం అది చాలా చౌక. నిజానికి, ఉచితం!

'నిజంగానా?' అన్నాను.

'ఔను, ఒక అగ్గిపెట్టె నిండా ఇసక నాకోసం తెండి. అందులో జాగా మిగిలి ఉంటే దానిలో కొన్ని భావనలను ఉంచండి,' అందామె.

ఫోను వెలుగుతూ ఆరుతూ నాకు సైగ చేసింది. మరికొంత డబ్బుని తనకిమ్మని బెదిరించింది, లేకపోతే నా మొట్టమొదటి ప్రేమ సంభాషణను చంపేస్తానంది. నా దగ్గర యిక నాణాలు లేవు.

'ఇదుగో మాట. నేనిప్పుడు వెళ్లాలి. నాదగ్గర నాణాలయిపోయాయి,' అన్నాను.

'సరే, వేగం వెనక్కిరండి. ఇక్కడ ఎవరో మిమ్మల్ని తలుచుకుంటున్నారు.'

'మూడురోజుల్లో వెనక్కి వస్తున్నాను. నేనుకూడా నిన్ను తలుచుకుంటున్నాను,' అన్నాను గొంతు సవరించుకున్నాను. వావ్, నేను మనసులో అనుకున్నది నిజంగా చెప్పగలిగాను.

'ఇంకా మరో విషయం మీకు చెప్పాలనుకున్నాను...' అందామె.

'ఏమిటది?'

బీప్...బీప్..బీప్. టెల్‌స్ట్రా అనే ఒక బుద్ధిలేని ఆస్ట్రేలియన్ కంపెనీ నా మొట్టమొదటి రొమాంటిక్ క్షణాన్ని ధ్వంసం చేసింది.

నేను వెనక్కి నడిచాను. కేవలం ఇసకనే కోరుకున్న ఒక అమ్మాయి గురించి ఆలోచించసాగాను. నేను మరో విషయం కూడా ఆలోచించాను, టెలికాం కంపెనీలు ఎంత డబ్బు సంపాదిస్తుంటాయా అని. ఎందుకంటే నేను చేసిన ఒక చిన్న కాల్‌కు ఒక పూట భోజనానికయే ఖర్చు అయింది.

రోడ్డు పక్కనే ఉన్న బ్లూ ఆరెంజ్ కేఫ్ అనే అధునాతన రెస్టారెంట్ పక్కనుంచి వెళ్లాను. ఆస్ట్రేలియా దేశవాసులు విశ్రాంతి జీవితానికో కొత్త అర్థం కల్పించారు. ఇక్కడ జనం బీరుగ్లాసు చేత్లో పట్టుకుని గంటలు గంటలు కూర్చుంటారు. అందమైన జనంకోసం బర్గర్లు, కాల్చిన రొట్టెలు, సాండ్‌విచ్‌లు తీసుకెళ్తూ అటూ యిటూ తిరుగుతుంటారు.

బార్ దగ్గర నుంచి ఒక అగ్గిపెట్టె తీశాను. అందులోని అగ్గిపుల్లలను డస్ట్‌బిన్‌లో పారేసి ఖాళీ చేశాను. వెనక్కి ఒడ్డువేపు నడిచాను. కాలి వేళ్లకి అలల నురుగు తాకినంత వరకు వెళ్లాను. నా చుట్టుపక్కల చూశాక కిందకి వంగాను. అగ్గిపెట్టెలో కొంత ఇసక నింపి దానిని నా జేబులో వేసుకున్నాను.

'ఏయ్, ఏం చేస్తున్నావ్?' ప్రపంచంలోకెల్లా అందవికారమైన ఒక మత్స్యకన్యలా కెరటాల నుంచి బయటకొస్తూ అడిగాడు ఓమీ.

'ఏం లేదు, ఈ వైపున నువ్వేం చేస్తున్నావు? కెరటాలు బాగా ఉండేది అవతలి వైపున కదా?' అన్నాను.

'నిన్ను, కలుసుకోడానికే వచ్చాను. నీ దగ్గర కాయిన్స్ ఉన్నాయా కోక్ కొనుక్కోవడానికి. నాకు దాహం వేస్తోంది.'

'కాయిన్స్ అయిపోయాయి. ఇవాల్టికి కొంచెం నగదు మిగిలుంది, కాని దాన్ని మనం లంచ్‌కోసం వాడదాం.'

'అయిపోయాయా?' అడిగాడు ఓమీ.

'ఔను,' అన్నాను విసుగ్గా. బుద్ధితక్కువవాళ్లు నన్ను ప్రశ్నించడం నాకిష్టం ఉండదు.

'నువ్వెవరికి ఫోన్ చేశావు?' అడిగాడు ఓమీ.

'సప్లైయర్‌కు.'

'ఏ సప్లైయర్?'

'అదొదిలేయ్, ఓమీ, లంచ్‌కి పోదాం పద. ముందు ఒళ్లు తుడుచుకుంటావా?'

'విద్యా?'

నాకు నోటంట మాటలు రాలేదు, వాడికేసి చూశాను. వాడి అనుమానం ఎంత యాదృచ్ఛికం! ఇంతకీ దీంతో వీడికేం సంబంధం ఉంది?

'ఏమిటీ?' అన్నాను ఆశ్చర్యంగా.

'నా దగ్గర అబద్ధం ఆడకు.'

'కమాన్ ఓమీ, విద్యకు నేనెందుకు ఫోన్ చేస్తాను?'

'నేను మరీ అంత తెలివితక్కువ దద్దమ్మనేం కాదు.'

'ఔను, నువ్వు దద్దమ్మవే,' అన్నాను.

వాడికన్నా మూడడుగులు ముందు నడవటం మొదలెట్టాను, మేమిద్దరం రెస్టారెంట్ వైపు నడిచాం.

'మీరిద్దరూ ఒకరికేసి ఒకరు చూపులు విసురుకోవడం నేను చూశాను,' అన్నాడు వాడు నన్ను చేరుకోడానికి ప్రయత్నిస్తూ.

'పోవోయ్,' అని అంటూ మరింత వేగంగా నడవసాగాను. బీచ్‌కి దగ్గర్లో ఉన్న క్యాంప్‌బెల్ పెరేడ్‌ని చేరుకున్నాం, అక్కడ బార్‌లు, కేఫ్‌లు వరసగా ఉన్నాయి.

'ఇంకా నేను మరోటి గమనించాను. తనకి పాఠాలు చెప్పడం ప్రారంభించిన దగ్గర నుంచి, ఆమె గురించి నువ్వు ఎప్పుడూ మాట్లాడలేదు,' అన్నాడు.

'హాగ్స్ బ్రెత్ కేఫ్' లోపలికి వెళ్లాను. ఐదురోజులు ఈ దేశంలో ఉన్నాక ఆ పేరు నాకు వింతగా అనిపించటం మానేసింది.

మేమిద్దరం ఎదురెదురుగా కూర్చున్నాం. మెనూని మొహం కనిపించకుండా పైకెత్తి పట్టుకుని, సంభాషణను తప్పించుకోవాలనుకున్నాను.

'నువ్వు కావాలనుకుంటే దాక్కోవచ్చు. కాని నాకంతా తెలుసు.'

మెనూని కిందికి జారవిడిచాను.

'అదేం లేదు... ఓకే, బహుశా ఏదో కొంత ఉంది. కాని దాని గురించి పెద్దగా ఆలోచించాల్సిన పనేం లేదు,' అన్నాను.

మళ్లీ మెనూ అందుకొని దాని వెనక దాక్కున్నాను.

'భారతీయ పురుషుల మధ్య బైటికి చెప్పకూడని నియమం ఒకటుంది, దానిని నువ్వు ఉల్లంఘించావు.'

'ఏమిటా నియమం?' అంటూ మెనూని టేబిల్ మీదకు విసిరేశాను.

'నీకున్న స్నేహితులందరిలోకి మంచివాడి చెల్లెలిని నువ్వు ఏమీ చెయ్యకూడదు, అది ప్రాథమికసూత్రానికి విరుద్ధం.'

'ప్రాథమిక సూత్రం? ఏమిటది? ఆర్మీయా! ఇకపోతే నేనేమీ ఆమెని ఉసిగొల్పలేదు. ఆమే నన్ను ఉసిగొల్పింది,' అన్నాను.

'కాని నువ్వామె అలా చెయ్యడానికి ప్రోత్సహించావు, అవునా?'

'సరే, అదంతా ఒకరినొకరం ఉసిగొల్పుకోవటం కాదు. దానివల్ల నష్టమే జరగలేదు మంచే జరిగింది,' అన్నాను.

వాడి చూపులు తప్పించుకోవడం కోసం టేబిల్ మీదున్న పళ్లు కుట్టుకునే పుల్లలతో ఆడుకోవటం మొదలెట్టాను.

'అదిసరే, ఇంతకీ ఈ విషయంలో మీరిద్దరూ ఎంత దూరం పోయారు?'

'ఏమిటీ?... ఏయ్, ఓమీ! వెళ్లి ఇష్‌ను లంచ్‌కి పిలుస్తావా? మనం యిక్కడున్నట్టు వాడికి తెలీదు.'

'ఔను, వాడికి నిజంగా ఏమీ తెలీదు,' అంటూ ఓమీ వెళ్లాడు.

గట్టిగా మాట్లాడుకుంటూన్న ఒక గ్యాంగు మా టేబిల్ దగ్గర్లో పూల్ ఆడుకుంటున్నారు. యింకా ఐదు నిమిషాలున్నాయి. ఆలోచనలు నన్ను చుట్టుముట్టాయి. ఓమీ తెలివితక్కువగా వాడితో ఏమన్నా చెప్తాడా? ఊంహు! ఓమీ మరీ అంత మూర్ఖుడు కాడు.

ఓమీ, ఇష్ నవ్వుకుంటూ లోపలికి వచ్చారు. ఓకే, అంతా బానే ఉన్నట్టుంది.

'హాగ్స్ బ్రెత్? ఒక రెస్టారెంట్‌కి యింతకన్నా దరిద్రమైన పేరేదైనా ఊహించగలవా?' అంటూ ఇష్ నవ్వాడు.

'నేను చెప్పగలను,' అన్నాడు ఓమీ.

'చెప్పవద్దు. ఇంతకీ టాయిలెట్ ఎక్కడుంది? నేను వెళ్లాలి – సైఫన్ ద...' అన్నాడు ఇష్.

'అదుగో అటువేపు,' అంటూ మధ్యలో వాడి మాటలకు అడ్డుపడ్డాను. ఒక మూలని వాడికి చూపాను. ఆస్ట్రేలియన్లతో నా అనుభవం నా జీవితాంతం సరిపోయేట్టుగా అనిపించింది.

'ఆమెతో మరీ దగ్గర సంబంధం పెట్టుకున్నావా?' అడగటం మళ్లీ మొదలెట్టాడు ఓమీ.

'నువ్వు వాడితో ఏమన్నా చెప్పావా?' అన్నాను.

'నాకంత బుర్ర లేదనుకుంటున్నావా?'

'ఔను.'

'లేదు, నేనేం చెప్పలేదు. ఇప్పుడు చెప్పు, మీరిద్దరూ ఎంతదూరం పోయారు? ప్రేమలో ఏ దశకు చేరుకున్నారు?' అన్నాడు ఓమీ.

'దశా?' అడిగాను.

'ఔను, 'ఒకరినొకరు కేవలం చూసుకోవటం' అనే దశ ఉంటుంది, పాతబస్తీలో యిది సర్వసాధారణంగా కనిపిస్తుంటుంది. ఆ తరవాత 'ఒకరితో ఒకరు కేవలం మాట్లాడుకోవటం' దశ. ఆ తరవాత 'చేతులు పట్టుకోవడం'. ఇంకా మరో దశ...'

'అలాటిదేం కాదు. మా మధ్యనున్నది వేరు.'

'అంటే అది పురోగమించిన దశ – మీ ప్రేమ ఈ ప్రపంచంలోని అందరి ప్రేమకన్నా భిన్నంగా ఉందని భావించడం. మరెలాంటి తెలివితక్కువపని చెయ్యకు, ఓకే?'

'తెలివితక్కువ పనా?'

ఓమీ ముందుకు వంగాడు రహస్యం చెప్పడానికి.

'మూర్ఖుడా, నీకు కూడా తెలుసు. ఇష్ నిన్ను చంపేస్తాడు, లేదా వాళ్ల నాన్న ఆ పని చేస్తాడు. లేదా ఆమె బంధువులెవరైనా ఆ పని చెయ్యొచ్చు. నీకు గుర్తున్నాడా ఆ కారులో వచ్చిన కుర్రవాడు? నన్ను నమ్ము... ఆ కుర్రాడిలా లేదా వాడి కారులా అవాలని లేదు కదా నీకు?'

'సరే, నిజానికి అలాటిదేం లేదు. మేం కేవలం స్నేహితులం,' అని అంటూ టాయిలెట్ వైపు చూశాను.

'కేవలం మంచి స్నేహితులం' అన్న వాక్యాన్ని నిషేధించాలి, అంతకన్నా తప్పుదారి పట్టించే మాట మరొకటి లేదు. డామిట్, నువ్వు ఆమెకి టీచరువి. ఇకపోతే ఆ అమ్మాయి వయసెంత? పదిహేడా?'

'కొద్ది నెలల్లో ఆమెకి పద్ధెనిమిదేళ్లు వస్తాయి.'

'ఓహ్ గ్రేట్,' అన్నాడు ఓమీ.

ఇష్ టాయిలెట్ లోంచి బయటకొచ్చాడు. పూల్ ఆడుతున్న ఆస్ట్రేలియన్ కుర్రాళ్లతో ఏదో జోక్ చేశాడు.

నేను ఓమీ వేపు తిరిగాను.

'నాకా విషయం మాట్లాడాలని లేదు. నువ్వు వర్రీ కాకు, నేను తెలివిమాలిన పనేం చెయ్యను. ఆమెకి లెక్కలు అసలు రావు. నిజానికి ఆమెకి పాఠాలు చెప్తానని నేను ఎందుకు ఒప్పుకున్నానో నాకు తెలీదు.'

'అయితే ఆమెకి పాఠాలు చెప్పడం మానెయ్యకూడదూ?' అన్నాడు ఓమీ.

'మనం లంచ్ తెప్పించుకుందామా? నిజానికి నాకు వెంటనే లంచ్ చెయ్యాలనుంది,' మెనూ కార్డు అటూ యిటూ తిప్పుతూ అన్నాను.

'నేనంటున్నది ఏమిటంటే...'

'ఇష్,' బార్‌కి యిటునించి అరిచాను. 'నీకేం కావాలి? వెల్లుల్లి వేసి చేసిన రొట్టె ఒక్కటే ఈ మెనూలో చవగ్గా ఉన్నది.'

'ఏదో ఒకటి, నీ మీద నమ్మకం ఉందిలే,' ఆస్ట్రేలియన్ కుర్రాళ్లతో పూల్ ఆడుతూ కేక వేశాడు ఇష్.

వాడన్న ఆఖరు మాట నా మెదడుని, బోండీ బీచ్‌లోని సర్ఫ్‌బోర్డ్సులా, పైకీ కిందకీ ఊగిసలాడించింది.

*

'ఇక్కడి యిళ్లన్న మరీ పెద్దవి,' అన్నాను డబల్ బే అన్న ధనికులు నివసించే పరిసరాలని దాటి మేం పోతున్నప్పుడు.

ఆదివారం, మా ఆఖరి రోజున, ఫ్రెడ్ మమ్మల్ని, బ్రేక్‌ఫాస్ట్‌కు తీసుకెళ్లడానికి వచ్చాడు. ఫ్రెడ్ కన్‌వర్ట్‌బుల్ కారు వెనక సీట్లో ఇష్, ఓమీ, అలీ కూర్చుంటే ముందు సీట్లో నేను కూర్చున్నాను. సిడ్నీ నగర వీధుల్లో పొద్దున్నే చల్లగాలి మా జుట్టులోంచి విసురుగా వీచసాగింది.

'కాని చాలా మంది నిరాడంబరంగానే ఉంటారు,' అన్నాడు ఫ్రెడ్. 'ఆస్ట్రేలియాలో మేం సంపాదించే డబ్బు గురించి కాని, లేదా మాకున్న కారు గురించి గాని గొప్పలు చెప్పుకోం. అంతేకాదు, మీరే ఉద్యోగం చేస్తున్నారని కూడా జనం మిమ్మల్ని అడగరు. అందరు మిమ్మల్ని అడిగే ప్రశ్న ఏమిటో మీకు తెలుసా?'

'ఏమిటది?' అడిగాడు ఇష్.

'మీరు ఏ ఆట ఆడతారు? అదీ వాళ్లు అడిగేది,' అన్నాడు ఫ్రెడ్.

'ఆస్ట్రేలియా అంటే నాకెంతో ఇష్టం. భారత్ కూడా క్రీడల పట్ల అదే తరహాలో ప్రవర్తించాలని నా కోరిక,' అన్నాడు ఇష్ ముందుకి వంగుతూ.

'ఇక్కడ ప్రతి ఒక్కరూ ఆట మీద మనస్సుని లగ్నం చేస్తారు,' అన్నాడు ఫ్రెడ్. 'మరి మీ దేశంలో జనం దేనిపైన పిచ్చి ఇష్టం చూపుతారు?'

'మా దేశంలో జనం ఎంతోమంది. వారు ఇష్టం చూపే విషయాలు కూడా ఎన్నో.. అదే మా సమస్య,' అన్నాడు ఇష్.

'కాని మతం, రాజకీయాలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తారు. ఇక ఆ రెండూ కలిస్తే వాటి పరిణామాలు మరింత ఎక్కువగా ఉంటాయి,' అని వివరించాను.

'అలాటి వాటికి నేను దూరంగా ఉంటాను. అయినా మా ఆస్ట్రేలియన్లకు రాజకీయాలు ఒక జోక్,' అన్నాడు ఫ్రెడ్ కారు ఆపుతూ.

మేం కారును పారామాట్టా పార్క్ అనే చోట పార్కు చేశాం. ఓల్డ్ కలోనియల్ హౌస్‌లో ఉన్న లచన్ రెస్టారెంట్‌కు మమ్మల్ని తీసుకెళ్లాడు ఫ్రెడ్. మేం రెస్టారెంట్‌లోకి వెళ్లగానే అక్కడ మాకోసం యిద్దరు ఎదురుచూస్తున్నారు.

'గుడ్ మార్నింగ్ మిస్టర్ గ్రీనర్, మిస్టర్ కట్లర్!' ఫ్రెడ్ మమ్మల్ని ఆ యిద్దరు పెద్దమనుషులకు పరిచయం చేశాడు.

'ఈ కుర్రాడేనా మీరన్న ప్రతిభావంతుడు?' అలీ వెన్ను తట్టుతూ అడిగాడు మిస్టర్ గ్రీనర్.

'ఔను, ఆ పైవాడే అలా తయారుచేసి పంపాడు,' అన్నాడు ఫ్రెడ్ మేమంతా టేబుల్ ముందు సర్దుకోగానే.

'మీకు నేను టిక్కట్లు యివ్వడంలో నాకు సాయపడిన పెద్దమనుషులు వీళ్లే, నా మాజీ స్నేహితురాలు కాదు,' అని అంటూ ఫ్రెడ్ మాకు కన్నుకొట్టాడు.

'ఏమన్నారు?' అన్నాడు ఇష్. ఫ్రెడ్ మమ్మల్ని అక్కడకి ఆహ్వానించడంలోని ఉద్దేశం మాకు అర్థం అయింది. అది ఒక వారం రోజులు మాత్రమే ఆడడం కోసం కాదు.

'గోవానుంచి నేను చేసిన ఫోన్‌కాల్స్ గుర్తున్నాయా? అవి వీళ్లకే చేశాను,' అన్నాడు ఫ్రెడ్.

'ఆస్ట్రేలియన్ స్పోర్ట్స్ అకాడెమీకి మిస్టర్ గ్రీనర్ అధ్యక్షులు. ఇక మిస్టర్ కట్లర్ ఏఐయస్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంకి ముఖ్యఅధికారి,' కాల్చిన రొట్టెపై వెన్నపూస్తూ అన్నాడు ఫ్రెడ్. 'అలీ ఎంత మంచి ఆటగాడో, నిజంగా ఎంతబాగా ఆడతాడో వాళ్ళతో చెప్పాను. సరైన శిక్షణనిస్తే ఒక గొప్ప ఆటగాడుగా పేరు తెచ్చుకునే ప్రతిభ వాడిలో ఉందన్న సంగతి కూడా చెప్పాను.'

జరగబోయే పరిణామాలని ఊహించుకున్న ఇష్ మొహం బిగుసుకుపోయింది. వాళ్లేమైనా అలీని స్పాన్సర్ చెయ్యాలనుకుంటున్నారా?

'మీతో ఆడిన ఫ్రెడ్, అతని కుర్రాళ్లూ మీరంత మంచి ఆటగాళ్లని అంటున్నప్పుడు, మేం చెయ్యదగినదంతా తప్పక చేస్తాం,' అన్నాడు మిస్టర్ గ్రీనర్.

'థాంక్‌యూ, థాంక్‌యూ,' అన్నాడు ఇష్ ఒక పక్క ఫ్రెడ్ వాడిని నిశ్శబ్దంగా ఉంచడానికి ప్రయత్నిస్తుంటే. ఇష్‌తో వచ్చిన చిక్కు అదే, వాడు తన అమితోత్సాహాన్ని దాచుకోలేడు. వాడి చెల్లెలు కూడా అంతే. బహుశా అది వాళ్ల వారసత్వమేమో!

'చూడండి,' గొంతు సవరించుకున్నాడు మిస్టర్ కట్లర్, 'ఏఐయస్, విభిన్న రాష్ట్రాలలో ఉన్న సంస్థలు పంపిన నియామకాలనుంచి అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. అలీ ఎంపిక అయేలా నేను చూడగలను. కాని, అలీ, ఆస్ట్రేలియాలోని ఏ రాష్ట్రంలోనూ నివసించటం లేదు కదా!'

'అయితే?' అడిగాడు ఇష్.

'ఏఐయస్ నియమావళి ప్రకారం, ఉపకారవేతనాన్ని అందుకునేవారు ఆస్ట్రేలియా వాసులై ఉండాలి, లేదా కనీసం నివాసిగా మారే ప్రక్రియను చేపట్టైనా ఉండి ఉండాలి.'

'మనం దీనికి మినహాయింపేం చేయలేమా?' అన్నాను. ఓమీ తన తిండి తినడంలో మునిగిపోయాడు, మాట్లాడే ఓపిక లేదు. మా మొత్తం ప్రయాణంలో ఓమీ, అలీ మాట్లాడే లేదు, ఆస్ట్రేలియన్ల యాస వాళ్లకి అర్థం అయి చావలేదు.

'మనం ఒకలా చేయొచ్చు,' అంటూ మిస్టర్ కట్లర్ ఒక ఫైలు అందుకున్నాడు. దానిని తెరిచి అందులోంచి కొన్ని కాగితాలను టేబుల్ మీదుంచాడు.

'O1 !' ఈ ఫార్మ్ కోసం కట్లర్ ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో తన పలుకుబడి ఉపయోగించాల్సి వచ్చింది,' స్నేహపూర్వకంగా నవ్వుతూ అన్నాడు మిస్టర్ గ్రీనర్.

'ఇవి ఆస్ట్రేలియా పౌరసత్వానికి సంబంధించిన కాగితాలు. మీకు తెలుసు కదా. ఈ ప్రపంచంలో లెక్కలేనంత మంది దీనిని కావాలని కోరుకుంటారు కాని, యిక్కడ, ప్రతిభను గుర్తించి, మేం అలీకి ఆస్ట్రేలియా పౌరసత్వం యివ్వాలనుకుంటున్నాం.'

అలీ, ఓమీ, టేబుల్ మీదున్న ఆ ఫారాలని చూసి, తినడం మధ్యలో ఆపేశారు.

'అయితే వాడు ఆస్ట్రేలియన్ అయిపోతాడా?' అన్నాడు ఓమీ.

'వాడో ఛాంపియన్ అవుతాడు,' అన్నాడు ఫ్రెడ్.

'వాడి తలిదండ్రులకు కూడా నివాసితులుగా ఉండే హక్కులు ఉంటాయి. ఇంకా ఇష్, నువ్వు... యిక్కడున్న నీ స్నేహితులు కూడా అప్లై చేయొచ్చు, మీకు అన్ని విధాలా మేం సహాయపడతాం. మంచి అవకాశాలు ఉన్నాయి,' అన్నాడు మిస్టర్ కట్లర్.

'నీకు ఆస్ట్రేలియా అంటే యిష్టం కదా,' ఇష్ కేసి కన్నుగీటాడు ఫ్రెడ్.

'ఆ కుర్రాడి భవిష్యత్తు గురించి ఆలోచించండి. నేను విన్నదేమిటంటే, వాడి ఆర్థిక పరిస్థితులు అంత బాగా లేవని...' అన్నాడు మిస్టర్ కట్లర్.

వాళ్ల ఉద్దేశం అలీ పేదవాడని. నేను తలాడించాను. అలీ జీవితం మారిపోతుంది. 'వాళ్లన్న మాటల్లో పాయింట్ ఉంది,' ఇష్‌తో అన్నాను. ఇష్ తన షాక్‌నించి యింకా తేరుకోలేదు.

'అలీనే ముందు మీరెందుకు అడిగి చూడరు? అది వాడి జీవితం, వాడు తీసుకోవలసిన నిర్ణయం!' అన్నాడు మిస్టర్ గ్రీనర్.

'ఔను, వాడిమీదేం ఒత్తిడి లేదు,' అన్నాడు ఫ్రెడ్ తన అరచేతులు రెండిటినీ తిప్పుతూ.

మేం ఎంతో సులభమైన రీతిలో వాళ్లిచ్చిన ఆఫర్‌ను అలీకి వివరించాం, వెయిటర్ ప్లేట్లను తీసేస్తుండగా.

'ఇంతకీ, అలీ... నీకేం కావాలి?' అడిగాడు ఇష్.

'నేను జట్టులో చేరగలిగితే, నేనెవరి తరపున ఆడాలి?' అన్నాడు అలీ.

'ఆస్ట్రేలియా,' జవాబిచ్చాడు మిస్టర్ కట్లర్.

'కాని నేను భారతీయుడిని కదా,' అన్నాడు అలీ.

'కాని నువ్వు ఆస్ట్రేలియన్‌వి కూడా అవుతావు. మాది బహుళ సాంస్కృతిక సమాజం,' అన్నాడు మిస్టర్ గ్రీనర్.

'వీలవదు,' అన్నాడు అలీ.

'ఏమిటీ?'

'నేను భారతీయుడిని. నేను భారత్ కోసమే ఆడాలనుకుంటున్నాను, వేరే ఏ దేశం కోసం ఆడను.'

'కాని అలీ, మేం నీకు మీ దేశం యిచ్చే అదే గౌరవాన్ని యిస్తాం, అంతేకాక మంచి శిక్షణ కూడా,' అన్నాడు మిస్టర్ గ్రీనర్.

'నాకో మంచి కోచ్ ఉన్నాడు,' అన్నాడు అలీ, ఇష్ వేపు చూస్తూ. గర్వంతో ఆ క్షణంలో ఇష్ మొహం వెలిగిపోయింది.

'మీ దేశంలో అది చాలా కష్టం. ఆ సంగతి నీ కోచ్‌కి కూడా తెలుసు,' అన్నాడు మిస్టర్ కట్లర్.

అలీ కొంతసేపు ఆగి నెమ్మదిగా మాట్లాడాడు.

'నేను ఆటగాడిని అవకపోయినా పరవాలేదు, కాని నేను భారతీయుడిని కాకుం పోవడం మాత్రం నేను సహించలేను,' అన్నాడు అలీ. అంత గంభీరమైన మాటలు వా మాట్లాడదామని బహుశా అనుకుని ఉండకపోవచ్చు, కాని యింతవరకు వాడు చేసిన మొర గంభీరమైన వ్యాఖ్యానం యిదే.

'కాని,' అన్నాడు మిస్టర్ కట్లర్. అతను ముందుకు వంగి తన చేతిని అలీ భుజంపై ఉంచాడు.

అలీ, ఇష్ వేపు జరిగి అతని వెనక దాక్కున్నాడు.

ఆ అధికారులు మరో అరగంట ప్రయత్నించారు. మేం అలీ తలిదండ్రులతో మాట్లాడటం వీలవుతుందా అని వాళ్లు మమ్మల్ని అడిగారు. కాని అది ఎలాగూ పని చెయ్య వాళ్లు గ్రహించారు. నేను మర్యాదగా సంభాషణ కొనసాగించాను.

'మమ్మల్ని క్షమించండి. మాకు తెలుసు, మీరు మాకిస్తున్నది ఒక గొప్ప గౌరవం అ అన్నాను. 'సారీ, ఫ్రెడ్, మాకోసం నువ్వు చేసింది ఎంతో గొప్ప విషయం.'

'ఇందులో పెద్దగా నేను చేసిందేమీ లేదు, మేట్. మీ కుర్రాడు మంచి ఆటగాడు, వా సంగతి తెలుసు. మీరు కొన్ని లక్షల మందిని సంతోషపరచగలిగినప్పుడు, మాలాంటివా గురించి చింతించడం ఎందుకు?' అని ఫ్రెడ్ నవ్వుతూ అన్నాడు. తను నిరుత్సాహపడి అతనెక్కడా తన మొహంలో చూపలేదు. అది క్రీడాస్ఫూర్తి అయుంటుందని ఊహించా

ఆఫీసర్లను వాళ్ల కారు వరకు దిగబెట్టాం.

'మీరు మరోలా అనుకోకండి, మేట్. బహుశా వచ్చేసారి, ఈ కేసులో మరో జన్మలో మీరు ఆస్ట్రేలియన్ కావచ్చు. ఎవరికి తెలుసు?' తన సిల్వర్ హోండా అకార్డ్ కారులోని డ్రై సీట్లో కూలబడుతూ అన్నాడు మిస్టర్ గ్రీనర్.

'నాకేం అలా అవాలని లేదు,' ఇష్ వెనక దాక్కున్న అలీ తన మొహం బయటకి వె అన్నాడు.

'ఏమిటీ?'

'వచ్చే జన్మలో ఆస్ట్రేలియన్ అవాలన్న కోరిక నాకు లేదు. నాకు నూరు జన్మలిచ్చినా జన్మల్లోనూ నాకు భారతీయుడిగానే ఉండాలని ఉంటుంది,' అన్నాడు అలీ.

ఒక విమానం మా తలలపై నుంచి ఎగురుతూ వెళ్లింది. నేను ఆకాశం కేసి చూ ఆరోజు రాత్రే నేనింటికి వెళ్లిపోతున్నందుకు ఆనందించాను.

●

# పదిహేను

విద్య. విద్య. విద్య – ఆమె పేరు అలారం లాగ నా తలలో మోగసాగింది. టొమాటోలు అమ్ముతున్న వాళ్లు, గోలికాయలు ఆడుతున్న కుర్రాళ్ల మధ్య నుంచి టైముకు చేరుకోవటానికి పరిగెత్తాను.

నేను చెయ్యవలసిన పని ఎంతో ఉంది. సరుకులను సరఫరా చేసే వాళ్లు నాకోసం ఎదురు చూస్తున్నారు, సరుకు రాశులు రాశులుగా పేరుకొంది, పంపాల్సిన సరుకు ఉండిపోయింది. అయినప్పటికీ విద్య గురించిన ఆలోచనలు వాటినన్నిటినీ అధిగమిస్తున్నాయి. నాలోని ఒక భాగం – తార్కికభాగం – ఆ ఆలోచన మంచిది కాదని నాతో చెప్పింది. స్త్రీలలాంటి తెలివి మాలిన వాటి గురించి ఆలోచిస్తూ వ్యాపారస్తులు తమ సమయాన్ని వృథా చెయ్యకూడదు. కాని నాలోని నిర్హేతుక భాగం దానిని ప్రేమిస్తోంది. ఈ క్షణంలో ఆ భాగమే నన్ను తన అధీనంలో ఉంచుకుంది. ఎక్కడుంది విద్య? మెట్లకిందనున్న బెల్లు వేస్తూ ఆమె కిటికీ వేపు చూశాను.

'గోవింద్,' విద్యా వాళ్ల నాన్న తలుపు తెరిచాడు. నేను గడ్డకట్టుకుపోయాను. మీరు ప్రేమించే అమ్మాయి కుటుంబంలోని ప్రతీ మగాడు మీలో భయాన్ని ఎందుకు నాటుతాడు?

'అంకుల్, విద్య...ట్యూషన్లు,' అన్నాను.

'మేడమీదుంది, డాబాపైన' అన్నాడు నన్ను లోనికి రానిస్తూ. కాఫీ టేబుల్పైనున్న న్యూస్పేపరు అందుకున్నాడతను. ముసలాళ్లు న్యూస్పేపర్లంటే ఎందుకు పడిచస్తారో? వార్తలు చదవడానికి యిష్టపడతారు, కాని వాళ్ళేం చెయ్యగలరు వాటి గురించి? డాబా పైకి వెళ్లడంకోసం మెట్లవేపు నడిచాను.

నేను మెట్లు ఎక్కుతుండగా ఆయన నాతో మళ్లీ మాట్లాడారు. 'ఎలా చదువుతోంది? మెడికల్ ఎంట్రెన్స్ పాసవుతుందంటావా?'

'ఆమె తెలివైన విద్యార్థి,' అన్నా చిన్న గొంతుతో.

'దమ్మిడీకి పనికిరాని, వాళ్ల అన్నలా కాదన్న మాట,' అన్నాడు అంకుల్. మళ్లీ న్యూస్ పేపర్లోకి తలదూర్చాడు, నన్ను పట్టించుకోవడం మానేస్తూ.

నేను మెట్లెక్కి డాబాపైకి చేరుకున్నాను. ఎయిర్హోస్టెస్ చిరునవ్వుతో విద్య అక్కడ నిల్చునుంది. 'ఆరుబయటున్న నా ట్యూషన్ప్లేస్కు స్వాగతం!'

ఆమె వెళ్లి ఒక తెల్లని ప్లాసిక్ కుర్చీలో కూర్చుంది, ఆమె ముందు ఒక టేబుల్, మరో కుర్చీ ఉన్నాయి. 'నాకెన్నో సందేహాలున్నాయి,' అందామె నోటుపుస్తకంలోని పేజీలు తిప్పుతూ.

టేబుల్ కిందనుంచి పొగ వస్తోంది.

'ఏయ్, ఏమిటిది?' అడిగాను.

'దోమలని తరిమేందుకు, మస్కిటో కాయిల్,' అందామె.

నేను టేబుల్ కిందకి వంగి పచ్చగా, గుండ్రంగా, కాలుతున్న కాయిల్‌ను చూశాను. నగ్నంగా ఉన్న ఆమె పాదాలను కూడా చూశాను. గోళ్లకి తను ప్రత్యేకంగా వాడే ముత్యం రంగు తెలుపు పాలిష్ వేసుకుని ఉంది. 'కాయిల్ పనిచెయ్యటం లేదు,' అన్నాను బయటికొస్తూ. నా తలపైన మోజీలు పార్టీ చేసుకోవడం నాకు కనిపిస్తోంది.'

'మోజీ?'

'ఆస్ట్రేలియాలో దోమలని వాళ్లు అలాగే పిలుస్తారు,' అన్నాను.

'ఓ, ఇప్పుడు మీరు విదేశాలనుంచి వచ్చిన సంగతే మరిచాను. ఎలా ఉంది ఆస్ట్రేలియా?

'బ్రహ్మాండంగా ఉంది,' ఆమెకేసి చూశాను. నన్ను నేను అదుపులో ఉంచుకోవాలని ప్రయత్నించాను. కాని ఉంచుకోలేకపోయాను, ముఖ్యంగా ఆ కాల్ తర్వాత. నేను అప్పటికే నా మనసుని తెరిచి చూపించేశాను. అంతవరకు దాన్ని నా గుండెకు ఎంత దగ్గరలో ఉంచి పట్టుకున్నప్పటికీ, దాన్ని ఆమె చూసేసింది.

నా ధ్యాస ఆమె వేసుకున్న దుస్తుల పైకి మళ్లింది. ఆమె ఈ రోజు ఒక కొత్త ఊదారంగు తెలుపురంగుల బాందినీ ప్రింటు సల్వార్ కమీజ్ ధరించింది, ఆమె నెక్లెస్‌కు నేరేడుపండు రంగు రాయి లాకెట్టుంది, దానికి మ్యాచింగ్‌గా చెవిపోగులు పెట్టుకుంది. ఆమె అప్పుడే స్నానం చేసింది. జుట్టు కొద్దిగా డెట్టాల్ సబ్బు వాసన..యింకా ఆమెకున్న ప్రత్యేకమైన వాసన ఏదో వేస్తోంది. స్నానం చేశాక ప్రతీ అమ్మాయికి ఒక అద్భుతమైన వాసన ఉంటుంది. దాని వాళ్లు సీసాల్లో పట్టి అమ్మాలని నాకనిపిస్తుంది.

'నేనడిగిన బహుమతి తెచ్చారా?' మౌనాన్ని ఛేదిస్తూ అంది. ఆమెను చూస్తూండిపోయి నేను సృష్టించిన నిశ్శబ్దాన్ని అది భంగపరిచింది.

'ఆఁ' అన్నాను.

నా జీన్స్ జేబులోంచి అగ్గిపెట్టెను బయటకు తీయడంకోసం లేచి నిల్చున్నాను.

'బ్లూ ఆరెంజ్ కేఫ్, కూల్' అందామె. ఆమె అగ్గిపెట్టెను అందుకుని తన నాజూకైన సన్నని వేళ్లతో తెరిచింది.

'వావ్, ఒక ఆస్ట్రేలియా బీచ్ నా చేతుల్లో ఉంది,' అందామె. నేనేదో రాణీగారి వజ్రాలు దొంగిలించి ఆమెకు బహుమతి యిచ్చినట్లు ఆమె గర్వంతో దాన్ని పట్టుకుంది.

'నాకు సిల్లీగా అనిపిస్తోంది. ఒక మంచి బహుమతి మరేదైనా నీకోసం నేను తీసుకు రావలసింది..' అన్నాను.

'లేదు, లేదు, యిదే ఎంతో బావుంది. చూశారా, యిందులోని ఒక చిన్న గవ్వ [illegible] ముందుకు వంగి చూడమని చేత్తో సైగ చేసింది. అగ్గిపెట్టెలోని వస్తువులను చూడటానికి యిద్దరం ఒకేసారి ముందుకు రావడంతో మా తలలు ధనాలున కొట్టుకున్నాయి.

మేం దగ్గరగా రావటంతో ఆమె కాలివేళ్లు నా కాలివేళ్లను స్పృశించాయి.

'ఔచ్,' అందామె తన పాదాలను వెనక్కి తీసుకుంటూ.

'ఏమైంది?' అడిగాను.

'అబ్బే. ఏంలేదు...మస్కిటో కాయిల్,' అందామె. 'కాలుతున్న దాని కొస నా కాలుకి తగిలింది.'

నేను తిన్నగా కూర్చున్నాను. నీటిబిందువులు ఆమె జుట్టులోంచి నా తలపైన పడ్డాయి. ఆమె తలపైన గాలిలో చుట్టూ తిరుగుతున్న దోమల్లోని సగం దోమలు నా తలపైకి మారాయి.

'నేను ఏ మాత్రం ఖర్చుపెట్టని స్థితిలో ఉన్నానా?' అన్నాను.

'అదేంకాదు.. ఆ టెలిఫోన్ కాల్‌కే చాలా ఖర్చయి ఉండాలి.'

'ఔను, ఐదు డాలర్ల అరవై సెంట్లు,' అన్నాను. మరుక్షణమే అకౌంటెంట్‌లా అలా మాట్లాడినందుకు విచారించాను.

'అదిగో చూశారా! ఏమైతేనేం, జీవితంలోని ఉత్తమ బహుమతులన్నీ ఉచితంగానే దొరుకుతాయి,' అంటూ ఆమె తన జుట్టుని రబ్బరుబ్యాండ్‌తో బిగించటానికి ముందుకి వాగింది.

నేను తలూపాను. ఓకే, నాలోని తార్కికుడు యిక చాలని నాతో అన్నాడు. చదువు చెప్పే సమయం వచ్చింది.

నేను పుస్తకాలు తెరిచాను. నేను భయపడుతూ వస్తున్న ప్రశ్న ఆమె నన్నడిగింది, 'ఇంతకీ నాకు ఫోన్ ఎందుకు చేసినట్టు?'

'నేను నీకు చెప్పానుగా!' గొణిగాను.

'నన్ను నిజంగా మిస్ అయారా?' అందామె తన అరచేతిని నా చేతిపైన ఉంచుతూ.

నేను నా చేతిని అసంకల్పితంగా వెనక్కి లాక్కున్నాను. ఆమె ఆశ్చర్యపోయినట్టు కనిపించింది.

'ఐయామ్ సారీ, విద్యా. నేనలా చేసి ఉండాల్సింది కాదు. నేను నా వ్యాపారం మీద దృష్టి పెట్టాలి. నిజంగా ఇది నాకు సరిపడే విషయం కాదు..కాని...' అని అంటూ పక్కకి తిరిగాను. ఆమెకేసి చూస్తూ మాట్లాడలేకపోయాను. లేక మరోలా చెప్పాలంటే ఆమె నాకేసి చూస్తున్నప్పుడు నేను మాట్లాడలేకపోయాను.

'మరేం ఫరవాలేదు, మీరు విచారించవలసిన పనిలేదు,' అందామె.

'అదికాదు, అటువంటి భావాలకు నాదగ్గర సమయంలేదు,' అన్నాను దృఢమైన గొంతుతో. 'అదీగాక ఈ చోటు సరైనది కాదు..నా ప్రాణస్నేహితుడి చెల్లెలితో? వాట్ ద ఫక్...ఊప్స్. సారీ.'

ఆమె వెక్కిరింపుగా నవ్వింది.

'సీరియస్‌గా తీసుకో, విద్యా. ఇది సరికాదు. నేను నీ టీచరుని, మీ అన్నయ్య తన స్నేహితుడిగా నన్ను నమ్ముతున్నాడు, నాకు బాధ్యతలున్నాయి – అప్పులు, వ్యాపారం, యింకా మా అమ్మ. నీకింకా పద్దెనిమిదేళ్లు రాలేదు.'

'రెండు..' తన రెండువేళ్లు కదిపిందామె. 'రెండునెలల తర్వాత నాకు పద్దెనిమిదేళ్లు వస్తాయి. అప్పుడు నాకోసం మరో మంచి బహుమతి తీసుకురావచ్చు, సరే, దాన్ని వదిలేయండి. మీరు చెప్పడం కొనసాగించండి.'

'సరే అయితే.. నేను చెప్పదలుచుకున్న పాయింట్ ఏమిటంటే... తర్కవిరుద్ధమైన భావోద్వేగాలకి నేను గురికాకుండా ఉండేటందుకు ముఖ్యమైన కారణాలు ఎన్నో నాకున్నాయని. అంతేకాక నేను కావాలని కోరుకున్నది...'

ఆమె లేచి నిల్చుంది, నావేపుకి వచ్చింది. మరీ బలహీనంగా ఉన్న నా ప్లాస్టిక్ కుర్చీ చేతి మీద కూర్చుంది.

తన వేలుని నా నోటిపైన ఉంచిందామె. తన అరచేతుల్లోకి నా మొహాన్ని తీసుకుంది.

'ఏయ్, నువ్వు రోజూ గడ్డం గీసుకోవా?' అందామె. గాలిలోకి చిన్న తుంపరని ఉమ్మింది.

'ఏమైంది?' అని అంటూ ఆమెవేపు చూశాను.

'నన్నో దోమ ముద్దు పెట్టుకున్నట్టు ఉంది,' అంటూ మళ్లీ ఉమ్మింది. 'అది యింకా నా నోట్లోనే ఉందా?'

తన నోరు తెరిచి నాకు దగ్గరగా తీసుకొచ్చిందామె. ఆమె పెదాలు నా పెదాలకి ఎనిమిది మిల్లీమీటర్ల దూరంలో ఉన్నాయి.

వేగంగానే మధ్యనున్న దూరం సున్నావరకు తగ్గిపోయింది. ఆమే నావైపు జరిగిందో లేక నేనే ఆమెవైపు జరిగానో నాకు తెలియదు. ఆ కొద్దిపాటి దూరం ఉన్నప్పుడు ఎవరు ముందు చొరవ తీసుకున్నారో చెప్పటం కష్టం. నా పెదాలమీద వెచ్చగా ఏదో తగిలినట్టు అనిపించింది. మేం మరీ దగ్గరకు వచ్చినట్టు..లేదా బహుశా మరీ దూరమైనట్టు.. గ్రహించాను.

మేం మళ్లీ ముద్దుపెట్టుకున్నాం. మా ఇద్దరి తలలపైనున్న దోమలు తిరిగి కలుసుకున్నాయి.

నేను మొదటిసారి ముద్దుపెట్టుకున్నప్పుడు నాకు నక్షత్రాలు కనిపించాయని, తియ్యటి సంగీతం వినిపించిందని చెప్పడానికి ఎంతో యిష్టపడతాను. కాని మా పరిసరాల్లోంచి వినిపించే శబ్దాలు వేరువేరుగా ఉన్నాయి. అవి (అ) కింద వంటగదిలోంచి విద్యావాళ్లమ్మ ప్రెషర్‌కుకర్ వేసిన ఈల (ఆ) రాబోయే ఎలక్షన్ల కోసం వివిధ పార్టీలు ఆటోల్లో చేసే ప్రచార రణగొణ ధ్వనులు (ఇ) మోజీలు ఎడతెగకుండా చేస్తున్న ఝుంకారధ్వని. కాని మీరు ముద్దు పెట్టుకుంటున్నప్పుడు మధ్యలో ధ్వని, దృశ్యం మాయమవుతాయి. మా చుట్టూ ఉన్న మిగిలిన డాబాలు ఖాళీగా ఉన్నాయా లేదా అని ఒకసారి చూశాను. తర్వాత నాకళ్లు మూసుకున్నాను.

'విద్యా, మనమేం చేస్తున్నాం,' అన్నాను ఆమెను వదిలిపెట్టకుండానే. నేను ఆపుకోలేకపోయాను. ప్రోబబిలిటీ, ఆల్‌జీబ్రా, ట్రిగొనామెట్రీ, కాల్‌క్యులస్ – ఆ క్లాసులన్నిటిలో నేను నా ఆవేశాన్ని అణుచుకున్నాను, అదిప్పుడు భగ్గుమని మండుతూ బయటపడుతోంది.

'మరేం ఫరవాలేదు, మరేం ఫరవాలేదు,' అని నాకు భరోసా యిస్తూ, నన్ను ముద్దు పెట్టుకోసాగింది.

మేమిద్దరం విడిపోయాం – ఎందుకంటే ఆవేశంలో ఉన్నవాళ్లకి కూడా ఆక్సిజన్ కావాలి. పెద్దగా నవ్వుతూ నావేపు చూసిందామె.

నేను నా పెన్నులూ, పుస్తకాలూ సర్దాను. ఈ రాత్రికి యిక లెక్కలు లేవు.

'నా కళ్లల్లోకి చూడటం లేదెందుకూ?' అందామె, తుంటరితనం నిండిన గొంతుతో.

నేను మౌనం వహించాను.

'నువ్వు నాకన్నా వయస్సులో పెద్దవాడివి, లెక్కల్లో నాకన్నా నూరుశాతం మెరుగు, కాని కొన్ని విషయాల్లో నేను నీకన్నా ఎంతో తెలివైనదాన్ని.'

'ఓ, అలాగా?' నా టెక్స్ట్‌బుక్స్‌ను సర్దుకుంటూ బలహీనంగా సవాలు చేశాను.

ఆమె నా గడ్డం పట్టుకుని పైకెత్తింది.

'నాకు పద్దెనిమిదేళ్లు వస్తున్నాయి. నేను ఏది కావాలనుకుంటే అది చేయగలను,' అందామె. ఎలక్షన్ల ప్రచారంలో పాల్గొంటున్న ఒక ఆటో లౌడ్‌స్పీకరు నేపథ్యంలో మోగసాగింది. 'ఎలక్షన్‌లో నేను వోటు వెయ్యగలను,' చెబుతూ పోయింది 'బ్యాంకు అకౌంటు ఉంచుకోగలను. నేను పెళ్లి చేసుకోగలను, నేను...'

'చదువుకోగలవు. ఒక మంచి కాలేజీలో చేరడానికి ప్రయత్నించగలవు,' అంటూ ఆమె మాటలకు అడ్డొచ్చాను.

ఆమె నవ్వింది. మేం లేచి నిల్చున్నాం. డాబామీదున్న వాటర్‌ట్యాంకువేపు నడిచాం. ట్యాంకుని ఆనుకుని నిలబడి సూర్యుడు అస్తమించడాన్ని చూశాం. ఒక్క లెక్కలు తప్ప మిగిలిన అన్ని విషయాలూ మాట్లాడుకున్నాం. అకాడమీ గురించి, ఫ్రెడ్‌తో డిన్నరు, నీలంగా ఉన్న ఆస్ట్రేలియన్ ఆకాశం, బోండీ బీచ్‌లోని నురుగులాటి నీళ్ల గురించి ఆమెకు చెప్పాను.

ఆమె ఎంతో ఉద్రిక్తతతో వింది. బీచ్ దగ్గర తనకో యిల్లు ఉంటే బావుండునని అంది, ఇంట్లోని గోడలకు గులాబీరంగు, పసుపురంగు వేస్తానంది. ఏవేవో ఊహించుకునేప్పుడు కూడా ఆడవాళ్లు దృశ్యాలని ఎంత కచ్చితంగా చెప్పగలరో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది.

'కాఫీ కావాలా?' అందామె.

'దానికోసం నువ్వు కిందకి వెళ్లాలిగా!' అన్నాను ఆమె చేతిని అప్రయత్నంగా నా చేతిలోకి తీసుకుంటూ. నాలోని గొంతు ఇంకా వద్దని అంటూనే ఉంది, కాని ఆ గొంతు ఇప్పుడు బలంగా పలకడం లేదు.

'వెళ్లక్కరలేదు, వాటర్‌ట్యాంక్ కింద రహస్యంగా దాచి ఉంచాను. రా,' అంటూ నా చెయ్యి పట్టుకుని లాగింది.

ఐదడుగులున్న ఆ వాటర్‌ట్యాంక్ సిమెంటు స్తంభాల మీద పైకి లేపబడి ఉంది. ట్యాంకుకీ నేలకీ మధ్య నాలుగడుగుల ఖాళీ ఉంది. మేం ఆ జాగాలో కూర్చున్నాం.

'నా చిన్నప్పటి నుంచి యిది నాకెంతో యిష్టమైన చోటు,' అందామె.

మోకాళ్ల మీద వంగి లోనికి దూరాను. ఆమె నన్ను అనుసరించింది. ఒక పిక్నిక్ బాస్కెట్‌ను బయటకు లాగింది. అందులో ఒక థెర్మాస్ ఫ్లాస్కు, ఎరుపురంగు ప్లాస్టిక్ కప్పులు, మారీ బిస్కట్లూ ఉన్నాయి.

'విద్యాస్ రూఫ్‌టాప్ కేఫ్‌కి స్వాగతం, సర్,' అందామె. నాకో కప్పు అందజేసింది.

నేను ఆమెవేపు చూశాను. ఆమె ఎంత అందంగా ఉందంటే, ఆమెకు మ్యాథ్స్ చదవాల్సిన అవసరం లేదు. మ్యాథ్స్ నాలాటి ఓడిపోయేవారి కోసమే.

నేను ఒక గుక్క తాగాను. నా పెదాలు యింకా ఆమె పెదవుల స్పర్శని అనుభవిస్తూనే ఉన్నాయి. నేను నా మోచేతుల మీద తల ఆన్చి పడుకుందామనుకున్నాను. కాని కాంక్రీటు నేల అవడంవల్ల నొప్పి పుట్టింది.

'వచ్చేసారికి దిళ్లు తీసుకొస్తాను,' అందామె.

'అది బావుంటుంది,' అన్నాను.

మేం కాఫీ తాగాక బయటికొచ్చాం. డాబామీదున్న బల్బు స్విచ్ వేశాం. ముద్దులనీ, నా కాఫీని మరిచిపోటానికి టెక్స్ట్‌బుక్‌లోని పేజీలు తిరగేయసాగాను. మొట్టమొదటిసారి నా జీవితంలో ఇంటిగ్రేషన్ సింబల్స్ కళావిహీనంగా కనిపించసాగాయి. ఒక స్థాయిలో మ్యాథ్స్ మిమ్మల్ని విసిగిస్తుంది.

'థాంక్స్' అన్నాను.

'దేనికీ?' అడిగిందామె.

'కాఫీకి, యింకా... నీకు తెలుసు.'

వంగి నా బుగ్గను ముద్దుపెట్టుకుందామె. 'బహుమానానికి థాంక్స్, నిజమైన, సన్నిహిత స్నేహానికిచ్చిన బహుమానం.'

నిజమైన-సన్నిహిత-స్నేహం, అడ్డుగీతలు మధ్యలో ఉన్న మరో చిన్నమాట, దాని అర్థం పురోగతి.

నేను మెట్లు దిగి లివింగ్‌రూంలోంచి బయటకు వెళ్లాను.

'ఎంత మంచి బాధ్యతగల కుర్రాడో! ఇష్ యితని దగ్గరనుంచి ఏం నేర్చుకోలేదు,' విద్య వాళ్ల నాన్న తన భార్యతో అంటున్నాడు, తలుపుని నేను మూస్తుండగా.

*

నేను నా అకౌంట్లు అంతకన్నా వేగంగా చేసి ఉండేవాడిని – దానితో పోటీగా ఈ ఎస్‌ఎమ్‌ఎస్ సంభాషణ లేకుండా ఉంటే. నా ఫోను ఐదోసారి బీప్ యివ్వసాగింది.

'ఎస్‌ఎమ్‌ఎస్‌లు ఎవరికి యిస్తున్నావు?' కౌంటర్ దగ్గరనుంచి అడిగాడు ఓమీ.

అప్పుడు సాయంకాలం ఐదుగంటలయింది, యించుమించు షాపు మూసేసే సమయం. ఇష్ ఒక కేంద్రీయ విద్యాలయానికి వెళ్లాడు, సాయంకాలం హారతి కోసం ఓమీ వెళ్లవలసి ఉంది. నా చుట్టూ రెండు డజన్ల ఇన్‌వాయిస్‌లు, నోటుపుస్తకాలు, పెన్నులు, ఒక క్యాల్క్యులేటరు ఉన్నాయి.

'ఏం లేదు, ఒక సప్లైయర్‌తో బేరం ఆడుతున్నాను,' అన్నాను, నా ఫోన్ గొంతు నొక్కేస్తూ.

'వాడిని పిలవకూడదూ?' అన్నాడు ఓమీ.

'అలా చేస్తే మనం ఏదో తొందరలో ఉన్నట్టు అనిపిస్తుంది వాడికి. అందుకే మనకి వాడే కాల్ చేస్తే బావుంటుందని నా ఉద్దేశం.'

'ఖాతాలు ముందు పూర్తిచెయ్యి, గోవింద్. పంపించవలసిన సరుకు బోల్డు పడి ఉంది, ఇక్కడంతా గందరగోళంగా ఉంది,' అన్నాడు ఓమీ, జాడీలోంచి ఒక పిప్పరమెంటు తీసుకుని నోట్లో వేసుకుంటూ. నేనేం జవాబ్విలేదు. ఎస్‌ఎమ్‌ఎస్‌లనుంచి వాడి దృష్టి పక్కకి మళ్లిస్తే చాలు.

నా ఫోను తళుక్కుమంది మళ్లీ.
ఇవాళ నా పుట్టినరోజు.
నా పద్ధతిలో పండగ చేసుకుంటాను.
కేకు తెస్తున్నావా, లేదా?

నా ఫోనులో విద్య నంబరును 'సప్లైయర్ విద్యానాథ్' పేరున ఉంచాను, మరెవరైనా దానిని అందుకుంటే, వారికి తెలియకుండా ఉండేందుకు. అంతేకాదు, మెసేజ్‌లను చదివిన వెంటనే నేను వాటిని తొలగించేవాడిని.

'ఇష్ చెల్లెలికి దూరంగా ఉంటున్నావనే అనుకుంటాను!' అన్నాడు ఓమీ, నేను మెసేజ్‌లు చూస్తుంటే. నా చేతులు గడ్డకట్టుకుపోయాయి. నాకు నేను సర్ది చెప్పుకున్నాను, అది కాకతాళీయం. నేను మెసేజెస్ ఎవరికి పంపుతున్నది ఓమీకి తెలియదు. *శాంతంగా ఉండాలి!*

ఎస్‌ఎమ్‌ఎస్‌కి జవాబిచ్చాను.
ఓకే, గెలుపునీదే. చిన్న కేకు తీసుకొస్తాను.
ఇప్పుడు నువ్వు చదువుకో, నా పని నన్ను చేసుకోనీయి. ☺
ఫోన్ పక్కన పెట్టేశాను. చిరునవ్వుతో ఉన్న మొహాలు నా జీవితంలోకి ప్రవేశించాయి.

'నేను ఆమెకు పాఠాలు చెప్తాను, ఓమీ...ఎంట్రన్సు పరీక్షలకు ముందు కొన్నినెలలు మాత్రమే!' అంటూ, జమాఖర్చుల కాగితాల్లోకి తలదూర్చాను.

'అయితే ఆమె...,' మళ్లీ మొదలెట్టాడు ఓమీ.

'ఏమిటీ, నన్ను అకౌంట్సు రాయమంటావా, లేక నా విద్యార్థులగురించి సొల్లు కబుర్లు చెప్పుకుందామంటావా?' ఓమీకేసి కోపంగా చూశాను.

పరిగెత్తుకుంటూ షాపులోకి వచ్చాడు మామ. 'టీవీ ఆన్ చెయ్యండి, వేగంగా..'

'రెండు విమానాలు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్సును ఢీకొన్నాయి,' అని బీబీసి వార్తాచానల్ రీడర్ అన్నాడు. వాళ్లు ప్రత్యక్ష ప్రసారంలో చూపిస్తున్న దృశ్యాలు సైన్స్ ఫిక్షన్ సినిమాల కన్నా నమ్మశక్యం కానివిగా అనిపించాయి. వంద అంతస్తులున్న ఆ రెండు ఆకాశహర్మ్యాలకీ మధ్యలో లోతైన కోతలు! ఎవరో బ్రెడ్డుని మధ్యలో కోసినట్టు!

'వరసగా రెండు ప్లేన్లు వెళ్లి ఢీకొన్నాయంటే ఇదేదో ఉగ్రవాదుల పనే అయుంటుంది,' ఆర్మీలోని ఒక నిపుణుడు టీవీలో చెపుతున్నాడు. 'ఈ ప్రపంచం ఇక మునుపటిలా ఉండనే ఉండదు,' అన్నాడు ఇజ్రాయిల్ ప్రధాని.

మేం షాపు షట్టర్లని సగం మూసేశాం. గుడిలో ఉన్న ప్రతీ ఒక్కరూ టీవీల చుట్టూ చేరారు, కట్టడాలు నేలకూలడాన్ని మళ్లీ మళ్లీ చూపిస్తున్నాయి అవి. మసిబారిన పొగ, కాంక్రీటు ధూళి న్యూయార్కు వీధులనిండా పరుచుకునుంది. కొన్నివేలమంది జనం మరణించి ఉండవచ్చని రిపోర్టులు అన్నాయి.

'ఎవరు ఈ...' అన్నాడు ఇష్ దుకాణానికి తిరిగొచ్చాక.

'ముస్లిం ఉగ్రవాదులు..వాళ్లే అని నేను గ్యారంటీగా అంటాను,' అన్నాడు మామ. ఆయన ఫోన్ మోగింది. ఫోన్ నంబరు చూసి, ఆయన లేచి నిల్చున్నాడు, అప్రమత్తుడయాడు.

'పరేశ్‌గారూ?' అన్నాడు మామ, ఆతని గొంతు 'దాసోహం' అన్నట్టుంది.

పరేశ్‌గారు మాట్లాడింది నాకు వినబడలేదు.

'దాన్నే చూస్తున్నాను,' అన్నాడు మామ. 'వాళ్లంతా భయంకరంగా తయారయారు.. ఔను, ఔనండీ, మేం ఎలక్షన్లకు రెడీగా ఉన్నాం, పరేశ్‌గారూ..ఔను,' అన్నాడు మామ తన గుండెమీది చెమటను తుడుచుకుంటూ. 'బేల్‌రాంపూర్ ఒక సమస్యకాదు.. అవునండీ.. మిగిలిన పరిసరాల్లో పని జరగాల్సి వుంది, కాని మీకు తెలుసుకదా, హస్‌ముఖ్‌గారు.. ఆయన అంతగా పనిచెయ్యటం లేదు...' అన్నాడు మళ్లీ.

బిట్టూమామ మాకు దూరంగా వెళ్లాడు. వచ్చేవారంలో జరిగే ఎలక్షన్ల సందర్భంగా పరేశ్‌గారు ఆయనకి ఏవో టిప్స్ యిచ్చారు.

తర్వాత, రాత్రి మొట్టమొదటి అనుమానితుల ఫోటోలను విడుదల చేశారు. కొన్ని నెలల క్రితం నలుగురు ముస్లిం కుర్రాళ్లు ఫ్లైయింగ్ స్కూళ్లో, విమానం నడపటం ఎలాగో నేర్చుకోవటానికి, చేరారు. ఆఫీసుల్లో పెట్టెలకు కట్టిన తాళ్లు కోసే సాధారణ కత్తులతో బెదిరించి విమానాన్ని దొంగిలించారు, హైజాక్ చేసిన విమానాలతో ప్రపంచంలోనే మనుషుల మొట్టమొదటిసారి చేసిన, ఒళ్లు గగుర్పొడిచే విధ్వంసం అది.

చీపురుపుల్లలా సన్నంగా ఉన్న బిన్‌లాడేన్ అనే ఒక ముసలాడు ఒక అమెచ్యూర్ వీడియోను విడుదల చేశాడు, ఆ ఆలోచనంతా తనదే అని అన్నాడు.

'ఏమైంది?' మామని అడిగాడు ఓమీ, ఆయన ఫోన్‌లో మాట్లాడటం పూర్తయాక.

'హస్‌ముఖ్‌గారు అన్నీ తనకే తెలుసని అనుకుంటాడు, ప్రతీదానికి తన అంగీకారం తెలుపుతాడు, తన నియోజకవర్గంలోని వీధుల్లో మాత్రం తిరుగడు.'

'పరేశ్‌గారికీ విషయాలు నచ్చటం లేదా?' అన్నాడు ఓమీ.

'నావరకు ఆయన సంతృప్తిగానే ఉన్నారు, ఆయన ఎక్కువ ఆందోళన చెందటం లేదు. రాబోయే ఉపఎన్నికలు కేవలం గుజరాత్‌లోని రెండు సీట్లకే. అసలైన ఎన్నికలు వచ్చే సంవత్సరం వస్తాయి.'

'మామా, అయితే వచ్చే సంవత్సరం, మన కుటుంబంలో ఒక ఎంఎల్‌ఏ ఉంటాడన్నమాట.' అన్నాడు ఓమీ, మామ వీపు తడుతూ.

ఆఖరుసారి హారతికి టైమయిందని చెప్పడానికిగాను గుడిలోని గంటలు మోగాయి. ఓమీ, మామా వెళ్లడానికని లేచి నిల్చున్నారు.

'నాకా అర్హత ఉందని పరేశ్‌గారికి నేను నిరూపించుకోవాలి. ఈ సీటు గెలిస్తే, నాకది సాయపడుతుంది,' అన్నాడు మామ.

'ఇంకేమైనా సాయం కావాలా?' అన్నాడు ఓమీ. 'ఇప్పటికే నువ్వు చాలా చేశావు,' అంటూ మామ, ఓమీని ముద్దుపెట్టుకున్నాడు. 'కాని వచ్చేవారం మనం మరింత పనిచెయ్యాలి. పరేశ్‌గారు అనడం ఏమంటే ఈ దాడులు మనకు ప్రయోజనం కలిగిస్తాయని. పూజ సమయంలో మనం అందరికీ చెబుదాం,' వాళ్లు షాపునుంచి బయటపడి గుడిలోకి వెళ్లిపోయారు.

'నీ ఫోన్ మెరిసింది, దానిని 'నిశ్శబ్దంగా' ఉంచావా?' అన్నాడు ఇష్. నేలమీద చెల్లాచెదురుగా పడున్న ఇన్‌వాయిస్‌లను ప్రోగు చేయసాగాడు. ఆ రాత్రికి దుకాణం మూసేద్దామని అనుకుంటున్నాం.

'ఓ, బహుశా పొరపాటున అలా చేసి ఉంటాను,' అని అంటూ ఫోన్ అందుకున్నాను. 'ఎవడో ఒక సప్లైయర్ నాకు మెసేజీలు పంపుతున్నాడు.'

సప్లైయర్ విద్యానాథ్ పంపిన మెసేజీ తెరిచి చూశాను.

నేను చదువుకుంటున్నప్పుడు, ముద్దుల గురించి ఆలోచనలు వస్తాయి.

నువ్వే.. నువ్వు మాత్రం జ్ఞాపకం వస్తుంటావు, మనం ముద్దులని మిస్ అవుతుంటాం.

ఫోన్‌ని జేబులో పెట్టుకున్నాను.

'ఏమిటి? ఏదైనా అమ్మాలని ప్రయత్నమా?' అన్నాడు ఇష్.

'ఔను, నన్ను ఒప్పించటానికి పడుతున్న తాపత్రయం..' అని అంటూ క్యాష్‌బాక్సు తాళం వేశాను.

*

'ఆ ముసలాడు వినడని ముందే నాకు తెలుసు,' అన్నాడు మామ.

ఆయన 'మూడ్' కోపానికీ కన్నీళ్లకీ మధ్య ఊగిసలాడింది. ఆయనలాటి దృఢమైన ఒక పెద్దమనిషికి ఏడవటం కష్టంగానే ఉంటుంది. అయినా, ఎన్నో నెలలు కష్టపడ్డాక ఎన్నికల్లో ఓడిపోవటం మరింత కష్టం కలగజేస్తుంది. ఓట్లు లెక్కిస్తున్న బూత్‌ల బయట మేం నిల్చున్నాం. ఎన్నికలకు సంబంధించిన అధికార్లు యింకా ఆఖరిఓట్ల లెక్కింపులోనే ఉన్నారు, లౌకిక పార్టీ మనుషులు అప్పటికే బయట డప్పులు వాయిస్తూన్నారు.

'బేల్‌రాంపూర్ ఓట్లకేసి చూడు,' అన్నాడు మామ బ్యాలెట్ బాక్సుల వేపు చూపిస్తూ, 'హిందూపార్టీ బ్రహ్మాండమైన విజయం సాధించింది, అది నా ప్రాంతం. దాని చుట్టుపక్కల నున్న రెండుచోట్లు నాకిచ్చారు, అక్కడ కూడా మెజారిటీ ఓట్లు సాధించాం.'

సుమారు ఇరవైమంది మనుషులు, ఆయన్ని సమర్థించినవారు, తలలు కిందికి దించుకుని ఉన్నారు.

'ఇక మిగిలిన చోట్లలో ఏం జరిగిందో చూడు. రోజంతా ఆ ముస్లిం ప్రొఫెసర్‌కి చెయ్యడానికేం పనిలేదు. ఆయన ముసలి ఆడవాళ్లను కూడా కలిశాడు. కాని హస్‌ముఖ్‌గారేమో? తనో అగ్రకులానికి చెందినవాడినన్న అహంకారం ఆయనకుంది, సందులమ్మట నడవలేక పోయాడు, తను ఎలక్షన్లలో గెలవడానికి కారులోంచి చెయ్యి ఊపితే చాలు అని అనుకున్నాడు. ఇప్పుడు చూడు, ఓట్లు లెక్కపెట్టడం ప్రారంభమైన రెండుగంటలకే పారిపోయాడాయన.'

మామ తన చేతుల్తో మొహానికి పట్టిన చెమట తుడుచుకున్నాడు, మళ్లీ చెప్పసాగాడు, 'నేను మాత్రం ఒక పురోహితుల కుటుంబంలోంచి రాలేదా? మురుగుకాలువలు పారుతున్న ముస్లింల సందులూగొందులకు వెళ్లలేదా? హిందూ ఓటర్లు అక్కడ లేరా? ఆయనగారు ఎందుకు వెళ్లలేదు?'

లౌకికపార్టీ కార్యకర్తలు మామ తాలూకా జట్టుని చూసి ఎకసక్కెంగా నవ్వారు. మా జట్టులోని కొంతమంది సభ్యులు డప్పువాయిస్తున్నవాడిని వేళాకోళం చెయ్యటంతో ఉద్రిక్తత నెలకొంది.

'పరిస్థితి దరిద్రంగా తయారవుతుంది,' ఓమీ చెవిలో అన్నాను. 'ఇక్కనుంచి వెళ్దాం పద.'

'నేను రాలేను. మామకి నా అవసరం ఉంది,' అన్నాడు ఓమీ.

ఒక తెల్లరంగు మర్సిడీజ్ కారొచ్చి ఓట్లు లెక్కపెడుతున్న స్టేషన్ ముందు ఆగింది. దాని వెనకే ఒక జీపులో బాడీగార్డులు వచ్చారు. మర్సిడీజ్ తలుపు తీస్తుండగా ఆ చోటుని గార్డులు చుట్టుముట్టారు. పరేఖ్‌గారు కారులోంచి దిగారు.

మామ, పరేఖ్‌గారి దగ్గరకు పరుగెత్తాడు, నేలమీద మోకరిల్లి పరేఖ్‌గారి పాదాలమీద తన చేతులు వేశాడు.

'నేను అపరాధిని, నన్ను శిక్షించండి,' అన్నాడు మామ, బరువెక్కిన గొంతుతో.

పరేఖ్‌గారు తన రెండుచేతులూ మామ తలపై ఉంచాడు. 'బిట్టూ లే!'

'వద్దు..వద్దు..నాకిక్కడే చనిపోవాలనుంది. మీవంటి మహానుభావులకు సమయానికి సాయపడలేకపోయాను,' గట్టిగా ఏడవటం ఆపలేదు మామ.

పరేఖ్‌గారు అక్కడున్న యువకులవేపు తీవ్రంగా చూశారు. ప్రతిఒక్కరూ వెనక్కి జరిగారు. పరేఖ్‌గారు మామ భుజాలు పట్టుకుని లేవదీశారు. 'పద, విశాలాకు డిన్నరు తినడానికి వెళ్దాం, మనం మాట్లాడుకోవలసింది చాలా ఉంది.'

మామ, పరేఖ్‌గారి కారువేపు నడిచాడు. ఆయన తల యింకా కిందకు దించుకునే ఉన్నాడు.

'రా నాయనా!' ఓమీతో అన్నాడు పరేఖ్‌గారు. ఇష్ నేనూ ఒకరివైపు ఒకరు చూసుకున్నాం. బహుశా ఇష్, నేనూ అక్కడనుంచి కనిపించకుండా పారిపోవడానికి అదే సరైన సమయం అనిపించింది.

'ఇష్, గోవింద్ మనతో రావచ్చా? గాంధీనగర్‌కు వాళ్లు వచ్చారు,' అన్నాడు ఓమీ. విశాలాలో పార్టీ మేము కూడా తీసుకుంటే బావుంటుందని వాడు అనుకున్నట్టుంది, ఎందుకంటే సాధారణంగా అక్కడ మాలాటివాళ్లు, పార్టీ చేసుకోరు.

పరేఖ్‌గారు మావేపు చూశారు, గుర్తు చేసుకోవడానికి ప్రయత్నించారు. తను మమ్మల్ని గుర్తుపట్టాడని నేను అనుకోను.

'జీపులోకి ఎక్కండి,' అన్నాడాయన.

విశాలా విలేజ్ రెస్టారెంట్, యుటెన్సిల్స్ మ్యూజియం అహ్మదాబాద్ శివార్లలోని సర్‌ఖేజ్ గ్రామంలో ఉన్నాయి. చేతిపనుల మ్యూజియం, గ్రామ చావిళ్లే కాక, నిఖార్సయిన గుజరాతీ వంటకాలు తయారుచేసే దేశీ రెస్టారెంటు కూడా ఉంది.

సగం ఏకాంతంగా ఉన్న ఒక గదిని మేం తీసుకున్నాం, మట్టినేలమీద కూర్చునే సదుపాయం ఉంది. పరేఖ్‌గారి భద్రతాదళం బయట, పిల్లలకోసం తోలుబొమ్మలాట చూపిస్తున్నచోటుకి దగ్గరగా కూర్చున్నారు. వాళ్ల చేతుల్లోని తుపాకీలు వెయిటర్లకు అతిథుల ప్రాముఖ్యతను తెలియజేసాయి, దానివల్ల వాళ్లు మాకు మంచిసేవలు అందజేయడం తప్పనిసరి అయింది. కొద్ది నిముషాల్లోనే మాముందుకి రెండుడజన్ల తినుబండారాలు వచ్చాయి.

'తినండి, రాజకీయాల గురించి సెంటిమెంటల్‌గా ఫీలయే అవసరం లేదు, భావోద్వేగంతో ఉపన్యాసాలు చెయ్యడం బాగానే ఉంటుంది, కాని మీరు మీ మనస్సుతో ఎప్పుడూ సూటిగా ఆలోచించండి,' మామకు పరేఖ్‌గారు లెక్చరిచ్చారు.

మేం డోకలా, ఖాండవీ, ఘుగ్రా, గోటా, దాల్‌వడా యింకా అనేక గుజరాతీ తినుబండారాలని మితిమీరి తిన్నాం. ముఖ్యమైన వంటకాలు వడ్డించకముందే నా పొట్ట పూర్తిగా నిండిపోయింది.

'ఇప్పుడు మీకో విషయం చెప్పాలి, అన్నాడు పరేఖ్ తన పుదీనా టీ గ్లాసు ఖాళీ చేశాక. పరిస్థితులు మీరు అనుకుంటున్నట్టుగా లేవు. హస్‌ముఖ్‌గారి పరాజయం వెనుక ఒక కథ ఉంది. మేం దాన్ని ఊహించాం.'

'ఏమిటీ?' అన్నాడు మామ, ఓమీ, ఇష్, నేనూ తిండిమీద వీరోచితంగా దాడి చేస్తుంటే.

'తనకి పార్టీలోవున్న సీనియారిటీ మూలంగా హస్‌ముఖ్‌గారికి టిక్కట్టు దొరికింది. కాని అతని ఆలోచనాధోరణి అంతా పాతతరానికి చెందినది, అది యిప్పుడున్న ముఖ్యమంత్రికి ఉన్నలాటిదే! ఢిల్లీలోని మన అధిష్ఠానంకి యివి నచ్చవు.'

'వాళ్లకి నచ్చలేదా?' తెలివితక్కువగా అనుకరించాడు మామ.

'లేదు. మనది హిందూపార్టీ అయుండవచ్చు, కాని దాని అర్థం ఏపనీ చెయ్యకుండా రోజంతా మతం గురించే మాట్లాడమని కాదు. గుజరాత్ ఒక వాణిజ్యకేంద్రం, బద్ధకస్తులకు నివాసస్థానం కాదు. భూకంపం వచ్చినప్పుడు పరిస్థితులని సరిదిద్దడానికి పరిపాలనారంగం ప్రవర్తించిన తీరు అధిష్ఠానానికి నచ్చలేదు. జనం ఎంతో కోల్పోయారు. మీలాటి కుర్రాళ్లు కూడా, అది నాకు తెలుసు,' అని అంటూ ఆయన మావేపు తిరిగాడు.

మేం తలూపాం. భూకంపం విషయం ప్రస్తావన మమ్మల్నింకా బాధిస్తూనే ఉంది.

'ఈ సీట్లకోసం ఉపఎన్నికలు ఒక వరంగా వచ్చాయి. పాతతరం నేతలు వాళ్ల అభ్యర్థిని బరిలో నిలబెట్టారు. వాళ్లు బలహీనులని మాకు తెలుసు, అయినా బిట్టూలాంటి కష్టపడే జనం విజయానికి తమ శాయశక్తులా ప్రయత్నించారు. కానీ దద్దమ్మలాగ ఉండే సభ్యులని ఏమీ చెయ్యలేం. అందుకే, మనం రెండుసీట్లూ కోల్పోయాం. ముఖ్య ఎన్నికలు పన్నెండునెలల్లో రాబోతున్నాయి కనుక, మొత్తం పార్టీ యంత్రాంగం అంతా కదిలింది. మార్పు తీసుకురావడానికి అధిష్ఠానానికి ఒక అవకాశం దొరికింది.'

'ఏ మార్పు?' అడిగాడు మామ.

'వాళ్లు ముఖ్యమంత్రిని మారుస్తున్నారు.'

'ఏమిటీ? రెండు సీట్లు పోయినందుకా?' అన్నాడు మామ. 'మొత్తం సీట్ల సంఖ్య...'

'నూట ఎనభైకి పైగా,' తన బాజ్రా రొట్టెముక్క తుంపుతూ అన్నారు పరేఖ్‌గారు. 'కాని నేనింతకుముందు చెప్పినట్టు, మార్పు తీసుకురావడానికి అదొక కారణాన్ని కల్పించింది. మన పార్టీకి గుజరాత్ జీవనాధారం. ఇక్కడ ఓడిపోడాన్ని మనం సహించలేం.'

'మన కొత్త ముఖ్యమంత్రి ఎవరు?' అడిగాడు మామ.

'వాళ్లు కొద్దిరోజుల్లో ఆ పేరు ప్రకటిస్తారు. నా పాతమిత్రుడు ఆయన. ఉక్కుమనిషి. దృఢ నిశ్చయంతో ఉన్నవాడు, నిజాయితీపరుడు. వచ్చే సంవత్సరం ఎన్నికల్లో పాల్గొనటానికి ఆయన నాతో ఉంటే నాకెంతో ధైర్యం!'

'మావల్ల ఏ అవసరం పడ్డా చేస్తాం పరేఖ్‌గారూ! నా జీవితం మీదే,' అన్నాడు మామ. సర్వర్లు మూడోసారి దాల్, కఢీ మాకోసం మళ్లీ నింపారు.

'బిట్టూ, నువ్వంటే నాకిష్టం,' అన్నారు పరేఖ్‌గారు మావేపు చూస్తూ.

'పరేఖ్‌గారూ, వచ్చే సంవత్సరం ఎన్నికల్లో నాకు టిక్కట్టు దొరుకుతుందా? మీకు నా నిబద్ధత గురించి తెలుసు కదా,' అన్నాడు మామ.

పరేఖ్‌గారి మొహం కఠినంగా మారింది.

'నేను అధిక ప్రసంగం చేస్తే క్షమించాలి,' అన్నాడు మామ.

పరేఖ్‌గారి మొహం ప్రసన్నమైంది. 'అదేంకాదు, నీలాంటి మహదాశయాలున్న కార్యకర్తల అవసరం పార్టీకి ఉంది. కాని బిట్టూ, మన దగ్గర టిక్కట్లెన్నో లేవు, ఇక మనకున్న కార్యకర్తలు కొన్నివేలమంది! నువ్వో మంచి కార్యకర్తవి, మన లక్ష్యాలకు నిబద్ధుడివి, నీకు సాయపడాలనే ఉంది. కాని...'

'కాని..ఏమిటి? పరేఖ్‌గారూ! నాకు దారి చూపండి.'

'నువ్వు ఉన్నతస్థాయికి చేరాలంటే, నువ్వు మరింత పని చెయ్యడమే కాదు, నువ్వు చేసిన పని నీకు గుర్తింపు తెచ్చిపెట్టాలి. అర్థమయిందా?'

మామ నెమ్మదిగా తలాడించాడు.

'నేను నిన్ను తప్పుపట్టటం లేదు. నీకు నేను సలహా యిస్తున్నాను – నాయకుడిగా పైకి ఎదగటానికి నీలో ఆ శక్తి ఉంది కనుక. కేవలం మరొకరిని అనుకరించటంతో సరిపుచ్చకు, చొరవ తీసుకో, సొంతంగా ఏదైనా చెయ్యి, నీ పనులే నిన్ను నాయకుడిని చేస్తాయి, అర్థమయిందా?'

'నేను ప్రతీనెలా యువకులను అయోధ్యకు తీసుకువెళ్లే ఏర్పాట్లు చేస్తాను. మేం వాళ్లకి మన సభ్యత, సంస్కృతి గురించి అవగాహన కలిగిస్తాం. దాని మూలాన మన కార్యకర్తల సంఖ్య పెరుగుతుంది.'

'మంచిది. అలా చేస్తూండు. నువ్వంతా చేశాక మన అధిష్ఠానాన్ని కలుసుకోవటానికి నాతో రా, అప్పుడు నావంతు సాయం నేను చేస్తాను, నేను నిన్ను ముందుకు తీసుకెళ్తానని మాటిస్తున్నాను. సరేనా?'

పరేఖ్‌గారు తన చేతిని ముందుకు చాచారు షేక్‌హాండ్ యివ్వటం కోసం. మామ తన చేతిని తిన్నగా పరేఖ్‌గారి పాదాల దగ్గరకు తీసుకెళ్లాడు, శరీరంలోని ఆ భాగాన్ని జనం రాజకీయాల్లో తమ పైవారితో అన్యోన్యత పెంచుకోవడానికి ఎంచుకుంటారు.

'ఏమిటీ? మిఠాయిలేవీ వడ్డించరా?' భోజనం చేశాక మిఠాయి వడ్డించేందుకు ఆలస్యం అవుతోందని గమనించి, పరేఖ్‌గారు అడిగారు.

'ఏయ్, అయ్యగారికి ఆమ్‌రస్ ఎవరు తెస్తున్నారు?' అని గట్టిగా కేకపెట్టాడు మామ.

●

# పదహారు

అహ్మదాబాద్‌లోని బెస్ట్ కేకు షాపు, నవరంగ్‌పురా బెన్‌లోకి వెళ్లి, 'మీ దగ్గరున్న కేకులన్నిటికన్నా చిన్న చాకొలెట్ కేకు ఏది?' అని అడిగాను.

19 నవంబరు 2001న విద్యకు పద్దెనిమిదేళ్లు వస్తాయి. ఆమె యిప్పుడు అధికారంగా తన నిర్ణయాలు తను తీసుకోగలదు. అయితే, అనధికారంగా ఆమె పుట్టినప్పటినుంచి అలా చేస్తూనే ఉంది.

'బ్యాగు వద్దు, ప్లీజ్,' అన్నాను. కేకు డబ్బాను నా పుస్తకాల సంచీలో ఉంచాను, విద్యా వాళ్లిల్లు వచ్చిందాకా ఆ సంచీని నా ఒళ్లో పెట్టుకున్నాను.

కేకుని దాచుకుని విద్యావాళ్ల ఇంట్లోకి వెళ్లటం ఎంతో కష్టమైన పనే. ఇష్ ఇంట్లోనే ఉండటం మరింత ఇబ్బంది అనిపించింది. భారత్ ఇంగ్లండ్‌తో కోల్‌కటా ఈడెన్ గార్డెన్స్‌లో డే-నైట్ మ్యాచ్ ఆడుతోంది. సాండ్‌విచ్, పాలు, చిప్స్, బిస్కట్లు, యింకా రాబోయే ఎనిమిది గంటల్లో కావలసిన పదార్థాలన్నీ తీసుకుని ఇష్ సోఫాలో కూర్చునున్నాడు. ఇష్‌వాళ్లనాన్న డైనింగ్‌టేబుల్ ముందు కూర్చుని ఇండియాలో ఉన్న వార్తాపత్రికలన్నిటిమీద తన పరిశోధన కొనసాగిస్తున్నాడు. ఇష్ యింట్లో చుట్టుపక్కల ఉన్నప్పుడల్లా తరచూ అంకుల్ తన మొహం విసుగ్గా పెడతాడు, యిప్పుడూ అలాగే అతని మొహం ధుమధుమలాడతూ ఉంది.

నేను బ్యాగ్‌ని చంకలో పెట్టుకున్నాను.

'భారత్ బ్యాట్ చేస్తోంది – గంగూలీ, టెండూల్కర్ వికెట్ పోగొట్టుకోకుండా పది ఓవర్లకి డెబ్బైపరుగులు చేశారు,' అని అంటూ ఇష్ 'మామ్, సాస్!' అని అరిచాడు.

డైనింగ్‌టేబుల్ మీదున్న కెచెప్ బాటిల్ అందుకుని తన కొడుకు ముందున్న కాఫీ టేబుల్ మీద గట్టిగా చప్పుడుచేస్తూ ఉంచాడు అంకుల్.

'థాంక్స్ డాడ్,' అన్నాడు ఇష్. 'కాస్త అడ్డం లేస్తావా? టీవీ కనిపించటం లేదు,' అన్నాడు

ఇష్‌వాళ్లనాన్న తన కొడుకుకేసి అసహ్యంగా చూసి అక్కడనుంచి వెళ్లిపోయాడు.

'కూర్చోరాదూ?' నాతో అన్నాడు ఇష్.

'ట్యూషన్లు' అన్నాను విద్యరూంకేసి చూపిస్తూ.

'ఓహ్, నువ్వందుకోసం వచ్చావా? తన పుట్టినరోజున కూడా చదువుతోందా అది! అబ్బా ఎంత శ్రద్ధ చదువుమీద!'

'కొంతమంది తమ జీవితాలను సీరియస్‌గా తీసుకుంటారు...' ఒకపక్క పేపరు చదువుతూనే గొణిగాడు ఇష్‌వాళ్లనాన్న.

ఇష్ తండ్రిమీద కోపంతో టీవీ రిమోట్‌లోని వాల్యూమ్ బటన్‌ని నొక్కి శబ్దాన్ని వీలైనంత ఎక్కువ పెంచాడు.

'వాళ్లమ్మ వాడినో రాక్షసుడిగా తయారుచేసింది,' అని అంటూ ఇష్‌వాళ్లనాన్న తన బెడ్‌రూంలోకి వెళ్లిపోయాడు. టెండూల్కర్ ఒక ఫోర్ కొట్టాడు, రాక్షసుడు చప్పట్లు కొట్టాడు.

'నువ్వేం బాధపడకు, మానాన్న బాగానే ఉన్నాడు!' అన్నాడు నామొహంలో కనిపిస్తున్న ఆందోళనను చూస్తూ. 'హేయ్, విద్యకి నా శుభాకాంక్షలు చెప్పు, ఆనందిస్తుంది, ఆమెకి పొద్దున్న చెప్పడం మరచిపోయాను.'

ఇష్ ఒక సాండ్‌విచ్‌ని అందుకుని దానిపైన చిప్స్, కెచెప్ ధారాళంగా వేశాడు, ఒక పెద్దముక్క కొరికాడు. నా మిత్రుడికి ఆనందం దొరికింది. నేను నా ఆనందాన్ని వెతుక్కోవాలి.

గుండె వేగంగా కొట్టుకుంటుంటే మెట్లెక్కాను నేను.

'హ్యాపీ బర్త్‌డే, మిస్ ఎయిటీన్,' డాబాకున్న తలుపు వేసేస్తూ నా శుభాకాంక్షలు చెప్పాను.

తెల్లప్యాంటుమీద మెరుస్తూన్న ఎర్ర కుర్తీ వేసుకుందామె. ఆమె ఎంచుకున్న దుస్తులు కొంచెం డాబుగానే ఉన్నట్టనిపించాయి, అయినా ఆవాళ ఆమె పుట్టినరోజు కనక పరవాలేదని అనుకున్నాను.

'తన రెండు అంకెల సంఖ్య (1,8)లో ఉన్న అంకెల మొత్తాని(9)కి రెండింతలున్న ఒకే ఒక అంకె పద్దెనిమిదని నీకు తెలుసా?' అందామె.

కేకుని బైటకితీసి, తెల్లని ప్లాస్టిక్ టేబుల్‌పైన ఉంచాను.

'ఏమిటీ, బెన్‌నుంచి తెచ్చిన కేకా! ఎవరో డబ్బు బాగా ఖర్చుపెడుతున్నారే,' అంటూ నన్ను పీడించింది.

'నీకు చాక్లెట్ యిష్టం కదూ? వాళ్ల దగ్గర మంచిది దొరుకుతుంది,' నేను పెట్టె తెరిచాను. ఆమె తన కుర్చీలోంచి లేచి నాపక్కకొచ్చి నిలుచుంది కేకును చూడటానికి.

'మనకి అది దొరికినదగ్గరనుంచి నువ్వు మారిపోయావు.'

'ఏమిటది?' ఆమె పెద్దపెద్ద కళ్లల్లోకి చూశాను.

'ఇదీ,' అంటు ముందుకొచ్చి నన్ను ముద్దుపెట్టుకుంది. గతనెలనుంచి యించుమించు ప్రతీ క్లాసులోనూ మేము ముద్దుపెట్టుకుంటూనే ఉన్నాం, కనుక అదేం పెద్ద చెప్పుకోదగ్గ విషయం కాదు. అంతేకాక ఆమె ఏదైనా ప్రాబ్లం సాల్వ్ చేసినప్పుడల్లా మేము ముద్దు పెట్టుకుంటున్నాం. ఇక మిగతా సమయాల్లో ప్రతీ పదిహేను నిమిషాలకు ముద్దుపెట్టుకోవడం కోసం ఒక చిన్న 'విరామం' తీసుకునేవాళ్లం. ఒకసారి తను నేనిచ్చిన పరీక్ష రాస్తున్నప్పుడు మాత్రం మేమసలు ముద్దుపెట్టుకోనేలేదు. కాని ఆ తర్వాతి క్లాసులో దానికి నష్టపరిహారంగా

మొదటి పదినిమిషాలూ ముద్దుపెట్టుకోవడంలోనే గడిపి, మిగిలిన సమయంలో తను పేపర్లో చేసిన తప్పులను చర్చించాం. మాకు ఆ కోరిక కలిగినప్పుడల్లా మేం ముద్దుపెట్టుకుంటూనే ఉన్నాం. దానిగురించి తప్పు చేస్తున్నామని అనిపించినప్పుడు, మేం చదువుకున్నాం. ఎలాగోలాగ మేం మ్యాథ్స్‌ను, రొమాన్సును ఒక గంటలోపునే సమంగా ఉండేట్లు చూసుకునేవాళ్లం.

మేము డాబా అంచుకు వెళ్లాం. ఆకాశం ముదురు నారింజ రంగులోకి మారుతుండగా సూర్యుడి ఆఖరి కిరణం కూడా మాయమైంది. సాయంకాలం వీస్తున్న గాలి చలి చలిగా ఉంది. కొంతదూరంలో ఉన్న ఓమీ తాలూకు గుడిగోపురం మాకు కనిపిస్తోంది.

ఆమె నా చేతులని తన చేతుల్లోకి తీసుకుని నావేపు చూసింది. 'నాకు చెప్పవూ?' నా మొహం మీద పడుతున్న తన ముంగురులను తొలగిస్తూ అడిగిందామె. 'నేను డాక్టరునవాలా?'

నేను తలాడించాను.

'అయితే నేనెలా బయటపడాలి?'

'ఏ కాలేజీలోనైనా చేరు, చేరాక వెళ్లిపో,' అన్నాను.

'అదే ఎలా?' నాచేతిని గుంజుతూ అందామె. 'అప్లై చెయ్యడానికి కావలసిన అప్లికేషన్ ఫీ నాకెలా దొరుకుతుంది? ముంబైలో నేనెలా బతకగలను?'

'నీ తలిదండ్రులే చివరకి నీదారికొస్తారు. నీ చదువుకయే ఖర్చులు వాళ్లే భరిస్తారు. అంతవరకు...'

కాలనీలోంచి పెద్దపెద్ద అరుపులు వినిపించడంతో మేము తుళ్లిపడ్డాం. భారత్ సిక్సర్ కొట్టింది.

'అంతవరకు ఏమిటి?' గోల తగ్గాక ఆమె అడిగింది.

'అంతవరకు నేను నిన్ను ఆదుకుంటాను,' అన్నాను. మేం ఒకరి కళ్లల్లోకి మరొకరు చూసుకున్నాం. ఆమె చిరునవ్వు నవ్వింది. మేం డాబా చుట్టూ ఒకసారి నడిచి వచ్చాం.

'అయితే నేను నా మ్యాథ్స్ ప్రాబ్లెంలకి సమాధానాలు తెలుసుకోవలసిన అవసరం లేదని నా ట్యూటర్‌గారు నమ్ముతున్నారన్నమాట.'

'జీవితం మ్యాథ్స్‌కి సమాధానాలు తెలుసుకోవడంకన్నా ముఖ్యం,' అన్నాను.

'ఏమిటది?'

'నువ్వేమిటి? నీకేం కావాలి, దీనికి విరుద్ధంగా జనం నీనుంచి ఏం ఆశిస్తున్నారు? ఇవి యితరులను మరీ యిబ్బందిపెట్టకుండా నువ్వు కావాలనుకున్న దానిని ఎలా నిలుపుకోగలవు? జీవితం కొన్ని టన్నుల అస్థిర అంశాలు, అవరోధాలతోనున్న ఒక 'గరిష్ఠీకరణ సమస్య.''

'మా అమ్మానాన్నలకు కోపం తెప్పించకుండా, నేనింటినుంచి పారిపోవడం వీలవుతుందా?'

'వాళ్లకి నీమీద కోపం తగ్గించగలవు, కాని కోపం పూర్తిగా తెప్పించకుండా ఉండటం మనం జీవితంలో ఎంతో ఆశించగలం, కాని సమస్యలని ఎన్నటికీ పరిష్కరించలేం,' అన్నాను మేము డాబాలో ఓ మూలకు చేరుకున్నాక.

'నీకో పిచ్చిమాట చెప్పనా?'

'ఏమిటది?'

'ఇప్పుడు నువ్వు నాతో మాట్లాడినట్టు, నువ్వు పూర్తిగా లెక్కలగురించి, లెక్కల భాషలో మాట్లాడినప్పుడు అవన్నీ నా తలపైనుంచి వెళ్లిపోతాయి,' ఆమె తలపైన తన చేతితో ఎగిరిపోతున్నట్టు చేసి చూపుతూ అంది.

'ఔను.'

'అవి నా బుర్రలోకెక్కవు.'

'విద్యా, నీ ధైర్యం చూస్తూంటే...' అన్నాను షాక్ తింటూ.

'సిగ్గుపడేలా చేస్తుందా నిన్ను? అవునా?' అంటూ నవ్విందామె.

'అయితే మనం కేకు కట్ చేస్తున్నామా, లేదా?' అన్నాను టాపిక్‌ను మార్చటం కోసం.

'మరి..విద్యా కేఫ్‌కి నాతో రా,' అందామె.

మేం వాటర్‌ట్యాంకు కిందకి దూరి నేలమీద కూర్చున్నాం. ఆమె తనతో ఆరు గులాబీరంగు దిళ్లు, ఒక రగ్గు తెచ్చింది. 'మనం యిక్కడ పార్టీ చేసుకోవడంకోసం వీటిని నా గదిలోంచి తెచ్చాను,' అంటూ రెండు దిళ్లని నావేపు జరిపింది. ఆ దిళ్లకింద ఆమె స్టీరియోని దాచింది.

'మ్యూజిక్?' అందామె, ఆమె మొహం పాటంత అందంగా ఉంది.

నేను తలూపాను.

'నాకిష్టమైన బాయ్‌జోన్ పెట్టాను,' అందామె.

కేకుతో పాటిచ్చిన పద్దెనిమిది కొవ్వొత్తుల ప్యాకట్‌ని బయటకి తీశాను.

'మనం అన్నిటినీ వెలిగిద్దాం,' అందామె.

చీకటిపడింది కనుక, డాబామీది లైటు వేద్దామనుకున్నాను. 'దాన్ని అలా ఉండనీయి,' అంటూ నాచేతిని వెనక్కి లాగింది. పద్దెనిమిదో కొవ్వొత్తి వెలిగించింది.

'కాని ఎవరైనా వస్తే..?'

'మా అమ్మానాన్నలిద్దరికీ కీళ్లనొప్పులు. వాళ్లు డాబాపైకి ఎప్పుడూ మెట్లెక్కిరారు. ఇక ఇష్ సంగతి, క్రికెట్‌మ్యాచ్ అవుతోందిగా!'

కాలనీ నుంచి గోల వినిపిస్తోంది. భారత్ ఆటగాళ్లు తమ ఇన్నింగ్స్‌లో ఆఖరి ఓవర్లకు చేరుకున్నారు.

నేను మళ్లీ కూర్చుంటుండగా ఆమె నాచేతిని వదిలేసింది. కొవ్వొత్తి వెలుగుల్లో ఆమె ఎంతో అందంగా కనిపించసాగింది. 'ఏదైతేనేం' అన్న పాట మ్రోగటం ప్రారంభమైంది. అన్ని రొమాంటిక్ పాటల్లాగే, ఈ పాటలోని పదాలు మాకోసం రాయబడ్డట్టే ఉన్నాయి.

ఎవరేం అంటే మనకేం
ఎవరేం చేస్తే మనకేం
ఎవరేం నేర్పితే మనకేం
మనం నమ్మేదే నిజం

కొవ్వొత్తి కాంతులు లయబద్ధంగా వినిపిస్తున్న సంగీతానికి కదలాడుతున్నట్లు కనిపించాయి. బాక్స్‌లోనే ఉన్న ప్లాస్టిక్ కత్తితో ఆమె కేకు కట్ చేసింది. ఆమెకు మళ్లీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కేకుముక్కను ఆమె నోట్లో పెట్టాను. ఆమె దానిని నోటితో పట్టుకుని నామీదకి వంగింది. నన్ను దిండుపైకి తోసేసి నావంతు కేకుముక్క నాకు అందించటానికిగాను తన నోటిని నా నోటికి దగ్గరగా తీసుకొచ్చింది.

నన్నంతకుముందు ఎప్పుడూ ముద్దుపెట్టుకోనంతగా నన్ను ముద్దుపెట్టుకుంది. ఆ ముద్దులో ఏదో పెద్ద తేడా ఉందనికాదు, కాని అలా చేయడంలో దాని వెనక ఎంతో భావోద్రేకం కనిపించింది. ఆమె చేతులు నా భుజాలమీదుగా నా చొక్కా కిందికి జారాయి.

సంగీతం కొనసాగుతూనే ఉంది.

నేను నమ్మిందాన్ని కాదనలేను
నేనేది కానో అలా అవలేను
ఈ ప్రేమ శాశ్వతమని నాకు తెలుసు
నాక్కావలసింది అదొక్కటే యిప్పుడు.

కారణం నాకు తెలీదు - కొవ్వొత్తి వెలుగో లేక పుట్టినరోజు పండగో కాని, దిల్లో లేక మరేదో - కాని సరిగ్గా అప్పుడే నేను నా జీవితంలో రెండో పొరపాటు చేశాను.

నేనామె వేసుకున్న కుర్తీపై బటన్ విప్పాను, నా వేళ్లని లోనికి పోనిచ్చాను. నా అంతరాత్మ నన్ను ఆపింది, నేను నా చేతిని వెనక్కి తీసేసుకున్నాను. కాని నన్ను ముద్దుపెట్టుకుంటూనే, ఆమె తన కుర్తీకున్న మిగిలిన బటన్లని విప్పేసింది. నా వేళ్లని మళ్లీ తనవేపు లాక్కుందామె.

'విద్యా...' ఆసరికే నా చెయ్యి ఎలాంటి చోట్లకు చేరుకుందంటే ఎటువంటివ్యక్తికైనా దాన్ని వెనక్కి తీసుకోవడం అసాధ్యం. కనుక నేను ఆ ప్రవాహం, అనుభూతులు, కోరిక, ప్రకృతి లేదా మనిషి వివేకాన్ని హరించివేసేది - దానిని జనం ఏ పేరుతో పిలుస్తారో - దానివెంట వెళ్లిపోయాను.

ఆమె తన కుర్తీని విప్పేసింది. 'నీ చెయ్యి తియ్యి, అవెక్కడకీ పారిపోవు.'

'హేఁ' అన్నాను.

'లేకపోతే దీన్ని నేనెలా తీయగలను?' అందామె తన బ్రావేపు చూపిస్తూ. నా చేతులని ఆమె పొట్ట మీదికి మార్చాను, ఆమె తన బ్రా తీసేస్తుండగా. తర్వాత ఆమె నామీద పడుకుంది.

'దీన్ని తీసేయి,' అందామె నా చొక్కాని గుంజుతూ. ఆ సమయంలో ఆమె నన్నడిగుంటే నేను డాబాపైనుంచి దూకేవాడిని. వెంటనే ఆమె చెప్పినట్టు చేశాను.

సంగీతం ఆగిపోలేదు, మేమూ అంతే. మేం ముందుకి యింకా ముందుకి పోయాం. ఆ చిన్న కొవ్వొత్తులన్నీ ఒకటి తర్వాత మరొకటి ఆరిపోసాగాయి. చెమట బిందువులు మా శరీరాలమీద మెరిసిపోసాగాయి. అంతసేపూ విద్య ఏం మాట్లాడలేదు, మధ్యలో ఒక్కసారి తప్ప.

'ఏమిటీ నాపైనుంచి కిందకి రావా?' అడిగిందామె, తను నాతో అలాగే చేశాక.

నేను కిందకి దిగాను, మళ్లీ పైకి వెళ్లాను. ఇద్దరం ఒకరి కళ్లల్లోకి ఒకరు చూసుకున్నాం, ఇద్దరం ఒకటయ్యాం. కాలనీలోంచి కేకలు వినిపిస్తూనే ఉన్నాయి, ఇంగ్లండు వికెట్లు కోల్పోతుంటే.

మేం మా పని పూర్తిచేసేవేళకి నాలుగే నాలుగు కొవ్వొత్తులు కాలుతూ మిగిలాయి. ఆరు దిళ్లనీ కలిపి పరుపుగా చేసి దానిపైన పడుకున్నాం. అంతా అయిపోయాక చలి ఎంతగా వణికిస్తోందో మాకు తెలిసింది. నా కోటుని యిద్దరం కప్పుకుని మా చల్లని పాదాలను దిళ్ల కిందకి దూర్చాం.

'వావ్, నాకు యుక్తవయసు వచ్చింది, కన్యత్వం పోయింది, భలే బావుంది కదూ! థాంక్‌గాడ్,' అంటూ యికిలించింది. నన్ను ఆప్యాయంగా కౌగిలించుకుని పడుకుంది. ఆవేశం తగ్గిపోగానే వాస్తవం కొట్టొచ్చినట్టు కనిపించసాగింది. *గోవింద్‌పటేల్, ఏం పనిచేశావు నువ్వు?*

'చూశావా, నాకింకా బొడిపెలు ఉన్నాయి,' అంటూ చేయి పైకెత్తింది. చిన్న చిన్న గులాబీరంగు బొడిపెలు ఆమె తెల్లని, నాజూకైన శరీరం మీద కనిపించాయి.

*ఫక్, ఫక్, ఫక్, గోవింద్, ఏం చేస్తున్నావ్ నువ్విప్పుడు? ఆమె గూస్‌బంప్స్‌ని ముట్టుకుంటున్నావా?* నాలోని గొంతు గద్దించింది.

'ఇలా జరిగినందుకు నాకెంతో ఆనందంగా ఉంది. నీకు లేదా?' అందామె.

నేను మౌనంగా ఉండిపోయాను.

'ఏదైనా చెప్పు.'

'నేనిక వెళ్లాలి.'

'నీకిక్కడ బాలేదా?'

'ఇక్కడా? మనం మీ అమ్మా నాన్నా, అన్నయ్యల పైనున్న సంగతి నువ్వు గ్రహించావా?'

'ఊరికే భయపడకు,' అందామె.

'అయామ్ సారీ. నేను గాభరాపడ్డాను,' అన్నాను.

'అదే వద్దంటున్నాను,' అని అంటూ నన్ను కౌగలించుకుంది ఆమె. నా ఒళ్ళు వణికిపోతున్నట్లు ఆమెకు అనిపించసాగింది. 'యూ ఓకే?'

ఏమైందో నాకు తెలీదు, కాని నా కళ్లల్లో కన్నీళ్లున్నాయి. బహుశా నేను భయపడి ఉంటాను - బహుశా నన్నెవరూ అంతవరకూ అలా పొదివి పట్టుకుని ఎలా వున్నానని అడగకపోవడం వల్ల కావచ్చు. బహుశా ఇటువంటి అనుభూతి నాకు కలిగే అవకాశం ఉందని నాకెప్పుడూ తెలీకపోవడంవల్ల కావచ్చు. బహుశా నేను నా బెస్ట్‌ఫ్రెండ్‌ని మోసం చేయడం వల్లనేమో. సాధారణంగా నేనెప్పుడూ ఏడవను, కాని అనేక కారణాలు ఒక్కసారిగా విరుచుక పడడంవల్ల, ఏడుపు ఆపుకోవడం అసాధ్యమైంది.

'హేయ్, అమ్మాయిని నేను. ఆ ఏడుపేదో నన్ను ఏడవనీ,' అందామె. తడిగా ఉన్న ఆమె కళ్లల్లోకి చూశాను.

నేను లేచి కూర్చున్నాను, బట్టలు వేసుకున్నాను. మేం బయటకు వచ్చాం. అప్పటికే చందమామ డాబాను తన వెలుగుతో నింపేశాడు. నా వాచీకేసి చూశాను. నా క్లాసుని ముప్పై నిమిషాలు ఎక్కువ తీసుకున్నాను.

'నేను నిన్ను ప్రేమిస్తున్నాను,' డాబా తలుపు తెరుస్తుండగా నా వెనకనుంచి అందామె.

'హ్యాపీబర్త్‌డే,' అని చెప్పాక కిందకి నడిచాను.

'ఏయ్, మంచి ఆటని చూడలేకపోయావ్. మనం దీన్లో తప్పక గెలుస్తాం. ఉండిపో' నేను కిందికి వస్తూండగా నాతో అన్నాడు ఇష్.

'లేదు, బాగా అలిసిపోయాను. మా ఇంటికి వెళ్లాక మ్యాచ్ చూస్తాను,' అని అంటూ గుమ్మం దగ్గరికి చేరుకున్నాను.

'భోంచేసి వెళ్లకూడదూ, నాయనా,' టేబుల్ సర్దుతూ అడిగింది ఇష్ వాళ్లమ్మ. 'పిల్ల పుట్టినరోజని మంచి వంటకాలు చేశాను.'

'వద్దు ఆంటీ, మా అమ్మ కూడా ఇంట్లో నాకోసం వంట చేసేసింది,' అన్నాను. వాళ్ల అమ్మాయి పుట్టినరోజుని నేను జరపటం అప్పటికే అయిపోయింది.

'ఎంతమంచి కుర్రాడో,' ఆప్యాయంగా అందామె నేను బయటకి వెళ్తుండగా.

●

# పదిహేడు

'గట్టిగా పట్టుకో, యిది కదుల్తోంది,' అన్నాడు ఓమీ. ఒక స్టూలు మీద మునివేళ్ల మీద నిలబడి పైకప్పు అందుకోవటానికి ప్రయత్నిస్తున్నాడు వాడు. సీలింగ్ ఫానుకు మూడురంగుల రిబ్బన్లని వేలాడదీద్దామనుకున్నాము. స్టూలు కాళ్లని నేను పట్టుకున్నాను. ఇష్ మా పక్కనే బంక, సెల్లో టేపు పట్టుకుని నిల్చున్నాడు.

'నేను పడిపోతాను జాగ్రత్త!' బెదిరించాడు ఓమీ కుడికాలు స్టూలు మీద ఊగుతుంటే.

'అది నా తప్పు కాదు. స్టూలుకున్న కాళ్లు కదులుతున్నాయి,' అన్నాను.

ఒక వారం రోజుల్లో వస్తున్న రిపబ్లిక్ డే పండగ జరుపుకోవాలని నాకు లేదు. కాని సంవత్సరం క్రితం సంభవించిన భూకంపం తర్వాత జరిగిన మా పునరుద్ధరణను సెలబ్రేట్ చెయ్యాలనుకున్నాం. ఆరోజు గురించిన ఆలోచనలు నాకు యిప్పటికీ కంపరం పుట్టిస్తున్నప్పటికీ, అప్పులన్నీ తీరిపోవడం నాకెంతో ఉపశమనం కలిగించింది. ఒక సంవత్సరంగా మా వ్యాపారం మూడు రెట్లు అభివృద్ధి చెందసాగింది, ఆ అభివృద్ధి జరిగింది అంతా యిదే షాపులో.

'జనవరి 26 కోసం ఏర్పాట్లా? కానీయండి,' మామ షాపులోకి రావటంతో మా ధ్యాస మళ్లింది. ఓమీ స్టూలు మీదనుంచి కిందపడ్డాడు, రిబ్బన్లు వాడి తల మీద పడ్డాయి.

'నువ్వు స్టూలు వదిలేసావా?' నన్ను వాడు తప్పుపడుతుంటే, అందరూ నవ్వారు.

మామ తనతో తెచ్చిన సమోసాల సంచీని, కొన్ని పసుపురంగు కరపత్రాలని టేబుల్ మీద ఉంచాడు. మేము తలా ఒక సమోసాని వేగంగా లాక్కున్నాం.

'ఆ దుర్ఘటన జరిగి సంవత్సరం అయిపోయింది,' నిట్టూర్చాడు మామ. 'మీరు కష్టపడి మళ్లీ మీ కాళ్ల మీద నిలదొక్కుకున్నందుకు నేనెంతో గర్విస్తున్నాను. మరో విషయంలో కూడా మార్పు వచ్చింది. గోవింద్, నీకు జ్ఞాపకం ఉందా? దాన్నెప్పుడూ వదిలిపెట్టకు, సరేనా?'

నేను తలూపాను. ఔను, భగవంతుడిలో నేనుంచిన విశ్వాసం గత సంవత్సరం నాకెంతో సాయపడింది. నేనా విశ్వాసాన్ని అలాగే ఉంచుకోవాలనుకుంటున్నాను.

'మీరు ఆ భగవంతుడిలో విశ్వాసం ఉంచితే, అద్భుతమైనవెన్నో సంభవిస్తాయి. అందుకే నేను దీన్ని తీసుకొచ్చాను,' అన్నాడు మామ. పసుపు రంగు కరపత్రాలని మాకు ఒక్కొక్కటీ అందజేసాడు.

శీర్షికను చదివాను.

చైతావని యాత్ర
రామభక్తులందరినీ అయోధ్యకు రమ్మని ఆహ్వానిస్తున్నాం.

నేను తర్వాతది కూడా చదవసాగాను. హిందూపార్టీ కొన్ని వందలమంది జనాన్ని అయోధ్యకు పంపాలని అనుకుంటోంది. అధికారంలో ఉన్న లౌకిక ప్రభుత్వానికి అది అయోధ్య మందిరం సంగతిని జ్ఞప్తికి తెస్తుంది. మామని, యితర పార్టీ కార్యకర్తలని ఎలా కలుసుకోవాలో, ప్రయాణం ఏయే తేదీలలో ఉంటుందో, ప్రయాణం చెయ్యడానికి తమ అంగీకరం ఎలా తెలపాలో మొదలైన వివరాలన్నీ ఆ కరపత్రంలో ఉన్నాయి. 'మనకు ఒక చివరి గడువుంది,' అని కరపత్రంలో ఉంది, సరిగ్గా ఆ గడువేమిటో మాత్రం రాసిలేదు.

'బావుంది కదూ?' నన్నడిగాడు మామ.

'ఔను, పరేఖ్‌గారు ప్రయత్నించమని ఎప్పుడో అన్నారు. మీరేదైనా చేస్తేనే జనం మిమ్మల్ని గుర్తిస్తారు,' అన్నాను.

'మీ కుర్రాళ్లంతా రావాలి,' అన్నాడు మామ. 'నిజానికి, ఫిబ్రవరి ప్రయాణం మీవంటి యువకుల కోసమే. చివరికి నేను కూడా వెళ్లటం లేదు. ఈసారి మా అబ్బాయి వెళ్తున్నాడు. మీ అందరికీ మంచి కంపెనీ ఉంటుంది.'

నేను మౌనంగా ఉండిపోయాను.

'అక్కడికి వెళ్లడం సులువే. అహ్మదాబాద్ స్టేషన్ నుంచి డైరక్ట్ ట్రైన్ సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఉంది,' అన్నాడు మామ, ఆయన వేపు ఉత్సుకతతో నేను చూస్తుంటే. నాకు అక్కడికి వెళ్ళాలని లేకపోయినా ఎంతో ఉత్సాహంగా ఉన్నట్టు మొహం పెట్టాను.

'చేరటానికి ఎంత టైము పడుతుంది?' అడిగాను.

'ఒక వైపు ముప్పైరెండు గంటలు.'

'మూడు రోజులు ప్రయాణినికేనా? ఇప్పుడు ఎలా వెళ్తాం మామా?' అన్నాను మొహం వేల్లాడవేసుకుని. 'కొత్త సంవత్సరంలో ఎంతో పని ఉంది.'

'జీవితంలో వ్యాపారానికి మించిన విలువలున్నాయి,' అన్నాడు మామ. వెళ్లిపోవడానికి లేచి నిల్చున్నాడు.

నేను క్యాష్‌బాక్సు తెరిచి రెండు నోట్ల కట్టలని అందుకున్నాను. 'ఇది రాబోయే మూడు నెలలకు అద్దె.'

'డబ్బు ఎవరడిగారు?' అన్నాడు మామ, నోట్ల కట్టలని తన కుర్తా జేబులో కుక్కుకుంటూ 'మీ చిన్నతమ్ముడితో రావాలి ఈసారి. వాడికి మీరంటే ఎంతో యిష్టం.'

'మామా, దయచేసి మరోలా అనుకోకండి. బిజినెస్ అంతగా లేకపోతే మేం వస్తాం మార్చిలో పరీక్షలప్పుడు ఏదో ఒక టైములో,' అన్నాను.

'సరే, అప్పుడు మాట మార్చద్దు. మార్చిలో మీరొస్తున్నారు, సరేనా?' అన్నాడు మామ. మేం తలలూపాం. చీపురు తీసుకుని నేల మీద పడ్డ సమోసా ముక్కలు ఊడవసాగాను.

'సరే, నేనిక వెళ్లాలి. ఈ ఫిబ్రవరి ప్రయాణం కోసం టిక్కెట్లు బుక్ చెయ్యాలి,' అని అంటూ లేచాడు మామ.

'నీకోసం నేను వెళ్లి టిక్కట్లు బుక్ చెయ్యగలను, మామ,' అన్నాడు ఓమీ.

'నువ్వు చేస్తావా? చాలా సంతోషం, నాయనా. ఇవాళ నేను గాంధీనగర్ పోవాల్సిన పనుంది, నాకంత టైములేదు,' అన్నాడు మామ. మరో జేబులోంచి ఒక కవరు తీశాడు ఆయన.

'ఇందులో అందరి పేర్లు, డబ్బు ఉన్నాయి. ధీరజ్, మరో ఎనిమిది మంది. స్లీపర్ క్లాస్, ఫిబ్రవరి 20న యిక్కడ నుంచి ప్రయాణం, మళ్లీ వెనక్కిరావడం ఒక వారం తర్వాత,' అన్నాడు మామ.

కవరు తన చొక్కా జేబులో పెట్టుకున్నాడు ఓమీ.

* * *

'ఆరు, ఏడు, ఎనిమిది.. నిజానికి సమయం లెక్కలోకి రాదు, ఎందుకంటే నిజంగా మనం లెక్కపెట్టలేదు కనుక,' తనలో తాను గొణుక్కుంది విద్య నా పక్కన పడుకుని.

ఓమీ తన కజిన్‌ను సాగనంపటానికని రైల్వేస్టేషన్‌కు వెళ్లాడు. ఇష్ షాపులో ఉన్నాడు. లెక్కల్లో 'పెర్మ్యుటేషన్లు' 'కాంబినేషన్లు' రివిజన్ పాఠాలు చెప్పాలన్న సాకుతో వాడి చెల్లెలి పక్కన నగ్నంగా పడుకున్నాను.

'ఇంతకీ నువ్వు దేన్ని లెక్క పెడుతున్నావు?' అడిగాను బద్ధకంగా.

'మనం ఎన్నిసార్లు కలిసి పడుకున్నామా అని,' జవాబిచ్చింది ఆమె. 'వావ్, మన స్కోరు అప్పుడే ఎనిమిదికి చేరుకుందే!'

'నువ్వు గుర్తుపెట్టుకుంటూ ఉన్నావా?' అడిగాను.

'నేను చాలా విషయాలు గుర్తుపెట్టుకుంటాను.'

'ఎలాంటి విషయాలు?'

'ఉదాహరణకి యివాళ ఫిబ్రవరి 21, నా పీరియడ్‌కి యింకా ఐదు రోజులు మాత్రమే ఉన్నాయి. అంటే ఈ రోజు సురక్షితమైంది.'

'ఎలాగైనా సురక్షితమే, ఎందుకంటే నేను కండోమ్ వాడాను,' అన్నాను, దిండుని మరింత సౌకర్యంగా ఉండేలా మార్చాను.

'ఓహ్! అయితే మ్యాథ్స్ కన్నా ఫిజిక్స్ మీద నీకు నమ్మకం ఎక్కువన్న మాట?' అంటూ వెక్కిరింపుగా నవ్వింది. మోచేతుల మీద పడుకోవడం కోసం పక్కకు దొర్లి ఆమె తన కాలి వేళ్లతో నాకాలి పిక్కలను గుచ్చింది.

'కండోమ్స్ కొనడానికి యింకా యిబ్బంది పడుతున్నావా?'

'సాటిలైట్‌లోని ముఖపరిచయం లేని ఒక కెమిస్ట్ నుంచి తెచ్చుకున్నాను. తగినన్ని ఉన్నాయి. మరికొంతకాలం సరిపోతాయి.'

'ఓహ్, నిజంగానా,' అంటూ నామీదికి ఎగబాకింది. 'అయితే మరో రెండు వాడితే నష్టం ఏం లేదు!'

దానితో మాస్కోరు తొమ్మిదికి చేరుకుంది.

'గుడ్‌నైట్ ఆంటీ,' అన్నాను విద్యా వాళ్లమ్మతో. నేనెప్పుడూ ఒక విషయాన్ని అసహ్యించుకుంటాను- తినడానికి నాకేదో పెడతానని ఆంటీ అన్నప్పుడు, లేదా నేనెందుకు అంత కష్టపడుతున్నానని నా మీద ఆమె జాలి చూపించినప్పుడు!

నేను మా యింటి వేపు నడిచాను, ఏదో ఆలోచనలలో మునిగిపోతూ. రెండు నెలల్లో తొమ్మిదిసార్లు. సగటున వారానికి ఒకసారి మేము కలుసుకున్నాం. తొమ్మిదిసార్లంటే అది అనుకోకుండా జరిగిన పని అని ఎవరినీ నమ్మించలేను. ఏదో క్షణిక ఆవేశంలో, ప్రమాదవశాత్తూ ఆమెతో పడుకున్నాని నేనిప్పుడు అనలేను. ప్రమాదవశాత్తూ ఏ పనినీ మీరు తొమ్మిదిసార్లు చెయ్యరు. అయితే అప్పుడప్పుడు మరో రకం ప్రమాదం జరగొచ్చు. సరిగ్గా ఐదురోజుల తర్వాత దానినే నేను తెలుసుకున్నాను.

*

'నువ్వో విషయం తెలుసుకోవాలి,' అందామె.

మేం అహ్మదాబాద్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ రీసెర్చి అసోసియేషన్ క్యాంపస్ తోటకు వచ్చాం. 'అర్జంట్ వాక్'కి దాని అర్థం ఏదైనప్పటికీ అక్కడికి నన్ను రమ్మని ఆమె నాకు యస్‌యమ్‌యస్ చేసింది. ఇంటిదగ్గర మేము ఒక మంచి మ్యాథ్స్ గైడు కొనడానికి వెళ్తున్నామని చెప్పి బయటపడ్డాం. ఆ తర్వాత మమ్మల్ని ఎవరూ ప్రశ్నించలేదు. వస్త్రపూర్‌లోని ఆ తోటలో సాయంకాలం నడిచేవాళ్లు చాలామంది ఉన్నారు. ఎన్నో జంటలు చెట్టాపట్టాలేసుకుని నడుస్తున్నారు. నాకూ చేతిలో చెయ్యివేసి నడవలానిపించింది, కాని అలా చెయ్యలేదు. మేం మా చూపును నేలమీదే నిలిపి, నెమ్మదిగా నడక సాగించాం. చీరలు కట్టుకుని, పరుగెత్తడానికి వీలయ్యే జోళ్లను తొడుక్కున్న లావుపాటి ఆంటీలు తమ ఒంటి బరువు తగ్గించుకోవాలన్న దృఢనిశ్చయంతో మమ్మల్ని దాటాలనుకుంటూ వెళ్లారు.

'ఏం జరిగింది?' అన్నాను. వేరుసెనగల ప్యాకెట్ ఒకటి కొన్నాను.

'ఒకానొకటి ఆలస్యమైంది,' అందామె.

ఆమె దేనిగురించి అలా అంటోందాని తెలుసుకోవడానికి ప్రయత్నించాను. తెలుసుకోలేకపోయాను.

'ఏమిటది?' అడిగాను.

'నా పీరియడ్,' అందామె.

పీ-పదం మాట్లాడినపుడు మగవారు ఏదైనా మాట్లాడే స్థితిలో ఉండరు. అనేకసార్లు వారిలో లేనిపోని భయాలు చోటుచేసుకుంటాయి.

'నిజంగా? ఎలా?' అన్నాను మాటలకోసం వెతుక్కుంటూ.

' 'ఎలా' అనడంలో ఏమిటి నీ ఉద్దేశం? అది నిన్న రావలసి ఉంది, అంటే 25వ తేదీన, కాని రాలేదు.'

'నీకు బాగా తెలుసా?'

'ఎక్స్‌క్యూజ్‌మీ? అదొస్తే, నాకు తెలియకుండా ఉంటుందా?' అందామె, నడక ఆపి నావేపు చూసింది.

'నా ఉద్దేశం అది కాదు, ఫిబ్రవరి 25 అని నీకు బాగా తెలుసా?'

'లెక్కల్లో నేను మరీ అంత ఘోరం కాదు.'

'ఓకే కాని...' అన్నాను. నేనో సమస్యని సృష్టించాను. దాన్ని గురించి చర్చించడానికి ముఖ్యమైన విషయం నావద్ద లేదు. ఆమెకు వేరుసెనగకాయలు యివ్వబోయాను. ఆమె వద్దంది.

'కాని..ఏమిటి?' అడిగిందామె.

'కాని మనం తగిన జాగ్రత్తలు తీసుకున్నాం కదా! అమ్మాయిలకి అదెలా వస్తూంటుంది? అదెప్పుడూ సమయానికే వస్తూంటుందా?' అని అడిగాను. ఈ ప్రపంచంలో ఏదీ సరైన సమయంలో జరగదు.

'ఆఁ నా విషయంలో అది టైముకే వస్తుంది. సాధారణంగా నేనా విషయాన్ని పట్టించుకోను. కాని యిప్పుడు నేను నీతో ఉంటున్నాను కనుక, ఏ కొంచెం ఆలస్యం అయినా నాకు భయం వేస్తుంది. ఆ ఆందోళన మరింత ఆలస్యం కలిగిస్తుంది.'

'డాక్టర్‌కి చూపించుకోవాలనుందా నీకు?' ఏదో పరిష్కారం చూపించాలని తొందరగా ఉంది నాకు.

'వెళ్లి ఏమని అడగాలి? నేను ప్రెగ్నెంట్ అవునో కాదో దయచేసి చూడండి అనా?'

మరో పీ-పదం, మగవారిని భయపెట్టడానికి. లేదు, తను కడుపుతో ఉన్నానని ఆమె అనలేదు. 'నువ్వు కడుపుతో ఉండే అవకాశం లేదు,' అన్నాను.

'వస్త్రపూర్ పార్కులో నేను మూడు రౌండ్లు పరిగెత్తినంతగా నా నుదుటిమీద చెమట పట్టింది. నా చేతులు రుద్దుకున్నాను, గట్టిగా ఊపిరి పీల్చుకున్నాను.

'ఎందుకు కాకూడదు?' బిగుసుకున్న మొహంతో ఆమె త్వరగా జవాబిచ్చింది. 'నువ్వు కాస్త ఊహాలోకంలోంచి దిగి నీ అతివాగుడు కట్టిపెట్టి, నన్నాదుకుంటానని ధైర్యం చెప్పేదేమన్నా ఉందా?'

'ఇలా కూర్చుందాం రా!' అని అంటూ ఒక బెంచీ వేపు చూపించాను. వేరుసెనగ పొట్లాంను చెత్తడబ్బాలో పారేశాను. ఆమె నాపక్కకొచ్చి కూర్చుంది. నా చేతిని ఆమె భుజం మీద వెయ్యాలా వద్దా అని ఆలోచించాను. అసలు దీనికంతకీ మూలకారణం నేనిలా ఆమెకు మరింత దగ్గరగా రావటమే కదా! ఆమె మౌనంగా ఉండిపోయింది. రెండు కన్నీటి చుక్కలు ఆమె కనుకొనకలనుంచి జారిపడ్డాయి. భగవాన్! నేనేదో మార్గం వెతకాలి. మెరుపు వేగంతో నా మనసు ప్రత్యామ్నాయాలను వెతకసాగింది : అ) ఆమెను నవ్వించు- చెత్త ఆలోచన, ఆ) పక్కకి తప్పుకో, ఆమెను ఒంటరిగా ఉండనీ - వద్దు (ఇ) చెయ్యడానికి సాధ్యమైనవి - ఉదాహరణకి గర్భస్రావం - సూచించటం - ఓహ్, వద్దు, (ఈ) పొదివి పట్టుకో - బహుశా, ఓకే, ఆమె చుట్టూ చేతులువేసి దగ్గరకు తీసుకో, ఆమెకోసం నువ్వు ఎప్పుడూ ఉంటావని భరోసా యియ్యి. అలా వెంటనే చెయ్యరా, మొద్దురాచిప్పా!

ఆమె వైపుకి బెంచీ మీద జరిగాను, ఆమెను నా కౌగిలిలోకి తీసుకున్నాను. నా భుజం మీద ఆమె తన మొహాన్ని దాచుకుని ఏడవసాగింది. ఆమె చేతులు నా చొక్కాని గట్టిగా పట్టుకుని ఉన్నాయి.

'నువ్వేం విచారించకు. నేను నీకోసం ఎప్పుడూ ఉంటాను,' అన్నాను.

'ఎందుకు, ఎందుకిలా జరిగింది? ప్రతీసారి నేనే, ఎందుకిలా ఎదుర్కోవాలి?' ఆక్రోశించిందామె. 'నీక్కూడా కడుపెందుకు అవలేదు?'

ఎందుకంటే జీవశాస్త్రధర్మప్రకారం నేను మగాడిని కనుక అని చెప్పాలనిపించింది. కాని అది ఆమెకు తెలుసని నేననుకుంటున్నాను.

'విద్యా. నా మాటవిను. మనం రిథమ్ మెథడ్ వాడాం, ప్రమాదం ఉండదనుకున్న సమయాలలోనే కలుసుకున్నాం, తగిన జాగ్రత్తలు తీసుకున్నాం. అది నూరుశాతం పనిచేస్తుందని నేననుకోవటం లేదు కాని అది సంభవించే అవకాశాలు చాలా చాలా తక్కువ...'

విద్య తల అడ్డంగా ఆడించింది. ఏడుస్తూనే ఉంది. జనానికి భరోసా యివ్వడంలో మ్యాథ్స్ ఎప్పుడూ ఘోరంగా ఓడిపోతుంటుంది. భావోద్వేగపూరిత క్షణాల్లో ఎవరూ ఏదైనా జరిగే అవకాశాలు తక్కువ అన్న విషయాన్ని విశ్వసించరు.

ఒక కుటుంబం మా పక్కనుంచి నడుచుకుంటూ వెళ్లింది, ఒక మగవాడు ఒక లావుపాటి పిల్లాడిని ఎత్తుకున్నాడు. నా జీవితంలో రాబోయేకాలంలో నేను మోయవలసిన బరువుకు అదొక సంకేతంగా నాకనిపించింది. నా ఆలోచనల స్రవంతి మళ్లీ ముందుకు సాగింది. నా వయస్సిప్పుడు ఇరవై ఒకటి. నా వ్యాపారం గురించి నాకేవో పెద్ద పెద్ద కలలు ఉన్నాయి. మా అమ్మని చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. ఒక బాధ్యత విషయం ఆలోచించవలసివస్తే నా మిత్రుల కెరీర్‌లను కూడా నేను పట్టించుకోవాలి. మరి విద్యా? ఆమెకింకా పద్దెనిమిదే! ఆమె యింకా చదువుకోవాలి, ప్రజాసంబంధాల అధికారి కావాలి, లేదా ఆమె అవాలనుకున్న మరేదైనా. ఒక జైలునుంచి మరో జైలుకి వెళ్లకూడదామె.

ఓకే, తప్పనిసరి పరిస్థితుల్లోనే నేను గర్భస్రావం విషయం ఎత్తాలి.

ఆమె నా దగ్గర నుంచి దూరంగా జరిగింది. ఏడవటం వల్ల ఆమె కళ్లు తడిసిపోయాయి, ఆమె మొహం గులాబీరంగులోకి మారింది. ఆమె మరింత అందంగా కనిపించసాగింది. మగవారు అందాన్ని చూడకుండా ఎందుకుండలేరు? ఎప్పుడూ చూడాలనే అనుకుంటారా? కొద్దినిమిషాల తర్వాత మేం వెనక్కి వెళ్లడానికి లేచి నిల్చున్నాం.

'మనం ఒకటి రెండు రోజులు వేచిచూద్దాం, ఏం చెయ్యాలో అప్పుడే ఆలోచిద్దాం,' అన్నాను మేము ఆటోస్టాండు చేరుకున్నాక.

'బహుశా ఇది ఫాల్స్ అలారమేమో! నేను అతిగా భయపడుతున్నానేమో! నీతో చెప్పే ముందు ఒకటి రెండు రోజులు ఆగి చూడవలసింది,' అందామె. ఆటోలో నా చేతివేళ్లను పట్టుకుంది. ఆమె మొహంలో శాంతం, విచారం ఊగిసలాడాయి.

ఒక ఐదునిమిషాలపాటు ఆటోలో మేమిద్దరం నిశ్శబ్దంగా ఉండిపోయాం. ఆ తర్వాత నేను చెప్పవలసి వచ్చింది : 'విద్యా, ఒక వేళ అది ఫాల్స్ అలారం కాకపోతే, మనం ఏం చెయ్యాలి? లేక, ఈ విషయం గురించి తర్వాత మాట్లాడదామా?'

'నువ్వే చెప్పు, నువ్వేం చెయ్యాలనుకుంటున్నావు?'

ఆడవాళ్లు మీరేం చెయ్యదలచుకున్నారని మిమ్మల్ని అడిగారంటే దాని అర్థం వాళ్లు అప్పటికే వాళ్లేం చెయ్యదలచుకున్నారో నిర్ణయించినట్టే. మీరు మీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, వాళ్లు కావాలనుకునే దాన్ని ఎంచుకోవటమే మంచిపని.

నానుంచి ఏ సమాధానాన్ని ఆమె ఆశిస్తుందో తెలుసుకోవడానికి ఆమె కళ్లల్లోకి చూశాను కాని కనుక్కోలేకపోయాను.

'నాకు తెలియదు. ఇది నావరకు మరీ పెద్ద వార్త. మనమేం చెయ్యాలో నేను చెప్పే స్థితిలో లేను- కడుపు ఉంచుకోవడం, కడుపు తీసేయించుకోవడం - ఇవన్నీ ఎలా అవుతుంటాయో నాకు తెలియదు.'

'నన్ను గర్భస్రావం చేయించుకోమంటావా?'

'వద్దు, వద్దు. నాకు ఈ విషయాలు తెలియనివని అన్నాను, అంతే. మనం చెయ్యాల్సింది మరోటి ఏముంది, పెళ్లి?'

'ఎక్స్‌క్యూజ్‌మీ, నాకింకా పద్దెనిమిదేళ్లే! స్కూల్ పరీక్షలు పాసయింది యిప్పుడే,' అందామె.

'అయితే ఏం చేద్దామంటావు?'

'ఏమో, నాకు తెలియదు. నాకా విషయం ఆలోచించాలని లేదు. ప్లీజ్, ఆ విషయం గురించి మాట్లాడకు,' అందామె.

ఆ తర్వాతి ఆటో ప్రయాణంలో మేం మౌనంగానే ఉండిపోయాం.

'ఇదుగో, ఈ మ్యాథ్స్ గైడ్ యింట్లో చూపించడానికి తీసుకెళ్లు,' అని అంటూ యిల్లు చేరాక ఆమె చేతికిచ్చాను.

ఆ రాత్రి విద్యా, నేనూ 'నువ్వు నిద్రపోతున్నావా?' 'ఇంకా లేదు' అనే మెసేజెస్ ఓ పది ఇచ్చుకున్నాం.

'ఏమయింది?' నన్నడిగాడు ఇష్, పొద్దున్నే క్యాష్‌బాక్సుమీద నేను తలను ఆనించటం చూసి.

'ఏం లేదు, రాత్రి నిద్రపట్టలేదు,' అన్నాను.

'ఎందుకని? పండిట్‌గారి అమ్మాయి గురించి ఆలోచిస్తూ కూర్చున్నావా?' అని అంటూ నవ్వాడు ఇష్. నేను వాడి మాటలను పట్టించుకోలేదు. ప్రతీ కొన్ని గంటలకి విద్యకి 'ఏమైనా జరిగిందా?' అనే మెసేజ్ పంపాలన్న కోరిక తీవ్రంగా కలగసాగింది. కాని ఏదైనా జరిగి ఉంటే ఆమె నాతో చెప్పేదే కదా అని నాకనిపించింది. నేను కాలెండర్ తీసుకుని మేం కలిసి గడిపిన రోజులన్నిటినీ గుర్తుపెట్టుకోసాగాను. ఎన్నో నెలలకు ముందు మొట్టమొదటి రోజున తప్ప, తర్వాత ప్రతీసారి నేను జాగ్రత్త తీసుకున్నాను. అది ఆలస్యమవడానికి మరేదైనా కారణం ఉందా? నాకు తెలియదు. మరొకరిని అడగలేను కూడా. ఇష్, ఓమీలకి బహుశా ఆ పీ-పదమే తెలిసుండకపోవచ్చు. విద్య తప్ప నాకు మరో స్త్రీ తెలియదు. ఇక మా అమ్మని ఆ విషయం అడగలేను కూడా. మళ్లీ ఫోను అందుకున్నాను. 'అదెలా అవుతోంది?' అన్న మామూలు సందేశం పంపాను. 'ఇంతవరకూ ఏం అవలేదు,' ఆమె జవాబిచ్చింది.

ఆ మర్నాటి రాత్రి నాకు కొద్దిగా నిద్రపట్టింది. ఆమెకు మళ్లీ ఎస్‌యమ్ఎస్ యివ్వాలనుకుని తెల్లారగట్ల పక్కమీంచి లేచాను. అప్పటికే ఆమె నాకు పంపిన ఎస్‌యమ్ఎస్ ఉంది : "కొద్దిగా నొప్పి, అంతకన్నా మరేం లేదు'.

నేను నా ఫోన్‌ని పక్కకి విసిరేశాను. గోడౌన్‌నుంచి సామాను తేవడం కోసం షాపుకి త్వరగా వెళ్లాలనుకున్నాను. అంతేకాదు, ఆలస్యంగా వెళ్లడం అంటే నాకెందుకో అసహ్యం వేసింది.

●

# పద్ధెనిమిది

'రైళ్లు ఎప్పుడైనా టైముకొస్తుంటాయా?' మేం పనిలో ఉన్నప్పుడు మామ వస్తూ పెద్ద గొంతుతో మాట్లాడటం వినిపించింది. గోడౌన్‌నుంచి వికెట్లతో నిండిఉన్న ఒక పెద్ద పెట్టెను ఇష్ లాక్కొచ్చాడు.

'మామా, యింత పొద్దున్నే వచ్చావేం?' అడిగాడు ఓమీ.

వికెట్ బాక్సు మీద మామ రెండు పసుపురంగు డబ్బాలు ఉంచాడు. ఆయన నుదుటి మీద పొద్దున్నే పూజయాక పెట్టుకున్న బొట్టు ఉంది.

'నా కొడుకు కోసం, యితర కరసేవకుల కోసం అని వేడివేడి కచోరీలు కొన్నాను. వాళ్ల రైలు పొద్దున్న ఐదు గంటలకు చేరవలసి ఉంది. కాని అది ఐదుగంటలు లేటు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? కచోరీలను మీతో కలిసి తినాలని అనిపించింది,' అని అంటూ మామ ఒక కచోరీని బయటకు తీశాడు.

'అయితే బ్రేక్‌ఫాస్ట్‌లో మిగిలినవి మాకోసమా?' అన్నాడు ఓమీ నవ్వుతూ.

'ఇవి పూర్తిగా తాజా సరుకు. వాళ్లకోసం వేరే తీసుకుంటాను. వేడిగా ఉన్నప్పుడే తినేయండి, ఇష్..గోవింద్ రండి యిలా!' అన్నాడు మామ.

'మీరిక్కడకి యింత వేగంగా వస్తారని తెలియదు,' అన్నాడు మామ. షాపులోని గడియారం ఎనిమిది చూపిస్తోంది.

'గోడౌనులో కొద్దిగా పని ఉంది,' అని అంటూ ఒక పెద్ద కచోరీముక్కను కొరికాను. అది ఎంతో రుచిగా ఉంది.

మేం టీకి ఆర్డరిచ్చి షాపు బయటున్న స్టూల్స్‌మీద కూర్చున్నాం.

వాళ్ల బంధువుల గురించి మామ, ఓమీతో మాట్లాడాడు. నేనూ ఇష్ ఆరోజు చెయ్యవలసిన డెలివరీల గురించి చర్చించుకున్నాం. షాపు తొమ్మిదికి గాని తెరవం. ఈలోగా ప్రశాంతంగా తిండి తినగలం.

'మూడోసారి టీ? ఓకే! ఔను, బావుంది,' అన్నాడు మామ. టీ కుర్రాణ్ణి మళ్లీ పిలిచాడు. నేను రెండు కచోరీలను తినేశాను, కడుపు నిండిపోయింది.

తొమ్మిదిన్నరకి వెళ్లడానికని లేచి నిల్చున్నాడు మామ. ఆయనకోసం పెట్టెలమీద మూతలు మూసేశాను.

'వాటిని యిక్కడే ఉంచండి,' అన్నాడు మామ. 'ఎలాగూ వాళ్లకోసం మరికొన్ని తీసుకెళ్లాలి.'

'వద్దు మామా, మేం చాలా తిన్నాం...'

మామ ఫోను రింగ్ అవటంతో నా మాటలను మధ్యలో ఆపవలసివచ్చింది. మామ ఫోను అందుకున్నాడు. ఆయన మొహం గంభీరంగా మారింది. నోరు తెరుచుకుని ఉండిపోయింది, ఆయన అటూ యిటూ దిక్కులు చూడసాగాడు.

'నాకు కోచ్ నంబరు తెలియదు, నన్నెందుకు అడుగుతున్నావు?' అన్నాడు మామ.

'ఏమైంది మామా?' అడిగాడు ఓమీ.

మామ ఒక చెయ్యి ఫోన్‌మీదుంచి, ఓమీవేపు తిరిగాడు.

'అయోధ్యనుంచి ఒక చిన్న పార్టీ కార్యకర్త ... కరసేవకుల జట్టుని మొన్న రైలెక్కించాడు, ఇప్పుడు కోచ్‌నంబరు అడుగుతున్నాడు. అదెందుకో వాడు నాకు చెప్పటంలేదు!' అన్నాడు మామ.

'ఒక క్షణం ఆగు,' అని అంటూ ఓమీ షాపులోనికి వెళ్లాడు. ఒక నోటు పుస్తకాన్ని పట్టుకుని బయటకొచ్చాడు.

'ఇదుగో, బుకింగ్ చేసినప్పుడు నేను నోటు చేసుకున్న పిఎన్‌ఆర్ నంబరు, యితర వివరాలు..' అన్నాడు ఓమీ.

మామ నోటుపుస్తకాన్ని అందుకుని ఫోనులో మళ్లీ మాట్లాడాడు.

'ఓకే, విను.. వాళ్లున్నది ఎస్6.. ఔను, ఎస్6 అని రాసి ఉంది, నూటికినూరుపాళ్లు ఎస్ 6, హలో వింటున్నావా... నాతో మాట్లాడుతూ మధ్యలో దేవుణ్ణి ఎందుకు తలుచుకుంటున్నావు? ఏయ్.. హలో...'

ఫోన్‌కి అవతలున్న వ్యక్తి ఫోన్ పెట్టేశాడు. మామ ఆ నంబర్‌కి మళ్లీ కాల్ చెయ్యడానికి ప్రయత్నించాడు, కాని దాన్ని ఎవరూ ఎత్తటం లేదు.

'ఏమవుతోంది?' అడిగాను.

'నాకేం తెలియటం లేదు. నేను... నేను స్టేషన్‌కు వెళ్తాను,' అన్నాడు మామ.

'నేను కూడా నీతో వచ్చేదా?' అన్నాడు ఓమీ.

'అక్కర్లేదు. నేనెలాగూ వెళ్లాలి. నేను కనుక్కుంటాను,' అని అంటూ మామ వెళ్లిపోయాడు.

రెండు గంటల తర్వాత దేశం మొత్తం తెలిసిపోయింది ఆ సంగతి.

'చానెల్స్ మార్చడం ఆపెయ్,' ఓమీ మీద అరిచాను, 'అన్ని చానెల్స్ అవే చూపిస్తున్నాయి.

మేం ఒక చానెల్ దగ్గర ఆగిపోయాం. వార్తలు చదువుతున్న అతను పదోసారి అదే వార్తను వినిపిస్తున్నాడు :

'బుధవారం పొద్దున్న గుజరాత్‌లోని గోధ్రా రైల్వేస్టేషన్‌లో ఆగిఉన్న సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి కొందరు దుండగులు నిప్పు అంటించడంతో యాభైమందికి పైగా మరణించారు, పన్నెండుమందికి పైగా జనానికి గాయాలు అయ్యాయి.' ఆ చానెల్‌వాళ్లు గోధ్రాలోని ఒక రైల్వే అధికారి ఫోన్‌కి డయల్ చేశారు.

'సర్, అక్కడేం జరుగుతోందో మీరు మాకు చెప్పగలరా?' అడిగాడు న్యూస్‌రీడర్.

'మేం అన్ని విషయాలు తెలుసుకోవటానికి ప్రయత్నిస్తూనే ఉన్నాం. పొద్దున్న సుమారు ఎనిమిదిన్నరకి గోధ్రా స్టేషన్‌లోకి సబర్మతి ఎక్స్‌ప్రెస్ వచ్చి ఆగింది,' అని అధికారి చెప్తుండగా, అతని గొంతు వినిపించడం మానేసింది.

'హలో... మీకు నేను చెప్పేది వినిస్తున్నదా?' వార్తలు చదివే వ్యక్తి మళ్లీ మళ్లీ అడిగాడు.

'ఆఁ. ఇప్పుడు వినిపిస్తోంది నాకు,' అన్నాడు ఆ అధికారి. వివరణ యివ్వడం మొదలెట్టాడు.

ఆ సమయానికి చానెల్ వాళ్లకి తెలిసిన సమాచారం ప్రకారం, సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీపై ఒక గుంపు రాళ్లు వేసింది. అయోధ్యనుంచి వెనక్కి తిరిగొస్తున్న కరసేవకులు ఆ బోగీలో ఉన్నారు. అందులోని ప్రయాణీకులు ఆ రాళ్లని తప్పించుకోవటంకోసం కిటికీలు మూసేశారు. ఆ గుంపు బోగీమీద పెట్రోలు పోసి దానికి నిప్పంటించింది.

'ఎవరిదా గుంపు? ముందే అనుకుని చేసినట్టు కనిపిస్తోందా యిది?' అని అడిగాడు న్యూస్‌రీడర్.

ఆ రైల్వే అధికారి వివాదాల జోలికి పోదలుచుకోలేదు.

'పోలీసులు వచ్చారు, ఏమైందని విచారిస్తున్నారు. ఈ విషయంలో వాళ్లే ఏమైనా చెప్పగలరు.'

ఇష్, ఓమీ, నేనూ టీవీ చూస్తూండిపోయాం. ఆ రోజు పంపవలసిన సామాను పంపలేదు.

'ఫోను ఎత్తటం లేదు మామా, యిప్పటికి పదిసార్లు ప్రయత్నించాను,' అన్నాడు ఓమీ. ఫోన్ పక్కన పెట్టేశాడు.

టీవీ చానల్స్ గోధ్రాస్టేషన్ చేరుకున్నాయి. మంటల్లో కాలిపోయిన బోగీని మేం చూశాం. మిగిలిన ట్రైన్ అలహాబాద్‌కి బయలుదేరింది. ఒక టీకొట్టువాడు రైల్వే అధికారికన్నా ఎక్కువ చెప్పాడు.

'గుంపులో ముస్లింలు ఉన్నారు. వాళ్లు హిందూ కరసేవకులతో వాదన పెట్టుకున్నారు, స్త్రీలు, పిల్లలు, ప్రతి ఒక్కరినీ వాళ్లే కాల్చేశారు,' అని చెప్పాడు టీకొట్టువాడు.

'గోధ్రా హాస్పిటల్ రిపోర్టు ప్రకారం యాభై ఎనిమిది మంది చనిపోయారు, ఇరవైమందికి పైగా గాయాలు అయ్యాయి,' అంది న్యూస్‌రీడర్. 'కాలిపోయిన బోగీ ఎస్6 అన్న వార్త యిప్పుడే

ధ్రువీకరించబడింది.'

'ఆమె ఎస్6 అని చెప్పిందా?' నావేపు తిరిగి అడిగాడు ఓమీ.

నేను మౌనంగా ఉండిపోయాను. ఆ దుర్వార్తను ఖాయపరచడం నాకిష్టంలేదు.

'అలా అందా ఆమె? ఆ బోగీలో మా తమ్ముడు ఉన్నాడు,' అని అంటూ ఓమీ బయటకు పరిగెత్తాడు.

మేం షాపు బయటకొచ్చాం. ప్రతీ దుకాణాదారుని మొహం ఆందోళనతో నిండి ఉంది.

'వాళ్లు చిన్నపిల్లలని కూడా తగలబెట్టారు, వాళ్లెలాటి వాళ్లో చూశారా?' ఒక పూలమ్మే వాడు తన పక్కనున్న మిఠాయి దుకాణాదారుతో అన్నాడు.

'పొద్దున్నే.. ఒక రైల్వేస్టేషన్‌లో! ఎంత ధైర్యం వాళ్లకి!' అన్నాడు మరో చిల్లర అంగడి వాడు. వాళ్లు పట్టపగలేగా అమెరికా మీద దాడి చేశారు! ఇప్పుడు లంజకొడుకులు గుజరాత్ వచ్చారు. ఢిల్లీ వాళ్లు నోరుమూసుకుని కూర్చుంటారు, అన్నాడు పూలమ్మేవాడు, దేవాలయంలో తిట్లపదాలు చాలా అరుదుగా వినిపిస్తుంటాయి, కాని ఈ రోజు పరిస్థితి వేరు. నా జీవితంలోని రోజులన్నిటిలోకి ఈ రోజు ఎంతో విభిన్నమైంది.

గుడిలోంచి ఓమీ, వాళ్ల నాన్న, అమ్మ, మామ భార్యతో బయటకు వచ్చారు. ఇష్, నేను, దుకాణాదారులందరూ వాళ్ల చుట్టు చేరాం.

'నా ధీరజ్‌ని నాకివ్వండి, నాకు వాడు కావాలి, మా ధీరజ్‌ని తీసుకురండి,' మామ భార్య ఏడుపులని గుడిగోడలు ప్రతిధ్వనించాయి.

'నేను స్టేషన్‌కి వెళ్లి కనుక్కొస్తాను,' అన్నాడు ఓమీ. మామ ఫోను మళ్లీ ప్రయత్నించాడు, కాని ఫోను దొరకలేదు.

'వెళ్లకు, ఊళ్లో గొడవగా ఉంది,' అన్నాడు పూలమ్మేవాడు. ఓమీవాళ్లమ్మ కొడుకు చెయ్యి గట్టిగా పట్టుకుంది.

కాసేపట్లో కర్ఫ్యూ పెట్టచ్చు. మనం మన దుకాణాలను మూసేసి, ఇళ్లకు పోదాం.' అన్నాడు పూలమ్మేవాడు.

షాప్‌కీపర్లు చెల్లాచెదురయారు. ధీరజ్ వాళ్లమ్మ తన ఏడుపు ఆపలేదు.

'మీరేం విచారించకండి, మామ మళ్లీ ఫోన్ చేస్తాడు. వార్తలు సరిగా లేవు. ఏం జరిగిందో మనకు తెలియదు,' అన్నాను.

'ఇంటికి రా నాయనా,' ఓమీతో ఓమీ వాళ్ల నాన్న అన్నాడు.

'వాళ్లు షాపు మూయడానికి సాయపడతాను,' అన్నాడు ఓమీ.

మేము వెనక్కి మా దుకాణానికి వెళ్లిపోయాం. ఆ రోజు పొద్దున్న మాకు కస్టమర్లు లేరు. ఇక వస్తారని కూడా మేం అనుకోవటం లేదు.

'ఇష్ భయ్యా, నీ దగ్గర గ్లోవ్స్ ఉన్నాయా? నావి చిరిగిపోయాయి,' అన్న అలీ గొంతు మమ్మల్ని తుళ్లిపడేట్టు చేసింది. ఒంటిగంటకల్లా మేం షాపు మూసేశాం.

'నువ్విక్కడేం చేస్తున్నావు?' అన్నాడు ఇష్.

అలీ ఆశ్చర్యపోయాడు. పాత జీన్స్ మీద పసుపురంగు టీ-షర్ట్ వేసుకున్నాడు వాడు. అదృష్టవశాత్తూ వాడు ముస్లింలు పెట్టుకునే 'స్కల్‌క్యాప్' పెట్టుకోలేదు.

'ప్రాక్టీసుకోసం తయారవుతున్నాను. ఇవాళ నాలుగన్నరకు మా ప్రాక్టీస్ ఉంది కదా!'

'వార్తలను చూడటంలేదా నువ్వు?' అన్నాను.

'మా యింట్లో టీవీ లేదు,' జవాబిచ్చాడు వాడు.

'మీ అబ్బా చెప్పలేదా?'

'మా అమ్మీని తీసుకుని సూరత్‌లోని ఆమె తలిదండ్రుల యింటికి వెళ్లాడు. ఆరుకల్లా వచ్చేస్తాడు.'

'మరి నువ్వెందుకు వెళ్లలేదు?' అడిగాడు ఇష్.

'నేనెలా వెళ్తాను? మాకు ప్రాక్టీసుంది. ప్రాక్టీసుకు వెళ్లకపోతే నూరు పుష్‌అప్‌లు తియ్యాలి, నాకు అవి తియ్యాలని లేదు,' అని అంటూ నవ్వాడు అలీ.

'ఏయ్, షాపెందుకు మూసేస్తున్నారు మీరు? నా చేతి మేజోడులు...'

'ఏంలేదు, నువ్వు మాతోరా - ఇంట్లో ఒంటరిగా ఉండొద్దు,' అన్నాడు ఇష్ షట్టర్లను కిందికి దించుతూ.

'మనతోనా?' దృఢమైన గొంతుతో అడిగాడు ఓమీ.

'ఓమీ, నువ్వెళ్లు, మీ అమ్మానాన్న, అత్తయ్యలకు నీ అవసరం ఉంటుంది,' అన్నాడు ఇష్.

'మరి నువ్వు?' అడిగాడు ఓమీ.

'అలీను యింటికి తీసుకెళ్తున్నాను. వాడి తలిదండ్రులు వెనక్కివచ్చాక వాడిని వాళ్ల యింటి దగ్గర దింపేస్తాను.'

ఓమీ ఏదో చెప్పాలనుకుని నాకేసి చూశాడు. నేను భుజాలెగరేసాను.

'నువ్వు మా యింటికి వద్దామనుకుంటున్నావా?' నన్నడిగాడు ఇష్. గుడి ఆవరణ నుంచి మేము బయటకి నడవసాగాం.

నాకు విద్యను చూడాలనిపించింది. కాని అది తగిన సమయం కాదు. అదీగాక విద్య కూడా సరైన మూడ్‌లో ఉండదు. మళ్లీ ఆమెకు ఎస్ఎమ్ఎస్ చేస్తే ఎలా ఉంటుందా అని ఆలోచించాను.

'లేదు, మా అమ్మకూడా నా గురించి ఆందోళన పడుతూంటుంది,' అన్నాను. ఈ సమయంలో సాయంకాలానికి చెయ్యాల్సిన ఢోకలాలకోసం వంటింట్లో బహుశా పిండి కలుపుతూంటుంది.

నేను యిల్లు చేరుకున్నాను. భోజనం అప్పుడు గోధ్రాలో ఏం జరిగిందో అమ్మకు చెప్పాను. నేను ఒక ముస్లిం అమ్మాయితో ఎప్పుడూ ప్రేమలో పడనని నాచేత ఒట్టు పెట్టించింది

మా అమ్మ. రెండు రాత్రులు నిద్రలేకపోవడంవల్ల, టీవీలో పొద్దున్న చూసిన సంఘటనల వల్ల నాకు బాగా అలసటవచ్చి మధ్యాహ్నం కునుకుతీశాను. ఓమీ చేసిన ఫోన్‌కాల్ నన్ను నిద్ర లేపింది.

'ఏయ్, ఓమీ, ఏమైంది? మామతో మాట్లాడావా?' అడిగాను కళ్లు నులుముకుంటూ. ఫోను గడియారం సాయంత్రం ఐదున్నర టైమును చూపిస్తోంది.

'మా తమ్ముడు పోయాడు, గోవింద్! అక్కడికక్కడే చనిపోయాడు,' అన్నాడు ఓమీ. వాడి గొంతు పూడుకుపోయింది. వాడు ఏడవటం మొదలుపెట్టాడు. నేను పక్కమీదనుంచి లేచి నిల్చున్నాను.

'మామ ఫోన్ చేశాడు, ఆయన సర్వనాశనం అయిపోయాడు,' అన్నాడు ఓమీ.

'ఆయన యింట్లోనే ఉన్నారా?' అడిగాను.

'లేదు, పార్టీ ఆఫీసుకి వెళ్లారు. పార్టీ వర్కర్లు అందరూ ఆయనతోనే ఉన్నారు. ఈ విషయం వాళ్ల ఆవిడతోగాని మరెవ్వరితోగాని చెప్పవద్దని నాతో అన్నారు - అదేదో వారు ఊహించలేనట్టు.'

'అది ఎంతో ఘోరం ఓమీ, ఎంతో దుఃఖించాల్సిన విషయం!' అన్నాను. మేం అదే ట్రిప్పులో యించుమించు వెళ్లి ఉండవలసిందని తలుచుకున్నప్పుడు భయంతో వణికిపోయాను.

'నేనింట్లో ఉంటూ అది మాట్లాడకుండా ఉండలేను. అందుకే నేను బయటకు పోవాలి,' అన్నాడు ఓమీ.

'అయితే మా యింటికి రా,' అన్నాను.

'ఇష్ ఎక్కడున్నాడు?' అడిగాడు ఓమీ.

'నాకు తెలియదు, లైనులో కాస్సేపు ఉంటావా?' అన్నాను. ఓమీని లైనులో ఉంచి ఇష్‌కు ఫోన్ చేశాను. ఓ పదిరింగుల తర్వాత ఫోను ఎత్తాడు వాడు.

'ఇష్, ఎక్కడున్నావు? ఫోన్ ఎత్తడానికి అంత టైము ఎందుకు పట్టింది?'

'నేను బ్యాంక్‌లో ఉన్నాను. ప్రాక్టీసుకోసం అలీతో యిక్కడికి వచ్చాను.'

'ప్రాక్టీసుకు యిదా టైము?'

'మరేం చేసేది? ఇంట్లో కూర్చుని కూర్చుని చిరాకు వేసింది. అలీ నాతో ఉండటంవల్ల మానాన్న నాకేసి కొంపలంటుకున్నట్లు చూడటం భరించలేకపోయాను. అందుకే నాలో నేను అనుకున్నాను, ఈ దరిద్రపుకొంప వదిలేసి మరేదైనా చేద్దామనుకున్నాను.'

'ఒక దుర్వార్త, ఇష్. ధీరజ్ ఏమో...' అని అంటూ మధ్యలో ఆగిపోయాను.

'ఓహ్, నో' అన్నాడు, 'నిజంగా..?'

'ఔను, ఓమీ చెప్పాడు. మామ ఈ విషయం వాళ్లింట్లో చెప్పవద్దని అన్నాడట. అందుకే వాడు ఇంట్లోంచి బయటపడాలనుకుంటున్నాడు.'

'అయితే మీరిద్దరూ యిక్కడకు వచ్చేయండి,' అన్నాడు ఇష్.

'ఓకే' అన్నాను. ఇష్ ఫోన్‌ని కట్టేసి, మరో లైనుకి మారాను.

'బ్యాంకుకి వచ్చేయి. చీకటిపడకముందే యిప్పుడే బయలుదేరు,' అన్నాను ఓమీతో.

'అమ్మా, నాకోసం వండకు. మేం బ్యాంకులోనే ఏదో వండుకుని తింటాం,' అని అంటూ యిల్లొదిలి పెట్టాను.

*

'ఊర్లో గొడవలు మొదలయాయి. జమాల్‌పూర్‌లో రెండు బస్సులను జనం తగలెట్టారని విన్నాను,' అన్నాడు ఓమీ.

డిన్నర్ తినటానికని ట్యూషన్లు చెప్పేచోటుకి, బ్యాంకు పెరటి భాగానికి, మేం చేరుకున్నాం. ఓమీ బంగాళాదుంపలకూరా, అన్నం వండాడు.

'ఏమిటీ-ఒట్టి పుకారేనా, లేక నిజమా?' అడిగాను.

'నిజమే, నేను బయలుదేరుతుండగా ఒక లోకల్ టీవీ చానెల్ దానిని చూపించింది. ఇంట్లో స్మశాన నిశ్శబ్దం అలుముకుంది. అత్తయ్య ధీరజ్ సురక్షితంగా ఉండాలని యింకా ఆ దేవుడిని ప్రార్థిస్తూనే ఉంది.' ఓమీ శరీరం కంపించింది. వాడికి ఏడుపు తన్నుకొచ్చింది. వాడు నన్ను వాటేసుకోగానే వాడి చేతిని నా చేతుల్లోకి తీసుకున్నాను.

అలీ మావేపు చూశాడు. నేను వాడికేసి చూస్తూ చిరునవ్వు నవ్వాను. నేను పుస్తకాలని ఉంచిన గదిలోకి వెళ్లి మూడు ఫాంటమ్ కామిక్ పుస్తకాలతో తిరిగి వచ్చాను. నేను వాటిని అలీకి యిచ్చాను, భోంచేస్తూ వాడు వాటిని ఆనందంగా చదవసాగాడు.

వాడు మా మాటలు వినకుండా ఉండేటందుకుగాను మేము వాడికి దూరంగా కూర్చున్నాం.

'జమాల్‌పూర్ బస్సుకి నిప్పంటించిన గుంపు హిందువులదా, ముస్లింలదా?' అడిగాను.

'నాకు తెలియదు. నాకు నిజంగా భయం వేస్తోంది,' అన్నాడు ఓమీ.

ఎనిమిదికల్లా మేం డిన్నర్ పూర్తిచేశాం, వంటగదిని శుభ్రం చేశాం. ఇక వెళ్లిపోదామని అనుకుంటుండగా ఇష్ ఫోన్ రింగయింది. ఆ ఫోను చేసింది వాళ్ల నాన్న. ముందు ఫోను ఎత్తడానికి తటపటాయించాడు. ఒక అరనిమిషం తర్వాత ఫోను ఎత్తాడు.

'నా డిన్నర్ అయిపోయింది. ఓ అరగంటలో యింటికొస్తాను..,' అన్నాడు ఇష్, 'ఏమిటి?'

మేం ఇష్ వేపు తిరిగాం. సంభాషణలో వాడు మాట్లాడినది మాత్రం నేను వినగలిగాను.

'ఓకే..ఓకే..వినండి, నేను బ్యాంకులో ఉన్నాను. మేమిక్కడ క్షేమంగానే ఉన్నాం. ఔను, మేం రోడ్డుమీదికి రామని మాటిస్తున్నాను...ఔను, యిక్కడ పడుకోడానికి అవసరమైనవన్నీ ఉన్నాయి. మీరేం గాబరాపడద్దు.'

నేను ఇష్‌కేసి అర్థంకానట్లు చేశాను.

'మా కాలనీలోని ఒక భవనానికి నిప్పంటుకుంది,' అన్నాడు ఇష్.

'అయ్యో, అలాగా, ఏ యిల్లు?' అడిగాను.

'మూలనున్న ముస్లింలది,' అన్నాడు ఇష్.

'నిప్పంటుకుందా? దానికదే అంటుకుందా?' అడిగాను.

'అలా అనే మానాన్న అనుకుంటున్నాడు. కాని హిందువుల గుంపు ఆ పని చేసుండవచ్చు మనల్ని ఉన్న చోటునే ఉండమన్నాడు మా నాన్న.'

'మన అమ్మలు భయపడతారు. గోవింద్ వాళ్ల అమ్మ కూడా,' అన్నాడు ఓమీ.

'వాళ్లతో ఫోన్‌లో మాట్లాడండి,' అన్నాడు ఇష్. 'అలీని కూడా వాళ్లింటికి తీసుకెళ్లలేను. వాడి తలిదండ్రులకి ఫోన్ లేదు కూడా,' అన్నాడు ఇష్.

నేను మా అమ్మకి ఫోన్ చేశాను, బ్యాంకులో సురక్షితంగా ఉన్నానని ఆమెతో చెప్పాను. గతంలో ఎన్నోమార్లు మేం బ్యాంకులోనే పడుకున్నాం. మేం చేసుకున్న అనేక 'మందు' పార్టీలు మొదటి అంతస్తులోని మేనేజర్ గదిలోని పడకలమీదకి మేం చేరుకోవటంతో ముగిసాయి.

డిన్నర్ తరవాత క్యాషియర్ గదిముందున్న సోఫాలో కూర్చుని పేకాట ఆడసాగాం. అలీ త్వరగానే నిద్రపోయాడు. మేనేజర్ ఆఫీసులోంచి ఇష్ ఒక కప్పుకునే రొజాయి తీసుకొచ్చి వేరే సోఫామీద పరిచాడు.

ఓమీ మూడు ముక్కలని కిందపడేస్తూ 'మూడు ఆసులు' అని అన్నాడు, తన మొహాన్ని మరింత గంభీరంగా ఉంచుతూ. మోసం చెయ్యడంలో ఘోరంగా విఫలమౌతుంటాడు వాడు.

నేను నా ముక్కలని వేళ్లతో తట్టాను. వాటిని వెనక్కి తిప్పుదామా అని అనుకున్నాను. జయజయధ్వానాలు గట్టిగా వినిపించాయి. నా ఆలోచనలను పాడుచేశాయి.

'ఏమిటవి?' అడిగాను. టైము చూశాను – రాత్రి పదిగంటలైంది.

'అవన్నీ హిందువులు చేస్తున్న జయజయధ్వానాలు,' అన్నాడు ఓమీ.

'కోపంతో ఉన్న హిందువులు చేస్తున్న మంత్ర పఠనాలు,' అన్నాడు ఇష్.

డప్పులు వాయిస్తూ రాముడిని శివుడిని ప్రార్థించసాగారు. మేం మెట్లెక్కి రెండంతస్తుల పైనున్న బ్యాంకు డాబాపైకి చేరుకున్నాం. చిక్కని చలికాలం రాత్రిలో నగరం అంతా నారింజ రంగులో ప్రకాశించసాగింది. ఒకటి, రెండు, మూడు – నాకు కాలనీలలో మండుతున్న గోళాలు మూడు కనిపించాయి. అన్నిటికన్నా దగ్గర్లో ఉన్న మంట మాకు యాభైగజాల దూరంలో ఉన్న ఒక బిల్డింగులోంచి రాసాగింది. దాని బయట ఒక గుంపు కనిపించింది. మండుతున్న ఇంటిపైకి వాళ్లు రాళ్లు రువ్వసాగారు. నేను సరిగ్గా చూడలేకపోయాను, కాని కాలనీలోని జనం అరుపులు వినగలిగాను. ఆ ఆక్రందనలు జయజయధ్వానాలతో కలిసిపోయాయి. దొమ్మీల గురించి మీరు చాలాసార్లు విని ఉండవచ్చు, లేదా టీవీలో చూసైనా ఉండి ఉంటారు. కాని అవి మీకళ్లముందే జరుగుతున్నప్పుడు వాటిని ప్రత్యక్షంగా చూడటం జరిగితే అవి మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేస్తాయి. మాచుట్టూ ఉన్న పరిసరాలు ఒక ఘోర విపత్తును చూపించటానికి వేసిన సినిమా సెట్‌ను పోలి ఉన్నాయి. కాలిపోతున్న ఒక మనిషి రోడ్డుకు అడ్డంగా పరుగెత్తుతున్నాడు. హిందువుల గుంపు వాడిని తరమసాగింది. కాలికి రాయి తగిలి వాడు కింద పడిపోయాడు, మేమున్న చోటునుంచి ఓ ఇరవైగజాల దూరంలో జనం అంతా వాడిమీద పడ్డారు. రెండునిమిషాల తర్వాత గుంపు అక్కడనుంచి వెళ్లిపోయింది, వాడు చలనం లేకుండా పడి ఉన్నాడు. నా జీవితంలో మొట్టమొదటిసారి ఒక వ్యక్తి చనిపోవడాన్ని చూశాను. నా చేతులు, మొహం, మెడ, కాళ్లు – నా ఒంట్లోని ప్రతీభాగం చల్లబడిపోయింది. భూకంపం వచ్చిన రోజున నా గుండె ఎంత అడ్డదిడ్డంగా కొట్టుకుందో యిప్పుడూ అలాగే కొట్టుకోసాగింది. ప్రకృతి ఆ వినాశనాన్ని కలుగజేస్తే, దీనిని యిప్పుడు మనిషి చేశాడు. రెండిట్లోనూ ఏది మరింత ప్రమాదకరమైనదో నాకు తెలియదు.

'లోపలికి పద,' అంటూ ఇష్ నా చొక్కా పట్టి గుంజాడు.

మేం కిందకి వెళ్లాం. నా శరీరం వణకడం మొదలుపెట్టింది.

'అంతా బాగానే ఉంది. ఇక మనం నిద్రపోదాం. పోలీసులు వేగంగానే వస్తారు. తెల్లారేసరికల్లా అంతా సర్దుకుంటుంది,' అన్నాడు ఇష్ తన చెయ్యి నా చుట్టూ వేస్తూ.

'మనం అంతా ఒక దగ్గరే పడుకుందామా?' అడిగాను. ఔను, నేను ఒప్పుకుంటున్నాను, నేను విపరీతంగా భయపడ్డాను.

ఇష్ తలూపాడు. పరుపుమీద పడుకుని ఉన్న అలీని తీసి ఎత్తుకున్నాడు. మొదటి అంతస్తులో ఉన్న బ్రాంచి మేనేజర్ గదిలోకి వెళ్లి తలుపు మూసేశాం. పడుకునేముందు నా ఫోన్‌ని ఒకసారి చెక్ చేశాను. విద్య ఒక మిస్డ్‌కాల్ నాకిచ్చింది. జవాబుగా ఆమెకు ఎస్‌ఎమ్‌ఎస్ చేసే స్థితిలో లేను. అదీగాక ఇష్ నాపక్కనే పడుకుని ఉన్నాడు. ఫోన్‌ని నా జేబులో పెట్టుకున్నాను.

నేను మూడు బొంతలని తీసుకున్నాను, అలీ పక్కన మధ్యలో పడుకున్నాను. ఓమీ, ఇష్ పరిసరాల్లో పడుకున్నారు. రాత్రి పదిన్నరకు మేం లైట్లు ఆఫ్ చేశాం.

రాత్రి పదకొండున్నరకు నాకు మళ్లీ తెలివొచ్చింది. చెవులుబద్దలు కొట్టేటంత శబ్దం నాకు వినిపించింది. బ్యాంకు మెయిన్‌గేట్‌ని ఎవరో కుదుపుతున్నారు.

'ఎవరయి ఉంటారు?' అన్నాను. ఇష్ లేచి నిల్చుని చొక్కా వేసుకున్నాడు.

'పదండి, వెళ్లి చూద్దాం,' అన్నాడు ఇష్. ఓమీ కాలుని కదుపుతూ, 'ఓమీ, పద,' అన్నాడు.

మేం కిందకి వెళ్లాం. మెయిన్ లాబీ లైట్ల స్విచ్ వేశాను. తలుపుకున్న తాళంచెవి రంధ్రంలోంచి ఇష్ బయటకి చూశాడు.

'అదో గుంపు' అన్నాడు ఇష్ ఒక కన్ను కంతకి ఆనించి, 'మామ గుంపుకు నాయకత్వం వహిస్తున్నాడు.'

మేం ఒకరికేసి ఒకరు చూసుకున్నాం. ఇష్ తలుపుకు వేసిన గడియతీసి తలుపు తెరిచాడు.

●

# పందొమ్మిది

'అబ్బాయిలూ!' అరిచాడు మామ.

మేం బ్యాంకు మెయిన్‌గేటు తాళం తీసి, కొద్దిగా తెరిచాం. మామ తన రెండు చేతులను చాచాడు. ఆయన ఒక చేత్తో కాగడా, మరో చేత్తో త్రిశూలం పట్టుకుని ఉన్నాడు. ఓమీని చూడగానే ఆయన ఏడుస్తారని అనుకున్నాను, కాని ఆయన ఏడవలేదు. మమ్మల్ని కౌగలించు కోవటానికి మా దగ్గరొచ్చాడాయన. మా ముగ్గురినీ తన చేతుల్లోకి తీసుకున్నాడు. 'ఆ లంజకొడుకులు మా అబ్బాయిని చంపేశారు,' అన్నాడు మామ. ఆయన మమ్మల్ని వదిలిపెట్టలేదు.

నేను ఆయన కళ్లల్లోకి చూశాను. వాటిలో ద్వేషం ఉంది. అప్పుడే ఒక కొడుకుని కోల్పోయిన తండ్రిలా ఆయన నాకు కనపడలేదు. మద్యం, గంజాయిల వాసన ఆయన నోట్లోంచి వస్తోంది. దుఃఖంలో ఉన్నవాడిలా కాకుండా తాగుడుమైకంలో ఉన్నవాడిలా కనిపించాడు.

'నా తమ్ముడు... మామా,' అన్నాడు ఓమీ ఏడుపు ఆపుకుంటూ.

'ఏడవకు. ఇవాళ ఎవరూ ఏడవకూడదు,' అని గట్టిగా అరుస్తూ మమ్మల్ని విడిచిపెట్టాడు మామ. ఆయన గుంపుకేసి తిరిగి ప్రసంగించాడు, 'ఈ దుర్మార్గపు వెధవలు కొన్ని శతాబ్దాలుగా మనని చంపుతున్నప్పుడు మన హిందువులకు తెలిసింది కేవలం ఏడవడం. ఒక హిందూ దేశంలో, ఒక హిందూ రాష్ట్రంలో, ఈ దుర్మార్గపు వెధవలు పట్టపగలు రాగలరు, మన పిల్లల్ని తగలెట్టగలరు. కాని మనం మాత్రం ఏం చెయ్యం, ఏడుస్తూ కూర్చుంటాం. వీళ్లని చెరిచినా, దోచుకున్నా, కాల్చేసినా వీళ్లేం, చెయ్యలేరని వాళ్లు అనుకుంటారు. ఈ మొత్తం ప్రపంచాన్ని భయపెట్టగలమని వాళ్లు అనుకుంటారు. వాళ్లని ఎదిరించే దమ్ము మనలో లేదు.'

'వాళ్లని చంపండి,' అని గుంపు అరిచింది. గుంపులోని జనం కదలికలు చూస్తుంటే వాళ్లంతా తాగుడు మైకంలో ఉన్నట్టు కనిపించింది – తాగింది రక్తమా, లేక మద్యమా అనేది నేను చెప్పలేను.

'కాని ఆ లంజకొడుకులు ఒక పెద్ద తప్పు చేశారు. ఇవాళ వాళ్లు గుజరాత్‌ను మాన భంగం చెయ్యాలని చూశారు. ఈ శాకాహారులు మననేం చెయ్యగలరని ఆ లంజకొడుకులు అనుకున్నారు. రండి, మన తడాఖా చూపిద్దాం, మనమేం చెయ్యగలమో వాళ్లకు చూపిద్దాం.

మామ తనదగ్గరున్న ఫ్లాస్కులోని నీళ్లను గుటకవేయడం కోసం ఆగాడు. మేం వెనకే బ్యాంకులోకి అడుగువేశాం.

'మనని వాళ్లతో చేరమని అడగడానికొచ్చారా? నేను చేరను,' ఇష్ చెవిలో గొణిగాను.

'నేను కూడా చేరను. ఓమీని లోపలికి తీసుకుపోదాం, పద,' అన్నాడు ఇష్. మా వెనక దాక్కోమని ఓమీతో చెప్పాం మేము. నెమ్మదిగా ఎవరికంటా పడకుండా ఇష్ బ్యాంకు గేటు మూసేసి మళ్లీ తాళం వేశాడు.

'ఏం రహస్యాలు మాట్లాడుకుంటున్నారు?' మామ అడిగాడు. పట్టు తప్పి కింద పడిపోబోయాడు. అతని చేతిలోని కాగడా నేల మీద పడింది. గుంపులోని జనం దానికి దూరంగా జరిగారు. అతను కాగడాను మళ్లీ చేతిలోకి తీసుకున్నాడు.

'నా రెండో కొడుకేడీ? గేటు తెరవండి,' అన్నాడు మామ, ఓమీ కనిపించకపోవడంతో.

'మీకేం కావాలి మామా? మనం రేపు మాట్లాడుకోకూడదా?' అన్నాను.

'రేపు కాదు, నాకివాళే ఏదో కావాలి.'

'మామా, ఓమీ వాళ్లింటికి వెళ్లాలన్న సంగతి మీకు తెలుసు...' అన్నాను. మామ నన్ను పక్కకి తోసేశాడు.

'నాకు ఓమీ అక్కరలేదు. మీరెవరూ అక్కరలేదు నాకు. ఆ లంజకొడుకులని చంపడానికి నా దగ్గర ఎంతోమంది ఉన్నారు.'

ఇష్ నా పక్కకి వచ్చాడు. నా చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

'అయితే మమ్మల్ని వదిలేయ్, మామా,' అన్నాడు ఇష్.

'నాకా కుర్రాడు కావాలి. నాకా ముస్లిం కుర్రాడు కావాలి,' అన్నాడు మామ.

'ఏమిటీ?' అడిగాడు ఇష్.

'ప్రతీకారం...! ఇక్కడే వాడిని చంపుతాను. ఆ తరవాత నా కొడుకు కోసం ఏడుస్తాను. తీసుకు రండి ఆ దొంగ వెధవని,' అని అంటూ మామ, ఇష్ గుండె మీద గుద్దాడు. అతికష్టం మీద ఇష్ కింద పడకుండా నిలదొక్కుకోగలిగాడు.

బ్యాంకు ప్రవేశద్వారానికి ముందు నేల మీద ఉన్న ఎండుగడ్డిని కాగడాలు మంట పెట్టాయి. ఒక పెద్ద తాళం తప్ప గేటుని మూసి ఉంచింది, మందని బయట ఉండేటట్టు చేసింది.

'మామా, మీరు తాగి ఉన్నారు. ఇక్కడ మీకు కావలసిన వాళ్లెవరూ లేరు,' అన్నాడు ఓమీ.

'నువ్వు ఒక కొడుకును పోగొట్టుకో ముందు, అప్పుడు తాగుబోతు ఎవరో నీకు తెలుస్తుంది,' అన్నాడు మామ. 'ఆ కుర్రాడు యిక్కడే ఉన్నాడని నాకు తెలుసు, ఎందుకంటే వాడు వాడింట్లో లేడు.'

'మామా, మీ తగాదా అంతా వాడి నాన్నతో కదా,' అన్నాను.

'నేను వాడి నాన్న పని, వాడి సవతి తల్లి లంజె పని పట్టాను. దీనితో వాళ్లిద్దరినీ చంపేశాను,' అంటూ మామ తన త్రిశూలం పైకెత్తి చూపాడు. దాని అంచుల మీద రక్తం ఉంది.

నేను ఇష్, ఓమీల వేపు చూశాను. మేము తక్షణం ఒక నిర్ణయం తీసుకున్నాం. మేమంతా బ్యాంకులోకి పరుగెత్తాం. ముఖద్వారం మూసేసి గడియవేశాను.

* * *

నేన గట్టిగా ఊపిరి పీల్చుకున్నాను.

'శాంతం... శాంతం... మనం ఏదైనా ఆలోచించాలి,' అన్నాడు ఇష్.

'నేను వాళ్లతో చేరుతాను, వాళ్లని యిక్కడనుంచి తీసుకుని వెళ్తాను,' అన్నాడు ఓమీ.

'లాభం లేదు, అది పని చెయ్యదు,' అన్నాడు ఇష్.

'వాళ్లు వాడి తల్లిదండ్రులనే చంపేశారు?' అని అంటూ ఊపిరి వేగంగా తీసుకోసాగాను.

గుంపు గేటు మీద అదే పనిగా బాధసాగారు. మేము పరుగెత్తి మాయమవడం వాళ్లకు నచ్చలేదు. గేటుకున్న తాళం వాళ్లని బయట ఎంత సేపుంచగలదా అనిపించింది.

నేను పరుపు మీద కూర్చున్నాను. చెవులు బద్దలయేటంత శబ్దం వినిపిస్తున్నా, నేను ఏదో ఆలోచించాలి.

'మనం ఏమేం చెయ్యగలం?' అన్నాను, 'వాళ్లతో సంప్రతింపులు జరపవచ్చు,'

ఎవరూ జవాబు చెప్పలేదు.

'వాళ్ల కళ్లల్లో వెర్రి ఆవేశం ఉంది, వాళ్లు మనతో మాట్లాడరు,' అన్నాడు ఓమీ.

'మన తప్పించుకోడానికి ప్రయత్నించవచ్చు. లేదా వాళ్లని ఎదుర్కొందాం,' అన్నాడు ఇష్.

'హత్యలకు కూడా వెనకాడని ఒక నలభై మంది పిచ్చివాళ్లతో పోట్లాడతావా?' అడిగాను.

'అయితే ఏం చేద్దామంటావు?' అన్నాడు ఇష్.

నేను ఇష్ వేపు చూశాను. నా జీవితంలో వాడు భయపడటం మొట్టమొదటిసారిగా చూస్తున్నాను. వాడికేసి అలా చూస్తూండిపోయాను, మేము అనుకున్న వాటిలో ఏదో ఒకదాన్ని అది ఎంత ఘోరమైనదైనా సరే, చేద్దామని అంటాడని అనుకున్నాను.

'అలీని వాళ్లకి అప్పజెప్తానని మాత్రం అనుకోకు,' అన్నాడు ఇష్ తన చూపుడువేలితో నా గుండెమీద పొడుస్తూ.

'వాళ్లకి మరింకేం యివ్వగలం మనం?' అడిగాను.

'డబ్బు?' ఇష్ అన్నాడు వాడి శరీరం వణుకుతుండగా. 'నువ్వే అంటుంటావుగా డబ్బు విషయం వచ్చేసరికి జనం మాట్లాడకుండా ఊరుకోరని!'

'అయితే మన దగ్గర అంత డబ్బులేదు,' అన్నాను.

'కాని దానిని సంపాదించి పెడదాం, అది వాళ్లకి యిచ్చేస్తాం.' అన్నాడు ఇష్.

'మామ మాత్రం డబ్బు కోసం చెయ్యాలనుకోవటం లేదు,' అన్నాడు ఓమీ.

'అవును, అది నిజమే,' అన్నాడు ఇష్. 'కాని డబ్బుతో మిగిలిన వాళ్లని మనం కొనగలిగితే మామ ఒక్కడూ మననేమీ చెయ్యలేడు. మనం గుంపుని విడదీయాలి.'

నేను గదిలో అటూ యిటూ నడిచాను. మా దగ్గర డబ్బు లేదు. కాని, అల్లరి మూకలో ఉన్న వాళ్లంతా చుట్టుపక్కలున్న పేద వారే, వారి దగ్గర పోగొట్టుకోడానికి ఏం లేదు. అయినా వాళ్లతో ఎవరు, ఎలా మాట్లాడతారు?

'డబ్బు విషయం మాట్లాడటానికి నిన్ను మించినవాడు లేడు,' అన్నాడు ఇష్.

'అది మనని ఎదురుదెబ్బ తియ్యచ్చు. మామని ఆ గుంపు నుంచి విడదీయటం ఎలా?' అన్నాను.

'ఆ పని నేను చేస్తాను,' అన్నాడు ఓమీ.

మేం మళ్లీ ముఖద్వారం తెరిచాం. అల్లరిమూక, తమ చేతిలో ఉన్న త్రిశూలాలతో గేటుకున్న తాళాన్ని పగలకొట్టడం ఆపారు.

'రా నాయనా గేటు తెరు. మీరుకావాలంటే వెళ్లొచ్చు. మిగతా పని మేం చూసుకుంటాం,' అన్నాడు మామ.

'మామా, నీతో నేను మాట్లాడాలనుకుంటున్నాను, నీతో విడిగా,' అన్నాడు ఓమీ, సానుభూతి నిండిన గొంతుతో.

'అలాగే తప్పకుండా. గేటు తెరు నాయనా,' అన్నాడు మామ.

నేను ముందుకెళ్లి గేటు తెరిచాను. గుంపును శాంతపరచడంకోసం చెయ్యి పైకెత్తాను. ధైర్యం గలవాడిలా నేను కనిపించాలి.

'వెనక్కి జరగండి. మామ తన కొడుకుతో మాట్లాడాలని అనుకుంటున్నారు,' అన్నాను.

ఓమీ, మామని పక్కకు తీసుకెళ్లి ఆయన్ని కౌగలించుకున్నాడు. మామ వాడిని ఓదార్చాడు. నేను గుంపులోకి చూశాను నాయకుడి లక్షణాలున్న వాడి కోసం. తలకు పాగా చుట్టుకున్న ఒక వ్యక్తి వెనక ఆరుగురు నిలబడి ఉన్నారు. వాడు గోల్డ్ చైన్ వేసుకున్నాడు.

'మీతో మాట్లాడవచ్చా?' అన్నాను.

ఆ మనిషి నా దగ్గరకు వచ్చాడు. వాడి చేతిలో ఒక కాగడా ఉంది. దాని వేడి నా బుగ్గను తాకింది.

'ఒక విషయం మీతో ప్రస్తావిద్దామని అనుకుంటున్నాను,' అన్నాను.

'ఏమిటది?'

'ఈ గుంపులో మీ మనుషులు ఎంత మంది?'

'పది మంది,' అన్నాడు కాస్సేపు తటపటాయించాక.

'మీకు పదివేలు యిస్తానని నేను మాటయిస్తే, మీరు నెమ్మదిగా తప్పుకుని యిక్కడ నుంచి వెళ్లిపోతారా?' అన్నాను.

'ఎందుకు?' అడిగాడు.

'దయచేసి మరేమీ నన్నడగవద్దు, నా ప్రతిపాదన గురించి మాత్రం ఆలోచించండి. ఈ విషయాన్ని మీ వరకే ఉంచండి. అందరికీ యివ్వడానికి నా దగ్గర డబ్బు లేదు.'

'ఆ కుర్రాడిని కాపాడాలని మీరెందుకు అనుకుంటున్నారు?' అడిగాడతను.

'పదిహేను వేలు, ఆఖరి మాట అంతకన్నా ఎక్కువ యివ్వలేను. నా షాపు గుడి దగ్గరుంది. నేను డబ్బివ్వకపోతే దాన్ని ధ్వంసం చెయ్యచ్చు.'

బంగారం గొలుసు వేసుకున్న ఆయన వెనక్కి తన మనుషుల దగ్గరకి వెళ్లిపోయాడు. వాళ్లతో మాట్లాడాక నావేపు తిరిగి తలూపాడు. నా సమస్యలో పాతిక శాతం తీరిపోయింది.

మామ ఓమీని వదిలేసి నా దగ్గరకొచ్చాడు.

'ఏమవుతోంది యిక్కడ?' అన్నాడు మామ. ఆయన తన తాగుడు మైకంలో నలభై మంది ముప్పై మందిగా మారడం గమనించలేదు.

'మామా, మరోసారి ఆలోచించండి. పార్టీలో మీకు మంచి భవిష్యత్తు ఉంది. పరేఖ్‌గారు యిటువంటి పనులు ఆమోదించరు,' అన్నాను.

మామ నవ్వాడు. తన మొబైల్ ఫోన్ బయటకు తీసి డయల్ చేశాడు. సమాధానం కోసం ఆగాడు.

'నేనే, పరేఖ్‌జీ. నేను బాగానే ఉన్నాను. నాగురించి విచారించవద్దు. చనిపోయిన నా కొడుకు గురించి తర్వాత బాధపడతాను. యిప్పుడున్నది సరిగ్గా యుద్ధ సమయం... ఓహ్, మీరు నా పట్ల అసంతృప్తిగా ఉన్నారని యిక్కడ ఎవరో అనుకుంటున్నారు.. ఇదుగో మాట్లాడండి...'

మామ ఫోన్‌ని నా చేతికిచ్చాడు. మా వెనక గుంపు వేచి చూస్తోంది.

'హలో! ఎవరూ మాట్లాడుతూంది?' అవతలి వేపు నుంచి పరేఖ్‌గారి గొంతు వినిపించింది.

'గోవింద్, పరేఖ్ గారు. ఓమీ స్నేహితుల్లో ఒకణ్ణి. విశాలాకు మీతో మేము కూడా వచ్చాం...' అన్నాను.

'ఓ, ఔను. నాయనా, మన హిందువులకు యిది కష్ట సమయం. అయితే నువ్వు మమ్మల్ని సపోర్ట్ చేస్తున్నావు కదా!'

'కాని యిది తప్పు, సర్,' అన్నాను, 'సర్' అని ఆయన్ని ఎందుకన్నానో నాకే తెలీదు. 'ఇది మంచి పని కాదు.'

'ఏమిటి? రైలు బోగీకి నిప్పంటించడం గురించేనా మాట్లాడుతున్నావు?'

'దాని గురించి కాదు పరేఖ్ గారూ... వాళ్లు ఒక కుర్రాడిని చంపాలనుకుంటున్నారు.'

'అయితే... నేనేం చెయ్యగలను?' అన్నాడు.

'వాళ్లని ఆపండి.'

'మా పని జనం చెప్పేది వినడం, వాళ్లు చెప్పింది చెయ్యడం. అంతేకాని దానికి విరుద్ధంగా కాదు.'

'జనం దీనిని కావాలనుకోవటం లేదు,' అన్నాను.

'జనానికి అదే కావాలి. నన్ను నమ్ము. ఇవాళ, లోనున్న ఒత్తిడిని బయటకు పంపడం కోసం కుకర్‌కు ఒక విజిల్ అవసరం ఉంది.'

'కాని పిల్లలూ, స్త్రీలూనా?' అన్నాను.

'మరేం ఫరవాలేదు. దెబ్బతిన్న భావాలకు ఊరట కలిగించేది ఏదైనా సరే. దుఃఖంలో ఉన్న జనం తాము బాగా ఉండాలని కోరుకుంటారు. దురదృష్టవశాత్తూ, ఇవాళ యింతకన్నా మంచి మార్గం నాకు తోచటం లేదు.'

'మీరు ఎంచుకున్న మార్గం ప్రమాదకరమైనది,' అన్నాను.

'ఇది ఒకటి రెండు రోజుల వరకు ఉంటుంది, కాని యిప్పుడు దాన్ని అణిచివేస్తే అదొక మహా అంతర్యుద్ధానికి దారి తీయవచ్చు.'

'దానికి మీ పార్టీనే నిందిస్తారు,' అన్నాను, వాళ్లు చేస్తున్న పనుల వల్ల కలిగే నష్టాన్ని సూచిస్తూ.

'మమ్మల్ని నిందించేది ఎవరు? కొంతమంది నకిలీ లౌకికవాదులా? గుజరాత్ ప్రజలు మాత్రం మమ్మల్ని దోషులుగా పరిగణించరు. మేం జనం హాయిగా ఉండేలా చేస్తున్నాం. వాళ్లు మమ్మల్ని మళ్లీ మళ్లీ ఎన్నుకుంటారు. నవ్వు 'చూస్తూ ఉండు.'

'సర్, ఈ కుర్రాడు... ఏదో ఒకనాడు జాతీయ క్రికెట్ జట్టులో స్థానం సంపాదిస్తాడు.'

మామ నా చేతిలోంచి ఫోన్ లాక్కున్నాడు.

'పరేఖ్‌జీ, మీరేం వర్రీ కావద్దు. నేనంతా చూసుకుంటాను. రేపు మీరు నన్ను చూసి గర్వపడతారు,' అని అంటూ మామ ఫోన్ పెట్టేసాడు.

నేను గుంపులో మరో చిన్న నాయకుడి కోసం చూశాను. వాడి వేపుకి వెళ్లి, వాడిని పక్కకు తీసుకెళ్లాను.

'పదిహేను వేలు యిస్తాను, మీరు మీ మనుషులని తీసుకుని యిక్కడనుంచి వెళ్లిపొండి,' అన్నాను. ఈసారి చేప వలలో పడలేదు.

'మామా, ఈయన నన్ను కొనాలని చూస్తున్నాడు,' మినీలీడర్ గొంతు పెంచి గట్టిగా అరిచాడు.

'లేదు... లేదు... మీరు సరిగా వినలేదు, మీకేమైనా పిచ్చిగాని పట్టిందా?' అని అంటూ వెనక్కి పోయాను బ్యాంకు వేపు.

'ఇక్కడ ఏం జరుగుతోంది, ఓమీ? వెళ్లి ఆ కుర్రాడిని యిక్కడకి తీసుకురా,' అరిచాడు మామ.

ఓమీ తలూపాడు. ముఖద్వారం వరకు వెళ్లాడు. ఆ గుంపు గేటు దగ్గరే ఉండిపోయింది. తలవాకిటి వసారా వాళ్ల నుంచి మమ్మల్ని విడదీస్తూ ఉంది. కాని, ఈసారిగేటు మాత్రం తాళం వేసి లేదు.

ఓమీ ముఖద్వారం తలుపు కొట్టాడు. తలుపు కొట్టింది ఎవరో చూసి దానిని ఇష్ తెరిచాడు. ఇద్దరూ లోపలికి మాయమయారు.

నేను ఒక్కడిని ఆ రౌడీ మూకతో ఉండిపోయాను. నేను లంచాలు యిస్తానని నన్ను వాళ్ల అనుమానంగా చూడసాగారు. నాకు కూడా లోపలికి పరుగెత్తాలనిపించింది. కాని, ఎవరో ఒకరు ఆ గుంపు బయట ఉండేలా చూడాలి కదా!

'వాడిని తీసుకొస్తున్నారా వాళ్లు?' నన్నడిగాడు మామ.

'అలాగనే అనుకుంటున్నాను,' అన్నాను.

మామ రెండుసార్లు నన్నడిగాక నేను లోపలికి వెళ్లి చూసొస్తానని అన్నాను. నేను వెళ్లి తలుపు తట్టాను. అర్థసెకనులో తలుపు తెరిచాడు ఇష్. నేను లోనికి దూరాను. గట్టిగా ఊపిరి పీల్చుకున్నాను. ఇష్ తలుపుకి గడియ వేశాడు, కస్టమర్లు వేచి ఉండే గదిలో ఉన్న సోఫాను తెచ్చి తలుపుకి అడ్డం పెట్టాడు.

'వాళ్లు మనకోసం కాచుక్కూర్చున్నారు. రెండు నిమిషాల్లో మనలో ఎవరో ఒకరు వెళ్లి వాళ్లకు కనిపించకపోతే, వాళ్లు మన మీదకి దాడి చేస్తారు,' అన్నాను.

'అలీ నిద్రలేచిపోయాడు,' అన్నాడు ఓమీ.

'వాడెక్కడున్నాడు?' అన్నాను.

'మేనేజర్ గదిలో వాడిని తాళం వేశాను. బయట ఎందరున్నారు?' అడిగాడు ఇష్.

'ముప్పైమంది,' అన్నాను.

'మనం వాళ్లతో పోట్లాడాలి,' అన్నాడు ఇష్.

●

# ఇరవై

'ఇష్, నీతో మాట్లాడాలి,' అన్నాను.

'మనకంత టైము లేదు,' అన్నాడు ఇష్.

'ఓమీ!' మామ అరిచిన అరుపు మెయిన్ డోర్ లోంచి వినిపించింది.

'వస్తున్నా మామా, ఒక్క ఐదు నిమిషాలు ఆగు,' అని జవాబుగా అరిచాడు ఓమీ.

'వాడిని వేగంగా తీసుకురా,' అన్నాడు మామ.

తలుపుకు అడ్డంగా వేసిన సోఫాలో ఇష్‌ని కూర్చోబెట్టాను.

'ఇష్, ఇప్పుడున్న గందరగోళంలో మనకి పనికివచ్చే ఓ మంచి మాట చెప్పనా?' అన్నాను.

'ఏమిటీ? మనకంత సమయం లేదు,' అన్నాడు ఇష్.

'ఔను, నాకది తెలుసు. కాని మనం ముప్పై మందితో పోట్లాటకి దిగితే ఏం జరుగుతుందో కూడా తెలుసు. మనం అందరం చచ్చిపోతాం. అలీ వాళ్లకి దొరికిపోతాడు, వాడిని కూడా చంపేస్తారు,' అన్నాను.

'అయితే నువ్వేం చెప్పదలచుకున్నావు?' అని అంటూ లేచి నిల్చున్నాడు ఇష్.

'ఒక ప్రాణం కాపాడటానికి ముగ్గురు తమ ప్రాణాలు కోల్పోవాలా? ఇందులోని మ్యాథ్స్ నాకు అర్థం అయ్యేట్టు చెపుతావా?'

'నువ్వూ నీ మ్యాథ్స్ ఎవడికి కావాలి? ఇది వ్యాపారానికి సంబంధించిన విషయం కాదు.'

'మరి ఏమిటది? మనం అందరం ఎందుకు చావాలి? నీకు ఆ కుర్రాడు ఇష్టం కనుకనా?'

'కాదు,' అని అంటూ వెనక్కి తిరిగాడు, తన వీపు నా వేపుకుంది.

'అయితే మరేమిటి?'

'ఎందుకంటే వాడు ఒక జాతీయ నిధి కనుక,' అన్నాడు వాడు.

'ఓహో, మరి మేమంతా ఒక జాతీయ రోతా? బహుశా ఏదో ఒక రోజు ఆ పిల్లాడు కొన్ని సిక్సర్లు కొడతాడు, భారతీయులంతా టీవీలో దాన్ని చూస్తూ, సమయాన్ని వృథా చేసుకుంటూ, ఆనందిస్తుంటారు, అయితే మనకి ఒరిగిందేమిటి? మా అమ్మ సంగతి ఏం చెబుతావు? ఓమీ వాళ్ల తలిదండ్రులు? ఇంకా...' అని అంటూ ఆగిపోయాను, మౌనం వహించాను. విద్య పేరు నోటిదాకా వచ్చింది.

'నేను వాడిని ఇవ్వబోవటంలేదు. మీరు పారిపోవాలని అనుకుంటున్నారా? తలుపు తీసుకుని పరుగెత్తండి. ఓమీ, కావాలంటే నువ్వా యిక్కడనుంచి పారిపో,' అన్నాడు ఇష్.

'నేను ఎక్కడకీ పోవటంలేదు. కాని, ఇష్, వాళ్లతో మనం ఎలా పోరాడగలం?' అన్నాడు ఓమీ.

ఇష్ మమ్మల్ని తనతో రమ్మన్నాడు. మమ్మల్ని వంటింట్లోకి తీసుకెళ్లాడు. ఒక్కొక్క కిరసనాయిలు డబ్బాని ఎత్తుకోమన్నాడు. తను కూడా మూడు బకెట్లని అందుకున్నాడు, బీరుని చల్లబరచటానికి వాటిని వాడేవాళ్లం. వాడు ముందు దారితీస్తుండగా వాడి వెనుకనే నడవసాగాం, మేము మెట్లెక్కి డాబాపైకి చేరుకున్నాం.

'ఇది చాలా బరువుంది,' అన్నాను.

'ఒక్కో దానిలో ఇరవై లీటర్లు, బరువుగానే ఉంటుంది మరి,' అన్నాడు ఇష్, మేము డాబా పైకొచ్చాక. ఆ చుట్టుపక్కల అక్కడక్కడా కనుచూపుమేరవరకూ మంటలు కనిపించాయి, ఫిబ్రవరి రాత్రికి ఉండవలసినంత చల్లదనం వాతావరణంలో లేదు.

'మేము వస్తున్నాం,' అన్నాడు మామ. అతనితో ఉన్న అల్లరిమూక తుప్పుపట్టిన బ్యాంకు గేటును ముందుకు తోశారు. వాళ్లు వసారాలోకి వచ్చి, ముఖద్వారానికున్న తలుపుని బాదసాగారు.

'మామా, అరవడం ఆపేయి,' అన్నాడు ఇష్.

మామ తలపైకెత్తి డాబాకేసి చూశాడు.

'మీరంతా ఎక్కడ దాక్కున్నార్రా దొంగవెధవల్లారా?' అన్నాడు మామ. గుంపులోని జనం కాగడాలని మావేపు విసిరారు. మేము రెండతస్తుల ఎత్తులో ఉన్నాం. మా దగ్గరకు ఒక్కటీ రాలేదు. ఒక కాగడా గుంపులోని ఒక రౌడీ మీద పడింది, వాడు బాధతో అరిచి కేకలు పెట్టాడు. అల్లరిమూకల్లో బహుశా ఆవేశం ఉండి ఉండవచ్చు, కాని అది ఎంతో మూర్ఖత్వాన్ని ప్రదర్శించవచ్చు కూడా. ఆ తరవాత వాళ్లు కాగడాలను మాపైకి విసరటం మానేశారు.

ఇష్ మామని మాటల్లో పెట్టాడు.

'మామా, నేను భయం లేకుండా పుట్టాను. ఇలా చూడు,' అంటూ ఇష్ డాబా గోడ అంచు పైకి ఎక్కాడు.

అల్లరి మూక ధ్యాస మళ్లింది. అలా జరిగి ఉండకపోతే, వాళ్లు ముఖద్వారం మీదకి దాడి చేసి ఉండేవాళ్లు. మూడు గడియలు వేశాం, పైగా అడ్డుగా ఒక సోఫాని పెట్టాం, అయినా ఓ పదినిమిషాల్లో వాళ్లు తలుపుని పగలగొట్టి ఉండేవారు. ఆ తర్వాత వాళ్లు మొదటి అంతస్తు మెట్ల దగ్గరున్న ప్రవేశ ద్వారం తలుపు పగలగొట్టాలి, అదయ్యాక డాబాపైకి చేరుకోవటానికి మరో పల్చటి తలుపుని విరగ్గొట్టాలి. మరో పదిహేను నిమిషాల్లో వాళ్లు మమ్మల్ని తమ కాగడాలతో మంటపెట్టగలరు. ఇష్ పన్నిన వ్యూహం ఫలించాలి, అదే మాకు మిగిలిన ఆశ!

'జై శ్రీరామ్ అనండి,' అరిచాడు ఇష్. ఆ యుక్తి బ్రహ్మాండంగా పనిచేసింది, గుంపు అందులో పాల్గొనవలసి వచ్చింది. గుంపులోని చాలామందికి మేము వాళ్లని సమర్థిస్తున్నామా లేదా అన్న విషయం తెలీదు, కనీసం యిప్పటి వరకు.

ఇంతలో ఓమీ, నేనూ డబ్బాల్లో ఉన్న కిరోసిన్‌ని బకెట్లలోకి ఒంపాం. డబ్బాలకున్న మూతి మరీ చిన్నది అవటం వల్ల, కిరోసిన్‌ని వేగంగా పోయలేక పోయాం. బకెట్లని పూర్తిగా నింపవలసిన అవసరం మాకుంది.

పిట్టగోడ అంచుమీద ఇష్ ఈశ్వరుడి భంగిమలో పోజులివ్వసాగాడు. గుంపులోని కొందరు తాగుబోతులు వాడికి మోకరిల్లారు - బహుశా శివుడు యివాళ రాత్రి తమని ఆశీర్వదించడానికి వచ్చాడని అనుకుని ఉంటారు!

'ఒకటి, రెండు, మూడు... ఒంపేయ్,' నేను గొణిగాను, ఓమీ నేనూ బకెట్లని ఒంపుతూండగా. బ్యాంకు బిల్డింగుకు దూరంగా మేము నూనెను గిరవాటేసాం.

దుండగుల చేతుల్లో ఉన్న కాగడాలు దాన్ని మంటపెట్టడానికి పనికి వచ్చాయి. బ్యాంకు వసారాలో మంటల నది ఏర్పడింది. గుంపులో భయం కమ్ముకుంది. మేము వాళ్ల మీదకు దాడి చేసినట్టు తెలుసుకోవటానికి వాళ్లకి కొద్ది క్షణాలు పట్టింది. ఇష్ పిట్టగోడపైనుంచి దిగిపోయాడు. మేం పిట్టగోడ వెనక దాక్కున్నాం. కొద్దిగా తలపైకెత్తి కింద ఏం జరుగుతోందో చూశాను. తమ బట్టలకి నిప్పు అంటుకోవటంతో కొంతమంది దుండగులు బ్యాంక్ గేట్ బయటికి పరిగెత్తారు. మనం తగలబడిపోవటం కన్నా, మరొకరు తగలబడిపోవడాన్ని చూడటం బహుశా బావుంటుందేమో!

'ఎంతమంది పారిపోయారు?' అడిగాడు ఇష్.

'కొంచెం ఎక్కువమందే... కిందనున్న వాళ్లంతా భయంతో ఉన్నారు.' మిగిలినవాళ్లు తమ చేతుల్లో ఉన్న త్రిశూలాలతో ముఖద్వారంపై పొడవసాగారు. ఎంతమంది ఉన్నారా అని లెక్కపెట్టడం కోసం నేను కొద్దిగా పైకి లేచాను. ఇరవై మందికి తక్కువ, పదిమందికి పైన అని లెక్కవేశాను.

'మనం కిందకి వెళ్లాలి,' అన్నాడు ఇష్.

'నీకేమన్నా పిచ్చి పట్టిందా?' అన్నాను.

'లేదు. జనాన్ని యింకా తగ్గిద్దాం,' అన్నాడు ఇష్.

'ఇష్, జనాన్ని మనం గాయపరుస్తున్నాం. అందులో కొందరు చనిపోవచ్చు. మనం చాలా కిరోసిన్ వాళ్ల మీద ఒంపాం,' అన్నాను.

'ఏం పరవాలేదు,' అన్నాడు ఇష్. 'మరికొందరి మీద దెబ్బతియ్యాలి,' అన్నాడు.

మేము మొదటి అంతస్తుకి దిగాం. తన జేబులోని తాళం గుత్తిని బయటికి తీసి ఇష్, మేనేజర్ ఆఫీసు తలుపు తెరిచాడు. లోపలినించి అలీ వచ్చి వాడిని కౌగిలించుకున్నాడు.

'నాకు భయంగా ఉంది,' అని అంటూ అలీ ఏడవటం మొదలెట్టాడు.

'నువ్వేం భయపడకు, అన్నీ సర్దుకుంటాయి,' అన్నాడు ఇష్.

'అబ్బా దగ్గరకి యింటికి వెళ్లాలనుంది.'

నేను నా వేళ్లని అలీ జుట్టులోకి పోనిచ్చాను, ఇంటికి వెళ్లే అవకాశం యిక వాడికి లేదు.

'అలీ, నువ్వు నా మాట జాగ్రత్తగా విన్నావంటే, నీకేం కాదు, నా మాట వింటావా?' అడిగాడు ఇష్.

అలీ తలూపాడు.

'కొంత మంది దుర్మార్గులు నిన్ను పట్టుకోవాలని చూస్తున్నారు. నేను నిన్ను బ్యాంకు ఖజానా గదిలో ఉంచి, గదికి తాళం వెయ్యాలి. వాళ్లు నిన్ను కనుక్కోలేరు,' అంటూ ఇష్ అలీకి భయంకరంగా ఉన్న ఒక 6×6 చీకటి కొట్టుని చూపించాడు.

'అక్కడా? ఎంత చీకటిగా ఉందో?' అన్నాడు అలీ.

'ఇదుగో, నా ఫోను తీసుకో. లైట్ వేసి ఉంచు. నేను త్వరగానే వస్తాను,' అన్నాడు ఇష్ వాడికి తన సెల్‌ఫోన్ యిస్తూ.

ఇష్, అలీని సేఫ్‌లో ఉంచాడు. వాడికి కొన్ని దిళ్లు యిచ్చాడు. అలీ ఫోనులైటు స్విచ్ ఆన్ చేశాడు. తలుపు మూసి ఇష్ దాని తాళం వేశాడు. తాళం చెవులని దాచాడు.

'నువ్వు ఓకేనా' అరిచాడు ఇష్.

'చీకటిగా ఉంది,' జవాబిచ్చాడు అలీ.

'ధైర్యంగా ఉండు, సరేనా?' అన్నాడు ఇష్.

'ఓకే, కిచెన్‌లో మనం మరో వంట వండాలి, వేగంగా రండి,' అన్నాడు ఇష్.

అలీని బ్యాంక్ వాల్ట్‌లో వదిలి మేం కిచెన్‌లోకి పరుగెత్తాం. మెయిన్‌డోర్‌ని బద్దలు కొట్టడానికి ప్రయత్నిస్తున్నే ఉన్నారు వాళ్లు. తలుపులు విరిగిపోవడానికి మరో ఐదునిమిషాలు పట్టవచ్చుని అంచనా వేశాను.

గ్యాసు సిలిండర్ మూత తీసేశాడు ఇష్. 'దీన్ని ముఖద్వారం దగ్గరకు తీసుకెళ్లండి,' అన్నాడు ఇష్.

ఓమీ, నేనూ ఆ గ్యాసు సిలిండర్‌ని మోసుకెళ్లాం. తలుపుకి అడ్డుగా ఉంచిన సోఫా కింద దానిని పెట్టాం.

'ఓమీ, మన బాణాసంచా సామాగ్రిని ఎక్కడ పెట్టాం?' అడిగాడు ఇష్.

'పై అరలో,' అన్నాడు ఓమీ.

మిగిలిపోయిన దీపావళి టపాకాయల పెట్టెలతో ఇష్ వెనక్కి వచ్చాడు. మేం సాధారణంగా వాటిని క్రికెట్ మ్యాచ్ భారత్ గెలిచినప్పుడు కాలుస్తూంటాం. ఇష్ ఒక బాంబుల పెట్టెలో ఉన్న టపాకాయలని సిలిండర్ మీద కుమ్మరించాడు.

వాడు రెండు బాంబులను తీసుకుని వాటికున్న వత్తిని తొలగించాడు.

'నేను తలుపు తీస్తాను, నువ్వు వెలిగించు, అందరం పరిగెత్తాలి. అర్థమయిందా?' అన్నాడు ఇష్, ఓమీతో.

ఓమీ తలాడించాడు. ఇష్ సోఫాపైకి ఎక్కి గడియను అందుకోవటానికి ప్రయత్నించాడు. అటువేపునున్న గుంపు పొడుస్తుండటంతో అది కంపించసాగింది.

ఓమీ అగ్గిపుల్ల వెలిగించి, బాంబు కొసకి అంటించాడు. తాడు కొస నారింజరంగులోకి మారగానే, ఇష్ గడియ తీసేశాడు. తలుపుని దాని స్థానంలోనే సోఫా మరికొద్ది క్షణాలు పట్టి ఉంచుతుంది, ఆ కొద్దిపాటి సమయం మేము మా ప్రాణాలు కాపాడుకోవటానికి చాలు.

'పరిగెత్తండి,' అన్నాడు ఇష్, సోఫా మీద నుంచి కిందకి దూకుతూ.

మేమంతా మెట్లపైకి పరిగెత్తాం. డాబాపైకి చేరుకోవడానికి నాలుగు మెట్ల దూరంలో నేనుండగా, తలుపు విడిపోయింది.

'లంజకొడుకుల్లారా, మిమ్మల్ని వదిలిపెట్టం... మీ వాళ్లనే మీరు చంపుతారా?' నేను లంచం యిద్దామనుకున్న చిన్న లీడరు మరో ముగ్గురితో కలిసి తలుపు తోసుకుని ముందుకొచ్చాడు.

'ఏయ్, ఆగు,' నేను మెట్లెక్కుతుండగా నాకేసి చూస్తూ అరిచారు వాళ్లు. వెనక్కి తిరిగి చూశాను, బ్యాంకులోకి ఎనిమిదిమంది ప్రవేశించారు.

నేను పైకి చేరడానికి ఒక మెట్టు మిగిలుండగా నా చెవులు బద్దలయాయి. ఆ పేలుడుకి కిందనున్న అల్మైరాలన్నీ కంపించాయి, ముఖద్వారం పేలిపోయింది. సిలిండర్ పేలుడులో పెద్ద దెబ్బ తగిలింది ఆ చిన్న లీడర్‌కీ అని అనుకుంటా. మిగిలిన ఎనిమిదిమంది పరిస్థితి కూడా అలాగే ఉండి ఉంటుంది.

మేమేం చేస్తున్నామో నాకు తెలీలేదు. మరొకర్ని మా మీద పగతీర్చుకోకుండా ఆపడం కోసం, మేమే వాళ్లపైన దాడి చేస్తున్నాం. శరీరంలోని భాగాలు అలా గాలిలోకి ఎగరటాన్ని నేను అంతకుముందు ఎప్పుడూ చూడలేదు. దుండగుల్లో ఎవరైనా మిగిలారా అని నాకు తెలీదు. పైనున్న 'టూవే స్విచ్' వేసి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ట్యూబులైటు వెలిగించాను. గది నిండా పాత ఫైళ్ల కాగితాల ముక్కలు, పొగ పరుచుకుని ఉంది. ఇష్, ఓమీ నా వెనక్కి వచ్చారు.

'అందరూ పోయారు?' అన్నాడు ఇష్.

ముప్పై సెకండ్లలో పొగ పోయింది- గదిలో కొంతమంది కిందపడి ఉన్నారు. వాళ్లు చనిపోయారో, లేక గాయపడ్డారో చెప్పలేను. ఒకప్పుడు ముఖద్వారం ఉన్న చోట ఒక పెద్ద ఖాళీ ఏర్పడింది. మరో ఐదుగురు మనుషులతో మామ లోపలికి వచ్చాడు. బహుశా ఆయన అదృష్టవంతుడై ఉండవచ్చు, లేదా బహుశా ఆయన ముందుచూపుతో మిగిలినవాళ్లని, తలుపు య్యడానికి పంపి ఉండవచ్చు. గదిలో పడి ఉన్న తమ మనుషుల వేపు ఆ ఐదుగురు పరిగెత్తారు. మామ తలపైకెత్తి చూశాడు. ఆయన కళ్లూ మా కళ్లూ కలుసుకున్నాయి.

* * *

# ఇరవై ఒకటి

'విశ్వాసఘాతకుల్లారా, లంజకొడకల్లారా!' కెవ్వున అరిచాడు మామ. ఆయన ఎడమ చేతిని చూశాను. దానిలోంచి రక్తం కారుతోంది. ఆయన వేసుకున్న కుర్తా ఎడమచేతిభాగాన్ని కిరోసిన్ కాల్చేసింది.

'పట్టుకోండి వాళ్లని,' అని గట్టిగా అరిచాడు మామ. ఆయన, ఆయనతో పాటు మరో ఐదుగురు మనుషులు మెట్ల పైకి పరిగెత్తారు. ఇష్, ఓమీ, నేనూ బ్రాంచి మేనేజరు ఆఫీసు గదిలోకి పరిగెత్తి వెళ్లి తలుపు మూసేశాం.

'ఇవి పట్టుకోండి,' అన్నాడు ఇష్. మేనేజరు ఆఫీసులో మేము ఉంచిన క్రికెట్ సామాను కెలుకుతుంటే వాడి చేతులు వణకసాగాయి. ఇష్ ఒక బ్యాటును అందుకున్నాడు. మామ, అతని జట్టు బ్రాంచి మేనేజరు ఆఫీసు తలుపు దగ్గరకి చేరుకున్నారు.

'తలుపు తీస్తారా, విరగొట్టమంటారా?' అన్నాడు మామ. తలుపును బాదడం వాళ్లింకా ప్రారంభించలేదు. మమ్మల్ని బెదిరించడం మానలేదు, కాని వాటిని కార్యరూపంలో పెట్టలేదు. బహుశా వాళ్లు భయపడినట్టున్నారు - ఈసారి మేము మరే బాంబు పేలుస్తామో అని!

వాళ్ల అరుపులంత గట్టిగానూ నా గుండె చప్పుడు చెయ్యసాగింది.

'నా ఫోను నాదగ్గర లేదు. నీ ఫోనియ్యి, పోలీసులను పిలుస్తాను,' నాతో అన్నాడు ఇష్.

'మేమిక్కడనుంచి కదలం,' మామ గొంతు తలుపులోంచి ప్రతిధ్వనించింది.

నా ఫోన్ని ఇష్కి యిచ్చాను. పోలీస్ల నంబరు డయల్ చేశాడు వాడు.

'వెధవది, ఎవడూ ఫోన్ ఎత్తడం లేదు,' అన్నాడు ఇష్. మరోసారి ప్రయత్నించాడు. ఎవరూ జవాబియ్యలేదు.

ఫోన్ పెట్టేసి ఇష్ దాన్ని విసుగ్గా అటూ యిటూ ఊపాడు.

బీప్... బీప్... ఒక మెసేజ్ వచ్చినట్లు నా ఫోన్ చెబుతోంది.

'ఇదొక ఎస్ఎమ్ఎస్' అని అంటూ ఇష్ దానిని తెరిచాడు.

ఏయ్, జాగ్రత్తగా ఉండు ఈ రాత్రి.
అన్నట్టు, యిప్పుడే 'పీరియడ్' వచ్చింది నాకు!! ఇప్పీ!!
భయం పోయింది కదూ? వీలైనంత వేగంగా కలుసుకుందాం, నా 'హాట్ టీచర్'.
ప్రేమతో - నేనే.

మెసేజ్ వచ్చింది సప్లైయర్ విద్యానాథ్ దగ్గరనుంచి. అయోమయంగా చూశాడు ఇష్ నావైపు. నేను భుజాలెగరేసి, చెయ్యి చాచాను టెలిఫోన్ అందుకోటానికి. ఇష్, ఫోన్ని నానుంచి దూరంగా జరిపాడు. దెబ్బతిన్నట్టు నాకేసి చూశాడు, మెసేజికేసి తిరిగి వివరాలని చూశాడు, ఫోన్ నంబరు కనిపించింది, ఆ నంబరు డయల్ చేశాడు.

గుండె ఆగిపోయినంత పనైంది నాకు.

'బతికాంరా బాబూ! 'పీరియడ్' రోజున పండుగ చేసుకుంటానని అనుకోలేదు,' నా ఫోన్ నంబరుని చూసి, విద్య వటవటా వాగసాగింది. ఫోన్ ఇష్ చేతిలోనే ఉన్నా, సంతోషం నిండి ఉన్న ఆమె గొంతు నాకు వినిపించసాగింది.

'విద్యా?' అన్నాడు ఇష్, ఆందోళనతో తన కనుబొమలు ముడుచుకుంటుండగా.

'ఇష్ భయ్యా?' అందామె.

ఇష్ నావేపు చూశాడు, ఫోన్ని స్విచ్ ఆఫ్ చేసి, తన జేబులో వేసుకున్నాడు.

మా తలుపు అవతల హంతకులున్నారన్న సంగతి మేం ఒక్క క్షణం మరిచిపోయాం. ఇష్ నా ముందుకు రాబోతుంటే, నేను వెనక్కి వెనక్కి నడుస్తూ గోడ అడ్డు వచ్చిందాకా వెళ్లాను.

'ఇష్, కాస్త నా మాట వింటావా....' అన్నాను నిజానికి ఏమీ మాట్లాడలేకపోతూ.

ఇష్ బ్యాట్ని కిందకి జారవిడిచాడు. చెయ్యి ఎత్తాడు, ఆ తర్వాత– టప్! టప్! నన్ను రెండు చెంపదెబ్బలు కొట్టాడు. తర్వాత తన చేతిని పిడికిలిగా బిగించి నా పొట్టలో గట్టిగా గుద్దాడు.

నేను కింద పడిపోయాను. నాకు విపరీతమైన బాధ కలిగింది. కాని ఏదైనా చెప్పుకునే అర్హతను కోల్పోయానని నాకనిపించింది - చివరికి బాధలో కెవ్వుమని అరిచే అర్హతను కూడా! పళ్లని బిగించాను, కళ్లు మూసుకున్నాను. నాకిది కావలసిందే! నా జీవితంలోని రెండోతప్పుకి నేను శిక్ష అనుభవించాల్సిందే!

'మీరేం చేస్తున్నారు?' అన్నాడు ఓమీ, వాడు పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకున్నప్పటికీ.

'ఏం లేదు... వీడో స్వార్థపరుడు, పాములాంటివాడు. వీలైతే మనని కూడా అమ్మేస్తాడు. ఫకింగ్ బిజినెస్మాన్!' అని అంటూ ఇష్ నాకాలి పిక్కల మీద తన్నాడు.

'ఏయ్ ఇష్, వాళ్ల చేతుల్లో చావాలని ఉందా?' అన్నాడు ఓమీ.

'ఫక్ యూ మామా, ధైర్యం ఉంటే లోపలికి రా!' అరిచాడు ఇష్, తలుపు వరకు నడిచాడు.

ఓమీ నాకు చెయ్యి అందిచ్చాడు. నేను లేచి నిల్చుని వాడిని అనుకున్నాను. నా పేగులు తెగిపోయాయేమోనని భయపడ్డాను.

'నీకు ముందే చెప్పాను. ప్రోటోకాల్... మర్యాద పాటించడం,' అన్నాడు ఓమీ.

'నేనేం తప్పు చెయ్యలేదు,' అన్నాను. అలా ఎందుకన్నానో నాకు తెలియదు. నా మంచి మిత్రుడి చెల్లెలు– న్యాయ పరిభాషలో నా విద్యార్థి అని చెప్పుకోలేని అమ్మాయిని అనుభవించాను. ఏదైనా నైతికంగా చేసే పదితప్పులలో అది ప్రథమస్థానంలో ఉండవచ్చు.

మామ ఓపిక ఐదునిమిషాల తర్వాత హరించిపోయింది. తన మనుషులను తలుపుల్ని బద్దలు కొట్టమని పురమాయించాడు. వాళ్లు తమ త్రిశూలాలతో తలుపును తొయ్యసాగారు, కాని తలుపుకు దూరంగానే నిల్చున్నారు.

"మనలో మనం దెబ్బలాడుకోవడానికి యిది సమయం కాదు, ముందు మనని మనం రక్షించుకుందాం,' అన్నాడు ఓమీ.

ఓమీ బ్యాట్‌ను ఇష్‌కు మళ్లీ అందజేశాడు. నేను నా వికెట్‌ను చేత్తో గట్టిగా పట్టుకున్నాను. మరి కొన్నిసార్లు వాళ్లు తలుపును పొడిస్తే చాలు, అది తెరుచుకుంటుంది.

'వాళ్లను లోపలకి రానిస్తాను అయితే...' అంటూ ఓమీ తలుపుకు వేసిన గడియ తీసేశాడు.

'నన్ను చంపాలనుకుంటూన్నావా? మామా! రా... నన్ను చంపు. ఎందుకు ఆగావు?' అన్నాడు ఓమీ తలుపు తీసాక.

'పక్కకు తప్పుకో ఓమీ! నాకొక విషయం చెప్పు, ఎక్కడున్నాడా కుర్రాడు?' అన్నాడు మామ.

'నీకిక్కడ ఏ కుర్రాడూ దొరకడు,' గొణిగాడు ఇష్.

మామ మనుషులు ఐదుగురు తమ త్రిశూలాలు పైకెత్తి పట్టుకున్నారు. మేము మా క్రికెట్ ఆయుధాలను పైకెత్తాం. ఒకడు ఇష్ మీదకి దాడి చేశాడు. ఇష్ తన బ్యాట్‌తో వాడిని అడ్డుకున్నాడు. ఇష్ తన బ్యాట్‌తో వాడి చేతిమీద, కాలిమీద, తొడమీద, కడుపుమీద కొట్టసాగాడు. వాడు నేల మీద పడిపోయాడు.

మరో లావుపాటి వ్యక్తిని ఎదుర్కోవటంలో నా చేతులు కంపించాయి. నా వికెట్ వాడి త్రిశూలం మొనల్లో యిరుక్కుంది. మేము వాటిని విడదీయడానికి చేస్తున్న ప్రయత్నంలో అవి రెండూ గాలిలోకి విసరబడ్డాయి. నా కుడి మోకాలు మీద వాడు తన్నటంలో నా బ్యాలన్సు తప్పింది. నా ముందుకొచ్చి వాడు నన్ను గోడకి అదిమిపెట్టాడు.

మూడో వ్యక్తి త్రిశూలాన్ని వెనక్కి తిప్పి, ఇష్ మెడ మీద కొట్టాడు. ఇష్ ముందుకు పడ్డాడు. వాడు ఇష్‌ని బంధించి గోడ వేపుకి తోశాడు.

ఓమీ నాలుగోవాడి కాలి వేళ్లను తన బ్యాట్‌తో చితకగొట్టాడు. వాడు కిందపడ్డాడు. వాడు జంకుతూంటే ఓమీ వాడి పొట్టలో తన్నాడు, కాని ఐదోవాడు ఓమీ వీపుమీద గట్టిగా గుద్దాడు. వాడు ఓమీని వెనకనుంచి వాటేసుకున్నాడు.

'ఎద్దువెధవా, నువ్వు నన్ను తప్పించుకోలేవు,' అన్నాడు వాడు.

'చ్...చ్... మొద్దులంజాకొడుకులు... నిప్పుతో చెలగాటం ఆడతార్రా?' అన్నాడు మామ, బ్రాంచి మేనేజర్ టేబిల్ మీద కూలబడుతూ. మా ముగ్గుర్నీ గోడకి అదిమిపెట్టి ఉంచారు. బలంగా ఉన్న మిగిలిన ముగ్గురూ వాళ్ల త్రిశూలాలతో మా శరీరాలని అడ్డుకున్నారు.

బ్రాంచి మేనేజర్ టేబుల్ మీద మామ కూర్చున్నాడు, మా వేపు చూశాడు.

'రక్తం కావాలి నాకు. ఆ కుర్రాడిని నాకివ్వండి, లేదా మీ పని పడతాను,' అన్నాడు మామ. తన దగ్గరున్న ఫ్లాస్కుని అందుకుని విస్కీ పెద్దగుక్క తాగాడు.

'ఇక్కడ ఏ కుర్రాడూ లేడు,' అన్నాడు ఇష్. 'నీకు కనిపించటం లేదా!'

'నిన్ను నేను నమ్మను... నీ సంగతి నాకు తెలుసు,' అన్నాడు మామ. ఖాళీ ఫ్లాస్కును ఇష్ మీదికి విసిరాడు. అది వాడి గుండెకు తగిలింది.

గాయపడ్డ యిద్దరు మనుషులు నేలమీద పడున్నారు. వాళ్లని మామ ఒక తాపు తన్నాడు.

'వెళ్లండి, వెతకండి,' అన్నాడు మామ.

అతని మనుషులు తడబడుతూ నడుస్తూ, గది బయటకు వెళ్లారు.

'ఇక్కడ ఎవరూ లేరు,' బ్యాంకులోని గదులన్నీ చుట్టి వచ్చాక అరిచారు వాళ్లు, వాళ్ల గొంతులో బాధ ధ్వనించింది. వాళ్ల ఓపిక నశించిందని నాకనిపించింది.

మామ, ఇష్‌కి దగ్గరగా వెళ్లాడు. వాడి జుట్టు పట్టుకుని గట్టిగా లాగాడు.

'నువ్వు చెప్పరా, లంజాకొడకా,' అన్నాడు మామ.

'వాడిక్కడ లేడు,' అన్నాడు ఇష్.

'నేను యిప్పుడు ఏం చేస్తానో...,' మామ మాటలను ఫోను రింగవుతూ అడ్డుకుంది.

ఆ ఫోను నాది కాని ఓమీది కాని కాదు. ఆ రింగు వచ్చింది మామ ఫోను నించి కాని అతని మనుషుల ఫోను నుంచి కాని కాదు.

మామ ఆ రింగు వినిపిస్తున్న వేపు వెళ్లాడు, అది మేనేజర్ టేబుల్ దగ్గర నుంచి వినిపిస్తోంది. మామ, మేనేజర్ టేబుల్ వెనక వేపున్న గోడ దగ్గరకు వెళ్లాడు. అక్కడ ఖజానా గది ఉంది. ఫోన్ మోగటం దానిలోంచి వినిపిస్తోంది.

'దీన్ని తెరవండి,' అన్నాడు మామ, వాల్ట్ కున్న ఒక గుండ్రని చక్రానికేసి చూపిస్తూ.

మేము మాట్లాడకుండా ఉండిపోయాం. ఇష్ ఫోను మళ్లీ మోగింది. విద్య తన అన్నయ్యకు పరిస్థితి వివరించడానికి ఫోన్ చేసుంటుందని ఊహించాను.

'మిమ్మల్నే అడుగుతున్నాను, తెరవండి దీన్ని,' అన్నాడు మామ.

'ఇది బ్యాంకు వాల్ట్. దాని తాళాలు మా దగ్గర లేవు,' అన్నాను. ఇష్‌కి నావంతు సహాయం చేద్దామనుకున్నాను. పురుగుకన్నా హీనంగా నన్ను చూడకుండా ఉండేటందుకు ఏమైనా చెయ్యాలని అనుకున్నాను.

'అయ్య బాబోయ్! చలాకీ కుర్రాడు చెబుతున్నాడు, తాళం చెవులు లేవట!' అన్నాడు మామ.

నేను ఇష్ వేపు తలతిప్పాను. ఇష్ నాకేసి చూడకుండా తన చూపు మరల్చాడు.

మామ నా గడ్డాన్ని పట్టుకుని నా మొహాన్ని తన వేపుకి తిప్పుకున్నాడు.

'అయితే మేం తెలివితక్కువదద్దమ్మలని అనుకుంటున్నావా? మీ దగ్గర తాళాల్లేవు, మరి ఆ ఫోన్ దాని లోపల ఎలా తగలడింది? వీళ్లని వెతకండి.'

మామ తాలూకు మనుషులు వీలైనంత భయంకరంగా మమ్మల్ని తనిఖీ చెయ్యడం మొదలెట్టారు. నన్ను తనిఖీ చేస్తున్న వాడు నా చొక్కా జేబుని చింపేసాడు, నన్నోసారి చెంపదెబ్బ కొట్టాడు, వెనక్కి తిరగమన్నాడు, పైనుంచి కిందవరకు నన్ను తడమడంలో వాడి గోళ్లు గుచ్చుకున్నాయి నాకు. నా దగ్గర తాళాలు లేవని పదిసార్లకి పైగా వాడితో అన్నాను, అయినా వినిపించుకోలేదు వాడు. నా ప్యాంటు జేబులు వెతికాడు, నా పొత్తికడుపుకూ నడుముకూ మధ్యనున్న భాగాన్ని రెండుసార్లు పట్టుకున్నాడు. అలాంటివి తప్పించుకోవటానికి నేను ప్రయత్నించినప్పుడల్లా, తన పిడికిలితో నన్ను మోటుగా పొడిచాడు.

ఓమీ, ఇష్ పట్ల మిగిలిన వాళ్లు అలాగే ప్రవర్తించారు. ఇష్‌ని వెతుకుతున్న వ్యక్తి వాడి చొక్కాను ఫర్రున చించేసాడు. తన త్రిశూలాన్ని అందుకుని దానితో వాడి ఎముకల మధ్య పొడిచాడు.

'ఈ లంజకొడుకు దగ్గర లేదు,' అన్నాడు నాతో ఉన్న మనిషి, తన పట్టువిడుస్తూ. నన్ను మళ్లీ గోడకి అదిమిపెట్టాడు.

'వీడి దగ్గర కూడా లేదు,' అన్నాడు ఓమీతో ఉన్న మనిషి.

'వీడి పొగరు అణచాలి,' అన్నాడు ఇష్‌తో ఉన్న అతను. ఇష్ ప్యాంటును విప్పదీయటానికి ప్రయత్నించాడు. ఇష్ వాడి మోకాలి మీద గట్టిగా తన్నాడు. ఇష్ గుండెమీద గాయం నుంచి రక్తం కారుతుండడాన్ని నేను చూశాను.

'నేను సాయపడేదా?' అడిగాడు మామ బ్రాంచి మేనేజర్ డెస్క్ దగ్గరనుంచి.

'మీరేం గాబరాపడొద్దు, వీడి సంగతి నేను చూస్తాను,' అన్నాడా వ్యక్తి, ఇష్ వాడి చేతిని గట్టిగా కొరికాడు.

మామ, ఇష్ దగ్గరకొచ్చాడు. త్రిశూలం కొసతో ఇష్ గుండెకైన గాయం మీద పొడిచాడు.

ఇష్ బాధతో అరుస్తూ కింద పడిపోయాడు. ఇష్‌ని తాళాలకోసం వెదుకుతున్న వ్యక్తి వాడిని చాలాసార్లు చెంపమీద కొట్టాడు. ఇష్ పళ్లను బిగించి వాడిని తన్నసాగాడు. ఇష్ జేబుల్లోకి చెయ్యిపెట్టాడు మామ. ఆయన చేతికేదో తగిలింది. వ్యాయామం చేయడంకోసం ప్యాంటు దిగువున ప్రాక్టీసు షార్ట్స్ వేసుకున్నాడు ఇష్. మామ ప్యాంటు జేబుల్లోంచి చేతులను తీసేసి, వాటిని ఇష్ వేసుకున్న నిక్కరులోనికి పోనిచ్చాడు. ఒక చేతిగాజు సైజులో ఉన్న తాళం చెవుల గుత్తిని బయటకు తీశాడు. ఆరు అంగుళాల పొడవున్న తాళం చెవులు రెండు ఆ రింగుకు వేలాడుతున్నాయి.

నేల మీద పడుకుని ఉన్న ఇష్ తన నోటి ద్వారా బలంగా ఊపిరి పీల్చసాగాడు. తన శరీరం వాడికి సహాయపడకపోయినప్పటికీ, వాడి కళ్లు తిరస్కారపూర్వకంగా ఉన్నట్లు కనిపించాయి.

మామ తాళంచెవులగుత్తిని తన చేత్తో గిరగిరా తిప్పాడు.

'బ్యాంకులో దొంగతనం యింతవరకు చెయ్యలేదు,' అన్నాడు మామ. 'ఈరోజు ఎంత మంచి బహుమతి నాకు దొరికింది! తండ్రీ, కొడుకు, వాళ్ల వంశం మొత్తాన్ని నాశనం చేస్తాను.'

వాల్ట్ తాళంచెవి గుర్తించడానికి ఒక క్షణం పట్టింది మామకు.

'అలా చెయ్యొద్దు మామా! వాడింకా చిన్నపిల్లవాడు..నాకోసం...' అన్నాడు ఓమీ.

మామ ఆగాడు, మావేపు తిరిగాడు.

'మావాడు ధీరజ్ కూడా పసివాడే,' అన్నాడు మామ, వాల్ట్ వేపు నడుస్తూ.

ఇష్ నేలమీద కూలబడ్డాడు. వాడికి కాపలా కాస్తున్న వ్యక్తి తన త్రిశూల దండంతో ఇష్ మెడను నొక్కిపెట్టి ఊపిరి ఆడకుండా చెయ్యడానికి ప్రయత్నించాడు.

'ఆ అబ్బాయి జోలికిపోవద్దు. వాడు జాతీయ ఖజానా,' అరిచాడు ఇష్. మామ మనిషి ఇష్‌కి మరింత ఊపిరాడకుండా చేశాడు.

'నేను మీకు డబ్బిస్తాను. మీరెంత కావాలంటే అంత,' అన్నాను.

'నాయనా బిజినెస్‌మాన్! వెళ్లి నీ అమ్మను అమ్ముకో,' అన్నాడు మామ నాతో. వాల్ట్‌కున్న చక్రాన్ని తిప్పుతూ.

'అదుగో ఆ లంజకొడుకు!' అన్నాడు మామ.

అలీని వాల్ట్‌నుంచి బయటకి గుంజాడు మామ. తెల్ల కుర్తా, పైజామాల్లో ఉన్న వాడి సన్నని శరీరం తీవ్రంగా కంపించింది. అలుక్కుపోయిన వాడి మొహం చూస్తుంటే వాడు ఏడుస్తున్నాడని నాకు తెలిసింది. మామ వాడి మెడ పట్టుకుని గాలిలోకి పైకి ఎత్తాడు.

'ఇష్ భయ్యా!' అన్నాడు అలీ వాడికాళ్లు వేళ్లాడుతుండగా.

'నువ్వు యిప్పుడు ఎంత అమాయకంగా కనిపిస్తున్నావో, పదేళ్లుపోయాక మరింత భయంకరమైన దయ్యానివి అవుతావు,' అని అంటూ అలీని కిందకి దించాడు మామ. అలీ మెడమీదుంచిన తన పట్టును వదిలేశాడు.

'ఆగు, మామా!' అన్నాడు ఓమీ, త్రిశూలాన్ని మామ ఎత్తుతుండగా.

'నీకిది అర్థంకాదు,' అన్నాడు మామ, తన రెండుచేతులూ జోడించాడు ప్రార్థించటానికి.

'పరిగెత్తు అలీ... పరిగెత్తు,' అరిచాడు ఇష్.

గది బయటకు పరిగెత్తడానికి ప్రయత్నించాడు అలీ. మామ తన కళ్లు తెరిచాడు. అలీ వెనక పరిగెత్తాడు, వాడి చీలమండమీద త్రిశూలంతో పొడిచాడు.

బాధతో అరుస్తూ అలీ కింద పడ్డాడు.

అలీ పక్కన నేలమీద మామ తన మోకాళ్లమీద కూర్చున్నాడు.

'పారిపోడానికి ప్రయత్నించకురా, గజ్జికుక్కా! నిన్నొక్క వేటుతో మట్టుపెట్టగలను. నువ్వుగాని అతితెలివి చూపిస్తే, నీ చేతివేళ్లను ఒక్కొక్కటి ఒక్కొక్కసారి నరుకుతాను, అర్థం అయిందా?' గర్జించాడు మామ. ఆయన కళ్లు ఎర్రగా అయాయి, కంటిలోని తెలుపు కనిపించకుండా పోయింది.

మామ తన కళ్లను మళ్లీ మూసుకున్నాడు, నెమ్మదిగా మంత్రాలు గొణగసాగాడు. జోడించిన చేతులతో తన నుదుటిమీద గుండెమీద మూడుసార్లు తట్టాడు, తన కళ్లు తెరిచి త్రిశూలాన్ని పైకెత్తి పట్టుకున్నాడు. అలీ లేచి నిల్చుని కుంటుకుంటూ పోవడానికి ప్రయత్నం చేశాడు.

మామ త్రిశూలాన్ని బాగాపైకి ఎత్తాడు - పొడవటానికని.

'మామా, వద్దు!' గొంతు చించుకుని ఓమీ అరిచాడు. తనకు అడ్డుగా నిల్చున్న మనిషిని ఓమీ ముందుకు తోసేశాడు. ఓమీ పరుగెత్తుకుంటూ మామ, అలీ మధ్యకు వెళ్లాడు. మామ, ఏదో శ్లోకాన్ని గట్టిగా పఠిస్తూ త్రిశూలంతో పొడిచాడు.

'ఆగు మామా,' అన్నాడు ఓమీ.

ఆగుదామన్నా మామ ఆగే స్థితిలో లేడు. త్రిశూలం వేగంగా దూసుకెళ్లి తిన్నగా ఓమీ పొట్టలో దిగబడింది.

'హాఁ... హాఁ,' అన్నాడు ఓమీ, ముందుగా ఏం జరిగిందో గ్రహించాడు, తర్వాత బాధని అనుభవించాడు. కొద్దిక్షణాల్లో నేలమీద రక్తపుమడుగు ఏర్పడింది. మామ, అతని మనుషులు ఒకరికేసి ఒకరు చూసుకున్నారు, అసలేం జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు.

'మామా, అలా చెయ్యకు!' అన్నాడు ఓమీ. త్రిశూలం కొనలు ఐదు అంగుళాలు తనలోకి చొచ్చుకొనిపోయిన సంగతి వాడింకా గ్రహించలేదు.

'నాయనా, ఓమీ!' అన్నాడు మామ.

త్రిశూలాన్ని మామ బయటకు లాగినప్పుడు, ఓమీ బాధతో విలవిల్లాడిపోయాడు.

నేనంత రక్తాన్ని నా జీవితంలో చూడలేదు. వాంతి చేసుకోవాలనిపించింది. నా మెదడు మొద్దుబారిపోయింది. అంతకుముందు ఓమీని నొక్కిపెట్టినతను యిప్పుడు అలీని గట్టిగా పట్టుకుని, మామ దగ్గరకొచ్చాడు. మామ, ఓమీని తన ఒడిలోకి తీసుకున్నాడు.

'చూశావా పశువా, నువ్వేం చేశావో?' అరిచాడు ఇష్. ఇష్ వెనకనుంచి ఆ దృశ్యాన్ని చూశాడు. వాడు ఓమీ పొట్టలోకి ఆ త్రిశూలం దిగబడడం చూడలేదు. అది నేనొక్కడినే చూశాను, కొన్ని సంవత్సరాల తర్వాతకూడా ఆ దృశ్యం నన్ను వెంటాడుతూనే ఉంది.

'అంబులెన్స్‌ని పిలవండిరా కుక్కవెధవల్లారా!' అరిచాడు ఇష్. ఇష్‌ని బందీగా పట్టుకుని ఉన్నవాడు తన పట్టుని మరింత బిగించాడు.

అలీ తన ఒక చేతిని ఓమీ గుండెపై ఉంచాడు. అది అస్తవ్యస్తంగా కిందకీ పైకీ కదలసాగింది.

ఓమీ, అలీ చేతిని పట్టుకుని నావేపు చూశాడు. వాడి కళ్లు బలహీనంగా కనిపించాయి. కన్నీళ్లు నా బుగ్గలమీదుగా కారసాగాయి. నన్ను పట్టుకున్న మనిషితో దెబ్బలాడటానికి నాదగ్గర శక్తి మిగలలేదు. అసలు ఏ పని చెయ్యటానికీ నాదగ్గర శక్తి మిగలలేదు.

'మమ్మల్ని వదిలేయండ్రా లంజకొడుకుల్లారా!' అని అంటూ పసిపాపలా ఏడ్చాను.

'నీకేం కాదు, నువ్వు బాగవుతావు నాయనా! నేనలా చెయ్యాలనుకోలేదు,' అన్నాడు మామ, ఓమీ జుట్టు నిమురుతూ.

'వాడు ఒక మంచికుర్రాడు మామా. మీ అబ్బాయిని వాడు చంపలేదు. ముస్లిమ్‌లందరూ చెడ్డవాళ్లుకాదు,' అన్నాడు ఓమీ, ఊపిరిపీల్చుకోడానికి ఆయాసపడుతూంటే వాడి స్వరం బలహీనమైపోయింది.

'నిన్నెంతో ప్రేమిస్తున్నాను, మిత్రమా,' నాకేసి చూస్తూ అన్నాడు ఓమీ, అది వాడి ఆఖరి మాట కాకుండా ఉంటే, ఎంతో నవ్వు పుట్టించేది. వాడి కళ్లు మూసుకుపోయాయి.

*

'ఓమీ..నాయనా ఓమీ,' అంటూ మామ వాడిని కుదపసాగాడు - వాడికి మళ్లీ ప్రాణం తెప్పించేటందుకు అన్నట్టు.

'ఏమైంది? ఏం జరిగింది?' అడిగాడు ఇష్. వాడు ఆ డ్రామానంతా వెనకనించి చూశాడు.

మామ తన తలని ఓమీ గుండెపై ఉంచాడు. తనని పట్టుకున్నవాడిని కొట్టడానికి, తోసెయ్యడానికి ప్రయత్నించాడు ఇష్. వాడు ఇష్‌ని తన మోచేత్తో పొడిచాడు. ఇష్ వాడి త్రిశూలంకడ్డీని గట్టిగా పట్టుకుని వాడిని వెనక్కి తోశాడు, దాంతో వాడు దానిని జారవిడిచాడు. వాడి పొత్తికడుపు కింద బలంగా తన్నాడు ఇష్. అదే చోటులో ఇష్ వాడిని మూడుసార్లు కొట్టేసరికి, వాడు కింద పడిపోయాడు. తన కాలితో వాడి తలకాయను వాడికి స్పృహ తప్పేటంతవరకు నేలమీదకేసి కొట్టసాగాడు. ఓమీ వేపు పరుగెత్తాడు ఇష్.

ఓమీ శరీరాన్ని నేలమీద వదిలేసి మామ లేచి నిల్చున్నాడు. ఇష్ వెళ్లి ఓమీ మొహాన్ని ముట్టుకున్నాడు. అంతకుముందు వాడు ఒక మృతదేహాన్ని ఎప్పుడూ ముట్టుకోలేదు, ఇక స్నేహితుడిదైతే సరేసరి! ఇష్ ఏడవటాన్ని మొదటిసారి చూశాను. ఏడుపును ఆపుకోవటానికి చాలా ప్రయత్నించాడు, కాని వాడివల్ల కాలేదు, కన్నీళ్లు కారటం ఆగిపోలేదు.

'చూడు, లంజకొడకా, నాచేత ఎలాటి పని చేయించావో,' అన్నాడు మామ. 'మరో కొడుకుని నాచేత చంపించావు. కాని బలహీనుడిని కాను నేను. ఇంతవరకు నేను ఏడవలేదు, చూశావా?'

ఇష్ మామని పట్టించుకోలేదు. కొద్దిక్షణాలక్రితం నేనున్న నిశ్చలమైన స్థితిలోనే వాడున్నాడు యిప్పుడు. ఓమీ శరీరాన్ని మళ్లీ మళ్లీ స్పృశించసాగాడు.

'హిందువులు బలహీనులు కారు, నేను బలహీనుడినా?' అంటూ మామ తన మనుషుల వైపు తిరిగాడు. వాళ్లెంతో గాభరాపడుతున్నట్టు కనిపించారు, వాళ్ల ప్లాను ప్రకారం ఏదీ జరగలేదు. అలీ చేతిని పట్టుకున్నవాడు మామకేసి చూశాడు - తర్వాత ఏం చేద్దామన్నట్టు.

'తల్లిని తార్చే ఆ వ్యాపారి వెధవ పక్కన వాడిని నిల్చోబెట్టండి,' అన్నాడు మామ.

వాడు అలీని తీసుకెళ్లి నాపక్కన నిలబెట్టాడు, త్రిశూలంతో వాడిని నొక్కిపెట్టాడు.

ఇష్‌ను పట్టుకున్నవాడు తనకు పొత్తికడుపుమీద తగిలిన దెబ్బనుంచి కోలుకున్నాడు. వాడు లేచి ఇష్ వెనకనించి వచ్చి ఎదుర్కొన్నాడు. త్రిశూలాన్ని వెనక్కి తిప్పి దాని కడ్డీతో ఇష్ తలపై కొట్టాడు.

ఇష్ బాధతో హాహాకారం చేస్తూ కింద పడిపోయాడు, వాడికి పాక్షికంగా స్పృహ తప్పిపోయింది. వాడు ఇష్‌ని గోడవైపు ఈడ్చుకుంటూ వెళ్లాడు.

ఇష్‌కి ఎదురుగా అలీ, నేనూ ఉన్నాం.

'మరో అవకాశం యివ్వకూడదు వీళ్లకి,' అన్నాడు మామ, అలీకి ఎదురుగా నిల్చుంటూ. అలీని పట్టుకుని ఉన్నవాడిని అలీని విడిచిపెట్టమని అడిగాడు మామ. పదిహేను అడుగుల దూరంలో ఉన్న ఇష్ వేపు చూశాను. ఇష్‌ని పట్టుకున్న మనిషి మరింత అప్రమత్తంగా ఉన్నట్టు అనిపించింది. ఇష్ నాకేసి చూశాడు. వాడి కళ్లు నాకేదో చెప్పడానికి ప్రయత్నించాయి.

*ఏమిటిది? నన్ను నేను ప్రశ్నించుకున్నాను, వాడేం చెప్పదలచుకున్నాడు?*

ఇష్‌ని చూడటంకోసం కళ్లు చిట్లించాను. వాడు తన కనుపాపలను మధ్యనుంచి ఎడమకు గబగబా తిప్పసాగాడు. నన్ను ఓమీలాగ పరుగెత్తి వెళ్లి మామను అడ్డుకోమని వాడు చెప్పదలచుకున్నాడు, ఓమీ ఓడిపోయాడు, అది వేరే సంగతి.

నన్ను బందీని చేసినవాడిని గమనించాను. వాడు నాకు అడ్డుగా నిల్చున్నాడు, కాని వాడి చూపులు మామవేపు, అలీ వేపే ఉన్నాయి. ఒక హత్య మన కళ్ల ముందర ప్రత్యక్షంగా జరుగుతుంటే కళ్లు తిప్పుకోటం అంత సులభం కాదు. నేను తప్పించుకోగలను, కాని చనిపోవడంలో అర్థం ఏముంది?

'సిద్ధంగా ఉండరా పంది కొడకా!' అని అంటూ మామ తన త్రిశూలాన్ని పైకెత్తి వెనక్కి ఐదు అడుగులు వేశాడు.

బహుశా నేను పట్టు విడిపించుకుని, అలీని నావేపు లాక్కునేవాణ్ణి. ఆ విధంగా చేసుంటే, మామ త్రిశూలం గోడను కొట్టుకుని ఉండేది. ఇష్ తనని పట్టుకున్నవాడిని తోసేసి, వెనకనుంచి వచ్చి మమ్మల్ని అందరినీ రక్షించవచ్చు. ఇష్ ఈ విషయాన్నే చెప్పాలని ప్రయత్నించాడా? నా దగ్గరున్నది చాలా తక్కువ సమాచారం - ఇష్ తన కళ్లను తిప్పటమే. నా దగ్గర సమయం కూడా తక్కువే ఉంది. నేను పరిస్థితిని విశ్లేషించలేకపోయాను. నేను ముందుగా ఏదో చెయ్యాలి, తర్వాత ఆలోచించాలి. విద్యతో నేను పడుకున్నప్పుడు దీనికి విరుద్ధంగా చేశాను, అప్పుడు ముందుగా ఆలోచించి తర్వాత ఆమెతో సంబంధం ఏర్పరచుకుని ఉంటే బావుండేది.

మామ, అలీ వేపు పరుగెత్తాడు. నేను నా పట్టు విడిపించుకుని, అలీని పట్టుకుని నా వేపుకు లాక్కోవాలన్న సంగతి నాకు తెలుసు. అలా చెయ్యడానికి సిద్ధమయాను. కాని మామని చూడగానే, ఆయన భారీ శరీరం, ఆయన చేతిలోని పదునైన ఆయుధం నాలో భయాన్ని నింపాయి. ఆ ఆలోచన మూలాన, నేను వెంటనే కార్యరంగంలోకి దూకకపోవటం వల్ల, నేను అమూల్యమైన కాలాన్ని వ్యర్థం చేశాను. నేనూ ఇష్ మళ్లీ ఒకరికేసి ఒకరం చూసుకున్నాం, వాడు స్వార్థంతో నిండిన నా భయాన్ని చూశాడు. ఒకవేళ ఆ త్రిశూలం నా పొట్టలోకి దిగబడితేనో? ఈ భయంతో కాస్సేపు తాత్సారం చేశాను. కాని దానిలోంచి బయటపడ్డాను.' నా ఎడమవేపుకి దూకాను. అలీని పట్టుకుని నావేపుకి గుంజాను. మామ త్రిశూలంతో పొడిచాడు కాని అలీ శరీరానికి అది తగలలేదు. త్రిశూలం ఒక కొన మాత్రం అలీ ముంజేతిలో గుచ్చుకుంది. నేనుగాని ఒక క్షణం ముందే వాడిని లాగటంకోసం దూకి ఉంటే అలీకి అసలు ఆ దెబ్బ తగిలి ఉండేదే కాదు. అప్పుడు నేను గ్రహించలేదు గాని, ఇప్పుడు చెపుతున్నాను, నా జీవితంలోని మూడో తప్పు నేను ఆ ఒక్క క్షణం ఆలస్యంగా స్పందించడమే.

అయితే నేను తప్పు చేశానన్న సంగతి అప్పుడు నాకు తెలియదు. ఇష్ నేననుకున్నట్టే చేశాడు, తను తప్పించుకోవడంకోసం వాడు తన తలతో తనని పట్టుకున్నవాడి తలని గుద్దాడు. ఇష్‌కి నొప్పి పుట్టి ఉండచ్చు, కాని నేననుకోవడం అప్పుడు ఇష్ అటువంటి బాధలకు అతీతంగా అయిపోయాడని. వాడి చేతిలోంచి త్రిశూలాన్ని లాక్కుని ఇష్ దానిని వాడి గుండెలోకి పొడిచాడు. వాడు కెవ్వుమని ఒకసారి కేక వేసి, మూగబోయాడు.

ఇష్ మావేపు పరిగెత్తుకొచ్చాడు.

'వాడికేం కాలేదు, వాడు ఓకే,' అన్నాను ఇష్‌కేసి తిరిగి. అలీని గర్భంలోని శిశువులా నా ఒళ్లోకి లాక్కుని గట్టిగా పట్టుకున్నాను.

*

మమ్మల్ని పట్టుకోవడానికి వచ్చిన యిద్దరు, మామ మిగిలారు. వాళ్లనెవరినీ చంపడం మాకిష్టం లేదు.

'మేం యిక్కడినించి వెళ్లిపోదామనుకుంటున్నాం,' అన్నాడు ఇష్. తన చేత్తో త్రిశూలాన్ని పట్టుకుని మామకు ఎదురుగా నిల్చున్నాడు. మామ చేతిలో కూడా త్రిశూలం ఉంది. వాళ్ల కళ్లు కలుసుకున్నాయి. మామ తాలూకు మనుషులు జరగబోయే ద్వంద్వయుద్ధాన్ని చూడడానికి వేచి ఉన్నారు. నేను అలీతో గది చివరికి పరిగెత్తాను. ఆ మనుషులు మావెనక పరిగెత్తుకుంటూ వస్తున్నారు.

'ఆగండ్రా లంజకొడుకుల్లారా!' అన్నారు ఆ మనుషులు మేము గది చివరకి చేరుకోగానే. వాళ్లల్లో ఒకడు వెళ్లి గది తలుపుకి గడియవేశాడు.

నేలమీదపడిఉన్న బ్యాట్‌ని అలీ అందుకున్నాడు. అప్పుడు నేను నిజంగా వాళ్లతో దెబ్బలాడే స్థితిలో ఉన్నానా లేదా అని తెలియనప్పటికీ, నేను కూడా మరో బ్యాటు అందుకున్నాను.

బ్యాటు ఎత్తుతుంటే తన చేతిమణికట్టు నొప్పెట్టడంతో అలీ జంకాడు.

'ఏయ్, మాతో దెబ్బలాడాలనుకుంటున్నారా?' అన్నారు ఆ మనుషులు. వారిలో ఒకడు మామవేపు తిరిగాడు.

మామ, ఇష్ ఏ క్షణంలోనైనా మళ్లీ ఒకరితో ఒకరు యుద్ధం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. ఇద్దరూ రెప్పవేయకుండా క్రూరంగా చూస్తున్నారు. మామ తన చేతిలోని త్రిశూలాన్ని తిప్పసాగాడు.

ఇద్దరువ్యక్తులలో ఒకడు మామవేపు వెళ్లడానికి వెనక్కి తిరిగాడు.

'నేను వాడి సంగతి చూసుకుంటాను, నువ్వా కుర్రాడి పని ముగించు, మామా!' అన్నాడు వాడు.

'అలాగే,' అని మామ అనగానే అక్కడనుంచి వాడు కదిలాడు, వాడు వెళ్తుండగా, మామ తన త్రిశూలంతో ఇష్ కాలివేళ్లమీద కొట్టాడు. దానిని ఇష్ ఊహించలేదు, వాడి బ్యాలన్స్ తప్పి కింద, మేనేజర్ డెస్క్ పక్కన, పడిపోయాడు.

'నువ్వెంతో బలహీనుడివి, నీకా సంగతి తెలుసు,' అన్నాడు ఇష్.

'నేను నిన్ను యిప్పుడే చంపగలను. నువ్వు హిందువుల కుటుంబంలో పుట్టినందుకు నీ అదృష్టానికి సంతోషించు,' అని అంటూ మామ, ఇష్ మొహం మీద ఉమ్మాడు. అలీ దగ్గరకు వెళ్లాడు మామ.

'ఏమిటీ? ఆడాలనుకుంటున్నావా? నాతో క్రికెట్ ఆడాలనుకుంటున్నావా?' అని అంటూ మామ, బ్యాట్ ఎత్తిపట్టుకున్న అలీని చూసి నవ్వాడు.

'వెళ్లండి యిక్కడనుంచి,' తన మనుషులతో అన్నాడు మామ. 'ఆ కుర్రాడికి నాతో ఆడాలని ఉంది. సరే.. రారా, సానిముండాకొడుకా..నాతో ఆడడానికి రా,' అన్నాడు మామ, అలీ బ్యాట్‌కి అందనంత దూరంలో ఉంటూ అలీ చుట్టూ నాట్యం చేశాడు మామ.

కిందపడున్న రెండు క్రికెట్ బంతుల మీద తన కాలుపడటంతో అలీ కుప్పిగంతులు వేశాడు. ఒక బంతిని మామ అందుకున్నాడు.

'నన్ను బౌల్ చెయ్యమంటావా? ఏఁరా, క్రికెట్ ఆడతావా నాతో?' అని అంటూ మామ నవ్వసాగాడు. 'నువ్వు చనిపోయేముందు ఆఖరి బంతి..?'

తన చేతిలోని బంతిని మామ ఎగరేసి పట్టుకున్నాడు.

'సరే, బౌలు చెయ్యి నాకు,' అడిగాడు అలీ.

'ఓహ్, నిజంగానా?' అని అంటూ నవ్వాడు మామ.

మరో బంతి కాలిపక్కన కింద పడుంది. తన కాలితో అలీ ఆ బంతిని ఇష్ వేపుకి తోశాడు. బంతి దొర్లుకుంటూ ఇష్ దగ్గరకి వెళ్లింది. మేనేజర్ టేబుల్‌ని ఆసరా చేసుకుని ఇష్ లేచి నేల మీద కూర్చున్నాడు. వాడి కాలివేళ్లల్లోంచి రక్తం కారుతోంది, వాడు నిలబడలేకపోయాడు.

'నా దగ్గరకి రాకు,' మామతో అన్నాడు అలీ.

'ఓహ్, క్రికెట్ అంటే నాకెంతో భయం!' అన్నాడు మామ, భయంతో వణికిపోతున్నట్టు నటించాడు. బంతితో ఒక చేత్తో ఆడుకుంటూ, త్రిశూలాన్ని మరో చేతితో పట్టుకున్నాడు.

ఇష్ బంతిని నెమ్మదిగా చేత్తో పట్టుకున్నాడు. అలీ కళ్లు, ఇష్ కళ్లతో కలిశాయి. కనీకనిపించనంతగా తలూపాడు అలీ.

తన చేతిలోని బంతిని పైకెత్తాడు ఇష్. దానిని మామ వెంట ఉన్న మనిషి చూశాడు, కాని వెంటనే ప్రతిస్పందించలేదు. ఇష్ బంతిని అలీవేపు తనకున్న శక్తినంతా ఉపయోగించి విసిరాడు.

ధన్! అలీ తన బ్యాటుతో ధడాలున బంతిని కొట్టాడు. వాడికి దొరికింది ఒకటే షాట్, దానిని మిస్ అవలేదు వాడు! బంతి వెళ్లి మామ కణత మీద గట్టిగా తగిలింది. తన తల పట్టుకోవటంకోసం మామ చేతిలోని బంతిని జారవిడిచాడు. బంతి కింద పడింది, అలీ దానిని ఇష్ వేపు తన్నాడు. దానిని అందుకుని ఇష్ మళ్లీ విసరగానే, అలీ తన బ్యాట్‌తో ధడాలు మనిపించాడు మళ్లీ. సరిగ్గా మామ నుదుటి మధ్యకు వెళ్లి కొట్టుకుంది బంతి.

అలీ కొట్టే షాట్లకు బంతులకు స్టేడియం బయటకు పోయేటంత శక్తి ఉంటుంది. ఐదడుగుల దూరంలో, అవి వెళ్లి మామను ఇటుకల్లా తగిలి పేలాయి. మామ కింద పడిపోయాడు. ఆయన చేతిలోని త్రిశూలం కింద పడింది. ఇష్ దానిని చేతికర్రలా పట్టుకుని లేచి నిలబడ్డాడు.

మామ మనుషులు మామకేసి పరిగెత్తారు. వెనకనించి వచ్చి ఇష్ ఒకడి మెడమీద పొడిచాడు. రెండోవాడు రక్తం ఎగజిమ్మటాన్ని చూశాడు, ఇష్ కళ్లల్లో ఒక హంతకుని చూపుని చూశాడు. గది తలుపు గడియతీసి పదిసెకన్లలో కనిపించకుండా మాయమయ్యాడు.

అలీ నేలమీద తన మోకాళ్ల మీద కూర్చున్నాడు. తన కుడిచేతి మణి కట్టుని ఎడమ చేత్తో పట్టుకున్నాడు.

'యా అల్లా,' అన్నాడు అలీ. తను చేసిన పనికి, ఆశ్చర్యం కన్న బాధ ఎక్కువ పడుతూ.

మామ నేలమీద పడి ఉన్నాడు. ఆయన కణత పగిలిపోయింది. లోపల రక్తస్రావం జరగడంతో ఆయన నుదురు బాగా ఉబ్బిపోయి నల్లగా తయారైంది. ఆయన శరీరంలో కదలిక లేదు. ఆయన ఊపిరి ఆడుతోందా లేదా అని చూడాలని ఎవరికీ అనిపించలేదు. ఐదు నిమిషాల తర్వాత ఆయన కళ్లు మూసుకున్నాయి. ఆయన నాడి చూశాను నేను.

'ఆగిపోయింది. చనిపోయాడని నా కనిపిస్తోంది,' అన్నాను. మృతశరీరాలని పరీక్షించడంలో నిపుణుడినయ్యాను.

ఇష్ రెండు చేతులూ అలీ చుట్టూ వేశాడు.

'చాలా నొప్పి పెడుతోంది, ఇష్ భయ్యా! నన్ను మా యింటికి తీసుకెళ్లవూ?' అన్నాడు అలీ. భయంతో వాడి శరీరం యింకా కంపిస్తూనే ఉంది.

'ఏదీ, ఆ మణికట్టుని కదుపు.. అలీ! నీకు ఆ మణికట్టు అవసరం ఉంది, దానిని జాగ్రత్తగా చూసుకో,' అన్నాడు ఇష్. బయటకు పోవడానికి కుంటుకుంటూ తలుపు దగ్గరకు వెళ్లాడు. త్రిశూలాన్ని తన చేతికర్రగా వాడాడు.

'మనం వాడిని కాపాడాం, ఇష్, మనం వాడిని కాపాడాం,' అన్నాను, వెనక నుంచి ఇష్ భుజాలని పట్టుకుని కదుపుతూ.

ఇష్ ఆగిపోయాడు. నా వేపు తిరిగాడు. నన్ను అసహ్యంగా చూడలేదు, కాని వాడి చూపు దానికన్నా ఘోరంగా ఉంది. నాకేసి ఉదాసీనతతో చూశాడు. నిజమే, ఎన్నో విషయాల్లో వాడిని ముంచేశాను. అయితే నేనెవరో అసలు తెలియనట్టుగా అలా ప్రవర్తిస్తున్నాడెందుకు? ఇకనుంచీ నాతో ఎటువంటి సంపర్కమూ ఉండదన్నట్టు ప్రవర్తిస్తున్నాడెందుకు? ఇష్ వెనక్కి తిరిగి నడవటం ప్రారంభించాడు.

'ఏయ్ ఇష్, నాకోసం ఆగు. తలుపు తీయడానికి నీకు సాయం చేస్తాను,' అన్నాను, తలుపు దగ్గరకు వెళ్తూ.

తన దారిలోంచి నన్ను తప్పుకోమని చేత్తో సైగ చేశాడు ఇష్.

ఇష్ నాతో ఏం మాట్లాడలేదు, మృతశరీరాల్లో ఒకదానిగా నన్ను అక్కడ వదిలేసి, తను బయటకు వెళ్లిపోయాడు.

●

# ఉపసంహారం

హార్ట్ రేట్ మానిటర్ బీప్... బీప్... బీప్ అంటూ వేగంగా అనసాగింది. గోవిందు నాడి నిమిషానికి 130 సార్లు కన్నా వేగంగా కొట్టుకోసాగింది.

నర్సు పరిగెత్తుతూ లోపలికి వచ్చింది.

'ఏం చేశారు మీరు?' అందామె.

'ఏం లేదు. నేను బాగానే ఉన్నాను. ఏదో మాట్లాడుకుంటున్నాం, అంతే!' అన్నాడు గోవింద్. పక్కమీద కొద్దిగా లేచి కూర్చున్నాడు.

'ఆయన చేత అట్టే మాట్లాడించకండి.' నర్సు తర్జనితో బెదిరించింది. నేను తలాడించాను. ఆమె గది బయటకు వెళ్లిపోయింది.

'ఆరోజు నుంచి, సరిగ్గా మూడేళ్ల రెండు నెలల ఒక వారం క్రితం వరకూ ఇష్ మళ్లీ నాతో మాట్లాడనే లేదు. నేను మాట్లాడటానికి ప్రయత్నించినప్పుడల్లా నన్ను అవమానిస్తూనే ఉన్నాడు.' తన కథ ముగించాడు గోవింద్.

గొంతు వణుకుతుండటం చూసి ఒక గ్లాసు నీళ్లు అతనికి అందించాను.

'అయితే ఈ మూడేళ్లలో ఏం జరిగింది - షాప్, విద్య, అలీలకు ఏమైంది?' అడిగాను.

అతను తన చూపుని కిందకు దించాడు, తన గుండె మీదున్న హార్ట్ రేట్ మానిటర్‌తో ఆడుకున్నాడు. తను స్థిమితంగా ఉండటం కోసం రెండుసార్లు గుటక వేశాడు.

నేను మళ్లీ అతన్ని ప్రశ్నించలేదు. తను నాకేమన్నా చెప్పదలచుకుంటే తనే చెప్తాడు. నేను టైము చూశాను, పొద్దున్న ఐదు గంటలయింది. నేను గది బయటకు నడిచాను. హాస్పిటల్ వరండాల్లో వేకువజాము వెలుతురు పరచుకునుంది. టీ ఎక్కడ దొరుకుతుందని ఒకతన్ని అడిగాను. అతను కాంటీనుకు దారి చూపించాడు.

రెండు కప్పులతో వెనక్కి వచ్చాను. గోవింద్ తాగనన్నాడు, 'స్టామక్ వాష్' తర్వాత తను ఏం తీసుకోకూడదట. అతను నా కళ్లల్లోకి చూసి మాట్లాడటం లేదు.

'సింగపూర్ ఏయిర్‌లైన్స్ ఫోన్ నంబరు కనుక్కోవాలి, వెనక్కి వెళ్లడానికి ఏర్పాటు చేసుకోవాలి,' అన్నాను అతని 'మూడ్' మార్చటం కోసం.

'ఓమీ తలిదండ్రులు,' తన చూపు, గొంతు మందగిస్తుండగా గోవింద్ చెప్పసాగాడు, 'అదెలా జరిగిందో చెప్పలేను.. పూర్తిగా నాశనమైపోయారు. కొన్ని వారాలపాటు గుడిలోకి

చుట్టుపక్కల నుంచి జనం వచ్చారు. ఓమీ, ధీరజ్, మామల కోసమే ప్రార్థనలు జరిపారు. అంత్యక్రియలప్పుడు ఓమీ వాళ్ల నాన్న, అహ్మదాబాద్ అన్ని వైపులనుంచీ వచ్చిపడ్డ ఐదువేల జనం ముందు, ఏడ్చాడు. ఒక వారం తిండి తినటం మానేసిన ఓమీ వాళ్ల అమ్మ ఆ తర్వాత జబ్బు పడింది. ఒక నెలరోజులపాటు ఆమె హాస్పిటల్‌లో ఉండవలసి వచ్చింది.'

పరుపు మీదున్న గోవింద్ పాలిపోయిన చేతిలో నా చేతిని ఉంచుదామా వద్దా అని సందేహించాను.

నేను షాపుకి రెండు నెలలు వెళ్లలేదు. ఇష్‌ని కలుసుకోవాలనుకున్నాను, కాని.. నేను వాడిని కలుసుకోడానికి వెళ్తే వాడు నా మొహాన్ని తలుపు దఢాలున వేస్తాడు.'

'విద్యతో మాట్లాడావా?'

గోవింద్ తల అడ్డంగా ఆడించాడు. 'విద్యతో మాట్లాడే ప్రసక్తే లేదు. ఆమెను వాళ్ల గృహనిర్భంధంలో ఉంచారు. వాళ్ల నాన్న ఆమె మొబైల్ ఫోన్‌ని ముక్కలు ముక్కలు చేశాడు. గోద్రా వార్తలు, గొడవలూ అయాక టీవీ చానెల్స్ ముందుకు వెళ్తూనే ఉన్నాయి. కాని నా జీవితం మాత్రం కుప్పకూలింది. వాటినన్నిటినీ నేను భరించాను. అప్పుడు నిద్రమాత్రలు మింగలేదు. నేను ఈ రోజు యిలా ఉండటం చూసి మరీ అంత ధైర్యం లేని వాడినని అనుకోకండి. ఆగాడతను. అది జరిగిన మూడు నెలల తర్వాత ఓమీ వాళ్ల అమ్మ యింటికొచ్చేసింది. షాపు తెరవమని నాతో అంది. ఈ ప్రపంచంలో అది తనకి ఎంతో యిష్టమైన చోటు అని ఓమీ వాళ్లమ్మతో అన్నాడట. మామపోయాడు, కనుక యిప్పుడు ఆ షాపు ఆమెకే చెందుతుంది. ఆమె తన కొడుకు జ్ఞాపకాన్ని సజీవంగా ఉంచటానికి ఆషాపు మాకిద్దామని అనుకుంది.'

'అయితే మీరు ఒప్పుకున్నారా?'

'మొదట్లో ఆమె కళ్లల్లోకే చూడలేకపోయాను. నేను చేసిన తప్పు... నాకళ్ల ఎదురుగానే ఓమీ చనిపోవడం, మామ చావులో నా పాత్ర, మామ మరణించాక మేం పండగ చేసుకోవడం... నన్ను వెంటాడసాగింది. కాని ఆమెకు నా పీడకలలు తెలియవు. అదీగాక నా జీవనోపాధి కోసం నేను ఏదో చెయ్యాలి. మా వ్యాపారంలో నష్టం వస్తోంది, సరుకులు అందజేయాల్సిన ఎన్నో ఒప్పందాలను మేము ఉపేక్షించాం. అందుకే నేను వెనక్కి వచ్చాను షాపు నడపటానికి. తను కూడా వస్తానని ఇష్, ఓమీ వాళ్లమ్మతో అన్నాడు, కాని నాతో ఎటువంటి సంబంధమూ పెట్టుకోనని అన్నాడు. ఓమీ వాళ్లమ్మ మేం యిద్దరమూ కావాలని అనుకుంది, అందుకే ఆ సమస్యకి ఒకే ఒక పరిష్కారం మిగిలింది.'

'ఏమిటది?'

'మేము ఆ షాపుని రెండుగా విడదీశాం. షాపుకి మధ్యలో మేము ఒక ప్లైవుడ్ గోడ పెట్టాం. కుడివేపు భాగాన్ని ఇష్ తీసుకుని స్పోర్ట్స్ షాప్‌ని కొనసాగించాడు. నేను ఎడమ వేపు భాగాన్ని తీసుకుని విద్యార్థులకోసం కాగితాలు, కలాలు మొదలైన సరుకులు పాఠ్యగ్రంథాలని అమ్మటం మొదలెట్టాను. వాడి దుకాణానికి వెళ్లే వాళ్లు నా దుకాణానికి అలాగే నా షాపుకి వచ్చే వాళ్లు వాడి షాపుకి వెళ్తుంటారు. ఒకే చోట మేము స్టడీస్, స్పోర్ట్స్ ఇవ్వసాగాం, కాని ఒకసారి కూడా మేమిద్దరం మాట్లాడుకోలేదు – ప్రపంచకప్పు పోటీలు 2003లో జరిగినప్పుడు భారత్ ఫైనల్స్‌కి వచ్చినప్పుడు కూడా! ఇష్ మ్యాచెస్ ఒక్కడే కూర్చుని చూస్తుంటాడు యిప్పుడు, సిక్సర్ కొట్టినప్పుడు ఎప్పుడూ గంతులేయడు!'

'విద్యని ఎప్పుడైనా కలుసుకున్నావా మళ్లీ? ఇంతకీ అలీ ఎలా ఉన్నాడు?' నేను అతనికి భయపడటం పోయి ప్రశ్నలు ఎక్కువ వేస్తున్నానేమో అని అనిపించింది. కాని నేను ఆ విషయాలు తెలుసుకోవాలి.

'వాళ్లు విద్యను పీఆర్ కోర్సు చెయ్యడం కోసం ముంబైకి పంపారు. అదొక్కటే ఆమె విషయంలో జరిగిన ఒక మంచి పని. మెడికల్ కాలేజో లేక మరేదో సాకు మీద వాళ్లు ఆమెను నాకు దూరంగా ఉంచాలనుకున్నారు. ఏమైతేనేం, విద్య తన పంజరంలోంచి బయటపడింది. నాతో మళ్లీ మాట్లాడవద్దని ఆమెతో గట్టిగా చెప్పారు. అయినా ఆమెకు నిబంధనలను భంగపరచటమంటే చాలా యిష్టం, అందుకే అక్కడనుంచి ఒకటిరెండుసార్లు నాతో మాట్లాడటానికి ప్రయత్నించింది. కాని ఈసారి నేను ఆమెకు జవాబివ్వలేదు. నేనలా చేసే స్థితిలో లేను... ప్రతీరోజూ ఆమె అన్నయ్యని చూస్తూనే ఉన్నాను. నేను చేద్దామనుకున్నది ఒకే ఒక్కటి – వీలైనంత డబ్బు సంపాదించి అలీని కాపాడదామన్న లక్ష్యం పెట్టుకున్నాను.

'వాడిని పెంచి పెద్దవాడిని చెయ్యడానికా?' అని అంటూ కప్పులోని టీ ఒక గుక్క తాగాను. హాస్పిటల్‌లోని టీ తాగటానికి డెట్టాల్‌లాగ ఎందుకుంటుందో?

'అలీ, యిప్పుడు ఇష్ వాళ్లింట్లో ఉంటాడు, కాబట్టి వాళ్లు వాడిని బాగా పెంఛి పెద్ద చేస్తారు. కాని వాడి మణికట్టు ఆపరేషన్‌కి మాకు డబ్బు అవసరం పడింది... చాలా డబ్బు అవసరమౌతుంది,' అన్నాడు గోవింద్.

పొద్దున్న చెక్ అప్ కోసం నర్సు గదిలోకి వచ్చింది. తనకు టాయిలెట్‌కి వెళ్లాలని ఉందని అన్నాడు గోవింద్. నర్సు ఒప్పుకుంది, అతనికి పెట్టిన డ్రిప్పులు, తగిలించిన మానిటర్ వైర్లను తీసేసింది.

అతను వెనక్కు తిరిగి వచ్చిందాకా ఆందోళనతో పది నిమిషాలు గడిపాను. తన ఆరోగ్యం పూర్తిగా కుదుటబడిందా లేదా అన్న అనుమానం నా మెదడును తొలిచి వేసింది.

'అదెలాటి ఆపరేషను?' అడిగాను.

'అలీ మణికట్టు దెబ్బతింది. అంటే దాని అర్థం, సరైన టైములో బ్యాట్‌ను తిప్పగల తన సామర్థ్యాన్ని వాడు కోల్పోయాడన్న మాట. నేను వాడి ప్రాణాలు కాపాడాను, కాని నేను చేసిన ఒక క్షణం ఆలస్యం వాడి నైపుణ్యాన్ని హరించి వేసింది. నేను మీతో చెప్పానుగా, అది నా జీవితంలో మూడో తప్పు!'

'నువ్వు చెయ్యగలిగినదంతా ఎంతో బాగా చేశావు, ఒక క్షణం ఆలస్యం మాత్రం అయింది,' ఉపశమనం కలగజేసాను.

'కాని తెలిసే అలా చేశాను ఆ క్షణంలో. నేను చాలా స్వార్థపరుడిని, మాల్‌లో షాపు

తెరుద్దామని ఆశ పడ్డాను, విద్యతో సంబంధం ఏర్పరచుకున్నాను, మీకు తెలుసా? వాళ్ళ నా గురించి సరిగ్గానే ఊహించాడు, నేనొక వ్యాపారిని కాదు, నిలువెల్లా స్వార్థం నిండిన వెధవని!' అని అంటూ మళ్లీ మాట్లాడటం కొనసాగించటానికి ముందు, ఆగాడు.

"వాడికి శస్త్ర చికిత్స చేయించాలి, అదీ ఒకసారి కాదు, రెండుసార్లు. వాడి మణికట్టు మీది కండరాలని ఆ త్రిశూలం తెగ్గొట్టింది. అందుకే డాక్టర్లు వాడి తొడలోంచి ఒక కండ ముక్కను కోసి, దాన్ని మణికట్టుకి అతికించాలని అన్నారు. తర్వాత అది పనిచేస్తుందో లేదో చూడాలి. అది సింథటిక్ స్కిన్ గ్రాఫ్ట్- చర్మం పొరను అతికినట్టు కాదు, కండను మార్చటం. ఇలాంటి రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ కేవలం విదేశాల్లో చేస్తారు. అందుకే దాని ఖర్చు విపరీతంగా ఉంటుంది.'

'ఎంత?'

'దానికయ్యే మొత్తం ఖర్చు విషయం వదిలేయండి. ఇంగ్లండు, అమెరికాలోని ప్రతీ పెద్ద హాస్పిటల్‌కూ ఇష్ ఉత్తరాలు రాశాడు - ఆర్థిక సహాయం కోసం. ఇంగ్లండులోని ఒక హాస్పిటల్ వాడికిచ్చిన బెస్ట్ డీల్ ఐదు లక్షల రూపాయలకు ఆపరేషన్ చేస్తామని వాగ్దానం యివ్వడం. అయితే, ఇష్ యిదంతా నాతో చెప్పలేదు. పల్చటి ప్లైవుడ్ గోడ ద్వారా నేను వినగలిగినది యింతే!'

'మీ దగ్గర డబ్బుందా?'

'గత మూడేళ్లలో ఇష్ రెండు లక్షలు కూడబెట్టాడు. నేను మరో మూడు లక్షలు దాచాను. కిందటి వారం డబ్బు తీసుకుని వాడి దగ్గరకు వెళ్లాను. మా దగ్గరున్న డబ్బు చేర్చి అలీకి ఆపరేషన్ చేయిద్దామని వాడితో అన్నాను. ఆ హాస్పిటల్‌లో అపాయింట్‌మెంట్ తీసుకోవడానికే తొమ్మిది నెలలు పడుతుందని మనం తొందరపడాలని చెప్పాను. అప్పుడు వాడు...,' గోవిందు గొంతు మళ్లీ పూడుకుపోయింది.

'ఒంట్లో ఎలా ఉంది, నీకేం కాలేదు కదా?' అడిగాను.

గోవింద్ తలాడించాడు. 'వాడేం చేశాడో మీకు తెలుసా? నా డబ్బుని ముట్టుకోడానికి యిష్టపడలేదు, నా కవర్‌ని నాకు వెనక్కి యిచ్చేయటం కోసం తన చేతులకి క్రికెట్ గ్లోవ్స్ వేసుకున్నాడు. నిజానికి, తన క్యాష్ బాక్సుని నాకివ్వబోయాడు, నా పేరాశను సంతృప్తి పరచుకోడానికి నాకు డబ్బు అవసరమైతే తను యిస్తానని అన్నాడు. ఇక నిజాయితీ లేనివాడి డబ్బుతో అలీకి ఆపరేషన్ చేయించడం వాడికిష్టం లేదట.'

గోవింద్ కష్టం మీద గొంతు పెగలుచ్చుకుని, 'నేను మోసగాడిని కాను, నేను స్వార్థపరుడిని, కొన్ని పొరపాట్లు చేశాను, కాని నాలో కపటం లేదు. డబ్బుని మాత్రమే పట్టించుకోను, అలీని కూడా పట్టించుకుంటాను.'

నేను అతని మంచ మీద కూర్చున్నాను, నా చేతిని అతని భుజం మీద వేశాను. అతను దానిని తీసివేశాడు.

'వీలైన ప్రతి ఒక్క రూపాయిని నేను మూడేళ్లు కష్టపడి పోగు చేశాక, ఇష్ నా శ్రమని బూటకం అని, నిజాయితీ లేనిదని అంటాడు. నాకు యిక భరించే ఓపిక పోయింది. నాకు రాత్రుళ్లు నిద్రపట్టటంలేదని, డా. వర్మ మాత్రలిచ్చాడు. ఆరోజు నాకనిపించింది- ఒకేసారి శాశ్వతంగా ఎందుకు నిద్రపోకూడదని. బహుశా నేను నా జీవితాన్ని తప్పుగా అంచనా వేశానేమో! లెక్క సరిగా తేలకపోతే వదిలెయ్యవలసింది!'

నీరసంగా నవ్వాడతను.

డాక్టరు, గోవింద్ ఉన్న వార్డుకు పొద్దున్న ఏడు గంటలకు వచ్చాడు. గోవింద్ శరీరంలోంచి వాడు మింగిన నిద్రమాత్రల్లోని రసాయనాలను తొలగించి శుభ్రపరిచారు.

'రోగిని ఆరుగంటల పాటు నిద్రపోనియ్యాలి,' అన్నాడు డాక్టరు నాతో, కిటికీ తెరలు మూస్తూ. నేను గది వదిలి బయటకు వెళ్లాను. గోవింద్ వాళ్లమ్మ వరండాలోని ఒక బెంచి మీద కూర్చునుంది. ఆమె తలపైకెత్తింది, ఎంతో ఆందోళనతో ఉంది.

'మీ అబ్బాయి బాగానే ఉన్నాడు, కొంచెం విశ్రాంతి అవసరం, అంతే!' బెంచీ మీద ఆమె పక్కన కూర్చున్నాను.

'నా కొడుకు ఎంతో ధైర్యవంతుడు. వాడికేం జరిగింది?' ఆమె నిట్టూర్చింది.

'తను ధైర్యవంతుడినని అతను అనుకున్నాడు,' అన్నాను. 'ఇష్‌కి తెలుసా?' అని అడిగాను.

ఆమె నాకేసి పక్క చూపులు చూసింది. 'వాళ్లు ఒకరితో ఒకరు మాట్లాడుకోరు.'

'ఏం జరిగిందో మీరు అతనితో చెప్పకూడదూ? హాస్పిటల్‌కి రమ్మనమని మాత్రం బలవంతపెట్టకండి,' అన్నాను.

గోవింద్ వాళ్లమ్మ తలూపింది. మేమిద్దరం కలిసి హాస్పిటల్ బయటకొచ్చాం. ఆమె ఆటోలో కూర్చున్నాక నేనామెతో మళ్లీ మాట్లాడాను, 'విద్య ముంబైలోని ఏ కాలేజీలో చదువుతోందో మీకేమైనా తెలుసా?'

'ఇంతమంది విజిటర్లా? ఇది హాస్పిటల్, క్లబ్బు కాదు,' సాయంకాలం గోవింద్ పరుపు మీద దుప్పట్లు మారుస్తూ నర్సు గొణిగింది.

హాస్పిటల్లోని గోవింద్ గదినిండా జనం సందడి చేస్తున్నారు. నర్సుకాక, ఇష్, విద్యా, గోవింద్‌వాళ్ల అమ్మ, నేనూ ఉన్నాం. ఆ రోజు రెండోసారి తను తీస్తున్న కునుకులోంచి గోవింద్ ఎప్పుడు లేస్తాడా అని మేమంతా ఎదురుచూస్తున్నాం. అతను నిద్రమాత్రలు మింగటం వల్ల ఎంతో మందికి నిద్రలేకుండా పోయింది.

గోవింద్ కనురెప్పలు కొట్టుకున్నాయి. ప్రతీ ఒక్కరూ వాడి మంచానికి దగ్గరగా జరిగారు.

'ఇష్? విద్యా?' గోవింద్ కళ్లు చికిలించాడు.

'జనాన్ని ఆకర్షించటానికి యింతకన్నా మంచి మార్గాలున్నాయి,' అంది విద్య.

'నువ్వెప్పుడు వచ్చావు?' అడిగాడు గోవింద్, అక్కడున్న మిగిలిన వాళ్ల విషయం పూర్తిగా మరిచిపోయాడు.

'నా మార్కెటింగ్ క్లాసు మధ్యలో వచ్చేశాను,' అంది విద్య. 'అయితే దాని అర్థం నువ్వు నాకు జవాబు రాయకపోవడాన్ని నేను నిన్ను క్షమించినట్లు కాదు. నిద్రమాత్రలు నువ్వు మింగినందుకు నేను క్షమిస్తానని అనుకోకు. నేనెంతో భయపడ్డప్పుడు కూడా నేనెప్పుడూ ఏమీ మింగలేదు- అదెప్పుడో నీకు తెలుసు.'

'మీ అమ్మానాన్నా మళ్లీ నాతో మాట్లాడవద్దని నీకు చెప్పారు. ఇష్ కూడా అదే కోరాడు.'

'అయితే?' తన భుజానికి తగిలించుకుని ఉన్న కాలేజీబ్యాగ్ తీసి. మంచం మీద ఉంచింది విద్య,' నీ మనసు ఏం కోరుకుంది?' అంది.

గోవింద్ వేపు చూస్తూ ఏమీ మాట్లాడకుండా నిల్చున్నాడు ఇష్. గోవింద్ వాళ్ల అమ్మ ఎంతో గాబరా పడ్డట్టు కనుపించింది- బహుశా టపాకాయలాంటి విద్య తనకు కోడలుగా వస్తోందన్న భయంతో కావచ్చు.

'ఐ యామ్ సారీ, ఇష్. నేను ఎవరినీ బాధపెట్టాలని అనుకోలేదు. నేను... నేను... ఆమెను ప్రేమించాను,' అన్నాడు గోవింద్.

ఇష్ గదిబయటకి నడవసాగాడు. గోవింద్ వాళ్లమ్మ వాడి వెనక వెళ్లి వాడి భుజాన్ని పట్టుకుని లాగింది. ఇష్ చేతిని గోవింద్ చేతిపైన ఉంచిందామె.

'నువ్వు నీ తలిదండ్రుల మాటలను వినాల్సిన అవసరం లేదు, కాని మీరిద్దరూ మళ్లీ స్నేహితులుగా ఉండాలని నేను అనుకుంటున్నాను,' అంది గోవింద్ వాళ్ల అమ్మ. ఇష్ మౌనంగా ఉండిపోయాడు. గోవింద్ ఇష్ చేతిని పట్టుకున్నాడు. గోవింద్ వాళ్లమ్మ తన మాటలని కొనసాగించింది, 'జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు వస్తుంటాయి. నీతో సన్నిహితంగా ఉన్నవాళ్లే నీకు బాధ కలగజేస్తుంటారు. అయితే వాళ్లతో నీకున్న బంధాన్ని తెంచకు, వాళ్లకి మరింత బాధ కలగజేయకు. వాళ్ల బాధని తగ్గించేందుకు ప్రయత్నించు. ఈ గుణపాఠం కేవలం నువ్వే కాదు, మన దేశం కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉంది.'

'ముద్దు పెట్టుకున్న చింపాంజీలు, జ్ఞాపకం ఉన్నాయా?' వెళ్లిపోతున్న వాడి వెనక నుంచి అరిచాడు గోవింద్.

ఇష్ ఆగిపోయాడు, గోవింద్ కేసి చూశాడు.

'అలీ కోసం డబ్బు తీసుకెళ్లు, నా వరకు నాకు అది యిప్పుడు కేవలం డబ్బు మాత్రం కాదు, కాని ఆ డబ్బున్నది దాని కోసమే! అలీని బాగు చేయించు, అది నాకు కూడా ఎంతో ముఖ్యం.'

ఇష్ గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు, కన్నీళ్లని బలవంతంగా ఆపుకోటానికి ప్రయత్నిస్తూ.

'నన్ను క్షమించగలవా? క్షమించానని మూడుసార్లు అనవూ?' అన్నాడు గోవింద్.

గోవింద్, ఇష్- యిద్దరి కళ్లూ చెమర్చాయి.

'ఆంటీ, మనం- ఆడవాళ్లంతా కలిసికట్టుగా యిలా ఉన్నప్పుడు, వార్డులోని మగవాళ్లంతా ఏడుస్తూండడం వింతగా లేదూ?' అంది విద్య.

గోవింద్ వాళ్లమ్మ భయపడ్డట్టు కనిపించింది. ఆత్మవిశ్వాసం నిండి ఉన్న ఆడవాళ్లు ఘోరమైన కోడళ్లు అవుతారు.

మర్నాడు పొద్దున్న విమానాశ్రయానికి నేను వెళ్లే ముందు గోవింద్‌ని కలుసుకున్నాను, ఆరోజు సాయంత్రం గోవింద్‌ని ఆస్పత్రినుంచి వెళ్లనిస్తారు.

'థాంక్స్,' అన్నాడు ఉద్విగ్నంగా గోవింద్.

'ఎందుకు?'

'నా కోసం వచ్చినందుకు. మీ రుణం ఎలా తీర్చుకోవాలో నాకు తెలియదు...'

'నిజానికి ఒక మార్గం ఉంది.'

గోవింద్ ఎదురుచూశాడు.

'మీ కథ... దానిని అందరితో పంచుకోవాలి.'

'పుస్తకం రూపంలోనా?'

'అవును, సరిగ్గా ఊహించారు... నా మూడో పుస్తకం... నాకు సాయం చేస్తారా?'

'ఏమో, నాకు తెలియదు. కేవలం సుఖాంతమైన కథలంటేనే నాకిష్టం,' అన్నాడతను.

'మీ కథ సుఖాంతమే కదా!'

'అలీ గురించి నాకింకా తెలియదు. మేం ఆపరేషన్ చేయించాలనుకుంటున్నాం, కాని అది నూరుశాతం విజయవంతం అయ్యే ఛాన్సు ఉందని అనలేం. ఫిఫ్టీ-ఫిఫ్టీ అని డాక్టర్లు మాతో అన్నారు.'

'మీరు నమ్మకం ఏర్పరచుకోవాలి, చాన్సులని పుస్తకాలకి వదిలేయాలి,' అన్నాను.

అతను తలాడించాడు.

'ఇక నేను వెళ్తాను, ఈ-మెయిల్స్ ద్వారా మన సంబంధాన్ని కొనసాగిద్దాం,' అన్నాను.

'తప్పకుండా. మనం ఆపని చెయ్యగలం, కాని అలీ సంగతి మనకి తెలిసిందాకా ఆ కథ విషయం ఎత్తవద్దు, సరేనా? ఎందుకంటే మీరు పడే శ్రమ అంతా వ్యర్థం అవుతుంది కదా!' అన్నాడతను.

'దానికి ఒప్పుకుంటాను,' అంటూ అతనితో చేతులు కలిపాను.

బయటకు వెళ్తూంటే హాస్పిటల్ ముఖద్వారం దగ్గర విద్య కనిపించింది. ఆకుపచ్చరంగు లహంగా వేసుకుని ఉందామె, బహుశా ఆమెకి ఎంతో ఆనందాన్ని కలిగించే దుస్తుల్లో అదొకటి, గోవింద్ ప్రస్తుతం ఉన్న మానసిక స్థితిలో అతనిలో అది నూతనోత్సాహాన్ని నింపుతుందని ఆమె ఉద్దేశం. ఆమె చేతిలో ఒక పూల గుత్తి ఉంది.

'అందమైన గులాబీలు,' అన్నాను.

'లా గార్డెన్‌లో అన్నిటికన్నా అందమైన గులాబీపూలు దొరుకుతాయి. అహ్మదాబాద్‌ని మిస్ అవుతున్నాను, నా కోర్సు అయిపోవడానికి యింకా ఆరు నెలలు టైముంది, అన్నాళ్ళు ఆగలేకపోతున్నాను,' అందామె.

'నేనింకా నువ్వో ముంబై అమ్మాయివని అనుకున్నాను, ఏదో చిన్న ఊర్లోనో మరి దేనిలోనో బందీగా ఉన్నట్టు బాధపడ్డావని విన్నాను.'

'మీకు అంతా చెప్పేశాడా? ప్రతీదీనా?' షాక్ తిన్నట్టు కనిపించింది.

'ఆ యించుమించూ...'

'ఓహ్, అలాగా, ముంబై బాగానే ఉంటుంది, కాని ఎంతైనా మా ఊరు మా ఊరే కదా. పావ్ భాజీ అహ్మదాబాద్‌లో ఎంతో రుచిగా ఉంటుంది.'

ఆమెతో యింకాస్సేపు మాట్లాడదామనుకున్నాను, కాని వెనక్కి వెళ్లాలి కదా. వాళ్ల ప్రపంచంలోకి నన్ను రానిచ్చారు వాళ్లు, కాని గడువు దాటి నేనుండకూడదు.

◆

# ఉపసంహారం II

సింగపూర్‌లోని మా యింట్లో కంప్యూటర్ ముందు కూర్చున్నాను. అర్ధరాత్రి మా ఆవిడ నా డెస్క్ దగ్గరకొచ్చింది.

'ఈ కథని ప్రస్తుతానికి ఆపేస్తావా? నువ్వు చెయ్యగలిగినదంతా చేశావు. ఏమైనా జరిగితే అతను నీకు చెప్తాడు కదా,' అందామె.

'ఔను, కాని వాళ్లు లండన్‌లో ఉన్నారిప్పుడు. ఆపరేషన్ అయిపోయింది. ప్రతిరోజూ అలీ ఫిజియో ఎక్సర్‌సైజులు చేస్తున్నాడు, బ్యాటింగ్ టెస్ట్‌కు ఏ క్షణంలోనైనా వాడు రెడీ అవుతాడు.'

'క్రితం నెలరోజులనుంచీ నువ్వు అదే మళ్లీ మళ్లీ చెబుతున్నావు. ప్లీజ్, ఆ లైట్ స్విచ్ ఆఫ్ చేస్తావా యిప్పుడు?'

నేను పడుకున్నాను. వాళ్ల గురించి ఆలోచించసాగాను. లండన్‌లో అది పగటి సమయం. ఇవాళ టెస్ట్‌కోసం క్రికెట్ మైదానానికి డాక్టర్లు వాడిని వెళ్లనిస్తారా? చాలాకాలంగా ఆట ఆడకపోవడం వల్ల, వాడిప్పుడు బంతిని ఎదుర్కోగలడా? వాడి కొత్త చేతిమణికట్టు ఆటలు ఆడేటందుకు వీలులేనంత నాజూకుగా కాని ఉండదు కదా? నిద్రలోకి జారుకుంటుండగా ఆలోచనలు నా తలలో గిర్రున తిరగసాగాయి.

మర్నాడు పొద్దున్న వేగంగా నిద్రలేచాను. గోవింద్ పంపిన ఎస్ఎమ్ఎస్ వచ్చింది :

డాక్టరు అలీకి ఆడటానికి అనుమతినిచ్చారు.

ఫింగర్స్ X, దయచేసి దేవుని ప్రార్థించండి.

రేపు మేం పిచ్ మీద ఉంటాం.

మర్నాడు ఆఫీసుకు వెళ్లాను. సింగపూర్‌కి లండన్ ఎనిమిది గంటలు వెనకబడి ఉంది. సాయంత్రం నాలుగు గంటలకు కాఫీ తాగుతున్నప్పుడు నా ఫోన్‌ని చెక్ చేశాను, నాకోసం మెసేజ్ ఏం లేదు. రాత్రి ఎనిమిదికి ఆఫీసుని వదిలేశాను, నా ఫోన్ బీప్‌మని అన్నప్పుడు నేను టాక్సీలో ఉన్నాను.

ఇష్ అలీకి బౌల్ చేశాడు.

అలీ ముందుకెళ్లి బంతికేసి తిరిగాడు.

ఒక దెబ్బతో సిక్సర్...!

◆